శ్రీ హర్ష నైషధమ

(తృతీయభాగము - టీకాతాత్పర్య సహిత

వ్యాఖ్యాత

శ్రీ ఉడాలి సుబ్బరామశాస్త్రి, ఎం. ఎ.

ప్రిన్సిపాలు, వైదిక సంస్కృతకళాశాల, నెల్లూరు

ప్రచురణ

ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడ

కళాభవనము, సైఫాబాదు, హైదరాబాదు-500 0

...హర్ష నైషధము

(...గము - టీకాతాత్పర్య సహితము)

వ్యాఖ్యాత

...డాలి సుబ్బరామశాస్త్రి, ఎం. ఎ.
..., వైదిక సంస్కృతకళాశాల, నెల్లూరు

ప్రచురణ

...దేశ్ సాహిత్య అకాడమీ

...ము, సైఫాబాదు, హైదరాబాదు-500 004.

శ్రీ హర్ష నైషధము

(తృతీయభాగము - టీకాతాత్పర్య సహితము)

వ్యాఖ్యాత

శ్రీ ఉడాలి సుబ్బరామశాస్త్రి, ఎం. ఎ.

ప్రిన్సిపాలు, వైదిక సంస్కృతకళాశాల, నెల్లూరు

ప్రచురణ

ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ

కళాభవనము, సైఫాబాదు, హైదరాబాదు-500 004.

ప్రథమ ముద్రణము
అక్టోబరు, 1977
ప్రతులు 1,000

వెల: రూ. 12-00

Paper used for the printing of this book was wade available
by the Government of India at Concessional Rate.

ముద్రణ :
బి. వి. ఆర్. బాల్‌రెడ్డి అండ్ కంపని,
సికింద్రాబాదు (ఆం. ప్ర.)

తొలిపలుకు

ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమి చేపట్టిన అనేక సారస్వత కార్యక్రమాలలో సంస్కృత గ్రంథ ప్రచురణ ఒకటి. ఆంధ్రవిద్వాంసులు, కవులు సంస్కృతీకరించిన కొన్ని తెలుగుకావ్యాలు అకాడమీ ప్రకటించింది. వీటిలో శ్రీ యస్. టి. జి. వరదాచార్యులుగారు సంస్కృతంలోనికి అనువదించిన ఏడు తెలుగు శతకాల సంపుటము, శ్రీ సన్నిధానం సూర్యనారాయణశాస్త్రిగారు పరివర్తించిన కళాపూర్ణోదయము, శ్రీ కుంటిమద్ది శేషశర్మగారు అనువదించిన మనుచరిత్ర చేరి ఉన్నవి.

కొన్ని సంస్కృత స్వతంత్రగ్రంథాలుకూడా అకాడమీ ప్రకటించింది. వీనిలో ఇప్పటివరకు అచ్చయిన పుస్తకాలు:— డా॥ బి. రామరాజుగారి సంపాదకత్వములో శ్రీ కృష్ణదేవరాయ రచితమైన జాంబవతీపరిణయము, అభినవ కాళిదాసు వెల్లాల ఉమామహేశ్వరుడు రచించిన శృంగారశేఖరభాణము, మధురవాణి రచించిన శ్రీరామాయణ సార కావ్యతిలకము ప్రకటింపబడినవి. శ్రీ సన్నిధానం సూర్యనారాయణ శాస్త్రిగారి ఆంధ్రదేశ హాస్యకథలు మరియొక గ్రంథము.

డా॥ పుల్లెల శ్రీరామచంద్రుడు కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగార్ల సంపాదకత్వమున ఒక తెలుగు సంస్కృత నిఘంటువును కూడ అకాడమీ ప్రచురించింది. ఈవరుసలోనే శ్రీహర్షుని నైషధమును టీకాతాత్పర్య సహితముగా ప్రకటింపవలెనని అకాడమీ సంస్కృత సలహాసంఘము నిశ్చయించి ఈ కార్యమును శ్రీ ఉడాలి సుబ్బరామశాస్త్రిగారికి అప్పగించినది. ఇదివరలో మూడేసి సర్గలతో రెండు సంపుటములు వెలువడినది. ఇది మూడవసంపుటము. ఈపనిని చక్కగా నిర్వహించుచున్న శ్రీఉడాలి సుబ్బరామశాస్త్రిగారికి అకాడమీ పక్షాన కృతజ్ఞతా వందనములు.

ఈ గ్రంథముద్రణమును పర్యవేక్షించిన, ఉస్మానియా విశ్వవిద్యాలయ సంస్కృతరీడర్ డా॥ పుల్లెల శ్రీరామచంద్రుడుగారికి ధన్యవాదాలు.

ఆంధ్రపాఠకలోకానికి ఈగ్రంథం ఆదరపాత్రము కాగలదని విశ్వసించుచున్నాను.

హైదరాబాదు 18, అక్టోబరు 1977

దేవులపల్లి రామానుజరావు
కార్యదర్శి

శ్రీ హర్షనైషధము

(సప్తమసర్గ)

శ్లో॥ అథప్రియాసాదన శీలనాదౌ
మనోరథః పల్లవితః పురా యః।
విలోకనేనైవ స రాజపుత్ర్యాః
పత్యా భువః పూర్ణవదభ్యమాని॥ ౧

ప॥వి॥ అథ। ప్రియాసాదనశీలనాదౌ। మనోరథః। పల్లవితః। పురా। యః। విలోకనేన । ఏవ। సః । రాజపుత్ర్యాః । పత్యా । భువః । పూర్ణవత్ । అభ్యమాని.।

టీక॥ అథ = ఇంద్రుని దూతిని నిరాకరించిన పిదప, యః = ఏ, మనోరథః = మనస్సునందలి కోరిక, ప్రియాసాదనశీలనాదౌ; ప్రియా = ప్రియురాలైన దమయంతియొక్క, ఆసాదన = ప్రాప్తి విషయమందలి, శీలన = భావనయందును అనగా రూప పరికల్పనాది విషయమందును, ఆదౌ = ఆలింగనము మున్నగు సంభోగ విషయమందును, పురా = పూర్వము, పల్లవితః = దమయంతి నెట్లు పొందగలను, దమయంతి భావాదుల నెట్లెఱుంగ గలను అని చాలకాలముగ తన యందు చిగిర్చిన, సః = ఆ మనోరథము, భువః = భూమికి, పత్యా = భర్తయైన నలునిచే. రాజపుత్ర్యాః = రాజపుత్రికయైన దమయంతి యొక్క, విలోకనేనైవ = దర్శనముచేతనే, పూర్ణవత్ = నిండిన విధముగ, అభ్యమాని = అభిమానింపబడినది, అనగా భావింపంబడినది.

వి॥ ప్రాప్తియను కారణము లేకయే దాని వలనఁగలుగు నానఁదమును వర్ణించుట వలన విభావనాలంకారము. పూర్ణము కాక పోయినను పూర్ణమైనదో యన్నట్లు వర్ణించుట వలన నుత్ప్రేక్ష.

ప్రథమ ముద్రణము
అక్టోబరు, 1977
ప్రతులు 1,000

వెల: రూ. 12-00

Paper used for the printing of this book was wade available by the Government of India at Concessional Rate.

ముద్రణ :
బి. వి. ఆర్. బాల్‌రెడ్డి అండ్ కంపని,
సికింద్రాబాదు (ఆం. ప్ర.)

తొలిపలుకు

ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమి చేపట్టిన అనేక సారస్వత కార్యక్రమా లలో సంస్కృత గ్రంథ ప్రచురణ ఒకటి. ఆంధ్రవిద్వాంసులు, కవులు సంస్కృతీకరించిన కొన్ని తెలుగుకావ్యాలు అకాడమీ ప్రకటించింది. వీటిలో శ్రీ యస్. టి. జి. వరదాచార్యులుగారు సంస్కృతంలోనికి అనువదించిన ఏడు తెలుగు శతకాల సంపుటము, శ్రీ సన్నిధానం సూర్యనారాయణశాస్త్రిగారు పరివర్తించిన కళాపూర్ణోదయము, శ్రీ కుంటిమద్ది శేషశర్మగారు అనువదించిన మనుచరిత్ర చేరి ఉన్నవి.

కొన్ని సంస్కృత స్వతంత్రగ్రంథాలుకూడా అకాడమీ ప్రకటించింది. వీనిలో ఇప్పటివరకు అచ్చయిన పుస్తకాలు:— డా॥ బి. రామరాజుగారి సంపాద కత్వములో శ్రీ కృష్ణదేవరాయ రచితమైన జాంబవతీపరిణయము, అభినవ కాళిదాసు వెల్లాల ఉమామహేశ్వరుడు రచించిన శృంగారశేఖరభాణము, మధురవాణి రచించిన శ్రీరామాయణ సార కావ్యతిలకము ప్రకటింపబడినవి. శ్రీ సన్నిధానం సూర్యనారాయణ శాస్త్రిగారి ఆంధ్రదేశ హాస్యకథలు మరియొక గ్రంథము.

డా॥ పుల్లెల శ్రీరామచంద్రుడు కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగార్ల సంపాద కత్వమున ఒక తెలుగు సంస్కృత నిఘంటువును కూడ అకాడమీ ప్రచురించింది. ఈవరుసలోనే శ్రీహర్షుని నైషధమును టీకాతాత్పర్య సహితముగా ప్రకటింపవలెనని అకాడమీ సంస్కృత సలహాసంఘము నిశ్చయించి ఈ కార్యమును శ్రీ ఉడాలి సుబ్బరామశాస్త్రిగారికి అప్పగించినది. ఇదివరలో మూడేసి సర్గలతో రెండు సంపుటములు వెలువడినది. ఇది మూడవసంపుటము. ఈపనిని చక్కగా నిర్వహించుచున్న శ్రీఉడాలి సుబ్బరామశాస్త్రిగారికి అకాడమీ పక్షాన కృతజ్ఞతా వందనములు.

ఈ గ్రంథముద్రణమును పర్యవేక్షించిన, ఉస్మానియా విశ్వవిద్యాలయ సంస్కృతరీడర్ డా॥ పుల్లెల శ్రీరామచంద్రుడుగారికి ధన్యవాదాలు.

ఆంధ్రపాఠకలోకానికి ఈ గ్రంథం ఆదరపాత్రము కాగలదని విశ్వసించుచున్నాను.

హైదరాబాదు
13, అక్టోబరు 1977

దేవులపల్లి రామానుజరావు
కార్యదర్శి

శ్రీ హర్షనైషధము

(సప్తమసర్గ)

శ్లో॥ అథప్రియాసాదన శీలనాదౌ
మనోరథః పల్లవితః పురా యః।
విలోకనేనైవ స రాజపుత్ర్యాః
పత్యా భువః పూర్ణవదభ్యమాని॥ ౧

ప॥వి॥ అథ। ప్రియాసాదనశీలనాదౌ। మనోరథః। పల్లవితః। పురా। యః। విలోకనేన । ఏవ । సః । రాజపుత్ర్యాః । పత్యా । భువః । పూర్ణవత్ । అభ్యమాని ।

టీక॥ అథ = ఇంద్రుని దూతిని నిరాకరించిన పిదప, యః = ఏ, మనోరథః = మనస్సునందలి కోరిక, ప్రియాసాదనశీలనాదౌ; ప్రియా = ప్రియురాలైన దమయంతియొక్క, ఆసాదన = ప్రాప్తి విషయమందలి, శీలన = భావనయందును అనగా రూప పరికల్పనాది విషయమందును, ఆదౌ = ఆలింగనము మున్నగు సంభోగ విషయమందును, పురా = పూర్వము, పల్లవితః = దమయంతి నెట్లు పొందగలను, దమయంతి భావాదుల నెట్లెఱుంగ గలను అని చాలకాలముగ తన యందు చిగిర్చిన, సః = ఆ మనోరథము, భువః = భూమికి, పత్యా = భర్తయైన నలునిచే. రాజపుత్ర్యాః = రాజపుత్రికయైన దమయంతి యొక్క, విలోకనేనైవ = దర్శనముచేతనే, పూర్ణవత్ = నిండిన విధముగ, అభ్యమాని = అభిమానింపబడినది, అనగా భావింపంబడినది.

వి॥ ప్రాప్తియను కారణము లేకయే దాని వలనఁగలుగు నానందమును వర్ణించుట వలన విభావనాలంకారము. పూర్ణము కాక పోయినను పూర్ణమైనదో యన్నట్లు వర్ణించుట వలన నుత్ప్రేక్ష.

సమాసములు :

వియాసాదన శీలనాదౌ : శీలనం ఆదిః యస్య తత్ = శీలనాది, ఆసాదనంచశీలనాదిచ = ఆసాదనశీలనాది. ప్రియాయాః ఆసాదనశీలనాది = ప్రియాసాదనశీలనాది తస్మిన్ = ప్రియాసాదనశీలనాదౌ.

పల్లవితః : పల్లవాః అస్య సంజాతాఇతి = పల్లవితః.

రాజపుత్ర్యాః : రాజ్ఞః పుత్రీ = రాజపుత్రీ, తస్యాః = రాజపుత్ర్యాః.

పూర్ణవత్ : పూర్ణ ఇవ = పూర్ణవత్.

భావము :

ఇంద్రుని పరిణయమాడుమని యింద్రదూతి చెప్పిన విషయమును దమయంతి నిరాకరింపగనే యామెకు తనపైన దృఢముగ ననురాగము గలదని గ్రహించి నలుఁడు సంతసించెను. తర్వాత నామె నీ సర్గయందు వర్ణింపఁబోవుచు పూర్వము పెక్కు సందేహములతో వాడుబారిన యాతని మనోరథము దమయంతి నెట్లు పొందగలమనెడి. యౌత్సుక్యముతో చిగిరించినదై యామెను చూచుటచేతనే యామెను పొందుటవలని యానందమును గల్గించుట వలన నది పూర్ణమైనదిగా భావింపఁబడినది. ॥౧॥

శ్లో॥ ప్రతి ప్రతీకం ప్రథమం ప్రియాయా
మథాంత రానంద సుధాసముద్రే।
తతః ప్రమోదాశ్రు పరంపరాయాం
మమజ్జతు స్తస్యదృశౌ నృపస్య॥ ౨

ప॥వి॥ ప్రతిప్రతీకం । పథమం । ప్రియాయామ్ । అథ । అంతరానందసుధా సముద్రే । తతః । ప్రమోదాశ్రు పరంపరాయాం । మమజ్జతుః । తస్య । దృశౌ । నృపస్య ।

టీక॥ తస్య = ఆ, నృపస్య = రాజైన నలుని యొక్క, దృశౌ = నేత్రములు, ప్రథమం = మొదట, ప్రియాయాం = ప్రియురాలియందును, తర్వాత, ప్రతి ప్రతీకం = ఆ దమయంతి యొక్క ఒక్కొక్క యవయవ మందును,

మమజ్జతుః = మునిగినవి. అథ = పిదప, అంతరానంద సుధాసముద్రే; అంతః = అంతఃకరణమదంలి, ఆనంద = అవయవములను చూచుట వలన యానందమనెడి, సుధాసముద్రే = అమృతసముద్రమందు, మమజ్జతుః = మునిగినవి. తతః = తర్వాత, ప్రమోదాశ్రు పరంపరాయాం, ప్రదామోశ్రు = ఆనందమువలన కల్గిన కన్నీటి యొక్క, పరంపరాయాం = ప్రవాహమందు, మమజ్జతుః = మునిగినవి. దృష్టియనెడి యొక యాధేయము క్రమముగా ప్రియురాలి యందును తర్వాత నామె యొక్క ప్రత్యవయవములయందును తర్వాత ఆనందసుధా సాగరమునందును, తర్వాత ఆనందబాష్పప్రవాహమందును మునిగెనని ఒక్క ఆధేయమునకు పెక్కు ఆధారములను జెప్పుట వలన పర్యాయాలంకారము.

సమాసములు ;

ప్రతిప్రతీకం : ప్రతీకే ప్రతీకే = ప్రతిప్రతీకం.

అంతరానందసుధాసముద్రేః : అంతఃఆనందః = అంతరానందః, అంతరానంద ఏవ సుధా = అంతరానందసుధా. అంతరానంద సుధాయాః సముద్రః = అంతరానందసుధాసముద్రః. తస్మిన్ = అంతరానందసుధా సముద్రే.

ప్రమోదాశ్రు పరంపరాయాం : ప్రమోదస్య అశ్రూణి = ప్రమోదాశ్రూణి. ప్రమోదాశ్రూణాం పరంపరా = ప్రమోదాశ్రుపరంపరా. తస్యాం = ప్రమోదాశ్రు పరంపరాయామ్,

నృపస్య : నృాన్పాతీతి = నృపః, తస్య = నృపస్య,

భావము :

ఆ నలమహారాజు యొక్క నేత్రములు తొలుత నా దమయంతిపైనను, తర్వాత నామె యొక్క యవయవములన్నింటి మీదను, పిదప నంతఃకరణమునందుఁ గల్గిన యానంద సుధాసాగరమందును, చివర నానందబాష్ప ప్రవాహమందును క్రమముగా మునిగినవి. ॥౨॥

శ్లో॥ బ్రహ్మాఽద్వయస్యాన్వభవత్ప్రమోదం
రోమాగ్ర ఏవాగ్ర నిరీక్షితేఽస్యాః।
యథౌచితీత్థం తదశేషదృష్టా
వథస్మరాద్వైతముదం తథాఽసౌ॥ ౩

ప॥వి॥ బ్రహ్మాద్వయస్య । అన్వభవత్ । ప్రమోదం । రోమాగ్రే । ఏవ । అగ్ర నిరీక్షితే । అస్యాః । యథా । ఔచితీ । ఇత్థం । తదశేషదృష్టౌ । అథ । స్మరాద్వైతముదం । తథా । అసౌ.

టీక॥ అసౌ = ఈనలుఁడు, అస్యాః = ఈ దమయంతియొక్క, రోమాగ్రే ఏవ = రోమములకొన, అగ్రనిరీక్షితేసతి; అగ్ర = మొదట, నిరీక్షితేసతి = చూడఁబడగనే, బ్రహ్మాద్వయస్య = బ్రహ్మైక్యముయొక్క, ప్రమోదం = ఆనంధమును, అన్వభవత్ = అనుభవించెను. అథ = పిదప, ఇత్థం = ఇట్లు, తదశేషదృష్టౌ; తత్ = ఆదమయంతియొక్క, అశేష దృష్టౌ = సకలదర్శనము, సత్యాం = కాగా, (లేదా) తత్ = ఆ రోమ ములయొక్క, అశేషదృష్టౌ = సకలదర్శనము, సత్యాం = కాగా; యథా = ఎట్లు, ఔచితీ = ఔచిత్యము (భవతి = అగునో) తథా = అట్లు, స్మరాద్వైతముదం; స్మరాద్వైత = మన్మథులోనైక్యముఁ జెందుట వలని, ముదం = ఆనందమును, అన్వభవత్ = అనుభవించెను.

వి॥ బ్రహ్మానందమునకు, స్మరానందమునకు నొక్క నలుఁడను నధికరణ మందు క్రమముగా స్థితినిఁజెప్పుటవలన పర్యాయాలంకారము.

సమాసములు:

బ్రహ్మాద్వయస్య: న విద్యతే ద్వయం యస్యతత్ = అద్వయం. బ్రహ్మైవ అద్వయం = బ్రహ్మాద్వయం. తస్య = బ్రహ్మాద్వయస్య.

రోమాగ్రే: రోమ్ణామగ్రం = రోమాగ్రం, తస్మిన్ = రోమాగ్రే.

అగ్రనిరీక్షితే: అగ్రేనిరీక్షితం = అగ్రనిరీక్షితం, తస్మిన్ = అగ్ర నిరీక్షితే. *ఔచితీ:* ఉచితస్య భావః = ఔచితీ. *తదశేషదృష్టౌ:* నశేషః = అశేషః;

తస్యాః అశేషః = తదశేషః, తదశేషస్యదృష్టిః = తదశేషదృష్టిః. తస్యాం = తదశేషదృష్టౌ.

లేదా

న శేషః = అశేషః. తేషామశేషః = తదశేషః. తదశేషస్యదృష్టిః = తదశేషదృష్టిః. తస్యాం = తదశేషదృష్టౌ. స్మరాద్వైతముదం: ద్వయోర్భావః = ద్వితా. ద్వితైవ = ద్వైతం. నద్వైతం = అద్వైతం, స్మరఏవఅద్వైతం = స్మరాద్వైతం. స్మరాద్వైతస్యముత్ = స్మరాద్వైతముత్. తామ్ = స్మరాద్వైతముదమ్.

భావము :

ఈ నలమహారాజు దమయంతియొక్క రోమాగ్రములనుఁ దొలుతఁ జూడగనే, బ్రహ్మానందము ననుభవించెను. తర్వాత నామె రోమములను సమగ్రముగాఁ జూచినవాడై యౌచిత్యము ననుసరించి స్మరైక్యముఁబొంది స్మరానందము ననుభవించెను. ఇచ్చట బ్రహ్మానందముకంటె స్మరానంద మధికమనియు, రోమాగ్రమువకంటె సమగ్రరోమము లధిక మనియు వివక్షింపఁబడినది. అల్పదర్శనమువలన ననగా, నల్పమైన రోమాగ్ర మును దర్శించుటవలన నల్పమైన యానందము, అధికమైన రోమములనుఁ జూచుటవలన నధికమైన యానందము గల్గినది. ఇదియౌచిత్యముతో నొప్పినది. ॥3॥

శ్లో॥ వేలామతిక్రమ్య పృథుం ముఖేందో
రాలోక పీయూషరసేన తస్యాః।
నలస్య రాగాంబునిధౌ వివృద్ధే
తుంగౌ కుచావాశ్రయతి స్మ దృష్టిః॥ ४

ప.వి॥ వేలామ్ । అతిక్రమ్య । చిరం । ముఖేందోః । ఆలోకపీయూషరసేన । తస్యాః । నలస్య । రాగాంబునిధౌ । వివృద్ధే । తుంగౌ । కుచౌ । ఆశ్రయతి । స్మ । దృష్టిః.

టీక॥ నలస్య=నలునియొక్క, దృష్టిః=చూపు, తస్యాః = ఆ దమయంతి యొక్క, ముఖేందోః=ముఖచంద్రునియొక్క, ఆలోకపీయూషరసేన; ఆలోక=దర్శనము (వెలుగు) అనెడి, పీయూషరసేన = అమృతరసముచే, రాగాంబునిధౌ = అనురాగసాగరము, పృథుం = గొప్పదైన, వేలాం=గట్టును, (మర్యాదను) అతిక్రమ్య=దాటి, వివృద్ధేసతి=వర్ధిల్లగా, తుంగౌ = ఎత్తైన, కుచౌ = స్తనములను, ఆశ్రయతిస్మ= ఆశ్రయించుచుండినది.

వి॥ ఇచ్చట చంద్రోదయమునందు సముద్రము గట్టును పొరలిపొంగునపుడు, అందలి మనుష్యుడు ఎత్తైయిన స్థానము నాశ్రయించు ననువృత్తాంతము, దమయంతి ముఖచంద్రునిచే ననురాగ సాగరము పొంగి గట్టును మించగా, నలునిదృష్టి తాను మునుగుదునను భయముచే నెత్తైయిన యామెకుచముల నాశ్రయించినదను ప్రకృత వృత్తాంతముచే స్ఫురించు చున్నదికాన సమాసోక్త్యలంకారము.

దృష్టికి వాస్తవముగా తాను మునుగుదు నను భయములేక పోయినను, ఆ భయముచేతనో యన్నట్లు దమయంతియొక్క కుచముల నాశ్రయించెనని చెప్పుటవలన నుత్ప్రేక్ష. ఆ సమాసోక్తివలన నుత్ప్రేక్ష వ్యక్తమైనది గాన నలంకారముచే నలంకార ధ్వని.

సమాసములు:

ముఖేందోః: ముఖమేవ ఇందుః=ముఖేందుః, తస్య=ముఖేందోః. *ఆలోకపీయూషరసేన:* ఆలోకఏవపీయూషమ్=ఆలోకపీయూషమ్. ఆలోకపీయూషస్యరసః = ఆలోకయూషరసః. తేన. ఆలోకపీయూషరసేన. *రాగాంబునిధౌ:* రాగస్య అంబునిధిః = రాగాంబునిధిః. తస్మిన్= రాగాంబునిధౌ.

భావము:

నలునిదృష్టి దమయంతీ ముఖచంద్రుని దర్శనము (ప్రకాశము) అను

నమృతము నాస్వాదించుటచే, వర్ధిల్లిన యనురాగసాగరము, గట్టును పొరలి పొంగ , మునిగిపోయెద నను భయముచే నామెయొక్క యెత్తైన స్తనముల నాశ్రయించినది. తొలుత నామె మోముపైఁ బడిన నలునిదృష్టి యామె స్తనములపైఁ బడినదని భావము. ॥౪॥

శ్లో॥ మగ్నా సుధాయాం కిము తన్ముఖేందో
ర్లగ్నా స్థితా తత్కుచయోః కిమంతః।
చిరేణ తన్మధ్యమముంచతాస్య
దృష్టిః క్రశీయః స్ఖలనాద్భియాను॥ ౫

ప॥వి॥ మగ్నా । సుధాయాం । కిమ్ । ఉ । తన్ముఖేందోః । లగ్నా । స్థితా । తత్కుచయోః । కిమ్ । అంతః । చిరేణ । తన్మధ్యమ్ । అముంచత । అస్య । దృష్టిః । క్రశీయః । స్ఖలనాత్ । భియా । ను ।

టీక॥ అస్య = ఈ నలునియొక్క, దృష్టిః = దృష్టి, తన్ముఖేందోః; తత్ = ఆదమయంతి యొక్క, ముఖేందోః = ముఖచంద్రుని యొక్క, సుధాయాం = అమృతమందు, మగ్నాకిము = మునిగినదా యేమి? తత్కుచయోః; తత్ = ఆ దమయంతియొక్క, కుచయోః = స్తనములయొక్క, అంతః = మధ్య, లగ్నా = తగుల్కొనినదై, స్థితాకిము = నిలచినదా యేమి? (కించ = మఱియు) క్రశీయః = మిక్కిలికృశించిన, తన్మధ్యం;, తత్ = ఆదమయంతియొక్క, మధ్యం = నడుమును, స్ఖలనాత్ = తొట్రుపాటువలని, భియాను = భయముచేతనోయనునట్లు, చిరేణ = చాలకాలమునకు,అముంచత = విడచిదది.

వి॥ నలునిదృష్టి యాదమయంతి ముఖచంద్రుని యమృతమందు మనిగినదా యేమి, యని హేతువుకాని దానిని విలంబమునకు హేతువుగాఁ జెప్పుట వలన హేతూత్ప్రేక్ష.

అట్లే ఆనలుని దృష్టి ఆదమయంతి చనుదోయి నడుమ నిరుకుకొనినదా యేమి యని హేతువుకాని దానిని, విలంబమునకు హేతువుగాఁజెప్పుట వలన నిదియు హేతూత్ప్రేక్ష.

అట్లే ఆనలునిదృష్టి యాదమయంతి యొక్క సన్నని నడుమునుండి జారిపడెదనను భయముతో కూడియుండినదా యేమి యని హేతువు కాని దానిని ఆలస్యమునకు హేతువుగా జెప్పుట వలన నిచ్చటఁగూడ హేతూత్ప్రేక్ష ఇట్లు మూడు ఉత్ప్రేక్షల కిట సంసృష్టి.

సమాసములు :

తన్ముఖేందోః : తస్యాః ముఖం, తన్ముఖమ్. తన్ముఖమేవఇందుః. తన్ముఖే·దుః = తస్య = తన్ముఖేందోః.

తత్కుచయోః : తస్యాఃకుచౌ = తత్కుచౌ. తయోః = తత్కుచయోః.

తన్మధ్యం : తస్యాః మధ్యః = తన్మధ్యః. తమ్ = తన్మధ్యమ్

క్రశీయః : అత్యంతం కృశం క్రశీయః. తత్. క్రశీయః.

భావము :

ఆ నలమహారాజు యొక్క దృష్టి చిరకాలము దమయంతి ముఖచంద్రుని చూచుచునేయుండి యెంతకాలమునకు తిరిగి రానందువలన నది ఆ ముఖ చంద్రుని యమృత ప్రవాహమందు మునిగిపోయెనా యని భావింపవలసి వచ్చినది. అటనుండి యెట్లో మఱలివచ్చిన యాదృష్టి చనుదోయిపై ప్రసరించినది అచ్చటఁ గూడఁ జాలవిలంబము చేసినది. అందువలన చనుదోయి మధ్య భాగము చాలఇరుకైనదిగాన దాని యందు నిరుకుకొనిపోయినదా యని భావింపవలసి వచ్చినది. ఆటనుండి యెట్లనో మఱలినను, తర్వాత నామెయొక్క మిక్కిలి సన్నని నడుముపై వాలి యటనుండియు వెంటనే తిరిగిరాలేదు. అందు వలన నాదృష్టి దమయంతియొక్క సన్నని నడుముపై నడచునపుడు జారిపడెదనను భయముతో మిక్కిలి మెలకువతో, త్రాటిమీదన గారడివలె నడచుట వలన నాలస్యము చేసినదా యని భావింపవలసి వచ్చినది. ఇట్లు వర్ణించుటవలన దమయంతి యొక్క నెమ్మోము సొబగు, చనుగవసొంపు నెన్నడుము చెన్ను ద్యోతితములు ॥౩॥

శ్లో॥ ప్రియాఙ్గపాంథా కుచయోర్నివృత్య
నివృత్యలోలా నలదృక్ భ్రమంతీ।
బభౌతమాం తన్మృగనాభిలేప
తమః సమాసాదిత దిగ్భ్రమేవ॥ ౬

ప॥వి॥ ప్రియాఙ్గపాంథా । కుచయోః । నివృత్య । నివృత్య । లోలా । నలదృక్ భ్రమంతీ। బభౌతమాం । తన్మృగనాభిలేపతమః సమాసాదితదిగ్భ్రమా । ఇవ.

టీక॥ ప్రియాఙ్గపాంథా; ప్రియా = ప్రియురాలైన దమయంతియొక్క, అంగ = అవయవముల యందు, పాంథా = నిత్యము నడచెడిబాటసారియై, లోలా = ఆశగలదైన, నలదృక్ = నలునియొక్క దృష్టి, కుచయోః = స్తనములయందు, నివృత్యనివృత్య = మరలిమరలి, భ్రమంతీ = తిరుగుచు, తన్మృగనాభిలేపతమః సమాసాదిత దిగ్భ్రమాఇవ, తత్ = ఆ స్తనముల యందలి, మృగనాభి = కస్తూరియొక్క, లేప = లేపనమనెడి, తమః = చీకటిచే, సమాసాదిత = పొందిపడబడిన, దిగ్భ్రమాఇవ = దిగ్భ్రాంతి కలదియో యనునట్లు, బభౌతమాం = మిక్కిలి ప్రకాశించినది.

వి॥ ఇచ్చట స్తనలేపమైన కస్తూరియను చీకటిచే, దిగ్భ్రమ గలుగక పోయినను దిగ్భ్రమ కలిగినట్లు వర్ణించుటచే ఉత్ప్రేక్షాలకారము; ఇవశబ్ద ప్రయోగముచే నది వాచ్యము.

కస్తూరిని చీకటిగా చెప్పుటవలన రూపకాలంకారము.

సమాసములు :

ప్రియాఙ్గపాంథా : ప్రియాయాఃఅఙ్గాని = ప్రియాఙ్గాని. పంథానం గచ్ఛతీతి పాంథా. ప్రియాఙ్గేషు పాంథా = ప్రియాఙ్గపాంథా.

నలదృక్ : నలస్యదృక్ = నలదృక్

బభౌతమాం : అతిశయేనబభౌ = బభౌతమాం.

తన్మృగనాభిలేపతమః సమాసాదితదిగ్భ్రమా : మృగనాభేఃలేపః = మృగనాభిలేపః. తయోఃమృగనాభిలేపః = తన్మృగనాభిలేపః. తన్మృగ

నాభిలేపఏవతమః = తన్మృగనాభిలేపతమః, తన్మృగనాభిలేపతమసాసమాసాదితః = తన్మృగనాభిలేప తమస్సమాసాదితః. దిశుభ్రమః = దిగ్భ్రమః. తన్మృగనాభిలేప తమస్సమాసాదితః, దిగ్భ్రమః యయాసా = తన్మృగనాభిలేప తమఃస్సమాసాదితదిగ్భ్రమా.

భావము :

ఆ నలునిదృష్టి నిరంతరము దమయంతియొక్క యవయవములపై సంచరించుచు, నాక బాటసారివలెనైనది. ఆదృష్టి యాదమయంతియొక్క సుందరావయవములను జూడఁదృష్టగలదై ఆమె చనుదోయినుండి మఱలి తిరుగుచు, నందలి కస్తూరి కాలేపమనెడి చీకటివలన దిగ్భ్రమంజెందినదో యను నట్లు భాసించినది. కస్తూరి నల్లగానుండుటవలన చీకటితోఁ బోల్చబడినది. ॥౬॥

శ్లో॥ విభ్రమ్య తచ్చారునితమ్బచక్రే
దూతస్య దృక్ తస్యఖలుస్ఖలన్తీ।
స్థిరా చిరాదాస్త తదూరు రంభా
స్తమ్భావుపాశ్లిష్య కరేణ గాఢమ్॥ ౭

ప॥వి॥ విభ్రమ్య । తచ్చారుని తమ్బచక్రే । దూతస్య । దృక్ । తస్య । ఖలు । స్ఖలన్తీ । స్థిరా । చిరాత్ । ఆస్త । తదూరురమ్భాస్తమ్భౌ। ఉపాశ్లిష్య। కరేణ । గాఢమ్.

టీక॥ దూతస్య = దూతయైన, తస్య = ఆ నలునియొక్క, దృక్ = చూపు, తచ్చారుని తమ్బచక్రే; తత్ = ఆ దమయన్తియొక్క, చారు = అందమైన, నితమ్బ = కటిపశ్చాద్భాగమనెడి, చక్రే = చక్రమందు, విభ్రమ్య = తిరిగి, స్ఖలన్తీ = తొట్రుపాటునుఁబొందినదై, తదూరురమ్భాస్తమ్భౌ, తత్ = ఆ దమయన్తియొక్క, ఊరు = తొడలనెడి, రమ్భాస్తమ్భౌ = అరటిచెట్ల స్తంభములను, కరేణ = కిరణముచే (నేత్రకిరణములచే) హస్తముచేతను, గాఢం = గట్టిగా, ఉపాశ్లిష్య = కౌగలించుకొని, చిరాత్ = చాలకాలము, ఆస్త (ఖలు) = ఉండినగి (గదా.)

వి॥ ఇచ్చట దృక్ యనిదృష్టి శబ్దము స్త్రీలిఙ్గము నందుండుటవలన నాట్యలాడెడి బాలిక స్ఫురణకు వచ్చుచున్నది. దృష్టికిచ్చిన విశేషణములు,

బాలికకుఁగూడ సరిపడును. నితమ్బ చక్రముపై భ్రమించిన దృష్టి తొట్రుపాటుపడుచు దమయంతి యొక్క తొడలనెడి యరటి స్తంభము లనుఁ బట్టుకొని నిలచెనని చెప్పుటయును ప్రస్తుతవృత్తాన్తముచే రంగుల రాట్నము మున్నగు చక్రములయందు కూర్చొని యాట్లాడుటచే కన్నులు తిరిగి పడఁబోయిన బాలిక, ప్రక్కనున్న స్తంభములనుఁ బట్టుకొని నిలబడునట్టి యప్రస్తుతవృత్తాన్తము ప్రతీయమానముగాన సమాసోక్త్యలఙ్కారము. ''తదూరు స్తమ్భౌ'' అను నెడ నూరువులను స్తంభములుగా రూపించుటవలన రూపకాలఙ్కారము. దీనితో నమాసోక్తికి సఙ్కరము.

సమాసములు

తచ్చారునితమ్బచక్రే: నితమ్బఏవచక్రం=నితమ్బచక్రం. తస్యాః చారునితమ్బచక్రం=తచ్చారునితమ్బచక్రం. తస్మిన్ =తచ్చారునితమ్బచక్రే.

తదూరు స్తమ్భౌ : ఊరూఏవ స్తమ్భౌ = ఊరు స్తమ్భౌ. తస్యాః ఊరు స్తమ్భౌ=తదూరు స్తమ్భౌ. తౌ తదూరు స్తమ్భౌ.

భావము :

నలునిదృష్టి యా దమయంతి కటిపశ్చాద్భాగమనెడి చక్రముపై వాలి గిరగిర తిరుగుటచే, కన్నులు తిరిగి పడఁబోయినదై యామె యొక్క తొడలనెడు అరటి కంబములను బట్టుకొని పడకుండ తప్పించుకొని దానినిఁ గౌగలించుకొనుచు నిలచినవి. అనగా నలుని దృష్టి తొలుత దమయంతియొక్క నితమ్బముపైనను, తర్వాత నామె తొడలపైన నానినదని యాశయము ॥౭॥

శ్లో॥ వాసః పరంనేత్రమహం ననేత్రం
కిముత్వమాలిఙ్గయ తన్మయాఽపి।
ఉరోనితమ్బౌరు కురుప్రసాద
మితీత సాతత్పదయోః పపాత॥ ౮

ప॥వి॥ వాసః । పరం । నేత్రమ్ । అహం । న । నేత్రం । కిమ్ । ఉ ।

త్వమ్ । ఆలిఙ్గయ । తత్ । మయా । అపి । ఉరోనితమ్బోరు । కురు । ప్రసాదమ్ । ఇతి । ఇవ । సా । తత్పదయోః । పపాత.

టీకా॥ (హే భైమి = ఓదమయన్తీ) వాసఃపరం; వస్త్రమే, నేత్రమ్ = ఆచ్ఛాదనమాః (నేత్రము) అహం = నేను, (దృష్టి) నేత్రం = నేత్రము (వస్త్రము) నకిము = కానేరనాః (తప్పక కాఁగలను). తత్ = అందువలన అనగా, రెంటికిని నేత్రత్వము సమానముకాన, మయాఽపి = నా చేతను, ఉరోనితమ్బోరు; ఉరః = వక్షఃస్థలమును, నితమ్బ = నితమ్బమును, ఊరూ = తొడలను, ఆలిఙ్గయ = కౌగలింపఁజేసికొనుము. ప్రసాదమ్ = కౌగలింపఁ జేసికొనుట యను ననుగ్రహము, కురు = చేయుము, ఇతీవ = ఇట్టి తలంపుతోడనోయనునట్లు, సా = ఆనలుని దృష్టి, తత్పదయోః; తత్ = ఆదమయన్తియొక్క, పదయోః = పాదములయందు, పపాత = పడినది.

వి॥ పాదములయందుఁ బడుటకు అనుగ్రహమునుఁ గోరుట హేతువుకాక పోయినను హేతువుగాఁ జెప్పుటవలన హేతూత్ప్రేక్ష. వ్యఞ్జకమైన ఇవ శబ్దప్రయోగమువలన నిది వాచ్యము.

సమాసములు :

ఉరోనితమ్బోరు : ఉరశ్చ, నితమ్బశ్చ, ఊరూచఏషాం సమాహారః = ఉరోనితమ్బోరు. తత్ = ఉరోనితమ్బోరు.

తత్పదయోః : తస్యాఃపదే = తత్పదే. తయోః = తత్పదయోః

భావము :

ఓదమయన్తీ నీ యురము మున్నగు నవయవములనుఁ గప్పునట్టి వస్త్రమే నేత్రమాః నేను అనగా దృష్టియైన నేను వస్త్రముకానాః (నేత్రశబ్దమునకు వస్త్రమనియు నర్థము గలదను విషయమిట గమనీయము.) వస్త్రమను నర్థము గల నాచేత అనగా దృష్టిచే, నీయురము, నితంబము ఊరువులనెడి యవయవముల నాచ్ఛాదపఱచుకొని కౌగలించుకొనుము, ఇట్లు కౌగలించుకొనుట యను ననుగ్రహమును నాకుఁ గల్పింపుము. అని ప్రార్థించుచున్నదో యనునట్లు నలుని

దృష్టి. ఆమె పాదములపైఁబడినది. ఇతరములగు నవయవములనుఁ జూచిన విధముగనే, ఆమెయొక్క పాదములనుకూడ నలుఁడు చూచెనని యాశయము ॥౮॥

శ్లో॥ దృశోర్యథాకామమథోపహృత్య
సప్రేయసీమాలికులం చ తస్యాః।
ఇదం ప్రమోదాద్భుత సంభృతేన
మహీమహేన్ద్రో మనసా జగాద॥

ప॥వి॥ దృశోః । యథాకామమ్ । అథ । ఉపహృత్య । సః । ప్రేయసీమ్ । ఆలికులం । చ । తస్యాః । ఇదం । ప్రమోదాద్భుతసంభృతేన । మహీమహేన్ద్రః । మనసా । జగాద ।

టీక॥ అథ = పిదప, మహీమహేన్ద్రః = భూమికినింద్రుఁడైన, సః = ఆనలుఁడు, దృశోః = తననేత్రములకు, ప్రేయసీం = ప్రీతినిఁగొల్పు నట్టి దమయన్తిని, తస్యాః = ఆమెయొక్క, ఆలికులంచ = చెలికత్తెల సమూహమును, యథాకామం = కోరినంత, ఉపహృత్య = ఉపహారము అనగా బలినిగా, గావించుకొని అనగా యథేచ్ఛముగాఁజూచి, ప్రమోదాద్భుతసంభృతేన; ప్రమోద = సంతోషము, అద్భుత = ఆశ్చర్యము, అనువానిచే, సంభృతేన = నిండిన, మనసా = మనస్సుచే, ఇదం = చెప్పఁబోవు విషయమును, జగాద = చెప్పెను.

సమాసములు :

యథాకామమ్ : కామమనతి క్రమ్య = యథా కామమ్.

ఆలికులమ్ : ఆలీనాంకులమ్ = ఆలికులమ్. తత్ = ఆలికులమ్.

ప్రమోదాద్భుతసంభృతేన: ప్రమోదశ్చ, అద్భుతంచ = ప్రమోదాద్భుతే. ప్రమోదాద్భుతాభ్యాం సంభృతమ్ = ప్రమోదాద్భుత సంభృతమ్. తేన = ప్రమోదాద్భుత సంభృతేన.

మహీమహేంద్రః : మహ్యాః మహేంద్రః = మహీ మహేంద్రః.

భావము :

అనలుఁడు తనకు నేత్రప్రీతికరముగానున్న నాదమయన్తిని ఆమె చెలికత్తెలనుఁ దనివితీర తన నేత్రములకు విందుగావించుకొని యానందముతోఁడను నాశ్చర్యముఁతోడను నిండిన మనస్సుగలవాడై చెప్పఁబోవు ప్రకారము పలుకనారంభించెను. ॥౯॥

శ్లో॥ పదే విధాతుర్యదిమన్మథో వా
మమా౽భిషిచ్యేత మనోరథో వా।
తదాఘటేతా౽పి నవాతదేతత్
ప్రతిప్రతీకాద్భుత రూపశిల్పమ్॥ ౧౦

ప॥వి॥ పదే। విధాతుః । యది। మన్మథః । వా। మమ। అభిషిచ్యేత। మనోరథః। వా । తదా । ఘటేత । అపి । న । వా । తత్ । ఏతత్ । ప్రతిప్రతీకాద్భుత రూపశిల్పమ్.

టీక॥ విధాతుః = సృష్టికర్తయగు బ్రహ్మయొక్క స్థానమున, మన్మథోవా = మన్మథుఁడుగాని, మమ = నాయొక్క, మనోరథోవా = మనోరథముగాని, అభిషిచ్యేత యతి = అభిషిక్తము గావింపఁబడినచో, తదా = అప్పుడు, తత్ = ఆ ప్రసిద్ధమైన, ఏతత్ = సమీపమందున్న, ప్రతిప్రతీకాద్భుత రూపశిల్పం, ప్రతిప్రతీక = ఒక్కొక్క యవయవమునందును, అద్భుత = అచ్చెరువుఁగొల్పు, రూపశిల్పమ్ = రూపమును అనగా ఆకృతిని సృజించుట, ఘటేతా౽పి = సంభవింపవచ్చును, నవా ఘటేత = సంభవింపకనుఁ బోవచ్చును.

వి॥ దమయన్తి రూపమునకు బ్రహ్మ సృష్టి సంబంధమున్నను లేదని చెప్పుటవలనను, మన్మథునకు మనోరథమునకును సంబంధము లేకపోయినను, సంబంధము గల్పించుటచేతను రూపకాతిశయోక్తి ప్రభేదము.

సమాసములు :

ప్రతిప్రతీకాద్భుతరూపశిల్పమ్ : ప్రతీకే ప్రతీకే = ప్రతిప్రతీకం. రూపస్య శిల్పమ్ = రూపశిల్పమ్. అద్భుతంచ తత్ రూపశిల్పంచ = అద్భుత

రూపశిల్పం. ప్రతి ప్రతీకమ్, అద్భుత రూపశిల్పమ్ = ప్రతి ప్రతీకాద్భుతరూప శిల్పమ్.

భావము :

దమయన్తివంటి యపూర్వ సౌందర్య సృష్టిని జేయుటకు బ్రహ్మకూడ సమర్థుఁడు గాదు. ఇఁక బ్రహ్మ స్థానమున మన్మథుని నియమించినను, లేదా, నా మనోరథమును నియమించిననునట్టి రూపసృష్టి సాధ్యమగునో కాదో చెప్పలేము. అనగా, బ్రహ్మ సాధారణమైన వానిని సృజింపవచ్చును. కాని యింతటి యపూర్వ సౌందర్యనిధియగు దమయన్తిని సృజింపలేడనుట నిశ్చయము. ఇఁత సౌందర్యనిధియగు మన్మథుఁడా యపూర్వ సౌందర్య ఖనియైన దమయన్తిని సృజింపవచ్చు ననఁకొనవచ్చును. లేదా, మనోరథముచేత నట్టి యపూర్వరూప చిత్రణము గావింపవచ్చుననుకొనవచ్చును. కాని, వస్తుస్థితిలో నిదికూడ సంభావ్యము కాదు. ఏలయనగా నామె సౌందర్యసృష్టి మన్మథునకును సాధ్యముకాదు. మనస్సునకును సాధ్యముగాదు. అనగా, నా దమయన్తియొక్క సౌందర్యము సాటిలేనిదని యాశయము ॥౧౦॥

శ్లో॥ తరఙ్గిణీ భూమిభృతః ప్రభూతా
జానామి శృఙ్గారరసస్య సేయమ్।
లావణ్య పూరేఽజని యౌవనేన
యస్యాం తథోచ్చైః స్తనతా ఘనేన॥ ౧౧

ప॥వి॥ తరఙ్గిణీ । భూమిభృతః । ప్రభూతా । జానామి । శృఙ్గారరసస్య। సా । ఇయమ్ । లావణ్యపూరే । అజని । యౌవనేన । యస్యాం । తథా । ఉచ్చైస్తనతా । ఘనేన.

టీక॥ సా = ఆ, ఇయం = ఈ దమయన్తి, భూమిభృతః = భీమభూపతియను భూధరమునుండి యనగా పర్వతమునుండి, ప్రభూతా = పుట్టినట్టి, శృఙ్గారరస్య = శృఙ్గార రసముయొక్క, తరఙ్గిణీ = నది (అని), జానామి = తెలుసుకొనుచున్నాను.(అదియు క్తమే)యస్యాం = ఏ దమయంతియందు, తథా = అటువంటి, ఉచ్చైః స్తనతా = ఉన్నతములగు స్తనములను

గల్గియుండుట, తథా = అట్లు, ఘనేన = ఘనమైన, సంపూర్ణమైన, యౌవనేన (ఇవ) = యౌవనముచేత నెట్లో యట్లు లేదా యౌవనమనెడి, ఉచ్చైః స్తనతా; ఉచ్చైః = బిగ్గరగా, స్తనతా = గర్జించుచున్న, ఘనేన = మేఘముచే, లావణ్య పూరః = సౌందర్య ప్రవాహము, జనితః = పుట్టింపఁబడినది.

వి॥ ఇచ్చట భూమిభృతః యను నొక పదముచే భీమరాజును, భూమి భృత్తగు పర్వతముతో రూపించుటవలన శ్లిష్ట రూపకము. శృఙ్గార రస వాహినికాని దమయన్తిని, శృఙ్గార రసవాహినిగాఁ జెప్పుటవలన నుత్ప్రేక్ష. వ్యఞ్జకముగా "జానామి"నిఁ బ్రయోగించుటచే నిది వాచ్యము. యౌవనేన ఘనేనయని (యౌవన మనెడి మేఘముచేతనని) యౌవన మును, మేఘముతో రూపించుటవలన రూపకము. యౌవనము ఘనము, విడి విడి శబ్దములచే చెప్పఁబడుటవలన నిది వ్యస్తము. ఉచ్చైః స్తనతా యను శబ్దముచేత నున్నత స్తనవత్త్వము ఉన్నత గర్జన కర్తృ త్వము చెప్పఁబడుటవలన నిది శబ్దశ్లేష. ఈ శబ్దశ్లేషవలన దమయన్తి యందు, శృఙ్గార రసవాహినీత్వము ఉత్ప్రేక్షింపఁబడినది గాన నా యుత్ప్రేక్షతో శబ్దశ్లేషకు సఙ్కరము.

సమసములు :

భూమిభృతః : భూమిం బిభర్తీతి = భూమిభృత్, తస్మాత్ = భూమి భృతః

శృఙ్గారరసస్య: శృఙ్గారఇతిరసః = శృఙ్గారరసః. తస్య = శృఙ్గారరసస్య.

లావణ్యపూరః : లావణ్యమేవ పూరః = లావణ్యపూరః.

ఉచ్చైః స్తనతా: ఉచ్చైః స్తనౌయస్యాఃసా ఉచైః స్తనా. ఉచ్చైస్తనా యాఃవ భావః. ఉచ్చైస్తనతా = ఉచ్చైః స్తనతీతి = ఉచ్చైస్తనన్. తేన = ఉచైః స్తనతా.

భావము :

ఆదమయంతి భీమరాజనెడి పర్వతమునుండి యుద్భవించిన శృంగార రసవాహిని యని భావింతును; ఏలయనగాఁ ఆమెయందు సంపూర్ణమగు యౌవ

నముచేత నున్నతములగు స్తనములను కల్గియుండుట యను, నుచ్చైస్తనత ఎట్లు కల్పింపఁబడినదో, అట్లే ఆ సంపూర్ణ యౌవనమనెడి, ఉచ్చైర్గర్జనము చేయు మేఘముచే నా శృఙ్గారవాహినియందు లావణ్యమను ప్రవాహముద్భవింపఁజేయఁబడినది. గట్టిగా గర్జించు మేఘమెట్లు నదియందు ప్రవాహమును వర్ధిల్లఁజేయునో, యట్లే మన్మథుఁడు దమయన్తియనెడి శృఙ్గారరసవాహిని యందు సౌందర్యమును వర్ధిల్లఁజేసెనని యాశయము ॥౧౧॥

శ్లో॥ అస్యాం వపుర్వ్యూహ విధానవిద్యాం
కిం ద్యోతయామాస నవామవాప్తామ్ ।
ప్రత్యఙ్గ సఙ్గస్ఫుట లబ్ధభూమా
లావణ్య సీమా యదిమాముపాస్తే॥ ౧౨

ప॥వి॥ అస్యాం। వపుర్వ్యూహవిధానవిద్యాం । కిం। ద్యోతయామాస । నవామ్ । అవాప్తామ్ । ప్రత్యఙ్గసఙ్గస్ఫుటలబ్ధభూమా । లావణ్యసీమా । యది । మామ్ । ఉపాస్తే.

టీక॥ బ్రహ్మ=బ్రహ్మ, అవాప్తాం = తనచేనభ్యసింపఁబడిన. నవాం= నూతనమైన, వపుర్వ్యూహ విధానవిద్యాం: వపుః=శరీరము యొక్క, వ్యూహ=అవయవ సన్నివేశములను,విధాన=సృజించునట్టి, విద్యాం= విద్యను, అస్యాం=ఈ దమయంతి యందు, ద్యోతయామాసకిం= వెల్లడిపఱచుకొనెనా యేమి? యత్=ఏలయనగా ప్రత్యఙ్గ సఙ్గస్ఫుట లబ్ధభూమా; ప్రత్యఙ్గ=ఒక్కొక్క అవయవమును, సంగ=వ్యాపించుటచే, స్ఫుట=స్పష్టముగా,లబ్ధ=పొందఁబడిన,భూమా=ఆధిక్యముగల, లావణ్యసీమా=సౌందర్యమునకుపరమావధి, ఇమాం=ఈదమయన్తిని, ఉపాస్తే=సేవించుచున్నది.

సమాసములు :

వపుర్వ్యూహవిధానవిద్యామ్ : వపుషఃవ్యూహః = వపుర్వ్యూహః. వపుర్వ్యూహస్యవిధానం=వపుర్వ్యూహ విధానం.వపుర్వ్యూహ విధానస్య విద్యా= వపుర్వ్యూహ విధాన విద్యా. తాం= వపుర్వ్యూహవిధాన విద్యామ్.

ప్రత్యఙ్గసఙ్గస్ఫుటలబ్ధభూమా : అఙ్గేఅఙ్గే = ప్రత్యఙ్గం. ప్రత్యఙ్గం సఙ్గః = ప్రత్యఙ్గసఙ్గః.స్ఫుటంలబ్ధిః = స్ఫుటలబ్ధిః.బహోర్భావః = భూమ. ప్రత్యఙ్గసఙ్గేన స్ఫుటలబ్ధం = ప్రత్యఙ్గసఙ్గస్ఫుటలబ్ధం. ప్రత్యఙ్గసఙ్గస్ఫుటలబ్ధం భూమయయాసా = ప్రత్యఙ్గసఙ్గస్ఫుటలబ్ధభూమా.

లావణ్యసీమా : లావణ్యస్యసీమా = లావణ్యసీమా.

భావము :

బ్రహ్మ తాను చక్కగా నభ్యసించిన యసాధారణమైన శరీరావయవ నిర్మాణ విద్యను దమయంతి యందు ప్రకటించుకొనినాడాయేమి? ఏలయనగా, ఒక్కొక్క యవయవమునందును జక్కగా వ్యాపించిచక్కగా వికసితమైన సౌందర్య పరమావధి యీ దమయన్తిని సేవించుచున్నది, కాన బ్రహ్మ తాను నేర్చిన శరీరావయవ సన్నివేశ నిర్మాణ కళను నీమె యందు ప్రకాశ పఱచు కొనెనా యేమి? అని తోచుచున్నది. ॥౧౨॥

శ్లో॥ జమ్బాలజాలాత్ కిమకర్షి జమ్బూ
నద్యా న హారిద్రనిభప్రభేయమ్।
అప్యఙ్గయుగ్మస్య న సఙ్గచిహ్నా
మున్నీయతే దన్తురతాయదత్ర॥ ౧౩

ప॥వి॥ జమ్బాలజాలాత్ । కిమ్ । అకర్షి । జమ్బూనద్యా । న । హారిద్రనిభ ప్రభా । ఇయమ్ । అపి । అఙ్గయుగ్మస్య । న । సఙ్గచిహ్నమ్ । ఉన్నీయతే । దన్తురతా । యత్ । అత్ర.

టీక॥ హారిద్రనిభప్రభా; హారిద్ర = పసుపు రంగుగల వస్తువుతో, నిభ = సమానమైన, ప్రభా = కాంతిగల, ఇయమ్ = ఈ దమయన్తి, జమ్బూనద్యాః = మేరు పర్వతము ప్రక్కన ప్రవహించు జమ్బూనదియొక్క, జమ్బాలజాలాత్; జమ్బాల = అడుసుయొక్క, జాలాత్ = సమూహాము నుండి, నాఽకర్షి = లాగఁబడలేదా ఏమి? తప్పక లాగబడియే యుండును. యత్ = ఏలయనగా, అత్ర = ఈ దమయంతియందు, అఙ్గయుగస్య = రెండు అవయవములయొక్క, సఙ్గచిహ్నం = అతుకువలన కల్గునదైన

దన్తురతాఽపి = ఔన్నత్యము గూడ, నోన్నీయతే = ఊహింపఁబడుట లేదు.

సమాసములు :

జమ్బాలజాలాత్ : జమ్బాలస్యజాలం = జమ్బాలజాలం. తస్మాత్ జమ్బాలజాలాత్.

జమ్బూనద్యా : జమ్బూఇతినదీ = జమ్బూనదీ. తయా = జమ్బూనద్యా.

హారిద్రనిభప్రభః : హరిద్రయా రక్తం వస్తు = హారిద్రం. హారిద్రేణ సదృశీ = హారిద్రనిభా. హారిద్రనిభాప్రభాయస్యాస్సా = హారిద్రనిభప్రభా.

అఙ్గయుగ్మస్య : అఙ్గయోఃయుగ్మం = అఙ్గయుగ్మం. తస్య = అఙ్గయుగ్మస్య.

సఙ్గచిహ్నం : సఙ్గస్యచిహ్నమ్ = సఙ్గచిహ్నమ్.

దన్తురతా : దన్తురస్యభావః = దన్తురతా.

భావము :

పసుపుపచ్చని శరీరకాంతిగల యీ దమయన్తి, పసిడికొండ ప్రక్కన పారు జమ్బూనదియను పసిడియేటియొక్క బురదలనుండి లాగఁబడుటవలన, నీమెయొక్క శరీరమందలి యవయవముల యతుకులవలని మెట్టపల్లములు కానరాకయున్నదా యని తోచుచున్నది. అనగా నామెశరీరము బంగరువన్నె కల్గియుండుటయేగాక శరీరమందెచ్చటఁగూడ నంగముల యతుకులు కానరాక నునుపుగా నున్నదని యాశయము. ॥౧౩॥

శ్లో॥ సత్యేవసామ్యే సదృశాదశేషాద్
గుణాన్తరేణోచ్చకృషే యదఙ్గైః ।
అస్యాస్తతః స్యాత్తులనాఽపి నామ
వస్తు త్వమీషాముపమానమానః॥ ౧౪

ప॥వి॥ సతి । ఏవ । సామ్యే । సదృశాత్ । అశేషాత్ । గుణాన్తరేణ । ఉచ్చ కృషే । యత్ । అఙ్గైః । అస్యాః । తతః । స్యాత్ । తులనా । అపి నామ । వస్తు । తు । అమీషామ్ । ఉపమావమానః.

టీకా॥ యత్ = ఎందువలన, అస్యాః = ఈ దమయన్తి యొక్క, అఙ్గైః = అవయవములచేత, అశేషాత్ = సమస్తమైన, సదృశాత్ = సమానమైన చంద్రుఁడు మున్నగువానినుండి, గుణాన్తరేణ = ఏదియో యొక గుణ విశేషముచే, ఉచ్చకృషే = ఉత్కర్షింపబడుట, యనగామించియుండుట, (కలదో) తత్ = ఆయుత్కర్ష వలన ననగా, ఔన్నత్యమువలన, తులనాఽపి = సమముగఁ జేయుట, స్యాన్నామ = అగునా? కాజాలదు. ఉన్నతమైనది ఉన్నతముకానిదానితో నెట్లు సమమగును! (ఏలయనగా) వస్తుతః = నిజస్థితియందు, అమీషాం = ఈ దమయన్తియొక్క యవయవములకు, ఉపమా = పోలిక, అవమానః = అవమానము, తిరస్కరణము.

సమాసములు :

గుణాన్తరేణ : అన్యః గుణః = గుణాన్తరం, తేన = గుణాన్తరేణ.

భావము :

ఈ దమయన్తియొక్క యఙ్గములు తమకు సమానములైన చంద్రుఁడు మున్నగు వానితో, నేదియోయొక గుణవిశేషముతో, వానిని మించియే యుండినవి. అనగా నా చంద్రాదులకంటె నున్నతముగనే యుండినవి, ఇఁక నున్నతములైన దమయన్తి యఙ్గములకు నున్నతములుకాని చంద్రాదులతో సమత్వ మెట్లుకల్గును. మెట్ట పల్లములు రెండు సమములు కాదుగదా? వాస్తవముతో నామె యవయవములను పోల్చిచెప్పుట యవమానమే. ఏలయనగా, లోకమున, నుత్కృష్ట వస్తువులను నికృష్టములతోఁ బోల్చుట తగదుగదా.॥౧౪॥

శ్లో॥ పురాకృతి స్త్రైణమిమాంవిధాతు
మభూద్విధాతుః ఖలుహస్తలేఖః ।
యేయంభవద్భావి పురన్ధ్రి సృష్టిః
సాఽస్యైయశస్తజ్జయజం ప్రదాతుమ్॥ ౧౫

ప॥వి॥ పురాకృతి । స్త్రైణమ్ । ఇమాం । విధాతుమ్ । అభూత్ । విధాతుః । ఖలు । హస్తలేఖః । యా । ఇయం । భవద్భావిపురన్ధ్రి । సృష్టిః । సా । అస్యై । యశః । తజ్జయజం । ప్రదాతుమ్.

టీక। విధాతుః = బ్రహ్మకు, పురాకృతి = పూర్వసృష్టియైన, స్త్రైణం = స్త్రీ సమూహము, ఇమాం = ఈ దమయన్తిని, విధాతుం = సృజించుటకు, హస్తలేఖః = హస్త కౌశలమునలవరచుటకై చిత్రాది రచనలకు ముందు వ్రాయఁబడు రచనగా, అభూత్ ఖలు = ఉండెనుగదా. (మఱియు) యా = ఏ, ఇయం = ఈ, భవత్ భావి పురన్ధ్రిసృష్టిః; భవత్ = వర్తమాన కాలమునకు సంభంధించినదియు, భావి = భవిష్యత్కాలమునకు సంబంధించినదియునగు, పురన్ధ్రిసృష్టిః = స్త్రీల సృష్టి ఏదికలదో, సా = అది, అస్యై = ఈ దమయన్తికి, తజ్జయజం = వర్తమాన భవిష్యత్కాలపుస్త్రీలనుఁ జయించుటవలనఁగల్గిన, యశః = కీర్తిని, ప్రదాతుం = ఇచ్చుటకై యుండినది.

వి॥ బ్రహ్మయొక్క తొల్లిటి స్త్రీ సృష్టి దమయన్తి యొక్క సృష్టిని నభ్యసించుటకైన హస్తలేఖ యని తొల్లిటిసృష్టియందు హస్తలేఖత్వము నారోపించుటవలన నిదర్శన. తొల్లిటి సృష్టి దమయన్తి నిర్మాణముకాక పోయినను, అయినట్లు చెప్పుటవలన, నుత్ప్రేక్ష. ఈ యుత్ప్రేక్ష నిదర్శనచే ననుప్రాణితము.

వర్తమాన భావి స్త్రీ సృష్టికి వారియశోవిజయము ఫలము కాక పోయినను, ఫలముగాఁ జెప్పుట వలన ఫలోత్ప్రేక్ష.

సమాసములు :

పురాకృతిః : పురాకృతిః యస్య తత్ = పురాకృతి.
స్త్రైణమ్ : స్త్రీణాంసమూహః స్త్రైణమ్.
హస్తలేఖః హస్తస్యలేఖః = హస్తలేఖః.
భవద్భావిపురన్ధ్రిసృష్టిః : భవన్తీచ సాభావినీచ భవద్భావినీ. పురన్ధ్రీణాంసృష్టిః = పురన్ధ్రిసృష్టిః. భవద్భావినీచ సా పురన్ధ్రిసృష్టిః = భవద్భావి పురన్ధ్రిసృష్టిః.

తజ్జయజమ్: తాసాంజయః = తజ్జయః. తజ్జయాత్ జాయతఇతి = తజ్జయజమ్. తత్ = తజ్జయజమ్.

భావము :

బ్రహ్మయొక్క పూర్వసృష్టిలోని స్త్రీసమూహము దమయంతియొక్క సృష్టికి నభ్యాసమిచ్చెడి పూర్వరచనవంటిది. వర్తమాన స్త్రీసృష్టియు భవిష్యత్ స్త్రీసృష్టియు, వారి జయమువలని యశస్సును దమయన్తికి లభింపఁజేయుట కుద్దేశింపఁబడినది. కాన దమయంతికి సమానమైన సుందరి భూతభవిష్యద్వర్తమాన కాలములయందు లేదని తాత్పర్యము ॥౧౫॥

శ్లో॥ భవ్యాని హానీరగురేతదఙ్గాత్
యథాయథాఽనర్తి తథా తథా తైః।
అస్యాధికస్యోపమయోపమాతా
దాతాప్రతిష్ఠాం ఖలు తేభ్య ఏవ॥ ౧౬

ప॥వి॥ భవ్యాని । హానీః । అగుః । ఏతదఙ్గాత్ । యథా । యథా । అవర్తి । తథా । తథా । తైః । అస్య । అధికస్య । ఉపమయా । ఉపమాచా । తాతా । ప్రతిష్ఠాం । ఖలు । తేభ్యః । ఏవ ।

టీక॥ భవ్యాని = సుందరములైన చంద్రాద్యుపమానములు,ఏతదఙ్గాత్;ఏతత్ = ఈ దమయంతియొక్క, అఙ్గాత్ = అవయవములనుండి, యథాయథా = ఎట్లుఎట్లు, హానీః = తక్కువ తనములను, అగుః = పొందినవో, తథాతథా = అట్లట్లే, తైః = ఉపమానములగు చంద్రాదులచే, అనర్తి = నృత్యము చేయఁబడినది. ఉపమాతా = పోల్చునట్టికవి, అధికస్య = అధికమైన అనగా శ్రేష్ఠమైన, అస్య = ఈ దమయంతియొక్క అవయవమునకు, ఉపమయా = పోల్చుటచే, తేభ్యఏవ = చంద్రాదులకే, ప్రతిష్ఠాం = ప్రతిష్ఠను, దాతాఖలు = ఇచ్చువాడుగదా.

భావము :

దమయన్తియొక్క యవయవములవలన, చంద్రుఁడు మున్నగు నుప

మానవస్తువులు భఙ్గమునుఁ బొందినను నవి సంతోషముతో నృత్యము గావించినవి. ఏలయనగా కవి, వానిని మిగుల నుత్కృష్టములైన దమయన్తి యొక్క యవయవములతోఁ బోల్చినందువలన, చంద్రాదులకుకూఁడ ప్రతిష్ఠ దెచ్చినను అవి దమయన్తియొక్క యవయవ సౌందర్యముచే నిరాకృతములైనను, కవి వానిని అనగా చంద్రాదులను, అట్టి శ్రేష్ఠములగు దమయన్త్యవయవములతోఁ బోల్చుట కుద్దేశించుట చేతనే, ఆ చంద్రాదులకు నాధిక్యము లభించినది. అందువలన నవి హర్షముతో నృత్యములు గావించినవి. ॥౧౬॥

శ్లో॥ నాఽస్పర్శి దృష్టాఽపి విమోహికేయం
దోషైరశేషైః స్వభియేతి మన్యే।
అన్యేషు తైరాకులితస్తదస్యాం
వసత్యసాపత్న్యసుఖీ గుణౌఘః ॥ ౧౭

ప॥వి॥ న । అస్పర్శి । దృష్టా । అపి । విమోహికా । ఇయం । దోషైః । అశేషైః । స్వభియా । ఇతి । మన్యే । అన్యేషు । తైః । ఆకులితః । తత్ । అస్యాం । వసతి । అసాపత్న్యసుఖీ । గుణౌఘః.

టీక॥ దృష్టాఽపి = చూడఁబడినను, విమోహికా = మోహమునుఁ గల్గించెడి, ఇయం = ఈదమయన్తి, అశేషైః = సమస్తములైన, దోషైః = దోషములచే, స్వభియా = తమకు కల్గినభయముచే, అనగా తమ్ముఁగూడ మోహింపఁజేయునను భయముచే, నాస్పర్శి = తాకఁబడలేదు, ఇతి = అని, మన్యే = తలతును. తత్ = అందువలన, అన్యేషు = ఇతర స్త్రీజనులయందు, తైః = ఆదోషములచే, ఆకులితః = పీడింపఁబడిన, గుణౌఘః = గుణసమూహము, అస్యాం = ఈదమయన్తియందు, అసాపత్న్యసుఖీ; అసాపత్న్యే = వైరములేనందువలన, సుఖీ = సుఖముగలదిగా, వసతి = నివసించుచున్నది.

వి॥ దోషములు దమయన్తిని తాకక యుండుటకు నామెయందలి మోహనస్వభావము కారణముకాకపోయినను, దానిని కారణముగాఁ జెప్పుటవలన హేతూత్ప్రేక్ష. "మన్యే"యని వ్యఞ్జకమును ప్రయోగించుటవలన నది వాచ్యము.

సమాసములు :

అసాపత్న్యసుఖీ: సపత్న్యస్యభావః = సాపత్న్యం. నసాపత్న్యం = అసాపత్న్యం. సుఖమస్యాస్తీతి = సుఖీ. అసాపత్న్యేనసుఖీ = అసాపత్న్యసుఖీ.

గుణౌఘః: గుణానామోఘః = గుణౌఘః.

భావము :

చూచినంతమాత్రముననే దమయంతి మోహింపజేయునది యనితలంచి, దోషములన్నియు తమ్ములను మోహింపఁజేయునను భయముతో నామెను తాకలేదు. పిఱికివారు భయమునకు కారణమైన వానినిగూడ స్పృశించుటకు భయపడెదరు. అట్లు భయముచే దోషము లెవ్వియును దమయన్తిని స్పృశించనందువలన గుణములన్నియు నామెయందు దోషములతోటి పీడలేక సుఖముగా నుండినవి. ఈగుణము లితర స్త్రీలయందు దోషములచే నుపద్రవముఁబొందు చుండినది. కాని యిచ్చట గుణములకట్టి బెడదలేక యుండినది. అనగా దమయన్తి ఎట్టి దోషము లేని గుణనిధి యని యాశయము. ॥౧౭॥

శ్లో॥ ఔజ్జ్వప్రియాఙ్గైర్ఘృణయైవరూక్షా
న వారి దుర్గాత్తు వరాటకస్య ।
నకణ్టకైరావరణాచ్చ కాంతి
ర్ధూలీభృతా కాఞ్చనకేతకస్య ॥ ౧౮

ప॥వి॥ ఔజ్జ్వ । ప్రియాఙ్గైః । ఘృణయా । ఏవ । రూక్షా । న । వారిదుర్గాత్ । తు । వరాటకస్య । న । కణ్టకైః । ఆవరణాత్ । చ । కాన్తిః । ధూలీభృతా । కాఞ్చనకేతకస్య ।

టీక॥ ప్రియాఙ్గైః; ప్రియా = ప్రియురాలైన దమయన్తియొక్క, అఙ్గైః = అవయవములచే, వరాటకస్య = తామరపూవుదిన్నెయొక్క, రూక్షా = తీవ్రమైన లేదా కఠినమైన, కాన్తిః = కాన్తి, ఘృణయా ఏవ = ఏవగింపు

చేతనే, ఔజ్ఝి = విడువఁబడినది. వారిదుర్గాత్తు = జలదుర్గమునందుండుట వలన మాత్రము, న = కాదు. అనగా విడువఁబడలేదు (మఱియు) కాఞ్చనకేతకస్య = పసిడిమొగలి పూవుయొక్క, ధూళీభిః = ధూళులచే, భృతా = నిండిన, కాన్తిః = కాన్తి, ఔజ్ఝి = (రేణువులతోఁ గూడినందువలననే) విడువఁబడినది. కణ్టకైః = ముండ్లచే ఆవరణాత్తు కూడుటవలన మాత్రము, న కాదు.

సమాసములు :

ప్రియాఙ్గైః: ప్రియాయాః అఙ్గాని = ప్రియాఙ్గాని. తైః = ప్రియాఙ్గైః।

ధూళీభృతా : ధూళ్యాభృతా = ధూళీభృతా।

కాఞ్చనకేతకస్య : కాఞ్చనమయంచ, తత్ కేతకంచ = కాఞ్చనకేతకం. తస్య = కాఞ్చనకేతకస్య.

భావము :

దమయంతియొక్క యవయవములు తామరపూవు దిన్నెయొక్క కాంతి పరుషమని దానిని విడచినవి కాని యా తామరపూవు జలదుర్గముల యందున్నదను భయముతో విడువలేదు. అట్లే యామె యవయవములు పసిడి మొగలి పూవుయొక్క కాన్తిని ధూళితోనిండినందు వలన వదలినవి కాని యామొగలిపువ్వు ముఁడ్లతోనిండినదను భయముతో వదలలేదు. కాన కమల కర్ణికయు మొగలిపూవును నామెశరీరకాంతితో పోల్చుట కర్హములుకావు॥౧౮॥

శ్లో॥ ప్రత్యఙ్గమస్యామభికేన రక్షాం
కర్తుంమఘోనేవ నిజాస్త్రమస్తి।
వజ్రఞ్చ భూషామణి మూర్తిధారి
నియోజితం తత్ ద్యుతికార్ముకం చ॥ ౧౯

ప॥వి॥ ప్రత్యఙ్గమ్ । అస్యామ్ । అభికేన । రక్షాం । కర్తుం । మఘోనా । ఇవ । నిజాస్త్రమ్ । అస్తి । వజ్రం । చ । భూషామణిమూర్తిధారి । నియోజితం । తద్ద్యుతికార్ముకం । చ.

టీక॥ అస్యాం = ఈ దమయన్తి విషయమున, అభికేన = కాముకుఁడగు, మఘోనా = ఇంద్రునిచే, ప్రత్యఙ్గం = ప్రత్యవయవమును, రక్షాం = రక్షణను, కర్తుం = చేయుటకు, నియోజితం = నియమింపంబడిన, భూషామణి మూర్తిధారి; భూషామణి = భూషణరత్నముల యొక్క అనగా వజ్రాది మణులయొక్క, మూర్తి = ఆకారమును, ధారి = ధరించిన, వజ్రంచ = వజ్రాయుధము, తద్ద్యుతికార్ముకంచ; తత్ = ఆమణులయొక్క, ద్యుతి = కాన్తులనెడి, కార్ముకంచ = మణి ధనుస్సును, అస్తీవ = ఉన్నదోయనునట్లున్నది.

వి॥ ప్రత్యఙ్గమును వజ్రాయుధము ధనువు, రక్షణకై యావరించి యండక పోయినను నావరించి యుండినట్లు చెప్పుటవలన నుత్ప్రేక్ష.

సమాసములు :

ప్రత్యఙ్గమ్ : అఙ్గే, అఙ్గే = ప్రత్యఙ్గమ్

భూషామణిమూర్తిధారి : భూషాణాం మణయః = భూషామణయః. భూషామణీనాంమూర్తిః = భూషామణిమూర్తిః. భూషామణిమూర్తింధార యతీతి = భూషామణిమూర్తిధారి.

తద్ద్యుతికార్ముకమ్ : తేషాంద్యుతయః = తద్ద్యుతయః తద్ద్యుతయ ఏవకార్ముకమ్ = తద్ద్యుతికార్ముకమ్.

భావము :

దమయన్తిని కామించిన యింద్రుడు, ఆమెయొక్క యవయవములనన్నింటిని రక్షించుటకై యామె భూషణములయందలి వజ్రమణుల యాకృతిని ధరించిన, తన వజ్రాయుధమును, నామణుల కాంతులనెడి ధనుస్సును నా యవయవముల నావరించి యుండునట్లు చేసెను. అనగా నాదమయంతి తనశరీరము వజ్రమణి ఖచితములైన భూషణములను ధరించియున్నదనియు నావజ్రమణులు, వానికాంతులు, ఆమెయొక్క యవయవముల రక్షణకైయుంచిన వజ్రాయుధముగాను, ధనుస్సుగాను భావింపఁబడినవని భావము ॥౧౯॥

శ్లో॥ అస్యాః సపక్షైకవిధోః కచౌఘః
స్థానే ముఖస్యోపరి వాసమాప।
పక్షస్థతావద్ బహుచంద్రకోఽపి
కలాపినాం యేనజితః కలాపః ॥ ౨౦

వ॥వి॥ అస్యాః । సపక్షైకవిధోః । కచౌఘః। స్థానే । ముఖస్య। ఉపరి। వాసమ్। ఆప । పక్షస్థతావద్ బహుచంద్రకః । అపి । కలాపినాం । యేన జితః। కలాపః.

టీక॥ అస్యాః = ఈదమయన్తియొక్క, కచౌఘః = కేశపాశము, సపక్షైక విధోః; సపక్ష = సమానుఁడును, సహృదయుఁడునునగు, ఏక = ఒక్కఁడేయైన, విధుః = చంద్రుఁడుగల, ముఖస్య = మోముయొక్క, ఉపరి = పైన, వాసం = నివాసమును, ఆప = పొందెను. స్థానే = ఇదియుక్తము. (కుతః = ఏలయనగా) యేన = ఏ, కచౌఘేన = కేశసమూహముచే, పక్షస్థతావద్బహుచంద్రకోఽపి; పక్ష = తెక్కలియందును, తనపక్షమువారియందును, స్థ = ఉన్నటువంటి, తావత్ = అంతటి, బహు = పెక్కైన, చంద్రకోఽపి = పెక్కు పింఛములుగల్గియున్నను, పెక్కుచంద్రులు కల్గియున్నను, కలాపినాం = నెమళ్లయొక్క, కలాపః = పింఛము, జితః = జయింపఁబడినది.

సమాసములు :

సపక్షైకవిధోః: సమానఃపక్షఃయస్య సః = సపక్షః. సపక్షఃఏకఃవిధుః యస్యసః = సపక్షైకవిధుః. తస్య = సపక్షైకవిధోః.

కచౌఘః: కచానామ్ ఓఘః = కచౌఘః.

పక్షస్థతావద్బహుచంద్రకః: పక్షేతిష్ఠన్తీతి = పక్షస్థాః. బహవశ్చతే చంద్రాశ్చ = బహుచంద్రాః. తావన్తశ్చతే బహుచంద్రాశ్చ = తావద్బహుచంద్రాః. పక్షస్థాః తావద్ బహుచంద్రాః యస్యసః = పక్షస్థతావద్బహుచంద్రకః.

భావము :

ఒక్కచంద్రునిని దనవర్గమునకుఁ జెందినవానినిగాఁగల్గిన (చంద్రునితో సమానమైన) దమయన్తిమోముపైన నామె కురులు నెలకొనియుండుటయు క్తమే. ఏల యనగా నామెకురులు పెక్కు చంద్రకములను (చంద్రులను) (నెమలి పింఛములోని కన్నులను) సహాయముగాఁ గల్గిన నెమలిపింఛమును జయించినవి గదా! కాని పెక్కు చంద్రులకు సహాయముగాఁ గలవానిని జయించిన దమయన్తి కురులకు నొక్క చంద్రుని (సమానముగా) సహాయముగాఁగల్గిన యామె మోమును జయించి దానిపైన నెలకొనుటలో నాశ్చర్యమేమున్నది. చంద్రకమనగా నెమలికన్ను చంద్రుఁడు అని యర్థద్వయ ముండుటవలన నీ కల్పన జరిగినది. బహుచంద్రకములుగల నెమలి పింఛమును జయించిన దమయంతి కురులు ఏక చంద్రకముగల దమయన్తి మోముపై నధిష్ఠించుటలో నబ్బురమేమి యున్నదని సారాంశము-ఇచ్చట చంద్రకము లనగా చంద్రులు, నెమలి పింఛములోని కన్నులు అని యర్థము గ్రాహ్యము ॥౨౦॥

శ్లో॥ అస్యాయదాస్యేన పురస్తిరశ్చ
తిరస్కృతం శీతరుచాఽన్ధకారమ్ ।
స్ఫుటస్ఫురద్భఙ్గ కచచ్ఛలేన
తదేవ పశ్చాదిదమస్తి బద్ధమ్ ॥ ౨౧

ప॥ వి॥ అస్యాః । యత్ । ఆస్యేన । పురః । తిరః । చ । తిరస్కృతం । శీతరుచా । అన్ధకారమ్ । స్ఫుటస్ఫురద్భఙ్గ కచచ్ఛలేన । తత్ । ఏవ । పశ్చాత్ । ఇదమ్ । అస్తి । బద్ధమ్.

టీక॥ అస్యాః = ఈదమయన్తియొక్క, ఆస్యేన = ముఖమనెడి, శీతరుచా = చంద్రునిచే, యత్ = ఏ, అంధకారం = చీకటి, పురః = ఎదుట, తిరశ్చ = ప్రక్కలయందు, తిరస్కృతం = తిరస్కరింపఁబడినదో, తత్ = ఆ యందకారమై, ఇధం = ఇది, స్ఫుటస్ఫురద్భఙ్గకచచ్ఛలేన; స్ఫుట = స్పష్టముగా, స్ఫురత్ = ప్రకాశించు, భఙ్గ = వంకర, పరాజయముగల, కచ = వెంట్రుకలనెడి, ఛలేన = నెపముచే, పశ్చాత్ = వెనుకవైపు, బద్ధమస్తి = కట్టఁబడినదా యేమి?

సమాసములు :

స్ఫుటస్ఫురద్భృఙ్గకచచ్ఛలేన : స్ఫుటంస్ఫురన్ = స్ఫుటస్ఫురన్. స్ఫుట స్ఫురన్ భఙ్గః యేషాంతే స్ఫుటస్ఫురద్భృఙ్గాః; స్ఫుటస్ఫురద్భృంగాశ్చతే కచాశ్చ = స్ఫుటస్ఫురద్భృఙ్గకచాః. స్ఫుటస్ఫురద్భృఙ్గకచానాంఛలమ్ = స్ఫుటస్ఫురద్భృంగ కచచ్ఛలమ్. తేన = స్ఫుటస్ఫురద్భృఙ్గకచచ్ఛలేన.

భావము:

ఈ దమయన్తి ముఖచంద్రునిచే, చీకటి ఎదుటను ప్రక్కలను తొలగింపఁబడినది అదియే చక్కగా పరాజయమును సూచించు కురులనెపముతో, తల వెనుక బంధింపఁబడెనో యనునట్లున్నది. తిరస్కరింపఁబడినవ్యక్తి యుత్సాహ రహితుడై వెనుకవైపున బంధింపఁబడియుండును గదా. ॥౨౧॥

శ్లో॥ అస్యాః కచానాంశిఖినశ్చకిన్ను
విధిం కలాపౌ విమతేరగాతామ్ ।
తేనాఽయమేభిః కిమపూజి పుష్పై
రభర్త్సి దత్త్వా స కిమర్ధ చంద్రమ్॥ ౨౨

ప॥ వి॥ అస్యాః । కచానాం । శిఖినః । చ । కిం । ను । విధిం । కలాపౌ । విమతేః । అగాతామ్ । తేన । అయమ్ । ఏభిః । కిమ్ । అపూజి । పుష్పైః । అభర్త్సి । దత్త్వా । సః । కిమ్ । అర్ధచన్ద్రిమ్.

టీక॥ అస్యాః = ఈ దమయన్తియొక్క, కచానాం = కురులయొక్క, శిఖినశ్చ = నెమలియొక్కయు, కలాపౌ = కేశపాశము, పింఛము అను నీరెండును, విమతేః = వివాదమువలన, విధిం = బ్రహ్మను, అగాతామ్ కిన్ను = తారతమ్యమునుఁ తెలుసుకొనుటకు వెళ్లినవాయేమి? తేన = ఆబ్రహ్మచే, అయం = ఈ కేశపాశము, ఏభిః = ఈ, పుష్పైః = తల యందలి పూవులచే, అపూజికిమ్ = పూజింపఁబడినదా యేమి? సః = ఆ నెమలిపింఛము, అర్ధచంద్రమ్ = చన్ద్రికమును (పింఛములోని కన్నును) మెడపైఁజేతితో నెట్టుటను, దత్త్వా = ఇచ్చి, భర్త్సితః కిం = భయపఱుపఁబడినదా యేమి.

వి॥ బ్రహ్మ నడుగుటకు వెళ్లినవాయేమి? యనునెడ అడుగుటకు వెళ్లకపోయి నను వెళ్లినవాయేమి యని చెప్పుటవలన నుత్ప్రేక్ష. కేశపాశము పూలతోపూజింపంబడినదాయేమి యనునెడ పూజింపఁబడక పోయినను, పూజింపఁబడెనో యనునట్లున్నది అని చెప్పుటవలన, నుత్ప్రేక్ష. అట్లే అర్ధచంద్రమునిచ్చి బెదరింపఁబడెనా యనుచోటఁగూడ, అర్ధచంద్ర మిచ్చి బెదరింపబడెనో యనునట్లున్నదని వర్ణించుటవలన నుత్ప్రేక్ష. మొదటి యుత్ప్రేక్షపైన తర్వాతి రెండు ఉత్ప్రేక్షలు సాపేక్షములుగాన నిచ్చట సజాతీయములకు సంకరము.

భావము :

దమయన్తియొక్క కేశపాశమును, నెమలియొక్క పింఛమును నీరెండును తమతమ తారతమ్యముల తెలిసికొనుటకై బ్రహ్మయొద్దకు వెళ్లినవా యేమి? ఆ బ్రహ్మ దమయన్తియొక్క కేశపాశమును పూవులచే ననగా నామె ధరించియున్న పూవులనుఁబట్టి వానితో పూజించిగౌరవించెనా? నెమలిపింఛమును సహజముగ చంద్రకములతో(కన్నులతో చంద్రులతోఁ)గూడినదాని నర్ధచంద్ర ప్రయోగమిచ్చి బెదరించినాడా? అనగా తొలగించినాడా? అనగా దమయంతి కేశపాశము నెమలి ఫింఛమును మించియున్నదని యాశయము. ॥౨౨॥

శ్లో॥ కేశాన్ధకారాదథ దృశ్యఫాల
స్థలార్ధ చంద్రా స్ఫుట మష్టమీయమ్ ।
ఏ తాం యదాసాద్య జగజ్జయాయ
మనోభువా సిద్ధిరసాధి సాధు ॥ ౨౩

ప॥వి॥ కేశాన్ధకారాత్ । అథ । దృశ్యఫాలస్థలార్ధచంద్రా । స్ఫుటమ్।అష్టమీ । ఇయమ్ । ఏతాం । యత్ । ఆసాద్య । జగజ్జయాయ । మనోభువా । సిద్ధిః । అసాధి । సాధు.

టీక॥ కేశాన్ధకారాత్; కేశ = కేశపాశమనెడి, అర్ధకారాత్ = చీకటికంటె, అథ = తర్వాత, దృశ్యఫాలస్థలార్ధచన్ద్రా; దృశ్య = చూడఁదగిన, ఫాలస్థల = లలాటదేశమను,అర్ధచంద్రాః = అర్ధచంద్రుఁడుకల,ఇయం = ఈదమయన్తి, అష్టమీ = కృష్ణాష్టమి. స్ఫుటమ్ = స్పష్టము. యత్ = ఎందువలన, మనోభువా = మన్మథునిచే, జగజ్జయాయ = ప్రపఞ్చవిజయ

మునకై, ఏతాం = ఈదమయన్తిని,ఆసాద్య = పొంది,సాధు = చక్కగా, సిద్ధిః = ప్రపఞ్చవిజయసిద్ధి, అసాధి = సాధింపఁబడినది.

వి॥ కేశపాశమనెడి యంధకారమునకంటెఁ తర్వాత కానవచ్చు నాసలనెడి యర్ధచంద్రుఁడుకల దమయన్తి యష్టమి కాకపోయినను నష్టమిగా చెప్పఁబడుటవలన నుత్ప్రేక్ష.అందు''స్ఫుట''శబ్దప్రయోగముచే నిది వాచ్యము.

సమాసములు :

కేశాన్ధకారాత్ : కేశఏవ అన్ధకారః = కేశాన్ధకారః. తస్మాత్ = కేశాన్ధకారాత్.

దృశ్యఫాలస్థలార్ధచన్ద్రా : దృశ్యంచ తత్ ఫాలస్థలంచ = దృశ్యఫాలస్థలమ్. దృశ్యఫాలస్థలమేవ అర్ధచన్ద్రః యస్యాస్సా = దృశ్యఫాలస్థలార్ధచంద్రా.

జగజ్జయాయ: జగతాంజయః = జగజ్జయః. తస్మై = జగజ్జయాయ.

మనోభూః : మనసః భవతీతి = మనోభూః.

భావము :

దమయన్తియొక్క కేశపాశము అంధకారము. అది తలవెనుక నున్నది. దానిని దాటిన పిదప తల ముందుభాగమున దమయన్తి నొసలను నర్ధచంద్రుఁడున్నాడు. అట్టి యర్ధచంద్రునిఁ గల్గియుండుటవలన దమయన్తి యష్టమి యగుచున్నది. ఏలయనగా నష్టమి నాటికి మింట నర్ధచంద్రుఁడుకానవచ్చును. అందులోను తలవెంట్రుకలనెడి చీకటికిఁ బిదప నా నొసలనెడి యర్ధచంద్రుఁడుండుటవలన నది కృష్ణాష్టమిగా భావింపఁదగినది. ఏలయనగా, కృష్ణపక్షమున సూర్యుఁడస్తమించినపిదప సుమారు పదునాలుగు గడియలకు నష్టమినాడు చంద్రుఁడుదయించును. కాన చంద్రోదయమగు నంతవరకును ముందు చీకటియేయుండును. అట్లే యిక్కడ దమయన్తియొక్క కేశభారము తలయందు పూర్వభాగమున నుండుట వలనను, దర్వాత నామెనొసలు, అర్ధచంద్రాకృతిగ నుండుటవలనను దమయన్తి యష్టమిగా భావింపఁబడిది. ఇట్టి అష్టమినాఁడు ప్రపఞ్చవిజయమునకై బయలుదేరిన మన్మథునకు కార్యము సిద్ధించినది. జ్యోతిశ్శాస్త్రమునను సరించి బహుళాష్టమినాటి విజయయాత్రసఫలమని తెలియుచున్నది. ౨౩

శ్లో॥ పుష్పంధనుః కిం మదనస్య దాహే
శ్యామీభవత్ కేసర శేషమాసీత్ ।
వ్యధాద్ద్విధేశ స్తదపిక్రుధా కిం
భైమీభ్రువౌ యేన విధిర్వ్యధత్త॥ ౨౪

ప॥వి॥ పుష్పం । ధనుః । కిమ్। మదనస్య। దాహే। శ్యామీభవత్కేసర శేషమ్। ఆసీత్ । వ్యధాత్ । ద్విధా । ఈశః । తత్ । అపి । క్రుధా । కిం । భైమీభ్రువౌ । యేన । విధిః । వ్యధత్త.

టీక॥ మదనస్య = మన్మథునియొక్క, దాహే = దాహకాలమందు, పుష్పమ్ = పువ్వనెడి, ధనుః = ధనుస్సు, శ్యామీభవత్కేసర శేషమ్; శ్యామీభవత్ = నల్లనగుచున్న, కేసర = కేసరములే, శేషం = మిగిలినదిగా, అసీత్ కిం = అయినదా ఏమి ? (కిఞ్చ = మఱియు) ఈశః = శివుఁడు, క్రుధా = కోపముచే, తదపి = ఆపూవిల్లునుఁగూడ, ద్విధా = రెండుభాగములుగా, వ్యధాత్ కిమ్? = చేసెనా యేమి? యేన = రెండుగా విభజింపఁబడిన యేధనుస్సుచే విధిః = బ్రహ్మ, భైమ్యాః = దమయన్తియొక్క, భ్రువౌ = కనుబొమ్మలను, వ్యధత్త = సృజించెను.

వి॥ మన్మథుని దాహకాలమునందు, పూవిల్లుయొక్క కేసరములు కమలక పోయినను, కమలిపోయెనా యనుటవలన నుత్ప్రేక్ష.

శివుడు మన్మథుని పూవిల్లును రెండు ఖండములు గావింపక పోయినను. గావించెనో యని యనుటవలన నిదియు నుత్ప్రేక్ష.

ఆ పూవిల్లుయొక్క రెండుతునుకలచే దమయన్తియొక్క కనుబొమ్మలు చేయఁబడకపోయినను చేయఁబడినట్లు చెప్పుటవలన నిదియు నుత్ప్రేక్ష. ఈ యుత్ప్రేక్షలు రెండును మొదటి యుత్ప్రేక్ష నపేక్షించుటవలన, సజాతీయములగు నలంకారములకిఁట సంకరము.

సమాసములు

శ్యామీభవత్కేసరశేషమ్: అశ్యామాఃశ్యామాఃసమ్పద్యమానాఃభవన్తః = శ్యామీభవన్తః. శ్యామీభవన్తశ్చతే కేసరాశ్చ = శ్యామీభవత్కేసరాః. శ్యామీ-

భవత్కేసరాః, శేషఃయస్య తత్ = శ్యామీభవత్కేసరశేషమ్.

భైమీభ్రువౌ: భీమస్య అపత్యం, స్త్రీ = భైమీ. భైమ్యాః భ్రువౌ = భైమీభ్రువౌ. తే = భైమీభ్రువౌ.

భావము :

శివుడు మన్మథుని దహించు కాలమున నతని పూవిల్లులోని కేసరములు కమలిపోయి మిగిలినట్లున్నది. అట్లే యా శివుఁడు కోపముచే మరుని విల్లును రెండు తునకలు గావించినట్లున్నది. నల్లగా కమలిపోయిన కేసరములతోఁడను, రెండు వింటిముక్కలతోడను బ్రహ్మ దమయంతియొక్క కనుబొమ్మలను సృజించినట్లున్నది. కమలిపోయిన కేసరములు నల్లని వెంట్రుకలుగను త్రుంచఁబడిన వింటిముక్కలు రెండునువంపుగా నుండుటవలనను, వీనితో బ్రహ్మ దమయన్తియొక్క కనుబొమ్మలను సృజించినట్లున్నది. అనగా మన్మథునియొక్క పూవింటి కేసరములను, నావింటియొక్క ఖండములను కలసి దమయంతి కనుబొమ్మలుగా సృజింపఁబడినట్లు చెప్పుటవలన దమయంతి కనుబొమ్మలు మిక్కిలి రమ్యములై మన్మథోద్రేకమునుఁ జూపరులకుఁ గల్గించుచున్నవని యాశయము. ॥౨౪॥.

శ్లో॥ భ్రూభ్యాం ప్రియాయా భవతా మనోభూ
చాపేన చాపే ఘనసారభావః ।
నిజాం యదప్లోషదశామపేక్ష్య
సంప్రత్యనేనాధికవీర్యతార్జి ॥ ౨౫

ప॥వి॥ భ్రూభ్యాం । ప్రియాయాః । భవతా । మనోభూచాపేన । చ । ఆపే । ఘనసార భావః । నిజాం । యత్ । అప్లోషదశామ్ । అపేక్ష్య । సంప్రతి । అనేన । అధికవీర్యతా । ఆర్జి.

టీక॥ (కిఞ్చ = మఱియు) ప్రియాయాః = ప్రియురాలైన, భైమ్యాః = దమయన్తియొక్క, భ్రూభ్యాంభవతా = కనుబొమ్మలైన, మనోభువః = మన్మథునియొక్క, చాపేన = ధనుస్సుచే, ఘనసారభావః; ఘన = దృఢత్వము, సారభావః = స్థిరత్వము, ఘనసారభావః = కర్పూ

రత్వము, ఆపే = పొందఁబడినది, యత్ = ఏలయనగా, నిజాం = అప్లోషదశామ్ = తనదైన, కాలిపోనట్టి ముందటి దశను, అపేక్ష్య = అపేక్షించి, అనగాఁ కాల్పుకుముందటి దశ కంటె, సంప్రతి = ఇప్పుడు, అనేన = ఈమన్మథుని ధనుస్సుచే, అధికవీర్యతా = నధికబలము, ఆర్జి = సంపాదింపఁబడినది.

వి॥ దగ్ధమైన స్మరునివిల్లు దమయన్తికి కనుబొమ్మలగుటవలన దృఢత్వము స్థిరత్వము రాకపోయినను, నవివచ్చినట్లు చెప్పుటవలన నిట నుత్ప్రేక్ష.

సమాసములు :

మనోభూచాపేన : మనసః భవతీతి = మనోభూః. మనోభువఃచాపః = మనోభూచాపః. తేన = మనోభూచాపేన.

ఘనసారభావః : ఘనశ్చాసౌసారశ్చ = ఘనసారః. ఘనసారస్య భావః = ఘనసారభావః.

అప్లోషదశామ్ : నప్లోషః = అప్లోషః. అప్లోషస్యదశా = అప్లోషదశా. తామ్ = అప్లోషదశామ్.

అధికవీర్యతా : అధికంవీర్యంయస్యసః = అధిక వీర్యః. అధికవీర్యస్యభావః = అధికవీర్యతా.

భావము :

మన్మథుని విల్లు దమయన్తికి కనుబొమ్మలు కాగనే, ఘనసారత్వమును, అనగా దృఢత్వస్థిరత్వములను (కర్పూరత్వమును) పొందినది. ఏలయనగా నా విల్లు దగ్ధముకాని మునుపటి దశకంటె, దగ్ధమైన దశయందు నధికబలమును సంపాదించినది. దమయన్తికిఁ గనుబొమ్మలగుటవలననే దానికింతటి శక్తి యేర్పడినది. దమయన్తి కనుబొమ్మలు ప్రేక్షకులకు చల్లదనము నొసంగుచు గాన కర్పూరత్వముగూడ దానికిఁ దగినది.

శ్లో॥ స్మారం ధనుర్యద్విధునోజ్ఝితాస్యా
యాస్యేనభూతేన చ లక్ష్మరేఖా।

ఏతద్భ్రువౌ జన్మత దాపయుగ్మం
లీలాచలత్వోచితబాలభావమ్ ॥ ౨౬

ప॥వి॥ స్మారం । ధనుః । యత్ । విధునా । ఉజ్ఝితా । అస్యాః । యా । ఆస్యేన । భూతేన । చ । లక్ష్మరేఖా । ఏతద్భ్రువౌ । జన్మ । తత్ । ఆప । యుగ్మం । లీలాచలత్వోచిత బాలభావమ్.

టీక॥ స్మారం = మన్మథునికి సంబంధించిన, ధనుః = ధనుస్సును, అస్యాః = ఈ దమయన్తికి, ఆస్యేన = ముఖముగా, భూతేన = అయినటువంటి, విధునా = చంద్రునిచే, ఉజ్ఝితా = విడువఁబడిన, యా = ఏ, లక్ష్మరేఖా = కలఙ్కరేఖయు, అను, తత్ = ఆ, యుగ్మం = రెండును, అనగా మన్మథుని ధనుస్సు కలఙ్కరేఖయను రెండును, లీలాచలత్వోచితబాలభావమ్; లీలా = విలాసము, చలత్వ = చఞ్చలత్వము అను నీ రెంటికిని తగిన, బాలభావమ్ = వాలత్వము అనగా కేశత్వము, "వబయోరభేదః" యను న్యాయముచే బాలత్వము, అనగా శిశుత్వము, ఏతద్భ్రువౌ; ఏతత్ = ఈ దమయన్తి యొక్క, భ్రువౌ = కనుబొమ్మలనెడి, జన్మ = జన్మమును, ఆప = పొందినది.

వి॥ ఈ దమయన్తియొక్క ముఖమనెడి నిష్కలఙ్క చంద్రుఁడు చంద్రునికిని, కనుబొమ్మలు ఆ చంద్రునిలోని కళఙ్కమునకు నపర జన్మములు కాకపోయినను నపరజన్మములుగా నుత్ప్రేక్షింపఁబడుట వలననుత్ప్రేక్ష.

సమాసములు :

స్మారమ్ : స్మరస్య ఇదం = స్మారమ్.

ఏతద్భ్రువౌ: ఏతస్యాః భ్రువౌ = ఏతద్భ్రువౌ.

లీలా చలత్వోచిత బాలభావమ్ : లీలాచ, చలత్వంచ = లీలాచలత్వే. లీలాచలత్వయోరుచితః = లీలాచలత్వోచితః. బాలస్యభావః = భాలభావః. లీలచలత్వోచితః బాలభావః యస్మిన్ (జన్మని) తత్ = లీలాచలత్వోచిత బాల భావమ్.

భావము :

మన్మథుని విల్లు, దమయన్తి ముఖమనెడిచంద్రునిచేవిడువఁబడిన కళఙ్కము, అను నీరెండును; విలాసమునకు చాఞ్చల్యమునకును తగిన వాలత్వమును (కేశత్వమును)(బాలత్వమును) గల్గినవై దమయన్తియొక్కకనుబొమ్మలుగా జన్మమెత్తినవి. మన్మథుని విల్లు వంపుగా నుండుటవలన వంపైన కనుబొమ్మలగను, చంద్రకళఙ్కము నల్లగా నుండుటవలన, కనుబొమ్మలలోని నల్లని వెంట్రుకలుగను నేర్పడి మన్మథ చాఞ్చల్యములతోడను, కేవల విలాస చాఞ్చల్యముతోడనుఁ జూచి కామోత్పాదకములుగా నుండినవి. ॥౨౮॥

శ్లో॥ ఇషుత్రయేణైవ జగత్త్రియస్య
వినిర్జయాత్ పుష్పమయాశుగేన।
శేషా ద్విబాణీ సఫలీకృతేయం
ప్రియాదృగమ్భోజపదేఽభిషిచ్య ॥ ౨౯

ప॥వి॥ ఇషుత్రయేణ । ఏవ । జగత్త్రియస్య । వినిర్జయాత్ । పుష్పమయాశుగేన । శేషా । ద్విబాణీ । సఫలీకృతా । ఇయం । ప్రియాదృగమ్భోజపదే । అభిషిచ్య.

టీక॥ పుష్పమయాశుగేన; పుష్పమయ = పుష్పవికారములైన, ఆశుగేన = బాణములుగల మన్మథునిచే, ఇషుత్రయేణ = మూడు బాణములచే, జగత్త్రియస్య = మూడులోకములయొక్క, వినిర్జయాత్ = విజయమువలన, శేషా = మిగిలిన, ఇయం = ఈ, ద్విబాణీ = రెండుబాణములు, ప్రియాదృగమ్భోజపదే; ప్రియా = ప్రియురాలియొక్క, దృగమ్భోజ = నేత్రములనెడి తామర పూవులయొక్క, పదే = స్థానమందు, అభిషిచ్య = అభిషిక్తముఁ గావించి, సఫలీకృతా = సఫలములుచేయఁబడినది.

వి॥ మిగిలిన రెండు బాణములు నేత్ర పద్మముల స్థానమునం దభిషిక్తములు గావింపఁబడకపోయినను, గావింపఁబడినట్లు చెప్పుటవలన నుత్ప్రేక్ష.

ససమాసములు :

ఇషుత్రయేణ : ఇషూణాంత్రయమ్ = ఇషుత్రయమ్. తేన = ఇషుత్రయేణ.

జగత్త్రియస్య : జగతాంత్రయమ్ = జగత్త్రియమ్. తస్య = జగత్త్రియస్య.

పుష్పమయాశుగేన : పుష్పాణాంవికారాః = పుష్పమయాః. పుష్పమయాః, ఆశుగాః యస్యసః = పుష్పమయాశుగః. తేన = పుష్పమయాశుగేన.

ద్విబాణీ : ద్వయోః బాణయోః సమాహారః = ద్విబాణీ.

సఫలీకృతా : ఫలేనసహితా = సఫలా. అసఫలా, సఫలాసమ్పద్యమానా కృతా = సఫలీకృతా.

ప్రియాదృగమ్భోజపదే : దృశావేవ అమ్భోజే = దృగమ్భోజే. ప్రియాయాః, దృగమ్భోజే = ప్రియాదృగమ్భోజే. ప్రియాదృగమ్భోజయోః పదం = ప్రియాదృగమ్భోజపదమ్. తస్మిన్ = ప్రియాదృగమ్భోజపదే.

భావము :

పూవిలుకాడైన మన్మథునకు ఐదుబాణములుకలవు. అందు మూడు బాణములచే, మూడులోకములను జయించెను. తర్వాత మిగిలిన రెండు బాణములను దమయన్తియొక్క నేత్రములనెడి తామర పూవుల జంటయొక్క స్థానమున నభిషిక్తములుగావించి వానిని సఫలముగావించెను ॥౨౦॥

శ్లో॥ సేయం మృదుః కౌసుమచాపయష్టిః
స్మరస్య ముష్టిగ్రహణార్హమధ్యా ।
తనోతి నః శ్రీమదపాఙ్గముక్తాం
మోహాయ యా దృష్టిశరౌఘవృష్టిమ్ ॥ ౨౧

ప॥వి॥ సా । ఇయం । మృదుః । కౌసుమచాపయష్టిః । స్మరస్య । ముష్టిగ్రహణార్హమధ్యా । తనోతి । నః । శ్రీమదపాఙ్గముక్తాం । మోహాయ । యా । దృష్టి శరౌఘవృష్టిమ్.

టీక॥ మృదుః = కోమలమైనదియు, ముష్టిగ్రహణార్హమధ్యా; ముష్టి = పిడికిలిచే, గ్రహణ = పట్టుకొనుటకు, అర్హ = తగిన, మధ్యా = నడుముగల్గిన, సా ॥

ఆ, ఇయం = ఈ దమయన్తి, స్మరస్య = మరునకు, కౌసుమచాపయష్టిః; కౌసుమ = పుష్పవికారమైన, చాపయష్టిః = వింటిదండమని భావింపఁదగినది. యా = ఏ, ఇయం = ఈమె, నః = మనకు, మోహాయ = మూర్ఛకై, శ్రీమదపాఙ్గముక్తాం; శ్రీమత్ = శోభనమైన, అపాఙ్గ = కడకన్నుల నుండి, ముక్తాం = విడువఁబడిన, దృష్టిశరౌఘవృష్టిం; దృష్టి = చూపులనెడి, శర = బాణములయొక్క, ఓఘ = సమూహముయొక్క, వృష్టిం = వర్షమును, తనోతి = చేయుచున్నదో.

వి॥ పిడికిలిచేఁ బట్టగల్గిన నడుముగల యీ దమయన్తి మన్మథుని పూవిల్లు కాకపోయినను, పూవిల్లుగ సంభావింపఁబడుటవలన నుత్ప్రేక్ష.

సమాసములు:

కౌసుమచాపయష్టిః: కుసుమానాంవికారః = కౌసుమీ. చాపఏవయష్టిః = చాపయష్టిః. కౌసుమీ చ సా చాపయష్టిశ్చ = కౌసుమచాపయష్టిః.

శ్రీమదపాఙ్గముక్తామ్: శ్రీమన్తశ్చ తే అపాఙ్గాశ్చ = శ్రీ మదపాఙ్గాః. శ్రీమదపాఙ్గేభ్యః ముక్తా = శ్రీ మదపాఙ్గముక్తా. తామ్ = శ్రీ మదపాఙ్గముక్తామ్.

దృష్టిశరౌఘవృష్టిః: దృష్టయ ఏవ శరాః = దృష్టిశరాః. దృష్టిశరాణామోఘః = దృష్టిశరౌఘః. దృష్టిశరౌఘస్యవృష్టిః = దృష్టిశరౌఘవృష్టిః. తామ్ = దృష్టిశరౌఘవృష్టిమ్.

భావము :

పిడికిలిచేఁ బట్టగల్గిన కౌనుగల్గిన కోమలమైన యీ దమయంతి, మన్మథునికి, పిడికిలిచేఁ బట్టఁగల్గిన మధ్యప్రదేశముగల పూవింటి దండమే. ఏల యనగా నీ దమయన్తి, మనలను మూర్ఛింపఁజేయుటకే యందమైన తన కడకన్నులనుండి చూపులనెడి బాణవృష్టిని కురిపించుచున్నది. కాన నామె మన్మథుని చాపయష్టి (వింటి దండము) ఏల కాదు. ॥౨౮॥

శ్లో॥ ఆఘూర్ణితం పక్ష్మలమక్షిపద్మం
ప్రాన్తద్యుతి శ్వైత్యజితామృతాంశు ।

అస్యా ఇవాఽస్యాశ్చల దింద్రనీల
గోలా మలశ్యామల తారతారమ్॥ ౨౯

ప॥వి॥ ఆఘూర్ణితం । పక్ష్మలమ్ । అక్షిపద్మం । ప్రాన్తద్యుతి శ్వైత్య జితాఽమృతాంశు । అస్యాః । ఇవ । అస్యాః । చలదింద్రనీలగోలామలశ్యామల తారతారమ్.

టీక॥ ఆఘూర్ణితం = కదలింపఁబడినదియు, పక్ష్మలం = రెప్పలతోఁగూడిన, ప్రాన్తద్యుతి శ్వైత్యజితాఽమృతాంశు; ప్రాన్త = కొనలయందలి, ద్యుతి = కాంతియొక్క, శ్వైత్య = తెల్లఁదనముచే, జిత = జయింపఁబడిన, అమృతాంశు = చంద్రుడుగల్గిన, చలదింద్రనీలగోలామలశ్యామలతార తారమ్; చలత్ = చలించుచున్న, ఇంద్రనీల = ఇన్ద్రనీలమణియొక్క, గోల = మణ్డలమువలె, అమల = నిర్మలమైన, శ్యామల = నల్లని, తార = స్థూలమైన, తారమ్ = కంటిపాపఁగల్గిన, అస్యాః = ఈమెయొక్క, అక్షిపద్మమ్ = పద్మమువంటినేత్రము, అస్యాః = ఈమెయొక్క, అక్షిపద్మమ్ = పద్మమువంటి నేత్రమే, అనగా సాటి లేనిది.

వి॥ ఇచ్చట అక్షిపద్మము, అక్షిపద్మమే యని సాటి లేనిదిగా వర్ణింపఁబడుట వలన ననన్వయాలఙ్కారము.

సమాసములు :

పక్ష్మలమ్: పక్ష్మాణి లాతీతి = పక్ష్మలమ్.

అక్షిపద్మమ్: అక్షి పద్మమివ = అక్షిపద్మమ్.

ప్రాన్తద్యుతిశ్వైత్యజితామృతాంశుః ప్రాన్తేషు ద్యుతిః = ప్రాన్తద్యుతిః. శ్వేతాయాఃభావః = శ్వైత్యం; ప్రాన్తద్యుతేః శ్వైత్యం = ప్రాన్తద్యుతిశ్వైత్యమ్. ప్రాన్తద్యుతిశ్వైత్యేనజితః అమృతాంశుఃయేన,తత్ = ప్రాన్తద్యుతిశ్వైత్యజితామృతాంశు.

చలదింద్రనీలగోలామలశ్యామలతారతారమ్ : ఇంద్రనీలస్య గోలమ్ = ఇంద్రనీలగోలమ్. చలచ్చ తత్ ఇంద్రనీలగోలం చ = చలదింద్ర నీలగోలమ్.

చలదింద్ర నీలగోలమివ అమలా = చలదింద్రనీలగోలామలా. చలదింద్రనీలగోలా మలా చ శ్యామలా చ = చలదింద్రనీల గోలామల శ్యామలా. తారా చ సా తారా చ = తారతారా. చల దింద్ర నీలగోలామలశ్యామలా తారతారా యస్య తత్ = చలదింద్రనీలగోలామలశ్యామలతారతారమ్.

భావము :

కంటి పాపయొక్క ప్రాన్తములయందలి తెల్లటి కాన్తులచే చంద్రుని జయించినదియు, కదలుచున్న యింద్ర నీలమణి మణ్డలము వలె నల్లని కంటి పాపగల్గిన, యీ దమయన్తియొక్క నయన పద్మము సాటి లేనిది. అనగా నీమెయొక్క కంటిపాపచుట్టు తెల్లగ నుండుటవలన నది చంద్రుని జయించినది గను, కంటిపాప యింద్రనీలమువ వలె నిర్మలమై నల్లగ నున్నదిగను వర్ణితము. ॥౨౯॥

శ్లో॥ కర్ణోత్పలేనాపి ముఖం సనాథం
లభేత నేత్రద్యుతి నిర్జితేన।
యద్యేతదీయేన తతః కృతార్థా
స్వచక్షుషీ కిం కురుతే కురఙ్గీ॥ ౩౦

ప॥వి॥ కర్ణోత్పలేన । అపి । ముఖం । సనాథం । లభేత । నేత్రద్యుతినిర్జితేన । యది । ఏతదీయేన । తతః । కృతార్థా । స్వచక్షుషీ । కిం । కురుతే । కురఙ్గీ.

టీక॥ నేత్రద్యుతినిర్జితేన; నేత్రద్యుతి = నయన కాన్తులచే, నిర్జితేన = ఓడింపఁ బడిన, ఏతదీయేన = ఈ దమయన్తికి సంబంధించిన, కర్ణోత్ప లేనాఽపి = కర్ణములయందలి కలువతోను, సనాథం = సహకరింపఁ బడిన, ముఖం = మోము, లభేతయది = లభించినచో, తతః = తర్వాత, కృతార్థా = కృతకృత్యురాలైన. కురఙ్గీ = లేడి, స్వచక్షుషీ = తన కన్ను లను, కింకురుతే = వృథా చేసికొనును, అనగా నుపేక్షించుకొనును.

సమాసములు:

కర్ణోత్పలేన : కర్ణే ఉత్పలమ్ = కర్ణోత్పలమ్. తేన = కర్ణోత్పలేన.

నేత్రద్యుతినిర్జితేన : నేత్రయోః ద్యుతిః = నేత్రద్యుతిః. నేత్రద్యుత్యా నిర్జితమ్ = నేత్రద్యుతినిర్జితమ్. తేన = నేత్రద్యుతినిర్జితేన.

ఏతదీయేన : ఎతస్యాః ఇదమ్ = ఏతదీయమ్. తేన = ఏతదీయేన.

కృతార్థా : కృతః అర్థః యయా సా = కృతార్థా.

స్వచక్షుషీ : స్వయోః చక్షుషీ = స్వచక్షుషీ. తే = స్వచక్షుషీ.

భావము :

దమయన్తి కనుల కాంతితో నోడింపఁబడిన యామెయొక్క కర్ణభూషణమైన కలువతోఁ గూడిన యామె మోము తనకు లభించినను లేడి కృతార్థురాలై తన కన్నుల నుపేక్షింపఁగలదు. ఆ దమయన్తి కన్నులతో తనకు సామ్యము లభించు నను మాటకు ప్రసక్తియే లేదు. ఇఁక నామె కనులచే నోడింపఁబడిన కర్ణోత్పలముతో సామ్యము వచ్చినను తనకు చాలునని లేడి యాశించుచున్నది. అనగా తన మోమునకు పద్మము నోడించిన కనులతో గూడిన యామె మోముతో సామ్యమునకు ప్రసక్తి లేదు. ఇఁక తన కనులచే నోడింపఁబడిన కర్ణోత్పలముతోఁ గూడిన యామె మోముతో తన మోమునకు సామ్యము వచ్చిన చాలు నని యాడుజింక తృప్తిపడినదై యంతటితో తన కన్నుల నుపేక్షించుకొనును. లేదా, అట్టి కన్నులతో తానేమిచేయునని యాశయము॥౩౦॥

శ్లో॥ త్వచః సముత్సార్య దళాని రీత్యా
మోచాత్వచః పఞ్చషపాటనానామ్ ।
సారైర్గృహీతైర్విధిరుత్పలౌఘా
దస్యామభూదీక్షణరూపశిల్పీ ॥ ౩౧

ప॥వి॥ త్వచః । సముత్సార్య । దలాని । రీత్యా । మోచాత్వచః । పఞ్చషపాటనానామ్ । సారైః । గృహీతైః । విధిః । ఉత్పలౌఘాత్ । అస్యామ్ । అభూత్ । ఈక్షణరూపశిల్పీ.

టీక॥ విధిః = బ్రహ్మ, మోచాత్వచః = అరటిపట్టయొక్క, పఞ్చషపాటనానాం; పఞ్చష = అయిదో, లేదా ఆరో, పాటనానాం = ఒలచుటయొక్క

రీత్యా = విధముచే, త్వచః = పట్టలను, సముత్సార్య = తొలగించి, గృహీతైః = తీసికొనఁబడినవియు, (తథా = అట్లే) ఉత్పలౌఘాత్ = కలువలసమూహమునుండి, గృహీతైః = తీసుకొనఁబడినవియునగు, సారైః = సారములచేత, అనగా, తెలుపునలుపు వన్నెల చేతను, సౌందర్యద్రవ్యముల చేతను, అస్యాం = ఈదమయన్తియందు, ఈక్షణరూపశిల్పీ; ఈక్షణరూప = నయనసౌందర్యమునకు, శిల్పీ = నిర్మాతగా, అభూత్ = అయెను.

వి॥ బ్రహ్మ యరటిస్తంభముల సారమును, కలువపూలసారమును గ్రహించి దమయన్తి కన్నుల సౌందర్యము సృజింపక పోయినను, సృజియించి నట్లు చెప్పుటవలన ఉత్ప్రేక్ష.

సమాసములు:

మోచాత్వచః : మోచాయాః త్వక్ = మోచాత్వక్ః తస్యాః = మోచాత్వచః ।

పఞ్చషపాటనానామ్ : పఞ్చ వా షడ్వా = పఞ్చషాని. పఞ్చషాని చ తాని పాటనాని చ = పఞ్చషపాటనాని. తేషాం, = పఞ్చషపాటనానామ్.

ఉత్పలౌఘాత్ : ఉత్పలానామోఘః = ఉత్పలౌఘః. తస్మాత్ = ఉత్పలౌఘాత్.

ఈక్షణరూపశిల్పీ : ఈక్షణయోః రూపమ్ = ఈక్షణరూపమ్. ఈక్షణరూపస్య శిల్పీ = ఈక్షణరూపశిల్పీ.

భావము :

బ్రహ్మ యరటిచెట్టుయొక్క యయిదాఱు పట్టలను తీసివైచి యందలి సారపదార్థములను, నట్లే కలువపూలనుండి సారపదార్థములను గ్రహించి అనగా వానియందలి నలుపుతెలుపు వన్నెలచేతను, సౌందర్యద్రవ్యములచేతను దమయన్తియొక్క కన్నుల సౌందర్యము సృజింపగల్గెను॥౩౦॥

శ్లో॥ చకోరనేత్రైణ దృగుత్పలానాం
నిమేషయన్త్రేణ కిమేష కృష్టః ।

సారః సుధోద్గారమయః ప్రయత్నై
ర్విధాతుమేతన్నయనే విధాతుః ॥ ౩౨

ప॥వి॥ చకోరనేత్రైణదృగుత్పలానాం । నిమేషయన్త్రేణ । కిమ్ । ఏషః । కృష్టః । సారః । సుధోద్గారమయః । ప్రయత్నైః । విధాతుమ్ । ఏతన్నయనే । విధాతుః.

టీక॥ విధాతుః = బ్రహ్మకు, ఏతన్నయనే; ఏతత్ = ఈ దమయంతియొక్క, నయనే = నేత్రములను, విధాతుం = నిర్మించుటకు, ప్రయత్నైః = పెక్కు ప్రయత్నములచే, చకోరనేత్రైణదృగుత్పలానాం, చకోర దృక్ = చకోరపక్షి నేత్రములయొక్కయు, ఏణదృక్ = జింక కన్నుల యొక్కయు, ఉత్పలానాం = కలువలయొక్కయు, సుధోద్గారమయః = అమృతస్రావరూపమైన, ఏషః = ఈ కనుఁలనెడి, సారః = రసము, నిమేషయన్త్రేణ = కనులుమూయుట యను యన్త్రముచే, కృష్టఃకిమ్ = తీయఁబడినదా యేమి.

వి॥ దమయంతి కన్నులను సృజించుటకై చకోర నేత్రములనుండియు, జింక కన్నుల నుండియు, కలువపూల నుండియు నమృతనిష్యందరూప మైన సారము తీయఁబడకపోయినను, తీయఁబడినట్లు చెప్పుటచే నుత్ప్రేక్ష.

సమాసములు :

చకోరనేత్రైణదృగుత్పలానామ్ : చకోరస్య నేత్రే = చకోరనేత్రే. ఏణస్య దృశౌ = ఏణదృశౌ. చకోరనేత్రే చ ఏణదృశౌ చ ఉత్పలాని చ = చకోరనేత్రైణదృగుత్పలాని. తేషాం = చకోర నేత్రైణదృగుత్పలానామ్.

నిమేషయన్త్రేణ : నిమేషఏవయన్త్రః = నిమేషయన్త్రః. తేన = నిమేషయన్త్రేణ.

సుధోద్గారమయః : సుధాయాః ఉద్గారః = సుధోద్గారః. సుధోద్గారస్య వికారః = సుధోద్గారమయః.

ఏతన్నయనే : ఏతస్యాః నయనే = ఏతన్నయనే. తే = ఏతన్నయనే.

భావము :

బ్రహ్మ యా దమయంతి కన్నులను సృజించుటకై పెక్కు ప్రయత్నములచే చకోరనేత్రములును, జింక కనులును కలువపూవులు ననెడి చంద్రునితో సంబంధించిన వానినుండి యమృతనిష్యందరూపమైన సారమైన వస్తువును వాని నిమేషములు, అనగా, వాని కనుల మోడ్పనెడి యన్త్రమునుండియు, దళముల మోడ్పనెడి యన్త్రమునుండియు వెలికితీసెనా యని తోచుచున్నది. అనగా - చకోర నేత్రములు వెన్నెలను బానము చేయును, జింక చంద్రుని యఙ్కమునందుండి యాతని వెన్నెలబానయుఁ జేయును. అట్లే కలువలుగూడ చంద్రవంశమునకు చేరినవై వెన్నెలను పానము చేయును. కాన వీని యన్నిటి యందును చంద్రామృత మను సారభూతమైన పదార్థ ముండును. దానిని వెలికి లాగి వానితో దమయంతి కనులను సృజించె నని భావము. ॥౩౨॥

శ్లో॥ ఋణీకృతా కిం హరిణీభిరాసీ
దస్యాః సకాశాన్నయనద్వయశ్రీః।
భూయోగుణేయం సకలా బలాద్యత్
తాభ్యోఽనయాలభ్యత బిభ్యతీభ్యః॥ ౩౩

ప॥వి॥ ఋణీకృతా । కిం ॥ హరిణీభిః । ఆసీత్ । అస్యాః । సకాశాత్ । నయనద్వయశ్రీః । భూయోగుణా । ఇయం । సకలా । బలాత్ । యత్ । తాభ్యః । అనయా । అలభ్యత । బిభ్యతీభ్యః.

టీక॥ హరిణీభిః = జింకలచే, అస్యాః = ఈ దమయంతియొక్క, అనగా ఋణమునిచ్చిన ఉత్తమర్ణురాలియొక్క, సకాశాత్ = సమీపమునుండి, నయనద్వయశ్రీః; నయనద్వయ = కనుదోయియొక్క, శ్రీః = శోభ, ఋణీకృతాకిమ్ = అప్పు చేయబడినదా యేమి? యత్ = ఏలయనగా, అనయా = ఈ దమయంతిచే, బిభ్య తీభ్యః = భయపడుచున్నటువంటి, తాభ్యః = ఆ యాడు జింకలనుండి, భూయోగుణా = రెండురెట్లు మూడురెట్లు అధికమైన, ఇయం = ఈనేత్రశోభ, సకలా = నిశ్శేషముగా, బలాత్ = బలమువలన, అలభ్యత = పొందఁబడినది.

వి॥ దమయంతినుండి నయనశోభ యప్పుగాఁ దీసుకొనఁబడకపోయినను, తీసుకొనఁబడి నట్లు చెప్పుటవలన నుత్ప్రేక్ష.

సమాసములు :

ఋణీకృతా : అనృణం ఋణం కృతా = ఋణీకృతా.

నయనద్వయశ్రీః : నయనయోః ద్వయం = నయనద్వయం నయనద్వయస్య శ్రీః = నయనద్వయ శ్రీః.

భూయోగుణా : భూయాన్ గుణః యస్యాస్సా = భూయోగుణా.

భావము :

ఆడు జింకలు దమయన్తినుండి కనుదోయి యందమును నప్పుగాఁ దీసికొనినవా యేమి? ఏలయనగా దమయన్తివలన భయపడుచున్న యా యాడు జింకల నుండి రెండింతలు, మూడింతలు నైనదియా కనుదోయి యంద మనెడి యప్పు నిశ్శేషముగా దమయన్తి బలముతో రాఁబట్టుకొనినది. ఆ జింకలు భయ పడినట్లు చెప్పుటవలన వానికి నయనశోభ యతిశయించి యుండును. మఱియు భయగ్రస్తులనుండి పూర్తిగా ఋణమును రాబట్టుట సులభమను నంశములిట సూచితములు ॥౩౩॥

శ్లో॥ దృశౌ కిమస్యాశ్చపలస్వభావే
న దూరమాక్రమ్య మిథో మిలేతామ్ ।
న చేత్ కృతః స్యాదనయోః ప్రయాణే
విఘ్నః శ్రవఃకూపనిపాతభీత్యా ॥ ౩౪

ప॥వి॥ దృశౌ । కిమ్ । అస్యాః । చపలస్వభావే । న । దూరమ్ । ఆక్రమ్య । మిథః । మిలేతామ్ । న । చేత్ । కృతః । స్యాత్ । అనయోః । ప్రయాణే । విఘ్నః । శ్రవః కూపనిపాతభీత్యా ।

టీక॥ చపలస్వభావే = చఞ్చలస్వభావముగల్గిన, అస్యాః = ఈదమయన్తి యొక్క, దృశౌ = నేత్రములు, దూరమ్ = దూరము, గత్వా = పోయి,

అనగా ఉదకపర్యన్తముపోయి, మిథః = పరస్పరము, నమిలేతామ్ = కలియవా? కిన్తు = కాని, అనయోః = ఈ, దృశోః = నేత్రములకు, ప్రయాణే = దూరప్రయాణమందు, శ్రవఃకూపనిపాతభీత్యా; శ్రవః = చెవులనెడి, కూప = బావులయందు, నిపాత = పడుటవలని, భీత్యా = భయముచే, విఘ్నః = విఘ్నము, కృతః = చేయఁబడినది, నస్యాచ్చేత్ = కానిచో, (కలియవచ్చును)

వి॥ కర్ణాన్తవిశ్రాన్తములైన నేత్రములకు కూపపాతభయ కారణము లేక పోయినను, భయకారణముఁ జెప్పుటవలన నుత్ప్రేక్ష.

"శ్రవఃకూప" యనికర్ణములను కూపముతో రూపించుటవలన రూపకము.

ఆయుత్ప్రేక్ష, రూపకముచే నుజ్జీవితము గాన నా రెంటికిని సంకరము.

సమాసములు :

చపలస్వభావే : చపలః స్వభావః యయోస్తే = చపలస్వభావే.

శ్రవఃకూపనిపాతభీత్యా : శ్రవస్యేవ కూపౌ = శ్రవఃకూపౌ; శ్రవః కూపయోః నిపాతః = శ్రవఃకూపనిపాతః. శ్రవః కూపనిపాతాత్ భీతిః = శ్రవః కూపనిపాతభీతిః. తయా = శ్రవఃకూపనిపాతభీత్యా.

భావము :

చంచలస్వభావము గల దమయన్తి కన్నులు రెండును దూరము పోయి, మఱల కలియవా? కాని ప్రతినేత్రమునకుఁ బ్రక్కన చెవులనెడి బావులు కలవు. అందులో, పడుదమేమో యనెడి భయము విఘ్నము కల్పింపక యున్నచో తప్పక కలియవచ్చును. ఇచ్చట దమయన్తి కన్నులు కర్ణాన్తవిశ్రాన్తము లని చెప్పుటముఖ్యోద్దేశము కాన నవి కర్ణములువరకు వ్యాపించి యున్నందు వలన, కర్ణములవఱకు ప్రయాణము చేయుట సంభావితమైనది. పైగా నివి చంచల స్వభావములు. ఏల యనగా, స్వాభావికముగా సుందరీమణుల నేత్రములు చంచలము లనియు వారు చంచలాక్షు లనియు, చంచలత్వము గూడ వాని కొకసౌందర్యవిశేష మనియు కవిసమయము గాన నట్టి చంచలత్వమిట నుద్దేశింపఁబడినది. దూరమునకుఁ అనగా, నీటి వరకుననియు తాత్పర్యార్థము

చెప్పఁబడుట వలన, చంచలమైనవి, నీటియంచువరకుఁ బోయినచో నొకప్పుడా నీటఁబడుటకవకాశముండుసు కాన నావిధముగా కర్ణకూపజలములలోఁ బడక యున్నచో నా కన్నులు మఱల పూర్వస్థలములకుఁ తిరిగి వచ్చి కలియవచ్చు నని యాశయము ॥౩౪॥

శ్లో॥ కేదారభాజా శిశిరప్రవేశాత్
పుణ్యాయ మన్యే మృతముత్పలిన్యా ।
జాతా యతస్తత్కుసుమేక్షణేయం
యతశ్చ తత్కోరకదృక్ చకోరః॥ ౩౫

వ॥వి॥ కేదారభాజా । శిశిరప్రవేశాత్ । పుణ్యాయ । మన్యే । మృతం । ఉత్పలిన్యా । జాతా । యతః । తత్కుసుమేక్షణా । ఇయం । యతః । చ । తత్కోరకదృక్ । చకోరః ।

టీక కేదారభాజా; కేదార = క్షేత్రవిశేషమును, పర్వతవిశేషమును, భాజా = పొందిన, ఉత్పలిన్యా = కలువచే, శిశిరప్రవేశాత్ = శిశిరఋతువు ప్రవేశించుటవలన, పుణ్యాయ = ధర్మమునకై, మృతం = మరణించినదిగా, మన్యే = తలంతును. యతః = ఏ, కేదారక్షేత్ర మరణము వలన (భైమీ = ఈదమయిన్తి) తత్కుసుమేక్షణా; తత్ = ఆకలువ యొక్క, కుసుమ = పుష్పములనెడి, ఈక్షణా = కన్నులుగలదిగా, జాతా = అయినదో, యతః = ఏపుణ్యమువలన చకోరః = చకోరము గూడ, తత్కోరకదృక్; తత్ = ఆకలువయొక్క, కోరక = మొగ్గల నెడి, దృక్ = నేత్రములు గలదిగా, జాతః = అయినది.

వి॥ ఇచ్చట కేదారక్షేత్రమునందు, శిశిరఋతువు ప్రవేశించుటచే సహజముగా కలువలు నశించును కాని యవి పుణ్యము నార్జించుటకై నశింపకపోయినను నశించినట్లు చెప్పుటమున నుత్ప్రేక్ష "మన్యే" యని వ్యఞ్జకమునుఁ బ్రయోగించుట వలన నది వాచ్యము.

సమాసములు :

కేదారభాజా : కేదారం భజతీతి = కేదారభాక్. తయా = కేదారభాజా

శిశిర ప్రవేశాత్ : శిశిరస్య ప్రవేశః = శిశిరప్రవేశః; తస్మాత్ = **శిశిర ప్రవేశాత్.**

కుసుమేక్షణా : కుసుమే ఇవ ఈక్షణే యస్యాస్సా = కుసుమేక్షణా,

తత్కోరకదృక్ : తస్యాః కోరకా = తత్కోరకా; తత్కోరకావేవ దృశౌ యస్య సః = తత్కోరకదృక్.

భావము :

కేదార మను పుణ్యభూమియందు శిశిరఋతువు ప్రవేశింపగనే, పుణ్యమును సంపాదించుకొనుటకై కలువ మృతిఁ జెందిన దని తలంతుము. కేదారక్షేత్రమరణముచే నుత్తమజన్మ ప్రాప్తి యని శాస్త్రములు చెప్పుచున్నవి. అట్లు కేదారక్షేత్రమున మరణించుట వలని పుణ్యముచే కలువతీగెయొక్క పూలు దమయన్తికి కన్నులై యుత్తమజన్మ మందినవి. అట్లే యాకలువమొగ్గలు చకోరమునకు కన్నులై పుణ్యముచే ధన్యము లైనవి. కలువపూలు, దమయన్తికి కన్నులగుటకును, కలువమొగ్గలు చకోరమునకు కన్నులగుటకు కేదారక్షేత్ర మరణమువలని పుణ్యమే కారణము. అనగా దమయన్తి కన్నులు కలువ పూవులను మించిన సౌందర్యము గలవని యాశయము ॥౩౫॥

శ్లో॥ నా సాదసీయా తిలపుష్పతూణం
జగత్త్రియన్యస్తశరత్రయస్య ।
శ్వాసానిలామోదభరానుమేయాం
దధద్ద్విబాణీం కుసుమాయుధస్య॥ ౩౬

ప॥వి॥ నాసా । అదసీయా । తిలపుష్పతూణం । జగత్త్రియ న్యస్త శరత్రయస్య । శ్వాసాని లామోదభవానుమేయాం । దధత్ । ద్విబాణీం । కుసుమాయుధస్య.

టీక॥ అదసీయా = ఆ దమయన్తికిసంబంధించిన, నాసా = నాసిక, జగత్త్రియ న్యస్తశరత్రయస్య; జగత్త్రియ = మూడులోకములయందును, న్యస్త = ప్రయోగింపఁబడిన, శరత్రయస్య = మూడు బాణములుగల్గిన, కుసుమా-

యుధస్య = మన్మథునకు సంబంధించిన, శ్వాసానిలామోదభరానుమేయాం; శ్వాసానిల = నిట్టూర్పువాయువులయొక్క, భర = భారముచే; అనుమేయాం = ఊహింపఁదగిన, ద్విబాణీం = రెండుబాణములను, దధత్ = ధరించిన, తిలపుష్పతూణమ్; తిలపుష్ప = నూవులపూవనెడి; తూణమ్ = అమ్ములపొదిగా నుండెను.

వి॥ దమయన్తి నాసిక, మన్మథుని రెండు బాణములను వహించిన తిలపుష్పమనెడి అమ్ములపొది గాకపోయినను నట్లు సంభావింపఁబడినది గాన నుత్ప్రేక్ష.

సమాసములు :

అదసీయా : అముష్యాః ఇయమ్ = అదసీయా.

తిలపుష్పతూణమ్ : తిలస్య పుష్పమ్ = తిలపుష్పమ్. తిలపుష్పమేవ తూణమ్ = తిలపుష్ప తూణమ్.

జగత్త్రియన్యస్త శరత్రయస్య : జగతాం త్రయం = జగత్త్రియం. శరాణాంత్రయం = శరత్రయమ్. జగత్త్రియే న్యస్తం = జగత్త్రియన్యస్తం. జగత్త్రియన్యస్తం శరత్రయం యస్య సః = జగత్త్రియన్యస్త శరత్రయః. తస్య = జగత్త్రియన్యస్త శరత్రయస్య.

శ్వాసానిలామోదభరానుమేయామ్ : శ్వాస ఏవ అనిలః = శ్వాసానిలః. ఆమోదస్య భరః = ఆమోద భరః. శ్వాసానిలస్య ఆమోద భరః = శ్వాసానిలామోద భరః. శ్వాసానిలామోద భరేణ అనుమేయా = శ్వాసానిలామోద భరానుమేయా. తామ్ = శ్వాసానిలామోద భరానుమేయామ్.

ద్విబాణీం : ద్వయోః బాణయోః సమాహారః = ద్విబాణీ. తామ్ = ద్విబాణీమ్.

కుసుమాయుధస్య : కుసుమం ఆయుధః యస్య సః = కుసుమాయుధః. తస్య = కుసుమాయుధస్య.

భావము :

ఈ దమయన్తి ముక్కు, మూడు లోకములలోను తన మూడు బాణములనుఁబ్రయోగించిన పిదప మిగిలిన తన రెండు బాణములను, మన్మథుఁడు

నిలవయుంచి దాచుకొనిన నూగుపూ వనెడి యమ్ములపొదియా, యని భావింపఁబడినది. ఆ దమయన్తి ముక్కు నూగు పూవువలె నుండెను. ఆమె యుత్తమజాతికిఁ చెందిన స్త్రీ యగుటవలన, దానినుండి సువాసన వెలువడు చుండెను. ఆ సువాసనచే, మన్మథునికి చెందిన రెండు బాణములనెడి పుష్పములందుంచబడినదిగా భావింపఁబడినదని యాశయము. మన్మథునికి బాణములైదు. ఇవి యైదుపుష్పములు. అందు మూడు పుష్పబాణములు మూడు లోకములపై ప్రయోగింపఁబడినవి. తక్కిన రెండు బాణములును, దమయంతి నాసిక యను నూగుపూవువంటి యమ్ముల పొదియందు దాచఁబడినదా యని యందుండి వెల్వడు పరిమళముచే నూహింపఁబడినదని సారాంశము. ॥౩౬॥

శ్లో॥ బంధూక బంధూ భవదేతదస్యా
ముఖేందు నాఽనేన సహోజ్జిహానా।
రాగశ్రియా శైశవ యౌవనీయాం
స్వమాహ సన్ధ్యామ ధరోష్ఠలేఖా॥ ౩౭

ప॥వి॥ బంధూకబంధూ భవత్ । ఏతత్ । అస్యాః । ముఖేందునా । అనేన । సహ । ఉజ్జిహానా । రాగశ్రియా । శైశవయౌవనీయాం । స్వమ్ । ఆహ । సన్ధ్యామ్ । అధరోష్ఠలేఖా.

టీక॥ అస్యాః = ఈ దమయన్తియొక్క, అధరోష్ఠ లేఖా; అధరోష్ఠ = పెదవుల యొక్క, లేఖా = రేఖ, అనేన = ఈ, ముఖేందునాసహ = ముఖచంద్రుని తోఁడ, ఉజ్జిహానా = ఉత్పన్నమైనదై, బంధూకబంధూభవత్; బంధూక = మంకెనపూవునకు, బంధూ భవత్ = బంధువైన, అనగా సమానమైన, ఏతత్ = ఎదుటనున్న, స్వం = తనను, రాగశ్రియా = ఎఱ్ఱఁదనపు కాంతిచే, శైశవయౌవనీయాం; శైశవ = బాల్యమునకు, యౌవనీయాం = యౌవనమునకును సంబంధించిన, సంధ్యాం = సంధ్య యని అనగా నా రెండు వయస్సుల సంధిలో కల్గినదిగా, ఆహ = చెప్పు చున్నది.

వి॥ అహోరాత్ర సంధియందు దేర్పడిన సంధ్య వలె, శైశవ యౌవనముల సంధియందు నేర్పడినది సంధ్య కాకపోయినను సంధ్యగా తన్నుఁ

జెప్పుకొనుచున్న దనుటవలన నుత్ప్రేక్ష. సంధ్యాకాల మందెట్లు ఏఱ్ఱదన ముండునో, యట్లే యీ వయస్సంధులయందును నధరోష్ఠములోని యెఱ్ఱదనముండుటవలన నిది యీ విధముగా నుత్ప్రేక్షితము,

సమాసములు :

బంధూకబంధూ భవత్ : అబంధుః బంధుః భవత్ = బంధూ భవత్. బంధూకస్య బంధూ భవత్ = బంధూకబంధూ భవత్.

ముఖేందునా : ముఖమేవ ఇందుః = ముఖేందుః. తేన = ముఖేందునా.

రాగశ్రియా : రాగస్య శ్రీః = రాగశ్రీః. తయా = రాగశ్రియా.

శైశవయౌవనీయామ్ : శైశవం చ యౌవనం చ = శైశవ యౌవనే. శైశవ యౌవనయోరియమ్ = శైశవయౌవనీయా. తామ్ = శైశవయౌవనీయామ్.

అధరోష్ఠలేఖా : అధరశ్చ ఓష్ఠశ్చ = అధరోష్ఠమ్. అధరోష్ఠస్య లేఖా = అధరోష్ఠ లేఖా.

భావము :

ఈ దమయన్తియొక్క యధరోష్ఠరేఖ అనగా రెండు పెదవుల రేఖ వయస్సువలన మిక్కిలి యెఱ్ఱఁదనము పొందినది. ఆమె ముఖము చంద్రునితోఁ బోలి యున్నది. కాన నీ యధరోష్ఠరేఖ యామె ముఖ చంద్రునితో నుదయించినదై మంకెన పూవునుఁ బోలిన యెఱ్ఱదనమును వహించి తన్ను (అనగా అధరోష్ఠరేఖను) సంధ్య యని చెప్పుకొనుచున్నది. రేయింబవళ్ల సంధియందు చంద్రోదయముండును; ఎఱ్ఱదనము నుండును. అట్లే యిట దమయన్తియొక్క ముఖచంద్రోదయము, ఆమెయొక్క యధరోష్ఠములయందు నెఱ్ఱదనము నున్నది. కొన నామెయొక్క బాల్య యౌవనములకు సంధ్యగా నామె యెఱ్ఱటి పెదవుల రేఖ భావింపఁబడినది. అనగా నా దమయన్తి బాల్యయౌవనముల సంధియం దున్నదని భావము. ॥౩౨॥

శ్లో॥ అస్యా ముఖేందోరధరః సుధాభూ
ర్బిమ్బస్య యుక్తః ప్రతిబిమ్బ ఏషః ।

తస్యాథవా శ్రీర్ద్రుమభాజి దేశే
సమ్భావ్యమానస్య తు విద్రుమే సా ॥౩౮॥

ప॥వి॥ అస్యాః । ముఖేందోః । అధరః । సుధాభూః । బిమ్బస్య । యుక్తః । ప్రతిబిమ్బః । ఏషః । తస్య । అథవా । శ్రీః । ద్రుమభాజి । దేశే । సమ్భావ్యమానస్య । తు । విద్రుమే । సా.

టీక॥ అస్యాః = ఈ దమయంతియొక్క, ఏషః = ఈ, అధరః = క్రింది పెదవి, ముఖేందోః = ముఖచంద్రునియొక్క, సుధాభూః; సుధా = అమృతమునుండి, భూః = ఉత్పన్నమైన, బిమ్బస్య = దొండపండునకు, ప్రతిబిమ్బః = సమానమైనది, యుక్తః = ఇది యుక్తము. తస్య = ఆ దొండపండుయొక్క, శ్రీః = శోభ, ద్రుమభాజి; ద్రుమ = చెట్లను, భాజి = పొందినట్టి ప్రదేశమందు, సమ్భావ్యమానా = భావింపఁబడు చున్నది. అస్య = ఈ పెదవియొక్క, సా = ఆశోభ, విద్రుమే = పగడ మందును, (చెట్లు లేని స్థలములయందును), సమ్భావ్యమానా = భావింపఁ బడుచున్నది.

సమాసములు :

ముఖేందోః : ముఖమేవ ఇందుః = ముఖేందుః. తస్య = ముఖేందోః.

సుధాభూః : సుధాయాః భవతీతి = సుధాభూః.

ద్రుమభాజి : ద్రుమాన్ భజతీతి = ద్రుమభాక్. తస్మిన్ = ద్రుమభాజి.

విద్రుమే : విగతాః ద్రుమాః యస్మిన్ సః = విద్రుమః. తస్మిన్ = విద్రుమే.

భావము :

దమయంతి ముఖము చంద్రుడు గాన, నామె ముఖమునందలి క్రింది పెదవి యా ముఖచంద్రునినుండి స్రవించు నమృతమం దుద్భవించిన దొండ పండునకు సమానము. ఇది యుక్తమే. ఏల యనగా, అసలు దొండపండు యొక్క శోభ, దొండచెట్లు కల ప్రదేశమందే యుండును. కాని యీ ముఖ

చంద్రునందలి పెదవియను దొండపండుశోభ విద్రుమములయందు అనగా - ద్రుమములులేని ప్రదేశములయందు, విద్రుమములయందు, అనగా పగడముల యందు, కానవచ్చును. అనగా నీమె పెదవి పగడముల వలె నెఱ్ఱగ నున్న దని భావము. ॥౩౮॥

శ్లో॥ జానేఽతిరాగాది దమేవ బిమ్బం
బిమ్బస్య చ వ్యక్తమితోఽధరత్వమ్ ।
ద్వయోర్విశేషావగమాక్ష మాణాం
నామ్ని భ్రమోఽభూదనయోర్జనానామ్ ॥ ౩౯

ప॥వి॥ జానే । అతిరాగాత్ । ఇదమ్ । ఏవ । బిమ్బం । బిమ్బస్య । చ । వ్యక్తమ్ । ఇతః । అధరత్వమ్ । ద్వయోః । విశేషావగమాక్షమాణాం। నామ్ని । భ్రమః । అభూత్ । అనయోః । జనానామ్.

టీక॥ అతిరాగాత్ = ఎక్కువ ఎఱ్ఱఁదనముండుటవలన, ఇదం = ఎదుట నున్న దానినే, బిమ్బం = బిమ్బమను పేరున కర్హమైన దానినిగా, అనగా దొండపండుగా, జానే = తెలుసుకొనుచున్నాను. బిమ్బస్యచ = అసలు దొండపండునకో, ఇతః = ఈ పెదవినుండి, అధరత్వం = హీనత్వము (ఓష్ఠత్వము) వ్యక్తం = స్పష్టము. ద్వయోః అనయోః = ఈ అధర బిమ్బములను నామముల విషయమునందు, విశేషావగమాక్షమాణామ్; విశేష = భేదమును, అవగమ = తెలిసికొనుటయందు, అక్షమాణాం = అస మర్థులైన, జనానాం = జనులకు, నామ్ని = పేరునందు, భ్రమః = భ్రాన్తి, అభూత్ = ఏర్పడినది. జానే = ఇట్లు తెలుసుకొనుచున్నాను.

వి॥ దమయంతి పెదవి దొండపండు కాదు. దొండపండు పెదవికాదు, అని వాస్తవముగా తెలిసియున్నను నది తెలియలేదనుచును, వాని పేర్లకు స్పష్టముగా భేదము తెలియుచున్నను తెలియలేదనుచును చెప్పుటవలన నుత్ప్రేక్ష.

సమాసములు :

అతిరాగాత్ : అత్యన్తం రాగః = అతిరాగః తస్మాత్ = అతిరాగాత్.

విశేషాఽవగమాఽక్షమాణామ్ : విశేషస్య అవగమః = విశేషాఽవగమః. న క్షమాః = అక్షమాః. విశేషావగమే అక్షమాః = విశేషావగమాక్షమాః. తేషాం = విశేషావగమాక్షమాణామ్.

భావము :

ఎక్కువ ఎఱ్ఱఁదనమునుఁ గల్గి యుండుటవలన దమయంతి పెదవియే దొండపండు. అసలు దొండపండు దీనికంటె హీనమైనది. అనగా దానికి దీనికంటె నధరత్వము (హీనత్వము) (ఓష్ఠత్వము) స్పష్టమైనది. ఇది వాస్తవ స్థితి. కాని యిది యిట్లుండగా; అధర-బింబము లను రెండు పేర్లలో విశేషముఁ దెలియనివారికి, అనగా "ఇది దీనికి పేరు, ఇది దీనికి పేరు" అనివిశేషము తెలియనివారికి పేరు నందు భ్రమమేర్పడి వారు దమయంతి పెదవిని-అధరమనియు దొండపండును బింబ మనియు వ్యవహరింపఁదొడగిరి, కాని వాస్తవములో దమయంతి పెదవి బింబమనియు దొండపండు అధర మనియు వ్యవహరింప వలయు నని భావింతును. ॥౩౯॥

శ్లో॥ మధ్యోపకణ్ఠావ ధరోష్ఠభాగా
భాతః కిమప్యుచ్ఛ్వసితౌ యదస్యాః ।
తత్స్వప్న సంభోగ వితీర్ణద న్త
దంశేన కిం వా న మయాఽపరాద్ధమ్॥ ౪౦

ప॥వి॥ మధ్యోపకణ్ఠౌ । అధరోష్ఠభాగౌ । భాతః । కిమ్ । అపి । ఉచ్ఛ్వసితౌ ; యత్ । అస్యాః । తత్ । స్వప్నసంభోగవితీర్ణదన్తదంశేన । కిం । వా । న । మయా । అపరాద్ధమ్.

టీక॥ యత్ = ఎందువలన, అస్యాః = ఈ దమయంతికి సంబంధించిన, మధ్యోపకణ్ఠౌ; మధ్య = అధర మధ్య భాగమునకు, ఉపకణ్ఠౌ = సన్నిహితములైన, అధరోష్ఠభాగౌ; అధరోష్ఠ = పెదవియొక్క, భాగౌ = రెండు ప్రక్కలు, కిమపి = కొంచెముగా, ఉచ్ఛ్వసితౌ = ఉబ్బినవై, భాతః = స్ఫురించుచున్నవో, తత్ = అందువలన, స్వప్నసంభోగవితీర్ణ దన్తదంశేన; స్వప్నసంభోగ = స్వప్నమందలి రతియందు,

వితీర్ణ=ఈయఁబడిన, దన్తదంశేన=దన్తక్షతముగల్గిన, మయా= నా చేత, నాఽపరాద్ధంకింవా=అపరాధము చేయఁబడలేదా?

వి॥ స్వప్నమందు దన్తక్షతము గావింపఁబడక పోయినను, గావింపఁబడినట్లు చెప్పుటవలన నుత్ప్రేక్ష.

సమాసములు :

మధ్యోపకణ్ఠౌ : మధ్యస్య ఉపకణ్ఠౌ=మధ్యోపకణ్ఠౌ.

అధరోష్ఠభాగౌ : అధరశ్చాసౌ=ఓష్ఠశ్చ=అధరోష్ఠః. అధరోష్ఠస్య భాగౌ=అధరోష్ఠభాగౌ.

స్వప్నసంభోగవితీర్ణదన్తదంశేన: స్వప్నేసమ్భోగః=స్వప్నసమ్భోగః. స్వప్నసమ్భోగేవితీర్ణః=స్వప్నసమ్భోగవితీర్ణః. దన్తానాందంశః=దన్తదంశః. స్వప్నసమ్భోగవితీర్ణః దన్తదంశః యేన సః = స్వప్నసంభోగ వితీర్ణ దన్తదంశః. తేన=స్వప్నసంభోగవితీర్ణ దన్తదంశేన.

భావము :

ఈ దమయన్తి పెదవియొక్క మధ్యభాగమునకు సమీపమందలి యిఱుప్రక్కలు కొంచె ముబ్బి యున్నవి. ఇట్లు రెండు అంచులు కొంచెము లావుగ నుండుట యుత్తమ సాముద్రిక లక్షణము. కాని యది యచ్చట మరొకవిధముగ నలునిచే భావింపఁబడుచున్నది. తాను దమయంతితో స్వప్నసంభోగమునందు గావించిన దన్తక్షతమువలన నిది యేర్పడినదా? అట్టిపని గావించి నేనిం దపరాధము నొడిగట్టుకొంటినా? యని నలునిచే భావింపఁబడినది. ॥౪౦॥

శ్లో॥ విద్యా విదర్భేన్ద్రసుతాధరోష్ఠే
నృత్యన్తి కత్యన్తరభేద భాజః ।
ఇతీవ రేఖాభిరపత్రమాస్తాః
సంఖ్యాతవాన్ కౌతుకవాన్ విధాతా॥ ౪౧

ప॥వి॥ విద్యాః । విదర్భేన్ద్రసుతాధరోష్ఠే । నృత్యన్తి । కతి । అన్తరభేదభాజః। ఇతి । ఇవ । రేఖాభిః । అపశ్రమః । తాః । సంఖ్యాతవాన్ । కౌతుకవాన్ । విధాతా.

టీక॥ కౌతుకవాన్ = కుతూహలముగల్గిన, విధాతా = బ్రహ్మ, విదర్భేన్ద్రసుతాధరోష్ఠే; విదర్భేన్ద్ర = భీమరాజుయొక్క, సుతా = పుత్రికయైన దమయంతియొక్క, అధరోష్ఠే = క్రింది పెదవియందు; కతి = ఎన్ని, విద్యాః = విద్యలు, అన్తః = లోపల, అభేదభాజః = అభేదమునుఁ బొంది నవై, నృత్యన్తి = విహరించుచున్నవి, ఇతీవ = అని తెలుసుకొనఁ గోరికతో నోయనునట్లు, అపశ్రమః = శ్రమలేనివాడై, తాః = ఆ విద్యలను, రేఖాభిః = గీతలచే, సంఖ్యాతవాన్ = ఎంచినాడాయేమి.

వి॥ ఇచ్చట దమయన్తి పెదవులపైని రేఖలు సౌందర్య హేతువులుగానున్నను వానిని, ఆమె యొక్క పెదవిపై నెన్ని విద్య లున్నవో లెక్కపెట్టుటకై బ్రహ్మ గీచుకొనిన గీతలుగా భావింపఁబడుటవలన నిట నుత్ప్రేక్ష.

సమాసములు :

విదర్భేన్ద్రసుతాధరోష్ఠే: విదర్భాణామిన్ద్రః = విదర్భేన్ద్రః. విదర్భేన్ద్రస్య సుతా = విదర్భేన్ద్రసుతా. విదర్భేన్ద్ర సుతాయాః అధరోష్ఠః = విదర్భేన్ద్ర సుతాఽధరోష్ఠః. తస్మిన్ = విదర్భేన్ద్ర సుతాధరోష్ఠే.

అన్తరభేదభాజః : అన్తః అభేదః = అన్తరభేదః. అన్తరభేదం భజన్తీతి = అన్తరభేదభాజః.

అపశ్రమః : అపగతః శ్రమః యస్మాత్సః = అపశ్రమః.

కౌతుకీ : కౌతుకమస్య అస్తీతి = కౌతుకీ.

భావము :

ఈ దమయన్తికి పెదవులపై కొన్ని రేఖలు విలసిల్లుచున్నవి. అవి యామెయొక్క సౌందర్యహేతువులు. కాని అవి యిప్పుడు మఱొక విధముగా భావింపఁబడుచున్నవి. బ్రహ్మ కుతూహలముతో, నామె పెదవిపైన విద్యల

నెంచఁగోరినవాఁడై రేఖలు గీచుకొని యా విద్యల నెంచినారా యని భావింపఁబడినది. ॥౪౦॥

శ్లో॥ సమ్భుజ్యమానాఽద్య మయా నిశాన్తే
స్వప్నేఽనుభూతా మధురాదరేయమ్ ।
అసీమ లావణ్య రదచ్ఛదేత్థం
కథం మయైవ ప్రతిపద్యతే వా ॥౪౧॥

ప॥వి॥ సమ్భుజ్యమానా । అద్య । మయా । నిశాన్తే । స్వప్నే । అనుభూతా । మధురాధరా । ఇయమ్ । అసీమలావణ్యరదచ్ఛదా । ఇయం । కథం । మయా । ఏవ । ప్రతిపద్యతే । వా.

టీక॥ ఇయం = ఈ దమయంతి. అద్య = ఇప్పుడు, మయా = నాచే, నిశాన్తే = వేకువన, స్వప్నే = స్వప్నమందు, సమ్భుజ్యమానా = సంభోగింపఁబడుచు, మధురాధరా = మనోహరమైన పెదవి గలదై, అనుభూతా = చూడఁబడినది. ఇత్థం = ఈ విధముగా, స్వప్నదృష్టయైన, అసీమ లావణ్యరదచ్ఛదా; అసీమ = ఎల్లలేని, లావణ్య = సౌందర్యముగల, రదచ్ఛదా = పెదవిగల్గినదై, కథంవా = ఎట్లు, ప్రతిపద్యతే = చూడఁబడును? ఆశ్చర్యము.

సమాసములు:

నిశాన్తే = నిశాయాః అన్తః = నిశాన్తః. తస్మిన్ = నిశాన్తే.

మధురాధరా : మధురః అధరః యస్యాస్సా = మధురాధరా.

అసీమలావణ్యరదచ్ఛదా : అవిద్యమానా సీమా యస్య తత్ = అసీమం. అసీమం లావణ్యం యయోస్తౌ = అసీమలావణ్యౌ. అసీమలావణ్యౌ రదచ్ఛదౌ యస్యాస్సా = అసీమలావణ్యరదచ్ఛదా.

భావము :

వేకువ స్వప్నమున తియ్యని పెదవి గల యీ దమయన్తి సంభోగింపఁబడుచు చూడఁబడినది. జాగ్రద్దశయందుఁ గూడ నెల్ల లేని పెదవుల యందముఁ

గల్గిన యామె యట్లే చూడఁబడుచున్నది. ఇది యాశ్చర్యము. సాధారణముగా వేకువన వచ్చెడి స్వప్నములు సత్యఫలముల నిచ్చును గాన, నా దమయంతిని నలుడెట్లు స్వప్నమునఁ జూచెనో, యట్లే యిప్పుడు చూడగల్గెను. మఱియు, స్వప్నమున మాధుర్యయుక్త మైన యధరము గల యీ దమయంతి జాగ్రద్దశ యందు లావణ్యయుక్తమైన పెదవిగలదిగాఁ జూడబడినందువలన నాశ్చర్యము. మాధుర్య మనగా తీపు. లావణ్యమనగా ఉప్పఁదనము. ఈ రెండును విరుద్ధ రసములు. ఇవి యొక పెదవియందే గానవచ్చుట ఆశ్చర్యము, అని భావము. ॥౪౨॥

శ్లో॥ యది ప్రసాదీకురుతే సుధాంశో
రేషా సహస్రాంశమపి స్మితస్య।
తత్కౌముదీనాం కురుతే తమేవ
నిమిత్య దేవః సఫలం స జన్మ॥ ౪౩॥

ప॥వి॥ యది । ప్రసాదీకురుతే । సుధాంశోః । ఏషా । సహస్రాంశమ్ । అపి । స్మితస్య । తత్ । కౌముదీనాం । కురుతే । తమ్ । ఏవ । నిమిత్య । దేవః । సఫలం । సః । జన్మ.

టీక॥ ఏషా = ఈ దమయన్తి, స్మితస్య = చిఱునగవుయొక్క, సహస్రాంశ మపి = వేయిలోనొకభాగము నైనను, సుధాంశోః = చంద్రునకు, ప్రసాదీకురుతేయది = ఇచ్చినచో, తత్ = అప్పుడు, సః = ఆ, దేవః = చంద్రుఁడు, కౌముదీనాం = తన వెన్నెలల యొక్క, జన్మ = జన్మమును, తమేవ = ఆ చిఱునగవులోని భాగమును, నిమిత్య = ఉంచి, సఫలం = సఫలము, కురుతే = చేయును.

వి॥ ఇచ్చట వెన్నెలలకు స్మితాంశముతో సంబంధము లేకపోయినను, సంబంధముఁ గల్పించుటవలన నతిశయోక్త్యలఙ్కారము.

సమాసములు:

సహస్రాంశమ్ : సహస్రస్య అంశః = సహస్రాంశః. తమ్ = సహస్రాంశమ్.

భావము :

ఈ దమయన్తి తన చిఱునగవులోని సహస్రతమ భాగమును, చన్ద్రదేవున కొసంగిచచో, నా చంద్రుఁడు దానిని తన వెన్నెలలలో నుంచుకొని వానికి సాఫల్యము ధన్యతను సంపాదించును. సాధారణ మైన బావి నీటియందు కొంచెము గంగాజలమునుఁ గల్పినచో నది యంతయు గంగాజలమై సఫలతను, ధన్యతను గాంచును. అట్లే వెన్నెలలయందు, దమయన్తి చిఱునగవులోని స్వల్పాంశమునుఁ గల్పినచో, నదియు సాఫల్యమును, రమ్యతనుఁ బొందు నని యాశయము. ॥౪౩॥

శ్లో॥ చన్ద్రాధికైతన్ముఖచన్ద్రికాణాం
దరాయతం తత్కిరణాత్ ఘనానామ్।
పురః పరిస్రస్తపృషద్ద్వితీయం
రదావలిద్వంద్వతి బిన్దువృన్దమ్॥ ౪౪

ప॥వి॥ చన్ద్రాధికై తన్ముఖ చన్ద్రికాణాం । దరాయతం । తత్కిరణాత్ । ఘనానాం । పురః । పరిస్రస్త పృషత్ ద్వితీయం । రదావళి ద్వన్ద్వతి । బిన్దు వృన్దమ్.

టీక॥ తత్కిరణాత్; తత్ = ఆ చన్ద్రునియొక్క, కిరణాత్ = కిరణమువలన, అనగా చన్ద్రికాన్తివలన, ఘనానాం = దట్టములైన, చన్ద్రాధికై తన్ముఖ చన్ద్రికాణాం; చన్ద్ర = చన్ద్రునికంటె, అధిక = అధికములైన, ఏతన్ముఖ చన్ద్రికాణాం = ఈమె ముఖముయొక్క వెన్నెలలకు సమ్బంధించిన, దరాయతం; దర = కొంచెము, ఆయతం = పొడవైన, పురః పరిస్రస్త పృషత్; పురః = మొదట, పరిస్రస్త = జారిపడిన, పృషత్ = బిందువులు గల్గిన, ద్వితీయం = రెండవదైన, బిందువృన్దం = బిందువులసమూహము, రదావళి ద్వంద్వతి = దన్తపంక్తుల జంటగా నాచరించుచున్నది.

వి॥ మొదట జారిపడిన బిందుపఙ్క్తి, దిగువ దన్తపఙ్క్తి యనియు, తర్వాత జారి పడిన బిందుపఙ్క్తి, పైని దన్తపఙ్క్తి యనియు, భావింపఁబడుటవలన నుత్ప్రేక్ష.

సమాసములు :

చన్ద్రాధికై తన్ముఖ చన్ద్రికాణాం : చన్ద్రాత్ అధికం=చన్ద్రాధికం. ఏతస్యాః ముఖం=ఏతన్ముఖం. చన్ద్రాధికం చ తత్ ఏతన్ముఖం. చ=చన్ద్రాధికై తన్ముఖం. చన్ద్రాధికై తన్ముఖస్య చన్ద్రికాః=చన్ద్రాధికై తన్ముఖ చన్ద్రికాః. తాసాం=చన్ద్రాధికై తన్ముఖ చన్ద్రికాణాం.

దరాయతమ్ : దరమ్ ఆయతమ్=దరాయతమ్.

తత్కిరణాత్ : తస్య కిరణః=తత్కిరణః. తస్మాత్=తత్కిరణాత్.

పురఃపరిస్రస్తపృషత్ : పురః పరిస్రస్తాః = పురఃపరిస్రస్తాః. పురఃపరిస్రస్తాః పృషతః యస్య తత్=పురః పరిస్రస్త పృషత్.

రదావళీ ద్వన్ద్వతి : రదానామా వళయః=రదావళయః. రదావళీనాం ద్వన్ద్వమ్=రదావళి ద్వన్ద్వమ్. రదావళి ద్వన్ద్వమివ ఆచరతీతి =రదావళి ద్వన్ద్వతి.

బిందువృన్దమ్ : బిన్దూనాం వృన్దమ్=బిన్దువృన్దమ్.

భావము :

చన్ద్రకాన్తి కంటెను, దమయంతి ముఖచన్ద్రికలు మిక్కిలి ఘనములు. వానికి సంబంధించిన బిందువులు తొలుత జారినవి. అవి యా దమయన్తికి, క్రింది వరుసయందలి, దన్తపఙ్క్తి అయినది. తర్వాత జారిన బిన్దుపఙ్క్తి యామెకు మొదటి వరుసకుఁ జెందిన దంతపఙ్క్తియైనది. మొదట జారిన బిందువులు సూక్ష్మములు గాన నవి దిగువ దన్తపఙ్క్తి యైనవి. తర్వాత జారిన బిందువులు పెద్దవి గాన నవి పై దన్తపఙ్క్తి యైనవి. కాన క్రింది దన్తపఙ్క్తికంటె, పై దన్తపఙ్క్తి కొంచెము పెద్దదిగా నుండును. దన్తములు కొంచెము పొడవుగను, కొంచెము చిన్నవిగను, గట్టిగ నుంటుట సాముద్రిక లక్షణము. అట్టి లక్షణములతో నామె దన్తములు కూడి యున్న వని యాశయము. ॥౪౪॥

శ్లో॥ సేయం మమైతద్విరహార్తిమూర్ఛా
తమీవిభాతస్య విభాతి సన్ధ్యా ।
మహేన్ద్రికాష్ఠాగతరాగకర్త్రీ
ద్విజైరమీభిః సముపాస్యమానా॥ ౪౨

ప॥వి॥ సా । ఇయం । మమ । ఏతద్విరహార్తి మూర్ఛా తమీ విభాతస్య । విభాతి । సన్ధ్యా । మహేన్ద్రి కాష్ఠాగత రాగకర్త్రీ । ద్విజైః । అమీభిః । సముపాస్యమానా.

టీక॥ మహేన్ద్రి కాష్ఠాగత రాగకర్త్రీ; మహేన్ద్రి = ఇంద్రునియొక్క, కాష్ఠా = ఆధిక్యమును, గత = పొందిన, రాగ = అనురాగమునకు, మహేన్ద్రి కాష్ఠా = ఇంద్రుని దిక్కైన తూర్పును, గత = పొందిన, రాగ = ఎఱ్ఱదనమునకు, కర్త్రీ = ఉత్పాదకురాలును, అమీభిః = ఈ, ద్విజైః = దన్తములచే, విప్రులచే, సముపాస్యమానా = సేవింపఁబడుచున్న, సా = ఆ, ఇయం = ఈ దమయన్తి, మమ = నాకు, ఏతద్విరహార్తిమూర్ఛా తమీవిభాతస్య; ఏతత్ = ఈ దమయన్తియొక్క, విరహార్తి = విరహబాధచేఁ గల్గిన, మూర్ఛా = మూర్ఛయనెడి, తమీ = రాత్రియొక్క, విభాతస్య = ప్రభాతమునకు సంబంధించిన, సంధ్యా = ప్రాతఃసంధ్యగా, విభాతి = ప్రకాశించుచున్నది.

వి॥ సన్ధ్యకు సంబంధించిన ధర్మము తోటి సంబంధము ననుసరించి సంధ్యగా దమయన్తి యుత్ప్రేక్షింపబఁడుటవలన నిచ్చట నుత్ప్రేక్ష.

సమాసములు :

ఏతద్విరహార్తిమూర్ఛాతమీవిభాతస్య: ఏతస్యాః విరహార్తిః = ఏతద్విరహార్తిః. ఏతద్విరహార్త్యా మూర్ఛా = ఏతద్విరహార్తిమూర్ఛా. ఏతద్విరహార్తి మూర్ఛైవ తమీ = ఏతద్విరహార్తిమూర్ఛాతమీ. ఏతద్విరహార్తిమూర్ఛాతమ్యాః విభాతం = ఏతద్విరహార్తిమూర్ఛాతమీవిభాతం. తస్య = ఏతద్విరహార్తి మూర్ఛాతమీవిభాతస్య.

సన్ధ్యా : సంధౌ భవా = సంధ్యా.

మహేన్ద్రకాష్ఠాగతరాగకర్త్రీ : మహేన్ద్రస్య కాష్ఠా = మహేన్ద్రకాష్ఠా. మహేన్ద్రకాష్ఠాం గతః = మహేన్ద్రకాష్ఠాగతః. మహేన్ద్రకాష్ఠాగతశ్చాసౌ రాగశ్చ = మహేన్ద్ర కాష్ఠాగతరాగః. మహేన్ద్రకాష్ఠాగతరాగస్య కర్త్రీ = మహేన్ద్రకాష్ఠాగతరాగకర్త్రీ.

భావము :

ఈ దమయంతి మహేన్ద్రుని వలకు ననురాగము నుత్పత్తిఁ జేసి ఈ ద్విజములచే ననగా దన్తములచేతను (విప్రులచేతను) సేవింపఁబడుచున్నదై, నాకు విరహబాధవలన గల్గిన మూర్ఛ యనెడి రాత్రియొక్క ప్రాతఃకాలమునకు సన్ధ్య యగు గాఁత. సన్ధ్య, మహేన్ద్రుని దిక్కైన తూర్పునం దెఱ్ఱదనమును గల్గించును. దమయంతి మహేన్ద్రుని వలకు ననురాగము గల్గించినది. సన్ధ్య ద్విజులచే సేవింపఁబడును. ఈమె దన్తములచే సేవింపఁబడును. అనగా చక్కటి దన్త పఙ్క్తి గల దని యర్థము. ఇట్లు దమయన్తికి సన్ధ్యతో పోలికలు సూచింపఁబడినవి. ॥౪౭॥

శ్లో॥ రాజౌ ద్విజానామిహ రాజదన్తాః
సంబిభ్రతి శ్రోత్రియవిభ్రమం యత్।
ఉద్వేగరాగాదిమృజావదాతా
శ్చత్వార ఏతే తదవైమి ముక్తాః॥ ౪౮

ప॥వి॥ రాజౌ । ద్విజానామ్ । ఇహ । రాజదన్తాః । సంబిభ్రతి । శ్రోత్రియవిభ్రమం । యత్ । ఉద్వేగరాగాదిమృజావదాతాః । చత్వారః । ఏతే । తత్ । అవైమి । ముక్తాః.

టీక॥ యత్ = ఎందువలన, ఇహ = ఈ దమయన్తి యందు; ద్విజానాం = దన్తములయొక్క (విప్రులయొక్క) రాజౌ = పఙ్క్తియందు, ఉద్వేగరాగాదిమృజావదాతాః; ఉద్వేగ = పోకయొక్క, రాగాది = ఎఱ్ఱఁదనముమున్నగువానిని, మృజా = శోధించుటచేతను, ఉద్వేగ = ఆసక్తివలని, రాగ = విషయములయందలి కోరికను, మృజా = శోధించుటచేతను, (కడిగివేయుటచేతననియర్థము) అవదాతాః = శుద్ధములైన, ఏతే = ఈ, చత్వారః = నాలుగైన, రాజదన్తాః = శ్రేష్ఠమైనదన్తములు, శ్రోత్రియ

విభ్రమం = వేదపండితులను భ్రాన్తిని (శోభను), సంబిభ్రతి = భరించుచున్నవి. తత్ = అందువలన, ముక్తాః = ముత్యములుగా (మోక్షముఁ బొందిన వారుగను) అవైమి = తెలుసుకొనుచున్నాను.

వి॥ నాలుగు దంత శ్రేష్ఠములు ముత్యములు గాక పోయినను ముత్యములుగ నుత్ప్రేక్షింపఁబడినవి గాన నుత్ప్రేక్ష.

సమాసములు :

రాజదన్తాః : దన్తానాం రాజానః = రాజదన్తాః.

శ్రోత్రియవిభ్రమః : శ్రోత్రియాణాం విభ్రమః = శ్రోత్రియవిభ్రమః. తమ్ = శ్రోత్రియవిభ్రమమ్.

ఉద్వేగరాగాదిమృజావదాతాః : ఉద్వేగస్య రాగః = ఉద్వేగరాగః. ఉద్వేగరాగః ఆదిః యస్య సః = ఉద్వేగరాగాదిః. ఉద్వేగరాగాదేః మృజా = ఉద్వేగరాగాది మృజా. ఉద్వేగరాగాదిమృజయా అపదాతాః = ఉద్వేగరాగాది మృజావదాతాః. (అథవా, ఉద్వేగశ్చ రాగశ్చ = ఉద్వేగరాగౌ. ఉద్వేగరాగౌ ఆదీ యేషాన్తే = ఉద్వేగరాదాదయః. ఉద్వేగరాగాదీనాం మృజా = ఉద్వేగరాగాదిమృజా. ఉద్వేగరాగాదిమృజయా అవదాతాః = ఉద్వేగరాగాదిమృజావదాతాః).

భావము :

దమయంతి పంటి వరుసలో, నాలుగు శ్రేష్ఠములైన దన్తములు గలవు. వాని యందలి యుద్వేగరాగాదులు అనగా వక్కవలని ఎఱ్ఱఁదనము మున్నగునవి కడిగివేయఁబడుటచేతను, (ఆసక్తివలని విషయానురాగము కడిగివేయఁబడుటచేతను) నవి నలువురు వేదపండితుల భ్రాంతిని (గల్గించుచు) ముక్తములైనవి (ముత్యములైనవి). మోక్షమును బొందినవి. తాంబూలము వక్కలు కలిపి సేవించుట వలన, దన్తము లెఱ్ఱదనముఁ బొందును. వానిని శుభ్రపఱచుటచే నవి తెల్లఁబడి ముత్యముల వలె నుండును. అట్లే శ్రోత్రియులు విషయానురాగమును కడిగి వైచికొనినచో, ముక్తు లగుదురు. అనగా మోక్షముఁ బడసెదరు. పై వరుసలోని దన్తములలో నాలుగు ప్రధానదన్తములు. అవి ముఖ్యముగా శోధింపఁబడునవియు కానవచ్చునవియునై యున్నవి. ॥౪౬॥.

శ్లో॥ శిరీషకోశాదపి కోమలాయా
వేధా విధాయాఽఙ్గమశేషమస్యాః ।
ప్రాప్తప్రకర్షః సుకుమారసర్గే
సమాపయద్వాచి మృదుత్వముద్రామ్ ॥ ౪౭

ప॥వి॥ శిరీషకోశాత్ । అపి । కోమలాయాః । వేధాః । విధాయ । అఙ్గమ్ । అశేషమ్ । అస్యాః । ప్రాప్తప్రకర్షః । సుకుమారసర్గే । సమాపయత్ । వాచి । మృదుత్వముద్రామ్.

టీక॥ వేధాః = నలువ, శిరీషకోశాదపి; శిరీష = దిరిసెన చెట్టుయొక్క, కోశాదపి = మొగ్గకంటెను, కోమలాయాః = మృదువైన ఈ దమయన్తి యొక్క, అశేషం = సమస్తమైన, అఙ్గం = శరీరమును, విధాయ = సృజించి, సుకుమారసర్గే = కోమలపదార్థ సృష్టియందు, లబ్ధప్రకర్షః; లబ్ధ = పొందఁబడిన, ప్రకర్షః = అతిశయముగలవాఁడై, మృదుత్వముద్రాం; మృదుత్వ = మెత్తఁదనముయొక్క, ముద్రాం = పరమావధిని, వాచి = దమయన్తివచనమందు, సమాపయత్ = పరిపూర్తిగావించెను.

సమాసములు:

శిరీషకోశాత్: శిరీషస్య కోశః = శిరీషకోశః. తస్మాత్ = శిరీషకోశాత్.

ప్రాప్తప్రకర్షః: ప్రాప్తః ప్రకర్షః యేన సః = ప్రాప్తప్రకర్షః.

సుకుమారసర్గే: సుకుమారస్య సర్గః = సుకుమారసర్గః = తస్మిన్ = సుకుమారసర్గే.

మృదుత్వముద్రామ్: మృదోః భావః = మృదుత్వం. మృదుత్వస్య ముద్రా = మృదుత్వముద్రా. తామ్ = మృదుత్వముద్రామ్.

భావము:

బ్రహ్మ దిరిసెన పూవుకంటెను మెత్తనైన దమయంతి శరీరమును సృజించి కోమలవస్తువులను సృజించుటలో గొప్ప ఖ్యాతి గడించెను. ఆ మృదుత్వమునకు పరమావధిని దమయన్తి వచనమందు సమాప్తి గావించెను. అందువలన దమయన్తి మృదుమధురవాణియై విలసిల్లినది. ॥౪౭॥

శ్లో॥ ప్రసూనబాణాఽద్వయవాదినీ సా
కాఽపి ద్విజేనోపనిషత్పికేన।
అస్యాః కిమాస్యద్విజరాజతో వా
నాఽధీయతే భైక్షభుజా తరుభ్యః॥ ౪౮

ప॥వి॥ ప్రసూనబాణాఽద్వయవాదినీ । సా । కా । అపి । ద్విజేన । ఉపనిషత్ । పికేన । అస్యాః । కిమ్ । ఆస్యద్విజరాజతః । వా । న । అధీయతే । భైక్షభుజా । తరుభ్యః ।

టీక॥ ప్రసూనబాణాఽద్వయవాదినీ; ప్రసూనణ = బాపుష్పబాణమే, అద్వయ = రెండవదిలేదని, వాదినీ = ప్రతిపాదించు, కాపి = ఒకానొక, ఉపనిషత్ = ఉపనిషత్తు, (కోకిల వాగ్రూపమైనది) తరుభ్యః = చెట్లనుండి, భైక్షభుజా; భైక్ష = బిక్షలసమూహమును, భుజా = భుజించు, పికేన = పికమనెడి యనగా కోకిలయనెడి, ద్విజేన = పక్షిచేతను (బ్రాహ్మణునిచేతను), అస్యాః = ఈ దమయన్తియొక్క, ఆస్యద్విజరాజతః; ఆస్య = ముఖమనెడి, ద్విజరాజతః = చంద్రునినుండి, (బ్రాహ్మణశ్రేష్ఠునినుండి) అధీయతేకిం = పఠింపఁబడుచున్నదాయేమి?

వి॥ కోకిలయు (విప్రుఁడును) దమయన్తి ముఖ మనెడి చంద్రునినుండియు బ్రాహ్మణోత్తమునినుండియు నుపనిషత్తునుఁ జదువకపోయినను, జదువు నట్లు చెప్పుటవలన నుత్ప్రేక్ష.

సమాసములు :

ప్రసూనబాణాఽద్వయవాదినీ : ప్రసూనమేవ బాణః = ప్రసూనబాణః. న విద్యతే ద్వయం యస్య తత్ = అద్వయమ్. ప్రసూనబాణ ఏవ అద్వయమ్ = ప్రసూనబాణాద్వయం. ప్రసూనబాణాఽద్వయం వదతీతి = ప్రసూనబాణాద్వయవాదినీ,

ఆస్యద్విజరాజతః : ద్విజానాం రాజా = ద్విజరాజః. ఆస్యమేవ ద్విజరాజః = ఆస్యద్విజరాజః. తస్మాత్ = ఆస్యద్విజరాజతః ।

భైక్షభుజా : భిక్షాణాం సమూహః=భైక్షమ్. భైక్షం భునక్తీతి=భైక్షభుక్. తేన=భైక్షభుజా ।

భావము :

పుష్పబాణ మొండు తప్ప మఱియొక్కటి లేదని చెప్పెడి కోకిలవాగ్రూపమైన యొకానొక యుపనిషత్తును చెట్లనుండి చిగుళ్లమున్నగు వానిని భిక్ష మెత్తి భుజించెడి కోకిల యనెడి ద్విజము (పక్షియు, విప్రుడును) ఈ దమయన్తి ముఖ మనెడి ద్విజరాజునుండి (చంద్రునినుండి, బ్రాహ్మణోత్తమునుండి) అధ్యయనము చేయుట లేదా? తప్పక అధ్యయనము చేయుచున్నది. విప్రుడు భిక్ష మెత్తి బ్రాహ్మణోత్తమునుండి ఉపనిషదధ్యయనము చేయుట ప్రసిద్ధము. అట్లే యిచ్చట కోకిలయను ద్విజుడు (పక్షి) చెట్లనుండి చిగుళ్లమున్నగువానిని భిక్షగాఁ దెచ్చుకొని తిని, దమయన్తి ముఖ మనెడి ద్విజోత్తమునుండిఁ బ్రాహ్మణోత్తమునుండి పుష్పబాణ మొక్కటే యీ ప్రపఞ్చమున నున్నది. మఱి యొండు లేదను విషయమునుఁబ్రతిపాదించు నుపనిషత్తును నధ్యయనము చేయదా? అనియాశయము. అనగా దమయన్తి వాణి కోకిల వాణి కంటెను మిక్కిలి మధుర మని సారాంశము ॥౪౮॥

శ్లో॥ పద్మాఙ్కసద్మానమవేక్ష్య లక్ష్మీ
మేకస్య విష్ణోః శ్రయణాత్ సపత్నీమ్ ।
ఆస్యేన్దుమస్యా భజతే జితాబ్జం
సరస్వతీ తద్విజిగీషయా కిమ్॥ ౪౯

ప॥వి॥ పద్మాఙ్కసద్మానమ్ । అవేక్ష్య । లక్ష్మీమ్ । ఏకస్య । విష్ణోః । శ్రయణాత్ । సపత్నీమ్ । ఆస్యేన్దుమ్ । అస్యా । భజతే । జితాబ్జం । సరస్వతీ । తద్విజిగీషయా । కిమ్.

టీక॥ సరస్వతీ=వాగ్దేవతయైనవాణి (ఇద్దఱికిని) ఏకస్య = ఒక, విష్ణోః (పత్యుః) = విష్ణువనెడిభర్తను, శ్రయణాత్ = ఆశ్రయించుటవలన, సపత్నీమ్ = సవతియైన. లక్ష్మీం = లక్ష్మిని, పద్మాఙ్కసద్మానం=పద్మముయొక్క యొడినేనివాసముగలదిగా, అవేక్ష్య =

చూచి, తద్విజిగీషయా; తత్ = అలక్ష్మియొక్క, విజిగీషయా = జయింప గోరికచే, జితాబ్జం, జిత = జయింపఁబడిన, అబ్జం = పద్మముఁ గల్గిన, ఆస్యాః = ఈదమయన్తియొక్క, ఆస్యేన్దుం; ఆస్య = ముఖమ నెడి, ఇందుం = చంద్రుని, భజతేకిం = పొందుచున్నదాయేమి?

వి॥ లక్ష్మిని జయించుటకై దమయన్తి ముఖచంద్రుని సరస్వతి, ఆశ్రయింపకపోయినను, ఆశ్రయించినట్లు భావింపఁబడుటవలన నుత్ప్రేక్ష.

సమాసములు :

పద్మాఙ్కసద్మానమ్ : పద్మమేవ అఙ్కః = పద్మాఙ్కః. పద్మాఙ్కః సద్మ యస్యాస్సా = పద్మాఙ్కసద్మా. తాం = పద్మాఙ్కసద్మానమ్.

ఆస్యేన్దుమ్ : ఆస్యమేవ ఇన్దుః = ఆస్యేన్దుః. తమ్ = ఆస్యేన్దుమ్.

జితాబ్జమ్ : జితం అబ్జం యేన సః = జితాబ్జః. తమ్ = జితాబ్జమ్.

తద్విజిగీషయా : విజేతుమిచ్ఛా = విజిగీషా. తస్యాః విజిగీషా తద్విజిగీషా. తయా = తద్విజిగీషయా.

భావము :

సరస్వతియు, లక్ష్మియు విష్ణువునకు భార్య లని పురాణ ప్రసిద్ధి. అందువలన లక్ష్మి సరస్వతికి, సవతి యగుచున్నది. తనకు సవతియైన లక్ష్మికి పద్మము నివాస స్థల మగుటవలన, నామెను మించుటకై సరస్వతి, లక్ష్మి నివాస స్థల మైన పద్మమును జయించిన దమయన్తి ముఖచన్ద్రునిఁ బొందుచున్నది. చంద్రుఁడు పద్మముల జయించినవాఁడు గదా! బలహీనుఁడుగూఁడ శత్రువుపైఁ బగ తీర్చుకొనుటకై బలవన్తుని ఆశ్రయించును గదా! అట్లే దుర్బలయైన సరస్వతి లక్ష్మిని జయించుటకై, బలవన్తుఁడైన దమయన్తీ ముఖ చంద్రుఁ నాశ్రయించిన దని భావము. ॥౪౯॥

శ్లో॥ కణ్ఠే వసన్తీ చతురా యదస్యాః
సరస్వతీ వాదయతే విపఞ్చీమ్ ।

తదేవ వాగ్భూయ ముఖే మృగాక్ష్యాః
శ్రోతుః శ్రుతా యాతి సుధారసత్వమ్ ॥ ౨౪౦

ప॥వి॥ కణ్ఠే । వసన్తీ । చతురా । యత్ । అస్యాః । సరస్వతీ । వాదయతే । విపఞ్చీమ్ । తత్ । ఏవ । వాగ్భూయ । ముఖే । మృగాక్ష్యాః । శ్రోతుః । శ్రుతౌ । యాతి । సుధారసత్వమ్.

టీక॥ మృగాక్ష్యాః = జింక కన్నులవంటి కన్నులుగల, అస్యాః = ఈ దమయన్తి యొక్క, కణ్ఠే = కణ్ఠమునందు, వసన్తీ = నిత్య నివాసముచేయునట్టి, చతురా = నేర్పరియైన, సరస్వతీ = సరస్వతి, విపఞ్చీం = వీణను, యత్ వాదయతే = వాయించుట యేదిగలదో, తత్ = ఆ వాయించుటయే, అనగా నా వీణా ధ్వనియే, ముఖే = ఆమె ముఖమందు, వాగ్భూయ = వాకుగా నేర్పడి, శ్రోతుః = వినువానియొక్క, శ్రోత్రే = చెవియందు, సుధారసత్వం = అమృత రసముగా నుండుటను, యాతి = పొందుచున్నది.

వి॥ దమయన్తి కణ్ఠమందు నిత్యనివాస మున్న సరస్వతి వాయించిన, వీణాధ్వని శ్రోతయొక్క కర్ణములయందు సుధారసత్వమును బొందక పోయినను, పొందినట్లు చెప్పుటవలన నుత్ప్రేక్ష.

సమాసములు:

వాగ్భూయ : వాక్ భూత్వా = వాగ్భూయ.

మృగాక్ష్యాః : మృగస్య అక్షిణీవ అక్షిణీ యస్యాస్సాః = మృగాక్షీ - తస్యాః = మృగాక్ష్యాః.

సుధారసత్వం : సుధైవ రసః = సుధారసః. సుధారసస్య భావః = సుధారసత్వం. తత్ = సుధారసత్వమ్

భావము :

దమయన్తి కణ్ఠమున సరస్వతి నిత్యనివాసము గల్గి యున్నది. ఆమె గొప్ప నేర్పరి. ఆమె వాయించెడి వీణయొక్క ధ్వనియే దమయన్తి నోట మాటగా మాఱి శ్రోతల చెవులయందు నమృతరసముగ మాఱుచుండును. అనగా దమయన్తి కణ్ఠధ్వని యమృతరసము వలె మధుర మని సారము ॥౨౪౦॥

॥ ౨౦

సరస్వతీ । వాదయతే ।
ముఖే । మృగాక్ష్యాః ।

స్యాః = ఈ దమయన్తి
నివాసముచేయునట్టి,
పఞ్చీం = వీణను, యత్
వాయించుటయే, అనగా
వాగ్భూయ = వాక్కుగా
= చెవియందు, సుధార
= పొందుచున్నది.

సరస్వతి వాయించిన,
రసత్వమునుఁ బొందక

స్యాస్సాః = మృగాక్షి.

సుధారసస్య భావః =

ల్లి యున్నది. ఆమె
యే దమయన్తి నోట
గ మాఱుచుండును.
మని సారము ॥ ౨౦ ॥

శ్లో॥ విలోకితాస్యా ముఖమున్నమయ్య
కిం వేధసేయం సుషమాసమాప్తౌ।
ధృత్యుద్భవా యచ్చిబుకే చకాస్తి
నిమ్నే మనాగఙ్గులియన్త్రణేవ॥ ॥ ౨౧ ॥

ప॥వి॥ విలోకితాస్యా । ముఖమ్ । ఉన్నమయ్య । కిం । వేధసా । ఇయం సుషమాసమాప్తౌ । ధృత్యుద్భవా । యత్ । చిబుకే । చకాస్తి నిమ్నే । మనాక్ । అఙ్గులియన్త్రణా । ఇవ.

టీక॥ ఇయం = ఈదమయన్తి, సుషమాసమాప్తౌ; సుషమా = సౌందర్యపరమావధియొక్క, సమాప్తౌ = పూర్తిగావించువిషయమున, వేధసా = బ్రహ్మచే, అస్యాః = ఈదమయన్తియొక్క, ముఖం = మోము, ఉన్నమయ్య = పైకెత్తి, విలోకితాకిం = (చక్కఁదనమును బరీక్షించుటకై) చూడఁబడినదాయేమి? యత్ = ఏలయనగా, మనాక్ = కొంచెము, నిమ్నే = పల్లమైన, చిబుకే = గడ్డమునందు, ధృత్యుద్భవా; ధృతి = పైకెత్తిపట్టుకొనుట వలన, ఉద్భవా = కల్గిన, అఙ్గులియన్త్రణా; ఇవ, అఙ్గులి = వ్రేలియొక్క, యన్త్రణా ఇవ = ముద్రవలె, అనగా నొక్కువలె, చకాస్తి = ప్రకాశించుచున్నది,

వి॥ బ్రహ్మ దమయన్తి మోమును సౌందర్యపరీక్షకై యెత్తి చూడకపోయినను, చూచినట్లు చెప్పుట వలన నుత్ప్రేక్ష.

సమాసములు :

సుషమాసమాప్తౌ : సుషమాయాః సమాప్తిః = సుషమాసమాప్తిః తస్యాం = సుషమాసమాప్తౌ

ధృత్యుద్భవా : ధృతేః ఉద్భవః యస్యాస్సా = ధృత్యుద్భవా.
అఙ్గులియన్త్రణా : అఙ్గులేః యన్త్రణా = అఙ్గులియన్త్రణా.

భావము :

బ్రహ్మ దమయన్తియందు గొప్ప సౌందర్య నిర్మాణమునుఁ గావించెను. ఆ సౌందర్యనిర్మాణము సమాప్తి చేయునపుడొక తడవ సౌందర్యపరీక్ష

దమయన్తి ముఖము వ్రేలితో నెత్తి పట్టుకొని చూచెను. ఆమె శరీరము మిక్కిలి సుకుమారము గాన నా బ్రహ్మవ్రేలితో నామె గడ్డమును బట్టగనే యచ్చట గుంటపడినది. అది యిప్పటికిని మాయక యున్నది. ఇట్లు గడ్డము క్రింద పల్లముండుట యుత్తమసాముద్రికలక్షణము ॥౨౦॥

శ్లో॥ ప్రియాముఖీభూయ సుఖీ సుధాంశు
ర్వసత్యసౌ రాహుభయవ్యయేన।
ఇమాం దధారాధరబిమ్బలీలాం
తస్యైవ బాలం కరచక్రవాలమ్॥ ౨౧

ప॥వి॥ ప్రియాముఖీభూయ । సుఖీ । సుధాంశుః । వసతి । అసౌ । రాహు భయవ్యయేన । ఇమాం । దధార । అధరబిమ్బలీలాం । తస్య । ఏవ । బాలం । కరచక్రవాలమ్.

టీక॥ అసౌ = ఈ, సుధాంశుః = చంద్రుఁడు, ప్రియాముఖీభూయ; ప్రియా = ప్రియురాలియొక్క, ముఖీభూయ = ముఖముగా నేర్పడి, రాహుభయ వ్యయేన; రాహు = రాహువువలని, భయ = భయముయొక్క, వ్యయేన = నివారణచే, సుఖీ = సుఖముగల్గి, వసతి = నివసించుచున్నాఁడు. తస్యైవ = ఆ చంద్రునియొక్కయే, బాలం = నూతనమైన, కరచక్ర వాళమ్; కర = కిరణములయొక్క, చక్రవాళమ్ = మణ్డలము, ఇమాం = ఈ కానవచ్చుచున్న, అధరబిమ్బలీలాం = అదరోష్ఠమనెడి దొండపండు లీలను లేదా అధరోష్ఠమణ్డలముయొక్క శోభను, దధార = ధరించెను.

వి॥ 1) ఇచ్చట చన్ద్రమణ్డలము దమయన్తి ముఖమై రాహుభయము దొలగి సుఖముగా నుండకపోయినను సుఖముగా నున్నట్లు చెప్పుట వలన నుత్ప్రేక్ష. 2) ఆ చన్ద్రుని నూతనమైన కిరణమణ్డలము దమయన్తి యధరోష్ఠము గాకపోయినను నధరోష్ఠముగా నైనట్లు చెప్పుటవలనను నుత్ప్రేక్ష. ఈ రెంటికి నిట సంసృష్టి.

సమాసములు :

ప్రియాముఖీభూయ : ప్రియాయాః ముఖం = ప్రియాముఖమ్. అ ప్రియాముఖం ప్రియాముఖం సమ్పద్యమానం భూత్వా = ప్రియాముఖీభూయ.

రాహుభయవ్యయేన : రాహోః భయం = రాహుభయం. రాహుభయస్య వ్యయః = రాహుభయవ్యయః. తేన = రాహుభయవ్యయేన.

అధరబిమ్బలీలాం : అధరస్య బిమ్బమ్ = అధరబిమ్బమ్. అధరఃబిమ్బమివ = అధరబిమ్బం. అధరబిమ్బస్య లీలా = అధరబిమ్బలీలా. తామ్ = అధరబిమ్బలీలామ్.

కరచక్రవాలమ్ : కరాణాం చక్రవాలమ్ = కరచక్రవాలమ్.

భావము :

ఈ చంద్రుఁడు దమయన్తికి ముఖముగా నేర్పడుటవలన రాహువువలని భయము తొలగి సుఖముగా నివసించుచున్నాడు. ఆ చంద్రునియొక్క యుదయకాలపు కిరణమణ్డలము దమయన్తి యధరోష్ఠమణ్డలశోభను వహించినది. ఆమె ముఖము చంద్రుడైనందువలన నామె క్రింది పెదవి యొక్క శోభను యుదయచంద్రుని కిరణమండలము వహించినది. లేదా యామె యొక్క క్రింది పెదవి యనెడి దొండపండు శోభను నా యుదయచంద్రుని కిరణమణ్డలము వహించినదని యాశయము.

శ్లో॥ అస్యా ముఖస్యాస్తు న పూర్ణమాస్యం
పూర్ణస్య జిత్వా మహిమా హిమాంశుం।
భ్రూలక్ష్మ ఖణ్డం దధదర్ధమిన్దు
ర్బాల స్తృతీయః ఖలు యస్య భాగః॥ ౫౩

ప॥వి॥ అస్యాః । ముఖస్య । అస్తు । న । పూర్ణమాస్యం । పూర్ణస్య । జిత్వా । మహిమా । హిమాంశుం । భ్రూలక్ష్మఖణ్డం । దధత్ । అర్ధం । ఇన్దుః । బాలః । తృతీయః । ఖలు । యస్య । భాగః.

టీక॥ పూర్ణమాస్యం; పూర్ణమా = పున్నమకు, ఆస్యం = ముఖ్యమైన, హిమాంశుం = చంద్రుని, జిత్వా = జయించి, పూర్ణస్య = పూర్ణమైన, అస్యాః = ఈ దమయన్తియొక్క, ముఖస్య = ముఖమునకు, మహిమా = గొప్పతనము, న అస్తు = ఉండదా? తప్పక యుండును. (కించ = మఱియు)

యస్య=ఏ ముఖముయొక్క, తృతీయః భాగః = మూడవయంశము, లలాటం=నొసలు, భ్రూలక్ష్మఖణ్డం; భ్రూ=కనుబొమ్మలనే, లక్ష్మ= లాఞ్ఛనమునకు అనగాకళంకమునకు,ఖణ్డం=తునుకను,దధత్=ధరించు చున్నట్టి, అర్ధమ్=అర్ధమైన, ఇందుః=చన్ద్రుడు గదా!

వి॥ "పూర్ణమాస్యం హిమాంశుమ్" అనునెడ, పూర్ణమకుముఖముచంద్రు డనియు, "భ్రూలక్ష్మ ఖణ్డమ్" అను నెడ కనుబొమ్మను కళఙ్క ఖండముగను రూపించుట వలవ రూపకములు. ఈ రూపకములచే దమయన్తి ముఖమునకు పూర్ణచన్ద్రత్వము, ఆమె నొసటికి నర్ధచన్ద్ర త్వము ఉత్ప్రేక్షింపఁబడినవి గాన రూపకానుప్రాణితమైన యుత్ప్రేక్ష. ఆ రూపకములకు నీ యుత్ప్రేక్షలకును పరస్పము ఉపకార్యత్వము ఉపకారకత్వము ఉండుట వలన నఙ్గాఙ్గి భావమువచ్చి సంకర మేర్ప డినది. ॥౨౩॥

శ్లో॥ వ్యధత్త ధాతా ముఖపద్మమస్యాః
సమ్రాజమమ్భోజకులేఽఖిలేఽపి।
సరోజరాజౌ సృజతోఽదసీయాం
నేత్రాభిధేయావత ఏవ సేవామ్॥ ౨౪

ప॥వి॥ వ్యధత్త । ధాతా । ముఖపద్మమ్ । అస్యాః । సమ్రాజమ్ । అమ్భోజ కులే । అఖిలే । అపి । సరోజరాజౌ । సృజతః । అదసీయాం । నేత్రా భిధేయౌ । అతః । ఏవ । సేవామ్.

టీక. ధాతా = బ్రహ్మ, అస్యాః = ఈ దమయన్తి యొక్క, ముఖపద్మం; ముఖ=ముఖమనెడి, పద్మం = పద్మమును, అఖిలే=సమస్తమైన, అమ్భోజకులే=పద్మములవంశమందు, సమ్రాజం = రాజరాజుగా, వ్యధత్త=చేసెను. అతఏవ=ఇందువలననే, నేత్రాభిధేయౌ, నేత్ర= నేత్రశబ్దముచే, అభిధేయౌ= చెప్పఁదగిన, సరోజరాజౌ, సరోజ= కమలములను, రాజౌ = రాజులు, అదసీయాం = ముఖపద్మమునకు సంబంధించిన, సేవాం=సేవను, సృజతః=చేయుచున్నవి.

వి॥ ఇచ్చట దమయన్తి ముఖమునకు పద్మత్వము, ఆమె నేత్రములకు సరోజ రాజత్వము రూపితములు కాన రూపకములు. భైమీముఖపద్మమునకు సమ్రాట్త్వము అనగా రాజరాజత్వము లేకపోయినను, పై రూపకములచే దాని నుత్ప్రేక్షించుటవలన నుత్ప్రేక్ష. ఈ రూపకోత్ప్రేక్షలకు సఙ్కరము.

సమాసములు :

ముఖపద్మమ్ : ముఖమేవ పద్మమ్ = ముఖపద్మం.

అమ్భోజకులే : అమ్భోజానాం కులం = అమ్భోజకులం. తస్మిన్ = అమ్భోజకులే.

సరోజరాజౌ : సరోజానాం రాజానౌ = సరోజరాజౌ.

అదసీయాం : అముష్య ఇయం = అదసీయా. తామ్ = అదసీయాం.

నేత్రాభిధేయౌ : నేత్రే ఇతి అభిధేయే యయోస్తౌ = నేత్రాభిధేయౌ.

భావము :

బ్రహ్మ దమయన్తి ముఖపద్మమును, కమలముల సంఘమున కంతటికిని రాజరాజుగా ననగా చక్రవర్తిగా చేసెను, కావుననే, కమలములకు రాజులైన (సామన్త రాజులైన) రెండు పద్మములు నేత్రము లను పేరు వహించి యా దమయన్తి ముఖమునకు సేవనుఁ చేయుచున్నవి. దమయన్తి ముఖము, ఆమె నేత్రములు పద్మముల నతిశయించిన శోభతో నొప్పుచున్న వని సారాంశము. ॥౨౪॥

శ్లో॥ దివారజన్యోరవి సోమభీతే
చన్ద్రామ్బుజే నిక్షిపతః స్వలక్ష్మీమ్।
అస్యా యదాస్యే న తదా తయోశ్శ్రీ
రేకశ్రియేదం తు కదా న కాన్తమ్॥ ౨౫

ప॥వి॥ దివారజన్యోః । రవిసోమభీతే । చన్ద్రామ్బుజే । నిక్షిపతః । స్వలక్ష్మీమ్।

అస్యాః । యదా । ఆస్యే । న । తదా । తయోః శ్రీః । ఏకశ్రియా । ఇదం । తు । కదా । న । కాన్తమ్.

టీక॥ చన్ద్రామ్బుజే; చన్ద్ర=చన్ద్రుడు, అమ్బుజే=తామరపూవు, దివా రజన్యోః; దివా=పగటియందును, రజన్యోః=రాత్రియందును, రవి సోమభీతే; రవి=సూర్యునిచేతను, సోమ=చంద్రునిచేతను, భీతే= భయపడినవై, స్వలక్ష్మీమ్=తమ శోభను, యదా = ఎప్పుడు, అస్యాః=ఈ దమయన్తియొక్క, ఆస్యే=ముఖమునందు, నిక్షిపతః= ఉంచుచున్నవో, తదా=అప్పుడు, తయోః = చన్ద్ర పద్మములకు, శ్రీః=శోభ, న=లేదు, ఏలయనగా, చంద్రునకు పగలు శోభ యుండదు, పద్మమునకు రాత్రి శోభయుండదు. ఇదంతు=ఈ దమ యన్తి ముఖమో, కదా=ఏ కాలమందు, అనగా పగటియందుగాని, రాత్రియందుగాని, ఏకశ్రియా = చన్ద్ర పద్మములతో నొక్కదాని శోభతో, న కాన్తమ్=రమ్యముగా నుండదు? రమ్యముగనే యుండఁ గలదు.

వి॥ 'దివారజన్యోః రవిసోమభీతే చన్ద్రాంబుజే' యని, దివా పదార్థమునకు రవి పదార్థముతోఁడను, చంద్ర పదార్థముతోడను, రజనీ పదార్థము నకు సోమ పదార్థముతోఁడను, అమ్బుజపదార్థముతోఁడను క్రమముగా నన్వయ మేర్పడినందువలన యథా సంఖ్యాలఙ్కారము. చన్ద్రామ్బుజ ములు, తమశోభలను దమయన్తి ముఖమున నుంచుటలో, వానియందలి కాదాచిత్క శోభలు కారణములు. అనగా పద్మము పగలు శోభించును. చంద్రుడు రాత్రి శోభించును. కాన నివి కాదాచిత్కశోభలు. దమయన్తి ముఖమునం దుంచుటవలన వానికి నిత్యశోభలు, అనగా రాత్రిఁ బవలును శోభ లేర్పడినవి. దమయన్తి ముఖమునం దుంచబడకపోయినను నుంచి నట్లు చెప్పుటవలన నుత్ప్రేక్ష. చంద్ర పద్మములలో శోభ యున్న ప్పుడు అవి కాదాచిత్కములైన వని, అవి దమయన్తి ముఖమునం దుంచఁబడినవుడు సార్వకాలికములైన వని ఆధిక్యమును చెప్పుటవలన నిచ్చట వ్యతిరేకా లఙ్కారము ధ్వనించుచున్నది. యథా సంఖ్యాలఙ్కా రముతోఁ గూడిన యుత్ప్రేక్షచే వ్యతిరేకా లఙ్కారము ధ్వనించుటవలన నలఙ్కారముచే నలఙ్కారధ్వని.

సమాసములు :

దివా చ రజనీ చ : దివారజన్యౌ. తయోః = దివారజన్యోః.

రవిసోమభీతే: రవిశ్చ సోమశ్చ = రవిసోమౌ. రవిసోమాభ్యాం భీతే = రవిసోమభీతే.

చన్ద్రామ్బుజే : చన్ద్రశ్చ అమ్బుజం చ = చన్ద్రామ్బుజే.

స్వాలక్ష్మీమ్ : స్వస్వ లక్ష్మీః = స్వలక్ష్మీః. తాం = స్వలక్ష్మీమ్.

ఏకశ్రియా : ఏకా చ సా శ్రీశ్చ = ఏకశ్రీః. తయా = ఏకశ్రియా.

భావము :

చంద్రుఁడు పగటియందు సూర్యునివలనను, పద్మము రాత్రియందు చన్ద్రుని వలనను భయపడి, తమ శోభలను దమయన్తి ముఖమునం దుంచినవి. అందువలన వానికి అనగా చంద్రునకు పగటియందును కమలమునకు రాత్రి యందును శోభలు లేవు. ఇఁక దమయన్తి ముఖమో, అన్ని వేళలయందును నేదియో యొక శోభచే అనగా పగటి యందు పద్మకాంతి చేతను రాత్రియందు చంద్రునికాంతి చేతను రమ్యముగనే యుండును. ॥౨౫॥

శ్లో॥ అస్యా ముఖశ్రీప్రతిబిమ్బమేవ
జలాచ్చ తాతాన్ముకురాచ్చ మిత్రాత్।
అభ్యర్థ్య ధత్తః ఖలు పద్మచన్ద్రౌ
విభూషణం యాచితకం కదాచిత్॥ ౨౬

ప॥వి॥ అస్యాః । ముఖశ్రీప్రతిబిమ్బమ్ । ఏవ । జలాత్ । చ । తాతాత్ । ముకురాత్ । చ । మిత్రాత్ । అభ్యర్థ్య । ధత్తః । ఖలు । పద్మచన్ద్రౌ । విభూషణం । యాచితకం । కదాచిత్.

టీక॥ పద్మచన్ద్రౌ = పద్మము, చంద్రుఁడు, (క్రమముగా) తాతాత్ = జనకు డైన, జలాచ్చ = ఉదకమునుండియు, మిత్రాత్ = మిత్రము అనగా సమానమైన, ముకురాచ్చ = అద్దమునుండియు, అభ్యర్థ్య = యాచించి,

అస్యాః = ఈ దమయన్తియొక్క, ముఖశ్రీప్రతిబిమ్బమేవ; ముఖశ్రీ = ముఖశోభయనెడి, ప్రతిబిమ్బమేవ = ప్రతిబిమ్బమునే, యాచితకం = యాచింపఁబడిన, విభూషణం = ఆభరణముగా, కదాచిత్ = ఒకప్పుడు, పగటియందును, ఒకప్పుడు రాత్రియందు, ధత్తః ఖలు = ధరించుచున్నవి గదా.

సమాసములు :

ముఖశ్రీప్రతిబిమ్బమ్ : ముఖస్య శ్రీః = ముఖశ్రీః, ముఖశ్రియః ప్రతిబిమ్బమ్ = ముఖశ్రీప్రతిబిమ్బమ్.

పద్మచన్ద్రౌ : పద్మం చ చన్ద్రశ్చ = పద్మచన్ద్రౌ.

యాచితకం: యాచితేన ప్రాప్తమ్ = యాచితకమ్. తత్ = యాచితకమ్.

భావము :

పద్మము జనకుఁడైన జలమునుండియు, చన్ద్రుడు, ఆకారసామ్యముతో మిత్రుఁడైన అద్దమునుండియు నీ దమయంతియొక్క ముఖప్రతిబింబమును యాచించుకొని దానిని భూషణముగా ధరించుచున్నవి. పద్మము జలమునందుఁ బుట్టుట వలన జలము పద్మమునకు జనకుఁడు. అద్దము గుండ్రముగానుఁ బ్రకాశవన్తముగాను నుండుటవలన నది చంద్రునకు మిత్రము. తండ్రియు సోదరుఁడును యాచించినచో నిత్తురు. ఆ యాచింపఁబడిన వస్తువు ఒకప్పుడు ధరింపఁబడును కాని యెల్లప్పుడు ధరింపఁబడదు. జలమందు దమయంతి ముఖము ప్రతిబింబించినప్పుడు పద్మము తండ్రియైనజలమును యాచించి పగటియందు శోభించును. అద్దమందుఁ బ్రతిబింబించి నప్పుడు మిత్రమైన యా యద్దమును యాచించి రాత్రియందు చంద్రుఁడు శోభించును. మఱియొకవిధముగా వీనికి శోభలు లేవు. దమయన్తి ముఖప్రతిబిమ్బముతోనే యీ పద్మచన్ద్రులు సమానములు కానప్పుడు దమయన్తి ముఖముతో సమానము లెట్లగును? కాన దమయంతి మోము పద్మ చంద్రాలను మించి యున్నదని భావము. ॥౨౬॥

శ్లో॥ అర్ధాంగియ పత్యే ఖలు తిష్ఠమానా
భృఙ్గైర్మితామక్షిభిరమ్బుకేశా,

భైమీముఖస్య శ్రియమమ్బుజిన్యో
యాచన్తి విస్తారితపద్మహస్తాః॥ ౫౭

ప॥వి॥ అర్కాయ । పత్యే । ఖలు । తిష్ఠమానాః । భృఙ్గైః । మితామ్ । అక్షిభిః । అమ్బుకేళౌ । భైమీముఖస్య । శ్రియమ్ । అమ్బుజిన్యః । యాచన్తి । విస్తారితపద్మహస్తాః.

టీక॥ పత్యే = భర్తయైన, అర్కాయ = సూర్యునికొఱకు, తిష్ఠమానాః = తమ యభిలాషను వెల్లడిఁ జేయుచున్నటువంటి, అనగా కాముక స్త్రీలై నటువంటి, అమ్బుజిన్యః = కమలములు, అమ్బుకేలౌ = జలక్రీడాకాలమందు, భృఙ్గైః = తుమ్మెదలనెడి, అక్షిభిః = కన్నులచే, మితాం = చూడఁబడిన, ముఖస్య = ముఖముయొక్క, శ్రియం = శోభను, విస్తారిత పద్మహస్తాః; విస్తారిత = చాచఁబడిన, పద్మహస్తాః = పద్మములనెడి హస్తములు కల్గినవై, భైమీం = దమయన్తిని, యాచన్తిఖలు = యాచించుచున్నది గదా.

వి॥ పద్మినులు, దమయన్తి ముఖశోభను యాచింపక పోయినను, యాచించునట్లు భావింపఁబడుటవలన నుత్ప్రేక్ష.
ఆ యుత్ప్రేక్షచే పద్మములకంటె దమయన్తి ముఖమునకు ఆధిక్యము తెలియఁబడుచున్నది కాన వ్యతిరేకాలఙ్కార ధ్వని.

సమాసములు :

అమ్బుకేళౌ : అమ్బుని కేళిః = అమ్బుకేళిః. తస్యాం = అమ్బుకేళౌ.

విస్తారితపద్మహస్తాః : పద్మాని హస్తా ఇవ = పద్మహస్తాః. విస్తారితాః పద్మహస్తాః యాభిస్తాః = విస్తారితపద్మహస్తాః.

భావము :

భర్తయైన సూర్యునికై తమ కోరికను వెల్లడించుచున్న పద్మినులు, జలక్రీడాకాలమందు తుమ్మెదలను కన్నులచేఁ జూడఁబడిన యీ దమయన్తి ముఖశోభను పద్మములనెడి హస్తములనుఁ జాపి దమయన్తిని యాచించుచున్నది గదా? ॥౫౭॥

శ్లో॥ అస్యా ముఖేనైన విజిత్య నిత్య
స్పర్ధీ మిలత్కుఙ్కుమరోషభాసా।
ప్రసహ్య చన్ద్రః ఖలు నహ్యమానః
స్యాదేవ తిష్ఠన్ పరివేషపాశః॥ ౫౮

ప॥వి॥ అస్యాః । ముఖేన । ఏవ । విజిత్య । నిత్యస్పర్ధీ । మిలత్కుఙ్కుమ రోషభాసా । ప్రసహ్య । చన్ద్రః । ఖలు । నహ్యమానః । స్యాత్ । ఏవ । తిష్ఠన్ । పరివేషపాశః ।

టీక॥ నిత్యస్పర్ధీ; నిత్య = ప్రతిదినము, స్పర్ధీ = జగడమాడెది, చన్ద్రః = చన్ద్రుఁడు, మిలత్కుఙ్కుమరోషభాసా, మిలత్ = వ్యాపించుచున్నట్టి, కుఙ్కుమ = కుఙ్కుమమనెడి. రోషభాసా = క్రోధకాన్తిగల్గిన, అస్యాః = ఈదమయన్తియొక్క, ముఖేనైవ = ముఖముచేతనే, విజిత్య = జయింపఁబడి, ప్రసహ్య = బలాత్కారముగావించి, నహ్యమానః = బంధింపఁబడుచున్నవాడుగా, తిష్ఠన్ = ఉన్నవాడగుచు, పరివేషపాశః; పరివేష = పరివేషమనెడి, పాశః = కట్టుత్రాడుగల్గినవాఁడుగా, స్యాదేవ = అయితీరును.

వి॥ చంద్రుఁడు పరివేష మనెడి పాశముతో బంధింపఁబడక పోయినను, బంధింపఁబడి నట్లు చెప్పుట వలన నుత్ప్రేక్ష.

సమాసములు :

నిత్యస్పర్ధీ : నిత్యం స్పర్ధత ఇతి = నిత్యస్పర్ధీ.

మిలత్కుఙ్కుమరోషభాసా : రోషస్య భాః = రోషభాః. కుఙ్కుమమేవ రోషభాః = కుఙ్కుమరోషభాః. మిలన్తీ కుఙ్కుమరోషభాః యస్య తత్ = మిలత్కుఙ్కుమరోషభాః. తేన = మిలత్కుఙ్కుమరోషభాసా.

పరివేషపాశః : పరివేష ఏవ పాశః యస్య సః = పరివేషపాశః.

భావము :

నిత్యము పోటి చేయుచున్న చంద్రుడు, కుఙ్కుమలేప మనెడి కోప

కాన్తితోఁ గూడిన దమయన్తి ముఖముచే నోడింపఁబడి బలాత్కారముచే బంధింపఁబడినవాఁడై పరివేష మను పాశముతోఁ గూడినవా డాయెను॥౫౮॥

శ్లో॥ విధోర్విధిర్బిమ్బశతాని లోపం
లోపం కుహూరాత్రిషు మాసి మాసి।
అభఙ్గురశ్రీకమముం కిమస్యా
ముఖేన్దుమస్థాపయదేకశేషమ్॥ ౫౯

ప॥వి॥ విధోః । విధిః । బిమ్బశతాని । లోపం । లోపం । కుహూరాత్రిషు । మాసి । మాసి । అభఙ్గురశ్రీకమ్ । అముం । కిమ్ । అస్యాః । ముఖేన్దుమ్ । అస్థాపయత్ । ఏకశేషమ్.

టీక॥ విధిః = బ్రహ్మ, విధోః = చంద్రునియొక్క, బిమ్బశతాని; వందల కొలదిమణ్డలములను, మాసిమాసి = ప్రతిమాసమందును, కుహూరాత్రిషు = అమావాస్య రాత్రులయందు, లోపంలోపం = లోపించి లోపించి, అభఙ్గురశ్రీకం; అభఙ్గుర = నాశముగాని, శ్రీకం = శోభగల్గిన, అముం = ఈ, అస్యాః = ఈదమయన్తియొక్క, ముఖేన్దుం = ముఖచన్ద్రుని, ఏకశేషమ్ = ఒక్కటేశేషించునదిగా, అస్థాపయత్‌కిం = స్థాపించెనాయేమి?

వి॥ బ్రహ్మ అమావాస్యనాటి రాత్రులయందు చన్ద్రమండలమును నశింపఁజేసి దమయన్తిముఖచంద్రుని స్థాపింపకపోయినను, స్థాపించినట్లు చెప్పుటవలన నుత్ప్రేక్ష.

సమాసములు

బిమ్బశతాని: బిమ్బానాం శతాని = బిమ్బశతాని. తాని = బిమ్బశతాని.

లోపంలోపమ్ : లుప్త్వా లుప్త్వా = లోపం లోపమ్.

కుహూరాత్రిషు : కుహూనాం రాత్రయః = కుహూరాత్రయః. తాసు = కుహూరాత్రిషు.

అభఙ్గురశ్రీకమ్ : న భఙ్గురా = అభఙ్గురా. అభఙ్గురా శ్రీః యస్య తత్ = అభఙ్గురశ్రీకమ్ ।

ముఖేందుమ్ : ముఖమేవ ఇందుః = ముఖేందుః. తమ్ ముఖేందుమ్.

ఏకశేషమ్ : ఏకః శేషః యస్య సః = ఏవశేషః. తం = ఏకశేషమ్.

భావము :

బ్రహ్మ ప్రతిమాసము వందలకొలది చన్ద్రబిమ్బములను సృజించి చక్కగా కుదరనందువలన, వానిని అమావాస్య రాత్రులయందు పలుమాఱు లోపింపఁజేయుచు కడకుఁ జక్కగా కుదిరినట్టి శ్రోభతఱుగనట్టి దమయన్తి ముఖచంద్రు నొకనిని, తన శిల్పమున మిగిల్చి, చంద్రుని స్థానమున స్థాపించెను. ఎట్లనగా చిత్రకారుడు గాని శిల్పి గాని తొలుత కొన్ని చిత్రములను శిల్పములను నిర్మించును. అట్లు నిర్మించిన పిదప కట్టకడపట వానిలో చక్కగా లేనివానిని తొలగించి, చక్కనైన వానిని నిలుపుకొనును. అట్లే బ్రహ్మ దమయన్తి ముఖచంద్రుని సృజించుటకై, తత్పూర్వము పెక్కు చంద్రుల సృజించుచు నవి చక్కగా లేనందువలన దానిని నమావాస్యలనాటి రాత్రులయందు తొలగించి క్రమముగా దమయన్తి ముఖచన్ద్రుఁ డను దివ్యసున్దర శిల్పమును నిర్మింపఁగల్గెను. సమాన పదములలో పెక్కింటికి సమాసము చేయగా, వానిలో నొక్కటి మాత్రమే మిగులుటవలన నెట్లేకశేష మగునో, అట్లే సమాన వస్తువులనుఁ పెక్కింటినిఁ జేయగా వానిలో నొక్కటిమాత్రమే చక్కనిదిగా శేషించు నని యేకశేష శబ్దముచే ధ్వనితము. ॥౨౯॥

శ్లో॥ కపోలపత్రాన్మకరాత్ స కేతుః
భ్రూభ్యాఞ్జిగీషుర్ధనుషా జగన్తి।
ఇహాఽవలమ్బ్యాస్తి రతిం మనోభూ
రాజద్వయస్యో మధునాఽధరేణ॥ ౩౦

ప॥వి॥: కపోలపత్రాత్ । మకరాత్ । సకేతుః । భ్రూభ్యాం । జిగీషుః । ధనుషా । జగన్తి । ఇహ । అవలమ్బ్య । అస్తి । రతిం । మనోభూః । రాజద్వయస్యః । మధునా । అధరేణ.

టీక॥ మనోభూః = మన్మథుడు, కపోలపత్రాత్ = కణతలయందు వ్రాయఁబడిన పత్రభంగమను, మకరాత్ = మొసలివలన, కేతుమాన్ = ధ్వజము

గలవాడై, భ్రూభ్యాం = కనుబొమ్మలచే, ధనుషా = ధనుస్సుచే, జగన్తి = ప్రపఞ్చములను, జిగీషుః = జయింపఁగోరినవాడై, అధరేణ = క్రిందిపెదవియను, మధునా = తేనెచేతను, (వసన్తునిచేతను), రాజద్వయస్యః; రాజత్ = ప్రకాశించెడి, వయస్యః = చెలికానిఁ గలవాడై, ఇహ = ఈమెయందు, రతిం = ప్రీతిని, (రతీదేవిని), అవలమ్బ్య = అవలంబించుకొని, అస్తి = ఉన్నాడు.

వి॥ ఇచ్చట మకరికాది పత్రభఙ్గములయందును, కనుబొమ్మలయందును, అధరమునందును, ఆరోపింపఁబడిన ధ్వజాదులు జగజ్జయ మను ప్రకృతక్రియ కుపయోగపడుటవలన పరిణామాలఙ్కారము.

సమాసములు :

కపోలపత్రాత్ : కపోలయోః పత్రమ్ = కపోలపత్రమ్. తస్మాత్ = కపోలపత్రాత్.

సకేతుః : కేతునా సహ వర్తత ఇతి = సకేతుః.

జగజ్జిగీషుః : జేతుమిచ్ఛుః = జిగీషుః. జగతాం జిగీషుః = జగజ్జిగీషుః.

మనోభూః : మనసః భవతీతి = మనోభూః.

రాజద్వయస్యః : రాజన్ వయస్యః యస్య సః = రాజద్వయస్యః.

భావము :

మన్మథుఁడు దమయన్తికపోలమందలి మకరికాదిపత్రభంగ మను మకరమును ధ్వజముగాను ఆమె కనుబొమ్మలను ధనుస్సుచేతను, ప్రపఞ్చములను జయింపఁగోరినవాఁడై, ఆమెయొక్క క్రిందిపెదవి యను (తేనెను) వసన్తుని మిత్రుఁడుగను జేసికొని, దమయన్తి రతిని (ప్రీతిని రతీదేవిని) కల్పించుకొనియున్నాడు. దమయన్తియందు సకలకామచిహ్నములు కానవచ్చుట వలన నామెయందు మన్మథుఁడు వసించుచున్నా డని యూహింపవలయును. అనగా దమయన్తి ముఖమును చూచుట తోడనే, యనుచరాదిబలసమృత్తి గల మన్మథుఁడావిర్భవించు నని యాశయము ॥౬౦॥

శ్లో॥ వియోగబాష్పాఞ్చితనేత్రపద్మ
చ్ఛద్మాన్వితోత్సర్గపయఃప్రసూనౌ।
కర్ణౌ కిమస్యా రతితత్పతిభ్యాం
నివేద్య పూపౌ విధిశిల్పమీదృక్॥ ౬౧

ప॥వి॥ వియోగబాష్పాఞ్చిత నేత్రపద్మచ్ఛద్మాన్వితోత్సర్గపయః ప్రసూనౌ । కర్ణౌ । కిమ్ । అస్యాః । రతితత్పతిభ్యాం । నివేద్యపూపౌ । విధిశిల్పమ్ । ఈదృక్ ।

టీక॥ ఈదృక్ విధిశిల్పం = అపూర్వమైన ఈబ్రహ్మసృష్టియైన, అస్యాః = దమయన్తియొక్క, కర్ణౌ = చెవులు, వియోగబాష్పాఞ్చిత నేత్రపద్మచ్ఛద్మాన్వితోత్సర్గ పయః ప్రసూనౌ; వియోగ = విరహమువలని, బాష్ప = కన్నీటిచే, అఞ్చిత = కూడిన, నేత్రపద్మ = నేత్రములనెడి పద్మముల యొక్క, ఛద్మ = నెపముచే, అన్విత = కూడిన, ఉత్సర్గపయః = దానోదకముచేఁగూడిన, ప్రసూనే = పుష్పములుగలవై, రతితత్పతిభ్యాం; రతి = రతీదేవి, తత్పతిభ్యాం = ఆమెభర్తయైన మన్మథుఁడు అనువీరికి, నివేద్యపూపౌకిం, నివేద్య = నివేదనముఁజేయఁదగిన, పూపౌ కిం = అప్పములాయేమి?

వి॥ కన్నీటితోఁ గూడిన నేత్రము లనెడి పద్మముల నెపముతోఁ బాష్పాంజలి యొసంగఁబడి నట్లు చెప్పుటవలన అపహ్నవము.

ఆమె కర్ణములు రతీమన్మథులకు నివేదింపఁ దగిన యపూపములా యని చెప్పుటవలన నుత్ప్రేక్ష.

అపహ్నవముతోఁ గూడిన యీ యుత్ప్రేక్షచే, దమయన్తి కర్ణముల వరకుఁ బొడవైన నేత్రములు గల్గియున్న దను వస్తువు ధ్వనించుచున్నది గాన అలఙ్కారముచే, వస్తుధ్వని.

సమాసములు :

వియోగబాష్పాఞ్చిత నేత్రపద్మచ్ఛద్మాన్వితోత్సర్గ పయఃప్రసూనే : వియోగేన బాష్పాః = వియోగబాష్పాః. వియోగబాష్పైః అఞ్చితే = వియోగ

బాష్పాఞ్చితే. నేత్రే పద్మే ఇవ = నేత్రపద్మే. వియోగబాష్పాఞ్చితే చ తే నేత్రపద్మే చ = వియోగబాష్పాఞ్చిత నేత్రపద్మే. వియోగబాష్పాఞ్చిత నేత్ర పద్మయోః ఛద్మ = వియోగబాష్పాఞ్చిత నేత్రపద్మచ్ఛద్మ. వియోగబాష్పాఞ్చిత నేత్రపద్మచ్ఛద్మనా అన్వితే = వియోగబాష్పాఞ్చిత నేత్రపద్మచ్ఛద్మాన్వితే. ఉత్సర్గస్య పయః = ఉత్సర్గపయః. వియోగబాష్పాఞ్చిత నేత్రపద్మచ్ఛ ద్మాన్వితం చ తత్ ఉత్సర్గపయశ్చ = వియోగబాష్పాఞ్చిత నేత్రపద్మచ్ఛ ద్మాన్వితోత్సర్గపయః. వియోగబాష్పాఞ్చిత నేత్రపద్మచ్ఛద్మాన్వితోత్సర్గ ప్రయసా మిశ్రే ప్రసూనే యయోస్తౌ = వియోగబాష్పాఞ్చిత నేత్రపద్మచ్ఛద్మా న్వితోత్సర్గపయఃప్రసూనౌ.

సమాసములు :

రతితత్పతిభ్యాం : తస్యాః పతిః = తత్పతిః. రతిశ్చ తత్పతిశ్చ = రతితత్పతీ. తాభ్యాం రతితత్పతిభ్యాం

నివేద్యపూపౌ : నివేదయితుం యోగ్యౌ = నివేద్యౌ. నివేద్యౌ చ తౌ పూపౌ చ = నివేద్యపూపౌ.

విధిశిల్పమ్ : విధేః శిల్పమ్ = విధిశిల్పమ్.

భావము :

దమయన్తి చెవులు, అపూర్వ మైన బ్రహ్మసృష్టి. ఆ చెవుల కిఱు వైపుల దమయన్తియొక్క బారెడు కన్ను లనెడి పుష్పము లున్నవి. ఆ పుష్పము లామెయొక్క విరహమువలని కన్నీటితోఁ గూడిన నేత్ర పద్మము లనెడి నెపము గల్గి యున్నవి. అనగా కన్నీటితోఁ గూడిన యామె నేత్రపద్మము లనెడి మిషతో నామె కర్ణముల కిఱువైపుల దానజలముతోఁ గూడిన పుష్పము లున్నవని యర్థము. ఆ దాన జలముతోఁ గూడిన యా పుష్ప ములుకు దగ్గర నున్న యామె కర్ణములు, రతిమన్మథులకు నివేదనమునకుఁ దగిన యప్పముల వలె వెలయుచున్నవి. నివేదనము చేయు నపుడు కావలసిన దానోదకముగా కన్నీరును, పూజకుఁ గావలసిన పుష్పములుగా నామె కన్నులు భాసించుచున్న వని యాశయము ॥౬౧॥

శ్లో॥ ఇహావిశద్యేన పథాఽతివక్రః
శాస్త్రౌఘనిష్యన్దసుధాప్రవాహః।
సోఽస్యాః శ్రవఃపత్రయుగే ప్రణాళీ
రేఖేవ ధావత్యభికర్ణకూపమ్॥ ౬౨

ప॥వి॥ ఇహ । అవిశత్ । యేన । పథా । అతివక్రః । శాస్త్రౌఘనిష్యన్ద సుధాప్రవాహః । సః । అస్యాః । శ్రవః పత్రయుగే । ప్రణాళీ । రేఖా । ఇవ । ధావతి । అభికర్ణకూపమ్.

టీక॥ అతివక్రః = మిక్కిలి వంకరయైన, శాస్త్రౌఘనిష్యన్ద సుధాప్రవాహః; (వ్యఙ్గ్యార్థములచే దుర్బోధమైన)శాస్త్రౌఘ = శాస్త్ర సమూహముయొక్క, నిష్యన్ద = సారమను, సుధాప్రవాహః = అమృత ప్రవాహము, యేన = ఏ, పథా = మార్గముచే, ఇహ = ఈ దమయన్తియందు, అవిశత్ = ప్రవేశించెనో, సః = ఆ మార్గము, అస్యాః = ఈమెయొక్క, శ్రవః పత్రయుగే; శ్రవఃపత్ర = ఆకులవంటి చెవులయొక్క, లేదా (చెవ్వాకుల యొక్క), యుగే = జంట యందు, (యా = ఏ) రేఖా = గీతగలదో, సా ఇవ = ఆ వంకరగల మార్గమువలె, అభికర్ణకూపం = చెవులనెడి బావుల సమీపమును, ధావతి = పొందుచున్నది.

వి॥ చెవియందు కాలువల వంటి వంకర మార్గములలో సుధాప్రణాళీత్వ ముత్ప్రేక్షింపఁబడినది కాన నుత్ప్రేక్ష.

సమాసములు :

అతివక్రః : అత్యన్తం వక్రః = అతివక్రః.

శాస్త్రౌఘనిష్యన్ద సుధాప్రవాహః : శాస్త్రాణామోఘః = శాస్త్రౌఘః. శాస్త్రౌఘస్య నిష్యన్దః = శాస్త్రౌఘనిష్యన్దః. సుధాయాః ప్రవాహః = సుధాప్రవాహః. శాస్త్రౌఘనిష్యన్ద ఏవ సుధాప్రవాహః = శాస్త్రౌఘనిష్యన్ద సుధాప్రవాహః.

శ్రవః పత్రయుగే : శ్రవసీ పత్రే ఇవ = శ్రవః పత్రే. శ్రవః పత్రయోః యుగమ్ = శ్రవః పత్రయుగమ్. తస్మిన్ = శ్రవపత్రయుగే.

శ్రవసోః పత్రే=శ్రవః పత్రే. శ్రవః పత్రయోః యుగమ్=శ్రవః పత్ర యుగమ్. తస్మిన్=శ్రవః పత్రయుగే.

అభికర్ణకూపమ్ : కర్ణః కూప ఇవ=కర్ణకూపః. కర్ణకూపం ప్రతి= అభికర్ణకూపమ్.

భావము :

మిక్కిలి వంకరయైనవియు వ్యఙ్గ్యార్థయుక్తమై గూఢమైనందువలన దురవగాహమైన శాస్త్రములయొక్క సారమైన యమృత ప్రవాహము దమయన్తియందు నేమార్గమునఁ బ్రవేశించినదో, అట్టి మార్గము ఈ దమయన్తి యొక్క కర్ణతాటఙ్కముల జంటయందున్న వంపులు తిరిగిన కాలువల రేఖ వలె నామె కర్ణము లనెడి బావుల సమీపముఁ గూర్చి పోవుచున్నది. కాలువ లెట్లుండునో అట్లే ప్రవాహము పాఱుచుండును. ఇచ్చట దమయంతియొక్క కర్ణ తాటఙ్కముల (చెవ్వాకులు) యందలి కాలువలు కుణ్డలాకారములై వంపు తిరిగియున్నవి. ఇందువలన నా కాలువలయందుఁ బారెడి ప్రవాహములును వంపుతిరిగి యుండును. ఇందువలన వంకర యైన కర్ణరేఖల రూపమం దున్న కాలువలలో పారు నట్టి అమృత ప్రవాహము కర్ణయుగ్మమునందు గాని దమయంతియందు గాని ప్రవేశించినది. అనగా దమయన్తి సకల కలా ప్రేరణురాలనియు, దురవగాహ మైన శాస్త్రసారములను చెవులనుండి గ్రోలినదనియు భావము. ॥౬౨॥

శ్లో॥ అస్యా యదష్టాదశ సంవిభజ్య
విద్యాః శ్రుతీ దధ్రతురర్ధ మర్ధమ్ ।
కర్ణాన్తరుత్కీర్ణగభీరలేఖః
కిం తస్య సంఖ్యైవ న వా నవాఙ్కః ॥ ౬౩

ప॥వి॥ అస్యాః । యత్ । అష్టాదశ । సంవిభజ్య । విద్యాః । శ్రుతీ । దధ్రతుః । అర్ధమ్ । అర్ధమ్ । కర్ణాన్తరుత్కీర్ణగభీరలేఖః । కిం । తస్య । సంఖ్యా । ఏవ । న । వా । నవాఙ్కః.

టీక॥ అస్యాః=ఈ దమయన్తియొక్క, శ్రుతీ=కర్ణములు, అష్టాదశ =పదునెనిమిది సంఖ్యగల, విద్యాః=వేదవేదాఙ్గాది విద్యలను, సంవిభజ్య=

రెండుగా భాగించుకొని, యత్ = ఎందువలన, అర్ధం అర్ధం = సగము సగము, దధ్రతుః = ధరించినవో,(తత్ = అందువలన), కర్ణాన్తరుత్కీర్ణ గభీరలేఖః; కర్ణాన్తః = చెవిలోపల, ఉత్కీర్ణ = ఉత్పత్తి గావింపఁబడిన (చెక్కఁబడిన), గభీర = లోతైన, లేఖః = గీతగల, తస్య = ఆ యర్ధ భాగముయొక్క, యనగా తొమ్మిది విద్యలయొక్క, సంఖ్యైవ = ఆకృతిని ధరించిన సంఖ్యయే, న కిమ్ = కాదా? యద్వా = లేదా, నవాఙ్కః; నవ = తొమ్మిదికి, అఙ్కః = చిహ్నము, న భవతి కిం = కానేరదా?

వి॥ ఇచ్చట దమయంతి చెవిలోపల చెక్కఁబడిన సాముద్రికలేఖ నవవిద్యలను సూచించెడి నవత్వ సంఖ్యకు చిహ్నము కాకపోయినను చిహ్నముగా చెప్పుటవలన నుత్ప్రేక్ష. అనగా నామె చెవులలోపల నేర్పడిన సాముద్రిక చిహ్నముగా నేర్పడిన యవయవ విన్యాసము, తొమ్మిది విద్యలను బోధించుటకై శరీరము దాల్చిన నవ సంఖ్యయా, యని నవత్వ సంఖ్యగా నుత్ప్రేక్షించుటవలన నొక యుత్ప్రేక్ష.

లేదా యా, కర్ణాన్తర్గత మైన యవయవ విన్యాసము తొమ్మిదిని బోధించు నవత్వ సంఖ్యకు చిహ్నమా యని యుత్ప్రేంచుటచేతను నుత్ప్రేక్ష.

సమాసములు :

కర్ణాన్తరుత్కీర్ణ గభీరలేఖః : కర్ణయోః అంతః = కర్ణాన్తః. కర్ణాన్తే ఉత్కీర్ణా = కర్ణాన్తరుత్కీర్ణా. గభీరా చ సా లేఖా చ = గభీరలేఖా. కర్ణాన్తరుత్కీర్ణా గభీరలేఖా యస్య సః = కర్ణాన్తరుత్కీర్ణ గభీరలేఖః.

నవాఙ్కః : నవశ్చాసౌ అఙ్కశ్చ = నవాఙ్కః.

భావము :

వేదవేదాఙ్గాది పదునెనిమిది విద్యలను [నాలుగు వేదములు, ఆఱు వేదాఙ్గములు, (శిక్షాకల్ప వ్యాకరణ, నిరుక్త-జ్యోతిషఛందములు) మీమాంసా, న్యాయ, అయుర్వేద, ధనుర్వేద, గాన్ధర్వవిద్యా, అర్థశాస్త్ర, పురాణ, ధర్మ శాస్త్రములను] రెండుగా విభజించి దమయంతియొక్క రెండు కర్ణములును ధరించుచున్నవి. ఆమె చెవులలోపల నున్న సాముద్రిక చిహ్నమగు నవ

యవము, ఆ తొమ్మిది విద్యలను సూచించు సంఖ్యయొక్క స్వరూపమా? లేదా తొమ్మిదిని బోధించు చిహ్నమా? తప్పక కానవచ్చును. అనగా నా దమయన్తి కర్ణములలోపల సాముద్రిక చిహ్నము లైన యవయవ రచన యున్నది. అది నవత్వ సంఖ్యా స్వరూపముగను, నవత్వ సంఖ్యా చిహ్నముగను భావింపఁబడుచున్నది. ॥౬౩॥

శ్లో॥ మన్యేఽమునా కర్ణలతామయేన
పాశద్వయేన చ్ఛిదురేతరేణ।
ఏకాకిపాశం వరుణం విజిగ్యేఽ
నఙ్గీకృతాఽఽయాసతతీ రతీశః॥ ౬౪

ప॥ వి॥ మన్యే । అమునా । కర్ణలతామయేన । పాశద్వయేన । ఛిదురేతరేణ । ఏకాకిపాశం । వరుణం । విజిగ్యే । అనఙ్గీకృతాఽఽయాసతతిః । రతీశః.

టీక॥ రతీశః = రతికిభర్తయైన మన్మథుఁడు, అమునా = ఈ, కర్ణలతామయేన = కర్ణపాశరూపమైన, ఛిదురేతరేణ = ఛేదమునుఁబొందని, పాశద్వయేన = పాశాయుధముల జంటచే, ఏకాకిపాశం = ఒకేపాశముగల్గిన, వరుణం = వరుణుని, అనఙ్గీకృతాఽఽయాసతతిః; అనఙ్గీకృత = అంగీకరింపఁబడని, (పరిహరింపఁబడిన), ఆయాసతతిః = ప్రయాసపరంపర గల్గినవాడై, విజిగ్యే = జయించెను. మన్యే = తలంచుచున్నాను.

వి॥ దమయన్తి కర్ణములను రెండుపాశాయుధములుగల మన్మథుడు ఏకపాశాయుధము గల్గిన వరుణుని జయించెనని యుత్ప్రేక్షింపఁబడినది. 'మన్యే' యని వ్యఞ్జకమును చెప్పుటవలన నది వాచ్యము.

సమాసములు :

కర్ణలతామయేన : కర్ణయోః లతాః = కర్ణలతాః. కర్ణలతానాం వికారః = కర్ణలతామయః. తేన = కర్ణలతామయేన.

పాశద్వయేన : పాశయోః ద్వయం = పాశద్వయమ్. తేన = పాశద్వయేన.

ఛిదురేతరేణ : ఛిదురాత్ ఇతరమ్ = ఛిదురేతరం. తేన = ఛిదురేతరేణ.

ఏకాకిపాశం: ఏకాకీ పాశః యస్య సః = ఏకాకిపాశః. తమ్ = ఏకాకిపాశమ్.

అనఙ్గీకృతాఽఽయాసతతిః : న అఙ్గీకృతా = అనఙ్గీకృతా. ఆయాసానాం తతిః = ఆయాసతతిః. అనఙ్గీకృతా ఆయాస తతిః యేన సః = అనఙ్గీకృతాఽఽయాసతతిః.

రతీశః : రత్యాః ఈశః = రతీశః.

భావము :

మన్మథుఁడు ఈ దమయన్తి యొక్క కర్ణపాశముల రూపమున నున్న దృఢమైన రెండు పాశములతో, ఒక్కపాశమే గల్గిన వరుణుని ప్రయాసలేకయే జయించెను. అధిక సాధనములు గలవాఁడు, స్వల్పసాధనములు గలవానిని జయించుట సుకరము గదా. ॥౬౪॥

శ్లో॥ ఆత్మైవ తాతస్య చతుర్భుజస్య
జాతశ్చతుర్దోరుచిరః స్మరోఽపి ।
తచ్చాపయోః కర్ణలతే భ్రువోర్జ్యే
వంశత్వగంశౌ చిపిటే కిమస్యాః ॥ ౬౫

టీక॥ చతుర్భుజస్య = నాలుగు బాహువులుగల్గిన, తాతస్య = తన తండ్రియైన విష్ణువుయొక్క, ఆత్మైవ = స్వరూపముగనే, జాతః = జన్మించిన, స్మరోఽపి = మన్మథుఁడును, చతుర్దోరుచిరః; చతుర్దోః = నాలుగు భుజములచే, రుచిరః = అందమైనవాఁడు, తచ్చాపయోః; తత్ = ఆ మన్మథునియొక్క, చాపయోః = విండ్లైన, అస్యాః = ఈ దమయన్తియొక్క, భ్రువోః = కనుబొమ్మలకు, అస్యాః = ఈమెయొక్క, కర్ణలతే = తీగలవంటిచెవులే, చిపిటే = వంపులేని, వంశత్వగంశౌ; వంశ = వెదురుయొక్క, త్వగంశౌ = టాటకు సంబంధించిన భాగములైన, జ్యేకిమ్ = అల్లెత్రాళ్లా యేమి?

వి॥ మన్మథునికి చతుర్భుజత్వము లేక పోయినను, చతుర్భుజత్వము, దమయన్తి కనుబొమ్మ లాతని విండ్లు కాక పోయినను, విండ్లుగను, ఆమె

యొక్క కర్ణములు అల్లెత్రాళ్లు కాకపోయినను, అల్లెత్రాళ్లగను సంభా
వింపఁబడినవిగాన నుత్ప్రేక్ష.

సమాసములు :

చతుర్భుజస్య : చత్వారః భుజాః యస్య సః = చతుర్భుజః. తస్య = చతుర్భుజస్య.

చతుర్దోరుచిరః : చత్వారః దోషః = చతుర్దోషః. చతుర్దోర్భిః రుచిరః = చతుర్దోరుచిరః.

తచ్చాపయో : తస్య చాపౌ = తచ్చాపౌ. తయోః = తచ్చాపయోః.

వంశత్వగంశౌ : వంశస్య త్వక్ = వంశత్వక్. వంశత్వచఃఅంశౌ = వంశత్వగంశౌ.

భావము :

నాలుగు బాహువులు గల విష్ణువునకు కుమారుఁడుగా జన్మించిన, మన్మథుఁడు నాలుగు బాహువులతో రమ్యముగా నున్నాఁడు. ఏలయనగా 'ఆత్మా వై పుత్రనామాఽసి' యను శ్రుతి ననుసరించి తండ్రి యాత్మయే పుత్రుఁ డని తెలియుచున్నది. ఆ నాలుగు భుజములు గల్గిన మన్మథునకు రెండు విండ్లేర్పడినవి. దమయన్తియొక్క రెండు కన్నుబొమ్మలును నారెండు విండ్లుగను, ఆమె యొక్క తీగెలవంటి రెండుచెవులును వెదురుతాటల వలె గట్టివైన రెండు అల్లెత్రాళ్లగను భావింపఁబడునది॥౬౫॥

శ్లో॥ గ్రీవాద్భుతైవాఽవటుశోభితాఽపి
ప్రసాధితా మాణవకేన సేయమ్।
ఆలిఙ్గ్యతా మప్యవలమ్బమానా
సరూపతాభాగఖిలోర్ధ్వకాయా॥ ౬౬

ప॥ వి॥ గ్రీవా । అద్భుతా । అవటుశోభితా (వటుశోభితా) । అపి । ప్రసాధితా । మాణవకేన । సా । ఇయమ్ । ఆలిఙ్గ్యతామ్ । అపి । అవలమ్బమానా । సరూపతాభాగఖిలోర్ధ్వకా । యా.

టీక॥ యా = ఏ, గ్రీవా = దమయన్తిమెడ, అవటుశోభితా ఽపి; (వటువుచే) మాణవకునిచే శోభింపఁబడనిదైనను, మాణవకేన = (వటువుచే) మాణవకమను పేరుగలహారముచే, ప్రసాధితా = అలంకరింపఁబడినదో, అవటు శోభితా; అవటు = పెడతలచే శోభితా = అలంకరింపఁబడినదో (మఱియు) ఆలిఙ్గ్యతాం = కౌగలింపఁదగియుండుటను (ఆలిఙ్గ్యమను మృదఙ్గరూపమును) అవలమ్బమానా ఽపి = పొందినదైనను, సరూపతా భాగఖిలోర్ధ్వకా; సరూపతా = సమానరూపత్వమును, అనగా మెట్టపల్లములులేనిరూపమును, భాక్ = పొందిన, అఖిల = సమగ్రమైన, ఊర్ధ్వకా = శరీరముయొక్క ఊర్ధ్వభాగములుగలదిగను, (ఊర్ధ్వకమనుమద్దెల గలదిగనున్న) సా = ఆ, ఇయం = ఈదమయన్తిమెడ, అద్భుతా = ఆశ్చర్యకరమైనది.

వి॥ మృదఙ్గములు మూడువిధములు 1) అఙ్క్యము, 2) ఊర్ధ్వకము, 3) ఆలిఙ్గ్యము అని. అఙ్క్యము కరక్కాయ యాకృతిగను, ఊర్ధ్వకము యవమధ్యాకారముగను, ఆలిఙ్గ్యము గోపుచ్ఛాకారముగను నుండును.

1) ఇచ్చట తొలుత, దమయన్తి మెడ అవటుశోభితమైనను, అనగా అమాణవకశోభిత మైనను, మాణవశోభిత మని చెప్పుటవలన విరోధాభాసము. అవటుఅనగా, పెడతల పెడతలతో శోభించునది యనియు, మాణవక మను హారముచే శోభించు నదియు నని యర్థమునుఁ జెప్పుటచే విరోధపరిహారము. వటు వనగా మాణవకుఁడు, అనగా బాలుడు. మాణవక మనగా నిఱువదిసరములు గల హారము. ఈ యర్థములనుఁ జెప్పి విరోధపరిహారము లూహ్యములు.

2) ఆలిఙ్గ్య మను మృదఙ్గరూపమును బొందినను అనగా గోపుచ్ఛాకార మైన మృదఙ్గత్వముఁబొందినను, సరూపమైనదియు, సమగ్రమైనదియు నగు నూర్ధ్వక మను మృదఙ్గరూపమును అనగా యవమధ్యాకారమృదఙ్గరూపమునుఁ బొందినదై యున్నది. ఆలిఙ్గ్య మను మృదఙ్గరూపమునుఁ బొందినది, ఊర్ధ్వక మను మృదఙ్గ రూపమునుఁ బొందదు గదా. ఏల యనగా ఆలిఙ్గ్య మను మృదఙ్గము గోపుచ్ఛాకారము; ఊర్ధ్వక మను మృదఙ్గము యవమధ్యాకారము. కాన నీ రెండుమృదఙ్గములకు నాకార భేద మున్నది కాన నిందులో నొకటి మఱియొకటి కానేరదు. కాన విరోధ మేర్పడినది. ఆమె మెడ ఆలి

జ్ఞనముచేసుకొనఁదగిన దైనను సరూపత్వమును, అనగా నంతట మెట్ట పల్లములు లేక యుండుటనుఁ బొందిన ఉపరిభాగమునుఁ గల్గి యున్న దని చెప్పుటవలన విరోధమునకు పరిహారము కాన నిచ్చట గూఁడ విరోధాభాసము. ఈ రెండు విరోధాభాసములకు సంసర్గమున్నందు వలన సజాతీయసంసృష్టి.

సమాసములు :

అవటుశోభితా : వటునా శోభితా = వటుశోభితా. న వటుశోభితా = అవటుశోభితా.

ఆలిఙ్గ్యతామ్ : ఆలిఙ్గితుం యోగ్యా = ఆలిఙ్గ్యా. ఆలిఙ్గ్యాయాః భావః = ఆలిఙ్గ్యతా. తామ్ = ఆలిఙ్గ్యతామ్.

(వాద్యపక్షమున)

ఆలిఙ్గ్యతామ్ : ఆలిఙ్గ్యస్య భావః = ఆలిఙ్గ్యతా. తామ్ = ఆలిఙ్గ్యతామ్.

సరూపతాభాగఖిలోర్ధ్వకా : సమానం రూపం యస్య తత్ = సరూపమ్. సరూపస్య భావః = సరూపతా. సరూపతాం భజతీతి = సరూపతాభాక్. అఖిలశ్చాసౌ ఊర్ధ్వకశ్చ = అఖిలోర్ధ్వకః. సరూపతాభాక్ అఖిలోర్ధ్వకః యస్యాస్సా = సరూపతాభాగఖిలోర్ధ్వకా. (మృదఙ్గపక్షమునగూఁడ నీవిగ్రహము సమానము).

భావము :

దమయన్తి మెడ మిక్కిలి యాశ్చర్యకరముగ నున్నది. ఏల యనగా నది వటువుచే నసగా, మాణవకునిచే శోభితము కాకపోయినను మాణవక శోభితము. ఇది విరోధము. మాణవక శబ్దమునకు బాలుఁడనియు, హారమనియు నర్థములు చెప్పుటవలన నా విరోధమునకు పరిహారము. ఇట్లు విరోధములతోఁ గూడి నందువలననే యాశ్చర్యకర మని చెప్పఁబడినవి. అవటుశబ్దమునకు పెడతల యని యర్థము చెప్పుటచే నామె మెడ పెడతలచే శోభించుచున్నదనియు సుందర మైన దనియు నర్థ మేర్పడును.

అట్లే, ఆమె మెడ యాలిఙ్గనముఁ జేయఁదగిన దైనను ఆలిఙ్గ్య మను మృదఙ్గరూపమునుఁ బొందిన దైనను, సమానరూపముగా వెలసి సుందర మైన

శరీరోర్ధ్వభాగము కల్గిన దనియు, సమానరూపము గల్గిన సమగ్ర మైన ఊర్ధ్వక మను మృదఙ్గరూపమును బొందిన దనియు వర్ణితము. ఇచ్చట ఆలిఙ్గ్య మను మృదఙ్గము గోపుచ్ఛాకారముగను ఊర్ధ్వక మను మృదఙ్గము యవ మధ్యాకారముగను నుండుటవలన నీ రెంటికి నేకత్వము చెప్పుట వలన విరోధము. అది "ఆలిఙ్గ్యతామ్'' అను పదమునకు ఆలిఙ్గనార్హతను, ఊర్ధ్వకపదమునకు శరీరోపరిభాగ మను నర్థమునుఁ జెప్పుటవలన పరిహృతము. మఱియు ''సరూపతాభాగఖిలోర్ధ్వకాయా'' అనియు నిట పాఠము గలదు. ఆ పక్షమున సరూపత్వమును అనగా నిమ్నోన్నతత్వరాహిత్యమునుఁ బొందిన ఊర్ధ్వకాయము, అనగా శరీరోపరిభాగ మను నర్థముఁ జెప్పుకొన వలయును. ఈ పాఠము "సరూపతాభాగఖిలోర్ధ్వకాయా,'' యను శ్లోకపాదములో 'సరూపతా భాగఖిలోర్ధ్వకా । యా' అని పదచ్ఛేదము చేయక "సరూపతాభాగఖిలోర్ధ్వ కాయా" అని కలిపి పఠించుటచేతనే లభించును. ఇట్టి విరోధములతోఁ గూడి నందువలననే, దమయన్తి "మెడ" అద్భుత మని చెప్పఁబడినది. ॥౮౮॥

శ్లో॥ కవిత్వగానప్రియవాదసత్యా
న్యస్యా విధాతా న్యధితాఽధికణ్ఠం ।
రేఖాత్రయన్యాసమిషాదమీషాం
వాసాయ సోఽయం విబభాజ సీమాః॥ ౮౯

ప॥ వి॥ కవిత్వగానప్రియవాదసత్యాని । అస్యాః । విధాతా । న్యధిత । అధి కణ్ఠం । రేఖాత్రయ న్యాసమిషాత్ । అమీషాం । వాసాయ । సః । అయం । విబభాజ । సీమాః.

టీక॥ విధాతా = బ్రహ్మ, అస్యాః = ఈదమయన్తియొక్క, అధికణ్ఠం = కణ్ఠ మునందు, కవిత్వగానప్రియవాదసత్యాని; కవిత్వ = కవిత, గాన = సంగీతము, ప్రియవాద = ప్రియవచనము, సత్యాని = సత్యము అను నీ నాలుగును, న్యధిత = ఉంచెను. సః = ఆ, అయం = ఈ బ్రహ్మ, అమీ షాం = చెప్పఁబడిన కవిత్వము మున్నగు వానియొక్క, వాసాయ = నివాసమునకై, రేఖాత్రయన్యాసమిషాత్; రేఖాత్రయ = మూడురేఖలను, న్యాస = ఉంచుటయొక్క, మిషాత్ = వ్యాజమువలన, సీమాః = హద్దు లను, విబభాజ = విభజించెను.

వి॥ మెడయందలిమూడుభాగ్యరేఖలను, ఎల్లలకై గీచిన గుఱుతులుగా భావించుటవలన నుత్రేక్ష. అది ''రేఖాత్రయన్యాసమిషాత్''అని మిషశబ్దముచేఁ జెప్పఁబడిన యపహ్నవాలఙ్కారముతో ననుప్రాణితము.

సమాసములు:

కవిత్వగానప్రియవాదసత్యాని : కవిత్వం చ గానం చ ప్రియవాదశ్చ సత్యం చ కవిత్వగానప్రియవాదసత్యాని. తాని = కవిత్వగాన ప్రియవాద సత్యాని.

అధికణ్ఠం : కణ్ఠే = అధికణ్ఠం.

రేఖాత్రయన్యాసమిషాత్ : రేఖాణాం త్రయం = రేఖాత్రయం. రేఖాత్రయస్య న్యాసః = రేఖాత్రయన్యాసః. రేఖాత్రయన్యాసస్య మిషః = రేఖాత్రయ న్యాసమిషః. తస్మాత్ = రేఖాత్రయన్యాసమిషాత్.

భావము :

బ్రహ్మ దమయన్తి కణ్ఠమున, కవిత్వము, గానము, ప్రియవచనము, సత్యభాషణము అనునాలుగు విషయముల నుంచెను. ఈ నాల్గింటికిని ప్రత్యేక నివాసములను గల్పించుటకై యామె కణ్ఠమందు మూడు లేఖలను గీచి వానికి వివాదము లేకుండఁ జేసెను. కణ్ఠమున మూడు రేఖలుండుట భాగ్యలక్షణము. అట్టి రేఖలు గల యువతి కమ్బుగ్రీవ-యని చెప్పఁబడుచున్నది. దమయన్తి కవిత్వాది కళలు గల్గినదియు కమ్బుకణ్ఠియు నని భావము ॥౬౨॥

శ్లో॥ బాహూ ప్రియాయా జయతాం మృణాలం
ద్వన్ద్వే జయా నామ న విస్మయోఽస్మిన్ ।
ఉచ్చైస్తు తచ్చిత్రమముష్య భగ్న
స్యాలోక్యతే నిర్వ్యథనం యదన్తః ॥ ౬౩

ప॥వి॥ బాహూ । ప్రియాయాః । జయతాం । మృణాలం । ద్వన్ద్వే । జయః । నామ । న । విస్మయః । అస్మిన్ । ఉచ్చైః । తు । తత్ । చిత్రమ్ । అముష్య । భగ్నస్య । ఆలోక్యతే । నిర్వ్యథనం । యత్ । అన్తః.

టీక॥ ప్రియాయాః = ప్రియురాలైన దమయన్తియొక్క, బాహూ = భుజములు, మృణాలం = తామరకాడను, జయతాంనామ = జయింపనిమ్ము. అస్మిన్ = ఈ, ద్వన్ద్వే = జంటయందు (కలహమందు,) విస్మయః = ఆశ్చర్యము, న = లేదు. కిన్తు = కాని; భగ్నస్య = భంగమును అనగా పరాజయమునుఁ బొందిన, అముష్య = ఈతామరకాడయొక్క, అన్తః = లోపల, (అన్తఃకరణమునందును,) నిర్వ్యథనం = దుఃఖము లేక యుండుటయు, (రంధ్రము), యత్ = ఎందువలన, ఆలోక్యతే = చూడఁబడుచున్నది, తత్ = అది, ఉచ్చైః = గొప్ప, చిత్రం = ఆశ్చర్యము.

వి॥ భంగము పొందిన తామరకాడయొక్క గర్భమున (మనస్సున) నిర్వ్యథనము అనగా దుఃఖము లేదనుట విరోధము. నిర్వ్యథనశబ్దమునకు రంధ్ర మను నర్థము చెప్పుటచే విరోధపరిహారము. కాన విరోధాభాసాలఙ్కారము.

సమాసములు:

నిర్వ్యథనం : వ్యథనస్య అభావః = నిర్వ్యథనం.

భావము :

దమయన్తి బాహువులు తామరకాడలను జయించునుగాక. ఇది యాశ్చర్యము గాదు. మఱేమనగా నామెయొక్క బాహువులచే పరాజయముఁ బొందిన తామరకాడలలోపల నిర్వ్యథన మనగా దుఃఖము లేక యుండుటయే యాశ్చర్యము. పరాజయము పొందినవారు దుఃఖింతురు గదా. కాని యది యీతామర కాడకు లేకపోవుట వింతగా నున్నది. నిర్వ్యథన మనగా రంధ్రము. తామర కాడకు నిర్వ్యథన మనగా, దుఃఖరాహిత్యము గాదు. మఱే మనగా రంధ్రము తామరకాడను తుంచినచో దాని లోపల రంధ్ర ముండుట ప్రసిద్ధము. కాన తామరకాడకు దుఃఖము లేదనుట పరిహరింపఁబడినవి. అనగా నామె బాహువులు తామరకాడలకు సమానము లైన వని భావము ॥౬౮॥

శ్లో॥ అజీయతావర్తశుభంయునాభ్యా
దోర్భ్యాం మృణాలం కిము కోమలాభ్యాం ।

నిఃసూత్రమాస్తే ఘనపఙ్కమృత్సు
మూర్తాసు నాఽకీర్తిషు తన్నిమగ్నమ్ ॥ ౬౯

ప॥వి॥ అజీయత । ఆవర్తశుభంయునాభ్యాః । దోర్భ్యాం । మృణాలం । కిమ్ । ఉ । కోమలాభ్యాం । నిఃసూత్రమ్ । ఆస్తే । ఘనపఙ్కమృత్సు । మూర్తాసు । న । అకీర్తిషు । తత్ । నిమగ్నమ్ ।

టీక॥ ఆవర్తశుభంయునాభ్యాః; ఆవర్త = సుడివలె, లేదా ఆవర్త = దక్షిణావర్తముచే, శుభంయు = శుభముతోఁగూడిన, నాభ్యాః = పొక్కిలిగల్గిన దమయన్తియొక్క, కోమలాభ్యాం = మృదువులైన, దోర్భ్యాం = భుజములచే, మృణాలం = తామరకాడ, అజీయతకిము = జయింపఁబడినదా యేమి? కుతః = ఏలయనగా, ఘనపఙ్కమృత్సు; ఘన = చిక్కనైన, పఙ్క = బురదలనెడి, మృత్సు = మట్టియనెడి, మూర్తాసు = శరీరమునుధరించిన, అకీర్తిషు = అపకీర్తులయందు, తత్ = ఆతామరకాడ, నిమగ్నం = మునిగినదై, నిఃసూత్రం = వ్యవస్థయు, స్ఫూర్తియు, ఉపాయములేనిదై (లోపలదారములులేనిదై), నాస్తేకిము = ఉండలేదా యేమి (తప్పకయున్నది.)

వి॥ ఇచ్చట దమయన్తి భుజములచే తామరతూండ్లు జయింపఁబడక పోయినను జయింపఁబడి నట్లు చెప్పుటవలన నుత్ప్రేక్ష. బురదమట్టిని అపకీర్తితో రూపించుటవలన రూపకము.

సమాసములు :

ఆవర్తశుభంయునాభ్యాః : శుభమస్యాఅస్తీతి = శుభంయుః. ఆవర్త ఇవ ఆవర్తేన వా శుభంయుః = ఆవర్తశుభంయుః. ఆవర్తశుభంయుః నాభిః యస్యాస్సా = ఆవర్తశుభంయునాభిః. తస్యాః = ఆవర్తశుభంయునాభ్యాః.

నిస్సూత్రమ్ : నిర్గతం సూత్రం యస్మాత్తత్ = నిస్సూత్రమ్.

ఘనపఙ్కమృత్సు : ఘనా ఏవ పఙ్కాః = ఘనపఙ్కాః. ఘనపఙ్కా ఏవ మృదః = ఘనపఙ్కమృదః. తాసు = ఘనపఙ్కమృత్సు.

అకీర్తిషు : న కీర్తయః = అకీర్తయః. తాసు = అకీర్తిషు.

భావము :

ఈ దమయన్తి పొక్కిలి నీటిసుడి వలె శుభప్రద మైనది. లేదా ఆ పొక్కిలి దక్షిణావర్తముచే శుభప్రద మైనది. అట్టి దమయన్తి తన సుకుమారములైన బాహువులచే తామరతూడును జయించినది. కావుననే యా తామరతూడు చిక్కని బురదల నెడి యపకీర్తులయందు మునింగి, ఉపాయము వ్యవస్థయు లేక యున్నది. లేత తామరకాడలో దారము లుండవు గాన నది నిస్సూత్రములై యుండును. అట్టి లేఁదామరతూడు సైతము దమయన్తి భుజములచే జయింపఁబడిన దని యాశయము ॥౧౯॥

శ్లో॥ రజ్యన్నఖస్యాఙ్గులిపఞ్చకస్య
మిషాదసౌ హైఙ్గుల పద్మతూణే।
హైమైకపుఙ్ఖాఽస్తి విశుద్ధపర్వా
ప్రియాకరే పఞ్చశరీ స్మరస్య॥ ౨౦

ప॥వి॥ రజ్యన్నఖస్య । అఙ్గులిపఞ్చకస్య । మిషాత్ । అసౌ । హైఙ్గుల పద్మతూణే । హైమైకపుఙ్ఖా । అస్తి । విశుద్ధపర్వా । ప్రియాకరే । పఞ్చశరీ । స్మరస్య ।

టీక॥ రజ్యన్నఖస్య; రజ్యత్ = స్వభావముచే రక్తములైన, నఖస్య = గోళ్లు గల్గిన, అఙ్గులిపఞ్చకస్య = అయిదువ్రేళ్లయొక్క, మిషాత్ = నెపమువలన, అసౌ = ఎదుటనున్న, హైమైకపుఙ్ఖా; హైమ = సువర్ణమయమును, ఏక = అసాధారణములైన, పుఙ్ఖా = మూలప్రదేశములుగల విశుద్ధపర్వా = పురుగుకొట్టని కణుపులుగల, స్మరస్య = మన్మథునియొక్క, పఞ్చశరీ = అయిదుబాణములసమూహము, ప్రియాకరే = ప్రియురాలిహస్తమనెడు, హైఙ్గులపద్మతూణే; హైఙ్గుల = ఇంగిలీకవువన్నెగల్గిన, పద్మతూణే = పద్మమనెడియమ్ములపొదియందు, అస్తి = కలదు.

సమాసము :

రజ్యన్నఖస్య : **రజ్యన్తః నఖాః యస్య తత్ = రజ్యన్నఖం. తస్య =** రజ్యన్నఖస్య.

హైఙ్గులపద్మతూణే : హిఙ్గులేన రక్తః = హైఙ్గులః. పద్మమేవ తూణః = పద్మతూణః. హైఙ్గులశ్చాసౌ పద్మతూణశ్చ = హైఙ్గులపద్మతూణః. తస్మిన్ = హైఙ్గులపద్మతూణే

హైమైకపుఙ్ఖా : హేమ్నః వికారాః = హైమాః. ఏకే చ తే పుఙ్ఖాశ్చ = ఏకపుఙ్ఖాః. హైమాః ఏకపుఙ్ఖాః యస్యాస్సా = హైమైకపుఙ్ఖా.

విశుద్ధపర్వా : విశుద్ధాని పర్వాణి యస్యాస్సా = విశుద్ధపర్వా.

ప్రియాకరే : ప్రియాయాః కరః = ప్రియాకరః. తస్మిన్ = ప్రియాకరే.

పఞ్చశరీ : పఞ్చానాం శరాణాం సమాహారః = పఞ్చశరీ.

భావము :

దమయన్తి గోరులు స్వభావముచేతనే యెఱ్ఱగా నున్నవి. అట్టి గోళ్లతోఁ గూడిన యామెయొక్క యైదు వ్రేళ్లనెడి నెపముతో, బంగారు మొదళ్లు కలిగినవియు, పురుగులుకొట్టని కణువులు కలవియు నగు మన్మథుని యైదు బాణములు దమయన్తి హస్తమనెడు, ఇంగిలీకపు వన్నె గల్గిన పద్మపు టమ్ముల పొదియం దున్నవి. ॥౭౦॥

శ్లో॥ అస్యాః కరస్పర్శనగర్ధిబుద్ధి
ర్బాలత్వమాపత్ ఖలు పల్లవో యః।
భూయోఽపి నామాధరసామ్యగర్వం
కుర్వన్ కథం వాఽస్తు స న ప్రవాళః॥ ౭౧

ప॥వి॥ అస్యాః । కరస్పర్శనగర్ధిబుద్ధిః । బాలత్వమ్ । ఆపత్ । ఖలు । పల్లవః । యః । భూయః । అపి । నామ । అధరసామ్యగర్వం । కుర్వన్ । కథం । వా । అస్తు । సః । న । ప్రవాలః ।

టీక॥ యః = ఏ, పల్లవః = చిగురు, అస్యాః = ఈదమయన్తియొక్క, కరస్పర్శనగర్ధిబుద్ధిః; కర = హస్తముతో, స్పర్శన = స్పృశించుటను, గర్ధి = కోరుచున్న, బుద్ధిః = కాంతిగల్గినదై, బాలత్వం = శిశుత్వమును, అనగా నూతనత్వమును, (మూర్ఖత్వమును), ఆపత్ఖలు = పొందినదిగదా.

భూయోఽపినామ = మఱలను, అధరసామ్య = పెదవితోటిసా దృశ్యముచే, గర్వం = అహంకారమును, కుర్వన్ = చేయుచు, సః = ఆచిగురు, ప్రవాలః = ప్రవాలశబ్దవాచ్యముగను, ప్రబాలః = మిక్కిలి బాలుఁడు అనగా మూర్ఖుఁడుగను, కథంవా = ఎట్లు, నాఽస్తు = కాదు? పెద్దలతో పోటీకి దిగెడుబాలుడు మిక్కిలి మూర్ఖుడుగా భావింపఁబడును.

సమాసములు:

కరస్పర్శనగర్ధిబుద్ధిః : కరేణ స్పర్శనం = కరస్పర్శనం. కరస్పర్శనం గృధ్నాతీతి = కరస్పర్శనగర్ధినీ. కరస్పర్శనగర్ధినీ బుద్ధిః యస్య సః = కరస్పర్శనగర్ధిబుద్ధిః.

అధరసామ్యగర్వం : అధరేణ సామ్యం = అధరసామ్యమ్. అధరసామ్యేన గర్వః = అధరసామ్యగర్వః. తమ్ = అధరసామ్యగర్వం

భావము :

చిగురు మొదట నీ దమయన్తి చేతితో స్పర్శమున కాశపడి బాలత్వమును అనగా నూతనత్వమును మూర్ఖత్వమునుఁ బొందినది గదా! పెద్దవారితో స్పర్ధకు దిగునట్టి చిన్నవారు మూర్ఖులు గదా! ఇంతియ కాదు, ఇంకను పెదవితోటి సామ్యముచే గర్వము నొందుచు ప్రవాలమైనది (చిగురైనది). "వబయోరభేదః" అను న్యాయము ననుసరించి యా చిగురు ప్రబాలము గూడ నైనది. అనగా ప్రకృష్ట మైన బాల మైనది. అనగా మిక్కిలి మౌర్ఖ్యము గలదైనది. చేతికంటెను పెదవి రతిసర్వస్వ మైనందువలన మిక్కిలి యధికము. అందువలన ప్రవాలమునకు నధరసామ్యమే కాదు; హస్త సామ్యముగూడ లేదు. అనగా దమయన్తి చేయి, పెదవి చిగురుటాకును మించిన యెఱ్ఱదనమును గల్గి యున్న వని భావము ॥౨౦॥

శ్లో॥ అస్యై వ సర్గాయ భవత్కరస్య
సరోజసృష్టిర్మమ హస్తలేఖః।
ఇత్యాహ ధాతా హరిణేక్షణాయాం
కిం హస్తలేఖీకృతయా తయాఽస్యామ్ ॥ ౨౧

ప॥వి॥ అస్య । ఏవ । సర్గాయ । భవత్కరస్య । సరోజసృష్టిః । మమ । హస్తలేఖః । ఇతి । ఆహ । ధాతా । హరిణేక్షణాయాం । కిం । హస్తలేఖీకృత యా । తయా । అస్యామ్.

టీక॥ అస్య = ఈ, భవత్కరస్య = నీహస్తముయొక్క, సర్గాయైవ = సృష్టికొఱకే, సరోజసృష్టిః = పద్మములసృష్టి, మమ = నాకు, హస్తలేఖః = తొలుతనలవరచుకొనెడి రేఖాభ్యాసము, ఇతి = అని, విధాతా = బ్రహ్మ, అస్యాం = ఈ,హరిణేక్షణాయాం = జింకకనులవంటికనులుగలదమయన్తియందు, హస్తలేఖీకృతయా = తొలుతనభ్యాసమునకై హస్తమందలి పద్మరేఖగాచేయఁబడిన, తయా = ఆపద్మసృష్టితో, ఆహకిమ్ = చెప్పెనా యేమి?

వి॥ బ్రహ్మ దమయన్తి హస్తమందలి పద్మరేఖ యను పద్మసృష్టి ద్వారా చెప్పకపోయినను, చెప్పినట్లు చెప్పినందువలన నుత్ప్రేక్ష.

సమాసములు :

భవత్కరస్య : భవత్యాః కరః = భవత్కరః. తస్య = భవత్కరస్య.

సరోజసృష్టిః : సరోజస్య సృష్టిః = సరోజసృష్టిః.

హస్తలేఖః : హస్తస్య లేఖా యస్మిన్సః = హస్తరేఖః

హరిణేక్షణాయాం : హరిణస్య ఈక్షణే ఇవ ఈక్షణే యస్యాః సా = హరిణేక్షణా. తస్యాం = హరిణేక్షణాయాం.

హస్తలేఖీకృతయా : అలేఖా లేఖా సమ్పద్యమానా కృతా = లేఖీకృతా. హస్తే లేఖీకృతా = హస్తలేఖీకృతా. తయా = హస్తలేఖీకృతయా.

భావము :

నీయొక్క హస్తములను సృజించుటకై పద్మసృష్టి నాకు తొలుతనలవాటుకై గావించెడి యభ్యాసపు హస్తరేఖ యని బ్రహ్మ ఈ దమయన్తి విషయమున నభ్యాసము చేయఁబడినదియు, హస్తమందలి పద్మరేఖగాఁ జేయఁబడినదియు నగు పద్మసృష్టి ద్వారా ఆమెకై చెప్పెనా యేమి? ॥౭౨॥

శ్లో॥ కిం నర్మదాయా మమ సేయమస్యా
దృశ్యాఽభితో బాహులతామృణాళీ ।
కుచౌ కిము త్తస్థతుర న్తరీపే
స్మరోష్మశుష్య త్తరబాల్యవారః॥ 23

ప॥వి॥ కిం । నర్మదాయాః । మమ । సా । ఇయమ్ । అస్యాః । దృశ్యా । అభితః । బాహులతా । మృణాళీ । కుచౌ । కిమ్ । ఉత్తస్థతుః । అన్తరీపే । స్మరోష్మశుష్య త్తరబాల్యవారః ।

టీక॥ స్మరోష్మణా = మన్మథసన్తాపముచే, శుష్య త్తరబాల్యవారః; శుష్య త్తర = మిక్కిలియెండిపోవుచున్న, బాల్య = శైశవమను, వారః = ఉదకము గల్గిన, అస్యాః = ఈదమయన్తియనెడు, నర్మదాయాః = సుఖము నొసంగెడు, నర్మదాయాః = నర్మదానదికి, అభితః = రెండుపార్శ్వములయందును, దృశ్యా = కానవచ్చెడి, బాహులతా = భుజలత, మృణాళీ కిం = తామరతూడాయేమి. కుచావేవ = స్తనములే, అన్తరీపే = నదియందలిద్వీపములుగా, ఉత్తస్థతుః కిం = పైకిలేచినవాయేమి.

వి॥ దమయన్తిని నర్మదగను బాహులతను తామర తూఁడుగను రూపించుట వలన రూపకము. కుచములను నదీమధ్యమందు త్తిము లైన ద్వీపములుగా భావించుటవలన నుత్ప్రేక్ష. ఆ రూపకముచే నీ యుత్ప్రేక్ష యుజ్జీవితము.

సమాసములు :

నర్మదాయాః : నర్మదదాతీతి = నర్మదా. తస్యాః = నర్మదాయాః.

బాహురేవ లతా = బాహులతా.

అన్తరీపే : అన్తః ఆపః యయోస్తే = అన్తరీపే.

స్మరోష్మశుష్య త్తరబాల్యవారః : స్మరస్య ఊష్మా = స్మరోష్మా. అత్యన్తం శుష్యత్ = శుష్య త్తరం. స్మరోష్మణా శుష్య త్తరం = స్మరోష్మశుష్య త్తరం. బాల్యమేవ వాః = బాల్యవాః. స్మరోష్మశుష్య త్తరం బాల్యవాఃయస్యాస్సా = స్మరోష్మశుష్య త్తరబాల్యవాః. తస్యాః = స్మరోష్మశుష్య త్తరబాల్యవారః.

భావము :

మన్మథసన్తాపముచే నెండిపోయిన బాల్య మను సుదకము గల్గిన యీ దమయన్తి, క్రీడాప్రదయై నర్మద యైనది, నర్మదానదియు నైనది. కావుననే యీామె నర్మదానదివలె నుభయపార్శ్వములయందును భుజలత లనెడి తామర తూండ్లను గల్గి యున్నది. నర్మదానదియం దుభయపార్శ్వములయందును తామరతూండ్లుండును. ఆమెయొక్క చనుదోయి యా నర్మద యందు పైకి లేచిన నదీమధ్యపు ద్వీపములా యని భావింపఁబడుచున్నది. ॥౨౩॥

శ్లో॥ తాళం ప్రభు స్స్యాదనుకర్తుమేతా
వుత్థానసుస్థౌ పతితం న తావత్ ।
పరం చ నాశ్రిత్య తరుం మహాన్తం
కుచౌ కృశాఙ్గ్యాః స్వత ఏవ తుఙ్గౌ॥ ౨౪

ప॥వి॥ తాళం । ప్రభు । స్యాత్ । అనుకర్తుమ్ । ఏతౌ । ఉత్థానసుస్థౌ । పతితం । న । తావత్ । పరం । చ । న । ఆశ్రిత్య । తరుం । మహాన్తం । కుచౌ । కృశాఙ్గ్యాః । స్వతః । ఏవ । తుఙ్గౌ ।

టీక॥ పతితం = పడిపోయిన, తాళం = తాటిపండు, ఉత్థానసుస్థౌ; ఉత్థాన = ఊర్ధ్వముఖముగానుండుటచే, సుస్థౌ = చక్కగానెలకొనిన, అనగా పడిపోనటువంటి, ఏతౌ = ఈ, స్తనౌ = దమయన్తి చనుదోయిని, అనుకర్తుం = అనుకరించుటకు, నప్రభు = సమర్థముగాదు. పరంచ = పడిపోక, చెట్టునందున్నటువంటి, తాళం = తాళఫలము, మహాన్తం = ఎత్తైన, తరుం = చెట్టును, ఆశ్రిత్య = అశ్రయించి, తుఙ్గంసత్ = ఎత్తైనదైనను, స్వతఏవ = స్వాభావికముగనే, తుఙ్గౌ = ఎత్తైనటువంటి, కృశాఙ్గ్యాః = దమయన్తియొక్క, కుచౌ = స్తనములను, అనుకర్తుం = అనుకరించుటకు, నప్రభు = సమర్థముగాదు.

సమాసములు :

సుస్థౌ : సుష్ఠు తిష్ఠత ఇతి = సుస్థౌ తౌ = సుస్థౌ.
కృశాఙ్గ్యాః: కృశం అఙ్గం యస్యాస్సా = కృశాఙ్గీ. తస్యాః = కృశాఙ్గ్యాః.

భావము :

చెట్టునుండి పడిన తాటిపండు, పైభాగమున చక్కగా నమర్చఁబడిన దమయన్తి చనుదోయి ననుకరింప సమర్థము గాదు. ఏల యనగా తాటిపండు వృక్షమునుండి పడుటవలన పతితము. చనుదోయి దమయన్తి శరీరోపరిభాగమున సుప్రతిష్ఠితము. కాన పతితమయినది పతితము కానిదాని ననుకరింపఁజాలదు. పాపముచేఁ బతితుఁడు పుణ్యవన్తు ననుకరింపలేడు గదా. అట్లే తాటిచెట్టునుండి క్రింద పడకుండ జెట్టునందే యున్న తాటిపండు గూడ దమయన్తి చనుదోయి ననుకరింపఁ జాలదు. ఏల యనగా చెట్టునుండి పడనట్టి తాటిపండు చెట్టుపైన నెలకొని యున్నతమై యున్నదే గాని సహజముగా లేదు. కావున సహజముగా నున్నతములుగా నెలకొనిన దమయన్తి స్తనములను కేవలము ఎత్తైన చెటు నాశ్రయించుటచే నున్నత మైన తాటిపండు అనుకరింపఁజాలదు. స్వాభావిక మైన ఔన్నత్యము గల చనుదోయికిని, అస్వాభావిక మైన యౌన్నత్యము గల తాళఫలమునకు సామ్య మెట్లు పొసగును. కాన క్రిందఁబడిన తాళఫలము గాని, చెట్టునందలి తాళఫలము గాని దమయన్తి చనుదోయి ననుకరింపఁ జాల దని, తాళఫలముల నతిశయించిన యౌన్నత్యము వానికిఁ గలదని భావము ॥౨౪॥

శ్లో॥ ఏతత్కుచస్పర్ధితయా ఘటస్య
ఖ్యాతస్య శాస్త్రేషు నిదర్శనత్వం ।
తస్మాచ్చ శిల్పాన్మణికాదికారీ
ప్రసిద్ధనామాऽజని కుమ్భకారః॥ ౨౫

ప॥వి॥ ఏతత్కుచస్పర్ధితయా । ఘటస్య । ఖ్యాతస్య । శాస్త్రేషు । నిదర్శనత్వం । తస్మాత్ । చ । శిల్పాత్ । మణికాదికారీ । ప్రసిద్ధనామా । అజని । కుమ్భకారః.

టీక॥ ఏతత్కుచస్పర్ధితయా; ఏతత్కుచ = ఈ దమయన్తి స్తనములకు, స్పర్ధితయా = స్పర్ధగలవిగా, ఖ్యాతస్య = ప్రసిద్ధిపొందిన, ఘటస్య = కుండకు, శాస్త్రేషు = శాస్త్రములయందు, నిదర్శనత్వం = దృష్టాన్తముగా నుండుట, అజని = ఏర్పడినది. (మఱియు) మణికాదికారీ; మణిక =

పెద్దకాగుమున్నగువానిని, కారీ = నిర్మించునట్టి, కులాలః = కుమ్మరి, తస్మాత్ = ఆ, శిల్పాత్ = ఘటనిర్మాణమను శిల్పమునుండియే, ప్రసిద్ధ నామా = ప్రసిద్ధమైన పేరుగలవాఁడుగా, అజని = ఏర్పడెను.

సమాసములు

ఏతత్కుచస్పర్ధితయా : ఏతస్యాః కుచౌ = ఎతత్కుచౌ. ఏతత్కుచాభ్యాం స్పర్ధీ = ఏతత్కుచస్పర్ధీ. ఏతత్కుచస్పర్ధినః భావః = ఏతత్కుచస్పర్ధితా. తయా = ఏతత్కుచస్పర్ధితయా.

మణికాదికారీ : మణికః ఆదిః యేషాం తే = మణికాదయః. మణికాదీన్ కరోతీతి = మణికాదికారీ.

ప్రసిద్ధనామా: ప్రసిద్ధం నామ యస్య సః = ప్రసిద్ధనామా.

కుమ్భకారః ; కుమ్భం కరోతీతి = కుమ్భకారః.

భావము :

న్యాయాదిశాస్త్రములలో "యత్ కృతకం తదనిత్యం; యథా ఘటః" అనియు, "యన్నిత్యం న; తదకృతకమపి న; యథాఘటః" అనియు అన్వయ వ్యతిరేకములతో ఘటము దృష్టాన్త మగుటకు కారణ మేమనగా నాఘటము దమయన్తి స్తనములతో నౌన్నత్యాదులయందు స్పర్ధవహించుటయే. కాగులు మున్నగు పెద్ద కుండలను నిర్మించు కుంభకారుఁడు అనగా కుమ్మరి గూడ, దమయన్తి చనుదోయితో స్పర్ధ వహించిన కుండలను నిర్మించుటచేతనే కుమ్భకారుఁ డను ప్రసిద్ధినిఁ బొందఁ గల్గెను. కావున దమయంతి చనుదోయి కుంభముల కంటె నున్నతములని సారాంశము ॥౭౫॥

శ్లో॥ గుచ్ఛాలయ స్వచ్ఛతమోదబిన్దు
వృన్దాభముక్తా ఫలఫే నిలాఙ్కే।
మాణిక్యహారస్య విదర్భసుభ్రూ
పయోధరే రోహతి రోహితశ్రీః॥ ౭౬

ప॥వి॥ గుచ్ఛాలయస్వచ్ఛ తమోదబిన్దువృన్దాభముక్తా ఫలఫేనిలాఙ్కే । మాణిక్యహారస్య । విదర్భసుభ్రూపయోధరే । రోహతి । రోహితశ్రీః.

టీక॥ మాణిక్యహారస్య = మాణిక్యమణిమయమైనహారముయొక్క, రోహితశ్రీః = ఎఱ్ఱని కాంతి, గుచ్ఛాలయస్వచ్ఛతమోదబిన్దు వృన్దాభముక్తాఫల ఫేనిలాఙ్కే; గుచ్ఛాలయ = గుచ్ఛమను హారవిశేషమును స్థానముగాఁ గల్గిన, స్వచ్ఛతమ = మిక్కిలి నిర్మలములైన, ఉదబిన్దువృన్ద = ఉదక బిందువుల సమూహముయొక్క, ఆభ = కాన్తివంటికాన్తిగల్గిన, ముక్తా ఫల = ముత్తియములతో, ఫేనిల = నురుగుకమ్మినదానివలె ప్రకాశ వన్తమైన, అఙ్కే = మధ్యభాగము గల్గిన, విదర్భసుభ్రూ పయోధరే; విదర్భసుభ్రూ = విదర్భదేశపు సున్దరియైన దమయన్తియొక్క, పయో ధరే = స్తనమునందు, రోహతి = పుట్టుచున్నది. పయోధరే = మేఘ మందు, రోహితశ్రీః; రోహిత = వంకరలేని యింద్రధనుస్సుయొక్క, శ్రీః = శోభ, రోహతి = ప్రాదుర్భవించుచున్నది.

సమాసములు :

గుచ్ఛాలయస్వచ్ఛతమోదబిన్దువృన్దాభముక్తాఫలఫేనిలాఙ్కే: గుచ్ఛః ఆలయః యేషాం తాని = గుచ్ఛాలయాని. అత్యన్తం స్వచ్ఛాని = స్వచ్ఛతమాని. ఉదకానాం బిన్దవః = ఉదబిన్దవః. ఉదబిన్దూనాం వృన్దః = ఉదబిన్దువృన్దః. ఉద బిన్దువృన్దస్య ఆభేవ ఆభా యేషాం తాని = ఉదబిన్దు వృన్దాభాని. స్వచ్ఛతమాని చ తాని ఉదబిన్దువృన్దాభాని చ = స్వచ్ఛతమోదబిన్దువృన్దాభాని. గుచ్ఛాలయాని చ తాని స్వచ్ఛతమోదబిన్దువృన్దాభాని చ = గుచ్ఛాలయస్వచ్ఛతమోదబిన్దువృన్దా భాని. గుచ్ఛాలయ స్వచ్ఛతమోద బిన్దువృన్దాభాని చ తాని ముక్తాఫలాని చ = గుచ్ఛాలయస్వచ్ఛతమోద బిన్దువృన్దాభముక్తాఫలాని. ఫేనః అస్యఅస్తీతి = ఫేనిలః. గుచ్ఛాలయస్వచ్ఛతమోద బిన్దువృన్దాభముక్తాఫలైః ఫేనిలః = గుచ్ఛా లయ స్వచ్ఛతమోదబిన్దు వృన్దాభముక్తాఫలఫేనిలః. గుచ్ఛాలయ స్వచ్ఛతమోద బిన్దు వృన్దాభము కాఫలఫేనిలః అఙ్కః యస్యసః = గుచ్ఛాలయస్వ చ్ఛతమోద బిన్దు వృన్దాభముక్తాఫల ఫేనిలాఙ్కః. తస్మిన్ = గుచ్ఛాలయ స్వచ్ఛతమోద బిన్దువృన్దాభముక్తాఫలఫేనిలాఙ్కే.

మాణిక్యహారస్య: మాణిక్యమయః హారః = మాణిక్యహారః. తస్య = మాణిక్యహారస్య.

విదర్భసుభ్రూపయోధరే : విదర్భాణాం సుభ్రూః = విదర్భసుభ్రూః. విదర్భసుభ్రువః పయోధరః = విదర్భసుభ్రూపయోధరః, తస్మిన్ = విదర్భసుభ్రూపయోధరే.

రోహితశ్రీః : రోహితా చ సా శ్రీశ్చ = రోహితశ్రీః.

భావము :

గుచ్ఛ మను హారమునఁ గూర్పఁబడినవియు, స్వచ్ఛ మగు నీటి బిందువుల సమూహము వంటి కాంతిగలవియు నగు ముత్తెములతో నురుగుతో కూడిన దానివలె ప్రకాశించెడి మధ్యప్రదేశము గల్గిన దమయన్తి చనుదోయిపై మాణిక్యహారముయొక్క యెఱ్ఱని కాన్తి కమ్ముకొనినది. అనగా దమయన్తి చనుదోయి ముత్యాహారముతోఁదను మాణిక్యహారముతోడను శోభించుచున్న దని యాశయము. ఆ ముత్తెములు గుచ్ఛమను హారమునందుఁ గూర్పఁబడినవై మిక్కిలి స్వచ్ఛము లైన నీటి బిందువులనుఁ బోలి యున్నవి. అట్టి ముత్తెములతో చనుదోయి మధ్యభాగము నునుపుతోఁ గూడినట్టుగ ప్రకాశించుచున్నది. అట్టి ముత్తెముల సరముపై మాణిక్యహారము వేయఁబడుట వలన దాని ఎఱ్ఱని కాన్తి చనుదోయిపై పర్వి మిక్కిలి శోభ నిచ్చినది. పయోధరశబ్దమునకు మేఘమనునర్థ ముండుట వలనను, రోహితశబ్దమునకు వంపు లేని యింద్ర ధనుస్సనెడి యర్థ ముండుటవలనను, మేఘముపైన వంపులేని యింద్రధనుస్సు యొక్క కాంతి పర్విన దనియు భావము ॥౭౬॥

శ్లో॥ నిఃశఙ్కసఙ్కోచితపఙ్కజోఽయ
మస్యాముదీతోముఖమిన్దుబిమ్బః।
చిత్రం తథాఽపి స్తనకోకయుగ్మం
న స్తోకమప్యశ్నుతి విప్రయోగమ్॥ ౭౭

ప॥వి॥ నిః శఙ్కసఙ్కోచితపఙ్కజః । అయమ్ । అస్యామ్ । ఉదీతం । ముఖమ్ । ఇందుబిమ్బః । చిత్రం । తథా । అపి । స్తనకోకయుగ్మం । న । స్తోకమ్ । అపి । అశ్నుతి । విప్రయోగమ్.

టీక॥ నిః శఙ్కసఙ్కోచితపఙ్కజః; నిః శఙ్క = జంకులేక, సఙ్కోచిత = ముడుచుకొనునట్లు చేయఁబడిన, పఙ్కజః = పద్మముగల్గిన, ముఖం =

ముఖమనెడి, ఇన్దుబిమ్బః = చన్ద్రబిమ్బము, అస్యాం = ఈదమయన్తి యందు, ఉదీతః = ఉదయించినది. తథాఽపి = అయినను, అనగా చంద్రుఁడుదయించినను, స్తనకోకయుగ్మం; స్తన = స్తనములనెడి, కోకయుగ్మం = చక్రవాకములజంట, స్తోకమపి = కొంచమైనను, విప్రయోగం = విరహమును, నఅఞ్చతి = పొందుటలేదు. చిత్రం = ఆశ్చర్యము.

వి॥ చంద్రోదయమైనను స్తనచక్రవాకములకు విరహము కలుగలేదనుట విరోధము కాన విరోధాభాసాలఙ్కారము. ముఖమునుఁ జంద్రునితోఁడను, కుచములను చక్రవాకములతోఁడను రూపించుటవలన రూపకము. ఈ రూపకముచే విరోధాభాస ముత్థాపితఃము కాన నీరెంటికి నిట సఙ్కరము.

సమాసములు :

నిః శఙ్క సఙ్కోచిత పఙ్కజః : నిర్గతా శఙ్కా యస్మిన్ కర్మణి తద్యథా భవతి తథా = నిఃశఙ్కం. నిఃశఙ్కం సఙ్కోచితే = నిఃశఙ్క సఙ్కోచితే. నిఃశఙ్క సఙ్కోచితే పఙ్కజే యేన సః = నిఃశఙ్క సఙ్కోచిత పఙ్కజః.

స్తనకోకయుగ్మం : కోకయోః యుగ్మం = కోకయుగ్మమ్. స్తనావేవ కోకయుగ్మం = స్తనకోకయుగ్మం.

భావము :

ఈ దమయన్తియొక్క ముఖచన్ద్రుఁడు జంకు లేకయే, తామరపూలను ముకుళింపఁజేసినివాడై దమయన్తియం దుదయించెను. అనగా దమయన్తి మోము పద్మముల నతిశయించి యున్నదని యాశయము. అట్లు ముఖచంద్రుఁ డుదయించినను స్తనము లనెడి చక్రవాకముల జంట నొండొంటిని వీడక యుండుట యాశ్చర్యము. చంద్రోదయము కాగానే చక్రవాకముల జంట నొండొంటిని వీడి పోవుట కవి సమయసిద్ధము. కాని యిట స్తనము లనెడి చక్రవాకములకు విరహము గలుగక పోవుట యాశ్చర్యము. అనగా దమయన్తి చనుదోయి చక్రవాకములవలె నున్న వని యాశయము. ॥౨౨॥

శ్లో॥ ఆభ్యాం కుచాభ్యామిభకుమ్భయోః శ్రీ
రాదీయతేఽసావనయోః క్వ తాభ్యామ్।

భయేన గోపాయితమౌ క్తికౌ తౌ
ప్రవ్య క్తముక్తాభరణావిమౌ యత్॥ ౭౮

ప॥వి॥ ఆభ్యాం । కుచాభ్యామ్ । ఇభకుమ్భయోః । శ్రీః। ఆదీయతే । ఆగౌ అనయోః । క్వ । తాభ్యామ్। భయేన । గోపాయితమౌ క్తికౌ । తౌ । ప్రవ్య క్తముక్తాభరణౌ । ఇమౌ । యత్ ।

టీక॥ ఆభ్యాం = ఈ, కుచాభ్యాం = దమయ న్తి చనుదోయిచే, ఇభకుమ్భయోః; ఇభ = ఏనుగుయొక్క, కుమ్భయోః = కుమ్భ స్తలములయొక్క, శ్రీః = శోభ(సంపద),ఆదీయతే = గ్రహింపఁబడుచున్నది. తాభ్యాం = అ కుమ్భ స్థలములచే, అనయోః = ఈ స్తనములయొక్క, అసౌ = ఈశోభ, క్వ = ఎక్కడ, ఆదీయతే = గ్రహింపఁబడుచున్నది? (గ్రహింపఁబడుటలేదు). యత్ = ఏలయనగా, తౌ = ఆ గజకుమ్భములు, భయేన = భయముచేత, గోపాయితమౌ క్తికౌ; గోపాయిత = దాచుకొనబడిన, మౌ క్తికౌ = ముత్యములు గలవి. ఇమౌ = ఈదమయ న్తియొక్క కుచకుమ్భములు, ప్రవ్య క్త = చక్కగావెల్లడింపఁబడిన, ముక్తాభరణౌ = ము త్తెములహారమును గల్గియున్నవి.

సమాసములు :

ఇభకుమ్భయోః : ఇభయోః కుమ్భౌ = ఇభకుమ్భౌ. తయోః = ఇభకుమ్భయోః.

గోపాయితమౌ క్తికౌ : గోపాయితాని మౌ క్తికాని యాభ్యాం తౌ = గోపాయితమౌ క్తికౌ.

ప్రవ్య క్తముక్తాభరణౌ : ముక్తామయాని ఆభరణాని = ముక్తాభరణాని. ప్రవ్య క్తాని ముక్తాభరణాని యాభ్యాం తౌ = ప్రవ్య క్తముక్తాభరణౌ.

భావము :

దమయన్తి స్తనములచే గజకుమ్భముల శోభ (సమ్పద) గ్రహింపఁబడినది. కాని గజకుమ్భములు దమయన్తి స్తనముల శోభ నెచ్చట గ్రహించును.

గ్రహింపఁజాలదు. ఏల యనగా గజకుమ్భములు స్తనకుమ్భముల వలని భయముతో ముత్తెములను లోనఁ దాచుకొనినవి. గజముల కుమ్భస్థలములలో ముత్తెము లుండు ననిప్రసిద్ధి. కాని కుచకుమ్భములు ముత్యములతో గూర్పఁబడిన సొమ్ములను నిర్భయముగా ధరించుచున్నవి. రాజు ఎవ్వనిదైనను ధనమునుహరించునో,యతఁడా ధనశేషమునుఁ దీసికొని దాచుకొనును. కాని రాజు తాను హరించిన ధనమును నిర్భయముగా వెల్లడిపఱచుకొనును. అట్లే యిట స్తనములు గజకుమ్భముల సంపదను హరించి వానిని ముక్తాభరణ రూపమున బట్టబయలులో ధరించి నిర్భయముగా నున్నవి. అనగా స్తనములు గజకుమ్భములను మించి యున్నవని సారాంశము. ॥౭౮॥

శ్లో॥ కరాగ్రజాగ్రచ్ఛతకోటిరర్థీ
యయోరిమౌ తౌతులయేత్ కుచౌ చేత్,
సర్వం తదా శ్రీఫలమున్మదిష్ణు
జాతం వటీమప్యధునా న లబ్ధుమ్॥ ౭౯

ప॥వి॥ కరాగ్రజాగ్రచ్ఛతకోటిః । అర్థీ । యయోః । ఇమౌ । తౌ । తులయేత్ । కుచౌ । చేత్ । సర్వం । తదా । శ్రీఫలమ్ । ఉన్మదిష్ణు । జాతం । వటీమ్ । అపి । అధునా । న । లబ్ధుమ్.

టీక॥ కరాగ్రజాగ్రచ్ఛతకోటిః; కరాగ్ర = చేతికొనయందు, జాగ్రత్ = ప్రకాశించెడి, శతకోటిః = వజ్రాయుధమును, నూరుకోట్లధనముగల్గినయింద్రుడు, యయోః = ఏ స్తనములకు, అర్థీ = యాచకుఁడో, తౌ = అటువంటి, ఇమౌ = ఈ స్తనములను, వటీ = చిన్నగవ్వను గూడ, లబ్ధుం = పొందుటకు, నజాతం = సమర్థము కానట్టి, అనగా నిర్ధనమైనటువంటి, సర్వం = సమగ్రమైన, శ్రీఫలం = మారేడుపండు, తులయేత్ = తనతోఁ బోల్చుకొనినచో, తదా = అప్పుడు, ఉన్మదిష్ణు = పిచ్చిపొందినదిగా, స్యాత్ = అగును.

సమాసములు:

కరాగ్ర జాగ్రచ్ఛత కోటిః: కరస్య అగ్రం = కరాగ్రం. కరాగ్రే జాగ్రత్ = కరాగ్ర జాగ్రత్. కరాగ్ర జాగ్రత్ శతకోటిః యస్యసః = కరాగ్ర జాగ్రచ్ఛత కోటిః.

భావము :

దమయన్తి చనుదోయిని చేత శతకోటి యనగా వజ్రాయుధమును, నూరు కోట్ల ద్రవ్యముఁ గల్గిన యింద్రుడే యాచించి యున్నాఁడు. అట్టి స్తనములను చిన్న గవ్వనుఁ గూడ సంపాదింప లేని బిల్వఫలము లన్నియు తమతోఁ బోల్చుకొన నెంచినచో వానికి పిచ్చి సంభవించినట్లే భావింపవలసియున్నది. ఏ విధముగను తమతోఁ బోలిక లేని స్తనములతోఁ బోలికనుఁ బొంద నాలోచించుటయు, ధనవన్తునికి లభ్యమైన వస్తువును చిల్లిగవ్వ లేని తాము (అనగా బిల్వఫలములు) ఆశించుటయు నున్మాదమే గదా. బిల్వఫలము లన్నియు నామె చనుదోయితోఁ బోలిక పొందలేకపోయిన వని 'సర్వ' శబ్దముచే సూచితము ॥౬౯॥

శ్లో॥ స్తనాతటే చన్దనపఙ్కిలేఽస్యా
జాతస్య యావద్యువమానసానామ్।
హారావలీ రత్నమయూఖధారా
కారాః స్ఫురన్తి స్ఖలనస్య రేఖాః॥ ౭౦

ప॥వి॥ స్తనాతటే । చన్దనపఙ్కిలే । అస్యాః । జాతస్య । యావద్యువమానసానామ్ । హారావతీరత్న మయూఖధారాకారాః । స్ఫురన్తి । స్ఖలనస్య । రేఖాః.

టీక॥ చందనపఙ్కిలే = చన్దనలేపతోఁగూడిన, అస్యాః = ఈదమయన్తి యొక్క, స్తనాఽఽతటే. స్తన = స్తనములయొక్క, ఆతటే = చఱియయందు, జాతస్య = జన్మించిన, యావద్యువమానసానాం; యావత్ = సమస్తములైన, యువమానసానాం = యువకుల మనస్సులకుసమ్బంధించిన, స్ఖలనస్య = జారినకాలినడక యొక్క, రేఖాః = బాటలు, హారావళీ రత్నమయూఖధారాఽకారాః; హారావళీ = కణ్ఠమందలిహారపఙ్క్తిలోని, రత్న = రత్నములయొక్క, మయూఖధారాః = కిరణ పఙ్క్తులనెడి, ఆకారాః = ఆకారములుగలవై, స్ఫురన్తి = ప్రకాశించుచున్నవి.

వి॥ ఇచ్చట రత్నకిరణ పఙ్క్తులయందు యువకుల మానసములు జారిన కాలి బాటల గీతల నుత్ప్రేక్షించుటవలన నుత్ప్రేక్ష.

సమాసములు :

స్తనాతటే : స్తనయోః ఆతటః = స్తనాతటః. తస్మిన్ = స్తనాతటే.

చన్దనపఙ్కిలే : పఙ్కః అస్య జాత ఇతి = పఙ్కిలః. చన్దనేన పఙ్కిలః = చన్దనపఙ్కిలః. తస్మిన్ = చన్దనపఙ్కిలే.

యావద్యువమానసానామ్ : యూనాం మానసాని = యువమానసాని. యావన్తి చ తాని యువమానసాని చ = యావద్యువమానసాని. తేషాం = యావద్యువమానసానాం.

హారావలీరత్నమయూఖధారాకారాః : హారాణామావల్యః = హారావల్యః. హారావలీనాం రత్నాని = హారావలీరత్నాని. హారావలీరత్నానాం మయూఖాః = హారావలీరత్నమయూఖాః. హారావలీరత్నమయూఖానాం ధారాః = హారావలీరత్నమయూఖధారాః. హారావలీరత్నమయూఖధారా ఏవ ఆకారాః యాసాం తాః = హారావలీరత్నమయూఖధారాకారాః.

భావము :

చన్దనలేప మను నడుసుతోఁ గూడిన దమయన్తి స్తనముల చఱియలందు, యువకుల మనస్సులు జారగా నేర్పడిన కాలి బాటల గీతలు ఆమె ధరించిన రత్నంపు సరములలోని మణుల కిరణపఙ్క్తుల యాకారము గల్గి స్ఫురించుచున్నవి. అడుసు పైనఁ గాలిడినచో జారును గదా? అట్లే యీ దమయన్తి స్తనతటములపై పూయఁబడిన చన్దనపు టడుసుతో యువకుల మనస్సులు నడువ నారంభింపఁగా వానికి కాలు జాఱినవి. ఆ మనస్సులు నడుచుచుండుట వలన నా స్తనములపై బాటలు పడి గీత లేర్పడినవి. ఆ గీత లామె ధరించిన యాభరణముల కాంతి రేఖలా యని భావింపఁబడినవి. అనగా యువకుల మానసములు దమయన్తి చన్నుదోయిచఱియలపైఁ బడినవై వారి నాకర్షించుచున్న వనియు మిక్కిలి రమ్యములైన వనియు సారాంశము ॥౮౦॥

శ్లో॥ క్షీణేన మధ్యేఽపి సతోదరేణ
యత్ ప్రాప్యతే నాక్రమణం బలిభ్యః।

సర్వాఙ్గశుద్ధౌ తదనఙ్గరాజ్యే
విజృమ్భితం భీమభువీహ చిత్రమ్॥ ౭౧

ప॥వి॥ క్షీణేన । మధ్యే । అపి । సతా । ఉదరేణ । యత్ । ప్రాప్యతే । న । ఆక్రమణం । బలిభ్యః । సర్వాఙ్గశుద్ధౌ । తత్ । అనఙ్గరాజ్యే । విజృమ్భితం । భీమభువి । ఇహ । చిత్రమ్.

టీక॥ ఇహ = ఈ, భీమభువి = భీమునికూతురైనదమయన్తియందును, (భయఙ్కరస్థానమందును,) క్షీణేన = కృశించిన(దుర్బలమైన)మధ్యే = నడుమునందును (శత్రువులమధ్యయందును) సతా ఽపి = వసించుచున్నదైనను, ఉదరేణ = కడుపుచే, అనగా బొత్తికడుపుచే, వలిభ్యః = కడుపుపైని త్రివళులనుండియు, (వబలక భేదము కాన) బలిభ్యః = బలవన్తులనుండియు, ఆక్రమణం = అభివ్యాప్తియు, (పరాభవము) నప్రాప్యతే ఇతియత్ = పొందఁబడలేదనుటయేదిగలదో, తత్ = అది, చిత్రమ్ = ఆశ్చర్యకరము. (కిఞ్చ = మఱియు), సర్వాఙ్గశుద్ధౌ; సర్వాఙ్గ = సమస్తములగు కాలు,చేయి,మున్నగు నవయవములకును(స్వామ్యమాత్యాదికములగురాజ్యాఙ్గములకును) శుద్ధౌ = శుద్ధియుండగా, అనఙ్గరాజ్యే; అనఙ్గ = అఙ్గములేనివానికిని (మన్మథునకును), రాజ్యే = రాజ్యమునందు, విజృమ్భితం = విజృమ్భణ అనునది, చిత్రమ్ = మఱియొక ఆశ్చర్యము. మఱియు "అనఙ్గరాజ్యవిజృమ్భితమ్" అనుపాఠమున భీమభువి = దమయన్తియందు, అనఙ్గరాజ్య = మన్మథరాజ్యమునకు, విజృమ్భితం = విజృమ్భణ, చిత్రం = ఆశ్చర్యము. భీమభువి = భీమునిరాజ్యమందు, అనఙ్గరాజ్యవిజృమ్భితమ్ = అనఙ్గునిరాజ్యవిజృమ్భణ చిత్రం = ఆశ్చర్యకరము, ఒకరిరాజ్యమందు మఱియొకరి రాజ్య మెట్లు విజృమ్భించును? భీమభువి = శివునిరాజ్యమందు, అనఙ్గరాజ్యవిజృమ్భితమ్ = మన్మథరాజ్యవిజృమ్భణ, చిత్రమ్ = ఆశ్చర్యము, మున్నగు నర్థములూహ్యములు.

వి॥ శత్రుమధ్యమందున్నవానికి బలవంతులవలన నాక్రమణ జరుగలేదనుట విరోధము కాన విరోధాభాసాలఙ్కారము. మధ్యశబ్దమునకు "కౌను" అను నర్థము చెప్పుటవలనను పరిహారము.

సర్వాఙ్గశుద్ధి యున్నప్పుడు, అఙ్గరహితుని రాజ్యవిజృమ్భణ విరుద్ధము కాన నిదియు విరోధాభాసము. అఙ్గరహితశబ్దమున కనఙ్గుడనగా మన్మథుడను నర్థవివక్షచే దానికి పరిహారము.

ఇట్లే భీమభూమియందు, అనఙ్గరాజ్యవిజృమ్భణము విరుద్ధము. కాన నిచ్చటఁగూడ విరోధాభాసము. భీమభువి = భీముని కూతు రగు దమయన్తియందు నను నర్థమును వివక్షించుటవలన దానికి పరిహారము.

ఆట్లే భీమభూమియందు, అనగా శివుని భూమియందు, అనఙ్గుని విజృమ్భణ మన్మథుని విజృమ్భణ విరుద్ధము కాన విరోధాభాసము. "భీమభూ" శబ్దముదమయన్తి యను నర్థమును వివక్షించుటచే విరోధమునకు పరిహారము.

సమాసములు :

సర్వాఙ్గశుద్ధౌ : సర్వాణి చ తాని అఙ్గానిచ = సర్వాఙ్గాణి. సర్వాఙ్గాణాం శుద్ధిః = సర్వాఙ్గశుద్ధిః. తస్యాం = సర్వాఙ్గశుద్ధౌ.

అనఙ్గరాజ్యే : అవిద్యమానం అఙ్గం యస్య సః = అనఙ్గః. అనఙ్గస్య రాజ్యమ్ = అనఙ్గరాజ్యమ్. తస్మిన్ = అనఙ్గరాజ్యే.

భీమభువి : భీమాత్ భవతీతి = భీమభూః. తస్యామ్ = భీమభువి. లేదా భీమస్య భూః = భీమభూః. తస్యాం = మభువి.

భావము :

ఈ భైమి యఁనబడు దమయన్తియందు (భయఙ్కరస్థానమందును) కృశించినట్టిదియు (దుర్బలమై నట్టిదియు) నడుముపైన నున్నట్టి(శత్రుమధ్యమున నున్నట్టి)పౌత్తికడుపును, త్రివళులచేననగా మూడు మడతలచే(బలులచేననగా బలవన్తులచే)అభివ్యాప్తియు (పరాభవము)లేకయుండుట ఆశ్చర్యకరము. సన్నని దమయన్తి కౌనుపై నున్న పౌత్తికడుపుపై భాగమున త్రివళు లని చెప్పఁబడు మూడు మడతలు గలవు. ఆ మూడు మడతలు పౌత్తికడుపు మీదికి వ్యాపించ లేదనుట ముఖ్యార్థము. ఈమెకుయౌవనము ప్రబలముగా నుండుటవలన నామె యుదరముపై నెలకొన్న యా త్రివళులు పౌత్తికడుపుమీదికి వ్యాపింపలేకపోయి.

నవి. ఆ యౌవనము క్షీణమైనచో బిగువు తగ్గుటవలన నా మదతలు పొత్తి కముపుమీదికిని వ్యాపించెడివి. ఇది శ్లేషచే నిట్లు చమత్కరింపఁబడుచున్నది. ఆమె యుదరము మిక్కిలి దుర్బలమైమధ్యమందు, అనగా శత్రువుల మధ్యము నం దున్నను వళు లనెడి బలులు (బలవన్తులు) ఆ యుదరము నాక్రమింపక పోవుట యాశ్చర్యము. మఱియు నామెకు సర్వాఙ్గములయందును శుద్ధి యున్నను సర్వాఙ్గ సమ్పత్తి యున్నను, అనగా సమస్త శరీరావయవములయందు శుద్ధి యున్నను, అఙ్గరహితునకు నామెపై విజృమ్భణ మఱి యొక ఆశ్చర్యము. అఙ్గసహితుల యెడ నఙ్గరహితునకు విజృమ్భణ యశక్యము గదా. అఙ్గ రహితుఁ డనగా ననఙ్గు డైన మన్మథుడు. అతనికి సర్వాఙ్గశుద్ధి గల దమ యన్తిపై విజృమ్భణ యిఁట వివక్షింపఁబడినది. ఇదియు శ్లేషచే నిట్లుచమత్కృ తము—స్వామ్యమాత్య సుహృత్ కోశ రాష్ట్ర దుర్గ బలము లనెడు సప్తాఙ్గము లను సర్వాఙ్గములయందు శుద్ధి గల్గినపుడు, అట్టి రాజ్యముపైన ఎట్టి యఙ్గము లేనివా డెట్లు విజృమ్భింపగలడు? కాన నిట్లు విజృమ్భణము ఆశ్చర్యకరము. అనగా దమయన్తి కౌను మిక్కిలి సన్నముగను, ఆమె యుదరము, త్రివళులతో యౌవనవశముచే బిగువుగాఁ నున్నవనియు నందువలననే యవి యామె పొత్తి కడుపుమీదికి జారలేదనియు, నామె కరచరణాది సకలావయవముల యందును శుద్ధిగను రమ్యముగను నుండుటవలన నామెపై కాముని విజృమ్భణ యేర్పడిన దనియు ననగా చూపరులకు కామోద్రేకహేతువుగ నామె యున్నదనియు సారము. ॥౮౧॥

శ్లో॥ మధ్యం తనూకృత్య యదీదమీయం
వేధా న దధ్యాత్ కమనీయమంశమ్।
కేన స్తనౌ సమ్ప్రతి యౌవనేఽస్యాః
సృజేదనన్యప్రతిమాఙ్గదీప్తేః॥ ౮౨

ప॥వి॥ మధ్యం । తనూకృత్య । యది । ఇదమీయం । వేధాః । న । దధ్యాత్ । కమనీయమ్ । అంశం । కేన । స్తనౌ । సమ్ప్రతి । యౌవనే । అస్యాః । సృజేత్ । అనన్య ప్రతిమాఙ్గ దీప్తేః.

టీక॥ వేధాః = బ్రహ్మ, ఇదమీయం = ఈ దమయన్తికి సంబంధించిన, మధ్యం = కౌనును, తనూకృత్య = సన్నముఁ గావించి, కమనీయం =

రమ్యమైన, అంశమ్ = ఎత్తఁబడిన భాగమును, న దధ్యాత్ యది = ఒక చోట స్థాపింపకున్నచో, సమ్ప్రతి = ఇప్పుడు, యౌవనే = యౌవనమందు, అనన్య ప్రతిమాఙ్గ దీప్తేః; అనన్య ప్రతిమా = మఱియొక దానికి సాటిలేని, అఙ్గ = శరీరముయొక్క, దీప్తేః = కాన్తిగల్గిన, అస్యాః = ఈ దమయన్తియొక్క, స్తనౌ = కుచములను, కేన = ఏ వస్తువుచే, సృజేత్ = సృజించును.

వి॥ ఈమెయొక్క స్తనములను నడుము చెక్కి తీసికొనిన రమ్యవస్తువుతో సృజింపకపోయినను, సృజించి నట్లు వర్ణించుటవలన నుత్ప్రేక్ష.

సమాసములు :

తనూకృత్య : అతనుం తనుం కృత్వా = తనూకృత్య.

ఇదమీయం : అస్యాః అయం = ఇదమీయః. తమ్ = ఇదమీయమ్.

అనన్య ప్రతిమాఙ్గ దీప్తేః : అన్యః ప్రతిమా యస్యాస్సా = అన్య ప్రతిమా. అన్యప్రతిమా న భవతీతి = అనన్య ప్రతిమా. అఙ్గస్య దీప్తిః = అఙ్గ దీప్తిః. అనన్య ప్రతిమా అఙ్గ దీప్తిః యస్యాస్సా = అనన్య ప్రతిమాఙ్గ దీప్తిః. తస్యాః = అనన్య ప్రతిమాఙ్గ దీప్తేః.

భావము :

బ్రహ్మ దమయన్తి నడుము చెక్కి మిక్కిలి సన్నము గావించి, యా చెక్కడములో లభించిన రమ్యమైన వస్తువు నొకచోట స్థాపించి యుంచెను. ఇప్పుడు యౌవనము రాఁగానే, యా వస్తువుతో సాటిలేని దేహలావణ్యము గల దమయన్తికి స్తనముల నేర్పఱచెను. లేనిచో నింతటి సౌన్దర్య సమ్పద గల యామె శరీరమునకు తగిన స్తనముల నెట్లు నిర్మింపఁగలఁడు. అనగా నామె యొక్క కౌను సన్ననిదియు స్తనములు రమ్యము లనియు భావము. ॥౮౨॥

శ్లో॥ గౌరీవ పత్యా సుభగా కదాచిత్
కర్త్రీయమప్యర్ధతనూస్వమస్యామ్।
ఇతీవ మధ్యే నిదధే విధాతా
రోమావళీమేచకసూత్రమస్యాః॥ ౮౩

ప॥వి॥ గౌరీ । ఇవ । పత్యా । సుభగా । కదా । చిత్ । కర్త్రీ । ఇయమ్ । అపి । అర్ధతనూసమస్యామ్ । ఇతి । ఇవ । మధ్యే । నిదధే । విధాతా । రోమావళీమేచకసూత్రమ్ । అస్యాం.

టీక॥ సుభగా = భర్తకు ప్రియురాలైన, ఇయమ్ = ఈ దమయన్తి, కదాచిత్ = ఒకప్పుడు, గౌరీవ = పార్వతివలె, పత్యా = భర్తతోఁడ, అర్ధతనూసమస్యామ్ = సగపుమేనునుకలుపుకొనుటను, కర్త్రీ = చేయఁబోవును, ఇతి = ఇట్లు, (మత్వాతలంచి) విధాతా = బ్రహ్మ, అస్యాః = ఈమె యొక్క, మధ్యే = మధ్యభాగమునందు, రోమావళీమేచకసూత్రమ్; రోమావళీ = నూగారనెడి, మేచకసూత్రం = నల్లనిదారమును, నిదధే ఇవ = ఉంచెనోయనునట్లుండెను.

వి. శరీరమున సగపాలునకు నవధిని అనగా ఎల్లను నేర్పఱచుటకు నీల సూత్రముగా రోమాంచము నుఁచకపోయినను నుంచినట్లు చెప్పుటవలన నుత్ప్రేక్ష.

సమాసములు :

అర్ధతనూసమస్యామ్ : అర్ధంతన్వాః = అర్ధతనూః. అర్ధతన్వాః సమస్యా = అర్ధతనూ సమస్యా. తామ్ = అర్ధతనూసమస్యామ్.

రోమావళీమేచకసూత్రమ్ : రోమ్ణామావళీ = రోమావళీ. మేచకం చ తత్ సూత్రం చ = మేచకసూత్రమ్. రోమావల్యేవ మేచకసూత్రమ్ = రోమావళీమేచకసూత్రమ్. తత్ = రోమావళీమేచకసూత్రమ్.

భావము :

దమయన్తి తన యపూర్వసౌన్దర్యాది గరిమచే, భర్తకు ప్రియురాలై యుండును కాన నొకప్పుడు పార్వతి వలె భర్తతో శరీరమున సగముపాలునుఁ బూర్తి చేయఁగల దని భావించి బ్రహ్మ యామె శరీరమందు నూగారనెడి నల్లని దారముతో శరీరమునందలి యర్ధభాగమున నెల్లనేర్పఱచెనా యని తోచుచున్నది. ॥౮౩॥

శ్లో॥ రోమావలీరజ్జురురోజకుమ్భౌ
గమ్భీరమాసాద్య చ నాభికూపమ్।

మద్దృష్టితృష్ణావిరమేద్యది స్యా
న్నైషాం బతైషా సిచయేన గుప్తిః॥ ౭౪

ప॥వి॥ రోమావళీరజ్జుమ్ । ఉరోజకుమ్భౌ । గమ్భీరమ్ । ఆసాద్య । చ । నాభికూపమ్ । మద్దృష్టితృష్ణా । విరమేత్ । యది । స్యాత్ । న । ఏషాం । బత । ఏషా । సిచయేన । గుప్తిః ।

టీక॥ మద్దృష్టితృష్ణా; మత్ = నాయొక్క, దృష్టి = నేత్రములయొక్క, తృష్ణా = దాహము, రోమావలీరజ్జుం; రోమావలీ = నూగారనెడి, రజ్జుం = త్రాడును, ఉరోజకుమ్భౌ; ఉరోజ = స్తనములనెడి, కుమ్భౌ = కడవలను, గమ్భీరం = లోతైన, నాభికూపమ్; నాభి = పొక్కిలియనెడి, కూపం = బావిని, ఆసాద్య = పొంది, ఏషాం = ఈసాధనములకు, ఏషా = ఈ, సిచయేన = వస్త్రముతో, గుప్తిః = ఆచ్ఛాదనము, నస్యా ద్యది = లేనిచో, తదా = అప్పుడు, విరమేత్ = శమించును. బత = కష్టము.

వి॥ రోమావళిని త్రాడుగను, స్తనములను కుమ్భములుగను, నాభిని కూపముగను, రూపించుటవలన రూపకాలఙ్కారము.

సమాసములు :

రోమావలీరజ్జుమ్ : రోమ్ణామావలీ = రోమావలీ. రోమావల్యేవ రజ్జుః = రోమావలీరజ్జుః. తామ్ = రోమావలీరజ్జుమ్.

నాభికూపమ్ : నాభిరేవ కూపః = నాభికూపః. తమ్ = నాభికూపమ్.

మద్దృష్టితృష్ణా : మమ దృష్టిః = మద్దృష్టిః. మద్దృష్టేః తృష్ణా = మద్దృష్టితృష్ణా.

భావము :

ఆమెయొక్క నూగారును త్రాడుగను, ఆమెయొక్క స్తనములను కడవలుగను, ఆమెయొక్క పొక్కిలిని బావిగనుజేసి యీ నూగారువున్నగు వానికి, వస్త్రముచే నాచ్ఛాదనము లేక యున్నచో నా కన్నుల దాహము తీరును. కాని యిది యసాధ్యము కాన కష్టము. ॥౭౩॥

శ్లో॥ ఉన్మూలితాలానబిలాభనాభి
శ్ఛిన్నస్ఖలచ్ఛృంఖలరోమదామా।
మత్తస్య సేయం మదనద్విపస్య
ప్రస్వాపవప్రోచ్చకుచాఽస్తు వాస్తు॥ ౨౫

ప॥వి॥ ఉన్మూలితాలానబిలాభనాభిః । భిన్నస్ఖలచ్ఛృంఖలరోమదామా । మత్తస్య । సా । ఇయం । మదనద్విపస్య । ప్రస్వాపవప్రోచ్చకుచా । అస్తు । వాస్తు.

టీక ఉన్మూలితాలానబిలాభనాభిః; ఉన్మూలిత = పెకలింపఁబడిన, ఆలాన = ఏనుగనుకట్టెడు స్తమ్భముయొక్క, బిల = రన్ధ్రముతో, ఆభ = సమానమైన, నాభిః = పొక్కిలికల్గిన, భిన్నస్ఖలచ్ఛృఙ్ఖలరోమదామా; భిన్న = తెగినదియు, స్ఖలత్ = జారిపోయినదియునగు, శృఙ్ఖల = గొలుసువంటి, రోమదామ = నూగారుగల్గిన, ప్రస్వాపవప్రోచ్చకుచా; ప్రస్వాప = గజమునిద్రించుట కర్హమైన, వప్ర = మట్టిదిబ్బవంటి ఉచ్చకుచా = ఎత్తైన స్తనములుగల యీదమయన్తి, మదనద్విపస్య = మన్మథుఁడనెడి గజమునకు, వాస్తు = వసతిస్థానముగా, అస్తు = అగుఁగాక.

వి॥ ఆలానబిలమును నాభితో పోల్చుటవలన నుపమ. గొలుసును నూగారుతో రూపించుటవలన రూపకము. మన్మథుని ద్విపముతో రూపించుటవలనను రూపకము. వప్రమును (మట్టిదిబ్బలను) స్తనములతో పోల్చుటవలన ఉపమ. కావున నుపమారూపకముల సంసృష్టి.

సమాసములు :

ఉన్మూలితాలానబిలాభనాభిః : ఉన్మూలితం చ తత్ ఆలానం చ = ఉన్మూలితాలాన.. ఉన్మూలితాలానస్య బిలం = ఉన్మూలితాలానబిలం. ఉన్మూలితాలానబిలస్య ఆభేవ ఆభా యస్యాస్సా = ఉన్మూలితాలానబిలాభా. ఉన్మూలితాలానబిలాభానాభిః యస్యాః సా = ఉన్మూలితాలాన బిలాభనాభిః.

ఛిన్నస్ఖలచ్ఛృఙ్ఖలరోమదామా : ఛిన్నం చ తత్ స్ఖలచ్ఛ = ఛిన్నస్ఖలత్. ఛిన్నస్ఖలచ్ఛ తత్ శృఙ్ఖలం చ = ఛిన్నస్ఖలచ్ఛృఙ్ఖలం. ఛిన్నస్ఖలచ్ఛృఙ్ఖలమివరోమదామ యస్యాస్సా = ఛిన్నస్ఖలచ్ఛృఙ్ఖలరోమదామా.

మదనద్విపస్య : ద్వాభ్యాం పిబతీతి = ద్విపః. మదన ఏవ ద్విపః = మదనద్విపః. తస్య = మదనద్విపస్య.

ప్రస్వాపవప్రోచ్చకుచా : ప్రస్వాపస్య వప్రౌ = ప్రస్వాపవప్రౌ. ఉచ్చౌ చ తౌ కుచౌ చ = ఉచ్చకుచౌ. ప్రస్వాపవప్రావివ ఉచ్చకుచౌయస్యాస్సా = ప్రస్వాపవప్రోచ్చకుచా.

భావము :

ఆ దమయన్తి పొక్కిలి, ఏనుగ తన కట్టుగుంజను పెకలించినచో నేర్పడు గుంత వలె నున్నది. ఆమెయొక్క నూగారు, ఆ ఏనుగును కట్టెడు, తెగి జారిపోయిన గొలుసు వలె నున్నది. ఆమెయొక్క యున్నత స్తనములు, ఏనుగ విశ్రాన్తిని నిద్రనుఁ బొందెడు మట్టిదిబ్బల వలె నున్నవి. కాన నిట్టిలక్ష ములతోఁ గూడిన యా దమయన్తి మన్మథుఁ డను నేనుగునకు వసతిస్థాన మగుఁ గాక ॥౮౩॥

శ్లో॥ రోమావలిభ్రూకుసుమైః స్వమౌర్వీ
చాపేషుభిర్మధ్యలలాటమూర్ధ్ని।
వ్యస్తైరపి స్థాస్నుభిరేతదీయై
ర్జైత్రః స చిత్రం రతిజానివీరః॥ ౮౪

ప॥వి॥ రోమావలిభ్రూకుసుమైః । స్వమౌర్వీచాపేషుభిః । మధ్యలలాటమూర్ధ్ని । వ్యస్తైః । అపి । స్థాస్నుభిః । ఏతదీయైః । జైత్రః । సః । చిత్రం । రవిజానివీరః.

టీక॥ రతిజానివీరః; రతిజాని = రతినిభార్యగఁగల్గిన, వీరః = వీరుఁడైన మన్మఁథుడు, మధ్యలలాటమూర్ధ్ని; మధ్య = మధ్యభాగమునందును, లలాట = నొసటియందును, మూర్ధ్ని = తలయందును, వ్యస్తైరపి = విడిగా నున్నటువంటివైనను, స్థాస్నుభిః = స్థిరములైన, ఏతదీయైః = ఈదమయన్తికిసంబంధించిన, రోమావలిభ్రూకుసుమైః; రోమావలి = నూగారు, భ్రూ = కనుబొమ్మలు, కుసుమైః = పుష్పములుఅను, స్వమౌర్వీచాపే

షుభిః; స్వ=తనవియైన, మౌర్వీ=అల్లెత్రాడును, చాప=ధనుస్సును, ఇషు = బాణములుననువానిచే, జైత్రః = జయశీలు(డై యున్నాడు. చిత్రం=ఆశ్చర్యము.

వి॥ మన్మథునికి సాధనము లైన అల్లెత్రాడు ధనుస్సు బాణములు దమయన్తి యొక్క నూగారు కనుబొమ్మలు తలలోని పూలు అనువానితో రూపింప(బడినవై భిన్నస్థానములయందు నెలకొనినను జయసాధనము లైనవి కాన విషమాలఙ్కారము. ఇది పై రూపకముతో ననుప్రాణితము.

సమాసములు :

రోమావలిభ్రూకుసుమైః : రోమ్ణామావలిః=రోమావలిః. రోమావలిశ్చ భ్రువౌ చ కుసుమాని చ = రోమావలిభ్రూకుసుమాని. తైః=రోమావలిభ్రూకుసుమైః.

స్వమౌర్వీచాపేషుభిః : మౌర్వీ చ చాపశ్చ ఇషవశ్చ= మౌర్వీచాపేషవః.స్వస్యమౌర్వీచాపేషవః=స్వమౌర్వీచాపేషవః.తైః=స్వమౌర్వీచాపేషుభిః.

మధ్యలలాటమూర్ధ్ని: మధ్యశ్చ లలాటం చ మూర్ధా చ=మధ్యలలాటమూర్ధ. తస్మిన్=మధ్యలలాటమూర్ధ్ని.

ఏతదీయైః : ఏతస్యా ఇమాని=ఏతదీయాని. తైః=ఏతదీయైః.

జైత్రః : జేతైవ=జైత్రః

రతిజానివీరః : రతిః జాయా యస్యసః =రతిజానిః. రతిజానిశ్చాసౌ వీరశ్చ=రతిజానివీరః.

భావము :

మన్మథు(డను వీరు(డు దమయన్తియొక్క నడుమునందును, నొసటి యందు విడివిడిగా నిలచెడు నూగారు, కనుబొమ్మలు, పుష్పములను,తన యల్లెత్రాడు,ధనుస్సు బాణము లనువానితో జయము సాధించుచున్నాడు. అల్లెత్రాడు, ధనుస్సు బాణము లను సాధనము లొక్కచోట నున్నప్పుడే జయము(బొందుట దుష్కరమై యుండగా నిచ్చట మన్మథుడు తన యల్లెత్రాటిని, దమయన్తి

యొక్క శరీరమధ్యమునందును, ధనుస్సును లలాటమందును, బాణములను, తలయందు నుంచియు అనగా భిన్నభిన్న స్థానములయం దుంచియు, జయమును సాధించుచున్నాడు. ఇది యాశ్చర్యకరము. అనగా;దమయన్తినూగారు అల్లెత్రాటి వలెను, ఆమెయొక్క కనుబొమ్మలు ధనుస్సువలెను, ఆమె తలయందలి పూలు మన్మథ బాణములవలెను కడు మనోజ్ఞములై కామోద్రేకహేతువు లని సారము ॥౮౫॥

శ్లో॥ అస్యాః ఖలు గ్రన్థినిబద్ధకేశ
మల్లీకదమ్బ ప్రతిబిమ్బవేశాత్।
స్మరప్రశస్తీరజతాక్షరేయం
పృష్ఠస్థలీహాటకపట్టికాయామ్॥ ౮౬

ప॥వి॥ అస్యాః । ఖలు । గ్రన్థినిబద్ధకేశమల్లీకదమ్బప్రతిబిమ్బవేశాత్ । స్మరప్రశస్తిః । రజతాక్షరా । ఇయం । పృష్ఠస్థలీహాటకపట్టికాయామ్.

టీక॥ **అస్యాః** = ఈ దమయన్తియొక్క, **పృష్ఠ**స్థలీహాటకపట్టికాయాం;పృష్ఠస్థలీ = శరీరముయొక్క వెనుకటిభాగము అనగా వీపు అనెడి,హాటకపట్టికాయాం = పసిడిపలకయందు, గ్రన్థినిబద్ధకేశమల్లీకదమ్బప్రతిబిమ్బవేశాత్ ;గ్రన్థి = ముడితో, నిబద్ధ = కట్టఁబడిన, కేశ = వెంట్రుకలయందలి, మల్లీ = మల్లెపూవులయొక్క, కదమ్బ = సమూహముయొక్క, ప్రతిబిమ్బ = ప్రతిబిమ్బముయొక్క,వేశాత్ = ప్రవేశమువలన,ఇయం = ఈకనబడునది,రజతాక్షరా = వెండియక్షరములుగల,స్మరప్రశస్తిః = మన్మథునివర్ణనగదా.

వి॥ స్వచ్ఛముగా నుండుటవలన వీపునందు ప్రతిఫలించినకురులయందలి మాల్లెపూలు, పసిడిపలకపై వ్రాయబడిన మన్మథ ప్రశస్తియా యని భావింపఁబడుటవలన నుత్ప్రేక్ష.

సమాసములు :

గ్రన్థినిబద్ధకేశమల్లీకదమ్బప్రతిబిమ్బవేశాత్ : గ్రన్థినా నిబద్ధాః = గ్రన్థినిబద్ధాః. గ్రన్థినిబద్ధాశ్చ తే కేశాశ్చ = గ్రన్థినిబద్ధకేశాః. మల్లీనాం కదమ్బః = మల్లీకదమ్బం. గ్రన్థినిబద్ధకేశేషు మల్లీకదమ్బం = గ్రన్థినిబద్ధకేశమల్లీక

దమ్బం. గ్రన్థినిబద్ధకేశమల్లీకదమ్బస్య ప్రతిబిమ్బః = గ్రన్థినిబద్ధకేశ మల్లీక దమ్బ ప్రతిబిమ్బః. గ్రన్థినిబద్ధకేశమల్లీకదమ్బ ప్రతిబిమ్బస్య వేశః = గ్రన్థిని బద్ధకేశమల్లీకదమ్బ ప్రతిబిమ్బవేశః. తస్మాత్ = గ్రన్థినిబద్ధకేశ మల్లీకదమ్బ ప్రతిబిమ్బవేశాత్‌।

స్మరప్రశస్తిః : స్మరస్య ప్రశస్తిః=స్మరప్రశస్తిః.

రజతాక్షరా: రజతమయాని అక్షరాణి యస్యాంసా=రజతాక్షరా.

పృష్ఠస్థలీహాటకపట్టికాయామ్ : పృష్ఠమేవ స్థలీ = పృష్ఠస్థలీ. హాటక మయీ చ సా పట్టికా చ=హాటకపట్టికా. పృష్ఠస్థల్యేవ హాటకపట్టికా=పృష్ఠ స్థలీహాటకపట్టికా. తస్యాం=పృష్ఠస్థలీహాటకపట్టికాయామ్.

భావము :

దమయన్తి కురులు మల్లెపూలకదమ్బముతో నలంకరింపబడియున్నవి. ఆమెయొక్క వీవు పసిడి పలకవలె మెఱయుచున్నది. దానియందు నామె యొక్క కురుల మల్లెపూవులు ప్రతిబింబించినవి. అది బంగారుపలకపై వెండి యక్షరములతో వ్రాయంబడిన మన్మథప్రశస్తియా యని భావింపఁబడినది. ఆమె వీవు బంగారుచాయతో నిర్మలమై యున్న దనియు, నామె కురులు మల్లెపూలతో నలంకరింపఁబడి కడు రమ్యమై మన్మథోద్రేకమునుఁ గల్గించు చున్న దనియు భావము॥౭౭॥

శ్లో॥ చక్రేణ విశ్వం యది మత్స్యకేతుః
పితుర్జితం వీక్ష్య సుదర్శనేన।
జగజ్జిగీషత్యమునా నితమ్బ
ద్వయేన కిం దుర్లభదర్శనేన॥ ౭౮

వ॥వి॥ చక్రేణ । విశ్వం । యది । మత్స్యకేతుః । పితుః । జితమ్ । వీక్ష్య । సుదర్శనేన । జగత్ । జిగీషతి । అమునా । నితమ్బద్వయేన । కిం । దుర్లభదర్శనేన ।

టీక॥ మత్స్యకేతుః=మత్స్యమునుధ్వజమందుఁగల్గిన మన్మథుఁడు, సుదర్శ నేన=సుదర్శనమను (సులభదర్శనముగల్గిన), పితుః=తండ్రియైన

విష్ణువుయొక్క, చక్రేణ=చక్రముచే, విశ్వం=ప్రపఞ్చమును, జితం=జయింపఁబడినదానినిగా, వీక్ష్యయది=చూచిగదా, అమునా=ఈ, దుర్లభదర్శనేన; దుర్లభ=లభింపని, దర్శనేన = దర్శనముగల్గిన, నితమ్బద్వయేన=పిఱుదులజంటయను, చక్రేణ=చక్రముచే, జగత్=ప్రపంచము, జిగీషతికిం=జయింపఁగోరుచున్నాదాయేమి?

వి॥ దమయన్తి పిఱుదల జంట యను చక్రముచే ప్రపంచమును జయింపఁ గోరక పోయినను, జయింపఁగోరినట్లు చెప్పుటవలన నుత్ప్రేక్ష.

సమాసములు :

మత్స్యకేతుః : మత్స్యః కేతౌ యస్య సః=మత్స్యకేతుః.

సుదర్శనేన : సులభం దర్శనం యస్య తత్=సుదర్శనం. తేన=సుదర్శనేన.

నితమ్బద్వయేన : నితమ్బయోః ద్వయమ్=నితమ్బద్వయమ్. తేన=నితమ్బద్వయేన.

దుర్లభదర్శనేన : దుఃఖేన లబ్ధుం శక్యం = దుర్లభం. దుర్లభం దర్శనం యస్య తత్=దుర్లభదర్శనం. తేన=దుర్లభదర్శనేన.

భావము :

మన్మథుడు తనతండ్రి సుదర్శన మను పేరు గలదియు (చక్కఁగాఁ గానవచ్చు నదియు) నగు చక్రముచే ప్రపంచమును జయించిన విషయమునుఁ జూచి దర్శింప సాధ్యముకాని దమయన్తియొక్క నితమ్బముల (పిఱుదల) జంటయను చక్రముచే ప్రపంచమును జయింపఁ కోరుచున్నాడా యేమి? తండ్రి చక్కఁగాఁ గానవచ్చెడి తన సుదర్శనముచేఁ బ్రపంచమును జయింపగా. కుమారుఁడు చక్కఁగాఁ గాన రాని నితంబము లను రెండు చక్రములచే ప్రపంచమును జయింపఁగోరుచున్నా డని భావము ॥౮౮॥

శ్లో॥ రోమాదళీదణ్డ నితమ్బచక్రే
గుణఞ్చ లావణ్యజలఞ్చ బాలా।

తారుణ్యమూర్తేః కుచకుమ్భకర్తుః
బిభర్తి శఙ్కే సహకారిచక్రమ్॥ ౮౬

ప॥వి॥ రోమావలీదణ్డనితమ్బచక్రే । గుణం । చ । లావణ్యజలం । చ । బాలా । తారుణ్యమూర్తేః । కుచకుమ్భకర్తుః । బిభర్తి । శఙ్కే । సహకారి చక్రమ్ ।

టీక॥ బాలా = దమయన్తి, తారుణ్యమూర్తేః, యౌవనమేశరీరముగాగల్గిన, యౌవనమను, కుచకుమ్భకర్తుః; కుచకుమ్భ = స్తనములనెడి కుంభములను, కర్తుః = చేయునట్టి కుమ్మరికి, రోమావలీ దణ్డ నితమ్బ చక్రే; రోమావలీ = నూగారనెజి, దణ్డ = దండము, నితమ్బ = పిరుదులనెడి, చక్రే = చక్రములు, గుణఞ్చ = సౌన్దర్యాదిగుణమను త్రాడును, లావణ్యజలఞ్చ = లావణ్యమనునీరును అను, సహకారిచక్రమ్ = సహకారిసమూహములు, బిభర్తిఖలు = ధరించుచున్నదిగదా (అని) శఙ్కే = భావింతును.

వి॥ ఇచ్చట రోమావళిని, దండముగను, నితమ్బమును చక్రముగను గుణమును దారముగను, లావణ్యమును జలముగను తారుణ్యమును శరీరముగను రూపించుటవలన రూపకము. ఈ రూపకముచే పై రోమావళ్యాదిసహకారిచక్రమును ధరించుచున్నదా యని భావించుటవలన నుత్ప్రేక్ష యుత్థాపితము.

సమాసములు :

రోమావలీదణ్డనితమ్బచక్రే : రోమ్ణామావలీ = రోమావలీ. రోమావల్యేవ దణ్డః = రోమావలీదణ్డః. నితమ్బ ఏవ చక్రం = నితమ్బచక్రం. రోమావలీ దణ్డశ్చ నితమ్బచక్రం చ = రోమావలీదణ్డనితమ్బచక్రే. తే = రోమావలీదణ్డనితమ్బచక్రే.

లావణ్యజలమ్ : లావణ్యమేవ జలమ్ = లావణ్యజలమ్. తత్ = లావణ్యజలమ్.

తారుణ్యమూర్తి : తారుణ్యమేవ మూర్తిః యస్య సః = తారుణ్యమూర్తిః. తస్య = తారుణ్యమూర్తేః.

కుచకుమ్భకర్తుః : కుచావేవ కుమ్భౌ = కుచకుమ్భౌ. కుచకుమ్భయోః కర్తా = కుచకుమ్భకర్తా. తస్య = కుచకుమ్భకర్తుః.

సహకారిచక్రమ్ : సహకుర్వన్తీతి = సహకారిణః. సహకారిణాం చక్రమ్=సహకారిచక్రమ్. తత్=సహకారిచక్రమ్.

భావము :

ఈ దమయన్తి యౌవన మను స్వరూపము గల్గినట్టి, కుచకుంభములను నిర్మించునట్టి కుమ్మరికి తన నూగారనెడి దణ్డమును, తననితమ్బ మను చక్రమును తన సౌన్దర్యాదిగుణములను త్రాటిని, లావణ్యమను జలమును సహకారి కారణములుగా వహించి యుండెను. ఘటమును నిర్మించుటకు కుమ్మరికి దణ్డము, చక్రము, దారము, నీరు మున్నగునవి సహకారికారణములు. ఇచ్చట దమయన్తియొక్క కుచకుమ్భమును నిర్మించుట కామెయొక్క నూగారు మున్నగునవి సహకారికారణము లైనవి. అట్టి సహకారికారణముల నామె తన యందు వహించి యుండిన దని భావము ॥౬౯॥

శ్లో॥ అఙ్గేన కేనా ఽపి విజేతుమస్యా
గవేష్యతే కిం చలపత్రపత్రమ్।
నో చేద్విశేషాదితరచ్ఛదేభ్య
స్తస్యాస్తు కమ్పస్తు కుతో భయేన॥ ౭౦

ప॥వి॥ అఙ్గేన । కేన । అపి । విజేతుమ్ । అస్యాః । గవేష్యతే । కిం । చలపత్రపత్రమ్ । నో । చేత్ । విశేషాత్ । ఇతరచ్ఛదేభ్యః । తస్య । అస్తు । కమ్పః । తు । కుతః । భయేన.

టీక॥ అస్యాః = ఈదమయన్తియొక్క, కేనాఽపి = చెప్పఁదగనటువంటి, అఙ్గేన=అవయవముచే,ననగామన్మథమన్దిరముచే,చలపత్రపత్రమ్; చలపత్ర=రావిచెట్టుయొక్క,పత్రం=ఆకు, విజేతుం=జయించుటకు, గవేష్యతేకిం=వెదుకఁబడుచున్నదాయేమి? నోచేత్ =అట్లుగానిచో, తస్య=ఆరావియాకునకు, కుతః=దేనినుండి, భయేన=భయముచే, ఇతరచ్ఛదేభ్యః=ఇతరవృక్షములయొక్క యాకులకంటె, విశేషాత్=అధికముగా, కమ్పస్తు=కమ్పమో, అఁగాచలనమో, అస్తు=ఉండును.

ప్రశ్న॥ ఈమెయొక్క మదనమన్దిరము రావియాకును జయింప నన్వేషింపక పోయినను,అన్వేషించినట్లు చెప్పుటచే నుత్ప్రేక్ష.

సమాసములు :

చలపత్రపత్రమ్ : చలపత్రస్య పత్రమ్=చలపత్ర పత్రమ్.

ఇతరచ్ఛదేభ్యః : ఇతరే చ తే ఛదాశ్చ=ఇతరచ్ఛదాః. తేభ్యః=ఇతరచ్ఛదేభ్యః

భావము :

రావిచెట్టునకు చలపత్రమని పేరు. సాగారణముగా నితరవృక్షములయాకులకంటెను దానియందు నాకులెక్కువగాఁ జలించుచుండును. సహజముగా దానికీ పేరువచ్చినది కాని యిట మఱియొక విధముగా నా పేరును కవి సమర్థించుచున్నాడు. ఎట్లనగా—దమయన్తియొక్క మదనమందిరము, ఆ రావియాకును జయించుటకై యత్నించుటవలన, నది భయపడి కమ్పముచే, గదలుచున్నది. కానిచో, ఇతర వృక్షములకు ఆకులు కదలకున్నను, దీని కేల కదలుచున్నవి? కావున నామెయొక్క మదనమందిరము తన్ను జయింపఁకలదను భయముతో డనే రావియాకు కదలుచున్న దనియు నందువలననే రావిచెట్టునకు చలపత్ర మను పేరు వచ్చిన దనియు భావము. రావియాకుతో సమాన మగు మదమనందిరము గల యాడుది సుభగయని చెప్పఁబడును. అట్టి "వనితవుణ్యములచేతనే లభించునని" సాముద్రికశాస్త్రము. అనగా నామెయొక్క వరాఙ్గము రావియాకును బోలియున్న దని సారాంశము ॥౯౦॥

శ్లో॥ భ్రూశ్చిత్రలేఖా చ తిలోత్తమాఽస్యా
నాసా చ రమ్భా చ యదూరుసృష్టిః।
దృష్ట్వా తతః పూరయతీయమేకాఽ
నేకాప్సరః ప్రేక్షణకౌతుకాని॥ ౯౧

ప॥వి॥ భ్రూః । చిత్రలేఖా । చ । తిలోత్తమా । అస్యాః । నాసా । చ । రమ్భా । చ । యదూరుసృష్టిః । దృష్ట్వా । తతః । పూరయతి । ఇయమ్ । ఏకా । అనేకాప్సరఃప్రేక్షణకౌతుకాని.

టీక॥ యత్=ఎందువలన, అస్యాః =ఈమెయొక్క, భ్రూః = కనుబొమ్మ, చిత్రలేఖా = విచిత్రమైన విన్యాసముగలది (చిత్రరేఖయనునప్సరస).

నాసా=నాసిక, తిలో త్తమా; తిల=తిలపుష్పముకంటెను, ఉత్తమా= శ్రేష్ఠమైనది. (తిలోత్తమయనునప్సరస), ఊరుసృష్టిః = తొడలనిర్మాణము, రమ్భా=అరటిచెట్టు (రమ్భయనునప్సరస) తతః=అందువలన ఇయం=ఈమె, ఏకా=ఒక్కతెయే, దృష్టాసతీ=చూడఁబడినదై, అనేకాప్సరః ప్రేక్షణకౌతుకాని; అనేక=పెక్కండ్రైన, అప్సరః=అచ్చరలను, ప్రేక్షణ=చూచుటకైన, కౌతుకాని=కుతూహలములను, పూరయతి=నింపుచున్నది.

వి॥ ఇచ్చట నొక దమయన్తిని పెక్కండ్రు అచ్చరలుగా చెప్పుట విరుద్ధము కాన విరోధాభాసము. అది చిత్రరేఖాదిశ్లేషచే నుత్థాపికము. కాన విరోధాభాసశ్లేషలకు సఙ్కరము.

సమాసములు :

చిత్రరేఖా : చిత్రా రేఖా యస్యాస్సా=చిత్రరేఖా.

తిలోత్తమా : తిలాత్ ఉత్తమా=తిలోత్తమా.

ఊరుసృష్టిః : ఊర్వోః సృష్టిః=ఊరుసృష్టిః.

అనేకాప్సరః ప్రేక్షణకౌతుకాని : అనేకాశ్చ తాః అప్సరసశ్చ=అనేకాప్సరసః. అనేకాప్సరసాం ప్రేక్షణం=అనేకాప్సరః ప్రేక్షణమ్. అనేకాప్సరః ప్రేక్షణే కౌతుకాని=అనేకాప్సరః ప్రేక్షణకౌతుకాని.

భావము :

ఒక్కతె యగు నాదమయన్తిని చూచినచో పెక్కండ్రగు నచ్చరలనుఁ జూచుటవలని యానందముఁబడయవచ్చును. ఎట్లనగా ఆ దమయన్తి కనుబొమ్మ (చిత్రవిన్యాసముగలదై) చిత్రరేఖ యైనది. ఆమె నాసిక తిల (పుష్పముకంటెను శ్రేష్ఠమై) తిలోత్తమ యైనది. ఆమె తొడ, రంభావృక్షములను ననగా నరటి స్తమ్భములనుఁ బోలినదై రంభయైనది. కావున నామె నొక్కతెనుఁగాంచినచో, చిత్రరేఖను, తిలోత్తమను, రమ్భనుఁ జూచుటవలని యానందముఁ గల్గు నని యాశయము. అనగా నామెయొక్క కనుబొమ్మలు విచిత్రవిన్యాసములు గలవియు, ఆమె ముక్కు నూగుపూవువలె రమ్య మైనదియు, నామె తొడ అరటి స్తంభములఁ బోలి యున్న వనియు నాశయము. ॥౯౦॥

శ్లో॥ రమ్భాఽపి కిం చిహ్నయతి ప్రకాణ్డం
న చాఽఽత్మనః స్వేన న చైతదూరూ ।
స్వస్యైవ యేనోపరి సాదధానా
పత్త్రాణి జాగర్త్య నయోర్భ్రమేణ ॥ ౯౨

ప॥వి॥ రమ్భా । అపి । కిం । చిహ్నయ తి । ప్రకాణ్డం । న । చ । ఆత్మనః । స్వేన । న । చ । ఏతదూరూ । స్వస్య । ఏవ । యేన । ఉపరి । సా । దధానా । పత్త్రాణి । జాగర్తి । అనయోః । భ్రమేణ.

టీక॥ రమ్భాపి=అరటిచెట్టుగూడ, ఆత్మనః=తనయొక్క, ప్రకాణ్డం=బోదెను, స్వేన=స్వయముగా, నచిహ్నయతికిం=గుఱుతుపెట్టుకొనుట లేదా? ఏతదూరూచ=ఈదమయన్తియొక్క తొడలను, నచిహ్నయతికిం=భేదముతెలియుటకు గుఱుతుపెట్టుకొనుచున్నదాయేమి! (కుతః = ఏల యనగా) యేన=ఏ కారణముచే, సా=ఆ యరటిచెట్టు, అనయోః=ఈ తొడలయొక్క, భ్రమేణ=భ్రమచే, స్వస్యైవ=తన బోదెకే, ఉపరి=పై భాగమున, పత్త్రాణి=ఆకులను(ఎదురు పక్షములపై వేయఁదగిన వ్రాతఁ కాగితములను), దధానా=ధరించుచు, జాగర్తి=ప్రకాశించుచున్నది.

వి : తన యందు తొడల భ్రాంతిచే, నరటిచెట్టు ఆకులనుఁ దొడగుటవలన భ్రాన్తి మదలఙ్కారము. చిహ్నమును ధరింపక పోయినను, చిహ్నమును ధరించెనా యని చెప్పుటవలన నుత్ప్రేక్ష. ఆ భ్రాన్తి మదలఙ్కారముచే నుత్ప్రేక్ష యుజ్జీవితము గాన నా రెంటికిని అఙ్గాఙ్గి భావముచే సఙ్కరము.

సమాసములు :

ఏతదూరూ : ఏతస్యాః ఊరూ=ఏతదూరూ.

భావము :

అరటిచెట్టు తన స్తంభమును తాను చిహ్నితముచేయుటలేదా? అట్లే యీ దమయన్తి తనకు సంబంధించినరెండు తొడలను చిహ్నితములు చేయుట లేదా?

ఏల యనగా తన స్తంభము,దమయన్తియొక్క రెండుతొడలు సమానములుగాను నుండుటవలన భేదము తెలియుటకై తన స్తమ్భమునకును, దమయన్తితొడలకును తప్పకగురుతులు వేయవలసినదే. అట్లుకానిచో తన స్తంభము తనదనియు,దమయన్తి తొడలు దమయన్తివనియు తెలియ శక్యముకాకున్నవి.తన స్తంభము దమయన్తి తొడయని భ్రాన్తి పడి తనపైన పత్రములను అనగా ఆకులను,పత్రములను అనగా నారోపణలతో నిండిన కాగితములను వహించుచున్నది. అనగా ప్రతిపక్షులపై వ్యాజ్యములయందు వేయవలసిన ఆరోపణపత్రములను దనపై వేసుకొనుచున్న దను నర్మధ్వనితము. అనగా తన స్తంభములను దమయన్తి తొడలుగా భ్రాంతిపడినదై దమయన్తితొడలపైవేయవలసిన ఆరోపణపత్రములను దనపైన అనగా అరటి స్తంభముపైన వేసుకొనినది. అనగా ఆకులను, అరటి స్తంభము తొడిగినది. ఆకులు తొడుగుటచే, స్తంభములు దొడలకంటె ఎత్తైనవని గ్రహింప నగునుగదా! దమయన్తి తొడలు అరటిస్తంభముల వలె రమ్యములుగా నున్నవని సారాంశము. ॥౬౨॥

శ్లో॥ విధాయ మూర్ధానమధశ్చరఞ్చే
న్ముఞ్చేత్తపోభిః స్వమసారభావమ్ ।
జాడ్యఞ్చ నాఽఞ్చేత్ కదలీ బలీయ
స్తదా యది స్యాదిదమూరుచారుః॥ ౬౩

ప॥వి॥ విధాయ । మూర్ధానమ్ । అధశ్చరం । చేత్ । ముఞ్చేత్ । తపోభిః । స్వమ్ । అసార భావమ్ । జాడ్యం । చ । న । అఞ్చేత్ । కదలీ । బలీయః । తదా । యది । స్యాత్ । ఇదమూరుచారుః.

టీక॥ కదలీ=అరటి స్తంభము, తపోభిః=తపస్సులచే, మూర్ధానం=తలను, అధశ్చరం=క్రింద సంచరించు దానినిగా, విధాయ=చేసి, స్వం=తనదైన, అసార భావం=నిస్సారత్వమును, ముఞ్చేతచేత్=విడిచిపెట్టినచో, బలీయః=అధికమైన, జాడ్యఞ్చ=శైత్యమును (జడత్వమును), నాఽఞ్చేత్=పొందదు, తదా=అప్పుడు, ఇదమూరుచారుః; ఇదమ్=ఈ దమయన్తియొక్క, ఊరు=తొడలవలె, చారుః=శోభనముగా, స్యాద్యది=తప్పక కాగలదు.

వి॥ ఇచ్చట అరటి కంబమునకు తలక్రింద లగుట లేకపోయినప్పటికిని, అట్లున్నదని, దాని సమ్బంధమునుఁ జెప్పుటవలన సంబంధాతిశయోక్తి యను నతిశయోక్త్య లఙ్కార భేదము.

సమాసములు :

అధశ్చరమ్ : అధశ్చరతీతి = అధశ్చరమ్. తత్ = అధశ్చరమ్.

అసారభావమ్ : అవిద్యమానః సారః యస్య సః = అసారః. అసారస్య భావః = అసారభావః. తం = అసారభావమ్.

ఇదమూరుచారుః : అస్యాః ఊరూ = ఇదమూరూ. ఇదమూరూ ఇవ చారుః = ఇదమూరుచారుః.

భావము :

అరటిస్తమ్భము తలక్రిందులై తపస్సులు గావించి తన సారరాహిత్యమును, వదలినచో, బలీయమైన జాడ్యమును అనగా శైత్యమును (జడత్వమును) పొందదు. అప్పుడు దమయన్తి తొడలవలె తప్పక రమ్యమై యుండును అనగా శైత్యాదిగుణములు లేనప్పుడే యరటిస్తంభములు శీతకాలమున వేడిగను ఎండకాలమున చల్లగను నుండెడు దమయన్తి తొడలకు సమానములు కాఁగల వని యాశయము ॥౬౩॥

శ్లో॥ ఊరుప్రకాణ్డద్వితయేన తస్యాః
కరః పరాజీయత వారణీయః ।
యుక్తం హ్రియా కుణ్డలనచ్ఛలేన
గోపాయతి స్వంముఖపుష్కరం సః ॥ ౬౪

ప॥వి॥ ఊరుప్రకాణ్డద్వితయేన । తస్యాః । కరః । పరాజీయత । వారణీయః । యుక్తం । హ్రియా । కుణలనచ్ఛలేన । గోపాయతి । స్వం । ముఖపుష్కరం । సః.

టీక॥ తస్యాః = ఆదమయన్తియొక్క, ఊరుప్రకాణ్డద్వితయేన; ఊరుప్రకాణ్డ = శ్రేష్ఠములైన తొడలయొక్క, ద్వితయేన = జంటచే, లేదా-

ఊరుప్రకాణ్డ = స్తమ్భముల వంటి తొడలయొక్క, ద్వితయేన = జంటచే, వారణీయః = ఏనుగకుసంబంధించిన, కరః = హస్తము, అనగా తొండము, పరాజీయత = ఓడింపఁబడినది. సః = ఆతొండము, హ్రియా = సిగ్గుచే, స్వం = తనదైన, ముఖపుష్కరం = ముఖమనెడి పద్మమును తొండముకొనను, కుణ్డలనచ్ఛలేన = వంపుగఁ జేయుట యను నెపముచే, గోపాయతి = కప్పిపుచ్చుకొనుచున్నది. యుక్తమ్ = తగినది.

వి॥ "కుణ్డలనచ్ఛలేన" యని ఛలశబ్దప్రయోగముచే నపహ్నవాలఙ్కారము. ముఖపుష్కరమును కప్పిపుచ్చకపోయినను కప్పిపుచ్చి నట్లు చెప్పుట వలన నుత్ప్రేక్ష. కాన నిచ్చట నపహ్నవముతోఁ గూడిన యుత్ప్రేక్ష.

సమాసములు :

ఊరుప్రకాణ్డద్వితయేన : ఊర్వోః ప్రకాణ్డౌ = ఊరుప్రకాణ్డౌ. ఊరుప్రకాణ్డయోః. ద్వితయం = ఊరుప్రకాణ్డద్వితయమ్. తేన = ఊరుప్రకాణ్డద్వితయేన.

వారణీయః : వారణస్య అయం = వారణీయః.

కుణ్డలనచ్ఛలేన : కుణ్డలనస్య ఛలం = కుణ్డలనచ్ఛలం. తేన = కుణ్డలనచ్ఛలేన.

ముఖపుష్కరం : ముఖమేవ పుష్కరం = ముఖపుష్కరం. తత్ = ముఖపుష్కరమ్.

భావము :

దమయన్తి యొక్క స్తమ్భముల వంటి తొడలతో, నేనుగ తొండము ఓడింపఁబడినది. కావుననే నా తొండము సిగ్గుచే తన ముఖపద్మమును తన తొండముకొనను వంచుకొనుట యను నెపముచే కప్పిపుచ్చుకొనుచున్నది. అనగా, దమయన్తి తొడలు ఏనుగ తొండములను మించి రమ్యములుగా నున్నవని యాశయము ॥౬౪॥

శ్లో॥ అస్యాం మునీనామపి మోహమూహే
భృగుర్మహాన్ యత్కుచశైలశీలీ।

నానారదాహ్లాది ముఖం శ్రితోరు
ర్వ్యాసో మహాభారతసర్గయోగ్యః ॥ ౬౫

ప॥వి॥ అస్యాం । మునీనామ్ । అపి । మోహమ్ । ఊహే । భృగుః । మహాన్ । యత్కుచశైలశీలీ । నానారదాహ్లాది । ముఖం । శ్రితోరుః । వ్యాసః । మహాభారతసర్గయోగ్యః.

టీక॥ అస్యాం = ఈదమయన్తియందు, మునీనామపి = ఋషులకుఁగూడ, మోహమ్ = ఆసక్తిని, ఊహే = ఊహించుచున్నాను. (కుతః = ఏల యనగా) యత్ = ఎందువలన, మహాన్ = గొప్పదైన (గొప్పవాడైన), భృగుః = కొండచఱియయు, (భృగుమహర్షియు), యత్కుచశైలశీలీ; యత్ = ఏదమయన్తియొక్క, కుచశైల = స్తనములనెడి పర్వతములను, శీలీ = పరిచయముగావించుకొనుచున్నాడు. ముఖం = ఆ దమయన్తి యొక్క ముఖము, నానారదాహ్లాది, నానారద = నానావిధములైన దన్తములచే, ఆహ్లాది = సంతోషపఱచునది. నానారదాహ్లాది; న+అ+నారదాహ్లాది, నారదుని ఆహ్లాదపఱచునది ఏదికాదో అదికానిది, అనగా నారదుని తప్పక ఆహ్లాదపఱచునది. మహాభారత సర్గయోగ్యః, మహాభాః = గొప్పకాంతిగల్గిన, రతసర్గయోగ్యః = సురతమును సంపాదించుట కర్హమైనట్టి, వ్యాసః = విస్తారము అనగావైశాల్యము, శ్రితోరుః; శ్రిత = ఆశ్రయింపఁబడిన, ఊరుః = తొడలుకల్గినది, మహాభారత = మహాభారతమను నితిహాసమును, సర్గ = సృజించుటకు, యోగ్యః = అర్హుడైన, వ్యాసః = వ్యాసమహర్షి, శ్రితోరుః; శ్రిత = ఆశ్రయింపఁబడిన, ఊరుః = ఊరువులు గలవాఁడు లేదా ఉరుప్రదేశముగలవాఁడు అనగా నున్నత స్థానము గల్గియున్నాడు.

వి॥ శ్లేషచే దమయన్తిపై మునులకు మోహము నుత్ప్రేక్షించుట వలన నుత్ప్రేక్ష. అందువలన జితేన్ద్రియు లైన మునులకే యామెయందు మోహము గల్గినచో సామాన్యుల కెంతటి మోహముగల్గు నను వస్తువు ధ్వనించుచున్నది కాన నలఙ్కారముచే వస్తుధ్వని.

సమాసములు :

యత్కుచశైలశీలీ : యస్యాః కుచౌ = యత్కుచౌ. యత్కుచావేవ శైలౌ

=యత్కుచశైలౌ. యత్కుచశైలౌ. శీలయతీతి=యత్కుచశైలశీలీ.

నానారదాహ్లాదిః నానా చ తే రదాశ్చ=నానారదాః; నానారదైః ఆహ్లాదయతీతి=నానారదాహ్లాది. యద్వా నారదమాహ్లాదయతీతి=నారదాహ్లాది. నారదాహ్లాది న భవతీతి=అనారదాహ్లాది. అనారదాహ్లాది న భవతీతి=నానారదాహ్లాది.

మహాభారతసర్గయోగ్యః : మహతీ భాః యస్య సః=మహాభాః. రతస్య సర్గః=రతసర్గః. రతసర్గస్య యోగ్యః=రతసర్గయోగ్యః. మహాభాశ్చాసౌ రతసర్గయోగ్యశ్చ=మహాభారతసర్గయోగ్యః.

శ్రితోరుః : శ్రితౌ ఊరూ యేన సః=శ్రితోరుః.

భావము :

మునులకు సైతము దమయన్తియందు మోహము గల్గిన దని యూహింపఁబడుచున్నది. ఏల యనగా భృగువు, ఈ దమయన్తియొక్క స్తనశైలములను సేవించుచున్నాడు. ఈమె ముఖముచే నారదుఁడు సంతోష పడుచున్నాడు. వ్యాసుడుమహాభారతసర్గయోగ్యుడై అనగా గొప్పరతిసంపర్కముఁ గల్గి యీమె తొడల నాశ్రయించి యున్నాడు. పైవానికిఁబరిహారములు భృగువు అనగా కొండచఱియ. అది స్తనశైలములను సేవించుచున్న దనియు, ముఖము నానారదములతో ననగా నానావిధము లగు దన్తములతో నాహ్లాదకరమై యున్న దనియు వ్యాసుడు మహాభారతసృష్టికి యోగ్యుడై ఉన్నత స్థానము నాశ్రయించియున్నా డనియు భావము. రతిపక్షమున వ్యాసశబ్దమునకు విస్తారమని యర్థము కాన నామె తొడలను వైశాల్యము ఆశ్రయించిన దనగా విశాలమైన తొడలు కల్గి రతిసంపర్గయోగ్యురాలుగ నామె యున్న దను నంశము గ్రాహ్యము. ॥౯౨॥

శ్లో॥ క్రమోద్గతా పీవరతాధిజఙ్ఘం
వృషాధిరూఢిం విదుషీ కిమస్యాః ।
అపి భ్రమీభఙ్గిభిరావృతాఙ్గం
వాసో లతావేష్టితకప్రవీణమ్ ॥ ౯౩

ప॥వి॥ క్రమోద్గతా । పీవరతా । అధిజఙ్ఘం । వృషాధిరూఢిం । విదుషీ । కిమ్

అస్యాః । అపి । భ్రమీభఙ్గిభిః । ఆవృతాఙ్గం । వాసః । లతావేష్టితక ప్రవీణమ్.

టీక॥ అస్యాః = ఈదమయంతియొక్క, అధిజఙ్ఘమ్ = మోకాళ్లయందు, క్రమోద్గతా; క్రమ = క్రమముచే, ఉద్గతా = ఉదయించిన, పీవరతా = బలుపు, వృషాధి రూఢిం = వృషాధిరూఢమను, ఆలిఙ్గనమును, లేదా వృక్షము మొదట మూలభాగమున సూక్ష్మముగా నుండి పైభాగమునం దెట్లు స్థూల మగునో యట్టి వృద్ధిని, విదుషీకిం = తెలుసుకొనినదా యేమి. (తథా = అట్లే) భ్రమీభఙ్గిభిః = వస్త్రమునుఁ జుట్టడములోని ప్రకారముతో, ఆవృతాఙ్గం; ఆవృత = ఆవరింపఁబడిన, అఙ్గం = శరీరముగల, వాసఃఅపి = వస్త్రముగూడ, లతావేష్టితకప్రవీణమ్; లతావేష్టితక = లతావేష్టితకమను పేరు గల ఆలిఙ్గనమునందు, ప్రవీణంకిం = నేర్పుగల్గినదాయేమిః లేదా లతావేష్టితక = తీగె తనచుట్లతో ఎట్లుచెట్టును చుట్టుకొనునో, అట్లు వస్త్రము శరీరమును జుట్టుకొనుట యందు, ప్రవీణాకిం = నేర్పుగలదా యేమి.

వి॥ భర్తలేవగనే ప్రేయసి యతని కణ్ఠమునుఁ దన బాహువులచే కౌగలించి యతని యొడియందుఁ గూర్చొనినచో నది వృషారూఢ మను నాలిఙ్గనము. ఉపవిష్టుఁ డైన ప్రియుని ప్రేయసి నిద్రించుచుఁ గట్టుకొనినచో నది లతావేష్టితకమను నాలిఙ్గనము అని కామశాస్త్రప్రసిద్ధములు.

సమాసములు :

క్రమోద్గతా : క్రమేణ ఉద్గతా = క్రమోద్గతా.

పీవరతా : పీవరస్య భావః = పీవరతా.

అధిజఙ్ఘమ్ : జఙ్ఘాయామ్ = అధిజఙ్ఘమ్.

వృషాధిరూఢిం : వృషస్య అధిరూఢిః = వృషాధిరూఢిః. తామ్ = వృషాధిరూఢిమ్.

భ్రమీభఙ్గిభిః : భ్రమీణాం భఙ్గయః = భ్రమీభఙ్గయః. తాభిః = భ్రమీభఙ్గిభిః.

అవృతాఙ్గం : ఆవృతమ్ అఙ్గం యేన తత్ = అవృతాఙ్గమ్.

లతావేష్టితకప్రవీణమ్ : లతాయాః వేష్టితకం = లతావేష్టితకం. లతావేష్టితకే ప్రవీణమ్ = లతావేష్టితకప్రవీణమ్.

భావము :

దమయన్తి మోకాలుపై నడుమునుండి పైవరకు క్రమముగా బలుపు ఏర్పడియున్నది. ఈ బలుపు వృక్షాధిరూఢ మను నాలిఙ్గనముఁ దెలిసికొనినదా యని భావింపఁదగియున్నది. అట్లే యీామెయొక్క వస్త్రము పెక్కు చుట్లతో శరీరము నావరించినదై లతాలేష్టితకమను నాలిఙ్గనమునందు నేర్పరియా యని భావింపఁ దగి యున్నది. అనగా నామెయొక్క మోకాళ్లను, నామె వలువను ధరించెడి భఙ్గిమములు రమ్యములై కామోద్రేక హేతువులుగా నున్నవనిభావము.

శ్లో॥ అరున్ధతీకామపురన్ధ్రిలక్ష్మీ
జమ్భద్విషద్దారనవామ్బికానామ్ ।
చతుర్దశీయం తదిహోచితైవ
గుల్ఫద్వయాప్తా యదదృశ్యసిద్ధిః ॥ ౯౭

ప॥వి॥ అరున్ధతీ కామపురన్ధ్రి లక్ష్మీజమ్భ ద్విషద్దార నవామ్బికానాం । చతుర్దశీ । ఇయం । తత్ । ఇహ । ఉచితా । ఏవ । గుల్ఫద్వయాప్తా । యదదృశ్య సిద్ధిః.

టీక॥ ఇయం = ఈ దమయన్తి, అరున్ధతీకామపురన్ధ్రి లక్ష్మీజమ్భ ద్విషద్దార నవామ్బికానామ్; అరున్ధతీ = అరున్ధతియు, కామపురన్ధ్రీ = కామునిస్త్రీయైన రతియు, లక్ష్మీ = లక్ష్మియు, జమ్భద్విషత్ = జమ్భాసురుని శత్రువైన యింద్రునియొక్క, దార = భార్యయైన శచియు, నవామ్బికానాం = తొమ్మండుగురు తల్లులు అను పదముగ్గురికిని, చతుర్దశీ = పదునాల్గవ దియాయేమి? తత్ = అందువలననే, ఇహ = ఈమెయందు, గుల్ఫద్వయాప్తా; గుల్ఫద్వయ = రెండు చీలమండలచే, ఆప్తా = పొందఁబడిన, యదదృశ్య సిద్ధిః = అదృశ్య సిద్ధియేది గలదో, సా = అది, ఉచితైవ = తగినదిగనే యున్నది. లేదా నవామ్బికానాం = తొమ్మిది తల్లులు అను

పదముగ్గురికిని, చతుర్దశీ = పదునాల్గవదిగా, ఇయం = ఈ దమయన్తి, యత్ = ఎందువలన నున్నదో, తత్ = అందువలన, ఇహ = ఈమె యందు, అదృశ్య సిద్ధిః; అదృశ్య = కంటికి కావరాని వస్తువునకు, సిద్ధిః = ప్రాప్తి అనగా నదృశ్యత్వ మేదిగలదో (కంటికిఁ గానరాక యుండుట యని యర్థము) సా = అది, ఉచితైవ = తగినదై, గుల్ఫ ద్వయాప్తా; గుల్ఫద్వయ = రెండు చీలమండలచే, ఆప్తా = పొందఁబడినది.

సమాసములు :

అరున్ధతీ కామపురన్ధ్రి లక్ష్మీ జమ్బు ద్వీపద్వార నవామ్బికానామ్ : అరున్ధతీ చ కామపురన్ధ్రిశ్చ లక్ష్మీశ్చ జమ్బుద్వీపద్వారాశ్చ నవామ్బికాశ్చ = అరున్ధతీ కామపురన్ధ్రి లక్ష్మీ జమ్బు ద్వీపద్వార నవామ్బికాః. తాసామ్ = అరున్ధతీ కామపురన్ధ్రి లక్ష్మీ జమ్బు ద్వీపద్వార నవామ్బికానామ్.

గుల్ఫద్వయాప్తా : గుల్ఫయోః ద్వయం = గుల్ఫద్వయం. గుల్ఫద్వయేన ఆప్తా = గుల్ఫద్వయాప్తా.

యదదృశ్యసిద్ధిః : అదృశ్యస్య సిద్ధిః = అదృశ్యసిద్ధిః. యా చ సా అదృశ్యసిద్ధిశ్చ = యదదృశ్యసిద్ధిః.

భావము :

అరున్ధతియు, రతియు, లక్ష్మియు, శచియు, బ్రాహ్మి-మాహేశ్వరి-కౌమారి-వైష్ణవి-వారాహి-ఇంద్రాణి-చాముణ్డి యనఁబడు నేడ్గురును, గౌరి, సరస్వతి యను నిఱువురును మొత్తము తొమ్మండుగురు తల్లులతో నరున్ధతి మొదలు శచివరకు గల వారినిఁ గలుపుకొనగా పదముగ్గ రగుచున్నారు. వారితోఁ బదునాల్గవదిగా దమయన్తి చేరినది గాన నీమెకును నదృశ్యసిద్ధి అనగా నదృశ్యత్వము తన చీల మండె లచేఁ బొందఁబడుట యుక్తము. అరున్ధతి మున్నగువారివలె నీమె మిక్కిలి సుందరియు, పతివ్రతయునై యున్నది. కావున నామెయందు చీలమండలు లోపలికి నొదిగి యుండుట యను సాముద్రిక లక్షణము యుక్తము. మఱియు చతుర్దశి యను తిథియందు నదృశ్యీకరణ విద్య, సాధకులకు లభించుట సులభ మను నర్థము సూచితము. "చతుర్దశ్యా మదృశ్యత్వ సిద్ధిర్భవతి" యను నాగమ ప్రమాణ మిట నను సన్ధేయము. ॥౯౭॥

శ్లో॥ అస్యాః పదౌ చారుతయా మహాన్తా
వపేక్ష్య సౌక్ష్మ్యల్లవభావభాజః।
జాతా ప్రవాళస్య మహీరుహాణాం
జానీమహే పల్లవశబ్దలబ్ధిః॥ ౯౫

ప॥వి॥ అస్యాః పదౌ । చారుతయా । మహాన్తౌ । అపేక్ష । సౌక్ష్మ్యత్ । లవభావభాజః । జాతా । ప్రవాళస్య । మహీరుహాణాం । జానీమహే । పల్లవశబ్దలబ్ధిః.

టీక॥ చారుతయా = సౌన్దర్య గుణముచే, మహాన్తౌ = గొప్పవైన, అస్యాః = ఈమెయొక్క, పదౌ = పాదములను, అపేక్ష్య = అపేక్షించి అనగా అవధినిఁ గావించుకొని, సౌక్ష్మ్యత్ = అల్పముగా నుండుటవలన, లవభావభాజః; లవభావ = లవత్వమును లేశత్వమును, భాజః = పొందుచున్న, మహీరుహాణాం = వృక్షములయొక్క, ప్రవాలస్య = చిగుఱునకు, పల్లవశబ్ద లబ్ధిః; పల్లవశబ్ద = "పద్భ్యాంలవః" అను వ్యుత్పత్తి ననుసరించి, పాదములకంటెను స్వల్పమైన దను నర్థ మొసంగెడి పల్లవశబ్దముయొక్క, లబ్ధిః = ప్రాప్తి, జాతా = ఏర్పడినదిగా, జానీమహే = తెలుసుకొనుచున్నారము.

వి॥ పల్లవ శబ్దమునకు, "పద్భ్యాంలవః" యనెడి వ్యుత్పత్తి లేకపోయినను నట్టి వ్యుత్పత్తి యుత్ప్రేక్షింపఁబడినది గాన నుత్ప్రేక్ష.

సమాసములు :

చారుతయా : చార్వోః భావః = చారుతా. తయా = చారుతయా.

సౌక్ష్మ్యాత్ : సూక్ష్మస్య భావః = సౌక్ష్మ్యం. తస్మాత్ = సౌక్ష్మ్యాత్.

లవభావభాజః : లవస్య భావః = లవభావః. లవభావం భజతీతి = లవభావభాక్. తస్య = లవభావభాజః.

పల్లవశబ్దలబ్ధిః : పల్లవ ఇతి శబ్దః = పల్లవశబ్దః. పల్లవశబ్దస్య లబ్ధిః = పల్లవశబ్దలబ్ధిః.

భావము :

ఇచ్చట పల్లవశబ్దముయొక్క వ్యుత్పత్తిని కవి చమత్కారముగా నిచ్చుచున్నాడు. సౌన్దర్య గుణముచే దమయన్తి పాదములు గొప్పవి. దానికంటెను నల్పముగా నుండుటవలన, "పాదముకంటెను లవము" అను వ్యుత్పత్తి ననుసరించి, పత్+లవః=పల్లవః అని శబ్ద మేర్పడినది. అనగా దమయన్తి పాదముకంటెను చిగురు స్వల్పమైన దనియు, దమయన్తి పాదము చిగురుకంటెను రమ్యమైనదనియు భావము. పాదముయొక్క+లవము=పల్లవ మను షష్ఠీ సమాసము చెప్పినచో పల్లవము అనగా చిగురు దమయన్తి పాదము యొక్క లేశభాగ మను నర్థ మిచ్చును. ఇదియు నుచితముగనే యున్నది. ॥౯౭॥

శ్లో॥ జగద్వధూమూర్ధసు రూపదర్పాత్
యదేతయాఽధాయి పదారవిన్దమ్।
తత్సాన్ద్రిసిన్దూరపరాగరాగైః
ధ్రువం ప్రవాలప్రబలారుణం తత్॥ ౯౮

ప॥వి॥ జగద్వధూమూర్ధసు । రూపదర్పాత్ । యత్ । ఏతయా । అధాయి । పదారవిన్దమ్ । తత్ సాన్ద్రిసిన్దూరపరాగరాగైః । ధ్రువం । ప్రవాలప్రబలారుణం । తత్.

టీక॥ యత్=ఎందువలన, ఏతయా = ఈదమయన్తిచే, రూపదర్పాత్= సౌన్దర్యగర్వమువలన, (ద్వయః=రెంటిసమూహమైన) పదారవిన్దం= పద్మములవంటి రెండు పాదములు, జగద్వధూమూర్ధసు; జగద్వధూ= ప్రపఞ్చమందలిమహిళలయొక్క, మూర్ధసు=తలలయందు, అధాయి= ఉంచఁబడినదో, తత్=అందువలన, తత్సాన్ద్రిసిన్దూరపరాగరాగైః; తత్=ఆతలల యందలి, సాన్ద్రి=దట్టములైన, సిన్దూరపరాగ=సిన్దూరపుపొడులయొక్క, రాగైః=ఎఱ్ఱనికాన్తులచే, ప్రవాలప్రబలారుణం; ప్రవాల=పగడములకంటెను, ప్రబల=మిక్కిలి, అరుణం = ఎఱ్ఱనైనది. ధ్రువం=నిశ్చయము.

వి॥ దమయన్తియొక్క పాదారవిన్దము జగన్మహిళల తలపై నుంచుటవలన నెఱ్ఱఁదనముఁ బొందక పోయినను నెఱ్ఱఁదనమునుఁ బొంది నట్లు

చెప్పుటవలన నుత్ప్రేక్ష. వ్యఞ్జక మగు ధ్రువశబ్దమునుఁ బ్రయోగించుట వలన నిది వాచ్యము

సమాసములు :

జగద్వధూమూర్ధసు : జగతాం వధ్వః = జగద్వధ్వః. జగద్వధూనాం మూర్ధానః = జగద్వధూ మూర్ధానః. తేషు = జగద్వధూమూర్ధసు.

రూపదర్పాత్ : రూపస్య దర్పః = రూపదర్పః. తస్మాత్ = రూప దర్పాత్.

పదారవిన్దమ్ : పదం అరవిన్దమివ = పదారవిన్దమ్.

తత్సాన్ద్రసిన్దూరపరాగరాగైః : సిన్దూరస్య పరాగాః = సిన్దూర పరాగాః. సాన్ద్రాశ్చ తే సిన్దూర పరాగాశ్చ = సాన్ద్రసిన్దూరపరాగాః. తేషు సాన్ద్రసిన్దూరపరాగాః = తత్సాన్ద్రసిన్దూరపరాగాః. తత్సాన్ద్రసిన్దూరపరాగాణాం రాగాః = తత్సాన్ద్రసిన్దూరపరాగరాగాః. తైః = తత్సాన్ద్రసిన్దూరపరాగరాగైః.

ప్రవాలప్రబలారుణమ్ : ప్రబలం చ తత్ అరుణం చ = ప్రబలా రుణమ్. ప్రవాలాత్ ప్రవాలారుణమ్ = ప్రవాలప్రబలారుణమ్.

భావము :

దమయన్తి తన రూపగర్వముచే, తన పాదములను ప్రపఞ్చసుందరుల తలపై నుంచినది. అందువలన నా సుందరీమణుల నెత్తిపై నందుకొనిన సింధూరపు ధూళులు కాలికంటినవి. అందువలన నామెయొక్క పాదపద్మము చిగురుకంటెను మిక్కిలి యెఱ్ఱనై శోభించుచున్నది. ॥౯౯॥

శ్లో॥ రుషాఽరుణా సర్వగుణై ర్జయన్త్యా
భైమ్యాః పదం శ్రీః స్మ విధేర్వృణీతే।
ధ్రువం స తామచ్ఛలయద్యతః సా
భృశారుణై తత్పదభాక్ విభాతి॥ ౧౦౦

ప॥వి॥ రుషా । అరుణా । సర్వగుణైః । జయన్త్యాః । భైమ్యాః । పదం । శ్రీః ।

విధేః । వృణీతే । ధ్రువం । సః । తామ్ । అచ్ఛలయత్ । యతః । సా । భృశారుణా । ఏతత్పదభాక్ । విభాతి.

టీక॥ శ్రీః = లక్ష్మి, రుషా = రోషముచే అనగాపరాజయమువలని కోపముచే, అరుణాసతీ = ఎఱ్ఱదనముఁబొందినదై, సర్వగుణైః = సమస్తగుణములచే, జయన్త్యాః = తన్ను జయించుచున్న, అనగా తన్ను నతిక్రమించుచున్న, భైమ్యాః = దమయన్తియొక్క, పదం = స్థానమును, విధేః = బ్రహ్మవలన, వృణీతేస్మ = కోరుచుండినది. సః = ఆవిధి, తా = ఆ లక్ష్మిని, అచ్ఛలయత్ = వంచించెను. ధ్రువం = నిశ్చయము. యతః = ఏలయనగా, సా = ఆ లక్ష్మి, ఏతత్ పదభాక్; ఏతత్ = ఈ దమయన్తియొక్క, పద = పాదమును, భాక్ = పొందినదై, అనగాశోభగానున్నదై, భృశారుణా = మిక్కిలియెఱ్ఱనిదై, విభాతి = ప్రకాశించుచున్నది.

వి॥ ఇచ్చట లక్ష్మి కోపముచే నెఱ్ఱదనమునుఁ బొందకపోయినను నెఱ్ఱదనమునుఁ బొంది నట్లు వర్ణించుటవలన నుత్ప్రేక్ష. ధ్రువమ్మను వ్యఞ్జకమునుఁ బ్రయోగించుటవలన నది వాచ్యము.

సమాసములు :

సర్వగుణైః : సర్వే చ తే గుణాశ్చ = సర్వగుణాః. తైః = సర్వగుణైః.

భృశారుణా : భృశం అరుణా = భృశారుణా.

ఏతత్పదభాక్ : ఏతస్యాః పదం = ఏతత్పదం. ఏతత్పదంభజతీతి = ఏతత్పదభాక్.

భావము :

లక్ష్మిదేవి సమస్త గుణములచేతను దమయన్తివలన నోటమినిఁ బొంది రోషముచే నెఱ్ఱదనము వహించి, దమయన్తియొక్క పదమును (స్థానమును) (పాదమును) బ్రహ్మవలన పొందినది. ఇది నిశ్చయమే. కాని ఆ బ్రహ్మ యామెను వంచించెను. ఏలయనగా---ఈలక్ష్మి కోపముతో నేర్పడిన యెఱ్ఱఁదనము నెక్కువగా వహించి ఆమెయొక్క (పదమును) స్థానమునుఁ బొందక, ఆమె పాదమునే పొందినది. ఈ విధముగా దమయన్తి యొక్క పదమును (స్థానమును) కోరిన లక్ష్మికి దమయన్తి పదము అనగా దమయన్తి పాదము

లభించినది. ఈ విధముగా స్థానమునుఁ గోరిన లక్ష్మికి స్థానము నీయక పాదము నిచ్చి బ్రహ్మలక్ష్మినేమార్చె నని భావము. అనగా దమయన్తి పాదము మిక్కిలి యెఱ్ఱని శోభతో నలరారుచున్న దని యాశయము ॥౧౦౦॥

శ్లో॥ యానేన తన్వ్యా జితదన్తినాథౌ
పదాబ్జరాజౌ పరిశుద్ధ పార్ష్ణీ ।
జానే న శుశ్రూషయితుం స్వమిచ్ఛూ
నతేన మూర్ధ్నా కతరస్య రాజ్ఞః॥ ౧౦౧

ప॥వి॥ యానేన । తన్వ్యాః । జితదన్తినాథౌ । పదాబ్జరాజౌ । పరిశుద్ధపార్ష్ణీ । జానే । న । శుశ్రూషయితుం । స్వమ్ । ఇచ్ఛూ । నతేన । మూర్ధ్నా । కతరస్య । రాజ్ఞః.

టీక॥ యానేన = నడకచేతను, (దణ్డ యాత్రచేతను) జితదన్తినాథౌ; జిత = జయింపఁబడిన, దన్తినాథౌ = గజశ్రేష్ఠము (గజపతియు) కల్గిన, పరిశుద్ధపార్ష్ణీ; పరిశుద్ధ = మిక్కిలి నిర్మలములైన, పార్ష్ణీ = చరణముల వెనుకటి భాగము గల్గినవియు, (వెనుకనున్న శత్రుత్వము గలవియు) నగు, తన్వ్యాః = దమయన్తియొక్క, పాదాబ్జరాజౌ; పాదాబ్జ = తామర పూవులవంటి పాదములనే, రాజౌ = రాజులు. కతరస్య = ఏ, రాజ్ఞః = వతియొక్కయు, (శత్రువుయొక్కయు), (మానశాన్తికై, రౌద్రశాన్తికై) నతేన = వంగిన, మూర్ధ్నా = శిరముచే, స్వం = సేవ్యుఁడైన తన్ను, శుశ్రూషయితుం = సేవించుటకు, ఇచ్ఛూ = కోరికగలవిగా నున్నవో, నజానే = తెలిసికొనుటలేదు.

వి॥ "పాదాబ్జరాజౌ" అనునెడ పాదాబ్జములను రాజులతో రూపించుటవలన రూపకము. ఈ రూపకమునకును, యానేన-ఇత్యాదిస్థలలోని శ్లేషతో నఙ్గాఙ్గి భావ ముండుటవలన సఙ్కరము.

సమాసములు:

జితదన్తినాథౌ : దన్తినాం నాథః = దన్తినాథః. జితః దన్తినాథః. యాభ్యాం తౌ = జితదన్తినాథౌ.

పాదబ్జరాజౌ : పాదౌ అబ్జే ఇవ = పాదాబ్జే. పాదాబ్జే ఏవ రాజానౌ = పాదాబ్జరాజౌ.

పరిశుదపార్ష్ణీ : పరిశుదః పార్ష్ణిః యయోస్తౌ = పరిశుదపార్ష్ణీ.

భావము :

నడకతో మేటి యేనుగును జయించినవియు, పరిశుద్ధము లైన చరణ పృష్ఠభాగములు కలవియు నగు దమయన్తియొక్క పాదపద్మములను రాజులు మానము శమియించుటకై యేపతియొక్క నమ్రశిరమును తన్ను శుశ్రూషింపఁ గోరుచున్నవో తెలియుటలేదు. దమయన్తికిఁ గల్గిన ప్రణయకోపమునుఁ బోగొట్టుటకై తలను వాల్చి యనునయించెడి భర్త నెవ్వని నామెయొక్క పాదపద్మములు గోరుచున్నవో తెలియుటలేదు. ఆమెయొక్క మహోత్తమము లైన పాదపద్మములను సేవించు నట్టి యామెయొక్క భర్త మహాపుణ్యశాలి యని యాశయము.

రాజపక్షమున భావము — నడక యను దణ్డయాత్రచే గజశ్రేష్ఠమను గజపతిని జయించినవియు, నిర్మలమైనందువలన వశుడైన వెనుకతట్టు నివసించు శత్రువు గల వారునునగు, పాదపద్మము లనెడి రాజులు తమకు కోపము శమించుటకై తలవంచి వినయశాలిగా వ్యవహరించు శత్రువు నెవ్వనిని దమ్ము సేవింప దగినవానినిగా గోరుచున్నాడో, తెనియుటలేదు. దండయాత్రకు వెళ్లిన రాజులు, శత్రువులు తమకు లొంగి సేవింపవలయు నని కోరుదురు కదా. ఆ విషయమిట ననుసంధేయము ॥౧౦౧॥

శ్లో॥ కర్ణాక్షిదన్తచ్ఛదబాహుపాణి
పదాదినః స్వాఖిలతుల్యజేతుః ।
ఉద్వేగభాగద్వయతాభిమానా
దిహైవ వేధా వ్యధిత ద్వితీయమ్॥ ౧౦౨

ప॥వి॥ కర్ణాక్షిదన్తచ్ఛదబాహుపాణిపదాదినః।స్వాఖిలతుల్యజేతుః। ఉద్వేగభాక్ । అద్వయతాభిమానాత్ । ఇహ । ఏవ । వేధాః । వ్యధిత । ద్వితీయమ్ ।

టీక॥ స్వాఖిలతుల్యజేతుః; స్వ = తనకుసంబంధించిన, అఖిల = సమస్తములును, తుల్య = సమానములైన చక్కిలములు కమలములు మున్నగు

నుపమానవస్తువులను, జేతుః = జయించిన, కర్ణాక్షిద న్తచ్ఛద పాణి పదాదినః; కర్ణ = చెవులు, అక్షి = కన్ను, దన్తచ్ఛద = పెదవి, పాణి = చేయి, పద = పాదము, మున్నగునవయవసముదాయమునకు, అద్వయతాభిమానాత్; అద్వయతా = తమకుసాటియైనదిలేదను, అభిమానాత్ = గర్వమువలన, ఉద్వేగభాక్; ఉద్వేగ = రోషమును, భాక్ = పొందిన, వేధాః = బ్రహ్మ, ఇహైవ = ఈమెయందే, ద్వితీయం = రెండవదైనచెవ్వుమున్నగువానిని, వ్యధిత = ఉంచెను.

సమాసములు :

కర్ణాక్షిద న్తచ్ఛదబాహుపాణిపదాదినః : కర్ణశ్చ, అక్షి చ, దన్తచ్ఛదశ్చ, బాహుశ్చ, పాణిశ్చ, పదశ్చ = కర్ణాక్షిద న్తచ్ఛదబాహుపాణిపదమ్. కర్ణాక్షిదన్తచ్ఛదబాహుపాణిపదం ఆది యస్య తత్ = కర్ణాక్షిదన్తచ్ఛదబాహుపాణిపదాది. తస్య = కర్ణాక్షిద న్తచ్ఛదబాహుపాణిపదాదినః.

స్వాఖిలతుల్యజేతుః : అఖిలాని చ తానితుల్యాని చ = అఖిలతుల్యాని. స్వస్యాః అఖిలతుల్యాని = స్వాఖిలతుల్యాని. స్వాఖిలతుల్యానాం జేతా = స్వాఖిలతుల్యజేతా. తస్య = స్వాఖిలతుల్యజేతుః.

ఉద్వేగభాక్ : ఉద్వేగం భజతీతి = ఉద్వేగభాక్.

అద్వయతాభిమానాత్ : న ద్వయం యస్య తత్ = అద్వయం. అద్వయస్య భావః = అద్వయతా. అద్వయతాయాః అభిమానః = అద్వయతాభిమానః. తస్మాత్ = అద్వయతాఽభిమానాత్.

భావము :

దమయన్తియొక్క చెవ్వు కన్ను పెదవి బాహువు చేయి కాలు మున్నగు నొక్కొక్కయవయవము, తమకు సాటి యనఁబడు చక్కిలము, కమలము మున్నగు నుపమానవస్తువులను జయించి తమ కీ లోకమున రెండవది (సాటియైనది) లేదను గర్వమును వహించినది. ఈ గర్వమును బ్రహ్మ సహింపనోపక యీ కర్ణాద్యవయవములకు సాటిగా కొన్ని యుపమాన వస్తువులు కల వని తెలియుటకై, రెండవ కర్ణమును కన్నును పెదవిని,

బాహువును, హస్తమును పాదమును సృజించెను. అనగా నామెయొక్క యవయవము లొండొంటితోఁ బోలినవే గాని వానికంటె వేఱైనవి వానికి సాటి గాదని యాశయము ॥౧౦౨॥

శ్లో॥ తుషారనిఃశేషితమబ్జసర్గం
విధాతుకామస్య పునర్విధాతుః ।
పఞ్చస్విహాస్యాఙ్ఘ్రికరేష్వభిఖ్యా
భిక్షాధునా మాధుకరీసదృక్షా॥ ౧౦౩

ప॥వి॥ తుషారనిఃశేషితమ్ । అబ్జసర్గం । విధాతుకామస్య । పునః । విధాతుః । పఞ్చసు । ఇహ । ఆస్యా ఙ్ఘ్రికరేషు । అభిఖ్యాభిక్షా । అధునా । మాధుకరీసదృక్షా.

టీక॥ తుషారనిఃశేషితమ్; తుషార=మంచుచే, నిఃశేషితం = శేషములేక నాశముగావింపఁబడిన, అబ్జసర్గం = పద్మసృష్టిని, పునః = మఱల, విధాతుకామస్య=సృజింపఁగోరిన, విధాతుః = బ్రహ్మకు, అధునా = ఇప్పుడు, ఇహ = ఈదమయన్తియందు, పఞ్చసు = అయిదైన, ఆస్యాఙ్ఘ్రికరేషు: ఆస్య = మోము, అఙ్ఘ్రి = రెండుపాదములు, కరేషు = రెండుచేతులయందు, అభిఖ్యాభిక్షా; అభిఖ్యా = శోభను, భిక్షా = యాచించుట, మాధుకరీసదృక్షా = పఞ్చభిక్షయనిచెప్పఁబడు మధుకరవృత్తితో సమానముగా (వర్తతే = ఉన్నది.)

సమాసములు:

తుషారనిఃశేషితమ్ : తుషారేణ నిఃశేషితః = తుషారనిఃశేషితః. తమ్ = తుషారనిఃశేషితమ్.

అబ్జసర్గం : అబ్జానాం సర్గః = అబ్జసర్గః. తమ్ = అబ్జసర్గమ్.

విధాతుకామస్య : విధాతుం కామః యస్య సః = విధాతుకామః. తస్య = విధాతుకామస్య.

ఆస్యాఙ్ఘ్రికరేషు : ఆస్యం చ అఙ్ఘ్రీ చ కరౌ చ = ఆస్యాఙ్ఘ్రికరాః. తేషు = ఆస్యాఙ్ఘ్రికరేషు.

అభిఖ్యాభిక్షా : అభిఖ్యాయాః భిక్షా = అభిఖ్యాభిక్షా.

మాధుకరీసదృక్షా : మధుకరాణామియం = మాధుకరీ. మాధుకర్యాః సదృక్షా = మాధుకరీసదృక్షా.

భావము :

మంచువలన పద్మములు నశించిపోయినవి. మఱల నా పద్మములను సృజింపఁదలచిన బ్రహ్మ, ఆసృష్టికిఁ గావలసిన సౌన్దర్య సాధనములను దమయన్తియొక్క ఐదు అవయవములయందు అనగా మోము, రెండు పాదములు, రెండుచేతులు, అను నవయవములయందు మాధుకర మనెడి భిక్షమువంటి భిక్షము నెత్తవలసివచ్చెను. మధుకరము లొక్కొక్క పుష్పము నుండి మధుబిందువులను సేకరించువిధమున, బ్రహ్మచారులైదు గృహముల నుండి యన్నమును యాచించుకొని వృత్తిఁ జేసికొనుచు విద్య నేర్చుట సమ్ప్రదాయము. మధుకరముల వృత్తివంటి వృత్తి కాన నది మాధుకరవృత్తి యని చెప్పఁబడును. ఇచ్చట బ్రహ్మగూడ పఞ్చగృహముల యందు బ్రహ్మచారులవలెతాను దమయన్తి యొక్క పఞ్చాఽవయవముల యందు సౌన్దర్యభిక్ష జేసి పద్మములను సృజింపఁగల్గెను. ఈమెయొక్క మోము మున్నగు పఞ్చావయవముల యందున్న సౌన్దర్యము పద్మమునందు లేదని యాశయము ॥౧౦౩

శ్లో॥ ఏష్యన్తి యావద్గణనాద్దిగన్తా
న్నృపాః స్మరార్తాః శరణే ప్రవేష్టుమ్।
ఇమే పదాబ్జే విధినాఽపి సృష్టా
స్తావత్య ఏవాఽఙ్గులయోఽత్ర రేఖాః॥ ౧౦౪

ప॥వి॥ ఏష్యన్తి । యావద్గణనాత్ । దిగన్తాత్ । నృపాః । స్మరార్తాః । శరణే । ప్రవేష్టుమ్ । ఇమే । పదాబ్జే । విధినా । అపి । సృష్టాః । తావత్యః । ఏవ । అంగులయః । అత్ర । రేఖాః.

టీక॥ స్మరార్తాః; స్మర = మన్మథునిచే, ఆర్తాః = పీడింపఁబడిన, నృపాః = రాజులు, ఇమే = ఈదమయన్తికిసంబంధించిన, పదాబ్జే = పాదపద్మము

లను, శరణే = రక్షకములనుగా, ప్రవేష్టుం = ప్రవేశించుటకు, యావద్గ ణనాత్ = ఎంతసంఖ్యకల, దిగన్తాత్ = దిక్ప్రదేశములనుండి, ఏష్యన్తి = వత్తురో, అత్ర = ఈపాదపద్మములయందు, తావత్యఏవ = అంతసంఖ్య యేగల్గిన, అంగులయః = ప్రేళ్లనెడి, రేఖాః = గీతలు, సృష్టాః = సృజింపఁబడినవి.

వి॥ దమయన్తియొక్క పది ప్రేళ్లను, స్వయంవరమునకై విచ్చేయు రాజుల పది దిక్కులను సూచించు రేఖలు కాకపోయినను, అట్టిరేఖలుగా భావింపఁబడుటవలన నుత్ప్రేక్ష.

సమాసములు :

యావద్గణనాత్ : యావన్తీ గణనాయస్య సః = యావద్గణనః. తస్మాత్ = యావద్గణనాత్.

దిగన్తాత్ : దిశామన్తః = దిగన్తః. తస్మాత్ = దిగన్తాత్.

స్మరార్తాః : స్మరేణ ఆర్తాః = స్మరార్తాః.

పదాబ్జే : పదే అబ్జే ఇవ = పదాబ్జే. తే = పదాబ్జే.

భావము :

కామపీడితులైన రాజులు దమయన్తి పాదపద్మములను శరణుఁ బొందుటకై ఎన్ని దిక్కుల నుండి విచ్చేయుదురో, ఆ దిక్కుల సంఖ్యను గల్గిన పదిప్రేళ్లనెడి రేఖలు సృజింపఁబడినవి. పది దిక్కులనుండి రాజులు స్వయంవర మహోత్సవమునకై వచ్చి యీమెయొక్క పాదములను శరణుఁ బొందుదురు గాన, నా పది దిక్కుల సూచించు రేఖలుగ నామె పాదముల యందు పది ప్రేళ్లు సృజింపఁబడినవి ॥౧౦౪॥

శ్లో॥ ప్రియాసఖీభూతవతో ముదేదం
వ్యధాద్విధిః సాధుదశత్వమిన్దోః ।
ఏతత్పదచ్ఛద్మసరాగపద్మ
సౌభాగ్యభాగ్యం కథమన్యథా స్యాత్॥ ౧౦౫

ప॥వి॥ ప్రియాసఖీభూతవతః । ముదా । ఇదం । వ్యధాత్ । విధిః । సాధుదశత్వమ్ । ఇందోః । ఏతత్పదచ్ఛద్మసరాగపద్మసౌభాగ్యభాగ్యం । కథమ్ । అన్యథా । స్యాత్.

టీక॥ విధిః = బ్రహ్మ, ప్రియాసఖీభూతవతః; ప్రియా = ప్రియురాలైనదమయన్తికి, సఖీభూతవతః = మిత్రుఁడైన, ఇందోః = చంద్రునకు, ఇదం = ఈ, సాధుదశత్వం = మంచిదశనుఁగల్గియుండుటను, ముదా = సంతోషముతో, వ్యధాత్ = విధించెను. అన్యథా = లేనిచో, అస్య = ఈచంద్రునకు,ఏతత్పదచ్ఛద్మసరాగపద్మసౌభాగ్యభాగ్యం;ఏతత్ = ఈదమయన్తియొక్క, పద = పాదముయొక్క, ఛద్మ = నెపముగల్గిన, సరాగపద్మ = ఎఱ్ఱనిపద్మముయొక్క,సౌభాగ్య = సౌన్దర్యమందలి, భాగ్యం = భాగ్యము, కథం = ఎట్లు, స్యాత్ = అగును

ప్రియానఖీభూతవతః అను పాఠాన్తరము గూడ కలదు. ఆపక్షమున— విధిః = బ్రహ్మ, ముదా = స్వేచ్ఛతో, ప్రియనఖీభూతవతః; ప్రియా = ప్రియురాలైన దమయన్తికి, నఖీభూతవతః = గోర్లుగానుండుటను, ప్రాప్తవతః = పొందిన, ఇందోః = చంద్రునకు, ఇదం = ఈ, దశత్వం = పదిగానుండుటను, (పదిగోళ్లుగాన పదిగా నుండుటయనియర్థము) సాధు = లెస్సగా, వ్యధాత్ = చేసెను. లేదా సాధుదశత్వం = మంచిదశనుకల్గియుండుటను, వ్యధాత్ = చేసెను. అన్యథా = అట్లుకానిచో, అస్య = ఈచన్ద్రునకు, ఏతత్పదచ్ఛద్మసరాగ పద్మసౌభాగ్య భాగ్యం; ఏతత్ = ఈదమయన్తియొక్క, పద = పాదములయొక్క, ఛద్మ = నెపముగల్గిన, సరాగపద్మ = ఎఱ్ఱనిపద్మముయొక్క,సౌభాగ్య = సౌన్దర్యముయొక్క, భాగ్యం = ప్రాప్తి, కథం = ఎట్లు, స్యాత్ = అగును.

సమాసములు :

ప్రియాసఖీభూతవతః: ప్రియాయాః సఖా = ప్రియాసఖః. అప్రియాసఖః ప్రియాసఖః సమ్పద్యమానః భూతవాన్ = ప్రియాసఖీభూతవాన్. తస్య = ప్రియాసఖీభూతవతః.

సాధుదశత్వం : సాధ్వీ దశా యస్య సః = సాధుదశః = సాధుదశస్య భావః = సాధుదశత్వమ్. తత్ = సాధుదశత్వమ్.

ఏతత్పదచ్ఛద్మసరాగపద్మసౌభాగ్యభాగ్యమ్ : ఏతస్యాః పదం=ఏతత్పదం. ఏతత్పదస్య ఛద్మయస్య తత్ =ఏతత్పదఛద్మ. రాగేణ సహితం = సరాగం. సరాగంచ తత్ పద్మం చ=సరాగపద్మం. ఏతత్పదచ్ఛద్మ చ తత్ సరాగపద్మం చ =ఏతత్పదచ్ఛద్మసరాగపద్మం. ఏతత్పదచ్ఛద్మసరాగపద్మే సౌభాగ్యం=ఏతత్పదచ్ఛద్మశిసరాగపద్మసౌభాగ్యం. ఏతత్పదచ్ఛద్మసరాగపద్మసౌభాగ్యస్యభాగ్యమ్=ఏతత్పదచ్ఛద్మసరాగపద్మసౌభాగ్యభాగ్యమ్. తత్ =ఏతత్పదచ్ఛద్మసరాగపద్మసౌభాగ్యభాగ్యమ్.

భావము :

బ్రహ్మ, దమయన్తికిఁ జెలికాఁడుగా నైన చంద్రునకు మంచి దశనుఁ గల్పించెను, లేదా పది గోళ్లుఁగా చేసి పది యను సంఖ్యగాఁ గావించెను. అట్లు గావింపనిచో, నీ చంద్రునకు నీమెయొక్క పాదమను నెపము గల్గిన యెఱ్ఱ తామరపూవుయొక్క సౌన్దర్య మెట్లు అబ్బును? సహజముగా చన్ద్రోదయమున కమలము ముకుళించును గదా. కాన చన్ద్రునకు పద్మసౌభాగ్యమునుఁ బొందుట కవకాశ ముండదు. కాని యామె పాదములకు గోళ్లుగాఁ దానగుటవలనఁ దాను ఎఱ్ఱని కాన్తి గల పాద మను పద్మము ప్రక్కన నుండి యా పద్మకాంతి ననుభవింపఁగల్గెను. ఆమెకు గోళ్లగుటవలన సఖ్యమేర్పడి పద్మములు ముకుళింపక వికసితములుగానే యుండినవి. అందువలన పద్మశోభను చంద్రుఁడు పొందగల్గెను. అనగా నామెయొక్క కాలిగోళ్లు చంద్రునితోఁడను, నామె పాదము కమలముతోఁడను తుల్యములుగా నున్న వని భావము॥౧౦౫॥

శ్లో॥ యశ్శః పదాఙ్గుష్ఠనఖౌ ముఖం చ
బిభర్తి పూర్ణేన్దుచతుష్టయం యా।
కలాచతుఃషష్టిరుపైతు వాసం
తస్యాం కథం సుభ్రువి నామ నాస్యామ్॥ ౧౦౬

ప॥వి॥ యశ్శః । పదాఙ్గుష్ఠనఖౌ । ముఖం । చ । బిభర్తి । పూర్ణేన్దుచతుష్టయం । యా । కలాచతుఃషష్టిః । ఉపైతు । వాసం । తస్యాం । కథం । సుభ్రువి । నామ । న । అస్యామ్.

టీక॥ యా = ఏ దమయన్తి, యశః = కీర్తి, పదాఙ్గుష్ఠనఖౌ; పద = పాదము యొక్క, అఙ్గుష్ఠ = రెండుబొటనవ్రేళ్లయొక్క, నఖౌ = గోళ్లు, ముఖంచ = ముఖము, అను పూర్ణేన్దుచతుష్టయం; పూర్ణేన్దు = పూర్ణచన్ద్రుల యొక్క, చతుష్టయం = నాల్గింటిని, బిభర్తి = ధరించుచున్నది. తస్యాం = ఆ, సుభ్రువి = సుందరియందు, కలాచతుఃషష్టిః, కలా = పదునాఱుకళలయొక్కయు, (విద్యలయొక్కయు) చతుఃషష్టిః = అఱువదినాలుగు, వాసం = నివాసమును, కథంనామ = ఎట్లు, నోపైతు = పొందదు?

సమాసములు :

పదాఙ్గుష్ఠనఖౌ : పదస్య అఙ్గుష్ఠౌ = పదాఙ్గుష్ఠౌ. పదాఙ్గుష్ఠయోః, నఖౌ = పదాఙ్గుష్ఠనఖౌ.

పూర్ణేన్దుచతుష్టయం : పూర్ణాశ్చ తే ఇన్దవశ్చ = పూర్ణేన్దవః. పూర్ణేన్దూనాం చతుష్టయం = పూర్ణేన్దుచతుష్టయమ్. తత్ = పూర్ణేన్దుచతుష్టయమ్.

కలాచతుఃషష్టిః : చతురుత్తరా షష్టిః = చతుఃషష్టిః. కలానాం చతుఃషష్టిః = కలాచతుఃషష్టిః.

సుభ్రువి: శోభనే భ్రువౌ యస్యాస్సా = సుభ్రూః. తస్యాం = సుభ్రువి.

భావము :

ఆదమయన్తి కీర్తి, రెండు కాలిబొటనవ్రేలిగోళ్లు, ముఖము, అను, నాల్గు పూర్ణచంద్రులను, తనయందు ధరించుచున్నది. ప్రతిచన్ద్రునకు పదునాఱు కళ లుండుటవలన నలుగురు చన్ద్రులకును కలసి యఱువదినాలుగు కళలు (విద్యలు) ఆమెయందు నివాసముఁజేయుచున్నవి ॥౧౦౬॥

శ్లో॥ సృష్టాతివిశ్వా విధినైవ తావ
త్తస్యాపి నీతోపరి యౌవనేన।
వైదగ్ధ్యమధ్యాప్య మనోభువేయ
మవాపితా వాక్పథపారమేవ ॥ ౧౦౭

ప॥వి॥ సృష్టా । అతివిశ్వా । విధినా । ఏవ । తావత్ । తస్య । అపి । నీతా । ఉపరి । యౌవనేన । వైదగ్ధ్యమ్ । అధ్యాప్య । మనోభువా । ఇయమ్ । అవాపితా । వాక్పథపారమ్ । ఏవ ।

టీక॥ ఇయంతావత్ = ఈదమయన్తి, (తొలుత) విధినైవ = బ్రహ్మచేతనే, అతివిశ్వా = విశ్వము నతిక్రమించినదిగా, అనగా విశ్వాతిశాయినిగా, సృష్టా = సృజింపఁబడినది, (అథ = పిదప), యౌవనేన = యౌవనముచే, తస్యాఽపి = అవిశ్వాతిశయమునకు, ఉపరి = పైన, నీతా = పొందింపఁబడినది. అథ = పిదప, మనోభువా = మన్మథునిచే, వైదగ్ధ్యం = నేర్పును, ప్రాగల్భ్యమును, అధ్యాప్య = నెర్పఁబడి, వాక్పథపారమేవ; వాక్పథ = వాఙ్మార్గముయొక్క, పారమేవ = అవలి గట్టునే, అవాపితా = పొందింపఁబడినది.

వి॥ ఇచ్చట దమయన్తి కొక్కతెకే, విధి, యౌవన, మన్మథులతో, విశ్వాతిశాయిత్వాది ధర్మసంబంధములు చెప్పుటవలన పర్యాయాలఙ్కారము.

సమాసములు :

అతివిశ్వా : విశ్వమతిక్రాన్తా = అతివిశ్వా.

వాక్పథపారమ్ : వాచాం పన్థాః = వాక్పథః. వాక్పథస్య పారం = వాక్పథపారమ్. తత్ = వాక్పథపారమ్.

భావము :

ఈ దమయన్తి బ్రహ్మచేతనే విశ్వము నతిశయించినదిగ సృజింపఁబడినది. తర్వాత యౌవనముచేత నింకను దానిని మించి సృజింపఁబడినది. తర్వాత మన్మథునిచే, నేర్పునందును, ప్రాగల్భ్యమునందును శిక్షణపొంది, వాక్కుచేతను మనస్సుచేతను వర్ణింప శక్యముగానిదిగ జేయఁబడినది ॥౧౦౭॥

శ్లో॥ ఇతి స చికురాదారభ్యైతాంనఖావధి వర్ణయన్
హరిణరమణీనేత్రాం చిత్రాముద్రా తరద న్తరః।

హృదయభరణోద్వేలానన్దః సఖీవృతభీమజా
నయనవిషయీభావే భావం దధార ధరాధిపః॥ ౧౦౦

ప॥వి॥ ఇతి । సః । చికురాత్ । ఆరభ్య । ఏతాం । నఖావధి । వర్ణయన్ । హరిణరమణీనేత్రాం । చిత్రామ్బుధౌ । తరదన్తరః । హృదయభరణోద్వేలానన్దః । సఖీవృతభీమజానయనవిషయీభావే । భావం । దధార । నరాధిపః.

టీక॥ ఇతి = ఇట్లు, సః = ఆ, ధరాధిపః = నలమహారాజు, హరిణరమణీనేత్రాం; హరిణరమణీ = ఆడు జింకయొక్క, నేత్రాం = నేత్రములవంటి నేత్రములు గల్గిన, ఏతాం = ఈ దమయన్తిని, చికురాత్ = కేశపాశమును, ఆరభ్య = మొదలిడి, నఖావధి = గోళ్లవఱకును, వర్ణయన్ = వర్ణించుచు, చిత్రామ్బుధౌ = ఆశ్చర్యసాగరమందు, తరదన్తరః; తరత్ = తేలుచున్న, అన్తరః = అన్తరఙ్గముగలవాడై, (తథా = అట్లే) హృదయభరణోద్వేలానన్దః; హృదయ = హృదయమందు, భరణ = నిండుటవలన, ఉద్వేల = ఎల్లలేని, ఆనన్దః = సంతోషముగలవాడై, సఖీవృతభీమజానయనవిషయీ భావే; సఖీవృత = చెలికత్తెలతోఁగూడిన, భీమజా = దమయన్తియొక్క, నయనవిషయీభావే = నేత్రములకు కానవచ్చు విషయమున, భావం = అభిప్రాయమును, అనగా, కోరికను, దధార = ధరించెను.

సమాసములు :

నఖావధి : నఖః అవధిః యస్మిన్ కర్మణి తత్ = నఖావధి.

హరిణరమణీనేత్రాం : హరిణస్య రమణీ = హరిణరమణీ. హరిణరమణ్యాః నేత్రే ఇవ నేత్రే యస్యాస్సా = హరిణరమణీ నేత్రా. తామ్ = హరిణరమణీనేత్రామ్.

చిత్రామ్బుధౌ : చిత్రస్య అమ్బుధిః = చిత్రామ్బుధిః. తస్మిన్ = చిత్రామ్బుధౌ.

తరదన్తరః : తరత్ అన్తరం యస్య సః = తరదన్తరః.

హృదయభరణోద్వేలానన్దః : హృదయస్య భరణం = హృదయభర

ఇమ్. ఉద్గతా వేలా యస్య సః = ఉద్వేలః. ఉద్వేలశ్చాసౌ ఆనన్దశ్చ = ఉద్వేలానన్దః. హృదయ భరణేన ఉద్వేలానన్దః యస్యసః = హృదయభరణోద్వేలానన్దః.

సఖీవృత భీమజానయనావిషయీభావే : సఖీభిః వృతా = సఖీవృతా. సఖీవృతా చ సా భీమజా చ = సఖీవృతభీమజా. సఖీవృతభీమజాయాః నయనే = సఖీవృత భీమజానయనే. అవిషయస్య విషయస్య భావః = విషయీభావః. సఖీవృతభీమజానయనయోః విషయీభావః = సఖీవృతభీమజానయనవిషయీభావః. తస్మిన్ = సఖీవృత భీమజానయనవిషయీభావే.

ధరాధిపః : ధరాయాః అధిపః = ధరాధిపః.

భావము :

ఈ విధముగా నలమహారాజు, కేశాదినఖాన్తము దమయన్తిని వర్ణించుచు, నాశ్చర్యసాగరమున మునుగుచు, హృదయమందు నెల్ల లేని యానందమును వహించి, చెలికత్తెలతోఁ గూడిన దమయన్తికి కనబడుటకై యిచ్చగించెను. ॥౧౦౮॥

శ్లో॥ శ్రీహర్షం కవిరాజరాజిమకుటాలఙ్కారహీరః సుతం
శ్రీహీరః సుషువే జితేన్ద్రియచయం మామల్లదేవీ చ యం।
గౌడోర్వీశకులప్రశస్తిభణితిభ్రాతర్యయం తన్మహా
కావ్యే చారుణి నైషధీయచరితే సర్గోఽగమత్సప్తమః॥ ౧౦౯

ప॥వి॥ శ్రీహర్షం । కవిరాజరాజిమకుటాలఙ్కారహీరః । సుతం । శ్రీహీరః । సుషువే । జితేన్ద్రియచయం । మామల్లదేవీ । చ । యం । గౌడోర్వీశకులప్రశస్తిభణితి భ్రాతరి । అయం । తన్మహాకావ్యే । చారుణి । నైషధీయచరితే । సర్గః । అగమత్ । సప్తమః ।

టీక॥ కవిరాజరాజిమకుటాలఙ్కారహీరః; కవిరాజ = కవిశ్రేష్ఠులయొక్క, రాజి = పఙ్క్తికి, మకుట = కిరీటమువంటివారికి, అలఙ్కార = భూషణమైన, హీరః = వజ్రమణి యగు, శ్రీహీరః = హీరుఁడను (విద్వాన్ = విద్వాంసుడు) శ్రీహర్షం = శ్రీహర్షుఁడను పేరుగల, సుతం = పుత్రుని, సుషువే = ఉత్పత్తిఁగావించెనో, మామల్లదేవీచ = మామల్లదేవియను తల్లియు, సుషువే = కనెనో, గౌడోర్వీశకుల ప్రశస్తి భణితిభ్రాతరి; గౌడోర్వీశకులప్రశస్తిభణితి = గౌడోర్వీశకుల ప్రశస్తి భణితియను కావ్యమునకు, భ్రాతరి = సోదరమైన, తన్మహాకావ్యే; తత్ = ఆశ్రీహర్షునియొక్క, మహాకావ్యే = మహాకావ్యమును, చారుణి = రమ్యమునగు. నైషధీయచరితే = నైషధీయచరితమునందు, సప్తమః = ఏడవదైన, సర్గః = సర్గ, అగిమత్ = కడచినది. (సమాప్తిఁజెందినది).

సమాసములు :

కవిరాజరాజిమకుటాలఙ్కారహీరః : కవీనాం రాజానః = కవిరాజాః. కవిరాజానాం రాజిః = కవిరాజరాజిః. కవిరాజరాజేః మకుటాని = కవిరాజరాజి మకుటాని. కవిరాజరాజిమకుటేషు అలఙ్కారః = కవిరాజరాజిమకుటాలఙ్కారః. కవిరాజరాజిమకుటాలఙ్కారశ్చాసౌ హీరశ్చ = కవిరాజరాజిమకుటా లఙ్కారహీరః

జితేన్ద్రియచయం : ఇన్ద్రియాణాం చయః = ఇన్ద్రియచయః. జితః ఇన్ద్రియచయః యేన సః = జితేన్ద్రియచయః. తమ్ = జితేన్ద్రియచయమ్.

గౌడోర్వీశకులప్రశస్తిభణితిభ్రాతరి : గౌడోర్వీశకుల ప్రశస్తిభణితేః భ్రాతా = గౌడోర్వీశకులప్రశస్తిభణితిభ్రాతా. తస్మిన్ = గౌడోర్వీశకులప్రశస్తి భణితిభ్రాతరి.

తన్మహాకావ్యే : తస్య మహాకావ్యం = తన్మహాకావ్యం. తస్మిన్ = తన్మహాకావ్యే.

భావము :

కవిశ్రేష్ఠుల వరుసలో శ్రేష్ఠులై కిరీటస్థానమందున్న కవులకు నలఙ్కారమైన వజ్రమణి యగు శ్రీహీరుఁడును, మామల్లదేవియు జితేన్ద్రియుఁడైన శ్రీ

హర్షునిఁ గనిరి. "గౌడోర్వీశకులప్రశస్తిభణితి" యను కావ్యమునకు సోదరమైన యాతని మహాకావ్య మగు నైషధీయ చరితమునందు నేడవ సర్గ పరిసమాప్తి నొందినది.

ఇతి

శ్రీ మదాత్రేయగోత్ర శ్రీమదుడాలి నృసింహశాస్త్రితనూజ విక్రమ
సింహపురీవేదసంస్కృత కళాశాలా ప్రధానోపాధ్యాయ
శ్రీ సుబ్బరామశాస్త్రి
విరచితమగు
నైషధాంధ్ర వ్యాఖ్యానమునకు
సప్తమసర్గ
సమాప్తము.

శ్రీ హర్షనైషధము

అష్టమసర్గః

శ్లో॥ అథాద్భుతేనాఽ_స్తనిమేషముద్ర
మున్నిద్రరోమాణమముం యువానమ్।
దృశా పపుస్తాః సుదృశః సమస్తాః
సుతా చ భీమస్య మహీమఘోనః॥ ౧

ప॥వి॥ అథ । అద్భుతేన । అ స్తనిమేషముద్రమ్ । ఉన్నిద్రరోమాణమ్ । అముం । యువానమ్ । దృశా । పపుః । తాః । సుదృశః।సమస్తాః । సుతా । చ । భీమస్య । మహీమఘోనః.

టీక॥ అథ = నలుఁడుప్రత్యక్షమైనపిదప, అద్భుతేన = ఆశ్చర్యకరమైన సన్నివేశముచే, అనగా దమయన్తినిఁగాంచుటవలని యాశ్చర్యముచే, అస్తనిమేషముద్రం; అస్త=విరమించిన, నిమేషముద్రం = కనులు మూయుట యనుబంధముగల్గిన, ఉన్నిద్రరోమాణం; ఉన్నిద్ర = నిక్కకొనిన, రోమాణం=పులకములు గల్గిన, యువానం = యువకుఁడైన, అముం = ఈనలుని, అద్భుతేన = నలునిఁజూచుట వలని విస్మయముచే, అస్తనిమేషముద్రాః; అస్త=విరతములైన, నిమేష = కనుమోడ్పులయొక్క, ముద్రాః = బంధములు గల, ఉన్నిద్ర రోమాణః; ఉన్నిద్ర = నిక్కకొనిన, రోమాణః =పులకములుగల, యువతయః= యువతులైన, తాః = ఆ సభాసదులైన, సమస్తాః = సకలురైన, సుదృశః = స్త్రీలు, దృశా = నేత్రములతో, పపుః = మిక్కిలి యాశతోఁజూచిరి (తథా = అట్లే) మహీమఘోనః = భూమికిదేవేంద్రుఁడైన,భీమస్య = భీమరాజుయొక్క, సుతాచ = పుత్రికయైన, యువతియు, అనగాదమయన్తియు, తం = ఆనలుని, దృశా =నేత్రములతో, పపౌ=మిక్కిలియాశతోఁజూచెను.

సమాసములు :

అస్తనిమేషముద్రమ్ : నిమేషాణాం ముద్రా=నిమేషముద్రా. అస్తా నిమేషముద్రా యస్య సః=అస్తనిమేషముద్రః. తమ్=అస్తనిమేషముద్రమ్.

ఉన్నిద్రరోమాణమ్ : ఉద్గతా నిద్రా యేభ్యస్తాని ఉన్నిద్రాణి. ఉన్నిద్రాణి రోమాణి యస్య సః=ఉన్నిద్రరోమా. తం=ఉన్నిద్రరోమాణమ్,

మహీమఘోనః : మహ్యాః మఘవా = మహీమఘవా. తస్య = మహీమఘోనః.

భావము :

నలుఁడు ప్రత్యక్షము కాగనే దమయన్తినిఁగాంచుటచే కల్గిన విస్మయము వలన, ఱెప్పలను మూయక, నిక్కపొడుచుకొనిన పులకములు గల యువకుఁడైన నలుని; అతని సాక్షాత్కారముచేఁ గల్గిన విస్మయముతో, ఱెప్పలు వాల్చక, నిక్కపొడుచుకొనిన రోమాఞ్చములు గల సభాసదులగు యువతులందఱును తమ నేత్రములతో నాశ తీరునట్లు చూచిరి. ఆ విధముగనే గగుర్పాటు చెందిన దమయన్తియు తనివిదీర నలునిఁ గాంచినది ॥౧॥

శ్లో॥ కియచ్చిరం దైవతభాషితాని
నిహ్నోతుమేనం ప్రభవన్తు నామ।
పలాలజాలైః పిహితః స్వయం హి
ప్రకాశమాసాదయతీక్షుడిమ్భః॥ ౨

ప॥వి॥ కియత్ । చిరం । దైవతభాషితాని । నిహ్నోతుమ్ । ఏనం । ప్రభవన్తు । నామ । పలాలజాలైః । పిహితః । స్వయం । హి । ప్రకాశమ్ । ఆసాదయతి । ఇక్షుడిమ్భః ।

టీక॥ దైవతభాషితాని = దేవతలవచనములు, అనగా "నిట్లు దూత్యమును నిర్వహింపుము" అని ఇంద్రవాక్యములు, కియచ్చిరం=ఎంతకాలము, ఏనం = ఈనలుని నిహ్నోతుం = మఱుగుపఱచుటకు, ప్రభవన్తు, నామ=సమర్థములగును? హి=ఏలయనగా, పలాలజాలైః = వరి

మున్నగు తృణసమూహములచే, పిహితః = మూయఁబడిన, ఇక్షుడిమ్భః = చెఱకుమొలక, స్వయం = స్వయముగనే, ప్రకాశం = ప్రాదుర్భావమును, ఆసాదయతి = పొందించుకొనును.

వి॥ ఇచ్చట నలునకును చెఱకుమొకలకును బిమ్బప్రతిబిమ్బ భావముచే సమానధర్మమునుఁ జెప్పుట వలన దృష్టాన్తాలఙ్కారము.

సమాసములు :

దైవతభాషితాని : దైవతానాం భాషితాని = దైవతభాషితాని.

పలాలజాలైః : పలాలానాం జాలాని = పలాలజాలాని. తైః = పలాలజాలైః.

ఇక్షుడిమ్భః : ఇక్షోః డిమ్భః = ఇక్షుడిమ్భః.

భావము :

ఇన్ద్రాదిని వాక్యములు నలుని ఎంత కాలము దాచగలవు? వాస్తవములో దాచలేవు. చెఱకు మొలకగా నున్నప్పుడు దాని నెండనుండి కాపాడుటకై దాని పైన గడ్డిపోచలు కప్పఁబడును. అట్లుకప్పఁబడినను మొలక బలపడి తానుగనే వెలుపలికి వచ్చుచున్నది గదా. అట్లే, గాఢరాగము గల కాముకునియొక్క వికారము గూడ దాచిపెట్ట సాధ్యము గాదు గదా. కావున నలు డిన్ద్రాదుల వాక్యముల నతిక్రమించి యా దమయన్తి మున్నగువారికి నగుపడఁ దొడగెను. ॥౨॥

శ్లో॥ అపాఙ్గమప్యాప దృశోర్న రశ్మి
ర్నలస్య భైమీమభిలక్ష్య యావత్।
స్మరాశుగః సుభ్రువి తావదస్యాం
ప్రత్యఙ్గమాపుఙ్ఖశిఖం మమజ్జ॥ 3

ప॥వి॥ అపాఙ్గమ్ । అపి । ఆప । దృశోః । న । రశ్మిః । నలస్య । భైమీమ్ । అభిలక్ష్య । యావత్ । స్మరాశుగః । సుభ్రువి । తావత్ । అస్యాం । ప్రత్యఙ్గమ్ । ఆపుఙ్ఖశిఖం । మమజ్జ.

టీక॥ (అస్య) = ఈ, నలస్య = నలునియొక్క, దృశోః = నేత్రములయొక్క, రశ్మిః = కిరణము, భైమీం = దమయన్తిని, అభిలష్య = అపేక్షించి, యావత్ = ఎంతలో, అపాఙ్గమపి = కడకన్నును గూడ, నాఽఽప = పొందలేదో, తావత్ = అంతలో, స్మరాశుగః = మన్మథునిబాణము, అస్యాం = ఈ, సుభ్రువి = దమయన్తియందు, ప్రత్యఙ్గం = ఒక్కొక్క యవయవమునందు, ఆపుఙ్ఖశిఖం = మూలమునుండి కొనవరకును, మమజ్జ = నాటుకొనినది.

సమాసములు :

స్మరాశుగః : స్మరస్య ఆశుగః = స్మరాశుగః.

ప్రత్యఙ్గం : అఙ్గే అఙ్గే = ప్రత్యఙ్గమ్.

ఆపుఙ్ఖశిఖం : పుఙ్ఖస్య శిఖా = పుఙ్ఖశిఖా. పుఙ్ఖశిఖామభివ్యాప్య = ఆపుఙ్ఖశిఖం.

భావము :

నలునియొక్క నేత్రకిరణము దమయన్తి నభిలషించి యామె కడకన్నును బొందక మునుపే మన్మథబాణము, ఆ సుందరియొక్క యవయవములయం దంతట నామూలాగ్రము నాటుకొనినది. ॥3॥

శ్లో॥ యదక్రమం విక్రమశక్తిసామ్యా
దుపాచరద్ద్వావపి పఞ్చబాణః।
చక్రే న వైమత్యమముష్య కస్మాత్
బాణైరనర్ధార్ధవిభాగభాగ్భిః॥ 4

ప॥వి॥ యత్ । అక్రమం । విక్రమశక్తిసామ్యాత్ । ఉపాచరత్ । ద్వౌ । అపి । పఞ్చబాణః । చక్రే । న । వైమత్యమ్ । అముష్య । కస్మాత్ । బాణైః । అనర్ధార్ధవిభాగభాగ్భిః.

టీక॥ పఞ్చబాణః = మన్మథుఁడు, ద్వావపి = ఇద్దఱైననలదమయన్తులను, అక్రమం = ఒక్కమాఱే, విక్రమశక్తిసామ్యాత్; విక్రమ = పరాక్రమ

ముచేఁగల్గిన, శక్తి=శక్తియొక్క, సామ్యాత్ = సామ్యమునవలంబించి, లేదా, విక్రమ = మానసోత్సాహముయొక్కయు, శక్తి = శరీరబలము యొక్కయు, సామ్యాత్ = సమత్వమువలన, ఉపాచరత్ = విషమ సంఖ్యగలబాణములచే నేకకాలమందే యిద్దఱిని వైషమ్యములేక కొట్టెను. అనర్ధార్ధవిభాగభాగ్భిః; అర్ధము అర్ధము అను విభాగమును, అనగా సగము సగము విభాగమును పొందనటువంటి, అనగా సగముగా విభజింప వీలులేనటువంటి, బాణైః=బాణములచే, కస్మాత్ = ఎందు వలన, అముష్య = ఈ సమప్రహరణమునకు, అనగా సమముగా కొట్టుటకు, వైమత్యం=అసమ్మతి, అనగా సరిపడకపోవుట, నచక్రే= చేయఁబడలేదు, చిత్రం=ఆశ్చర్యము.

వి॥ అయిదు విషమసంఖ్య అనగా బేసి సంఖ్య. ఇట్టి విషమసంఖ్య గల బాణములచే నలుని దమయన్తిని స్మరుఁడు సమముగనే కొట్టె ననుట విరుద్ధము. కాన విరోధాభాసము. స్మరుఁడు తన మహిమవలన నట్లు చేయగల్గె ననుట పరిహారము.

సమాసములు :

విక్రమశక్తిసామ్యాత్ : విక్రమస్య శక్తిః = విక్రమశక్తిః. విక్రమ శక్తేః సామ్యమ్ = విక్రమశక్తిసామ్యం. తస్మాత్ = విక్రమశక్తిసామ్యాత్. లేదా విక్రమశ్చ శక్తిశ్చ=విక్రమశక్తీ. విక్రమశక్త్యోః సామ్యం = విక్రమ శక్తిసామ్యం. తస్మాత్ =విక్రమశక్తిసామ్యాత్.

పఞ్చబాణః : పఞ్చ బాణాః యస్య సః=పఞ్చబాణః.

అనర్ధార్ధవిభాగభాగ్భిః : అర్ధం చ అర్ధం చ = అర్ధార్ధే. అర్ధార్ధే ఇతి విభాగః=అర్ధాఽర్ధవిభాగః. అర్ధాఽర్ధవిభాగం భజన్తీతి = అర్ధాఽర్ధవిభాగభాజః. న అర్ధార్ధవిభాగభాజః = అనర్ధార్ధవిభాగభాజః. తైః = అనర్ధార్ధవిభాగభాగ్భిః.

భావము :

పఞ్చబాణుఁడు నలుని దమయన్తిని తన విక్రమశక్తిచే నొక్కకాల మననే తనబాణములచే సమముగా ప్రహరించెను. పఞ్చబాణములు బేసిసంఖ్య

గలవి గాన విభజింప శక్యములు గావు కావున నిరువురిపై నైదుబాణముల నొక్కకాలమునఁ బ్రయోగింప శక్యములు గావుగదా. ఆ బాణములు సరి సంఖ్య గల వైనచో అనగా నాల్గుసంఖ్యగలవైనచో, ఒక్కొక్కరిపై రెండు రెండు చొప్పునఁ బ్రయోగింపశక్యములు. కావున నాతని బాణములు, అర్ధాఽర్ధ విభాగమునుఁ బొందుట కనర్హములు. అట్లు అర్ధాఽర్ధ విభాగమునుఁ బొంద జాలని యైదు బాణము లెట్లు ప్రయోగమునకు సరిపడినవో యాశ్చర్యకరముగా నున్నది. అనగా దమయన్తికిని నలునకు నొండొరులపై నొక్క కాలమునందే యనురాగ మేర్పడిన దని భావము. ॥౪॥

శ్లో॥ తస్మిన్నలోఽసావితి సాఽన్వరజ్యత్
క్షణం క్షణం క్వేహ స ఇత్యుదాస్త ।
పురః స్మ తస్యాం వలతేఽస్య చిత్తం
దూత్యాదనేనాథ పునర్న్యవర్తి॥ ౫

ప॥వి॥ తస్మిన్ । నలః । అసౌ । ఇతి । సా । అన్వరజ్యత్ । క్షణం । క్షణం। క్వ । ఇహ । సః । ఇతి । ఉదాస్త । పురః । స్మ । తస్యాం । వలతే । అస్య । చిత్తం । దూత్యాత్ । అనేన । అథ । పునః । న్యవర్తి.

టీక॥ సా = ఆదమయన్తి, తస్మిత్ = ఆపురుషునియందు, అసౌ = ఇతఁడు, నలఇతి = నలుఁడని తలంచి, క్షణం = కొద్దికాలము, అన్వరజ్యత్ = అనురక్తురాలాయెను. పురః = ఎదుట, సః = ఆనలుఁడు, ఇహ = ఇచ్చట, క్వ = ఎక్కడ, ఇతి = అనితలంచి, క్షణం = కొద్దికాలము, ఉదాస్త = ఉదాసీనురాలై యుండెను. అస్య = ఈనలునియొక్క, చిత్తం = మనస్సు, పురః = మొదట, తస్యాం = ఆ దమయన్తియందు, వలతేస్మ = చలించుచుండినది. పునః = మఱల, దూత్యాత్ = దూత కర్మవలన, నలేన = నలునిచే, న్యవర్తి = మఱలింపఁబడినది.

వి॥ "అన్వరజ్యత్" అని = అనురాగోదయముచే హర్ష మను భావము, 'ఉదాస్త' యని యౌదాసీన్యమును వహించుటచే విషాద మను భావము దమయన్తియం దేర్పడుటవలన, హర్ష విషాదముల సంధి కాన నిది దమయన్తియం దేర్పడిన భావ సంధి. నలుని చిత్తము "వలతేస్మ" అని

చలించినట్లు చెప్పుటవలన హర్షము, న్యవర్తి యని చిత్తమును మఱల్చుట వలన విషాదము అను రెండు భావములకు సంధి నలుని యందును నేర్పడినది.

సమాసములు :

దూత్యాత్ : దూతస్య కర్మ = దూత్యం. తస్మాత్ = దూత్యాత్.

భావము :

దమయన్తి యెదుట నున్న పురుషుని, నలుఁడని హంస చెప్పిన యానవాళ్ల ప్రకారము గ్రహించి క్షణకాల మతని యందనురక్తురాలాయెను. కాని అత డిక్కడ నెట్లు కనఁబడునని భావించి క్షణకాల ముదాసీనతను వహించినది. తొలుత నలుఁడని భావించుటచే హర్షము, తర్వాత నలు డిక్కడి కెట్లు వచ్చునను సందేహముచే విషాదముఁ బొందుటచే నామెయందు హర్షవిషాదభావముల సంధి యని భావింపవలయును. నలునకును తొలుత దమయన్తియందు మనస్సు లగ్నమైనది. తర్వాత దూత్య మను నీచకార్యమునం దున్న తన కిది తగదని తన మనస్సును మఱల్చుకొనెను. కాన నిచ్చట నలునికిని మనస్సు లగ్నమగుటవలన ననురాగము, అది తగనిదని భావించుటవలన విషాదము నేర్పడుటవలన నిచ్చటను భావసంధి యని భావింపవలయును. ఇట్లు భావసన్ధు లుభయులయం దేర్పడిన నుభయులకును నొండొరులపై సంపూర్ణమైన యనురాగము మాత్రమేర్పడిన దని భావము॥౨॥

శ్లో॥ కయాచిదాలోక్య నలం లలజ్జే
కయాఽపి తద్భాసి హృదా మమజ్జే।
తం కాపి మేనే స్మరమేవ కన్యా
భేజే మనోభూవశభూయమన్యా॥

ప॥వి॥ కయా । చిత్ । ఆలోక్య । నలం । లలజ్జే । కయా । అపి । తద్భాసి । హృదా । మమజ్జే । తం । కా । అపి । మేనే । స్మరమ్ । ఏవ । కన్యా । భేజే । మనోభూవశభూయమ్ । అన్యా.

టీక॥ కయాచిత్ = ఒకానొక, కన్యయా = కన్యకచే, నలం = నలుని, ఆలోక్య = చూచి, లలజ్జే = సిగ్గుపడుట (జరిగినది). కయాఽపి = మఱియొక

కన్యచే, తద్భాసి; తత్ = ఆతనియొక్క, భాసి = సౌందర్యమందు, హృదా = హృదయముచే, మమజ్జే = మునుఘట (జరిగినవి). కాపి = ఒకానొకకన్యక, తం = వానినిఅనగానలుని, స్మరమేవ = మన్మథునిగనే, మేనే = తలంచినది. అస్యా = మఱియొక్కతె, మనోభూవశభూయం; మనోభూ = మన్మథునకు, వశభూయం = వశత్వమును, భజే = పొందినది.

సమాసములు :

మనోభూవశభూయః: మనసః భవతీతి = మనోభూః. వశస్య భావః = వశభూయం. మనోభువః వశభూయం = మనోభూవవశభూయం.

భావము :

ఒక కన్యక నలునిఁ జూచి సిగ్గుపడినది. మఱియొకతె తన మనస్సుచే నాతని సౌన్దర్యమునందు మునిగినది. ఇంకొకతె యా నలుని మన్మథునిగనే భావించినది. మఱియొకతె వానినిఁ జూచి మన్మథునికి వశమైనది. ॥౬॥

శ్లో॥ కస్త్వం కుతో వేతి న జాతు శేకు
స్తం ప్రష్టుమప్యప్రతిభాతిభారాత్।
ఉత్తస్థురభ్యుత్థితివాఞ్ఛయేవ
నిజాసనాన్నైకరసాః కృశాఙ్గ్యః ॥౭॥

ప॥వి॥ కః । త్వం । కుతః । వా । ఇతి । న । జాతు । శేకుః । తం । ప్రష్టుం । అపి । అప్రతిభాతిభారాత్ । ఉత్తస్థుః । అభ్యుత్థితివాఞ్ఛయా । ఇవ । నిజాసనాత్ । న । ఏకరసాః । కృశాఙ్గ్యః.

టీక॥ కృశాఙ్గ్యః = కృశించినయవయవములుగలస్త్రీలు, ఏకరసాః = ఏకమైనయానన్దరసపరవశులై, అప్రతిభాతిభారాత్; అప్రతిభా = స్ఫురణలేకపోపుట యొక్క, అతిభారాత్ = మిక్కిలిభారమువలన, తం = ఆనలుని, త్వం = నీవు, కః = ఎవ్వడవు? కుతోవా = ఎక్కడనుండి, (వచ్చితివి?)

ఇతి = అని, ప్రష్టుమపి = అడుగుటకును, జాతు = ఒకప్పుడును, నశేకుః = శక్తులుకాలేదు. (కిఞ్చ = మఱియు) అభ్యుత్థితి వాఞ్ఛయాఇవ; అభ్యుత్థితి = ప్రత్యుత్థానమునందలి, వాఞ్ఛయాఇవ = కోరికచేత నోయను నట్లు, ఉత్తస్థుః = లేచిరి, నిజాసనాత్ = తమఆసనమునుండి, నోత్తస్థుః = లేవకపోయిరి. అతని తేజోవిశేషమువలన హఠాత్తుగ శరీరముతో కాక పోయినను మనస్సుచేతనే లేవగలిగిరి.

సమాసములు :

అప్రతిభాతిభారాత్ : నప్రతిభా = అప్రతిభా. అప్రతిభాయాఃఅతిభారః = అప్రతిభాతిభారః. తస్మాత్ = అప్రతిభాతిభారాత్.

అభ్యుత్థితివాఞ్ఛయా : అభ్యుత్థితేః వాఞ్ఛా = అభ్యుత్థితివాఞ్ఛా.

నిజాసనాత్ : నిజం చ తత్ ఆసనం చ = నిజాసనం. తస్మాత్ = నిజాసనాత్.

ఏకరసాః : ఏకః రసః యాసాం తాః = ఏకరసాః.

కృశాఙ్గ్యః : కృశం అఙ్గం యాసాం తాః = కృశాఙ్గ్యః.

భావము :

ఆ సమయమునందు స్త్రీలు ఆనంద పరవశులై యుండుటవలన నేమి చేయ వలయునో స్ఫురించుకొనలేక "నీవెవ్వడవు? ఎందుండిక్కడికేగితివి?," అని ప్రశ్నింప నశక్తులైరి. మఱియు నభ్యుత్థానముఁజేయవలయు నను కోరికతో లేచిరి కాని తమ యాసనములనుండి లేవలేకపోయిరి. అనగా నతని తేజోవిశేష ముచే హఠాత్తుగా మనస్సుచేతనే లేచిరి కాని శరీరముచే లేవఁజాలకపోయిరి.॥2॥

శ్లో॥ స్వాచ్ఛన్ద్యమానన్దపరమ్పరాణాం
ఖైమీతమాలోక్య కిమప్యవాప।
మహారయం నిర్ఝరిణీవ వారా
మాసాద్య ధారాధరకేలికాలమ్॥

ప॥వి॥ స్వాచ్ఛన్ద్యమ్ । ఆనన్దపరమ్పరాణాం । భైమీ । తమ్ । ఆలోక్య । కిమ్ । అపి । అవాప । మహారయం । నిర్ఝరిణీ । ఇవ । వారామ్ । ఆసాద్య । ధారాధరకేలికాలమ్.

టీక॥ భైమీ = దమయన్తి, తమ్ = అనలుని, ఆలోక్య = చూచి, కిమపి = చెప్పశక్యముకాని, ఆనన్దపరమ్పరాణాం = ఆనన్దపరమ్పరలయొక్క, స్వాచ్ఛన్ద్యం = ఉచ్ఛృఙ్ఖలత్వమును, నిర్ఝరణీ = పర్వతనది, ధారాధర కేళికాలమ్; ధారాధర = మేఘములకు, కేళికాలమ్ = క్రీడాకాలమైనవర్ష సమయమును, ఆసాద్య = పొంది, వారాం = ఉదకములయొక్క, మహారయమివ = గొప్పవేగమునువలె, ఆప = పొందినది.

సమాసములు :

స్వాచ్ఛన్ద్యమ్ : స్వచ్ఛన్దస్య భావః = స్వాచ్ఛన్ద్యమ్.

ఆనన్దపరమ్పరాణాం : ఆనన్దస్య పరమ్పరాః = ఆనన్దపరమ్పరాః. తాసామ్ = ఆనన్దపరమ్పరాణామ్.

ధారాధరకేలికాలమ్ : ధారాధరణాం కేలిః = ధారాధరకేలిః. ధారాధరకేలేః కాలః = ధారాధరకేలికాలః. తమ్ = ధారాధరకేలికాలమ్.

భావము :

ఆ దమయన్తి నలునిఁ జూచి, యడ్డు లేని యానన్దపరమ్పరను; సెలయేఱు వర్షకాలమున నీటివేగమునుఁ బొందినట్లు పొందినది. ॥౮॥

శ్లో॥ తత్రైవ మగ్నా యదపశ్యదగ్రే
నాస్యా దృగస్యాఙ్గమయాస్యదన్యత్।
నాఽదాస్య దస్యై యది బుద్ధిధారాం
విచ్ఛిద్య విచ్ఛిద్య చిరాన్నిమేషః॥ ౯

ప॥వి॥ తత్ర । ఏవ । మగ్నా । యత్ । అపశ్యత్ । అగ్రే । న । అస్యాః । దృక్ । అస్య । అఙ్గమ్ । అయాస్యత్ । అన్యత్ । న । అదాస్యత్ । అస్యై । యది । బుద్ధిధారాం । విచ్ఛిద్య । విచ్ఛిద్య । చిరాత్ । నిమేషః ।

టీక॥ అస్యాః = ఈదమయన్తియొక్క, దృక్ = దృష్టి, అస్య = ఈనలుని యొక్క, యత్ = ఏ, అఙ్గం = అవయవమును, అగ్రే = మొదట, అపశ్యత్ = చూచెనో, తత్రైవ = ఆయవయవమునందే, మగ్నాసతీ = నాటుకొనినదై, అన్యత్ = వేఱైన, అఙ్గం = అవయవమును, నాఽయాస్యత్ = పొందియుండదు, నిమేషః = ఱెప్పపాటు, చిరాత్ = చాలకాలము, విచ్ఛిద్య విచ్ఛిద్య = విరమించి విరమించి, బుద్ధిధారాం = జ్ఞానధారను, అస్యై = ఈదృష్టికి, నాఽదాస్యత్ = ఈయకయున్నచో, జ్ఞానధారను రెప్పపాటు ఇచ్చినందువలననే యొక యవయవమందు నాటుకొనిన దమయన్తి దృష్టి మఱియొక యవయవమునకు మఱలినది.

భావము :

దమయన్తి దృష్టి తొలుత నలునియొక్క యే యవయవముపై నాటుకొనినదో, దానియందే లగ్నమై పోయినది. కాని చాలకాలము వరకును, ఆగి, ఆగి ఱెప్పపాటు దృష్టికి జ్ఞానము నిచ్చుటవలన నా దృష్టి మఱియొక యవయవము వైపు మరలినది. కాని మఱి యొక యవయవమునుఁ జూడవలయు నను కోరికతో దృష్టి మఱలలేదు. ఏల యనగా ఆ తొలుతచూచిన యవయము నెంత చూచినను తనివితీరలేదు. ఎందువలననగా నది మిక్కిలి యందమై యున్నది. ఇట్లు, ఒక యఙ్గమునందే యింత తడవైనచో తక్కిన యఙ్గములనుఁ జూచుట కెంత తడ వేర్పడునో చెప్ప శక్యముగాదు. అనగా నలుని యొక్కొక్క యవయవము మిక్కిలి సౌన్దర్యయుక్తము లని భావము॥౯॥

శ్లో॥ దృశాఽపి సాఽలిఙ్గితమఙ్గమస్య
జగ్రాహ నాగ్రావగతాఙ్గహర్షైః।
అఙ్గాన్తరేఽనన్తరమీక్షితే తు
నివృత్య సస్మార న పూర్వదృష్టమ్॥ ౧౦

ప॥వి॥ దృశా । అపి । సా । ఆలిఙ్గితం । అఙ్గమ్ । అస్య । జగ్రాహ । న । అగ్రావగతాఙ్గహర్షైః । అఙ్గాన్తరే । అనన్తరమ్ । ఈక్షితే । తు । నివృత్య । సస్మార । న । పూర్వదృష్టమ్.

టీక॥ సా = ఆదమయన్తి, దృశా = దృష్టిచే, ఆలిఙ్గితం = కౌగలింపఁబడిన అనగాపొందబడిన, అస్య = ఈనలునియొక్క, అఙ్గం = మఱియొక యఙ్గమును, అగ్రావగతాఙ్గహర్షైః; అగ్ర = తొలుత, అవగత = గ్రహింపఁబడిన, అఙ్గ = అవయవమువలని, హర్షైః = సంతోషముతో, నజగ్రాహ = తెలిసికొనలేదు. అఙ్గాన్తరే = మఱియొకయవయవము, అనన్తరం = పిదప, ఈక్షితేసతి = ఎట్లనోచూపఁబడగా, నివృత్య = మఱలి, పూర్వదృష్టమ్ = ముందుఁజూడఁబడిన అవయవమును, ననస్మార = స్మరించలేదు.

సమాసములు:

అగ్రావగతాఙ్గహర్షైః : అగ్రే అవగతం = అగ్రావగతం. అగ్రావగతం చ తత్ అఙ్గం చ = అగ్రావగతాఙ్గం. అగ్రావగతాఙ్గేన హర్షాః = అగ్రావగతాఙ్గహర్షాః. తైః = అగ్రావగతాఙ్గహర్షైః.

అఙ్గాన్తరే : అన్యత్ అఙ్గం అఙ్గాన్తరం తస్మిన్. అఙ్గాన్తరే.

పూర్వదృష్టమ్ : పూర్వం దృష్టం = పూర్వదృష్టమ్.

భావము :

ఆ దమయన్తి తన కంటికి అనిన నలునియొక్క మఱియొక యవయవమును, తొలుతఁ జూచిన యవయవము వలనఁ గల్గిన హర్షాతిశయముచే గ్రహింపలేదు. ఒక వేళ యాయవయవమును గ్రహించినను మఱల ముందుఁ జూచిన యవయవమును స్మరించలేదు. అతని యొక్క యొక్కొక్క యవయవము, ఒక్కొక్కదానికంటెను మిక్కిలి రమ్యముగా నుండుటవలన నా యవయవమును మిక్కిలి యాసక్తిచేఁ జూచుటవలన మఱియొక యవయవము దృష్టికిఁ దగిలినను గ్రహింపఁబడకపోవుటయు నట్లు గ్రహించినను దాని యందలి యాసక్తిచే తొలుత గ్రహించిన యవయవమును మఱచుటయు సంభవించినది. అనగా నలుని యవయవము లన్నియు లోకోత్తర సౌన్దర్యము గల్గి యున్నవని యాశయము. ॥౧౦॥

శ్లో॥ హిత్వైకమస్యాపఘనం విశన్తీ
తద్దృష్టిరఙ్గాన్తరభుక్తిసీమామ్।

చిరం చకారోభయలాభలోభాత్
స్వభావలోలాగతమాగతం చ ॥ ౧౧

ప॥వి॥ హిత్వా । ఏకమ్ । అస్య । అపఘనం । విశన్తీ । తద్దృష్టిః । అఙ్గాన్తర భుక్తిసీమామ్ । చిరం । చకార । ఉభయలాభలోభాత్ । స్వభావలోలా। గతమ్ । ఆగతం । చ.

టీక॥ స్వభావలోలా; స్వభావ = స్వభావముచే, లోలా = చఞ్చలమైన, తద్దృష్టిః; తత్=ఆదమయన్తియొక్క, దృష్టిః =దృష్టి, అస్య = ఈ నలునియొక్క, ఏకం = ఒకటైన, అపఘనం = అవయవమును, హిత్వా=వదలి, అఙ్గాన్తరభుక్తిసీమామ్; అఙ్గాన్తర = మఱియొకయవయవముయొక్క, భుక్తి = అనుభోగము అనగా ఆలోకనముయొక్క, సీమాం=మర్యాదను, అనగాఎల్లను, విశన్తీ=ప్రవేశించుచు, ఆగగామఱియొకయవయవమును చూచుచు, ఉభయలాభలోభాత్; ఉభయ = రెంటియొక్క,లాభ=లాభమందు,లోభాత్=ఆశవలన, చిరం=చిరకాలము, గతం=పోకను, ఆగతంచ =రాకను, అనగారాకపోకలను, చకార = చేసినది.

సమాసములు:

తద్దృష్టిః : తస్యాః దృష్టిః=తద్దృష్టిః.

అఙ్గాన్తరభుక్తిసీమామ్ : అన్యత్ అఙ్గమ్ = అఙ్గాన్తరం. అఙ్గాన్తరస్య భుక్తిః=అఙ్గాన్తరభుక్తిః.అఙ్గాన్తరభుక్తేః సీమా=అఙ్గాన్తరభుక్తిసీమా.తామ్= అఙ్గాన్తరభుక్తిసీమామ్.

ఉభయలాభలోభాత్ : ఉభయస్య లాభః = ఉభయలాభః. ఉభయలాభస్య లోభః=ఉభయలాభలోభః=తస్మాత్. ఉభయలాభలోభాత్.

స్వభావలోలా : స్వభావేన లోలా=స్వభావలోలా.

భావము :

ఆ దమయన్తి దృష్టి స్వభావముగనే చఞ్చలము. ఇక నిష్టమైన విషయమును చూచునపు డెంత చఞ్చలమో చెప్పఁ బని లేదు. అట్టి దమయన్తియొక్క

దృష్టి నలునియొక్క యొక యవయవమును వదలి మఱి యొక్క యవయవమును భోగించుట కను వైన స్థలమును పొందుచు, రెండు అవయవములును రమ్యములుగా నుండుటవలన చిరకాలము రెంటినిఁ బొందవలయు నను నాశచే క్రొత్త యఙ్గముపై మోజుచే మొదటఁ జూచిన యవయవమును వదలిపెట్టి కొంత వెళ్లుటను మఱల వెనకటి యవయవముపై మోజుచే మఱలుటనుఁ జేయు చుండినది. ॥౧౧॥

శ్లో॥ నిరీక్షితఞ్చాఙ్గమవీక్షితఞ్చ
దృశా పిబన్తీ రభసేన తస్య।
సమానమానన్దమియం దధానా
వివేద భేదం న విదర్భసుభ్రూః॥ ౧౨

ప॥వి॥ నిరీక్షితం । చ । అఙ్గం । అవీక్షితం । చ । దృశా । పిబన్తీ । రభసేన । తస్య । సమానమ్ । ఆనన్దమ్ । ఇయం । దధానా । వివేద । భేదం । న । విదర్భసుభ్రూః.

టీక॥ ఇయం = ఈ, విధర్భసుభ్రూః = విదర్భదేశపు సుందరి, తస్య = ఆ నలునికి సంబంధించిన, నిరీక్షితం = చూడఁబడినదియు, అవీక్షితంచ = చూడఁబడనిదియు నగు, అఙ్గం = అవయవమును, దృశా = దృష్టిచే, రభసేన = వేగముతో, పిబన్తీ = ఆశతో చూచుచు, సమానం = సమానమైన, ఆనన్దం = ఆనన్దమును, దధానా = ధరించుచు, భేదం = వివేచనను, అనగా నిది ముందుఁ జూడిఁబడినది, ఇది ముందుఁ జూడఁబడలేదని వివేచనను, న వివేద = తెలిసికొనలేదు.

సమాసములు:

అవీక్షితం : న వీక్షితం = అవీక్షితం. తత్ = అవీక్షితం.

విదర్భ సుభ్రూః : విదర్భాణాం సుభ్రూః = విదర్భ సుభ్రూః.

భావము :

ఈ దమయన్తి నలునికి సంబంధించిన యవయవములలో చూచినదానిని చూడనిదానిని వేగముగా ఆశతో చూచుచు సమానమైన యానందము నునుభ

వించినదై యిది ముందుఁ జూడఁబడినది. యిది ముందుఁజూడఁబడనిది యనెడు వివేచనను అనగా తారతమ్యమును తెలిసికొనలేదు. అవయవము లన్నియు నిర్దోషము లైనందువలన నపూర్వములుగనే యుండినవి. ॥౧౨॥

శ్లో॥ సూక్ష్మే ఘనే నైషధకేశపాశే
నిపత్య నిష్యన్దతరీభవద్భ్యామ్।
తస్యానుబన్ధం న విమోచ్య గన్తు
మపారి తల్లోచనఖఞ్జనాభ్యామ్॥ ౧౩

ప॥వి॥ సూక్ష్మే । ఘనే । నైషధకేశపాశే । నిపత్య । నిష్యన్దతరీభవద్భ్యామ్ । తస్య । అనుబన్ధం । న । విమోచ్య । గన్తుమ్ । అపారి । తల్లోచన ఖఞ్జనాభ్యామ్.

టీక॥ సూక్ష్మే = సూక్ష్మమైనదియు, ఘనే = దట్టమైనదియునగు, నైషధకేశపాశే; నైషధ = నలునియొక్క, కేశపాశే = కేశకలాపమందును, కేశములనెడి బంధనము నందును; నిపత్య = పడి, నిష్యన్దతరీభవద్భ్యామ్ = ఆశ్చర్యమువలనను, బంధనమున తగుల్కొనుటవలనను నిశ్చలము లైన, తల్లోచనఖఞ్జనాభ్యాం; తత్ = ఆదమయన్తియొక్క, లోచనఖఞ్జనాభ్యాం = నేత్రములనెడికాటుక పిట్టలచే, తస్య = ఆకేశపాశమునకు సంబంధించిన, అనుబంధం = సంసర్గమును, బంధనమును, విమోచ్య = విభజింపఁజేసుకొని, గన్తుం = వెళ్లుటకు, నాఽఽపారి = శక్యములేక యుండుట (ఏర్పడినది).

వి॥ నలుని కేశపాశము శ్లేషచే బంధనముగా, అనగా వలగా రూపింపఁ బడుటవలనను, అనుబంధమును, సంసర్గముగను రూపించుటవలనను శ్లిష్టరూపకము.

సమాసములు :

నైషధకేశపాశే: నిషధానాం రాజా = నైషధః. నైషధస్య కేశపాశః = నైషధకేశపాశః. తస్మిన్ = నైషధకేశపాశే.

నిష్యన్దతరీభవద్భ్యామ్ : అత్యన్తం నిష్యన్దౌ = నిష్యన్దతరౌ. అనిష్యన్దతరౌ నిష్యన్దతరౌ సమ్పద్యమానౌ భవన్తౌ = నిష్యన్దతరీభవన్తౌ. తాభ్యాం = నిష్యన్దతరీభవద్భ్యామ్.

తల్లోచనఖఞ్జనాభ్యాం : తస్యాః లోచనే = తల్లోచనే తల్లోచనే ఏవ ఖఞ్జనౌ=తల్లోచనఖఞ్జనౌ. తాభ్యాం=తల్లోచనఖఞ్జనాభ్యాం.

భావము :

ఆ నలుని కేశపాశ మనెడి వలయందు నాశ్చర్యముచేతను, (నేత్ర పక్షమున) తగుల్కొనుటచేతను (ఖఞ్జనపక్షిపక్షమున) దమయన్తి కన్నులనెడి కాటుకపిట్టలు మిక్కిలి నిశ్చలము లైనవి అవి యా కేశపాశమునకు సంబంధించిన యనుబంధమును జాలబంధనమును విడిపించుకొని వెళ్లుటకు సమర్థములు కాలేకపోయినవి॥౧౩॥

శ్లో॥ భూలోకభర్తుర్ముఖపాణిపాద
పద్మైః పరీరమ్భమవాప్య తస్య।
దమస్వసుర్దృష్టిసరోజరాజి
శ్చిరం న తత్యాజ సబన్ధుబన్ధమ్॥ ౪౧

ప॥వి॥ భూలోకభర్తుః । ముఖపాణిపాదపద్మైః । పరీరమ్భమ్ । అవాప్య । తస్య । దమస్వసుః । దృష్టిసరోజరాజిః । చిరం । న । తత్యాజ । సబన్ధుబన్ధమ్ ।

టీక॥ దమస్వసుః = దముని చెల్లెలగు దమయన్తియొక్క, దృష్టిసరోజరాజిః; దృష్టి=దృష్టులనెడు, సరోజరాజిః = తామర పూలయొక్క పఙ్క్తి, భూలోకభర్తుః; భూలోక=భూలోకమునకు, భర్తుః = పాలకుఁడైన నలునియొక్క, ముఖపాణిపాదపద్మైః; ముఖ = మోము, పాణి = హస్తములు, పాద = పాదములు అనెడి, పద్మైః = పద్మములతో, పరీరమ్భం = ఆలిఙ్గనమును, అవాప్య = పొంది, సబన్ధుబన్ధమ్, సబన్ధు=సమానబంధువుల యందలి, బంధం=ఆసక్తిని, చిరం = చాలకాలము, నతత్యాజ=విడువలేదు.

సమాసములు :

భూలోకభర్తుః : భూరితి లోకః=భూలోకః. భూలోకస్య భర్తా = భూలోకభర్తా. తస్య=భూలోకభర్తుః.

ముఖపాణిపాదపద్మైః : ముఖం చ పాణీ చ పాదౌ చ = ముఖపాణి పాదం. ముఖపాణిపాదమేవ పద్మాని = ముఖపాణిపాదపద్మాని. తైః = ముఖపాణి పాదపద్మైః.

దమస్వసుః దమస్యస్వసా = దమస్వసా. తస్యాః = దమస్వసుః

దృష్టిసరోజరాజిః : దృష్టయ ఏవ సరోజాని = దృష్టిసరోజాని. దృష్టి సరోజానాం రాజిః = దృష్టిసరోజరాజిః.

సబంధుబంధమ్ : సమానాః బంధవః = సబంధవః. సబంధుషు బంధః = సబంధుబన్ధః. తమ్ = సబన్ధుబన్ధమ్.

భావము :

దమయన్తియొక్క దృష్టులనెడి సరోజములు నలునియొక్క మోము, హస్తములు పాదము లనెడి పద్మములను కౌగలించుకొని వాని సమానబంధు త్వముచే నేర్పడిన బంధమును చాలకాలము వదలలేదు. అనగా దమయన్తి చూపులు సరోజములు. నలుని మోమును హస్తములును పాదములును పద్మములు కానవివిసబంధువులైనవి॥౧౪॥

శ్లో॥ తత్కాలమానన్దమయీభవన్తీ
భవత్తరానిర్వచనీయమోహా,
సా ముక్తసంసారిదశా రసాభ్యాం
ద్విస్వాదముల్లాసమభుఙ్క్త మృష్టమ్॥ ౧౫

ప॥వి॥ తత్కాలమ్ । ఆనన్దమయీ । భవన్తీ । భవత్తరానిర్వచనీయమోహా ।
సా । ముక్తసంసారిదశార సాభ్యాం । ద్విస్వాదమ్ । ఉల్లాసమ్ ।
అభుఙ్క్త । మృష్టమ్.

టీక॥ తత్కాలమ్ = ఆకాలమునందు, ఆనన్దమయీ = ఆనన్దస్వరూపురాలుగ, భవన్తీ = అగుచు, భవత్తరానిర్వచనీయమోహా, భవత్తర = అతి శయముగానగుచున్న, అనిర్వచనీయ = చెప్పశక్యముగాని, మోహః = మోహముగల్గిన, సా = ఆదమయన్తి, ముక్తసంసారిదశారసాభ్యాం;

ముక్త = ముక్తునియొక్కయు, సంసారి = సంసారియొక్కయు, దశా = అవస్థలయందలి, రసాభ్యాం = రుచులచేత. ద్విస్వాదం = రెండు ఆస్వాదములుగల్గిన, మృష్టం = శుద్ధమైన, ఉల్లాసం = ఉల్లాసమును, అభుజ్క = అనుభవించినది.

సమాసములు :

తత్కాలమ్ : స చాసౌ కాలశ్చ = తత్కాలః. తమ్ = తత్కాలమ్.

అనన్దమయీ : ఆనన్దస్య వికారః = ఆనన్దమయీ.

భవత్తరానిర్వచనీయమోహా: అతిశయేన భవన్ = భవత్తరః. నిర్వక్తుం శక్యః = నిర్వచనీయః. న నిర్వచనీయః = అనిర్వచనీయః. అనిర్వచనీయశ్చాసౌ మోహశ్చ = అనిర్వచనీయమోహః. భవత్తరః అనిర్వచనీయమోహః యస్యాస్సా = భవత్తరానిర్వచనీయమోహా.

ముక్తసంసారిదశారసాభ్యామ్ : ముక్తశ్చ సంసారీచ = ముక్తసంసారిణౌ. ముక్తసంసారిణోః దశే = ముక్తసంసారిదశే. ముక్తసంసారిదశయోః రసౌ = ముక్తసంసారిదశారసౌ. తాభ్యాం = ముక్తసంసారిదశారసాభ్యామ్.

ద్విస్వాదమ్: ద్వౌ స్వాదౌ యస్య సః = ద్విస్వాదః. తమ్ = ద్విస్వాదమ్.

భావము :

నలునిఁ జూచుటచేఁ గల్గిన సంతోషభరముతో నా దమయన్తి యానన్దస్వరూపురాలై చెప్పశక్యముగాని మోహావేశము ననుభవించినది. ఒక వైపు ఆనన్దము, మఱియొక వైపు అతిశయమైన మోహము గల్గినది. ఆనందముచేత మోక్షము పొందిన వ్యక్తియొక్క దశయందలి స్వారస్యానుభూతి, మోహముచేత సంసారమందలి వ్యక్తియొక్క దశయందలి యనుభూతి, యను రెండు రుచులతోఁ గూడిన యుల్లాసమును దమయన్తి యనుభవించినది. అనగా నామె యొక వైపు ఆనందమును మఱి యొక వైపు మోహము ననుభవించిన దని యాశయము. ॥౧౩॥

శ్లో॥ దూతే నలశ్రీభృతి భావిభావా
కలఙ్కనీయం జనితేతి నూనం।

న సంవ్యధాన్నైషధకాయమాయం
విధిః స్వయం దూతమిమాం ప్రతీన్ద్రమ్॥ ౧౬

ప॥వి॥ దూతే । నలశ్రీభృతి । భావిభావా । కలఙ్కినీ । ఇయం । జనితా । ఇతి । నూనం । న । సంవ్యధాత్ । నైషధకాయమాయం । విధిః । స్వయం । దూతమ్ । ఇమాం । ప్రతి । ఇన్ద్రమ్.

టీక॥ నలశ్రీభృతి; నలశ్రీ = నలునిశోభవంటిశోభను, భృతి = ధరించిన, దూతే = దూతయందు, భావిభావా; భావి = కలుగఁగల, భావా = అనురాగి ముతో కూడిన, ఇయం = ఈదమయన్తి, కలఙ్కినీ = ప్రవతభఙ్గమను కలఙ్కము గలదిగా, జనితా = కాగలదు, ఇతి = అనితలంచి, విధాతా = బ్రహ్మ, ఇమాంప్రతి = ఈదమయన్తిని(గూర్చి), నైషధకాయమాయం; నైషధ = నలునియొక్క, కాయ = శరీరమను, మాయం = కపటముగల్గిన, అనగా నలరూపమును ధరించిన, స్వయం = సాక్షాత్తుగా, ఇన్ద్రం = ఇన్ద్రుని, దూతం = దూతగా, నసంవ్యధాత్ = కల్పించలేదు. నూనం = నిశ్చయము.

వి॥ ఇచ్చట 'నూనమ్' అను వ్యఞ్జక మున్నను ఇది యుత్ప్రేక్షకాదు. ఇది వస్తు విచారసందర్భమున ప్రయుక్తము.

సమాసములు :

నలశ్రీభృతి: నలస్యశ్రీః = నలశ్రీః. నలశ్రియం బిభర్తీతి = నలశ్రీభృత్. తస్మిన్ = నలశ్రీభృతి.

కలఙ్కినీ : కలఙ్కః అస్యాః అస్తీతి = కలఙ్కినీ.

నైషధకాయమాయం : నిషధానాం రాజా = నైషధః. నైషధస్య కాయః = నైషధకాయః. నైషధకాయ ఏవ మాయా యస్య సః = నైషధకాయమాయః. తం = నైషధకాయమాయమ్.

భావము :

బ్రహ్మ దమయంతికి పాతివ్రత్యభఙ్గము కాకయుండుటకై నలుని సాదృశ్యము గల మఱి యొకనిని దూతగా నియమింపక, యచ్చమైన నలునే దూతగా నియమించినాడు. ఏల యనగా నలునియం దామె కనురాగము కలుగగలదను సంగతి ముందే తెలుసును. కాన నా నలుని పోలికతో నింద్రుని దూతగా నియ

మించి యున్నచో, నలుని పోలిక యా యింద్రునియందు,గాంచి యామె యతని యం దనురక్తురాలై వ్రతభఙ్గమును బొంది యుండెడిది. దీనిని ఆలోచించియే బ్రహ్మ యచ్చపునలునే దూతగా నియమించెను. అందువల నామెకు నట్టి నలుని యందు ననురాగమేర్పడినను నతడు వస్తుస్థితియందు నలుఁడే గాన నామెకు వ్రతభఙ్గము తప్పినది. అనగా నీ వ్రతభఙ్గదోషమును తప్పించుటకొఱకే బ్రహ్మ యింద్రునకు తానే నలవేషమున దూత కావలయు ననుబుద్ధిని గల్పించలే దని భావము. ॥౧౭॥

శ్లో॥ పుణ్యే మనః కస్య మునేరపి స్యాత్
ప్రమాణమాస్తే యదఘేఽపి ధావత్।
తచ్చిన్తి చిత్తం పరమేశ్వరస్తు
భక్తస్య హ్రృష్యత్కరుణో రుణద్ధి॥ ౧౮

ప॥వి॥ పుణ్యే । మనః । కస్య । మునేః । అపి । స్యాత్ । ప్రమాణమ్ । ఆస్తే । యత్ । అఘే । అపి । ధావత్ । తచ్చిన్తి । చిత్తం । పరమేశ్వరః । తు । భక్తస్య । హ్రృష్యత్కరుణః । రుణద్ధి.

టీక॥ మునేరపి = విషయపరిత్యాగముగావించినయతియైనను, కస్య = ఎవనికి, మనః = మనస్సు, పుణ్యే = పవిత్రమైనవిషయమందే, ప్రమాణం = నిశ్చయమునొసంగునదిగా, స్యాత్ = అగును? యత్ = ఏలయనగా, అఘేఽపి = పాపమందును, ధావత్ = ఆలోచింపకయేపరుగిడునదిగా, (తత్ = ఆమనస్సు) ఆస్తే = ఉన్నది. (కిన్తు = మఱేమనగా) హ్రృష్యత్కరుణః; హ్రృష్యత్ = ఉదయించిన, కరుణః = దయగల్గిన, పరమేశ్వరః = పరమేశ్వరుఁడు, తచ్చిన్తి; తత్ = ఆపాపమును, లేదా ఆపరమేశ్వరుని, చిన్తి = ఆలోచించునట్టి, భక్తస్య = భక్తుని యొక్క, చిత్తం = మనస్సును, రుణద్ధి = వారించుచున్నాడు.

సమాసములు :

తచ్చిన్తి : తత్ చిన్తయతీతి = తచ్చిన్తి. తత్ = తచ్చిన్తి.

హ్రృష్యత్కరుణః : హ్రృష్యన్తీ కరుణా యస్య సః = హ్రృష్యత్కరుణః.

భావము :

ఒకవేళ యింద్రుడు నలుని వేషమున వచ్చిన నతనియం దభిలాష లేని యీ దమయన్తికి వ్రతభఙ్గము కాదని చెప్ప వీలులేదు. ఏల యనగా విషయములను పరిత్యజించి సన్న్యాసి యైన మునికిఁ గూడ పుణ్యవిషయముల యందే మనస్సు ప్రవర్తించు నని చెప్పసాధ్యము కాదు. ఇఁక విషయాసక్తి గల దమయన్తియొక్క విషయమునఁ జెప్ప నవసర మేమున్నది. పాపకార్య ములయందును వివేచన చేయకయే యట్టియతియొక్క మనస్సు ప్రవర్తిం చును. కావున దయామయుఁడైన పరమేశ్వరుడే పాపచింతనుఁ జేయుచున్న వారి మనస్సును, లేదా, తన్నుధ్యానించుచున్నవారి మనస్సును పాపకృత్య ములకుఁ బోనీయక నివారించుచుండును. కావున నింద్రుడు నలుని దూతగా పంపుట దైవవిలసితమే కాని యింద్రుని యాలోచనవలన జరిగినది గాదు॥౧౭॥

శ్లో॥ సాలీకదృష్టేమదనోన్మదిష్ణు
ర్యథాఽఽపశాలీనతయా న మౌనం।
తథైవ తథ్యేఽపి నలే న లేభే
ముగ్ధేషు కః సత్యమృషావివేకః॥ ౧౮

ప॥వి॥ సా । అలీకదృష్టే । మదనోన్మదిష్ణుః । యథా । ఆప । శాలీనతయా। న । మౌనం । తథా । ఏవ । తథ్యే । అపి । నలే । న । లేభే । ముగ్ధేషు । కః । సత్యమృషావివేకః।

టీక॥ మదనోన్మదిష్ణుః = కామముచేతనున్మాదశీలముగల్గిన, సా = ఆదమయన్తి, యథా = ఎట్లు, అలీకదృష్టే; అలీక = అసత్యముగా, దృష్టే = చూడఁ బడిన, నలే = నలునివిషయమున, శాలీనతయా = బిడియముచే, మౌనం = మౌనమును, నాఽఽప = పొందలేదో, తథైవ = అట్లే, తథ్యే ఽపి = సత్యమైనవాడైనను, నలే = నలునియందు, మౌనం = మౌన మును, నలేభే = పొందలేదు. ముగ్ధేషు = మదనోన్మాదముగలవారియందు, సత్యమృషావివేకః; సత్య = ఇదిసత్యము, మృషా = ఇదియసత్యముఅను, వివేకః = వివేచన, కః = ఎక్కడిది.

సమాసములు :

అలీకదృష్టే : అలీకం దృష్టః = అలీకదృష్టః. తస్మిన్ = అలీకదృష్టే.

మదనోన్మదిష్ణుః : మదనేన ఉన్మదిష్ణుః = మదనోన్మదిష్ణుః.

సత్యమృషావివేకః : సత్యం చ మృషా చ = సత్యమృషా. సత్యమృషా ఇతి వివేకః = సత్యమృషావివేకః.

భావము :

ఉన్మత్తురాలైన ఆ దమయన్తి యసత్యనలునియం దెట్లు బిడియముచే మౌనమును వహింపలేదో, యటే సత్యనలునియందును మౌనమును వహింపలేదు. సత్యనలునియందు నిట్లు బిడియము వీడి వర్తించుట యనుచితము గాదు. ఏలయనగా నున్మాదుల విషయమున సత్యాఽసత్యవివేచన యెక్కడిది? కావున సత్యనలుని విషయమున నామెబిడియము వీడి వర్తించుట దోషము కాదు.॥౧౮॥

శ్లో॥ వ్యర్థీభవత్భావపిధానయత్నా
స్వరేణ సాఽథ శ్లథగద్గదేన।
సఖీజనే సాధ్వససన్నవాచి
స్వయం తమూచే నమదాననేందుః॥ ౧౯

ప॥వి॥ వ్యర్థీభవద్భావపిధానయత్నా । స్వరేణ । సా । అథ । శ్లథగద్గదేన । సఖీజనే । సాధ్వససన్నవాచి । స్వయం । తమ్ । ఊచే । నమదాననేందుః.

టీక॥ అథ = ఆనన్దమోహములననుభవించినపిదప; వ్యర్థీభవద్భావపిధానయత్నా: వ్యర్థీభవత్ = నిష్ఫలమగుచున్న, భావపిధాన = భావములనుమఱుగుపఱచుటయందు, యత్నా = ప్రయత్నముఁగల్గిన, సా = ఆదమయన్తి, సఖీజనే = చెలికత్తెలు, సాధ్వససన్నవాచి; సాధ్వస = భయముతో, సన్న = కుణ్ఠితమైన, వాచి = వాక్కుగరవారుకాగా, నమదాననేన్దుః; నమత్ = వాలిన, ఆననేన్దుః = ముఖచంద్రునిగలదై, శ్లథగదదేన;

శ్లథ=శిథిలమును. గద్గద =తెగినదియనగు, స్వరేణ= స్వరముతో, తం=ఆనలుని, ఊచే=చెప్పినది.

సమాసములు :

వ్యర్థీభవద్భావపిధానయత్నా : అవ్యర్థః వ్యర్థః సమ్పద్యమానః భవన్=వ్యర్థీభవన్. భావానాం పిధానం=భావపిధానం. భావపిధానే యత్నః =భావపిధానయత్నః. వ్యర్థీభవన్ భావపిధానయత్నః యస్యాస్సా = వ్యర్థీభవద్భావపిధానయత్నా.

శ్లథగద్గదేన : శ్లథశ్చాసౌ గద్గదశ్చ = శ్లథగద్గదః = తేన శ్లథగద్గదేన.

సఖీజనే : సఖ్య ఏవ జనః=సఖీజనః. తస్మిన్=సఖీజనే.

సాధ్వససన్నవాచి : సాధ్వసేన సన్నా = సాధ్వససన్నా. సాధ్వససన్నా వాక్ యస్య సః=సాధ్వససన్నవాక్. తస్మిన్=సాధ్వససన్నవాచి.

నమదాననేన్దుః : ఆననమేవ ఇందుః=ఆననేన్దుః. నమన్ ఆననేందుః యస్యాస్సా=నమదాననేన్దుః.

భావము :

ఆ దమయన్తి నలునిఁ జూడగనే యొక వైపు బ్రహ్మానన్దమును మఱియొక వైపు మహామోహమునుఁ జెంది ముక్తునియొక్కయు, సంసారియొక్కయు దశలలోని రసాస్వాదములను రెంటిని ననుభవించినది. అట్టి తరుణమునం దామె తనయందు నేర్పడు భావములను మఱుగుపరచుకొనలేకపోయినది. చెలికత్తె లంతఃపురమునకు నలుఁడురాగనే, తత్తరపాటుఁజెంది పలుకలేకపోయిరి అందువలన దమయన్తి తానే లజ్జచే తల వాల్చినదై తొట్రుపాటుఁ జెందిన కణ్ఠముతో నలునిఁగూర్చి చెప్పినది॥౧౯॥

శ్లో॥ నత్వా శిరోరత్నరుచాఽపి పాద్యం
సమ్పాద్యమాచారవిదాతిథిభ్యః।
ప్రియాక్షరాలీరసధారయాఽపి
వైధీ విధేయా మధుపర్కతృప్తిః॥ ౨౦

ప॥వి॥ నత్వా । శిరోరత్నరుచా । అపి । పాద్యం । సమ్పాద్యమ్ । ఆచారవిదా । అతిథిభ్యః । ప్రియాక్షరాలీరసధారయా । అపి । వైధీ । విధేయా । మధుపర్కతృప్తిః ।

టీక॥ ఆచారవిదా = ఆచారమును దెలిసినగృహస్థునిచే, అతిథిభ్యః = అతిథులకై, నత్వా = నమస్కరించి, శిరోరత్నరుచాఽపి = శిరస్సునందున్న రత్నముల కాంతిచేతనైనను, పాద్యం = పాదములకు నుదకము, సమ్పాద్యం = కల్పింపఁదగినది. (కిఞ్చ = మఱియు) ప్రియాక్షరాలీరసధారయాపి; ప్రియాక్షరాలీ = ప్రియవాక్యసమూహముచేఁగల్గు, రసధారయాఽపి = రసప్రవాహముచేతను, వైధీ = శాస్త్రవిహితమైన, మధుపర్కతృప్తిః; మధుపర్క = మధుపర్కముతోఁ కలిగెడి, తృప్తిః = తృప్తి, విధేయా = చేయఁదగినది.

సమాసములు :

శిరోరత్నరుచా: శిరసః రత్నం = శిరోరత్నమ్. శిరోరత్నస్య రుక్ = శిరోరత్నరుక్. తయా = శిరోరత్నరుచా.

ఆచారవిదా : ఆచారం వేత్తీతి = ఆచారవిత్. తేన = ఆచారవిదా.

ప్రియాక్షరాలీరసధారయా : అక్షరాణామాలీ = అక్షరాలీ. ప్రియా చ సా అక్షరాలీ చ = ప్రియాక్షరాలీ. రసస్యధారా = రసధారా. ప్రియాక్షరాల్యాః రసధారా = ప్రియాక్ష రాలీరసధారా. తయా = ప్రియాక్షరాలీరసధారయా.

వైధీ : విధినా ప్రాప్తా = వైధీ.

విధేయా : విధాతుం యోగ్యా = విధేయా.

మధుపర్కతృప్తిః : మధుపర్కేణ తృప్తిః = మధుపర్కతృప్తిః.

భావము :

గృహస్థుఁడు తన యొద్ద పాద్యాది సామగ్రి లేకపోయినను, నమస్కరించి తన శిరోరత్నపు కాంతులతో నతిథికొఱకుఁ బాద్యము నొసంగవలయును. అట్లే ప్రియవచనములనుండి చిందెడు మాధుర్యధారచే శాస్త్రవిహితమైన మధుపర్కతృప్తినిఁ గావింపవలయును. ॥౨౦॥

శ్లో॥ స్వాత్మాపి శీలేన తృణం విధేయం
దేయా విహాయాఽఽసనభూర్నిజాఽపి।
ఆనన్దబాష్పైరపి కల్ప్యమమ్భః
పృచ్ఛా విధేయా మధుభిర్వచోభిః॥ ౨౧

ప॥వి॥ స్వాత్మా । అపి । శీలేన । తృణం । విధేయం । దేయా । విహాయ । ఆసనభూమిః । నిజా । అపి । ఆనన్దబాష్పైః । అపి । కల్ప్యమ్ । అమ్భః । పృచ్ఛా । విధేయా । మధుభిః । వచోభిః.

టీక॥ కిఞ్చ = మఱియు, శీలేన = సత్స్వభావముచేతలేదాఆచారప్రమాణముచేత, స్వాత్మాఽపి = తనశరీరముకూడ, తృణం = గడ్డిపోచగా, విధేయం = చేయఁదగినది. అనగానర్పింపఁదగినది. నిజాఽపి = తనదైనను, ఆసనభూః = కూర్చొనుస్థలము, విహాయ = వదలి, అనగానందుండిలేచి, దేయా = ఈయఁదగినది. ఆనన్దబాష్పైరపి = ఆనన్దమువలనికన్నీటిచే, అమ్భః = పాదోదకము, కల్ప్యం = చేయవలయును. మధుభిః = తేనెలొలుకు, వచోభిః = మాటలచే, పృచ్ఛా = కుశలప్రశ్న, విధేయా = చేయఁదగినది.

సమాసములు :

స్వాత్మా : స్వస్య ఆత్మా = స్వాత్మా.

ఆసనభూః : ఆసనస్య భూః = ఆసనభూః.

ఆనన్దబాష్పైః : ఆనందేన బాష్పాః = ఆనన్దబాష్పాః. తైః = ఆనన్దబాష్పైః.

భావము :

ఆచారప్రమాణమును బట్టి లేదా సత్స్వభావముననుసరించి, యతిథికి తన శరీరమును గూడ గడ్డిపోచ వలె నర్పింపవలయును. తాను కూర్చొనిన స్థలమును వదలి లేచి దానిని నతిథికొసంగవలమును. ఆనన్దబాష్పములచే పాద్యాదుల నొసంగవలయును. తియ్యని మాటలచే కుశలప్రశ్నను గావించి మధుపర్క

మొసంగవలయును. తన యొద్ద శాస్త్రప్రకార మాతిథ్య మొసంగుటకు సామగ్రి లేనపుడు పైవిధముగా నతిథిసత్కారములనుఁ గావింపవలయును. ఇది యనుకల్ప మనఁబడును. శాస్త్రీయముగాఁ జేయనపుడు యథాశక్తిగా జేయు పద్ధతి యనుకల్పము కాన నతిథిని నేవిధముగ నుపేక్షింపరాదు. ॥౨౧॥

శ్లో॥ పదోపహారేఽనుపక్రమతాఽపి
సమ్భావ్యతేఽపాం త్వరయాఽపరాధః।
తత్కర్తుమర్హాఞ్జలిసఞ్జనేన
స్వసంభృతిప్రాఞ్జలతాఽపి తావత్॥ ౨౨

ప॥వి॥ పదోపహారే । అనుపక్రమతా । అపి । సమ్భావ్యతే । అపాం । త్వరయా। అపరాధః । తత్ । కర్తుం । అర్హా । అఞ్జలిసఞ్జనేన । స్వసంభృతిప్రాఞ్జలతా । అపి । తావత్.

టీక॥ పదోపహారే = పాదములుకడుగువిషయమున, త్వరయా = శీఘ్రముగా, అపాం = ఉదకములను, అనుపక్రమతాఽపి = తేకయుండుటయు, అపరాధః = అపరాధముగా, సమ్భావ్యతే = భావింపఁబడుచున్నది. తత్ = అందువలన, అఞ్జలిసఞ్జనేన = రెండు హస్తములను జోడించుటచే. స్వసంభృతిప్రాఞ్జలతా; స్వసంభృతి = తన్నుసమాయత్తపఱచుటచేత, ప్రాఞ్జలతా = ఆర్జవమును, అనగాకౌశల్యములేకవర్తించుట, కర్తుం = చేయుటకు, అర్హాతావత్ = తగినది.

సమాసములు :

పదోపహారే : పదయోః ఉపహారః = పదోపహారః. తస్మిన్ = పదోపహారే.

అనుపక్రమతా : న ఉపక్రమతా = అనుపక్రమతా.

అఞ్జలిసఞ్జనేన : అఞ్జల్యోః సఞ్జనం = అఞ్జలిసఞ్జనం. తేన = అఞ్జలిసఞ్జనేన.

స్వసంభృతిప్రాఞ్జలతా: స్వస్యసంభృతిః = స్వసంభృతిః. స్వసంభృతేః ప్రాఞ్జలతా = స్వసంభృతిప్రాఞ్జలతా.

భావము :

పాద్యము తెచ్చుటలో తడ వొనర్చినను నపరాధముగా భావింపఁబడును. అందువలన చేతులు మోడ్చి తన్ను నతిథిసమీపమునందు నాయత్తపఱచుకొనుటచే, నిష్కపటముగావర్తింపవలయును. అనగా నాతిథ్యమును శాస్త్రప్రకారము చేయలేని సందర్భమున వినయముతో నతిథిచిత్తమును తృప్తిపఱచవలయును. లేనిచో పాపము సంభవించును. ॥౨౨॥

శ్లో॥ పురాపరిత్యజ్య మయాఽత్యసర్జి
స్వమాసనం తత్కిమితి క్షణన్న ।
అనర్హమప్యేతదలఙ్క్రియేత
ప్రయాతుమీహా యది చాన్యతోఽపి॥ ౨౩

ప॥వి॥ పురా । పరిత్యజ్య । మయా । అత్యసర్జి । స్వమ్ । ఆసనం । తత్ । కిమ్ । ఇతి । క్షణం । న । అనర్హమ్ । అపి । ఏతత్ । అలఙ్క్రియేత । ప్రయాతుమ్ । ఈహా । యది । చ । అన్యతః । అపి.

టీక॥ మయా = నాచే, స్వమ్ = నాదైన, ఆసనం = ఆసనము, పురా = పూర్వము, అనగా నిన్నుదర్శించినక్షణముననే, పరిత్యజ్య = వదలిపెట్టిలేచి, అత్యసర్జి = విడువఁబడినది. (తత్ = ఆ) ఏతత్ = ఈయాసనము, అనర్హమపి = అర్హముకాకపోయినప్పటికిని, యదివా = లేదా, అన్యతః = మఱియొకచోటికి, ప్రయాతుం = వెళ్లుటకు, ఈహావా = కోరికయున్నను, కిమితి = ఏల, క్షణం = క్షణకాలము, నాలఙ్క్రియేత = అలఙ్కరింపఁబడఁగూడదు?

సమాసములు :

అనర్హమ్ : నఅర్హం = అనర్హమ్.

భావము :

పూర్వము అనగా నిన్ను దర్శించి నపుడే నాయాసనమును వదలి లేచి దానిని నీకొసంగితిని. ఆ యీయాసనము నీకు అర్హముకాక పోయినను లేదా

మఱి యొక ప్రదేశమునకు వెళ్లుటకు నీకు కోరిక యున్నను క్షణకాల మేల దీని నలంకరింపగూడదు. భక్తజనుల ననుగ్రహించుట కిట నాసీనుఁడవు కమ్ము అని దమయన్తి నలునిఁ బ్రార్థించినది. ॥౨౩॥

శ్లో॥ నివేద్యతాం హన్త సమాపయన్తౌ
శిరీషకోశమ్రదిమాభిమానం ।
పదౌ కియద్దూరమిమౌ ప్రయాసే
నిధిత్సతే తుచ్ఛదయం మనస్తే॥ ౨౪

ప॥వి॥ నివేద్యతాం । హన్త । సమాపయన్తౌ । శిరీషకోశమ్రదిమాభిమానం । పదౌ । కియద్దూరమ్ । ఇమౌ । ప్రయాసే । నిధిత్సతే । తుచ్ఛదయం । మనః । తే.

టీక॥ శిరీషకోశమ్రదిమాభిమానం, శిరీషకోశ = దిరిసెనమొగ్గయొక్క, మ్రదిమా = మెత్తదనముయొక్క, అభిమానం = గర్వమును, సమాపయన్తౌ = సమాప్తిగావించునటువంటి, ఇమౌ పదౌ = ఈపాదములను, తుచ్ఛదయం = దయమాలినటువంటి, తే = నీయొక్క, మనః = మనస్సు, కియద్దూరం = ఎంతకాలము, ప్రయాసే = కష్టమునందు, నిధిత్సతే = ఉంచుటకుఁగోరుచున్నది. నివేద్యతాం = నివేదింపబడుగాక. హన్త = అయ్యో!

సమాసములు:

శిరీషకోశమ్రదిమాభిమానమ్ : శిరీషస్య కోశః = శిరీషకోశః. శిరీషకోశస్య మ్రదిమా = శిరీషకోశమ్రదిమా. శిరీషకోశమ్రదిమ్నః అభిమానః = శిరీషకోశమ్రదిమాభిమానః. తమ్ = శిరీషకోశమ్రదిమాభిమానమ్.

కియద్దూరమ్ : కియచ్చ తత్ దూరం చ = కియద్దూరం. తత్ = కియద్దూరమ్.

తుచ్ఛదయం : తుచ్ఛా దయా యస్య తత్ = తుచ్ఛదయం.

భావము :

దిరిసెన మొగ్గయొక్క మెత్తదనమువలని గర్వమును నీ పాదములు అపహరించుచున్నవి. అనగా దిరిసెనమొగ్గకంటెను నీపాదములుసుకుమారములు. అట్టి సుకుమారములైన నీపాదముల నెంత కాలము నీ కఠినమైన మనస్సు ప్రయాసపఱచును? అట్టి నీ పాదముల నొత్తి ప్రయాసను తీర్చుటకు నాకెప్పుడు భాగ్యము గల్గును? అనగా నన్నెప్పుడు వరింతు వని భావము. ॥౨౪॥

శ్లో॥ అనాయి దేశః కతమ స్త్వయాఽద్య
వస న్తముక్తస్య దశాం వనస్య ।
త్వదా ప్తసఙ్కేతతయా కృతార్థా
శ్రవ్యాఽపి నాఽనేన జనేన సంజ్ఞా॥ ౨౫

ప॥వి॥ అనాయి । దేశః । కతమః । త్వయా । అద్య । వసన్తముక్తస్య । దశాం । వనస్య । త్వదాప్తసఙ్కేతతయా । కృతార్థా । శ్రవ్యా । అపి । న । అనేన । జనేన । సంజ్ఞా ।

టీక॥ అద్య = ఇప్పుడు, త్వయా = నీచే, కతమః = ఏ, దేశః = దేశము, వసన్తముక్తస్య = వసన్తఋతువుచేవిడువఁబడిన, వనస్య = వనముయొక్క, దశాం = దశను, అనాయి = పొందింపఁబడినది? కిఞ్చ = మఱియు, త్వదాప్తసఙ్కేతతయా, త్వత్ = నీయందు, ఆప్త = పొందఁబడిన, సఙ్కేతతయా = సంబంధముగల్గియుండుటచే, కృతార్థా = సఫలమైన, సంజ్ఞా = పేరు, అనేనజనేన = ఈజనముచే,(ఈదమయన్తిచే), శ్రవ్యా = వినుటకర్హమైనదిగ, అపిన = కాదాయేమి.

సమాసములు :

వసన్తముక్తస్య : వసన్తేన ముక్తః = వసన్తముక్తః. తస్య = వసన్తముక్తస్య.

త్వదాప్తసఙ్కేతతయా : త్వయి ఆప్తః = త్వదాప్తః. త్వదాప్తః సఙ్కేతః యయా సా = త్వదాప్తసఙ్కేతా. త్వదాప్తసఙ్కేతాయాః భావః = త్వదాప్తసఙ్కేతతా. తయా = త్వదాప్తసఙ్కేతతయా.

కృతార్థా : కృతః అర్థః యయా సా=కృతార్థా.

భావము :

నీచే ఏ దేశము వసన్తముచే విడువఁబడిన వనముయొక్క దశనుఁ బొందింపఁబడినది? అనగా నేదేశము నీవలన శూన్యమైనది. అనగా నేది నీదేశము? నీకు సఙ్కేతమగుటచే సాఫల్యము నొందిన నీ పేరు నాకు వినఁదగినది కాదా? అనగా నీ నామధేయమేది?అని దమయన్తి నలుని ప్రశ్నించెను. ॥౨౪॥

శ్లో॥ తీర్ణః కిమర్ణోనిధిరేవ నైష
సురక్షితేఽభూదిహ యత్ప్రవేశః।
ఫలం కిమేతస్య తు సాహసస్య
న తావదద్యాఽపి వినిశ్చినోమి॥ ౨౫

ప॥వి॥ తీర్ణః । కిమ్ । అర్ణోనిధిః । ఏవ । న । ఏషః । సురక్షితే । అభూత్ । ఇహ । యత్రప్రవేశః । ఫలం । కిమ్ । ఏతస్య । తు । సాహసస్య । న । తావత్ । అద్య । అపి । వినిశ్చినోమి ।

టీక॥ సురక్షితే=చక్కగారక్షింపఁబడిన, ఇహ = ఈయన్తఃపురమునందు, ప్రవేశఃఅభూదితియత్=ప్రవేశముగల్గుట అనునది ఏదికలదో, తత్= అది, అర్ణోనిధిరేవ=సముద్రమే, తీర్ణోనకిమ్ = దాటఁబడినదిగాదా? కిన్తు=కాని, ఏతస్య=ఈ, సాహసస్య=సాహసమునకు, ఫలం = ఫలము, కిమ్=ఏమియని, అద్యాపితావత్=ఇప్పటికిని, ననిశ్చినోమి= నిశ్చయింపలేకయున్నాను.

వి॥ ఇచ్చట అన్తపురపుర్రప్రవేశ వాక్యార్థమునకును, అర్ణవతరణవాక్యార్థమునకును సామానాధికరణ్యము వాని సాదృశ్యము నాక్షేపించునుగాన, అసమ్భవద్వస్తుసంబంధ రూప మగు నిదర్శనాలఙ్కారము,

సమాసములు :

అర్ణోనిధిః : అర్ణసాం నిధిః=అర్ణోనిధిః

భావము :

చక్కగా రక్షింపఁబడిన యీ యంతః పురమునందు ప్రవేశము సముద్రము దాటుటతో సమానము. సముద్రము దాటుట యెంత దుష్కరమో యన్తఃపురమునుఁ బ్రవేశించుటయు నంత దుష్కరము. ఇట్టి సాహసమునకు ఫలమెద్దియో యెంత విమర్శించియు నిప్పటికిని గ్రహింపలేక యున్నాను, అని నలునితో దమయన్తి చెప్పుచున్నది. ॥౨౬॥

శ్లో॥ తవ ప్రవేశే సుకృతాని హేతుం
మన్యే మదక్ష్ణోరపి తావదత్ర ।
న లక్షితో రక్షిభటైర్యదాభ్యాం
పీతోఽసి తన్వా జితపుష్పధన్వా॥ ౨౭

ప॥వి॥ తవ । ప్రవేశే । సుకృతాని । హేతుం । మన్యే । మదక్ష్ణోః । అపి । తావత్ । అత్ర । నలక్షితః । రక్షిభటైః । యత్ । ఆభ్యాం । పీతః । అసి । తన్వా । జితపుష్పధన్వా ।

టీక॥ అథవా = లేదా, అత్ర = ఈయంతఃపురమునందు, తవ = నీకు, ప్రవేశే = ప్రవేశమునందు, మదక్ష్ణోః = నాకన్నులయొక్క, సుకృతాన్యపి = పుణ్యములుగూడ, తావత్ = అంతవరకును, (హేతుః = కారణము, యావత్ = ఎంతవరకు ఇతరహేతువు వినఁబడదో) హేతుం = కారణముగా, మన్యే = తలంతును. యత్ = ఏలయనగా, తన్వా = శరీరముచే, జితపుష్పధన్వా = జయింపఁబడినమన్మథునిగల్గిన, త్వం = నీవు, రక్షిభటైః = రక్షకభటులచే, నలక్షితస్సన్ = చూడఁబడకయే; ఆభ్యాం = నానేత్రములచే, పీతః = మిక్కిలియాశచేఁజూడఁబడినవాడుగా, అసి = అగుచున్నావు.

సమాసములు :

నలక్షితః : న లక్షితః = నలక్షితః.

రక్షిభటైః: రక్షిణశ్చ తే భటాశ్చ = రక్షిభటాః. తైః = రక్షిభటైః.

జితపుష్పధన్వా: పుష్పం ధనుః యస్య సః = పుష్పధన్వా. జితః పుష్పధన్వా యేన సః = జితపుష్పధన్వా.

భావము :

లేదానీకుఈః యన్తఃరపుప్రవేశమునకు నానేత్రములు చేసిన **పుణ్యములు** గూడ కారణము కావచ్చును. కావున, మన్మథుని జయించిన దేహము గల నీవు తొలుత రక్షకభటుల కన్నులలోఁ బడక నా నేత్రములచే మిక్కిలి యాశతోఁ జూడఁబడితివి. పుణ్యవిశేషము లేనిచో నెట్లు నీవంటి సుందరాకృతినిఁ జూడ గలను. ॥౨౭॥

శ్లో॥ యథాఽఽకృతిః కా చన తే యథా వా
దౌవారికాన్ధఙ్కరిణీ చ శక్తిః ।
రుచ్యో రుచీభిర్జితకాఞ్చనీభి
స్తథాఽసి పీయూషభుజాం సనాభిః॥ ౨౮

ప॥వి॥ యథా । ఆకృతిః । కాచన । తే । యథా । వా । దౌవారికాన్ధఙ్కరిణీ । చ।శక్తిః । రుచ్యః । రుచీభిః । జితకాఞ్చనీభిః । తథా । అసి।పీయూషభుజాం । సనాభిః.

టీక॥ యథా = ఎందువలన, తే = నీయొక్క, ఆకృతిః = ఆకారము, కాచన = అపూర్వమైనది, అనగా **అమానుషమైనది.** యథావా = ఎందువలన, దౌవారికాన్ధఙ్కరిణీ; దౌవారిక = ద్వారపాలకులను, అన్ధఙ్కరిణీ = దృష్టినిఁబ్రతిబంధించెడి, శక్తిశ్చ = శక్తియు, కాచన = అమానుషమైనది, (కిఞ్చ = మఱియు) జితకాఞ్చనీభిః = జయింపఁబడినపసుపుగల్గిన, రుచీభిః = కాన్తులచే, రుచ్యః = దేదీప్యమానుడవు, తథా = అందువలననగా, ఆకృతివలనను, కాన్తివలనను, పీయూషభుజాం = అమృతపానముఁగావించినదేవతలకు, సనాభిః = బంధువైనదివ్యపురుషుడవుగా భావింపఁదగియున్నావు.

సమాసములు :

దౌవారికాన్ధఙ్కరిణీ : ద్వారి నియుక్తాః = దౌవారికాః దౌవారికానామంధఙ్కరిణీ = దౌవారికాన్ధఙ్కరిణీ.

జితకాఞ్చనీభిః : జితా కాఞ్చనీ యాభిస్తాః = జితకాఞ్చన్యః. తాభిః = జితకాఞ్చనీభిః.

పీయూషభుజాం : పీయూషం భుఞ్జత ఇతి = పీయూషభుజః. తేషాం = పీయూషభుజాం.

సనాభిః : సమానా నాభిః యస్య సః = సనాభిః.

భావము :

నీ యాకృతి యమానుషమైనది. నీ శక్తియు ద్వారపాలకుల దృష్టినిఁ బ్రతిబంధించినదై యమానుషమైనది. నీ శరీరకాన్తియు, పసుపును జయించినదై మిక్కిలి యుజ్జ్వలమైనది. కావున నీవు దేవతలకు బంధువైన దివ్యపురుషుఁడవుగ నూహింపదగియున్నావు. అనిదమయన్తి నలునితోఁ జెప్పినది. ॥౨౮॥

శ్లో॥ న మన్మథస్త్వం స హి నాస్తిమూర్తిః
నా వాశ్వినేయః స హి నాఽద్వితీయః।
చిహ్నైః కి మన్యైరథవా తవేయం
శ్రీరేవ తాభ్యామధికో విశేషః॥ ౨౯

ప॥వి॥ న । మన్మథః । త్వం । సః । హి । నాస్తిమూర్తిః । న । వా । ఆశ్వినేయః । సః । హి । న । అద్వితీయః । చిహ్నైః । కిమ్ । అన్యైః । అథ । వా । తవ । ఇయం । శ్రీః । ఏవ । తాభ్యామ్ । అధికః । విశేషః.

టీక॥ త్వం = నీవు(దేవేష్వపి = దేవతలయందును) మన్మథః = మన్మథుఁడుగా, నాసి = ఉండవు. హి = ఏలయనగా, సః = ఆమన్మథుఁడు, నాస్తి మూర్తిః = దేహముగలవాడుకాడు. ఆశ్వినేయః = అశ్వినీకుమారుఁడవు, న = కావు. హి = ఏలయనగా, సః = ఆయశ్వినీకుమారుఁడు, అద్వితీయః = ఒంటరి, న = కాడు, అథవా = లేదా, అన్యైః = ఇతరములైన, చిహ్నైః = చిహ్నములతో, కిం = ఏమిప్రయోజనము, తవ = నీయొక్క ఇయం = ఈ, శ్రీరేవ = శోభయే, తాభ్యాం = ఆయిరువురికంటెను విశేషః = భేదము.

సమాసములు :

నాస్తిమూర్తిః : అస్తి మూర్తిః యస్య సః = అస్తిమూర్తిః. అస్తిమూర్తిః న భవతీతి = నాస్తిమూర్తిః.

అశ్వినేయః : అశ్విన్యాః అయం = అశ్వినేయః.

అద్వితీయః : అవిద్యమానః ద్వితీయః యస్య సః = అద్వితీయః.

భావము :

నీవు దివ్యపురుషులకుఁ జెందినవాడ వైనను, నీవు మన్మథుఁడవు కావు. ఏల యనగా మన్మథునకు శరీరము లేదు గదా. ఇక నశ్వినీపుత్రుఁడవును గావు. ఏల యనగా నశ్వినీపుత్రుఁ డెప్పుడు నొంటరిగ నుండడు. వారు జంటలుగానే యుందురు ఇఁక నితరము లగు నానవాళ్లతో ప్రయోజన మేమి? నీ శోభయే వారిద్దఱికంటెను నీలో విశేషమై యున్నది. కాన వారిద్దఱికంటెను భిన్నమైన లోకోత్తరపురుషుఁడవు నీవని తెలియుచున్నది॥౨౯॥

శ్లో॥ ఆలోకతృప్తీకృతలోక యస్త్వా
మసూత పీయూషమయూఖమేతమ్ ।
కః స్పర్ధితుం ధావతి సాధు సార్ధ
ముదన్వతా నన్వయమన్వవాయః॥ 30

ప॥వి॥ ఆలోకతృప్తీకృతలోక । యః । త్వామ్ । అసూత । పీయూషమయూఖమ్ । ఏతమ్ । కః । స్పర్ధితుం । ధావతి । సాధు । సార్ధమ్ । ఉదన్వతా । నను । అయమ్ । అన్వవాయః ।

టీక॥ హేఆలోకతృప్తీకృతలోక; ఆలోక = దర్శనముచేత, (నీదగువెలుగు చేతను) తృప్తీకృత = సంతుష్టముగావింపఁబడిన, లోక = లోకములు గలవాడా, యః = ఏ, అన్వవాయః = వంశము, ఏతం = ఇట్టినిన్ను అనెడి, పియూషమయూఖం = అమృతకిరణుఁడైనచన్ద్రుని, అసూత = కనినది, (అతఏవ = కావుననే,) ఉదన్వతాసార్ధం = సముద్రముతోడ, సాధు = చక్కగా, స్పర్ధితుం = కలహించుటకు, ధావతి = పరుగిడును, నను = ఓయీ, అయం = ఈ, అన్వవాయః = వంశము, కః = ఏది.

వి॥ నలుని చంద్రునితో రూపించుటవలన రూపకము. వంశమును సముద్రముతోఁబోల్చుటవలన ఉపమ. రెంటికిని సంకరము.

సమాసములు:

ఆలోకతృప్తీకృతలోక : అతృప్తః తృప్తః సమ్పద్యమానః కృతః = తృప్తీకృతః. అలోకేన తృప్తీకృతః = ఆలోకతృప్తీకృతః. ఆలోకతృప్తీకృతః లోకః యస్య సః = ఆలోకతృప్తీకృతలోకః తస్యసమ్బుద్ధిః = హే ఆలోకతృప్తీకృతలోక.

పీయూషమయూఖమ్ : పీయూషమయాః మయూఖాః యస్య సః = పీయూషమయూఖః. తమ్ = పీయూషమయూఖం.

భావము :

దర్శనము చేతను, (కాంతిచేతను) తృప్తిపఱుపఁబడిన ప్రపఞ్చములుగలవాడా నిన్ను అనెడి చంద్రుని కనిన వంశము సముద్రముతోఁ బోటీపడుటకు ఒరుగిడుచున్నది. సముద్రము చంద్రునిఁ గనినది. నీవును చంద్రుఁడవే కాన వంశము సముద్రముతో పోటీపడుట యుక్తము. కాన సముద్రముతో సమానమైన నీవంశ మేదో చెప్పవలయు నని దమయన్తి నలునిఁ బ్రశ్నించినది ॥30॥

శ్లో॥ భూయోఽపి బాలా నలసున్దరం తం
మత్వాఽమరం రక్షిజనాక్షిబంధాత్ ।
ఆతిథ్యచాటూన్యపదిశ్య తత్త్వాం
శ్రియం ప్రియస్యాస్తుత వస్తుతః సా॥ 31

ప॥వి॥ భూయః । అపి । బాలా । నలసున్దరం । తం । మత్వా । అమరం । రక్షిజనాక్షిబంధాత్ । ఆతిథ్యచాటూని । అపదిశ్య । తత్త్వాం । శ్రియం । ప్రియస్య । అస్తుత । వస్తుతః । సా.

టీక॥ భూయోఽపి = మఱలను, సా = ఆ, బాలా = బాలయగుదమయన్తి, తం = వానిని, రక్షిజనాక్షిబంధాత్; రక్షిజన = రక్షకజనముయొక్క, అక్షిబంధాత్ = నేత్రములనుఁ బ్రతిబంధించుటవలన ననగా వారికనులఁ

గట్టుటవలన, తం = ఆ, నలసున్దరం = నలుఁడనుసున్దరుని, ఆమరం = దివ్యపురుషునిగా, మత్వా = తలంచి, ఆతిథ్యచాటూని; ఆతిథ్య = అతిథి కొఱకైన, చాటూని = ప్రియవాక్యములను, అపదిశ్య = నెపముఁగావించుకొని, తత్స్థాం; తత్ = ఆపురుషునియందు, స్థాం = ఉన్నటువంటి, ప్రియస్య = ప్రియుఁడైననలునియొక్క, శ్రియం = శోభను, వస్తుతః = వాస్తవములో, దృష్ట్వైవ = చూచియే, అస్తుత = స్తుతించినది.

సమాసములు :

రక్షిజనాక్షిబంధాత్ : రక్షిణశ్చ తే జనాశ్చ = రక్షిజనాః. అక్ష్ణాం బంధః = అక్షిబంధః. రక్షిజనానామక్షిబన్ధః = రక్షిజనాక్షిబన్ధః. తస్మాత్ = రక్షిజనాక్షిబంధాత్.

ఆతిథ్యచాటూని : ఆతిథయే = ఆతిథ్యాని. ఆతిథ్యాని చ తానిచాటూని = ఆతిథ్యచాటూని. తాని = ఆతిథ్యచాటూని.

భావము :

మఱల నా దమయన్తి యా పురుషుని రక్షకజనుల కన్నులఁ గప్పినందువలన దివ్యపురుషునిగా భావించి యతిథిని సంతోషపఱచునట్టి ప్రియవచనమును నెపముగావించి యా దివ్యపురుషునియందున్న నలుని శోభను వాస్తవమునఁ జూచి వర్ణించినది. ॥౩౦॥

శ్లో॥ వాగ్జన్మవైఫల్యమసహ్యశల్యం
గుణాధికే వస్తుని మౌనితా చేత్ ।
ఖలత్వమల్పీయసి జల్పితేఽపి
తదస్తు వన్దిభ్రమభూమితైవ॥ ౩౧

ప॥వి॥ వాగ్జన్మవైఫల్యమ్ । అసహ్యశల్యం । గుణాధికే । వస్తుని ।మౌనితా । చేత్ । ఖలత్వమ్ । అల్పీయసి । జల్పితే । అపి । తత్ । అస్తు । వన్దిభ్రమభూమితా । ఏవ.

టీక॥ గుణాధికే; గుణ = ఆశ్చర్యకరములగుగుణములచే, అధికే = అధికమైన, వస్తుని = వస్తువువిషయమున, మౌనితా = మౌనమువహించుట, వాగ్జ

న్మనః = వాక్కు ఏర్పడినందులకు, అసహ్యశల్యం; అసహ్య = సహింప రాని, శల్యం = చీలవంటిది. అల్పీయసి = మిక్కిలిస్వల్పము, జల్పితే సతి = చెప్పఁబడగా, ఖలత్వం = దుర్జనత్వము, (వచ్చును.) తత్ = అందువలన, వందిభ్రమభూమితైవ; వన్ది = స్తుతిపాఠకునియొక్క, భ్రమ = భ్రమకు అనగా నితడుస్తుతిపాఠకుఁడను భ్రమకు, భూమి తైవ = విషయమగుటయే, అస్తు = కానిమ్ము.

సమాసములు :

వాగ్జన్మవైఫల్యం : వాచః జన్మ = వాగ్జన్మ. వాగ్జన్మనః వైఫల్యం = వాగ్జన్మవైఫల్యం.

అసహ్యశల్యం : సోఢుమశక్యం = అసహ్యం. అసహ్యం చ తత్ శల్యం చ = అసహ్యశల్యమ్.

గుణాధికే : గుణైరధికః = గుణాధికః. తస్మిన్ = గుణాధికే.

మౌనితా : మునేః కర్మ = మౌనం. మౌనమస్యాస్తీతి = మౌనీ. మౌనినః భావః = మౌనితా.

ఖలత్వమ్ : ఖలస్య భావః = ఖలత్వమ్.

వన్దిభ్రమభూమితా : వన్దీతి భ్రమః = వన్దిభ్రమః. వన్దిభ్రమస్య భూమితా = వన్దిభ్రమభూమితా.

భావము :

గుణములచే నధికమైన వస్తువును శ్లాఘింపక యుండినచో మన వాక్కు విఫలమై యది సహింపరాని శల్యముగ నేర్పడును అనగా నది శల్యము వలె ననగా మేకు వలె నొప్పించును. ఒక వేళ మెచ్చఁదగిన వస్తువునుఁ గొలదిగ మెచ్చినను నసూయచే నట్లుచేసెనని దుర్జనత్వము నాపాదించును. కావున నలుని శ్లాఘించుటవలన నన్ను స్తుతిపాఠకురాలని భావించినను హానిలేదు. ఏల యనగా స్తుతిపాఠకులు గానివారి స్తుతిపాఠకులుగా భావించుట, లేదా భ్రాన్తిపడుటశ్రోతల దోషము కాని వాగ్వైఫల్యము కాదు. అసూయచే గుణములనుఁ గప్పిపుచ్చుట ఖలత్వము. అదియే స్తోతలోని దోషము. గుణవస్తుల స్తుతి గుణమే యగును. ॥౩౨॥

శ్లో॥ కన్దర్ప ఏవేదమవిన్దత త్వాం
పుణ్యేన మన్యే పునరన్యజన్మ।
చణ్డీశచణ్డాక్షిహుతాశకుణ్డే
జుహావ యన్మన్దిరమిన్ద్రియాణామ్॥ 33

ప॥వి॥ కన్దర్పః । ఏవ । ఇదమ్ । అవిన్దత । త్వాం । పుణ్యేన । మన్యే । పునః । అన్యజన్మ । చణ్డీశ।చణ్డాక్షిహుతాశకుణ్డే । జుహావ । యత్ । మందిరమ్ । ఇంద్రియాణామ్ ।

టీక॥ కన్దర్పఏవ = మన్మథుఁడే, పుణ్యేన = పుణ్యముచే, ఇదం = ఈ, త్వాం = నీయొక్క రూపముతోనుండెడి, అన్యజన్మ = మఱియొకజన్మమును, పునః = మఱల, అవిన్దత = పొందెను, ఇతి = అని, మన్యే = తలంతును. యత్ = ఎందువలన (సః = ఆమన్మథుఁడు) చణ్డీశచణ్డాక్షిహుతాశకుణ్డే; చణ్డీశ = పార్వతీపతియైనశివునియొక్క, చణ్డ = తీక్ష్ణమైన, అక్షి = నేత్రమనెడు; హుతాశకుణ్డే = అగ్నికుణ్డమునందు, ఇన్ద్రియాణాం = ఇన్ద్రియములయొక్క, మన్దిరం = స్థానమైనశరీరము, జుహావ = వ్రేల్చెనో.

వి॥ మన్మథుఁడు నలరూపమున పునర్జన్మ మెత్తకపోయినను, ఎత్తినట్లు చెప్పుట వలననుత్ప్రేక్ష. "మన్యే" యని వ్యఞ్జకమునుఁ బ్రయోగించుట వలన నది వాచ్యము.

సమాసములు :

అన్యజన్మ : అన్యం చ తత్ జన్మ చ = అన్యజన్మ. తత్ = అన్యజన్మ.

చణ్డీశచణ్డాక్షిహుతాశకుణ్డే : చణ్డ్యాః ఈశః = చణ్డీశః. చణ్డం చ తత్ అక్షి చ = చణ్డాక్షి. చణ్డీశస్య చణ్డాక్షి = చణ్డీశచణ్డాక్షి. హుతాశస్య కుణ్డం = హుతాశకుణ్డం. చణ్డీశచణ్డాక్షి ఏవ హుతాశకుణ్డం = చణ్డీశచణ్డాక్షిహుతాశకుణ్డం. తస్మిన్ = చణ్డీశచణ్డాక్షిహుతాశకుణ్డే.

భావము :

మన్మథుడే పుణ్యవశమున నీయొక్క రూపముతో పునర్జన్మము నెత్తెను.

ఏల యనగా నతడు శివుని తీక్ష్ణ మగు నేత్ర మనెడి యగ్నికుణ్డమునందు తన శరీరమును వ్రేల్చి గొప్ప పుణ్యమును సంపాదించెను గదా. ॥33॥

శ్లో॥ శోభాయశోభిర్జితశైవశైలం
కరోషి లజ్జాగురుమౌలిమైలమ్।
దస్రౌ హఠాత్ శ్రీహరణాదుదస్రౌ
కన్దర్పమప్యుజ్ఝితరూపదర్పమ్॥ 34

ప॥వి॥ శోభాయశోభిః । జితశైవశైలం । కరోషి । లజ్జాగురుమౌలిం । ఐలం । దస్రౌ । హఠాత్ । శ్రీహరణాత్ । ఉదస్రౌ । కన్దర్పమ్ । అపి । ఉజ్ఝితరూపదర్పమ్.

టీక॥ కిఞ్చ = మఱియు, హఠాత్ = బలవన్తముగా, శ్రీహరణాత్; శ్రీ = సౌన్దర్యమును, హరణాత్ = అపహరించుట వలనఁ గల్గిన, శోభాయశోభిః = సౌన్దర్యమువలనికీర్తులచే, జితశైవశైలం; జిత = జయింపబడిన, శైవశైలం = శివునికిసంబంధించిన పర్వతమును అనగా కైలాసమును గల్గిన, ఐలం = ఇలయొక్కకుమారుఁడైన పురూరవుసుని, లజ్జాగురుమౌలిం; లజ్జా = సిగ్గుచే, గురు = భారభూతమైన, మౌలిం = శిరస్సు గల్గినవానినిగా, కరోషి = చేయుచున్నావు. దస్రౌ = అశ్వినీకుమారులను, ఉదస్రౌ = ఉద్భవించిన కన్నీరుగలవారినిగా, కరోషి = చేయుచున్నావు. కన్దర్పం = మన్మథుని, ఉజ్ఝితరూపదర్పం; ఉజ్ఝిత = విడువఁబడిన, రూపదర్పం = సౌన్దర్యగర్వముగలవానిఁగను, కరోషి = చేయుచున్నావు.

సమాసములు :

శోభాయశోభిః : శోభయా యశాంసి = శోభాయశాంసి. తైః = శోభాయశోభిః.

జితశైవశైలం : శివస్య అయం = శైవః. శైవశ్చాసౌ శైలశ్చ = శైవశైలః. జితః శైవశైలః యేన సః = జితశైవశైలః. తమ్ = జితశైవశైలమ్.

లజ్జాగురుమౌలిమ్ : లజ్జయా గురుః = లజ్జాగురుః. లజ్జాగురుః మౌలిః యస్య సః = లజ్జాగురుమౌలిః. తమ్ = లజ్జాగురుమౌలిమ్.

ఐలమ్ : ఇలాయాః అపత్యం పుమాన్ = ఐలః. తమ్ = ఐలమ్.

శ్రీహరణాత్: శ్రియః హరణం = శ్రీహరణం. తస్మాత్ = శ్రీహరణాత్.

ఉదస్రౌ: ఉద్గతాని అస్రాణి యాభ్యాం తౌ = ఉదస్రౌ. తౌ = ఉదస్రౌ.

ఉజ్ఝితరూపదర్పమ్ : రూపస్య దర్పః = రూపదర్పః. ఉజ్ఝితః రూప దర్పః యేన సః = ఉజ్ఝితరూపదర్పః. తమ్ = ఉజ్ఝితరూపదర్పమ్.

భావము :

నీవు బలవన్తముగా సౌందర్యము నపహరించుటవలన, సౌందర్యము వలని కీర్తులచే కైలాసమును జయించిన పురూరవుని లజ్జచే తల వాల్పించితివి. అశ్వినీకుమారుల నేడ్పించితివి. మన్మథుని గర్వము నుడిగించితివి. అనగా పురూరవుఁడు మున్నగువారికంటెను నీవు మిక్కిలి యందగాడ వని దమయన్తి నలునితోఁ బలికినది. ॥౩౪॥

శ్లో॥ అవైమి హంసావలయో వలక్షా
స్త్వత్కాన్తికీర్తేశ్చపలాః పులాకాః ।
ఉడ్డీయ యుక్తం పతితాః స్రవన్తీ
వేశన్తపూరం పరితః ప్లవన్తే ॥ ౩౫

ప॥వి॥ అవైమి । హంసావలయః । వలక్షాః । త్వత్కాన్తికీర్తేః । చపలాః । పులాకాః । ఉడ్డీయ । యుక్తం । పతితాః । స్రవన్తీవేశన్తపూరం । పరితః । ప్లవన్తే.

టీక॥ వలక్షాః = తెల్లనైన, హంసావలయః = హంసలపఙ్క్తులు, తవ = నీయొక్క, కాన్తికీర్తేః = సౌన్దర్యమువలనికీర్తికి, చపలాః = చలించినవై, పులాకాః = తఱకలుగ, అవైమి = తెలుసుకొనుచున్నాను. అతఏవ = కావుననే, ఉడ్డీయ = పైకెగిరి, పతితాః = పడినవై, స్రవన్తీవేశన్తపూరం; స్రవన్తీ = నదులయొక్కయు, వేశన్త = పడియలయొక్కయు, పూరం = ప్రవాహమునకు, పరితః = చుట్టు, ప్లవన్తే = తేలుచున్నవి. యుక్తం = ఇదియుక్తమే.

సమాసములు :

హంసావలయః : హంసానాం ఆవలయః = హంసావలయః.

త్వత్కాంతికీర్తేః : తవ కాన్తిః = త్వత్కాన్తిః. త్వత్కాన్తేః కీర్తిః = త్వత్కాన్తికీర్తిః. తస్యాః = త్వత్కాన్తికీర్తేః.

భావము :

హంసలు నీ సౌందర్యమువలని కీర్తి వలన బెగడొంది తఱకలై పోయిన వని తలంతును. కావుననే యవి తఱకలవలెఁ బై కెగరి పడినవై నదుల యొక్కయు, పడియలయొక్కయుఁ బ్రవాహముల చుట్టు తేలుచున్నవి. తఱకలు నీటిపైన తేలుట యుక్తము గదా ॥౩౫॥

శ్లో॥ భవత్పదాఙ్గుష్ఠమపి శ్రితా శ్రీ
ర్ధ్రువం న లబ్ధా కుసుమాయుధేన ।
జేతు స్తమేతత్ఖలుచిహ్నమస్మి
న్నర్ధేన్దురా స్తే నఖవేషధారి ॥ ౩౬

ప॥వి॥ భవత్పదాఙ్గుష్ఠమ్ । అపి । శ్రితా । శ్రీః । ధ్రువం । న । లబ్ధా । కుసుమాయుధేన । జేతుః । తమ్ । ఏతత్ । ఖలు । చిహ్నమ్ । అస్మిన్ । అర్ధేన్దుః । ఆస్తే । నఖవేషధారి.

టీక॥ కుసుమాయుధేన = మన్మథునిచే, భవత్పదాఙ్గుష్ఠం; భవత్ = నీయొక్క, పద = పాదముయొక్క, అఙ్గుష్ఠం = బొటనవ్రేలిని, శ్రితా = ఆశ్రయించిన, శ్రీరపి = సౌన్దర్యముకూడ, నలబ్ధా = పొందఁబడలేదు, తం = ఆమన్మథుని, జేతుః = జయించిన శివునకు, ఏతత్ = ఈ, అర్ధేన్దుః = అర్ధచన్ద్రరూపమైన, చిహ్నం = గుఱుతు, అస్మిన్ = ఈ బొటనవ్రేలియందు, నఖవేషధారి = గోరుయొక్క రూపముధరించినదై, ఆస్తే = ఉన్నది.

సమాసములు :

భవత్పదాఙ్గుష్ఠమ్ : భవతః పదం = భవత్పదం. భవత్పదస్య అఙ్గుష్ఠః = భవత్పదాఙ్గుష్ఠః. తమ్ = భవత్పదాఙ్గుష్ఠమ్.

కుసుమాయుధేన : కుసుమం ఆయుధః యస్య సః = కుసుమాయుధః. తేన = కుసుమాయుధేన.

అర్ధేన్దుః : అర్ధమ్ ఇందోః = అర్ధేన్దుః.

నఖవేషధారి : నఖస్య వేషః = నఖవేషః. నఖవేషం ధారయతీతి = నఖవేషధారి.

భావము :

మన్మథుడు నీ కాలి బొటనవ్రేలి గోటి కాన్తినిఁ గూడఁ బొందలేదు. ఇఁక నీ దేహకాన్తి నెట్లు పొందఁగలడు? గోటి కాంతికే యర్హత లేని వ్యక్తి శరీరకాంతి కెట్లర్హతనుఁ బొందును? ఆ బొటనవ్రేలి పైన స్మరుని జయించిన శివునికిఁ జిహ్న మైన చంద్రుడు గోటివేషమును ధరించి యున్నాడు. ఈ విధముగా నర్ధచన్ద్రునిఁ జిహ్నమును దరించుటవలన నీ బొటనవ్రేలును మన్మథుని జయించినదే. కావున నీయొక్క సౌన్దర్యమును మన్మథు డెట్లు బడయఁగలడు? అనగా నీ సౌన్దర్యము మన్మథుని సౌన్దర్యమును మించినదని యాశయము. ఇట్లు దమయన్తి నలునితోఁ జెప్పినది ॥౩౬॥

శ్లో॥ రాజా ద్విజానామనుమాసభిన్నః
పూర్ణాం తనూకృత్య తనుం తపోభిః।
కుహూషు దృశ్యేతరతాం కిమేత్య
సాయుజ్యమాప్నోతి భవన్ముఖస్య॥ ౩౭

ప॥వి॥ రాజా । ద్విజానామ్ । అనుమాసభిన్నః । పూర్ణాం । తనూకృత్య । తనుం । తపోభిః । కుహూషు । దృశ్యేతరతాం । కిమ్ । ఏత్య । సాయుజ్యమ్ । ఆప్నోతి । భవన్ముఖస్య.

టీక॥ ద్విజానాం = ద్విజులకు, రాజా = రాజును (బ్రాహ్మణోత్తముఁడును) నైనచంద్రుఁడు, అనుమాసభిన్నః; అనుమాస = ప్రతిమాసము, భిన్నః = వేఱగుచు, పూర్ణాం = పున్నమలయందు నిండుఁదనమునుఁ బొందిన, తనుం = శరీరమును, తపోభిః = తపస్సులచే ననగా ప్రతి

దినము తనకళలను దేవతలకు సమర్పించుటయను తపములచే, తనూకృత్య=కృశముఁగావించి, కుహూషు = అమావాస్యలయందు, దృశ్యేతరతాం; దృశ్య= దృశ్యమునకంటె, ఇతరతాం = భిన్నముగా నుండుటను, ననగా నదృశ్యత్వమును, ఏత్య=పొంది, భవన్ముఖస్య = నీముఖముయొక్క, సాయుజ్యం=ఐక్యమును, అప్నోతికిం = పొందు చున్నాడాయేమి.?

సమాసములు :

అనుమాసభిన్నః : మాసే మాసే = అనుమాసం. అనుమాసం-భిన్నః=అనుమాసభిన్నః.

దృశ్యేతరతాం : ద్రష్టుం యోగ్యః=దృశ్యః. దృశ్యాత్ ఇతరః = దృశ్యేతరః. దృశ్యేతరస్య భావః=దృశ్యేతరతా. తామ్=దృశ్యేతరతామ్.

భవన్ముఖస్య : భవతః ముఖం=భవన్ముఖం. తస్య=భవన్ముఖస్య.

భావము :

ద్విజరాజగు చంద్రుఁడు (బ్రాహ్మణోత్తముడు) ప్రతిమాసము భిన్నుఁడగుచు పూర్ణిమలయందు నిండుఁదనమునుఁ బొందిన తన శరీరమును, తన కళలను దేవతల కర్పించుట యను తపములచే కృశింపఁచేయుచు అమావాస్యలయందు నదృశ్యుడై నీ ముఖమునందు నైక్యము నొందుచున్నాడా యేమి! ఏవిధముగా బ్రాహ్మణుడు తీవ్రతపముచే బ్రహ్మ సాయుజ్యము నొందునో, అటే చంద్రుడును ప్రతిమాసమందలి యమావాస్యలలో నీ ముఖమునం దైక్యము నొందుచున్నాడు. అట్లు కానిచో నమావాస్యలయందు చంద్రు డెక్కడికిఁ బోవును ॥౩౨॥

శ్లో॥ కృత్వా దృశౌ తే బహువర్ణచిత్రే
కిం కృష్ణసారస్య తయోర్మృగస్య।
అదూరజాగ్రద్విదరప్రణాళీ
లేఖామయచ్ఛద్విధిరర్ధచన్ద్రిమ్॥ ౩౩

ప॥వి॥ కృత్వా । దృశౌ । తే । బహువర్ణచిత్రే । కిం । కృష్ణసారస్య । తయోః । మృగస్య । అదూరజాగ్రద్విదరప్రణాళీరేఖామ్ । అయచ్ఛత్ । విధిః । అర్ధచన్ద్రమ్.

టీక॥ విధిః = బ్రహ్మ, బహువర్ణచిత్రే; బహువర్ణ = పెక్కువర్ణములచే ననగా నలుపుతెలుపు వన్నెలచే, చిత్రే = విచిత్రములైన, తే = నీయొక్క, దృశౌ = నేత్రములను, కృత్వా = చేసి, కృష్ణసారస్య = కృష్ణసారమను, మృగస్య = జింకకు సంబంధించిన, తయోః = ఆనేత్రములకు, అదూరజాగ్రద్విదరప్రణాళీరేఖామ్; అదూర = సమీపమునందు, జాగ్రత్ = నెలకొనిన, విదర = పల్లపు, ప్రణాళీ = త్రోవయొక్క, రేఖాం = గీతయను, అర్ధచన్ద్రం = అర్ధచన్ద్రప్రయోగమును, అనగా మెడపట్టిగెంటుటను, అయచ్ఛత్ కిం = ఇచ్చెనాయేమి.

వి॥ "అదూరజాగ్రద్విదరప్రణాళీచ్ఛలాత్" అను పాఠము ననుసరించి 'ఛల' శబ్దప్రయోగముచే అపహ్నవము. మెడఁ బట్టి గెంటక పోయినను, మెడఁ బట్టి గెంటెనా యేమి యని భావించుటచే, నుత్ప్రేక్ష. అవి యపహ్నవముతోఁ గూడినందువలన సాపహ్నవము. వ్యఞ్జకమునుఁ బ్రయోగించనందువలన ఉత్ప్రేక్ష గమ్యము.

సమాసములు :

బహువర్ణచిత్రే : బహవశ్చ తే వర్ణాశ్చ = బహువర్ణాః. బహువర్ణైః చిత్రే = బహువర్ణచిత్రే. తే = బహువర్ణచిత్రే.

అదూరజాగ్రద్విదరప్రణాళీరేఖామ్ : న దూరం = అదూరం. అదూరే జాగ్రతీ = అదూరజాగ్రతీ. విదరస్య ప్రణాళీ = విదరప్రణాళీ. అదూరజాగ్రతీ చ సా విదరప్రణాళీ చ = అదూరజాగ్రద్విదరప్రణాళీ. అదూరజాగ్ర ద్విరద ప్రణాళ్యేవ రేఖా = అదూరజాగ్రద్విదర ప్రణాళీరేఖా. తామ్ = అదూరజాగ్రద్విదరప్రణాళీరేఖామ్.

అర్ధచన్ద్రమ్ : అర్ధం చన్ద్రస్య = అర్ధచన్ద్రః. తమ్ = అర్ధచన్ద్రమ్.

భావము :

బ్రహ్మ పెక్కు వర్ణములచే అనగా తెలుపు నలుపు ఎఱుపు వన్నెలచే, విచిత్రములైన నీ నేత్రములను సృజించినాఁడు. కాని నీ నేత్రములనుఁ జూచి

కృష్ణసార మను జింక నీ నేత్రములతో సామ్యముఁ గోరి, వానితో తన నేత్రములను సమానములుగాఁజేయ నారంభించినది. కృష్ణసార మనుటలో, నా జింకయందు కృష్ణవర్ణమే సారముగా ననగా ముఖ్యముగా నున్నట్లును నితరము లగు వర్ణములు, అనగా తెలుపు, ఏఱుపు, వన్నెలు, లేనట్లును సూచితము. కాన నీ నేత్రములలో కృష్ణవర్ణమే గాక తదితము లగు శ్వేత రక్తవర్ణములను విధి కూర్చెను కానఁ బెక్కు వర్ణములచే విచిత్రము లగు నీ నేత్రములతో తన నేత్రములకు సామ్యము గోరిన యా కృష్ణసారమృగముయొక్క నేత్రములకు విధి దాని కన్నుల సమీపమందలి పల్లపుగీతల నెపముచే నర్ధచన్ద్రప్రయోగముఁ గ వించెనా యని తోచుచున్నది. అనగా దాని కన్నుల సమీపమందుఁ గానవచ్చు రేఖ యర్ధచంద్రాకారముగఁ గానవచ్చుటచే నది విధి వానికిచ్చిన యర్ధచన్ద్రాకారముగా భావితము. ఉత్తములతో సామ్యముఁ బొందఁగోరువారిని మెడపట్టి గెంటుట సహజమే గదా! అనగా నలుని నేత్రములు జింకకన్నులను మించి యున్న వని సారము. ఇట్లు దమయన్తి నలుని వర్ణించినది. ॥౩౮॥

శ్లో॥ ముగ్ధస్స మోహాత్ సుభగాన్న దేహాత్
దదత్ భవద్భ్రూరచనాయ చాపమ్।
భ్రూభఙ్గజేయ స్తవ యన్మనోభూ
రనేన రూపేణ యదాతదాభూత్॥ ౩౯

ప॥వి॥ ముగ్ధః । సః । మోహాత్ । సుభగాత్ । న । దేహాత్ । దదత్ । భవద్భ్రూరచనాయ । చాపమ్ । భ్రూభఙ్గజేయః । తవ । యత్ । మనోభూః । అనేన । రూపేణ । యదాతదా । అభూత్.

టీక॥ భవద్భ్రూరచనాయ; భవత్ = నీయొక్క, భ్రూ = కనుబొమ్మలను, రచనాయ = సృజించుటకు, చాపం = తనధనుస్సును, (బ్రహ్మణే = బ్రహ్మకొఱకు) దదత్ = ఇచ్చుచున్న, సః = ఆమన్మథుఁడు, మోహాత్ = అజ్ఞానమువలన, అనగా, విమర్శించి చేయనందువలన, ముగ్ధః = మూఢుడుగా, అభూత్ = ఆయెను. సుభగాత్ = సున్దరమైన, దేహాత్తు = దేహమువలననో, న = కాదు. యత్ = ఏలయనగా, తవ = నీకు, అనేన = ఈ, రూపేణ = రూపముచేతననగా సౌన్దర్యముచే, యదా

తదా = ఎల్లప్పుడు, భ్రూభఙ్గజేయః; భ్రూభఙ్గ = బొమముడిపాటు చేతనే, జేయః = జయింపశక్యమైనవాఁడుగా, అభూత్ = ఆయెను.

సమాసములు :

భవద్భ్రూరచనాయ : భవతః భ్రువౌ = భవద్భ్రువౌ. భవద్భ్రువోః రచనమ్ = భవద్భ్రూరచనం. తస్మై = భవద్భ్రూరచనాయ.

భ్రూభఙ్గజేయః : భ్రూవోః భఙ్గః = భ్రూభఙ్గః. భ్రూభఙ్గేన జేయః = భ్రూభఙ్గజేయః.

భావము :

నీ కనుబొమ్మలను నిర్మించుటకు మన్మథుఁడు తన వింటిని బ్రహ్మ కిచ్చెను. ఈ విధముగా యుక్తాఽయుక్తములను విమర్శింపక తన వింటి నిచ్చుట వలన నతడు ముగ్ధు డాయెను. అనగా మూఢు డాయెను, కాని యందమైన శరీరమును వహించుటవలన ముగ్ధుఁ డనగా సున్దరుఁడు కాలేదు. ఎవడు తన ఆయుధమును శత్రువున కిచ్చునో యతడు నిరాయుధు డగుట వలన శత్రువుచే సులభముగ నోడింపఁబడును కావున మన్మథుడు ముగ్ధుడనగా మూర్ఖుఁడే గాని యందకాడు కాడు. కాన నా మన్మథుఁ డిప్పుడు నిరాయుధుఁడు. కాన నెల్లప్పుడును నీవు నీ సౌన్దర్యము చేతను బొమముడిపాటుచేతను వానిని సుఖముగా జయింపఁగలవు. మన్మథుఁడు తన రూపముచేత నిన్నెప్పుడును జయింపఁ జాలడు. ఇక విల్లు లేనందువలన వింటిచేతను జయింప లేడు కాన నుభయభ్రష్టు డాయె నని యాశయము—ఇట్లు దమయన్తి నలునితోఁ జెప్పెను॥౩౯॥

శ్లో॥ మృగస్య నేత్రద్వితయం త్వదాస్యే
విధౌ విధుత్వానుమితస్య దృశ్యమ్ ।
తస్యైవ చ త్వత్కచపాశవేశః
పుచ్ఛేస్ఫురచ్చామరగుచ్ఛ ఏషః॥ ౪౦

ప॥వి॥ మృగస్య । నేత్రద్వితయం । త్వదాస్యే । విధౌ । విధుత్వానుమితస్య ।

దృశ్యమ్ । తస్య । ఏవ । చ । త్వత్కచపాశవేశః । పుచ్ఛే । స్ఫురచ్చామరగుచ్ఛః । ఏషః.

టీక॥ త్వదాస్యే = నీమోమనెడి, విధౌ = చంద్రునియందు, దృశ్యం = కానవచ్చెడి, నేత్రద్వితయం = రెండుకన్నులు, విధుత్వానుమితస్య; విధుత్వ = చన్ద్రత్వధర్మముచే, అనుమితస్య = ఊహింపఁబడిన చన్ద్రుని యొక్క, మృగస్య = జింకకుసంబంధించినవి. (కిఞ్చ = మఱియు) ఏషః = ఈ, త్వత్కచపాశవేశః; త్వత్ = నీదైన, కచపాశవేశః = కేశపాశముయొక్క సన్నివేశము, తస్యైవ = ఆమృగముయొక్కయే, పుచ్ఛే = తోకయందు, స్ఫురచ్చామరగుచ్ఛః; స్ఫురత్ = ప్రకాశించెడి, చామరగుచ్ఛః = చామరపుగుత్తి.

వి॥ నేత్రములు రెండును మృగమునకు సంబంధించక పోయినను, సంబంధించిన వని భావించుటవలనను, ఆ మృగము యొక్క తోకయందలి చామరగుచ్ఛముగా కేశపాశము కాక పోయినను చామరగుచ్ఛ మైనట్లు భావించుటవలనను నుత్ప్రేక్ష.

భావము :

నీ మోమనెడి చన్ద్రుని యందు కాన వచ్చెడి కన్నులు రెండును, చన్ద్రుడుగా నూహింపఁబడిన నీ ముఖచంద్రునియందున్న జింకయొక్క కనులు నీ కేశపాశము గూడ నాజింకకు సంబంధించిన తోకయందలి చామరపు గుత్తి. అట్లు కానిచో నీ నేత్రముల కింతటి శోభయు నీ కేశపాశమున కింతటి సౌన్దర్యము నెట్లువచ్చును అని దమయన్తి నలుని వర్ణించుచున్నది. ॥౪౦॥

శ్లో॥ ఆస్తామనఙ్గీకరణాద్భవేన
దృశ్యః స్మరో నేతి పురాణవాణీ ।
తదైవ దేహం శ్రితయా శ్రియేతి
నవస్తు వస్తు ప్రతిభాతి వాదః॥ ౪౧

ప॥వి॥ ఆస్తామ్ । అనఙ్గీకరణాత్ । భవేన । దృశ్యః । స్మరః । న । ఇతి ।

పురాణవాణీ । తవ । ఏవ । దేహం । శ్రితయా । శ్రియా । ఇతి । నవః । తు । వస్తు । ప్రతిభాతి । వాదః.

టీక॥ స్మరః = మన్మథుఁడు, భవేన = శివునిచే, అనఙ్గీకరణాత్ = అనఙ్గుడుగా ననగా శరీరములేనివాడుగ చేయుటవలన, దృశ్యః = కనఁబడువాఁడుగా, నేతి = కాడను, పురాణవాదః = ప్రాతకాలపుమాట, ఆస్తాంతావత్ = ఉండనిమ్ము. తవైవ = నీదియేయైన, దేహం = శరీరమును, శ్రితయా = ఆశ్రయించిన, శ్రియా = సౌన్దర్యముచే, నదృశ్యః = కనఁబడడను, నవః = నూతనమైన, వాదస్తు = వాదమో, వస్తు = నిజముగా, ప్రతిభాతి = తోచుచున్నది.

వి॥ మన్మథుఁడు శరీరము లేనందువలన కనబడక పోవుట సహజము. కాని యిచ్చట నలుని సౌన్దర్యముచే సిగ్గుపడి కనబడకయున్నాడని సిగ్గుపడుటను కారణముగాఁజెప్పుటవలన నుత్ప్రేక్ష.

సమాసములు :

అనఙ్గీకరణాత్ : నానఙ్గస్య అనఙ్గస్య సమ్పద్యమానస్య కరణం = అనఙ్గీకరణం. తస్మాత్ = అనఙ్గీకరణాత్.

పురాణవాణీ : పురాణా చ సా వాణీచ = పురాణవాణీ.

భావము :

మన్మథుని శివుఁడు భస్మముగావించి శరీరము లేనినివానిగాఁ జేయుట వలన నతడు కానవచ్చుటలేదనుట ప్రాతకాలపు మాటకాని సౌన్దర్యము నీయందు నెలకొనుటవలన నతడు సిగ్గుపడి కానవచ్చుటలేదను నూతనవాదమే సత్య మైనది. ॥౪౦॥

శ్లో॥ త్వయా జగత్యుచ్చితకాన్తిసారే
యదిన్దునాఽశీలి శిలోఞ్ఛవృత్తిః।
ఆరోపి తన్మాణవకోఽపి మౌలౌ
స యజ్వరాజ్యేఽపి మహేశ్వరేణ॥ ౪౨

ప॥వి॥ త్వయా । జగతి । ఉచ్చితకాన్తిసారే । యత్ । ఇన్దునా । అశీలి । శిలోఞ్ఛవృత్తిః । ఆరోపి । తత్ । మాణవకః । అపి । మౌళౌ । సః । యజ్వరాజ్యే । అపి । మహేశ్వరేణ.

టీక॥ త్వయా = నీచేత, జగతి = ప్రపఞ్చము, ఉచ్చితకాన్తిసారే సతి = ఉచ్చిత = గ్రహింపఁబడిన, కాన్తిసారే = సౌన్దర్యసారము గలదికాగా, ఇన్దునా = చన్ద్రునిచే, శిలోఞ్ఛవృత్తిః = శిలోఞ్ఛములవలన, అనగాఁ పొలమునందు రాల్చిన వడ్లగింజల నేరుటయను శిలముచేతను, వడ్లకంకుల నేరుట యను నుఞ్ఛముచేతను, జీవించుట, అశీలిఇతియత్ = అలవరచు కొనఁబడినదేదిగలదో, తత్ = అందువలన, మహేశ్వరేణ = శివుని చే, మాణవకోఽపి = బాలుఁడైనను, అనగా కలారూపుఁడైనను, సః = ఆ చన్ద్రుఁడు, మౌళౌ = శిరమునందు, ఆరోపి = ఎక్కించుకొనఁబడెను. యజ్వనాం = యజ్ఞములఁజేయు ద్విజులయొక్క, రాజ్యేఽపి = రాజ్య మందును, ఆరోపి = అభిషిక్తుఁడు గావింపఁబడెను.

సమాసములు :

ఉచ్చితకాన్తిసారే: కాన్తేః సారః = కాన్తిసారః. ఉచ్చితః కాన్తిసారః = యస్మాత్ తత్ = ఉచ్చితకాన్తిసారం. తస్మిన్ = ఉచ్చితకాన్తిసారే.

శిలోఞ్ఛవృత్తిః: శిలం చ ఉఞ్ఛశ్చ = శిలోఞ్ఛౌ. శిలోఞ్ఛౌ వృత్తిః యస్య సః = శిలోఞ్ఛవృత్తిః.

యజ్వరాజ్యే : యజ్వనాం రాజ్యం = యజ్వరాజ్యం. తస్మిన్ = యజ్వరాజ్యే.

భావము :

నీవు ప్రపఞ్చమందలి సౌన్దర్యసారమును గ్రహించినవెంటనే,చంద్రు నకు సౌందర్యము లభింపకపోయెను. అందువలన నతడు సౌన్దర్యమునకై శిలోఞ్ఛ వృత్తినిఁ గావింపఁదొడగెను. అనగా భిక్ష మెత్తవలసినవాఁ డాయెను. వడ్లగింజ లను, వడ్లకంకులను నేరినవిధముగా, సౌన్దర్యముల నేరు కొనవలసిన వాఁడా యెను. అట్లు పవిత్రమైన శిలోఞ్ఛవృత్తి నవలంబించినందువలన బాలుఁడై నను అనగా కలామాత్రుఁడైనను నీ చన్ద్రుని శివుఁడు తన నెత్తిపై కెక్కించుకొనెను. ద్విజరాజ్యమందు వానికిఁ బట్టాభిషేకముఁగావించెను. ఈ చన్ద్రుడు కలామాత్రు డైనను, తానుశిలోఞ్ఛవృత్తిచే సంపాదించు కొనిన సౌన్దర్యలేశములచేత

మిక్కిలి సున్దరుఁడుగా వెలుగొందుచుండుటవలన శివుఁడు వీనిని తనకు శిరోభూషణము గావించుకొనెను. శిలోఞ్ఛవృత్తిచేఁ దాపసోత్తముఁడై వెలయుటవలన ద్విజరాజ్యమునం దభిషేకింపఁబడెను. పూర్వము ద్విజులు, అయాచితవృత్తిగలవారై శిలోఞ్ఛవృత్తులతో పవిత్రమైనఁ జీవితమునుఁ గావించెడివారు. అట్లే చన్ద్రుడును సౌన్దర్యమునకై శిలోఞ్ఛవృత్తినిఁ గావించె నని యాశయము. ఇట్లు దమయన్తి నలునిఁ గూర్చి చెప్పినది. ॥౫౩॥

శ్లో॥ ఆదేహదాహం కుసుమాయుధస్య
విధాయ సౌన్దర్యకథాదరిద్రమ్।
త్వదఙ్గశిల్పాత్పునరీశ్వరేణ
చిరేణ జానే జగదన్వకమ్పి॥ ౫౩

ప॥వి॥ ఆదేహదాహం। కుసుమాయుధస్య। విధాయ। సౌన్దర్యకథాదరిద్రమ్। త్వదఙ్గశిల్పాత్। పునః। ఈశ్వరేణ। చిరేణ। జానే। జగత్। అన్వకమ్పి।

టీక॥ ఈశ్వరేణ = శివునిచే, కుసుమాయుధస్య = మన్మథునియొక్క, ఆదేహదాహం = శరీరమునుదగ్ధముఁగావించినదిమొదలు, జగత్ = ప్రపఞ్చమును, సౌనర్యకథాదరిద్రం; సౌన్దర్యకథా = అందమునకుసంబంధించిన సమాచారములతో, దరిద్రం = శూన్యముగా, విధాయ = కావించి, చిరేణ = చాలకాలమునకు, త్వదఙ్గశిల్పాత్; త్వత్ = (నలుడవైన) నీయొక్క, అఙ్గ = శరీరమును, శిల్పాత్ = నిర్మించుటవలన, (విశ్వం = ప్రపఞ్చము) పునః = మఱల, అన్వకమ్పి = అనుగ్రహింపఁబడినది, (ఇతి = అని) జానే = తెలిసికొనుచున్నాను.

వి॥ నలుని సృష్టిచే సౌన్దర్యశూన్యమైన ప్రపఞ్చ మనుగ్రహింపబడక పోయినను, ననుగ్రహింపఁబడినట్లు చెప్పుటవలన నుత్ప్రేక్ష.

సమాసములు :

ఆదేహదాహమ్ : దేహస్య దాహః = దేహదాహః. దేహదాహాదారభ్య = ఆదేహదాహమ్.

సౌన్దర్యకథాదరిద్రమ్ : సౌన్దర్యస్య కథా = సౌన్దర్యకథా. సౌన్దర్యకథయా దరిద్రమ్ = సౌన్దర్యకథాదరిద్రమ్. తత్ = సౌన్దర్యకథాదరిద్రమ్.

త్వదఙ్గశిల్పాత్ : తవ అఙ్గం = త్వదఙ్గం. త్వదఙ్గస్య. శిల్పమ్ = త్వదఙ్గశిల్పం. తస్మాత్ = త్వదఙ్గశిల్పాత్.

భావము :

మహేశ్వరుఁడు మన్మథుని భస్మము చేసిన వెంటనే చాలకాలము ప్రపఞ్చము సౌన్దర్యశూన్యమైనది. తర్వాత దివ్యసున్దరశరీరమును సృజించుటవలన మఱల ప్రపఞ్చ మనుగ్రహింపఁబడి నీవలన సౌన్దర్యభరితమై వెలుగుచున్న దని భావము. అనగా నీకును మన్మథునకును భేధము లేదని సారాంశము ॥౪౩॥

శ్లో॥ మహీ కృతార్థా యది మానవోఽసి
జితం దివా యద్యమరేషు కోఽపి।
కులం త్వయాలఙ్కృతమౌరగఞ్చే
న్నాధోఽపి కస్యోపరి నాగలోకః॥ ౪౪

ప॥వి మహీ । కృతార్థా । యది । మానవః । అసి । జితం । దివా । యది । అమరేషు । కః । అపి । కులం । త్వయా । అలఙ్కృతమ్ । ఔరగం । చేత్ । న । అధః । అపి । కస్య । ఉపరి । నాగలోకః.

టీక॥ మానవః = మనుష్యుఁడుగా, అసియది = అయితివో, మహీ = భూమి, కృతార్థా = సఫలమగుచున్నది. అమరేషు = వేల్పులలో, కోఽప్యసియది = ఒకానొకడవైతివో, దివా = ద్యులోకముచే, జితం = జయింపఁబడుట. అనగా సర్వోత్కర్షగా వెలయుటయే. త్వయా = నీచే, ఔరగం = ఉరగములకు ననగా నాగములకు సంబంధించిన, కులం = వంశము, అలఙ్కృతంచేత్ = అలంకరింపఁబడినచో, అధోఽపి = అట్టికంటెను నడుగుభాగమునందున్నను, నాగలోకః = నాగలోకము, కస్య = ఏలోకమునకు, ఉపరి = పైన, న = ఉండదు. అన్నింటికిని పైన తప్పకయుండఁగలదు.

సమాసములు :

మానవః : మనోరయం = మానవః.

ఔరగం : ఉరగాణామిదం = ఔరగం.

భావము :

నీవు మానవుఁడ వైనచో భూమి నీవంటివానినిఁ గనినందువలన సఫలము గును. వేల్పులలో నీవొక్కఁడ వైనచో, నీవంటివానినిఁ గల్గి యుండుటవలన దేవలోక మన్నింటిని మించినదే యగును. ఇక నీవు నాగకులమునకుఁ జెందినవాడ వైనచో నింతవరకు నన్నిటికంటెను నడుగున పడిన నాగలోక మన్నిలోకముకంటెనుఁ బైనయుండినదే యగు నని దమయన్తి నలునిగూర్చి వక్కాణించెను. ॥౪౪

శ్లో॥ సేయం న ధత్తేఽనుపపత్తిముచ్చై
ర్మచ్చిత్తవృత్తిస్త్వయి చిన్త్యమానే।
మమౌ స భద్రం చులుకే సముద్ర
స్త్వయాత్తగామ్భీర్యమహత్త్వముద్రః॥ ౪౫

ప॥వి॥ సా । ఇయం । న । ధత్తే । అనుపపత్తిం । ఉచ్చైః। మచ్చిత్తవృత్తిః । త్వయి । చిన్త్యమానే । మమౌ । సః । భద్రం । చులుకే । సముద్రః । త్వయా । ఆత్తగామ్భీర్యమహత్త్వముద్రః.

టీక॥ త్వయి = నీవు, చిన్త్యమానేసతి = స్వరూపముతోఁడను గుణముతోడను నాలోచింపఁబడుచుండగనే, మచ్చిత్తవృత్తిః, మత్ = నాయొక్క, చిత్తవృత్తిః = మనోవృత్తి, ఉచ్చైః = గొప్పదైన, అనుపపత్తిం = హేతురాహిత్యచిన్తను, నధత్తే = వహించుటలేదు. సః = ఆ, సముద్రః = సాగరము, త్వయా = నీచే, ఆత్తగామ్భీర్యమహత్త్వముద్రః; ఆత్త = గ్రహింపఁబడిన, గామ్భీర్య = లోతును, మహత్త్వ = గొప్పతనమును, ముద్రః = చిహ్నములుగాఁగలదై, చులుకే = అగస్త్యునియరచేతియందు, మమౌ = పట్టినది, భద్రం = యుక్తము.

వి॥ సముద్ర మగస్త్యుని యరచేతఁ బట్టుటకు గామ్భీర్యమహత్త్వములు నలునిచే గ్రహింపఁబడుట హేతువు కాన, నరచేతఁబట్టె నను నర్థము

గామ్భీర్యమహత్త్వముల గ్రహణముచే సమర్థితములు గాన కావ్యలిఙ్గాలఙ్కారము.

అనుపపత్తిగాహిత్యమునకు గాంభీర్యమహత్త్వములను గ్రహించుట హేతువు కాకపోయినను, హేతువుగాఁ జెప్పుటవలన నుత్ప్రేక్ష. "భద్రమ్" అను వ్యఞ్జకమునుఁ బ్రయోగించుటవలన నది వాచ్యము.

సమాసములు :

అనుపపత్తిమ్ : ఉపపత్తేరభావః = అనుపత్తిః. తామ్ = అనుపపత్తిమ్.

మచ్చిత్తవృత్తిః : చిత్తస్యవృత్తిః = చిత్తవృత్తిః. మమచిత్తవృత్తిః = మచ్చిత్తవృత్తిః.

ఆత్తగామ్భీర్యమహత్త్వముద్రః : గమ్భీరస్య భావః = గామ్భీర్యమ్. మహతోభావః = మహత్త్వమ్. గామ్భీర్యం చ మహత్త్వం చ = గామ్భీర్యమహత్త్వే. గమ్భీర్యమహత్త్వే ఏవ ముద్రా = గామ్భీర్యమహత్త్వముద్రా. ఆత్తా గామ్భీర్యమహత్త్వముద్రా యస్య సః = ఆత్తగామ్భీర్యమహత్త్వముద్రః.

భావము :

నిన్ను స్వరూపమునుఁ బట్టియు గుణమునుఁ బట్టియు నాలోచించినచో నాకొక సంశయము తీఱినది. అదేదనగా—సముద్రుని నగస్త్యమహర్షి తన యరచేత నింపుకొని పానముఁ జేసెనని చెప్పుదురు గదా! అంత లోతును వైశాల్యమును గల్గిన యా సముద్ర మాతని యరచేత నెట్లు పట్టినదని యింత కాలము సందేహించుచుంటిని. కాని యిప్పుడా సందేహము తీరినది. ఏలయనగా సముద్రమందలి, లోతు, వైశాల్యము, మాహాత్త్వము మున్నగు గుణములు నీచే గ్రహింపఁబడినవి గాన సముద్రము స్వల్పమైనదై యా యచస్త్యుని యరచేతఁ బట్టినది. ఇది యుక్తమైనదే. ॥౪౫॥

శ్లో॥ సంసారసిన్ధావనుబిమ్బమత్ర
జాగర్తి జానే తవ వైరసేనిః।
బిమ్బానుబిమ్బౌ హి విహాయ ధాతు
ర్న జాతు దృష్టాతిసరూపసృష్టిః॥ ౪౬

ప॥వి॥ సంసారసింధౌ । అనుబిమ్బమ్ । అత్ర । జాగర్తి । జానే । తవ । వైరసేనిః । బిమ్బానుబిమ్బౌ । హి । విహాయ । ధాతుః । న । జాతు । దృష్టా । అతిసరూపసృష్టిః.

టీక॥ (కిఞ్చ=మఱియు) అత్ర = ఈ, సంసారసిన్ధౌ = సంసారసాగరమునందు, వైరసేనిః = వీరసేనునికుమారుఁడైననలుడు, తవ = నీకు, అనుబిమ్బం = ప్రతిబింబముగా, జాగర్తి = ప్రకాశించుచున్నాడు. (ఇతి=ఇట్లు) జానే = ఊహింతును. హి = ఎందువలన, బిమ్బానుబిమ్బౌ = బిమ్బప్రతిబిమ్బములను, విహాయ = వదలి, ధాతుః = బ్రహ్మకు, అతిసరూపసృష్టిః; అతిసరూప=మిక్కిలిసమానరూపములుగలవస్తువులయొక్క, సృష్టిః=సృష్టి, జాతు=ఒకప్పుడును, న=లేదు.

సమాసములు ;

సంసారసింధౌ : సంసార ఏవ సిన్ధుః = సంసారసిన్ధుః. తస్మిన్ = సంసారసిన్ధౌ.

వైరసేనిః : వీరసేనస్య అపత్యం పుమాణ్ = వైరసేనిః.

బిమ్బానుబిమ్బౌ : బిమ్బశ్చ అనుబిమ్బశ్చ = బిమ్బానుబిమ్బౌ.

అతిసరూపసృష్టిః : అత్యంతం సరూపౌ = అతిసరూపౌ. అతిసరూపయోః సృష్టిః = అతిసరూపసృష్టిః.

భావము :

ఈ సంసారసాగరమునందు నలుడొక్కడే నీకు ప్రతిబిమ్బముగాఁ గానవచ్చుచున్నాడు. సమానరూపములుగల వస్తువులను సృజించునపుడు బ్రహ్మ యెప్పుడును బిమ్బప్రతిబిమ్బములను వదలి సృజించుటలేదు. కాన నలుఁడు నీకు ప్రతిబిమ్బము కానిచో నిట్టి సామ్య మెట్లు పొసంగును. కాన నీవు నలుఁడవని నాకు తోఁచుచున్నది. ॥౪౬॥

శ్లో॥ ఇయత్కృతం కేన మహీజగత్యా
మహో మహీయః సుకృతం జనేన।

పాదౌ యముద్దిశ్య తవాఽపి పద్యా
రజస్సు పద్మస్రజమారభేతే॥ ౪౭

ప॥వి॥ ఇయత్ । కృతం । కేన । మహీజగత్యామ్ । అహో । మహీయః । సుకృతం । జనేన । పాదౌ । యమ్ । ఉద్దిశ్య । తవ । అపి । పద్యా రజస్సు । పద్మస్రజమ్ । ఆరభేతే.

టీక॥ మహీజగత్యాం = భూలోకమందు, కేన = ఎవ్వనిచే, ఇయత్ = ఇంతటి, మహీయః = గొప్పదైన, సుకృతం = పుణ్యము, కృతం = చేయఁబడినది. అహో = ఆశ్చర్యము, యం = ఎవనినిఁగూర్చి, తవాఽపి = నీయొక్కయు, పాదౌ = పాదములు, పద్యారజస్సు; పద్యా = మార్గమండలి, రజస్సు = దుమ్ములయందు, పద్మస్రజం = పద్మమాలను, ఆరభేతే = నిర్మించుచున్నవి. అహో = ఆశ్చర్యము.

సమాసములు;

మహీజగత్యాం: మహ్యేవ జగతీ = మహీజగతీ. తస్యాం = మహీజత్యాం.

మహీయః : అత్యంమహత్ = మహీయః.

పద్యారజస్సు : పద్యానాం రజాంసి = పద్యారజాంసి. తేషు = పద్యారజస్సు.

పద్మస్రజమ్ : పద్మానాం స్రక్ = పద్మస్రక్. తామ్ = పద్మస్రజమ్.

భావము:

భూలోకమునందే వ్యక్తి యింత గొప్ప పుణ్యమునుఁ గావించెనో కాని అట్టి వ్యక్తినిఁ గూర్చి నీ పాదము మార్గధూళులయందుఁ బద్మమాలను నిర్మించు చున్నది. ఇది మిక్కిలి ఆశ్చర్యము. నలుని పాదములు పద్మముల వలె నున్నవి. మఱియు నాపాదములయందు పద్మరేఖలున్నవి. కాన నతడు నడచిన మార్గమంతయు నాపాదపద్మముల జాడలు పడి పద్మమాలవలెఁ గానవచ్చును. కాన పాదములు పద్మమాలను నిర్మించునట్లు చెప్పఁబడినది. ఇట్లు దమయన్తి నలునిఁ గూర్చి యాతడే వ్యక్తికై భూలోకమున కరుదెంచెనో చెప్పమని ప్రశ్నించినది. ॥౪౭॥

శ్లో॥ బ్రవీతి మే కిం కిమియం న జానే
సన్దేహడోలామవలమ్బ్య సంవిత్ ।
కస్యాఽపి ధన్యస్య గృహాతిథిత్వ
మలీకసమ్భావనయాఽథవాఽలమ్ ॥ ౪౯

ప॥వి॥ బ్రవీతి । మే । కిం । కిం । ఇయం । న । జానే । సన్దేహడోలామ్ । అవలమ్బ్య । సంవిత్ । కస్య । అపి । ధన్యస్య । గృహాతిథిత్వమ్ । అలీకసమ్భావనయా । అథ । వా । అలమ్.

టీక॥ ఇయం = ఈ, మే = నాయొక్క, సంవిత్ = బుద్ధి, సన్దేహడోలామ్; సన్దేహ = సంశయమను, డోలాం = ఊయెలను, అవలమ్బ = ఎక్కి, కింకిం = దేనిని, దేనిని, అనగా దేనినో, దేనినో, బ్రవీతి = చెప్పుచున్నది, అనగానూహించుచున్నది. అతః = ఇందువలన, నజానే = నిశ్చయించు కొనలేకయున్నాను. అథవా = లేదా, అలీకసమ్భావనయా = అసత్య పుటూహతో, అలం = చాలును. కిన్తు = కాని, త్వం = నీవు, కస్య = ఏ, ధన్యస్య = ధన్యునియొక్క, లేదా నాకంటెనితరమైనవ్యక్తియొక్క, గృహాతిథిః; గృహ = ఇంటికి, అతిథిః = అతిథిగా, అసి = అయి యున్నావు.

సమాసములు :

సందేహడోలామ్ : సందేహ ఏవ డోలా = సందేహడోలా. తామ్ = సందేహడోలామ్.

గృహాతిథి : గృహస్య అతిథిః = గృహాతిథిః,

అలీకసమ్భావనయా : అలీకా చ సా సమ్భావనా చ = అలీకసమ్భావనా. తయా = అలీకసమ్భావనయా.

భావము :

నా బుద్ధి నీవు మాకై వచ్చితివాః మఱెవ్వరికైనను వచ్చితివాః అను సందేహ మను నూయలలో నూగుచు నేమేమో యూహించు కొనుచున్నది.

కావున, నేనీవిషయము నిశ్చయించుకొనలేక యున్నాను లేదా యీ యసత్యము లైన వితర్కములతో నేమి పని? నీవు ఏ ధన్యమైన వ్యక్తికి అనగా నాకుగాని, నాకంటె నితరమైన మఱి యొక వ్యక్తికి గాని యతిథిగా వచ్చినచో వివరింపఁ బ్రార్థింతును, అని దమయన్తి నలునికిఁ జెప్పినది॥౪౮॥

శ్లో॥ ప్రాప్తైవ తావత్ తవ రూపసృష్టం
నిపీయ దృష్టిర్జనుషః ఫలం మే ।
అపి శ్రుతీ నాఽమృతమాద్రియేతాం
తయోః ప్రసాదీకురుషే గిరశ్చేత్ ॥ ౪౯

ప॥వి॥ ప్రాప్తా । ఏవ । తావత్ । తవ । రూపసృష్టం । నిపీయ । దృష్టిః । జనుషః । ఫలం । మే । అపి । శ్రుతీ । న । అమృతమ్ । అద్రియేతామ్ । తయోః । ప్రసాదీకురుషే । గిరః । చేత్.

టీక॥ తావత్ = మొదట, మే = నాయొక్క, దృష్టిః = నేత్రము, తవ = నీయొక్క, రూపసృష్టం: రూప = ఆకారముచే, సృష్టం = కల్పింపఁబడిన, అమృతం = అమృతమును, నిపీయ = త్రాగి, జనుషః = జన్మమునకు, ఫలం = ఫలమును, ప్రాప్తైవ = పొందియైనది. అథ = ఇఁక, శ్రుతీఅపి = కర్ణములుగూడ, అమృతం = అమృతమును, నాద్రియేతాం = పానముఁజేయవా యేమి? తప్పక పానముఁజేయగలవు. (కాని) తయోః = ఆకర్ణములకు, గిరః = నీమాటలను, ప్రసాదీకురుషేచేత్ = ప్రసాదములుగాఁచేసినచో (తప్పక కర్ణములుగూడనమృతపానముఁచేయగలవు.)

సమాసములు :

రూపసృష్టం : రూపేణ సృష్టం = రూపసృష్టం. తత్ = రూపసృష్టమ్.

భావము :

నా నేత్రములు నీ యాకారముచే గల్గిన యమృతమునుఁ బానముఁ గావించి తమ జన్మమునకు ఫలమునుఁ బొందినవి. ఇఁక నా కర్ణములు గూడ నట్టి యమృతమును గ్రోలవా? తప్పక గ్రోలగలవు. కాని నీవు మాటల నను

గ్రహింపవలయును. అట్లును గ్రహించినప్పుడే యవి యమృతపానముఁజేయఁ గలవు. కాన దయచేసి పలుకుము, అని దమయన్తి నలునితోఁ జెప్పినది. ॥౪౯॥

శ్లో॥ ఇత్థం మధూత్థం రసముద్గిరన్తీ
తదోష్ఠబన్ధూకధనుర్విసృష్టా।
కర్ణాత్ప్రసూనాశుగపఞ్చబాణీ
వాణీమిషేణాఽస్య మనో వివేశ॥ ౫౦

ప॥వి॥ ఇత్థం । మధూత్థం । రసమ్ । ఉద్గిరన్తీ । తదోష్ఠబన్ధూకధనుర్విసృష్టా । కర్ణాత్ । ప్రసూనాశుగపఞ్చబాణీ । వాణీమిషేణ । అస్య । మనః । వివేశ.

టీక॥ ఇత్థం = ఇట్లు, మధూత్థం; మధు = తేనెనుండి, ఉత్థం = ఉద్భవించిన, రసం = రసమును; ఉద్గిరన్తీ = స్రవింపఁజేయుచున్న, తదోష్ఠబన్ధూకధనుర్విసృష్టా; తత్ = ఆదమయన్తియొక్క, ఓష్ఠ = పెదవియను, బన్ధూక = దాసానిపూవనెడి, ధనుః = ధనుస్సుచేత, విసృష్టా = విడువఁబడిన, ప్రసూనాశుగ = పూవిల్తునియొక్క, పఞ్చబాణీ = ఐదుబాణముల సమూహము, వాణీమిషేణ; = వాక్కనెడినెపముచే, అస్య = ఇతనియొక్క, కర్ణాత్ = కర్ణములనుండి, మనః = ఈనలునియొక్క మనస్సును, వివేశ = ప్రవేశించినది.

సమాసములు :

మధూత్థమ్ : మధునః ఉత్థమ్ = మధూత్థమ్.

తదోష్ఠబన్ధూక ధనుర్విసృష్టా : తస్యాః ఓష్ఠః = తదోష్ఠః; తదోష్ఠ ఏవ బన్ధూకం = తదోష్ఠబన్ధూకం. తదోష్ఠబన్ధూకమేవ ధనుః = తదోష్ఠబన్ధూకధనుః. తదోష్ఠబన్ధూకధనుషః విసృష్టా = తదోష్ఠబన్ధూకధనుర్విసృష్టా.

పఞ్చబాణీ : పఞ్చానాం బాణానాం సమాహారః = పఞ్చబాణీ.

వాణీమిషేణ : వాణ్యాః మిషః = వాణీమిషః. తేన = వాణీమిషేణ,

భావము :

ఈ విధముగా తేనెలొలికించుచు, నామెయొక్క పెదవి యనెడి దానాని పూవిల్లునుండి వెల్వడిన యైదు బాణముల గుత్తి; వాక్కనెడి నెపముతో నాతని కర్ణములఁ జొచ్చి హృదయమునుఁ బ్రవేశించినది. అనగా దమయన్తి వచనముల నతఁడు విని హృదయమునకుఁ దీసుకొనెనని యాశయము ॥౨౦॥

శ్లో॥ మఙ్జదామజ్జమసౌ సుధాసు
ప్రియం ప్రియాయా వదనాన్నిపీయ।
ద్విషన్ముఖేఽపి స్వదతే స్తుతిర్యా
తన్మిష్టతా నేష్టముఖే త్వమేయా॥ ౨౧

ప॥వి॥ అమజ్జత్ । ఆమజ్జమ్ । అసౌ । సుధాసు । ప్రియం । ప్రియాయాః వదనాత్ । నిపీయ । ద్విషన్ముఖే । అపి । స్వదతే । స్తుతిః । యా । తన్మిష్టతా । న । ఇష్టముఖే । తు । అమేయా.

టీక॥ అసౌ = ఈనలుఁడు, ప్రియాయాః = ప్రియురాలైన దమయన్తియొక్క, వదనాత్ = నోటినుండి, ప్రియం = ఇష్టమైనమాటను, నిపీయ = శ్రద్ధతోవిని, సుధాసు = అమృతములయందు, ఆమజ్జం = మజ్జయనెడి ధాతువువరకును, అమజ్జత్ = అమృతాస్వాదసుఖానుభూతియందు మునిగెను. ద్విషన్ముఖేఽపి = శత్రుముఖమునందును; యా = ఏ, స్తుతిః = శ్లాఘ, స్వదతే = రుచించునో, ఇష్టముఖేతు = ప్రియమైన వ్యక్తి ముఖమునందో, తన్మిష్టతా; తత్ = ఆస్తుతికి, మిష్టతా = స్వాదుత్వము, అనగారుచి, అమేయా = అపరిమితమైనదిగా, నకిం = కాదాయేమి. అనగా తప్పక కాఁగలదు.

సమాసములు :

ఆమజ్జం : మజ్జామభివ్యాప్య = ఆమజ్జం.

ద్విషన్ముఖే : ద్విషతః ముఖమ్ = ద్విషన్ముఖం. తస్మిన్ = ద్విషన్ముఖే.

తన్మిష్టతా : తస్యాః మిష్టతా = తన్మిష్టతా.

భావము :

ఈ విధముగా నలుఁడు ప్రియురాలి ముఖమునుండి ప్రియమైన వచనమును విని యమృతము నాస్వాదించునంతటి సుఖము ననుభవించెను. పొగడ్త శత్రుముఖమునుండి వచ్చినను నింపుగనే యుండును.ఇఁక ప్రియజనులముఖము నుండి వచ్చినచో నది యపరిమిత మైన రుచినొసంగును గదా ॥౪౦॥

శ్లో॥ పౌరస్త్యశైలం జనతోపనీతాం
గృహ్ణన్ యథాహర్పతిరర్ఘ్యపూజామ్ ।
తథాతథేయీమథ సమ్ప్రతీచ్ఛ
న్నస్యా వయస్యాసనమాససాద॥ ౫౧

ప॥వి॥ పౌరస్త్యశైలం । జనతోపనీతాం । గృహ్ణన్ । యథా । అహర్పతిః । అర్ఘ్యపూజాం । తథా । ఆతిథేయీమ్ । అథ । సమ్ప్రతీచ్ఛన్ । అస్యాః । వయస్యాసనమ్ । ఆససాద.

టీక॥ అథ = పిదప, నలః = నలుఁడు, అహర్పతిః = సూర్యుఁడు, యథా = ఎట్లు, జనతోపనీతాం; జనతా = జనసమూహముచే, ఉపనీతాం = తేఁబడిన, అర్ఘ్యపూజామ్; అర్ఘ్య = అర్ఘ్యమనెడి, పూజాం = పూజను, గృహ్ణన్ = స్వీకరించుచు, పౌరాస్త్యశైలం; పౌరస్త్య = తూర్పునందలి, శైలం = పర్వతమైనఉదయాద్రిని, (ఆససాద = పొందెనో,) తథా = అట్లే, ఆతిథేయీం = అతిథిపూజను, సమ్ప్రతీచ్ఛన్ = స్వీకరించుచు, అస్యాః = ఈదమయన్తియొక్క, వయస్యాసనం; వయస్యా = చెలికత్తె యొక్క, ఆసనం = ఆసనమును, ఆససాద = అలఙ్కరించెను.

వి॥ ఇచ్చట నలుని సూర్యునితోడను, ఆసనమును, ఉదయాద్రితోఁడను, జనులుసమర్పించెడియర్ఘ్యమును, నతిథిపూజతోఁడనుఁ బోల్చుటవలన ఉపమాలఙ్కారము-

సమాసములు :

పౌరస్త్యశైలమ్ : పురస్తాత్ భవః = పౌరస్త్యః. పౌరస్త్యశ్చాసౌ శైలశ్చ = పౌరస్త్యశైలః. తమ్ = పౌరస్త్యశైలమ్.

అహర్పతిః : అహ్నః పతిః = అహర్పతిః.

అర్ఘ్యపూజామ్ : అర్ఘార్థం = అర్ఘ్యమ్. అర్ఘ్యమేవ పూజా = అర్ఘ్యపూజా. తామ్ = అర్ఘ్యపూజాం.

ఆతిథేయీమ్ : అతిథిషు సాధుః = ఆతిథేయీ. తామ్ = ఆతిథేయీం.

వయస్యాసనం : వయసా తుల్యా = వయస్యా. వయస్యాయాః ఆసనం = వయస్యాసనం. తత్ = వయస్యాసనం.

భావము :

సూర్యుఁడు జనులు సమర్పించెడి యర్ఘ్యమునుఁ దీసికొని యుదయాద్రి నధిష్ఠించినట్లు, నలుఁడు దమయన్తి యొసంగిన యతిథిపూజను స్వీకరించి యామె చెలికత్తెయొక్క యాసనము నలఙ్కరించెను. అతఁడు దూత గాన దమయన్తి యొక్క యాసనమునలఙ్కరింపఁ దగదని చెలికత్తె యొక్క యాసనమునే యలఙ్కరించెనని యాశయము. ॥౫౨॥

శ్లో॥ అయోధి తద్ధైర్యమనోభవాభ్యాం
తామేవ భూమీమవలమ్బ్య భైమీమ్।
ఆహ స్మ యత్ర స్మరచాపమన్త
శ్ఛిన్నం భ్రువౌ తజ్జయభఙ్గవార్తామ్॥ ౫౩

ప॥వి॥ అయోధి । తద్ధైర్యమనోభవాభ్యాం । తామ్ । ఏవ । భైమీమ్ । అవలమ్బ్య । భైమీమ్ । ఆహ । స్మ । యత్ర । స్మరచాపమ్ । అన్తశ్ఛిన్నం । భ్రువౌ । తజ్జయభఙ్గవార్తామ్.

టీక॥ తద్ధైర్యమనోభవాభ్యాం; తత్ = ఆ నలునియొక్క, ధైర్య = ధైర్యము, మనోభవాభ్యాం = మన్మథుఁడు అనువారిచే, తామ్ = ఆ, భైమీమేవ = దమయన్తినే, భూమీం = యుద్ధభూమిగా, అవలమ్బ్య = పొంది, అయోధి = యుద్ధమాడుటఁజరిగినది. యత్ర = ఏయుద్ధభూమియందు, అన్తశ్ఛిన్నం; అన్తః = మధ్యభాగమునందు, ఛిన్నం = తెగిన, భ్రువౌ = దమయన్తి కనుబొమ్మలనెడి, స్మరచాపం = మన్మథునివిల్లు, తజ్జయ

భఙ్గవార్తామ్; తత్ = ఆధైర్యమునకును మన్మథునకును, జయభఙ్గ వార్తామ్; జయమునుఁ దెలిపెడివార్తను, భఙ్గమునుఁదెలిపెడివార్తను, అనగా ధైర్యమునకు జయమును, మన్మథునకుఁ బరాజయమును, ఆహస్మ = చెప్పుచుండినది.

సమాసములు:

తద్ధైర్యమనోభవాభ్యాం: ధీరస్య భావః = ధైర్యమ్. మనసి భవతీతి = మనోభవః. ధైర్యం చ మనోభవశ్చ = ధైర్యమనోభవౌ. తస్య ధైర్యమనోభవౌ = తద్ధైర్యమనోభవౌ. తాభ్యాం = తద్ధైర్యమనోభవాభ్యాం.

స్మరచాపం : స్మరస్య చాపమ్ = స్మరచాపమ్.

అన్తశ్ఛిన్నం : అన్తః ఛిన్నం = అన్తశ్ఛిన్నం.

తజ్జయభఙ్గవార్తామ్ : జయశ్చ భఙ్గశ్చ = జయభఙ్గౌ. తయోః జయభఙ్గౌ = తజ్జయభఙ్గౌ. తజ్జయభఙ్గయోః వార్తా = తజ్జయభఙ్గవార్తా. తామ్ = తజ్జయభఙ్గవార్తామ్.

భావము :

ఆ దమయన్తిని యుద్ధరంగముఁ గావించుకొని నలునియొక్క ధైర్యము కామము అనునవి యుద్ధముఁగావించినవి. కాని యా యుద్ధమునందు, మధ్య తెగిన, దమయన్తియొక్క కనుబొమ్మలనెడి విల్లు ఆ యుద్ధములోని ఫలితమునుఁ జెప్పినది. అందు ధైర్యముగెలిచినది. కామము ఓడిపోయినది. అనగా దమయన్తినిఁ జూచినను, నలుఁడు కామపరవశుఁడుగాక, ధైర్యమును నిల్పుకొనెనని భావము ॥౫౩॥

శ్లో॥ అథ స్మరాజ్ఞామవధీర్య ధైర్యా
దూచే స తద్వాగుపవీణితోఽపి ।
వివేకధారాశతధౌతమన్తః
సతాం న కామః కలుషీకరోతి ॥ ౫౪

ప॥వి॥ అథ । స్మరాజ్ఞామ్ । అదధీర్య । ధైర్యాత్ । ఊచే । సః । తద్వాగుపవీణితః । అపి । వివేకధారాశతధౌతమ్ । అంతః । సతాం । న । కామః । కలుషీకరోతి.

టీక॥ అథ = పిదప. సః = ఆనలుఁడు, తద్వాగుపవీణితో౽పి; తత్ = ఆమె యొక్క. వాక్ = మాటచే, ఉపవీణితో౽పి = ఉపగానముచేయఁబడినను అనఁగా నామె యొక్క వాక్కనెడి వీణచే ఉపగానము చేయఁబడినను, అనగా నామె యొక్క వాక్కనెడి వీణచే నాకర్షింపఁబడిన మనస్సుగల వాడైనను, ధైర్యాత్ = ధైర్యమునువహించి, స్మరాజ్ఞాం = మన్మథాజ్ఞను, అవధీర్య = తిరస్కరించి, ఊచే = పలికెను. తథాహి = అదియుక్తమే, (ఏలయనగా) వివేకధారా శతధౌతం; వివేక = వివేకములయొక్క, ధారాశత = నూఱుప్రవాహములచే, ధౌతం = కడుఁగఁబడిన, సతాం = సత్పురుషులయొక్క, అంతః = మనస్సును, కామః = మన్మథుఁడు, నకలుషీకరోతి = కలుషముఁ గావింపఁడు.

వి॥ "సత్పురుషుల మనస్సును కామము కలుషితముఁ జేయదను" సామాన్యముచే నలుఁడు ధైర్యమును వహించి పలికె నను విశేషము సమర్థితము కాన నర్థాన్తరన్యాసము.

సమాసములు :

స్మరాజ్ఞామ్ : స్మరస్య ఆజ్ఞా = స్మరాజ్ఞా. తామ్ = స్మరాజ్ఞామ్.

తద్వాగుపవీణితః : తస్యాః వాక్ = తద్వాక్. తద్వాచా ఉపవీణితః = తద్వాగుపవీణితః.

వివేకధారాశతధౌతం : వివేకానాం ధారాః = వివేకధారాః. వివేకధారాణాం శతమ్ = వివేకధారాశతం. వివేకధారాశతేన ధౌతం = వివేకధారాశతధౌతమ్. తత్ = వివేకధారాశతధౌతమ్.

భావము :

దమయన్తి వచనములచే నలుఁడు ఆకర్షింపఁబడినను ధైర్యమును వీడక కామమునకు లోబడక బలికెను. వివేచనజ్ఞానముల పరంపరచే సజ్జనుల చిత్తము కరుఁగఁబడి శుద్ధమై యుండును. దానిని కామము కలుషితముఁ జేయఁజాలదు. ॥౩౪॥

శ్లో॥ హరిత్పతీనాం సదసః ప్రతీహి
త్వదీయమేవాఽతిథిమాగతం మామ్ ।
వహ న్తమ న్తర్గురుణాఽఽదరేణ
ప్రాణానివ స్వఃప్రభువాచికాని॥ ౨౨

ప॥వి॥ హరిత్పతీనాం । సదసః । ప్రతీహి । త్వదీయమ్ । ఏవ । అతిథిమ్ । ఆగతం । మామ్ । వహ న్తమ్ । అ న్తః । గురుణా । ఆదరేణ । ప్రాణాన్ । ఇవ । స్వఃప్రభువాచికాని.

టీక॥ మాం = నన్ను, గురుణా = గొప్పదైన, ఆదరేణ = ఆదరముతో, స్వఃప్రభువాచికాని; స్వఃప్రభు = స్వర్గమునకుఁ బ్రభువులైన యిన్ద్రాదుల యొక్క, వాచికాని = చెప్పఁబడినవాక్యములను (సన్దేశములను) ప్రాణానివ = నీదగుప్రాణములవలె, అంతః = అంతరాత్మయందు, వహ న్తం = వహించిన, హరిత్పతీనాం = ఇన్ద్రాదిదిక్పాలురయొక్క, సదసః = ఆస్థానమునుండి, ఆగతం = వచ్చిన, త్వదీయమేవ = నీకేసంబంధించిన, అతిథిమ్ = అతిథిగా, ప్రతీహి = తెలిసికొనుము.

సమాసములు :

హరిత్పతీనాం : హరితాం పతయః = హరిత్పతయః. తేషాం = హరిత్పతీనామ్.

స్వఃప్రభువాచికాని : స్వః ప్రభుః = స్వఃప్రభుః. స్వఃప్రభోః వాచికాని = స్వఃప్రభువాచికాని. తాని = స్వఃప్రభువాచికాని.

భావము :

నేను మిక్కిలి యాదరముతో దేవలోక ప్రభువులైన యిన్ద్రాదుల యొక్క సందేశమును ప్రాణమువలె న న్తరాత్మయందు ధరించినవాడనై లుదిక్పార యొక్క యాస్థానమునుండి వచ్చి నీకతిథినైతి నని యెరుఁగుము. అని నలుఁడు దమయ న్తికిఁ జెప్పెను. ॥౨౨॥

శ్లో॥ విరమ్యతాం భూతవతీ సపర్యా
నివిశ్యతామాసనముజ్ఝితం కిమ్ ।

యా దూతతా నః ఫలినా విధేయా
సైవాఽఽతిథేయీ పృథురుద్భవిత్రీ ॥ ౨౬

ప॥వి॥ విరమ్యతాం । భూతవతీ । సపర్యా । యా । దూతతా । నః । ఫలినా । విధేయా । సా । ఏవ । ఆతిథేయీ । పృథుః । ఉద్భవిత్రీ ।

టీక॥ సపర్యా = పూజ, భూతవతీ = జరిగిపోయినది. విరమ్యతాం = విరమించుట (యుక్తము). నివిశ్యతాం = కూర్చుండుట (యుక్తము). కిమ్ = ఏల, ఆసనం = ఆసనము, ఉజ్ఝితం = విడువఁబడినది? ఫలినా = ఫలవన్తముగా, విధేయా = చేయఁదగిన, నః = మాయొక్క, యా = ఏ, దూతతా = దూత్యముకలదో, సైవ = అదియే, పృథుః = గొప్పదైన, ఆతిథేయీ = అతిథిపూజగా, ఉద్భవిత్రీ = కాఁబోవుచున్నది.

సమాసములు :

దూతతా : దూతస్య భావః = దూతతా.
ఆతిథేయీ : అతిథిషుసాధుః = ఆతిథేయీ.

భావము :

అతిథిపూజ నెరవేర్పఁబడియైనది, కావున దాని నుండి విరమింపుము. కూర్చుండుము. ఏల యాసనమును వదలితివి? మా దూత్యమును సఫలముగావించుటయే గొప్ప యతిథిపూజ కాఁగలదు. అని నలుఁడు దమయన్తికిఁ జెప్పెను. ॥౨౬॥

శ్లో॥ కల్యాణి కల్యాని తవాఙ్గకాని
కచ్చిత్తమాం చిత్తమనావిలం తే ।
అలం విలమ్బేన గిరం మదీయా
మాకర్ణయాఽఽకర్ణతటాయతాక్షి॥ ౨౭

ప॥వి॥ కల్యాణి । కల్యాని । తవ । అఙ్గకాని । కచ్చిత్తమాం । చిత్తమ్ । అనావిలం । తే । అలం । విలమ్బేన । గిరం । మదీయామ్ । ఆకర్ణయ । ఆకర్ణతటాయతాక్షి ।

టీక॥ హేకల్యాణి = ఓమఙ్గలస్వరూపిణీ. తవ = నీయొక్క, అఙ్గకాని = కోమలములైన యవయవములు, కల్యాని = దృఢములుగా, కచ్చిత్తమాం = లెస్సగానున్నవాయేమి? కిఞ్చ = మఱియు, తే = నీయొక్క, చిత్తం = మనస్సు, అనావిలం = కాలుష్యము లేనిదై, కచ్చిత్తమాం = లెస్సగానున్నదా? ఆకర్ణతటాయతాక్షి; ఆకర్ణతట = చెవులవరకువ్యాపించిన, ఆయత = విశాలములైన అక్షి = నయనములుగలదానా! విలమ్బేన అలం = ఆలస్యముచేఁజాలును. మదీయాం = నాదైన, గిరం = వాక్కును, ఆకర్ణయ = వినుము.

సమాసములు:

ఆకర్ణతటాయతాక్షీ: కర్ణతటమభివ్యాప్య = ఆకర్ణతటం. ఆకర్ణతటమాయతే అక్షిణీ యస్యాస్సా = ఆకర్ణతటాయతాక్షీ. తస్యాః సమ్బుద్ధిః = (హే) ఆకర్ణతటాయతాక్షి.

భావము :

ఓ మఙ్గలస్వరూపిణివైన దమయంతీ! నీ సుకుమారములగు నవయవములు దృఢముగా నున్నవా? నీ చిత్తము నిర్మలముగా నున్నదా? కర్ణాన్తవిశ్రాన్తము లైన విశాలనేత్రములు గలదానా! తడవొనరింపకుము. నామాటను వినుము అని నలుఁడు దమయన్తికిఁ జెప్పెను. ॥౨౭॥

శ్లో॥ కౌమారమారభ్య గణా గుణానాం
హరన్తి తే దిక్షు ధృతాధిపత్యాన్ ।
సురాధిరాజం సలిలాధిపం చ
హుతాశనఞ్చార్యమనన్దనం చ॥ ౨౮

ప॥వి॥ కౌమారమ్ । ఆరభ్య । గణాః । గుణానాం । హరన్తి । తే । దిక్షు । ధృతాధిపత్యాన్ । సురాధిరాజం । సలిలాధిపం । చ । హుతాశనం । చ । అర్యమనన్దనం । చ.

టీక॥ (ఓదమయన్తీ) కౌమారం = నీబాల్యమును, ఆరభ్య = మొదలొనిని, తే = నీయొక్క, గుణానాం = గుణములయొక్క, గణాః = గణములు,

దిక్షు = దిక్కులయందు, ధృతాధిపత్యాన్; ధృత = ధరింపఁబడిన, ఆధిపత్యాన్ = అధికారము గల్గిన, అనగా అధికృతులైన, సురాధిరాజం = ఇంద్రుని, సలిలాధిపంచ = ఉదకములకధిపతియైనవరుణుని, హుతాశనంచ = అగ్నిని, అర్యమనన్దనం చ = సూర్యపుత్రుఁడైన యముని, హరన్తి = ఆకర్షించుచున్నవి.

సమాసములు :

కౌమారం : కుమారస్య ఇదం = కౌమారం. తత్ = కౌమారం.

ధృతాధిపత్యాన్ : అధిపతేర్భావః = అధిపత్యమ్ ధృతమ్. అధిపత్యం యై స్తే = ధృతాధిపత్యాః. తాన్ = ధృతాధిపత్యాన్.

సురాధిరాజః : సురాణామధిరాజః = సురాధిరాజః. తమ్ = సురాధిరాజమ్.

సలిలాధిపం : సలిలానా మధిపః = సలిలాధిపః. తమ్ = సలిలాధిపం.

అర్యమనన్దనం : అర్యమ్ణః నన్దనః = అర్యమనన్దనః. తమ్ = అర్యమనన్దనం.

భావము :

ఓ దమయన్తీ! బాల్యమునుండియు నీ గుణములు దిక్పాలకులైన యింద్రుని, వరుణుని, అగ్నిని, సూర్యపుత్రుఁడైన యముని, ఆకర్షించుచున్నవి. ॥౫౫॥

శ్లో॥ చరచ్చిరం శైశవయౌవనీయ
ద్వైరాజ్యభాజి త్వయి ఖేదమేతి ।
తేషాం రుచశ్చౌరతరేణ చిత్తం
పఞ్చేషుణా లుణ్ఠితధైర్యవిత్తమ్॥ ౫౬

ప॥వి॥ చరత్ । చిరం । శైశవయౌవనీయద్వైరాజ్యభాజి । త్వయి । ఖేదమ్ । ఏతి । తేషాం । రుచః । చౌరతరేణ । చిత్తం । పఞ్చేషుణా । లుణ్ఠితధైర్యవిత్తమ్.

టీక॥ శైశవయౌవనీయద్వైరాజ్యభాజి; శైశవ = బాల్యమునకును, యౌవనీయ= యౌవనమునకుసంబంధించిన, ద్వైరాజ్య = రెండురాజ్యములను, భాజి = పొందిన, త్వయి = నీయందు, చిరం = చాలకాలము, చరత్ = తిరుగుచున్న, తేషాం = ఇన్ద్రాదులయొక్క, చిత్తం = మనస్సు, రుచః = కాన్తికి, చౌరతరేణ = గొప్పచోరుఁడైనట్టి, పఞ్చేషుణా = మన్మథునిచే, లుణ్ఠితధైర్యవిత్తం: లుణ్ఠిత = అపహరింపఁబడిన, ధైర్య = ధైర్యమను, విత్తం = ధనముగలదై, ఖేదం = కష్టమును, ఏతి = పొందుచున్నది.

వి॥ వయోద్వయమును ద్వైరాజ్యముగను, పఞ్చేషుని చోరునిగను, ధైర్యమును ధనముగను, రూపించుటవలన రూపకము.

చిత్తము కష్టము ననుభవించుటకు ధైర్యవిత్తహరణము హేతువు కాన వాక్యార్థహేతుకమైన కావ్యలిఙ్గము. రూపకమునకును కావ్యలిఙ్గమునకు నిట సఙ్కరము.

సమాసములు :

శైశవయౌవనీయద్వైరాజ్యభాజి : శిశోర్భావః = శైశవం. శైశవం చ యౌవనం చ = శైశవయౌవనే. శైశవయౌవనయోరిదం = శైశవయౌవనీయం. ద్వయోః రాజ్ఞోః కర్మ = ద్వైరాజ్యం. శైశవయౌవనీయం చ తత్ ద్వైరాజ్యం చ = శైశవయౌవనీయద్వైరాజ్యం. శైశవయౌవనీయద్వైరాజ్యం భజతీతి = శైశవయౌవనీయద్వైరాజ్యభాక్. తస్యాం = శైశవయౌవనీయద్వైరాజ్యభాజి.

చౌరతరేణ : అత్యన్తం చౌరః = చౌరతరః. తేన = చౌరతరేణ.

పఞ్చేషుణా: పఞ్చ ఇషవః యస్య సః = పఞ్చేషుః. తేన = పఞ్చేషుణా.

లుణ్ఠితధైర్యవిత్తమ్ : ధైర్యమేవ విత్తమ్ = ధైర్యవిత్తం. లుణ్ఠితం ధైర్యవిత్తం యస్య తత్ = లుణ్ఠితధైర్యవిత్తం.

భావము :

ఒకవైపు బాల్యము మఱియొకవైపు యౌవనము అను రెండు రాజ్యములనుఁ బొందిన నీయందు నిన్ద్రాదులయొక్క మనస్సు చాలకాలము సంచరించినది. విరహుల తేజస్సు నపహరించెడి పఞ్చబాణుడను దొంగచే,

వారి ధైర్యమను ధనము అపహరింపఁబడినది. దమయన్తి శైశవయౌవనముల మధ్య నుండి సౌన్దర్యాతిశయమునుఁ బొంది యింద్రాదుల చిత్తమును హరించుచున్న దని యాశయము. రెండు రాజ్యముల సంధిస్థలమునందు రక్షకులు బాధ్యత వహింపనందువలన దొంగల బాధయుండును. అట్లే బాల్యయౌవనరాజ్యసంధి యందు సంచరించు నిన్ద్రాదుల ధైర్యము మన్మథుఁడను చోరునిచే నపహరింపఁబడిన దని సారాంశము. ॥౬౯॥

శ్లో॥ తేషామిదానీం కిల కేవలం సా
హృది త్వదాశా విలసత్యజస్రమ్ ।
ఆశాస్తు నాఽఽసాద్య తనూరుదారాః
పూర్వాదయః పూర్వవదాత్మదారాః ॥ ౭౦

ప॥వి॥ తేషామ్ । ఇదానీం । కిల । కేవలం । సా । హృది । త్వదాశా । విలసతి । అజస్రం । ఆశాః । తు । న । ఆసాద్య । తనూః । ఉదారాః । పూర్వాదయః । పూర్వవత్ । ఆత్మదారాః.

టీక॥ ఇదానీం = ఇప్పుడు, తేషామ్ = ఆయిన్ద్రాదులయొక్క, హృది = హృదయమందు, సా = ఆ ప్రసిద్ధమైన, త్వదాశా; త్వత్ = నీయందలి, ఆశా = మిక్కిలికాంక్ష (దిక్కు), అజస్రం = ఎల్లప్పుడు, విలసతి = ప్రకాశించుచున్నది. ఆత్మదారాః = తమకుభార్యలైన, పూర్వాదయః = తూర్పుమున్నగు, ఆశాస్తు = దిక్కులో, ఉదారాః = దాక్షిణ్యముతోఁ గూడినవియును, గొప్పవియునగు, తనూః = శరీరములను, ఆసాద్య = పొంది, పూర్వవత్ = పూర్వమువలె, నవిలసన్తి = విజృమ్భించుటలేదు. అనగా నూతన మైన నాయికయందు ననురక్తునకు ప్రాతనాయిక నేర్పు గలదైనను నామెపై హృదయము లగ్నముకాదు. అట్లే పరమాణుస్వరూప మైన మనస్సునందు గొప్పవైన దిశలు పట్టవుగదా.

వి॥ ఇచ్చట రెండు ఆశలు అనగా కాంక్ష, దిక్కు అను నీరెండును నొక్క హృదయమందుండవలసి యుండగా, నందు నొక్కదాని ననగా కాంక్షను మాత్రమే యనగా దమయన్తి పైని కోరికను మాత్రమే నియమించుట వలన నిచ్చట పరిసంఖ్యాలఙ్కారము.

ఒక్క ఆశాశబ్దముచే, ద్రష్టకును, దిక్కునకు నభేదాధ్యవసాయము చేయుటవలన శ్లేషమూలక మగు నభేదాతిశయోక్తి. ఆ పరిసంఖ్యకును నీయభేదాతిశయోక్తికిని సఙ్కరము.

సమాసములు :

పూర్వాదయః : పూర్వా ఆదిః యాసాం తాః = పూర్వాదయః.

భావము :

ఇప్పుడు దిక్పాలకుల హృదయమందు నిన్ను విషయీకరించిన యాశ యనగా కాంక్ష (దిక్కు) యొక్కతే నెలకొనినది. తమ భార్యలైన తూర్పు మున్నగు ఆశలు అనగా దిక్కులు దాక్షిణ్యయుక్తము లైన గొప్ప దేహముల నెత్తినవై ముందు వలె వారి హృదయములందు విలసిల్లుట లేదు. క్రొత్త నాయికయందనురక్తమైన హృదయమందు ప్రాత నాయికలు నేర్పరు లైనను నెలకొనలేరు. అట్లే గొప్పవైన దిక్కులు పరమాణురూపమైన హృదయ మందు పట్టవుగదా. ఆ దిక్పాలురందఱు నీ యందలి యాశకు లోబడినవారై తూర్పు మున్నగు తమతమ దిక్కులనుఁ బాలించవలసిన తమ బాధ్యతలను మఱచి యున్నారని భావము. ॥౭౦॥

శ్లో॥ అనేన సార్ధం తవ యౌవనేన
కోటిం పరామచ్ఛిదురోఽధ్యరోహత్ ।
ప్రేమాఽపి తన్వి త్వయి వాసవస్య
గుణోఽపి చాపే సుమనః శరస్య॥ ౭౧

ప॥వి॥ అనేన । సార్ధం । తవ । యౌవనేన । కోటిం । పరామ్ । అచ్ఛిదురః । అధ్యరోహత్ । ప్రేమా । అపి । తన్వి । త్వయి । వాసవస్య । గుణః । అపి । చాపే । సుమనఃశరస్య.

టీక॥ హేతన్వి = ఓసుందరియగు దమయన్తీ, వాసవస్య = ఇన్ద్రునకు, త్వయి = నీయందు, ప్రేమాపి = అనురాగముగూడ, అనేన = ఈ, యౌవనేనసార్ధం = యౌవనముతోడ, అచ్ఛిదురః = విచ్ఛేదములేనిదై,

పరాంకోటిం = పరమావధిని, అధ్యరోహత్ = ఎక్కినది. (తథా = అట్లే) సుమనఃశరస్య = పుష్పబాణునియొక్క, చాపే = వింటియందు, గుణో ౽పి = అల్లెత్రాడుగూడ, పరాం = పరమైన, కోటిం = కొనను, అధ్య రోహత్ = ఎక్కినది.

వి॥ ఇచ్చట ప్రకృతములైన, ప్రేమగుణములకు విశేషణసామ్యముచే నౌపమ్య ముండుటవలన కేవలప్రకృతవిషయమైన తుల్యయోగితా లఙ్కారము. ఆప్రేమను, గుణమును పరాం 'కోటిమ్' అని శ్లేష మూలముగా నభేదాధ్యవసానముఁ జేయుటవలన అభేధాతిశయోక్తి. "యౌవనేనసార్ధమ్" అని సహార్థసంబంధమునుఁజెప్పుటవలన సహోక్తి. అతిశయోక్తికిని సహోక్తికిని సఙ్కరము.

సమాసములు :

సుమనఃశరస్య : సుమనాంసి శరాః యస్య సః = సుమనఃశరః. తస్య = సుమనఃశరస్య.

భావము :

ఓదమయన్తీ నీపై నింద్రునకున్నట్టి యనురాగము నీ యౌవనముతోడ నవిచ్ఛిన్నమై పరమావధినొందినది. అట్లే పుష్పబాణుని వింటియొక్క యల్లెత్రాడుగూడ, నావింటియొక్క కొట్టకొన కెక్కినది. ॥౬౧॥

శ్లో॥ ప్రాచీం ప్రయాతే విరహం దధత్తే
తాపాచ్చ రూపాచ్చ శశాఙ్కశఙ్కే ।
పరాఽపరాధైర్నిదధాతి భానౌ
రుషారుణం లోచనవృన్దమిన్ద్రః॥ ౬౨

ప॥వి॥ ప్రాచీం । ప్రయాతే । విరహం । దధత్ । తే । తాపాత్ । చ । రూపాత్ । చ । శశాఙ్కశఙ్కే । పరాఽపరాధైః । నిదధాతి । భానౌ । రుషా । అరుణం । లోచనవృన్దమ్ । ఇన్ద్రః.

టీక॥ ఇన్ద్రః = ఇన్ద్రుడు, తే = నీయొక్క, విరహం = వియోగమును, దధత్ = ధరించుచున్నవాఁడై (కావుననే), ప్రాచీం = తూర్పుదెసను,

ప్రయాతే = పొందినట్టి, భానౌ = సూర్యునియందు, తాపాచ్చ = తాపము కల్గించుటవలనను, రూపాచ్చ = ఉదయకాలమందు రక్తవర్ణముగానుండుట వలనను, శశాఙ్కశఙ్కీ = చంద్రుని సందేహించినవాఁడై, పరాపరాధైః = ఇతరునిదోషములచే, అనగా(జంద్రునిదోషములచే, రుషా = రోషముతో, అరుణం = ఏఱ్ఱని, లోచనవృన్దం = నేత్రసమూహమును, నిదధాతి = ఉంచుచున్నాడు.

వి॥ ఇచ్చట నింద్రునకు సూర్యునియందు చన్ద్రభ్రాన్తి గలుగుటవలన భ్రాన్తి మదలఙ్కారము.

సమాసములు :

శశాఙ్కశఙ్కీ : శశాఙ్క ఇతి శఙ్కత ఇతి = శశాఙ్కశఙ్కీ.

పరాపరాధైః : పరేషామపరాధాః = పరాపరాధాః. తైః = పరాపరాధైః.

లోచనవృన్దం : లోచనానాం వృన్దః = లోచనవృన్దః తమ్ = లోచనవృన్దం.

భావము :

ఇన్ద్రుడు నీ విరహమును వహించి యుండగా, తూర్పు దెసనుఁ బొందిన సూర్యునియందు,తాపమును నెఱ్ఱని రూపమునుఁ గాంచి చన్ద్రుడని భ్రాన్తిపడి చన్ద్రుని దోషములతో నేర్పడిన దోషముతో నెఱ్ఱనైన తన వేయినేత్రములచే నతనినిఁ గాంచెను. చన్ద్రుడు విరహతాపమునుఁ గల్గించుటవలన నపరాధి. చన్ద్రుడుదయకాలమం దెఱ్ఱగ నుండును. అట్లే సూర్యుఁడును తాపముఁ గల్గించును. ఉదయకాలమందు నెఱ్ఱగనుండును. కాన చన్ద్రునితో సమానము లగు ధర్మము లుండుటవలన సూర్యుని చంద్రుడని భ్రాన్తిపడి యాతనిని రోషముతో నెఱ్ఱనైన తన వేయి నేత్రములతోఁ జూచెనని భావము. ॥౬౨॥

శ్లో॥ త్రినేత్రమాత్రేణ రుషా కృతం య
త్తదేవ యోఽద్యాఽపి న సంవృణోతి।
న వేద రుష్టోద్యసహస్రనేత్రే
గన్తా స కామః ఖలు కామవస్థామ్॥ ౬౩

ప॥వి॥ త్రినేత్రమాత్రేణ । రుషా । కృతం । యత్ । తత్ । ఏవ । యః । అద్య । అపి । న । సంవృణోతి । న । వేద । రుష్టే । అద్య । సహస్రనేత్రే । గత్వా । సః । కామః । ఖలు । కామ్ । అవస్థామ్.

టీక॥ త్రినేత్రమాత్రేణ = మూడుకన్నులే గలశివునిచే, రుషా = రోషముతో, యత్ = ఏది, కృతం = చేయఁబడినదో, తదేవ = దానినే, యః = ఏకాముఁడు, అద్యాఽపి = ఇప్పటికిని, నసంవృణోతి = మఱుగుపఱచుకొనలేకయున్నాడు, సః = ఆమన్మథుఁడు, అద్య = ఇప్పుడు, సహస్రనేత్రే = వేయి కన్నులుగల యింద్రుఁడు, రుష్టేసతి = రోషముఁబొందగా, కామ్ = ఏ, అవస్థాం = దశను, గత్వా = పొందఁబోవుచున్నాడో, నవేదఖలు = తెలిసికొనకయున్నానుగదా.

సమాసములు;

త్రినేత్రమాత్రేణ : త్రీణి నేత్రాణి యస్య సః = త్రినేత్రః. త్రినేత్ర ఏవ = త్రినేత్రమాత్రః. తేన = త్రినేత్రమాత్రేణ.

సహస్రనేత్రే : సహస్రాణి నేత్రాణి యస్య సః = సహస్రనేత్రః. తస్మిన్ = సహస్రనేత్రే.

భావము :

మూడు కన్నులు గల శివుఁడు రోషముతో, మన్మథునకు దేహము లేక యుండుటనుఁ గావించినాఁడు. దాని నామన్మథు డింత వరకును కప్పిపుచ్చుకొనలేకపోయెను. ఇఁక వేయి కన్నులు గల యింద్రుడు రోషపడినచో, నామన్మథుని గతి యేమగునో తెలియుటలేదు. ముక్కంటి నెదిరించి నశించిపోయిన మన్మథుఁడు సహస్రనేత్రు నెట్లు జయింపఁగలడు. అనగా మన్మథుఁడు, నీకై యింద్రుని వేధించుచున్నా డని యాశయము. ॥౬౩॥

శ్లో॥ పికస్య వాఙ్మాత్రకృతవ్యలీకా
న్న స ప్రభుర్నన్దతి నన్దనేఽపి ।
బాలస్య చూడాశశినోఽపరాధా
న్నారాధనం శీలతి శూలినోఽపి॥ ౬౪

ప॥వి॥ పికస్య । వాఙ్మాత్రకృతవ్యళీకాత్ । న । సః । ప్రభుః । నన్దతి । నన్దనే । అపి । బాలస్య । చూడాశశినః । అపరాధాత్ । న । ఆరాధనం । శీలతి । శూలినః । అపి.

టీక॥ సః ప్రభుః = ఆ యింద్రుఁడు, పికస్య = కోయిలయొక్క, వాఙ్మాత్ర కృతాత్; వాఙ్మాత్ర = వాక్కుచేతనే, కృతాత్ = చేయఁబడిన, వ్యళీకాత్ = అప్రియమువలన, నన్దనే = నన్దమనుపేరుగలదియు ఆనన్దమొసంగునదియునగు, వనే = వనమందు, ననన్దతి = సంతోషించుటలేదు, (ఇఁక నితర ప్రదేశములయందు నెట్లుసంతోషింపఁగలదు) (కిఞ్చ = మఱియు) బాలస్య = కృశించిన, చూడాశశినః = శిరస్సునందలి చంద్రునియొక్క, అపరాధాత్ = నేరమువలన, శూలినోఽపి = శివునికిని, ఆరాధనం = పూజను, నశీలతి = చేయుటలేదు.

వి॥ ఆనన్దసంబంధ మున్నను నది లేదని చెప్పుటవలనను, శివారాధన సమ్బన్ధమున్నను నది లేదని చెప్పుటవలనను సమ్బన్ధాతిశయోక్తి.

సమాసములు :

వాఙ్మాత్రకృతాత్ : వాగేవ వాఙ్మాత్రమ్. వాఙ్మాత్రేణ కృతమ్ = వాఙ్మాత్రకృతమ్. తస్మాత్ = వాఙ్మాత్రకృతాత్.

చూడాశశినః : చూడాయాం శశీ యస్య సః = చూడాశశీ. తస్య = చూడాశశినః.

భావము :

ఆయింద్రుడు కోకిల కూతవలని యప్రియముచే నందనవనమునందును సంతోషించుటలేదు. ఇఁక నెచ్చట సంతోషము నొందఁగలడు. మఱియు శిరస్సున బాలచంద్రకళను ధరించె నను నపరాధముచే శివునికిని పూజ సలుపుట లేదు. ॥౬౪॥

శ్లో॥ తమోమయీకృత్య దిశః పరాగైః
స్మరేషవః శక్రదృశాం దిశన్తి।

కుహూగిరం చఞ్చుపుటం ద్విజస్య
రాకారజన్యామపి సత్యవాచమ్॥ ౬౫

ప॥వి॥ తమోమయీ కృత్య । దిశః । పరాగైః । స్మరేషవః । శక్రదృశాం । దిశన్తి । కుహూగిరం । చఞ్చుపుటం । ద్విజస్య । రాకారజన్యామ్ । అపి । సత్యవాచమ్.

టీక॥ స్మరేషవః = మన్మథునిబాణములు, పరాగైః = ధూళులచే, దిశః = దిక్కులను, శక్రదృశాం = ఇంద్రునినేత్రములకు, తమోమయీకృత్య = అన్ధకారమయములుగావించి, కుహూగిరం = "కుహూ" అనుకూతఁగల్గిన (అమావాస్యయనువచనముగల్గిన,) ద్విజస్య = పక్షియైనకోకిలకును (బ్రాహ్మణునకును), చఞ్చుపుటం = ముక్కును (ముఖమును), రాకారజన్యామపి = పున్నమనాటిరాత్రియందును, సత్యవాచం = సత్యవచనముఁ గలదిగా, దిశన్తి = చెప్పుచున్నవి.

వి॥ ఇచ్చట శ్లిష్టములైన కుహూవులకును, ద్విజులకును, నభేదాధ్యవసాయముచే విరుద్ధమైన కుహూత్వసత్యవాదిత్వము సిద్ధించుటవలన వాక్యార్థహేతుకమగు కావ్యలిఙ్గాలఙ్కారము. దిక్కులకు తమస్సంబంధము లేకపోయినను దమస్సంబంధమును జెప్పుటవలన సమ్బన్ధాతిశయోక్తి. ఈ యతిశయోక్తి కుహూత్వసత్యవాదిత్వమునకు సమర్థాపకము. ఈకావ్యలిఙ్గమునకుఁ పైనఁ జెప్పిన యతిశయోక్తికిని సఙ్కరము. దానిచే నిన్దుని(?)నకు పున్నమయందు, కుహూభ్రాన్తి యనగా నమావాస్యాభ్రాన్తిని ననుసరించి భ్రాన్తిమదలఙ్కారము వ్యఙ్గ్యము.

సమాసములు:

తమోమయీకృత్య : అతమోమయం తమోమయం సమ్పద్యమానం కృత్వా = తమోమయీకృత్య.

స్మరేషవః : స్మరస్య ఇషవః = స్మరేషవః.

శక్రదృశాం : శక్రస్య దృశః = శక్రదృశః. తాసాం = శక్రదృశామ్.

కుహూగిరమ్ : కుహూరితి గీః యస్య సః = కుహూగీః, తం = కుహూగిరమ్.

చఞ్చుపుటమ్ : చఞ్చ్వోః పుటః = చఞ్చుపుటః. తమ్ = చఞ్చుపుటమ్.

రాకారజన్యాం : రాకాయాః రజనీ = రాకారజనీ. తస్యాం = రాకారజన్యాం.

సత్యావాచమ్ : సత్యా వాక్ యస్య సః = సత్యవాక్. తమ్ = సత్యవాచమ్.

భావము :

మన్మథుని పుష్పబాణములు తమ ధూళిచే నిద్రించిని నేత్రములకు దిక్కుల నన్ధకారములు గావించినవి. "కుహూ" యని కూయునట్టి కోయిల కేకను, "కుహువు" అనగా నమావాస్య యని చెప్పుచున్న విప్రుని వచనమును పున్నమరేయియందును, సత్యములు గావించినవి. పున్నమరేయి యందు మన్మథుని పుష్పబాణముల ధూళిచే నిద్రించినడుడై కోయిలయొక్క "కుహూ"కూతలచే నా పున్నమ నమావాస్యగా భ్రాన్తిఁ జెందుచున్నాడు. విరహమువలన నిద్రించిడు మిక్కిలి యన్ధుఁడాయెనని యాశయము. విప్రుఁడు గూఁడ నొకగ్రుడ్డివానికిఁ బున్నమను నమావాస్యయని చెప్పినచో నాతడా మాట నింకొకనికి సత్యమనియే చెప్పును. పుష్పాదిచే నంధుడైన యింద్రునకు కోయిల కూతవలన నట్టి దశయే సంప్రాప్తించిన దని సారాంశము. ||౬౫||

శ్లో|| శరైః ప్రసూనైస్తుదతః స్మరస్య
స్మర్తుం స కిం నాశనినా కరోతి ।
అభేద్యమస్యాహహ వర్మ న స్యా
దనజ్గతా చేద్గిరిశ ప్రసాదః|| ౬౬

ప||వి|| శరైః । ప్రసూనైః । తుదతః । స్మరస్య । స్మర్తుం । సః । కిం । న । అశనినా । కరోతి । అభేద్యమ్ । అస్య । అహహ । వర్మ । న । స్యాత్ । అనజ్గతా । చేత్ । గిరిశప్రసాదః.

టీక|| సః = ఇంద్రుడు, ప్రసూనైః = పువ్వులనెడి, శరైః = బాణములచే, తుదతః = పీడించుచున్న, స్మరస్య = మన్మథుని, స్మర్తుం = స్మరించుటకు, అశనినా = వజ్రాయుధముచే, కిం = ఏమి, నకరోతి = చేయఁడు?

తప్పక తంపఁగలడనియర్థము. అహహ = కష్టము, అస్య = ఈ మన్మథునికి, అనఙ్గతా = దేహరాహిత్యమను, గిరిశప్రసాదః = శివుని యనుగ్రహమను, అభేద్యం = భేదింపశక్యముకాని, వర్మ = కవచము, నస్యాచ్చేత్ = లేనిచో (తప్పకచంపఁగలఁడు).

వి॥ అనఙ్గత్వ మనునది కవచముగా రూపితము గాన రూపకము.

సమాసములు :

అభేద్యమ్ : న భేద్యమ్ = అభేద్యమ్.

అనఙ్గతా : అవిద్యమానమఙ్గం యస్య సః = అనఙ్గః. అనఙ్గస్య భావః = అనఙ్గతా.

గిరిశప్రసాదః : గిరిశస్య ప్రసాదః = గిరిశప్రసాదః.

భావము :

పుష్పబాణములచే బాధించుచున్న యీ మన్మథుని ఇంద్రుఁడు తన వజ్రాయుధముచే స్మృతిమాత్రశేషుని అనగా నిహతునిఁగాఁ జేయజాలక పోలేదు. ఏల యనగా మన్మథుని పుష్పములు. ఇంద్రునిదో వజ్రము. కాని శివునిప్రసాదముచే నామన్మథుఁడు అనఙ్గత్వ మనగా శరీరరాహిత్య మను గొప్ప కవచమును ధరించి యున్నాడు. అది దేనిచేతను భేదింప సాధ్యము గాదు. అది శూన్యరూపము కాన దానిపైన నెవ్వరి యాయుధములును బని జేయఁజాలవని భావము. ॥౬౬॥

శ్లో॥ ధృతాధృతే స్తస్య భవద్వియోగా
న్నానార్ద్రశయ్యారచనాయ లూనైః ।
అప్యన్యదారిద్ర్యహరాః ప్రవాళై
ర్జాతా దరిద్రా స్తరవో౽మరాణామ్ ॥ ౬౭

ప॥వి॥ ధృతాధృతేః । తస్య । భవద్వియోగాత్ । నానార్ద్రశయ్యారచనాయ । లూనైః । అపి । అన్యదారిద్ర్యహరాః । ప్రవాళైః । జాతాః । దరిద్రాః । తరవః । అమరాణామ్,

టీక॥ అన్యదారిద్ర్యహరాఅపి; అన్య = ఇతరులయొక్క, దారిద్ర్యహరాఅపి = దారిద్ర్యమునుఁబోగొట్టునవియైనను, అమరాణాం = దేవతలయొక్క, తరవః = వృక్షములు, అనగా కల్పవృక్షములు, భవద్వియోగాత్; భవత్ = నీయొక్క, వియోగాత్ = వియోగమువలన, ధృతాధృతేః; ధృత = ధరింపఁబడిన, అధృతేః = అనుత్సాహముగల్గిన, తస్య = ఆ యింద్రునికి, నానార్ద్రశయ్యారచనాయ; నానా = పెక్కువిధములైన, ఆర్ద్రశయ్యా = చల్లఁదనముఁగల్గిన, శయ్యా = పడకలను, రచనాయ = నిర్మించుటకై, లూనైః = త్రుంపఁబడిన, ప్రవాలైః = చిగుళ్లచే, దరిద్రాః = శూన్యములుగ, జాతాః = ఏర్పడినవి.

వి॥ కల్పవృక్షములకు దారిద్ర్యసంబంధము లేకపోయినను తత్సంబంధమునుఁ జెప్పుటవలన సంబంధాతిశయోక్తి.

సమాసములు :

ధృతాధృతేః : ధృతా అధృతిః యేన సః = ధృతాధృతిః. తస్య = ధృతాఽధృతేః.

భవద్వియోగాత్ : భవత్యాః వియోగః = భవత్వియోగః. తస్మాత్ = భవద్వియోగాత్,

నానార్ద్రశయ్యారచనాయ: ఆర్ద్రాశ్చ తాః శయ్యాశ్చ = ఆర్ద్రశయ్యాః. నానావిధాశ్చ తాః ఆర్ద్రశయ్యాశ్చ = నానార్ద్రశయ్యాః. నానార్ద్రశయ్యానాం రచనం = నానార్ద్రశయ్యారచనం. తస్మై = నానార్ద్రశయ్యారచనాయ.

అన్యదారిద్ర్యహరా : దరిద్రస్య భావః = దారిద్ర్యం. అన్యేషాం దారిద్ర్యం = అన్యదారిద్ర్యం. అన్యదారిద్ర్యం హరన్తీతి = అన్యదారిద్ర్యహరాః.

భావము :

ఒరుల దారిద్ర్యమును హరించెడి దేవతావృక్షములైన కల్పవృక్షములు, నీయొక్క వియోగముచే నుత్సాహముఁదొలంగిన యింద్రునకు, చల్లనిఁ పాన్పుల నమర్చుటకై చిగుళ్ల నొసగుచు శూన్యములైపోయినవి. ఇట్లు శిశిరోపచారములను గావించినను నతని విరహవేదన శమించలేదు ॥౬౭॥

శ్లో॥ రవైర్గుణాస్ఫాలభవైః స్మరస్య
స్వర్ణాథకర్ణౌ బధిరావభూతామ్ ।
గురోః శృణోతు స్మరమోహనిద్రా
ప్రబోధదక్షాణి కిమక్షరాణి॥ ౬౮

ప॥వి॥ రవైః । గుణాస్ఫాలభవైః । స్మరస్య । స్వర్ణాథకర్ణౌ । బధిరౌ । అభూతామ్ । గురోః । శృణోతు । స్మరమోహనిద్రాప్రబోధదక్షాణి । కిమ్ । అక్షరాణి ।

టీక॥ స్వర్ణాథకర్ణౌ; స్వర్ణాథ = స్వర్గలోకప్రభువైన యింద్రునియొక్క, కర్ణౌ = చెవులు, స్మరస్య = మన్మథునియొక్క, గుణాస్ఫాలభవైః; గుణ=అల్లెత్రాటిని, ఆస్ఫాల=మీటుటచే, భవైః = కల్గినటువంటి, రవైః=శబ్దములచే, బధిరౌ=చెవిటివిగా, అభూతామ్ = అయినవి. (అయినను) గురోః=బృహస్పతియొక్క (సమీపమునుండి), స్మరమోహనిద్రాప్రబోధదక్షాణి; స్మరమోహ=మన్మథునివలని మోహమను, నిద్రా = నిద్రనుండి, ప్రబోధ = మేల్కొలుపునకు, దక్షాణి = సమర్థములైన, అక్షరాణి = అక్షరములు, కింశృణోతు= వినగలడా యేమి? (వినలేడనియర్థము)

సమాసములు :

గుణాస్ఫాలభవైః : గుణస్య ఆస్ఫాలః=గుణాస్ఫాలః. గుణాస్ఫాలాత్ భవన్తీతి=గుణాస్ఫాలభవాః. తైః=గుణాస్ఫాలభవైః.

స్వర్ణాథకర్ణౌ : స్వః నాథః=స్వర్ణాథః. స్వర్నాథస్య కర్ణౌ = స్వర్ణాథకర్ణౌ.

స్మరమోహనిద్రాప్రబోధదక్షాణి : స్మరస్య మోహః =స్మరమోహః. స్మరమోహ ఏవ నిద్రా =స్మరమోహనిద్రా. స్మరమోహనిద్రాయాః ప్రబోధః=స్మరమోహనిద్రాప్రబోధః. స్మరమోహనిద్రాప్రబోధే దక్షాణి = స్మరమోహనిద్రాప్రబోధదక్షాణి. తాని=స్మరమోహనిద్రాప్రబోధదక్షాణి.

భావము :

ఇంద్రుని చెవులు మన్మథుడు వింటి నారిని మీటుటచే గల్గిన శబ్దము వలనఁ జెవుడ్పడినవి. ఇఁక నతనిని మరునివలని మోహనిద్రనుండి మేల్కొల్పు టకై బృహస్పతి చెప్పెడి యుపదేశవచనముల నతడెట్లు వినఁగలడు. అనగా వినలేఁడని భావము. ॥ ౬౭ ॥

శ్లో॥ అనఙ్గతాపప్రశమాయ తస్య
కదర్థ్యమానా ముహురామృణాళమ్ ।
మధౌ మధౌ నాకనదీనలిన్యో
వరం వహన్తాం శిశిరేఽనురాగమ్॥ ౬౮

ప॥వి॥ అనఙ్గతాపప్రశమాయ । తస్య । కదర్థ్యమానా । ముహుః । ఆమృణాళమ్ । మధౌ । మధౌ । నాకనదీనలిన్యః । వరం । వహన్తాం । శిశిరే । అనురాగమ్.

టీక॥ నాకనదీనలిన్యః; నాకనదీ = గఙ్గానదియొక్క, నలిన్యః = తామరలు, మధౌమధౌ = ప్రతివసన్తమునందును, తస్య = ఆయింద్రునకు, అనఙ్గతాపప్రశమాయ; అనఙ్గతాప = మన్మథతాపముయొక్క, ప్రశమాయ = నివృత్తికి, ముహుః = ప్రతిమాఱు, ఆమృణాళం = తామరకాడవరకును, కదర్థ్యమానాః = పీడింపఁబడినవై, శిశిరే = శిశిరఋతువునందును, అనురాగం = అనురాగమును, వహన్తాం = వహించునుఁగాక. (ఏతత్ = ఇది) వరం = శ్రేష్ఠము.

సమాసములు :

అనఙ్గతాపప్రశమాయ : అవిద్యమానమఙ్గం యస్య సః = అనఙ్గః. అనఙ్గస్య తాపః = అనఙ్గతాపః. అనఙ్గతాపస్య ప్రశమః = అనఙ్గతాపప్రశమః. తస్మై = అనఙ్గతాపప్రశమాయ.

ఆమృణాలమ్ : మృణాలమభివ్యాప్య = ఆమృణాలమ్.

కదర్థ్యమానా : కదర్థాః క్రియమాణాః = కదర్థ్యమానాః.

నాకనదీనలిన్యః: నాకస్య నదీ = నాకనదీ. నాకనద్యాః నలిన్యః = నాకనదీనలిన్యః.

భావము :

ఆకాశగఙ్గయందలి తామరలు ప్రతివసన్తమునందును నింద్రుని మన్మథ తాపమును శమింపఁజేయుటకై కాడలువరకు పెఱుకఁబడి యుపయోగింపఁబడు చున్నవి. అందు వలన క్రమముగా పద్మజాతి కొంతకాలమునకుఁ బూర్తిగా నశించిపోవచ్చును. అందువలన నాతామరలు వసంతమున కంటెను శిశిర ఋతువునందుఁ బ్రీతిని వహించుట మంచిది. శిశిరఋతువునందు, కేవలము పుష్పములు మాత్రమే నశించును కాని కాడలు నశింపవు. వసంతఋతువునందేర్పడు మన్మథతాపము, శిశిరఋతువునం దేర్పడదు. కాన వానికి వినాశ మాఋతువు నందేర్పడ దని భావము.

శ్లో॥ దమస్వసః! సేయముపైతి తృష్ణా
జిష్ణోర్జగత్యగ్రిమలేఖ్యలక్ష్మీమ్ ।
దృశాం యదబ్ధిస్తవ నామ దృష్టి
త్రిభాగలోభార్తిమసౌ బిభర్తి ॥ ౭౦

ప॥ వి॥ దమస్వసః । సా । ఇయమ్ । ఉపైతి । తృష్ణా । జిష్ణోః । జగతి । అగ్రిమలేఖ్యలక్ష్మీమ్ । దృశాం । యత్ । అబ్ధిః । తవ । నామ । దృష్టి త్రిభాగలోభార్తిమ్ । అసౌ । బిభర్తి.

టీక॥ హేదమస్వసః = దమునిచెల్లెలైన యోదమయన్తీ! జిష్ణోః = ఇన్ద్రుని యొక్క, సాఇయం = ఆయీ, తృష్ణా = కాంక్ష, జగతి = ప్రపఞ్చము నందు, అగ్రిమలేఖ్యలక్ష్మీమ్; అగ్రిమ = తొలుత, లేఖ్య = గణింపఁదగిన, లక్ష్మీం = శోభను, అనగా ప్రపంచమునందు తొలుతగణింపఁదగి యుండుటను, ఉపైతి = పొందుచున్నది, యత్ = ఎలయనగా, దృశాం = నేత్రములకు, అబ్ధిః = సాగరుఁడైన, అనగా నిధియైన, అసౌ = ఈ ఇంద్రుఁడు, తవ = నీయొక్క, దృష్టిత్రిభాగలోభార్తిమ్; దృష్టి = నేత్రముయొక్క, త్రిభాగ = మూడవభాగమునందలి. లోభ = ఆశవలని, ఆర్తిం = బాధను, బిభర్తినామ = వహించునుగదా.

సమాసములు :

దమస్వసః : దమస్య స్వసా = దమస్వసా. తస్యాః సమృద్ధిః = హేదమస్వసః.

అగ్రిమలేఖ్యాలక్ష్మీమ్ : అగ్రిమాచ సా లేఖ్యా చ = అగ్రిమలేఖ్యా. అగ్రిమలేఖ్యాచసాలక్ష్మీః = అగ్రిమలేఖ్యలక్ష్మీః. తామ్ = అగ్రిమలేఖ్యలక్ష్మీమ్.

దృష్టిత్రిభాగలోభార్తిమ్ : దృష్టేః త్రిభాగః = దృష్టిత్రిభాగః. దృష్టిత్రిభాగే లోభః = దృష్టిత్రిభాగలోభః. దృష్టిత్రిభాగలోభేన ఆర్తిః = దృష్టిత్రిభాగలోభార్తిః. తామ్ = దృష్టిత్రిభాగలోభార్తిమ్.

భావము :

ఓదమయన్తీ ఇన్ద్రునికిఁ గల్గిన యాయాశ ప్రపఞ్చమునందుఁ దొలుత గణింపదగిన వస్తువుయొక్క శోభను వహించుచున్నది. అనగా నతని తృష్ణ ప్రపఞ్చమునఁదు మొట్టమొదట గణింపఁదగినది. ఏలయనగా వేయికన్నులు గల నేత్రములకు నిధియైన యింద్రుఁడు నీకంటియొక్క మూడవ భాగమును, అనగా కటాక్షమునుఁ గోరుచు బాధపడుచున్నాడుగదా. కావున, నేత్రములకు నిధియైన యింద్రుఁడు నేత్రములో మూడవ భాగము కోరుటవలన నతని తృష్ణ ప్రపంచమునందు తొలుత గణింపఁదగినది. అనగా నిన్ని కన్నులు గల తనకు నీ దృష్టిలోని మూడవభాగమునుఁ బొందుటయే ఫలమనియాశయము. సకలవస్తుసమృద్ధి గల భాగ్యశాలికి, వస్తులేశమునందలి యాశతో నిది పోల్చఁదగినది.॥౨౦॥

శ్లో॥ అగ్న్యాహితా నిత్యముపాసతే యాం
దేదీప్యమానాం తనుమష్టమూర్తేః ।
ఆశాపతిస్తే దమయన్తి! సోఽపి
స్మరేణ దాసీభవితుం న్యదేశి॥ ౨౧

ప॥వి॥ అగ్న్యాహితాః । నిత్యమ్ । ఉపాసతే । యాం । దేదీప్యమానాం । తనుమ్ । అష్టమూర్తేః । ఆశాపతిః । తే । దమయన్తి । సః । అపి । స్మరేణ । దాసీభవితుం । న్యదేశి.

టీక॥ అగ్న్యాహితాః=ఆహితాగ్నులు, యాం = ఏ, దేదీప్యమానాం = మిక్కిలి ప్రకాశించెడి, అష్టమూర్తేః = శివునియొక్క, తనుం = శరీరమును, నిత్యమ్=ఎల్లప్పుడును, ఉపాసతే = కొలచుచున్నారో, హేదమయన్తి=ఓదమయన్తీ, ఆశాపతిః=దిక్పతియైన, సోఽపి = ఆయగ్నియు, స్మరేణ=మన్మథునిచే, తే=నీకు, దాసీభవితుం = దాసుఁడగుటకు, న్యదేశి=ఆదేశింపఁబడెను.

సమాసములు:

అగ్న్యాహితాః : ఆహితః అగ్నిః యైస్తే=అగ్న్యాహితాః.

అష్టమూర్తేః : అష్టౌ మూర్తయః యస్య సః=అష్టమూర్తిః. తస్య= అష్టమూర్తేః.

ఆశాపతిః : ఆశాయాః పతిః=ఆశాపతిః.

దాసీభవితుం : అదాసః దాసః, సంపద్యమానః భవితుం = దాసీభవితుం.

భావము :

ఓదమయన్తీ అగ్నిని సిద్ధిఁ జేసికొని యుపాసించెడి యాహితాగ్నులు మిక్కిలి ప్రకాశించెడి యా యష్టమూర్తి యైన శివుని యొక్క శరీరమగు ఏఅగ్ని నుపాసింతురో, దిక్పాలకులలో నొక్కడైన యా యగ్నిసైతము మన్మథునివలన నీకు దాసుడై యుండుటకు ఆదేశింపఁబడినాడు॥౭౦॥

శ్లో॥ త్వద్గోచరస్తం ఖలు పఞ్చబాణః
కరోతి సన్తాప్య తథావినీతమ్ ।
స్వయం యథాస్వాదితతప్తభూయః
పరం న సన్తాపయితా స భూయః॥ ౭౧

ప॥వి॥ త్వద్గోచరః । తం । ఖలు । పఞ్చబాణః । కరోతి । సన్తాప్య । తథా । వినీతమ్ । స్వయం । యథా । స్వాదితతప్తభూయః । పరం । న । సన్తాపయితా । స । భూయః.

టీక॥ పఞ్చబాణః = మన్మథుడు, త్వద్గోచరః = నిన్ను గుఱిగాఁజేసికొని, తం = ఆయగ్నిని, సన్తాప్య = చక్కగాఁదపింపఁజేసి, తథా = అప్రకారముగా; వినీతం = వినయవన్తునిగా, కరోతిఖలు = చేయుచున్నాడుగదా, యథా = ఏప్రకారము, స్వయం = తానుగా, స్వాదితతప్తభూయః, స్వాదిత = అనుభవింపఁబడిన, తప్తభూయః = సన్తాపముగలవాడై, పరమ్ = ఇతరుని, భూయః = మఱల, యథా = ఎట్లు, నసన్తాపయితా = సన్తాపపఱచడో (అట్లే వినయవన్తునిగాఁజేయుచున్నాడు.)

సమాసములు :

త్వద్గోచరః : త్వం గోచరః యస్యసః = త్వద్గోచరః.

పఞ్చబాణః : పఞ్చ బాణాః యస్య సః = పఞ్చబాణః.

స్వాదితతప్తభూయః : తప్తస్య భావః = తప్తభూయం. స్వాదితం తప్తభూయం యేన సః = స్వాదితతప్తభూయః.

భావము :

మన్మథుఁడు నిన్ను గుఱిగాఁ జేసికొని యా యగ్నినిఁ జక్కగా సన్తాపపఱచి సుశిక్షితుని గావించుచున్నాడు. అందువలన నా యగ్ని సన్తాపము ననుభవించినవాడై యితరులను సన్తాపపఱచుటలేదు. స్వయముగా దుఃఖముల ననుభవించినవాడు తన్ను దృష్టాన్తముగాఁ జేసికొని యితరులను దుఃఖింపఁజేయడు. అనగా నగ్ని నీకై మదనబాధ ననుభవించుచున్నాడని యాశయము. ॥౨౨॥

శ్లో॥ అదాహి యత్తేన దశార్ధబాణః
పురా పురారేర్నయనాలయేన ।
స నిర్దహంస్తం భవదక్షివాసీ
న వైరశుద్ధేరధునాఽధమర్ణః॥ ౨౩

ప॥వి అదాహి । యత్ । తేన । దశార్ధబాణః । పురా । పురారేః । నయనాలయేన । సః । నిర్దహన్ । తం । భవదక్షివాసీ । న । వైరశుద్ధేః । అధునా । అధమర్ణః.

టీక॥ యః = ఏ, దశార్ధబాణః = పదిలోసగమైనబాణములుగల, అనగా పఞ్చ బాణములుగల మన్మథుడు, పురా = పూర్వము, పురారేః = శివుని యొక్క, నయనాలయేన; నయన = నేత్రములను, ఆలయేన = ఆశ్రయ ముగాఁగల్గిన, తేన = ఆయగ్నిచే, అదాహి = కాల్చఁబడెనో, సః = ఆమన్మథుఁడు. అధునా = ఇప్పుడు, భవదక్షివాసీ; భవత్ = నీయొక్క, అక్షి = కన్నులయందు, వాసీ = నివసించుచున్నవాడై, తమ్ = ఆయగ్నిని, వైరనిర్యాతనాత్ = పగనుఁదీర్చుటవలన, అధమర్ణః = ఋణముకలవాఁడుగా, న = లేదు, అనగా ఋణములేనివాఁడాయెను.

సమాసములు :

దశార్ధబాణః : దశానామర్ధం = దశార్ధం. దశార్ధం బాణాః యస్య సః = దశార్ధబాణః.

పురారేః : పురాణామరిః = పురారిః. తస్య = పురారేః.

నయనాలయేన : నయనం ఆలయః యస్య సః = నయనాలయః. తేన = నయనాలయేన.

భవదక్షివాసీ : భవత్యాః అక్షిణీ = భవదక్షిణీ. భవదక్షిణ్యోః వసతీతి = భవదక్షివాసీ.

వైరశుద్ధేః : వైరస్య శుద్ధిః = వైరశుద్ధిః. తస్యాః = వైరశుద్ధేః.

అధమర్ణః : అధమః ఋణాత్ = అధమర్ణః.

భావము :

పూర్వము మన్మథుఁడు శివుని నేత్రమందలి యగ్నిచే గాల్చఁబడెను ఆ మన్మథు డిప్పుడు నీ నేత్రములయందు నెలకొనినవాఁడై యా యగ్నిని దహించుచు నతనిపైని పగను తీర్చుకొని ఋణవిముక్తుఁ డాయెను. ఎవఁడు ఎవని కపకారముఁ గావించునో యతడు వాని కట్లే బదులుఁ గావించి వైరము తీర్చుకొనును. ॥23॥

శ్లో॥ సోమాయ కుప్యన్నివ విప్రయుక్తః
స సోమమాచామతి హూయమానమ్ ।

నామాఽపి జాగర్తి హి యత్ర శత్రో
స్తేజస్వినస్తం కతమే సహన్తే॥ ౨౪

ప॥ వి॥ సోమాయ । కుప్యన్ । ఇవ । విప్రయుక్తః । సః । సోమమ్ । ఆచామతి । హూయమానమ్ । నామ । అపి । జాగర్తి । హి । యత్ర । శత్రోః । తేజస్వినః । తం । కతమే । సహన్తే.

టీక॥ విప్రయుక్తః = వియోగముఁబొందిన, అగ్నిః = అగ్ని, సోమాయ = చన్ద్రునికై, కుప్యన్నివ = కోపించుచున్నవానివలె, హూయమానం = యజ్ఞమునందు నీయఁబడుచున్న, సోమం = సోమరసమును, ఆచామతి = పానముఁజేయుచున్నాఁడు, తథాహి = అదియుక్తమే. యత్ర = ఏ పురుషునియందు, శత్రోః = శత్రువుయొక్క, నామాపి = పేరుకూడ, జాగర్తి = వెలయునో, తం = ఆ శత్రువు పేరును ధరించినవానిని, తేజస్వినః = వైరివలని యవమానమును సహింపని పరాక్రమవన్తులు, కతమే = ఎందఱు, సహన్తే = సహింతురు.

వి॥ తేజోవన్తులకు శత్రునామశ్రవణము గూడ దుస్సహమను సామాన్యముచే, అగ్ని సోముని సహింపక సోమపానముఁ గావించుచున్నాఁడను విశేషము సమర్థితము గాన నర్థాన్తరన్యాసాలఙ్కారము.

భావము :

నీయొక్క వియోగముఁ జెందిన యగ్ని తన్ను బాధించెడి సోముని అనగా చన్ద్రునిపై కోపించెనో యనునట్లు యజ్ఞములయందుఁ దనకిచ్చెడి సోమరసమునుఁ బానముఁ జేయుచున్నాఁడు. చన్ద్రునిపైఁ గోపముతో సోమరసముఁ బానము జేయుటవలనఁ బ్రయోజనమేమియనినచో లోకమునఁ బరాక్రమవన్తులు శత్రువుయొక్క పేరునుఁగూడసహింపలేరు. కాన సోమరసమునందు శత్రువైన సోమునియొక్క అనగా చన్ద్రునియొక్క నామముండుటవలన, సోమపానముఁ జేయుట చేతను శత్రువైన సోమునిపై యనగా చంద్రునిపై పగ తీర్చుకొన్నట్లగును. కాన నగ్ని యిట్లు సోమపానముచేఁ జంద్రునిపైఁ బగతీర్చుకొనెనని భావము. ॥౨౪॥

శ్లో॥ శరైరజస్రం కుసుమాయుధస్య
కదర్థ్యమానస్తవ కారణాయ।

అభ్యర్చయద్భిర్వినివేద్యమానా
దప్యేష మన్యే కుసుమాద్బిభేతి॥ ౭౫

ప॥వి॥ శరైః । అజస్రం । కుసుమాయుధస్య । కదర్థ్యమానః । తవ । కారణాయ । అభ్యర్చయద్భిః । వినివేద్యమానాత్ । అపి । ఏషః । మన్యే । కుసుమాత్ ، బిభేతి.

టీక॥ (ఓదమయన్తీ) తవకారణాయ = నీకొరకు, కుసుమాయుధస్య = పూవిల్తునియొక్క, శరైః = బాణములను పూవులచే, అజస్రం = ఎల్లప్పుడు, కదర్థ్యమానః = పీడింపఁబడుచున్న, ఏషః = ఈయగ్ని, అభ్యర్చయద్భిః = పూజించుచున్నవారిచే, నివేద్యమానాత్ = అర్పింపఁబడునట్టి, కుసుమాత్ = పుష్పమునుండియు, బిభేతి = భయపడుచున్నాఁడు. మన్యే = ఇట్లుతలంతును.

వి॥ ఆరాధించువా రర్పించెడి పూవులచే భయపడకపోయినను, భయపడినట్లు చెప్పుటవలన నుత్ప్రేక్ష. "మన్యే" అను వ్యఞ్జకమునుఁ బ్రయోగించుటవలన నది వాచ్యము.

భావము :

ఓదమయన్తీ! నీకై మన్మథునిచే, పుష్పబాణములతోఁ గొట్టఁబడుచున్నట్టి యీ యగ్ని, యిప్పుడు, ఆరాధకులు తన కర్పించెడి పూవులనఁగూడ భయపడుచున్నాఁ డని తలంతును. ॥౭౫॥

శ్లో॥ స్మరేన్ధనే వక్షసి తేన దత్తా
సంవర్తికా శైవలవల్లిచిత్రా ।
చకాస్తి చేతోభవపావకస్య
ధూమావిలా కీలపరమ్పరేవ ॥ ౭౬

ప॥వి॥ స్మరేన్ధనే । వక్షసి । తేన । దత్తా । సంవర్తికా । శైవలవల్లిచిత్రా । చకాస్తి । చేతోభవపావకస్య । ధూమావిలా । కీలపరమ్పరా । ఇవ.

టీక॥ తేన = ఆయగ్నిచే, స్మరేన్ధనే = మన్మథుఁడనునగ్నిచే దహింపఁదగిన, వక్షసి = వక్షఃస్థలమునందు, (తాపశాంతికై) దత్తా = ఉంచబడినదియు,

శైవలవల్లిచిత్రా; శైవలవల్లి = నాచుతీగెలచే, చిత్రా = చిత్రవర్ణములు గల్గిన, సంవర్తికా = నూతనదళమైనపద్మము, చేతోభవపావకస్య; చేతోభవ = మన్మథుఁడనెడి, పావకస్య = అగ్నికి, ధూమావిలా = పొగతోఁగలసిన, కీలపరమ్పరాఇవ = జ్వాలలసమూహమువలె, చకాస్తి = ప్రకాశించుచున్నది.

సమాసములు :

స్మరేన్ధనే : స్మరస్య ఇన్ధనం = స్మరేన్ధనం. తస్మిన్ = స్మరేన్ధనే.

శైవలవల్లిచిత్రా : శైవలానాం వల్లయః = శైవలవల్లయః. శైవల వల్లిభిః చిత్రా = శైవలవల్లిచిత్రా.

చేతోభవపావకస్య : చేతసి భవతీతి = చేతోభవః. చేతోభవ ఏవ పావకః = చేతోభవపావకః. తస్య = చేతోభవపావకస్య.

ధూమావిలా : ధూమేన ఆవిలా = ధూమావిలా.

కీలపరమ్పరా : కీలానాం పరమ్పరా = కీలపరమ్పరా.

భావము :

ఆ యగ్ని మన్మథతాపము శమించుటకై తన యక్కున నుంచుకొనిన నాచు తీవెలతో చిత్రమైనట్టి క్రొన్దామరపూవు పొగతోఁ గలసిన మన్మథాగ్ని జ్వాలల సమూహము వలెఁ బ్రకాశించుచున్నది॥౭౬॥

శ్లో॥ పుత్రీ సుహృద్యేన సరోరుహాణాం
యత్ప్రేయసీ చన్దనవాసితా దిక్।
ధైర్యం విభుః సోఽపి తవైవ హేతోః
స్మరప్రతాపజ్వలనే జుహావ॥ ౭౭

ప॥వి॥ పుత్రీ । సుహృత్ । యేన । సరోరుహాణాం । యత్ప్రేయసీ । చన్దన వాసితా । దిక్ । ధైర్యం । విభుః । సః । అపి । తవ । ఏవ । హేతోః । స్మరప్రతాపజ్వలనే । జుహావ.

టీక॥ యేన = ఎవ్వనిచే, సరోరుహాణాం = పద్మములయొక్క. సుహృత్ = మిత్రుఁడైన సూర్యుఁడు, పుత్రీ = పుత్రవన్తుడో, చన్దనవాసితా = చన్దనవృక్షములచేఁబరిమళించునట్టి, దిక్ = దక్షిణదిశ, యత్ప్రేయసీ; యత్ = ఎవ్వనికి, ప్రేయసీ = మిక్కిలిప్రియురాలో, సః = ఆ, విభురపి = యముఁడనెడి ప్రభువుగూడ, తవైవహేతోః = నీకొఱకే, ధైర్యం = తనధైర్యమును, స్మరప్రతాపజ్వలనే; స్మర = మన్మథుని యొక్క, ప్రతాపజ్వలనే = ప్రతాపమనునగ్నియందు, జుహావ = హోతముఁగావించెను.

సమాసములు :

యత్ప్రేయసీ : యస్య ప్రేయసీ = యత్ప్రేయసీ.

చన్దనవాసితా : చన్దనేన వాసితా = చన్దనవాసితా,

స్మరప్రతాపజ్వలనే : స్మరస్య ప్రతాపః = స్మరప్రతాపః. స్మర ప్రతాప ఏవ జ్వలనః = స్మరప్రతాపజ్వలనః. తస్మిన్ స్మరప్రతాపజ్వలనే.

భావము :

ఎవ్వనిచే సూర్యుఁడు పుత్రవన్తుడో, అనగా యముడు, ఉత్తమవంశమందు జన్మించినవాడని భావము, చన్దనవృక్షములతోఁ బరిమళించెడి దక్షిణపు దిక్కు, ఎవ్వనికి మిక్కిలి ప్రియురాలో-అనగా చక్కటి భోగశాల యని యర్థము, అట్టి ప్రభువైన యముఁడు నీకొఱకై తన ధైర్యమును మన్మథాగ్ని యందు వ్రేల్చివేసెను. ఆ యముఁడు గూడ నీయం దనురక్తుఁడై ధైర్యము కోల్పోయె నని భావము. ॥౭౭॥

శ్లో॥ తం దహ్యమానైరపి మన్మథైధం
హస్తైరుపాస్తే మలయః ప్రవాతైః।
కృచ్ఛ్రేఽప్యసౌ నోజ్ఝతి తస్య సేవాం
సదా యదాశామవలమ్బతే యః॥ ౭౮

ప॥వి॥ తం । దహ్యమానైః। అపి। మన్మథైధం। హస్తైః । ఉపాస్తే ।మలయః॥

ప్రవాలైః । కృచ్ఛ్రే । అపి । అసౌ । న । ఉజ్ఝతి । తస్య । సేవాం । సదా । యదాశామ్ । అవలమ్బతే । యః.

టీక॥ మలయః = మలయపర్వతము, మన్మథైధమ్; మన్మథ = కామాగ్నికి, ఏధం = ఇన్ధనమైన, తం = ఆ, యమం = యముని, దహ్యమానైః = అతనిదేహ సంబంధముచే దహింపఁబడుచున్న, ప్రవాలైః = చిగుళ్లనెడి, హస్తైః = హస్తములచే, ఉపాస్తే = కొలుచుచున్నది. అనగా నతనికి శిశిరోపచారములాచరించుచున్నది. యః = ఏజనము, సదా = ఎల్లప్పుడు, యదాశాం; యత్ = ఎవనియొక్క, ఆశాం = దేశమును, అనురాగమును, అవలమ్బతే = పొందుచున్నదో, అసౌ = ఈజనము, కృచ్ఛ్రేఽపి = కష్టమందును, తస్య = అతనియొక్క, సేవాం = సేవను, నోజ్ఝతి = వదలిపెట్టదు.

వి॥ ఎవడు ఎవని దిక్కు నాశ్రయించి యుండునో యతడు వానికి సేవనుఁ జేయునను సామాన్యముచే మలయపర్వతము యముని సంబంధమువలన కాలిపోవుచున్న తనచిగుళ్లనెడి హస్తములతో నాయమునికి శిశిరోపచారములు చేయుచుండెనని విశేషము సమర్థింపఁబడినది గాన నర్థాన్తరన్యాసాలంకారము.

భావము :

మలయపర్వతము మన్మథాగ్నికి నాహుతి యగుచున్న యమునికి నతని శరీరసంబంధముచే కాలిపోవుచున్న చిగుళ్లనెడి హస్తముతో శిశిరోపచారములు చేయుచున్నది. ఎవరు ఎవ్వని దేశమునందుండెదరో (ఎవ్వనిపై ననురాగము వహింతురో) వారు కష్టదశయందుఁ గూడ వాని సేవను వదలిపెట్టరు. కావున మలయపర్వతము యముని దిశయందుండుటవలన నీతనికిఁ దన చిగుళ్లనెడి హస్తములు కాలుచున్నను సేవఁ జేసినదని యాశయము. ॥౨౮॥

శ్లో॥ స్మరస్య కీర్త్యేవ సితీకృతాని
తద్దోఃప్రతాపైరివ తాపితాని ।
అఙ్గాని ధత్తే న భవద్వియోగాత్
పాణ్డూని చణ్డజ్వరజర్జరాణి॥ ౨౯

ప॥వి॥ స్మరస్య । కీర్త్యా । ఏవ । సితీకృతాని । తద్దోః ప్రతాపైః । ఇవ । తాపితాని । అఙ్గాని । ధత్తే । సః । భవద్వియోగాత్ । పాణ్డూని । చణ్డజ్వరజర్జరాణి.

టీక॥ సః = ఆయెముడు, భవద్వియోగాత్ = నీయొక్క విరహమువలన, పాణ్డూని = తెల్లనైనవియు, చణ్డజ్వరజర్జరాణి; చణ్డజ్వర = తీవ్రమైన జ్వరముచే, జర్జరాణి = శిథిలములైనవియును, (అందువలననే) స్మరస్య = మన్మథునియొక్క, కీర్త్యా = కీర్తిచే, సితీకృతానీవ = తెల్లనివిగాఁ జేయఁబడినవో యనునట్లుండునవియు, తద్దోఃప్రతాపైః; తత్ = ఆమన్మథునియొక్క, దోః = భుజములయొక్క, ప్రతాపైః = ప్రతాపముచే, తాపితానీవ = సంతాపముఁబొందింపఁబడినవోయన్నట్లుండునవియునగు. అఙ్గాని = అవయవములను, ధత్తే = ధరించుచున్నాడు.

వి॥ సితీకృతములు కాకపోయినను, సితీకృతము లైనట్లు, తాపితములు కాకపోయినను తాపితములులైనట్లును నఙ్గములను గూర్చి చెప్పుటవలనను నుత్ప్రేక్ష.

వియోగముచే తెల్లబారిన యవయవములనుఁ కీర్తిచేతెల్లఁబడినవిగను, చణ్డజ్వరముచే జర్జరితములైనవానిని, ప్రతాపముచే తాపితములుగను క్రమముగాఁ జెప్పుటవలన యథాసంఖ్యాలఙ్కారము. ఈ యథాసంఖ్యమునకు నుత్ప్రేక్షకును సఙ్కరము.

సమాసములు :

సితీకృతాని : అసితాని సితాని సంపద్యమానాని కృతాని = సితీకృతాని. తాని = సితీకృతాని.

తద్దోఃప్రతాపైః : తస్య దోషౌ = తద్దోషౌ. తద్దోషయోఃప్రతాపాః = తద్దోఃప్రతాపాః. తైః = తద్దోఃప్రతాపైః.

భవద్వియోగాత్ : భవత్యాఃవియోగః = భవద్వియోగః. తస్మాత్ = భవద్వియోగాత్.

చణ్డజ్వరజర్జరాణి : చణ్డశ్చాసౌ జ్వరశ్చ = చణ్డజ్వరః. చణ్డజ్వరేణ జర్జరాణి = చణ్డజ్వరజర్జరాణి. తాని = చణ్డజ్వరజర్జరాణి.

భావము :

ఆ యముఁడు నీయొక్క విరహమునఁ దెల్లబారినవియును, తీవ్రమైన జ్వరముచే శిథిలములైలవియునగు నవయవములను ధరించుచున్నాడు. అందు తెల్లబారినయవయవములు, స్మరునికీర్తిచేఁ దెల్లబారిన విధముగను, జ్వరముచే శిథిలములైన యవయవములు, స్మరుని భుజప్రతాపములచే దాపముఁబొందింపఁబడిన విధముగను భావింపఁబడినవి. ॥౭౯॥

శ్లో॥ యస్తన్వి భర్త్రా ఘుసృణేన సాయం
దిశః సమాలమ్భనకౌతుకిన్యాః ।
తదా స చేతః ప్రజిఘాయ తుభ్యం
యదా గతో నైతి నివృత్య పాన్థః॥ ౮౦

ప॥వి॥ యః । తన్వి । భర్త్రా । ఘుసృణేన । సాయం । దిశః । సమాలమ్భనకౌతుకిన్యాః । తదా । సః । చేతః । ప్రజిఘాయ । తుభ్యం । యదా । గతః । న । ఏతి । నివృత్య । పాన్థః.

టీక॥ హేతన్వి=ఓసున్దరీ! యః =ఏవేల్పు, ఘుసృణేన = కుఙ్కుమముచే, సమాలమ్భనకౌతుకిన్యా; సమాలమ్భన = మైపూతఁగావించుకొనుటకు, కౌతుకిన్యాః =కోరికఁగల్గిన, దిశః = పడమటిదెసకు, భర్త్రా = భర్తయో, సః = ఆవరుణదేవుఁడు; తదా = ఆకాలమందు, తుభ్యం = నీకొఱకు, చేతః = మనస్సును, ప్రజిఘాయ = పంపెను, యదా = ఏసమయమందు, గతః = వెళ్లిన, పాన్థః = బాటసారి, నివృత్య = మఱలి, నైతి = రాఁజాలఁడో, అనగా నాసమయము చిత్రతో లేక స్వాతితోడనో కూడి యుండునేమో!

వి॥ మనస్సును పంపిన సమయము చిత్రానక్షత్రముతోఁడను స్వాతీ నక్షత్రముతోడను కూడియుండకపోయినను, కూడియుండునేమో యని భావించుటవలన నుత్ప్రేక్ష.

" నన్దన్తి న నివర్తన్తేచిత్రాస్వాత్యోర్గతాఃనరాః" యని జ్యౌతిషవచనము ననుసరించి చిత్రాస్వాతులలో బయలుదేరినవారు సుఖముగా నుండరు.

మఱలియురారు. కానవరుణదేవుని మనస్సు దమయన్తియొద్దకుఁ బంపిన సమయము చిత్రాస్వాతులుగా నుండుటవలన నది తిరిగిరాక యున్నదని యర్థము.

సమాసములు :

సమాలమ్బనకౌతుకిన్యాః:కౌతుకమ్ అస్యాః అస్తీతి=కౌతుకినీ. సమాలమ్బనేకౌతుకినీ=సమాలమ్బనకౌతుకినీ. తస్యాః=సమాలమ్బనకౌతుకిన్యాః.

పాన్థః : పన్థానం గచ్ఛతీతి=పాన్థః.

భావము :

ఓసున్దరీ! సాయంకాలమున కుఙ్కుమతో మైపూతఁగావించుకొను పడమటిదెస యను యువతికి భర్తయగు వరుణుఁడు తన మనస్సును, "ప్రయాణముఁజేసిన బాటసారి తిరిగిరాని సమయమున" అనగా మఱలి రాని ముహూర్తమున నీయొద్దకుఁ బంపినాడు. అందువలన నాతని మనస్సు నీయొద్దనే యుండిపోయినది. ఆముహూర్తము చిత్తాస్వాతులలోఁ గూడిన సమయముగా నుండునేమో. చిత్తాస్వాతులయందు బయలుదేరి వెళ్లినవారు సుఖముగానుండరు. మఱలియు రారు. ॥౭౦॥

శ్లో॥ తథా న తాపాయ పయోనిధీనా
మశ్వాముఖోత్థః క్షుధితః శిఖావాన్ ।
నిజః పతిః సమ్ప్రతి వారిపోఽపి
యథా హృదిస్థః స్మరతాపదుఃస్థః॥ ౭౧

ప॥వి॥ తథా । న । తాపాయ । పయోనిధీనామ్ । అశ్వాముఖోత్థః । క్షుధితః । శిఖావాన్ । నిజః । పతిః । సమ్ప్రతి । వారిపః । అపి । యథా । హృదిస్థః । స్మరతాపదుఃస్థః ।

టీక॥ క్షుధితః=ఆకలిఁగొన్నటువంటి, అశ్వాముఖోత్థః; అశ్వా=బడబయను నశ్వముయొక్క, ముఖ=ముఖమునుండి, ఉత్థః=ఉద్భవించిన, శిఖావాన్=అగ్ని, అనగాబడబాగ్ని, పయోనిధీనాం=సముద్రములకు, తథా=అట్లు, తాపాయ=సంతాపముకొఱకు, నభవతి=కాదు,

యథా = ఎట్లు, (అసౌ = ఈవరుణుడు) స్మరతాపదుఃస్థః; స్మరతాప = మన్మథతాపముచే, దుఃస్థః = అస్వస్థుఁడై, నిజః = తమకుసంబంధించిన, అనగా సముద్రములకు సంబంధించిన, పతిః = భర్తయై, హృదిస్థః = (హృదయమునందున్నవాడై) స్మరింపఁబడినంత మాత్రముచేతనే, వారిపోఽపి = జలరక్షకుఁడైనను, తాపాయ = సముద్రములనుఁదపింపఁ జేయుటకు, భవతి = కారణమగుచున్నాఁడో.

పక్షాన్తరము.

యతః = ఎందువలన, స్మరతాపదుఃస్థః; స్మరతాప = మన్మథతాపముచే, దుఃస్థః = దురవస్థనుఁబొంధినవాడై, వారిపోఽపి = ఉదకములను రక్షించువాడైనను, హృదిస్థః = స్మరణచేతనేగోచరించు వాఁడును, మధ్యభాగము నందుండు వాడునునగు, నిజః = తనకు సంబంధించిన, పతిః = పాలకుఁడగువరుణుఁడు, సంప్రతి = ఇప్పుడు, అనగా నీయొక్క విరహదశయందు, యథా = ఎట్లు, పయోనిధీనాం = సముద్రములకు, సంతాపాయ = సంతాపమునకు, భవతి = అనుచున్నాఁడు, తథా = అట్లు, క్షుధితః = ఆకలిఁగొన్న, హృదిస్థః = సాగరమధ్యము నందున్నట్టిదియు, వారిపోఽపి = ఉదకమునుఁద్రాగునట్టిదియునగు, అశ్వాముఖోత్థః = బడబాముఖమునందుద్భవించిన, శిఖావాన్ = అగ్ని, పయోనిధీనాం = సముద్రములకు, తాపాయ = సంతాపమునకు, నాభూత్ = కారణముగా లేదు.

వి॥ వరుణుని కిట్టి తాపకారిత్వ సంబంధము లేక పోయినను, తాపకారిత్వ సంబంధమునుఁ జెప్పుటవలన సంబంధాతిశయోక్తి.

సమాసములు :

పయోనిధీనాం : పయాంసి నిధీయన్తే అస్మిన్ ఇతి = పయోనిధయః. తేషాం = పయోనిధీనాం,

అశ్వాముఖోత్థః : అశ్వాయాః ముఖం = అశ్వాముఖం. అశ్వాముఖాత్ ఉత్తిష్ఠతీతి అశ్వాముఖోత్థః.

వారిపః : వారి పాతీతి = వారిపః. యద్వా వారి పిబతీతి = వారిపః.

హృదిస్థః : హృది తిష్ఠతీతి = హృదిస్థః.

స్మరతాపదుఃస్థః : స్మరస్య తాపః = స్మరతాపః. స్మరతాపేన దుఃఖం తిష్ఠతీతి = స్మరతాపదుఃస్థః.

భావము :

వరుణుఁడు జలరక్షకుఁడని ప్రసిద్ధి. తలంచినంతమాత్రముననే ప్రత్యక్షమగునట్టి రక్షకుఁడు అతడు కామజ్వరముచేఁ బీడింపఁబడి సముద్రమధ్యమందున్నవాఁడై నీ విరహతాపముచే నే విధముగ నా సముద్రముల నుడికించుచున్నాడో, ఆవిధముగా నాకలిఁగొన్న బడబాగ్ని సముద్రమధ్యమందుండి దానినీటిమట్టమునుఁ పెరుగనీయక యందలి జలమును, గ్రోలుచు నాసముద్రముల నుడికించుచున్నదైనను, నంతటి సంతాపము నా సముద్రములకుఁ గల్గించలేదు. వరుణుఁడు వారిని పాలించుటవలన వారిపుడు. బడబాగ్ని వారినిఁ ద్రాగుటవలన వారిపుఁడు. వరుణుఁడును తలంచినంత మాత్రముననే గోచరించుటవలన హృదయస్థుఁడు. బడబాగ్ని సముద్రమధ్యమునం దుండుటవలన హృదయస్థుడు. వరుణుడు తలంచినంత మాత్రముననే గోచరుఁడగుటయే కాదు మఱేమనగా, విరహతాపముచే సముద్రమధ్యమందున్నవాడు ఇట్లు వరుణునికిని, బడబాగ్నికిని పోలిక లున్నను బడబాగ్నిలోనిది విరహతాపము కానందువలన నది సముద్రముల నెక్కువ సంతాపపఱచుటలేదు. వరుణుని యందలి తాపమో విరహతాపమే కాన నది సముద్రముల నెక్కువ సంతాప పఱుపఁగల్గినది. బాడబాగ్ని తాపముకంటెను విరహాగ్నితాపము మిక్కుటమైనది. అనగా జలాధిపతి యగు వరుణుడు సహజముగా తాపమునుఁ జల్లార్చుకొనఁగల్గినవాడైనను, విరహతాపమునుఁ జల్లార్చుకొనజాలక సముద్రమధ్యమున మునుగగా నతని తాపము బడబాగ్ని తాపము నతిశయించి సముద్రములను మిక్కిలి యుడికించినది. ॥౮౧॥

శ్లో॥ యత్ప్రీత్యుత త్వన్మృదుబాహువల్లీ
స్మృతిస్రజం గుమ్ఫతి దుర్వినీతా।
తతో విధత్తేఽధికమేవ తాపం
తేన శ్రితా శైత్యగుణా మృణాళీ॥ ౮౨

ప॥వి॥ యత్ । ప్రతి । ఉత । త్వన్మృదుబాహువల్లీస్మృతిస్రజం । గుమ్ఫతి । దుర్వినీతా । తతః । విధత్తే । అధికమ్ । ఏవ । తాపం । తేన । శ్రితా । శైత్యగుణా । మృణాళీ.

టీక॥ తేన = ఆవరుణునిచే, శ్రితా = తాపశాంతికై ఆశ్రయింపఁబడిన, శైత్యగుణా = చల్లనిస్వభావముగలదైనను, దుర్వినీతా = ప్రతికూలముగసంచరించు, మృణాలీ = లేఁదామరతూఁడు, యత్ = ఎందువలన, త్వన్మృదుబాహువల్లీస్మృతిస్రజం; త్వత్ = నీయొక్క, మృదు = మెత్తని, బాహువల్లీ = తీగెలవంటిభుజములయొక్క, స్మృతిస్రజం = స్మృతులతోఁ గూర్చినమాలికను, గుమ్ఫతి = కట్టుచున్నదో అనగా నెల్లప్పుడును స్మరింపజేయుచున్నదో, తత్ = అందువలన ననగా నీదగు బాహువులను స్మరింపజేయుటవలన, ప్రత్యుత = దానికివిపరీతముగా, అధికం = అధికమైన, తాపమేవ = సన్తాపమునే, విధత్తే = కల్గించుచున్నది.

వి॥ ఇచ్చట మృణాళి, బాహువల్లిని స్మరింపఁజేయుటవలన స్మరణాలఙ్కారము. తాపశాన్తికి కారణమైన మృణాళి, తద్విపరీత మగు కార్యమును, అనగా తాపమునుఁ గల్గించుటవలన విషమాలఙ్కారము. స్మరణాలఙ్కారమునకును విషమాలఙ్కారమునకును సఙ్కరము.

సమాసములు :

త్వన్మృదుబాహువల్లీస్మృతిస్రజమ్ : మృదూ చ తౌ బాహూ చ = మృదుబాహూ. తవమృదుబాహూ = త్వన్మృదుబాహూ. త్వన్మృదుబాహూఏవ వల్ల్యౌ = త్వన్మృదుబాహువల్ల్యౌ. స్మృతీనాంస్రక్ = స్మృతిస్రక్. త్వన్మృదుబాహువల్ల్యౌ ఏవ స్మృతిస్రక్ = త్వన్మృదుబాహువల్లీస్మృతిస్రక్. తామ్ = త్వన్మృదుబాహువల్లీస్మృతిస్రజమ్.

శైత్యగుణా : శీతస్య భావః = శైత్యమ్. శైత్యమేవ గుణః యస్యాస్సా = శైత్యగుణా.

భావము :

ఆ వరుణుఁడు తన తాపము శమించుటకై చల్లని తామరతూడు నాశ్రయించెను, కాని తుంటరియైన యా లేఁదామరతూడు నీబాహులలతం

స్మృతిమాలనుఁ గుచ్చి ఎల్లప్పుడును, దానిని స్మరింపఁజేయుచున్నది. ఇట్లు చల్లదనము నీయవలసిన యా తామరతూఁడు దానికి విపరీతముగా సంతాపమునే యొసంగుచున్నది. అనగా చల్లఁదనము నొసంగుటకై యుపయోగింపఁబడిన తామరతూడు చల్లదనఁము నొసంగక,నీ బాహువులను స్మరింపఁజేసి తాపమునే మొసంగుచున్నది. ॥౮౨॥

శ్లో॥ న్యస్తం తతస్తేన మృణాలదణ్డ
ఖణ్డం బభాసే హృది తాపభాజి ।
తచ్చిత్తమగ్నైర్మదనస్య బాణైః
కృతం శతచ్ఛిద్రమివ క్షణేన ॥ ౮౩

ప॥వి॥ న్యస్తం । తతః । తేన । మృణాలదణ్డఖణ్డం । బభాసే । హృది । తాపభాజి । తచ్చిత్తమగ్నైః । మదనస్య । బాణైః కృతం । శతచ్ఛిద్రమ్ । ఇవ । క్షణేన.

టీక॥ తతః = తర్వాత, తేన = వరుణునిచే, తాపభాజి = సంతాపమునుఁ బొందిన, హృది = హృదయమందు, న్యస్తం = ఉంచబడిన, మృణాలదణ్డఖణ్డం; మృణాలదణ్డ = తామరతూటియొక్క, ఖణ్డం = తునుక, తచ్చిత్తమగ్నైః; తత్ = ఆతనియొక్క, చిత్త = మనస్సునందు, మగ్నైః = నాటుకొనిన, మదనస్య = మన్మథునియొక్క, బాణైః = బాణములచే, క్షణేన = క్షణముచేతనే, శతచ్ఛిద్రం = నూఱుబెజ్జములతోఁ గూడినదిగా, కృతమివ = చేయఁబడెనోయనునట్లు, బభాసే = ప్రకాశించెను.

వి॥ నూఱు బెజ్జములు సహజముగనే, తామరతూడునకు గలవు. కాని యది మన్మథబాణములచే నేర్పడినవో యనునట్లు చెప్పుటవలన నుత్ప్రేక్ష.

సమాసములు :

మృణాలదణ్డఖణ్డం : మృణాలమేవ దణ్డః = మృణాలదణ్డః. మృణాలదణ్డస్య ఖణ్డం = మృణాలదణ్డఖణ్డం.

తాపభాజి : తాపం భజతీతి = తాపభాక్. తస్మిన్ = తాపభాజి.

తచ్చిత్తమగ్నైః: తస్య చిత్తం=తచ్చిత్తమ్. తచ్చిత్తే మగ్నాః= తచ్చిత్తమగ్నాః. తైః=తచ్చిత్తమగ్నైః.

శతచ్ఛిద్రమ్ : శతం ఛిద్రాణి యస్య తత్=శతచ్ఛిద్రమ్.

భావము :

తర్వాతఁ గూడ నా పరుణుఁడు, తాపముచే బాధ నొందెడి తన హృదయముపై తామరతూడు నుంచుకొనగా నతని హృదయమున నాటుకొనిన మన్మథబాణములచే నది నూఱు బెజ్జములతోఁ గూడిన దాయెను. ॥౮౩॥

శ్లో॥ ఇతి త్రిలోకీతిలకేషు తేషు
మనోభువో విక్రమకామచారః ।
అమోఘమస్త్రం భవతీమవాప్య
మదాన్ధతానర్గలచాపలస్య ॥ ౮౪

ప॥వి॥ ఇతి । త్రిలోకీతిలకేషు । తేషు । మనోభువః । విక్రమకామచారః । అమోఘమ్ । అస్త్రం । భవతీమ్ । అవాప్య । మదాన్ధతానర్గలచాపలస్య.

టీక॥ (ఓదయయన్తీ) భవతీమ్ = నీవనెడు, అమోఘం = వ్యర్థముకాని, అస్త్రమ్=బాణమును, అవాప్య=పొంది, మదాన్ధతాఽనర్గలచాపలస్య; మదాన్ధతా=మదాన్ధుఁడగుటచే, అనర్గల=అడ్డులేని, చాపలస్య = చపలచేష్టగల్గిన, మనోభువః=కామునకు, త్రిలోకీతిలకేషు; త్రిలోకీ= మూడులోకములకును, తిలకేషు = భూషణములైన, తేషు = ఆ యిన్ద్రాదుల విషయమందు, ఇతి=ఇట్లు, విక్రమకామచారః; విక్రమ= పరాక్రమమునకు, కామచారః=స్వేచ్ఛ, (వర్తతే=ఉన్నది).

సమాసములు :

త్రిలోకీతిలకేషు : త్రయాణాం లోకానాం సమాహారః = త్రిలోకీ. త్రిలోక్యాః తిలకాః=త్రిలోకీతిలకాః. తేషు=త్రిలోకీతిలకేషు.

విక్రమకామచారః : విక్రమస్య కామచారః=విక్రమకామచారః.

అమోఘమ్ : న మోఘమ్ = అమోఘమ్.

మదాన్ధతానర్గలచాపలస్య : అన్ధస్య భావః = అన్ధతా. మదేన అన్ధతా = మదాన్ధతా. అనర్గలం చ తత్ చాపలం చ = అనర్గలచాపలం. మదాన్ధతయా అనర్గలచాపలం యస్య సః = మదాన్ధతాఽనర్గలచాపలః. తస్య = మదాన్ధతాఽనర్గలచాపలస్య.

భావము :

ఆ మన్మథుఁడు నిన్ను నమోఘ మగు నస్త్రముఁ గావించుకొని విశృఙ్ఖల విహారముఁ జేయుచు ముజ్జగములకుఁ దొడవులైన యిన్ద్రాదులయందు నీ విధముగా తన పరాక్రమమును స్వచ్ఛన్దముగా నెరపుచున్నాడు. ॥౮౪॥

శ్లో॥ సారోఽథ ధారేవ సుధారసస్య
స్వయంవరః శ్వో భవితా తవేతి ।
సన్తర్పయన్తీ దమయన్తి! తేషాం
శ్రుతిః శ్రుతీ నాకజుషామయాసీత్ ॥ ౮౫

ప॥వి॥ సారః । అథ । ధారా । ఇవ । సుధారసస్య । స్వయంవరః । శ్వోభవితా । తవ । ఇతి । సన్తర్పయన్తీ । దమయన్తి । తేషాం । శ్రుతిః । శ్రుతీ । నాకజుషామ్ । అయాసీత్.

టీక॥ అథ = తర్వాత, హేదమయన్తి = ఓదమయన్తీ, తవ = నీయొక్క, స్వయంవరః = నీ స్వయంవరవివాహము, శ్వోభవితా; శ్వః = రేపు, భవితా = జరుగఁబోవును, ఇతి = అని, శ్రుతిః = వార్త, సుధారసస్య = అమృతరసముయొక్క, సారః = సారభూతమైన, ధారేవ = ధారవలె, సన్తర్పయన్తీ = సంతృప్తిఁబఱచుచు, నాకజుషాం = స్వర్గవాసులగు నిన్ద్రాదులయొక్క, శ్రుతీ = చెవులను, అయాసీత్ = పొందెను.

భావము :

ఓదమయన్తీ! నీకు స్వయంవరము రేపు మధ్యాహ్నమున జరుగునను వార్త అమృతరసముయొక్క సారమైన ధారవలె సంతృప్తినిఁ గల్గించుచు, దేవలోకమందలి యిన్ద్రాదుల చెవులకు సోకినది. ॥౮౫॥

శ్లో॥ సమం సపత్నీభవదుఃఖతీక్ష్ణైః
స్వదారనాసాపథికై ర్మరుద్భిః ।
అనఙ్గశౌర్యానలతాపదుఃస్థై
రథ ప్రతస్థే హరితాం మరుద్భిః ॥ ౮౬

ప॥వి॥ సమం । సపత్నీభవదుఃఖతీక్ష్ణైః । స్వదారనాసాపథికైః । మరుద్భిః । అనఙ్గశౌర్యానలతాపదుఃస్థైః । అథ । ప్రతస్థే । హరితాం । మరుద్భిః ।

టీక॥ అథ = స్వయంవరవార్తను వినినపిదప, అనఙ్గశౌర్యానలతాపదుఃస్థైః; అనఙ్గ = మన్మథునియొక్క, శౌర్యానల = శౌర్యాగ్నియొక్క, తాప = వేడిచే, దుఃస్థైః = స్వస్థతలేనటువంటి, హరితాం = దిక్కులయొక్క, మరుద్భిః = ఇన్ద్రాదిదేవతలచే, సపత్నీభవదుఃఖతీక్ష్ణైః; సపత్నీ = సవతి వలన, భవ = కల్గిన, దుఃఖ = దుఃఖముతో, తీక్ష్ణైః = తీవ్రములైన, స్వదారనాసాపథికైః; స్వదార = తనభార్యలయొక్క, నాసా = ముక్కుల యందు, పథికైః = బాటసారులైన, మరుద్భిస్సమం = వాయువులతోడ, ప్రతస్థే = బయలుదేరుటజరిగినది.

వి॥ ఇచ్చట దిక్పాలుర భార్యలగు శచ్యాదులు నిట్టూర్పులకును, నిన్ద్రాది దేవతలకును, నేకకాలమందే ప్రస్థానము చెప్పఁబడుటవలన సహోక్త్యలఙ్కారము.

సమాసములు :

సపత్నీభవదుఃఖతీక్ష్ణైః : సమానః పతిః యాసాన్తాః = సపత్న్యః. సపత్నీభ్యః భవం = సపత్నీభవం. సపత్నీభవం చ తత్ దుఃఖం చ = సపత్నీభవదుఃఖం. సపత్నీభవదుఃఖేన తీక్ష్ణాః = సపత్నీభవదుఃఖతీక్ష్ణాః. తైః = సపత్నీభవదుఃఖతీక్ష్ణైః,

స్వదారనాసాపథికైః : స్వేషాం దారాః = స్వదారాః. స్వదారాణాం నాసాః = స్వదారనాసాః. స్వదారనాసాసుపథికాః = స్వదారనాసాపథికాః. తైః = స్వదారనాసాపథికైః.

అనఙ్గశౌర్యానలతాపదుఃస్థైః : అనఙ్గస్య శౌర్యం = అనఙ్గశౌర్యం. అనఙ్గశౌర్యస్యఅనలః = అనఙ్గశౌర్యానలః. అనఙ్గశౌర్యానలేన తాపః = అనఙ్గశౌర్యానలతాపః. అనఙ్గశౌర్యానలతాపేన దుఃస్థాః = అనఙ్గశౌర్యానలతాపదుఃస్థాః. తైః = అనఙ్గశౌర్యానలతాపదుఃస్థైః.

భావము :

స్వయంవరవార్త వినిన పిదపనే, మన్మథ ప్రతాపాగ్నివలని జ్వరముచే నస్వస్థులైన యింద్రాదిదేవతలు దమయన్తి యను సవతివలనఁ గల్గెడి దుఃఖములచే, తమ భార్యల నాసికారన్ధ్రములనుండి వెల్వడు వేడి నిట్టూర్పులను వాయువులతోడ స్వయంవరమునకై వెల్వడిరి. అనగా దమయన్తీ స్వయంవర వార్తను విని యింద్రాదిదేవతలు బయలుదేరగనే వారి భార్యలు తమకు దమయన్తి సవతియగునని దుఃఖముతో వేడినిట్టూర్పులు విడచిరని యాశయము.౮౬

శ్లో॥ అపాస్తపాథేయ సుధోపయోగై
స్త్వచ్చుమ్బినైవ స్వమనోరథేన ।
క్షుధఞ్చ నిర్వాపయతా తృషఞ్చ
స్వాదీయసాఽధ్వా గమితః సుఖం తైః ॥ ౮౭

పః॥వి॥ అపాస్తపాథేయసుధోపయోగైః । త్వచ్చుమ్బినా । ఏవ । స్వమనోరథేన । క్షుధం । చ । నిర్వాపయితా । తృషం । చ । స్వాదీయసా । అధ్వా । గమితః । సుఖం । తైః.

టీక॥ అపాస్తపాథేయసుధోపయోగైః; అపాస్త=విసర్జింపఁబడిన, పాథేయ=దారిబత్తెమైన, సుధా=అమృతముయొక్క, ఉపయోగైః=ఉపయోగము గల, తైః=వారిచే, క్షుధం=ఆకలిని, తృషం=దాహమును, నిర్వాపయతా = తీర్చుచున్నటువంటి, స్వాదీయసా = అమృతమునకంటెను మిక్కిలిరుచిగల, త్వచ్చుమ్బినా = నిన్నువిషయముఁ గావించుకొనిన, స్వమనోరథేన=తమకోరికచేతనే,అధ్వా=త్రోవ, సుఖం = సుఖముగా, గమితః = కడవఁబడినవి.

సమాసములు;

అపాస్తపాథేయసుధోపయోగైః : పథి సాధు = పాథేయం. పాథేయమేవ సుధా = పాథేయసుధా. పాథేయసుధాయాః ఉపయోగః = పాథేయసుధోపయోగః. అపాస్తః పాథేయసుధోపయోగః యైస్తే = అపాస్తపాథేయసుధోపయోగాః. తైః = అపాస్తపాథేయసుధోపయోగైః.

త్వాచ్చుమ్బినా : త్వాం చుమ్బతీతి = త్వాచ్చుమ్బి. తేన = త్వాచ్చుమ్బినా.

స్వమనోరథేన : స్వస్య మనోరథః = స్వమనోరథః. తేన = స్వమనోరథేన.

స్వాదీయసా : అత్యన్తం స్వాదుః = స్వాదీయాన్. తేన = స్వాదీయసా.

భావము :

ఆ యింద్రాదిదిక్పాలురు త్రోవబత్తెమునకై యమృతమునుఁ గూడఁ దెచ్చుకొనలేదు. నీకు సంబంధించిన వారి మనోరథములే వారికి నాకలి దప్పులనుఁ దీర్చుచుండినవి. కాన, వా రట్టి మనోరథములతోఁడనే త్రోవను సుఖముగాఁ గడపిరి ॥౮౭॥

శ్లో॥ ప్రియా మనోభూశరదావదాహే
దేవీ స్త్వదర్థేన వియోజయద్భిః।
సురేషు సారైః క్రియతేఽధునా తైః
పాదార్పణానుగ్రహభూరియం భూః॥ ౮౮

ప॥వి॥ ప్రియాః । మనోభూశరదావదాహే । దేవీః । త్వదర్థేన । నియోజయద్భిః । సురేషు । సారైః । క్రియతే । అధునా । తైః । పాదార్పణానుగ్రహభూః । ఇయం । భూః.

టీక॥ త్వదర్థేన = నీవనెడినిమిత్తముచే, ప్రియాః = ప్రియురాండ్రైన, దేవీః = శచిమున్నగుదేవేరులను, మనోభూశరదావదాహే; మనోభూ = మన్మథుని యొక్క, శర = బాణములనెడి, దావదాహే = కార్చిచ్చునందు, నిమజ్జయద్భిః = ముంచుచున్నటువంటి, సురేషు = దేవతలయందలి, సారైః =

శ్రేష్ఠులైనయింద్రాదులచే, అధునా = ఇప్పుడు, ఇయం = ఈ, భూః = విదర్భభూమి, పాదార్పణానుగ్రహభూః; పాదార్పణ = పాదముల నుంచుటయను, అనుగ్రహ = అనుగ్రహమునకు, భూః = స్థానము, క్రియతే = చేయఁబడుచున్నది.

సమాసములు :

మనోభూశరదావదాహే : మనసి భవతీతి = మనోభూః. మనోభువః శరాః = మనోభూశరాః. మనోభూశరాః ఏవ దావః = మనోభూశరదావః. మనోభూశరదావస్య దాహః = మనోభూశరదావదాహః. తస్మిన్ = మనోభూశరదావదాహే.

త్వదర్థేన : త్వమేవ అర్థః = త్వదర్థః. తేన = త్వదర్థేన.

పాదార్పణానుగ్రహభూః : పాదానామర్పణం = పాదార్పణమ్. పాదార్పణమేవ అనుగ్రహః = పాదార్పణానుగ్రహః. పాదార్పణానుగ్రహస్య భూః = పాదార్పణానుగ్రహభూః.

భావము :

నీకొఱకై ప్రియురాండ్రైన శచ్యాదులగు దేవేరులను కామునివలని విరహాగ్నియందు ముంచుచున్న సురశ్రేష్ఠులగు నిన్ద్రాదులచే నీ విదర్భదేశము వారి పాదము లుంచుట యను ననుగ్రహమునకు స్థానముగావింపఁబడినది. ఇన్ద్రాదిదేవతలు స్వయంవరమునకై విదర్భదేశమునకు విచ్చేసి యా దేశమును తమ పాదస్పర్శలచే పవిత్రముఁ గావించుచున్నారు. ॥౮౧॥

శ్లో॥ అలఙ్కృతాసన్నమహీవిభాగై-
రయం జనస్తై రమరై ర్భవత్యామ్ ।
అవాపితో జఙ్గమలేఖ్యలక్ష్మీం
నిక్షిప్య సందేశమయాక్షరాణి ॥ ౮౨

ప॥వి॥ అలఙ్కృతాసన్నమహీవిభాగైః । అయం । జనః । తైః । అమరైః । భవత్యామ్ । అవాపితః । జఙ్గమలేఖ్యలక్ష్మీం । నిక్షిప్య । సందేశమయాక్షరాణి.

టీక॥ అలఙ్కృతాసన్నమహీవిభాగైః; అలఙ్కృత = అలఙ్కరింపఁబడిన, ఆసన్న = సన్నిహితమైన, మహీ = భూమియొక్క, విభాగైః = ప్రదేశములుకల్గిన, తైః = ఆ, అమరైః = దేవతలచే, అయంజనః = ఈ నేను, భవత్యాం = నీ విషయమున, సందేశమయాక్షరాణి = సందేశరూపములైన వాక్యములను, నిక్షిప్య = ఉంచి, జఙ్గమలేఖ్యలక్ష్మీం; జఙ్గమ = సంచరించెడి, లేఖ్య = లేఖయొక్క, లక్ష్మీం = శోభను, అవాపితః = పొందింపఁబడితిని, అనగా నేను వారికి సందేశహారి యని యర్థము.

సమాసములు :

అలఙ్కృతాసన్నమహీవిభాగైః : ఆసన్నా చ సా మహీచ = ఆసన్నమహీ. ఆసన్నమహ్యాః విభాగః = ఆసన్నమహీవిభాగః. అలఙ్కృతః ఆసన్నమహీవిభాగః యైస్తే = ఆసన్నమహీవిభాగాః. తైః = అలఙ్కృతాసన్నమహీవిభాగైః.

జఙ్గమలేఖ్యలక్ష్మీమ్ : జఙ్గమా చ సా లేఖ్యా చ = జఙ్గమలేఖ్యా. జఙ్గమలేఖ్యాయాః లక్ష్మీః = జఙ్గమలేఖ్యలక్ష్మీః. తామ్ = జఙ్గమలేఖ్యలక్ష్మీమ్.

సన్దేశమయాక్షరాణి : సన్దేశస్య వికారాః = సన్దేశమయాని. సన్దేశమయాని చ తాని అక్షరాణి = సన్దేశమయాక్షరాణి. తాని = సన్దేశమయాక్షరాణి.

భావము :

భూతలముయొక్క సమీపప్రదేశముల నలఙ్కరించిన దేవతలు నిన్నుగూర్చి సమాచార వచనములను నాయందుంచి, నన్ను సంచారిలేఖగా నీయొదకుఁబంపినారు. ॥౮౯॥

శ్లో॥ ఏకైకమేతే పరిరభ్య పీన
స్తనోపపీడం త్వయి సన్దిశన్తి।
త్వం మూర్ఛతాన్నః స్మరభిల్లశల్యై
ర్ముదే విశల్యౌషధవల్లరేధి॥ ౯౦

ప॥వి॥ ఏకైకమ్ । ఏతే । పరిరభ్య । పీనస్తనోపపీడం । త్వయి । సన్దిశన్తి । త్వం । మూర్ఛతాత్ । నః । స్మరభిల్లశల్యైః । ముదే । విశల్యౌషధవల్లిః । ఏధి.

టీక॥ ఏతే = ఈయింద్రాదులు, ఏకైకం = ప్రత్యేకముగా, పీనస్తనోపపీడం = బలిసినచనుదోయినిఁ గౌగలించుకొని, స్మరభిల్లశల్యైః; స్మర = మన్మథుఁడన, = భిల్ల బోయవానియొక్క, శల్యైః = బాణములచే, మూర్ఛితాం = మూర్ఛఁజెందిన, నః = మాకు, ముదే = సంతోషమునకై, త్వం = నీవు, విశల్యౌషధివల్లిః; విశల్యా = శల్యములనుఁ దొలగించిన, ఔషధివల్లిః = మూలికగా, ఏధి = ఉండుము. ఇతి = అని, త్వయి = నీవిషయమున, సన్దిశన్తి = చెప్పిపంపుచున్నారు.

సమాసములు :

ఏకైకమ్ : ఏకః ఏకః యస్మిన్ కర్మణి తత్ = ఏకైకమ్.

పీనస్తనోపపీడం : పీనౌ చ తౌ స్తనౌ చ = పీనస్తనౌ. పీనస్తనయోరుపపీడ్య = పీనస్తనోపపీడమ్.

స్మరభిల్లశల్యైః : స్మర ఏవ భిల్లః = స్మరభిల్లః. స్మరభిల్లస్య శల్యాని = స్మరభిల్లశల్యాని తైః = స్మరభిల్లశల్యైః.

విశల్యౌషధివల్లిః : విగతం శల్యం యయా సా = విశల్యా. విశల్యా. చ సా ఓషధిశ్చ = విశల్యౌషధిః. విశల్యౌషధిరేవ వల్లిః = విశల్యౌషధివల్లిః.

భావము :

ఈ యిన్ద్రాది దేవతలు, ఒక్కొక్కరుగా నిన్ను బలిసిన చనుదోయియందుఁ గౌగలించుకొని యిట్లు చెప్పి పంపినారు. "మన్మథుఁడను బోయవాడు ప్రయోగించిన బాణములచే మూర్ఛఁబొందిన మాకు, సంతోషముఁ గల్గించుటకై విశల్యకరణి యనగా బాణములఁదొలగించెడి మూలికగా నుండుము" అని. ॥౯౦॥

శ్లో॥ త్వత్కాన్తిరస్మాభిరయం పిపాసన్
మనోరథాశ్వాసనయైకయైవ ।
నిజః కటాక్షః ఖలు విప్రలభ్యః
కియన్తి యావద్ఘృణ వాసరాణి॥ ౯౧

ప॥వి॥ త్వత్కాన్తిమ్ । అస్మాభిః । అయం । పిపాసన్ । మనోరథాఽఽశ్వాసనయా । ఏకయా । ఏవ । నిజః । కటాక్షః । ఖలు । విప్రలభ్యః । కియన్తి । యావత్ । భణ । వాసరాణి.

టీక॥ (ఓదమయన్తీ) త్వత్కాన్తిం; త్వత్ = నీయొక్క, కాన్తిం = సౌన్దర్య సుధను, పిపాసన్ = త్రాగఁగోరుచు, అయం = ఈ, నిజః = మాదైన, కటాక్షః = కడకన్ను, అస్మాభిః = మనచే, కియన్తి = ఎన్ని, వాసరాణి = దివసములు, ఏకయా = ఒక్కటైన, మనోరథాశ్వాసనయైవ; మనోరథ = మనోరథప్రాప్తియను, ఆశ్వాసనయా ఏవ = ఓదార్పుచేతనే, విప్రలభ్యఃఖలు = వంచింపఁదగినది. భణ = చెప్పుము.

సమాసములు :

త్వత్కాన్తిమ్ : తవ కాన్తిః = త్వత్కాన్తిః. తామ్ = త్వత్కాన్తిమ్.

పిపాసన్ : పాతుమిచ్ఛన్ = పిపాసన్.

మనోరథాశ్వాసనయా : మనోరథ ఏవ ఆశ్వాసనా = మనోరథాశ్వాసనా. తయా = మనోరథాశ్వాసనయా.

భావము :

ఓ దమయన్తీ! నీ సౌన్దర్యసుధను మా కటాక్షము పానముఁ చేయఁ గోరుచున్నది. కాన మా కటాక్షము ఎన్ని దినములవరకు తన మనోరథము సిద్ధింపఁగల దను నోదార్పుచే వంచింపఁదగినది. అందు వలన కాలయాపన వలదు నిన్ను చూఁడఁ గోరిన మమ్ముల ననుగ్రహింపుము॥౯౧॥

శ్లో॥ నిజే సృజాస్మాసు భుజే భుజన్త్యా
వాదిత్యవర్గే పరివేషవేషమ్ ।
ప్రసీద నిర్వాపయ తాపమఙ్గై
రనఙ్గలీలాలహరీతుషారైః॥ ౯౨

ప॥వి॥ నిజే । సృజ । అస్మాసు । భుజే । భుజన్త్యా । ఆదిత్యవర్గే । పరివేష

వేషం । ప్రసీద । నిర్వాపయ । తాపమ్ । అఙ్గైః । అనఙ్గలీలాలహరీతుషారైః

టీక॥ (ఓదమయన్తి) (త్వం=నీవు) నిజే = తనకుసంబంధించిన, (నీకు సంబంధించిన) భుజే=భుజములను, ఆదిత్యవర్గే = అదితిపుత్రులైన దేవతావర్గమగు మాయందు, పరివేషవేషమ్=పరివేషముయొక్క ఆకారమును, భజన్త్యౌ=పొందినవానినిగా, సృజ = చేయుము అనగా నొడి నొసంగుము. అనఙ్గలీలాలహరీతుషారైః; అనఙ్గలీలా = మన్మథలీల యనెడి, లహరీ = అలలచే, తుషారైః = చల్లనైన, అఙ్గైః = అవయములచే, తాపం=వేడిని, నిర్వాపయ = చల్లార్చుము. ప్రసీద = ప్రసన్నురాలవుకమ్ము.

సమాసములు :

ఆదిత్యవర్గే : అదితేరపత్యాని పుమాంసః = ఆదిత్యాః. ఆదిత్యానాం వర్గః=ఆదిత్యవర్గః, తస్మిన్=ఆదిత్యవర్గే.

పరివేషవేషమ్ : పరివేషస్య వేషః = పరివేషవేషః. తం = పరివేషవేషమ్.

అనఙ్గలీలాలహరీతుషారైః: అనఙ్గస్య లీలా=అనఙ్గలీలా. అనఙ్గలీలైవ లహర్యః=అనఙ్గలీలా లహర్యః. అనఙ్గలీలాలహరీణాం తుషారాణి = అనఙ్గలీలాలహరీతుషారాణి. తైః=అనఙ్గలీలాలహరీతుషారైః.

భావము :

ఓ దమయన్తీ! నీయొక్క భుజములను దేవతావర్గమైన మాయందును, (సూర్యవర్గమునందును) పరివేషాకారమును౹ బొందినవి౹ గావింపుము. అనగా మమ్ముల౹ గౌగలించుకొనుము. సూర్యుని చుట్టును పరివేష మేర్పడుట (గుడిగట్టుట) ప్రసిద్ధము గదా! వీరును నదితిపుత్రులు. సూర్యుడు నదితిపుత్రుఁడగుట వలన నాదిత్యుఁడు. అందువలన నాదిత్యశబ్దసామ్యముచే నిన్ద్రాదులకును, సూర్యునకు పరివేషబంధము సమానమైనది. మన్మథవిలాసములను తరంగములచే౹ జల్లనైన నీ యవయములతో మాతాపమును౹ బోగొట్టుము. ప్రసన్నురాలవు కమ్ము ॥౯౨॥

శ్లో॥ దయస్వ నో ఘాతయ నైవమస్మా
నసఙ్గచణ్డాలశరై రదృశ్యైః ।
భిన్నా వరం తీక్ష్ణకటాక్షబాణైః
ప్రేమ స్తవప్రేమరసాత్పవిత్రైః॥ 83

ప॥వి॥ దయస్వ । నః । ఘాతయ । న । ఏవమ్ । అస్మాన్ । అనఙ్గ చణ్డాలశరైః । అదృశ్యైః । భిన్నాః । వరం । తీక్ష్ణకటాక్షబాణైః । ప్రేమః । తవ । ప్రేమరసాత్ । పవిత్రైః.

టీక॥ హేభైమి = ఓదమయన్తీ! నః = మాకు, దయస్వ = దయనునెఱపుము. అదృశ్యైః = కానరానటువంటి, అనఙ్గచణ్డాలశరైః; అనఙ్గ = మన్మథుడను, చణ్డాల = చణ్డాలునియొక్క, శరైః = బాణములచే, ఏవం = ఇట్లు, అస్మాన్ = మమ్ములను, నఘాతయ = కొట్టకుము. కిన్తు = కాని, ప్రేమరసాత్ = ప్రేమరసమువలన, పవిత్రైః = పవిత్రములైన, తవ = నీయొక్క, తీక్ష్ణకటాక్షబాణైః; తీక్ష్ణ = తీవ్రములైన, కటాక్ష = కడకన్నులైన, బాణైః = బాణములచే, భిన్నాః = భేదింపఁబడినవారలమై, ప్రేమః = మరణింతుము. వరం = ఇది కొంచెము శ్రేష్ఠము.

సమాసములు :

అనఙ్గచణ్డాలశరైః : అనఙ్గ ఏవ చణ్డాలః = అనఙ్గచణ్డాలః. అనఙ్గచణ్డాలస్యశరాః = అనఙ్గచణ్డాలశరాః. తైః = అనఙ్గచణ్డాలశరైః.

తీక్ష్ణకటాక్షపాతైః : తీక్ష్ణాశ్చ తే కటాక్షాశ్చ = తీక్ష్ణకటాక్షాః. తీక్ష్ణకటాక్షాణాం పాతాః = తీక్ష్ణకటాక్షపాతాః. తైః = తీక్ష్ణకటాక్షపాతైః.

భావము :

ఓ దమయన్తీ! మా యెడ దయ యుంచుము. అదృశ్యములైన స్మరబాణములచే మమ్ముల నేల కొట్టించెదవు. నీయొక్క ప్రేమరస పవిత్రములైన తీక్ష్ణకటాక్షము లను బాణముచే మమ్ములను వధింపుము. చణ్డాలహస్తమున చచ్చుటకంటె నీ పవిత్రపు ప్రేమరసార్ద్రము లైన బాణములచే చచ్చుట శ్రేష్ఠము కదా ॥83॥

శ్లో॥ త్వదర్థినః సన్తు పర సహస్రాః
ప్రాణాస్తు నస్త్వచ్చరణప్రసాదః ।
విశఙ్కసే కైతవనర్తితఞ్చే
దన్తశ్చరః పఞ్చశరః ప్రమాణమ్॥ ౯౪

ప॥వి॥ త్వదర్థినః । సన్తు । పరఃసహస్రాః । ప్రాణాః । తు । నః । త్వచ్చరణ ప్రసాదః । విశఙ్కసే । కైతవనర్తితం । చేత్ । అన్తశ్చరః । పఞ్చ శరః । ప్రమాణమ్.

టీక॥ (ఓ దమయన్తీ) త్వదర్థినః = నిన్ను కోరునటువంటివారు, పరస్స హస్రాః = వేలకుమించినవారై, సంతు = ఉండనిమ్ము. నః = మా యొక్క, ప్రాణాస్తు = ప్రాణములో, త్వచ్చరణప్రసాదం; త్వత్ = నీయొక్క, చరణప్రసాదః = పాదముల యనుగ్రహము, కైతవనర్తితం = కపటనాటకముగా, విశఙ్కసేచేత్ = సందేహించితివో, అంతశ్చరః = అంతరంగమునందు సంచరించెడి, పఞ్చశరః = మన్మథుడు, ప్రమాణం = సాక్షి.

సమాసములు;

త్వదర్థినః : త్వామ్ అర్థయన్త ఇతి = త్వదర్థినః.
పరఃసహస్రాః: సహస్రాత్ పరే = పరస్సహస్రాః.
త్వచ్చరణప్రసాదః : చరణయోః ప్రసాదః = చరణప్రసాదః. తవ చరణప్రసాదః = త్వచ్చరణప్రసాదః.
కైతవనర్తితం: కితవస్య కర్మ = కైతవం. కైతవేన నర్తితం = కైతనర్తితమ్.
అన్తశ్చరః : అన్తః చరతీత = అన్తశ్చరః.
పఞ్చశరః : పఞ్చశరాః యస్య సః = పఞ్చశరః.

భావము :,

ఓ దమయన్తీః నిన్నుగామించెడి యువకులు వేలకొలది మంది యుం దురు గాక. కాని మా ప్రాణములు నీ పాదానుగ్రహమున కధీనములు. అనగా

నీ యధీనములు. ఇది కపటనాటక మని సందేహింపవలదు. దీనికి మా యన్త రంగమందు సంచరించెడి మన్మథుడే సాక్షి. ॥౯౪॥

శ్లో॥ నాఽస్మాకమస్మాన్మదనాపమృత్యో
స్త్రాణాయ పీయూషరసాయనాని।
సుధారసాదభ్యధికం ప్రయచ్ఛ
ప్రసీద వైదర్భి! నిజాధరం నః॥ ౯౫

ప॥వి॥ న । అస్మాకమ్ । అస్మాన్ । మదనాపమృత్యోః । త్రాణాయ । పీయూషరసాయనాని । సుధారసాత్ । అభ్యధికం । ప్రయచ్ఛ । ప్రసీద । వైదర్భి । నిజాధరం । నః.

టీక॥ హేవైదర్భి = ఓదమయన్తీ! మదనాపమృత్యోః, మదన = మన్మథుడు, (ఉమ్మెత్తచెట్టు) అనెడి, అపమృత్యోః = అపమృత్యువునుండి అనగా, అకాలమరణమునుండి, త్రాణాయ = రక్షణకై, పీయూషరసాయనాని; పీయూష = అమృతమనెడి, రసాయనాని = రసాయనౌషధములు, న = సమర్థములుకావు. తతః = అందువలన, ప్రసీద = ప్రసన్నురాలవు కమ్ము. సుధారసాత్ = అమృతరసముకంటె, అభ్యధికం = మిక్కిలి యతిశయించిన, నిజాధరం = నీదైనయధరమును, ప్రయచ్ఛ = (అపమృత్యువును వారించుటకై), ఇమ్ము.

సమాసములు:

మదనాపమృత్యోః : మదన ఏవ అపమృత్యుః = మదనాపమృత్యుః. తస్మాత్ = మదనాపమృత్యోః.

పీయూషరసాయనాని : పీయూషమేవ రసాయనాని = పీయూష రసాయనాని.

నిజాధరం: నిజశ్చాసౌ అధరశ్చ = నిజాధరః; తమ్ = నిజాధరం.

భావము :

ఓ దమయన్తీ! మన్మథుఁడు మాపాలిటి కపమృత్యువై నాడు. వాని నుండి రక్షణఁ బొందుటకు నమృతమను రసాయనౌషధములు పనికిరావు.

కావున మాయెడ ప్రసన్నురాలవు కమ్ము అమృతమను రసాయనము కంటెను మిక్కిలి ప్రభావము నీ యధరమునం గలదు. కాన నట్టి యధర మొసంగి మమ్ముల నపమృత్యువు నుండి కాపాడుము దేవతల మగు మాకు నమృతము నిత్యసేవ్యముగా సులభము కావచ్చును. కాని యది నీ యధరామృతమున కంటెను తక్కువ యైనది. కాన నీయధరామృత మొసంగి మమ్ములను కావుము ॥౮౪॥

శ్లో॥ అస్మాకమధ్యాసితమేతదన్త
స్తావద్భవత్యా హృదయం చిరాయ।
బహిస్త్వయాలఙ్క్రియతామిదానీ
మురో మురంవిద్విషతః శ్రియేవ॥ ౮౫

ప॥వి॥ అస్మాకమ్ । అధ్యాసితమ్ । ఏతత్ । అన్తః । తావత్ । భవత్యా । చిరాయ । బహిః । త్వయా । అలఙ్క్రియతామ్ । ఇదానీం । ఉరః । మురం । విద్విషతః । శ్రియా । ఇవ.

టీక॥ భవత్యా = పూజ్యురాలైననీచేత, అస్మాకం = మాయొక్క. ఏతత్ = ఈ, అన్తః = లోపలనున్న, హృదయం = హృదయము, చిరాయ = చాలకాలమునుండి, అధ్యాసితంతావత్ = అధిష్ఠింపఁబడినదే. (కిన్తు = కాని) ఇదానీం = ఇప్పుఁడు, బహిః = వెలుపలనున్న, హృదయమపి = హృదయముఁగూడ, అనగావక్షఃస్థలముగూడ, మురం = మురాసురుని, విద్విషతః = ద్వేషించుచున్న, అనగా విష్ణువుయొక్క. హృదయం = వక్షఃస్థలమును, శ్రియాఇవ = లక్ష్మిచేతనెట్లోయట్లు, అలఙ్క్రియతామ్ = అలంకరింపఁబడునుఁగాత.

భావము :

ఓపూజ్యురాలా! నీచేత మాయీ లోపలి హృదయము చాలకాలము నుండి నిన్నే మేము చింతించుచున్నాము. కాని యిప్పుడు బాహ్యాహృదయమును అనగా వక్షః స్థలమును. గూడ లక్ష్మి విష్ణునివక్షఃస్థలము నధిష్ఠించిన విధముగా నధిష్ఠించుము అనగా మమ్ములంబరిణయ మాడుము ॥౮౫॥

శ్లో॥ దయోదయశ్చేతసి చేత్తవాభూ
దలఙ్కురు ద్యాం విఫలో విలమ్బః।
భువః స్వరాదేశమథాచరామో
భూమౌ ధృతిం యాసి యది స్వభూమౌ ॥ ౯౬

ప॥వి॥ దయోదయః । చేతసి । చేత్ । తవ । అభూత్ । అలఙ్కురు । ద్యాం । విఫలః । విలమ్బః । భువః । స్వరాదేశమ్ । అథ । ఆచరామః । భూమౌ । ధృతిం । యాసి । యది । స్వభూమౌ.

టీక॥ తవ=నీయొక్క, చేతసి=మనస్సునందు, దయోదయః = దయ కలుగుట, అభూచ్చేత్=అయినచో, ద్యాం=స్వర్గమును, అలఙ్కురు= అలఙ్కరింపుము. విలమ్బః=ఆలస్యము, విఫలః=వ్యర్థము. (అథవా =లేకపోతే) స్వభూమౌ=తనజన్మభూమియైన, భూమౌ = భూలోకమునందు, ధృతిం = సంతోషమును, యాసియది = పొందితివో, భువః = భూమికి, స్వరాదేశం = స్వర్గసంజ్ఞను, ఆచరామః = ఆచరింతము.

సమాసములు :

దయోదయః : దయాయాః ఉదయః=దయోదయః.

విఫలః : విగతం ఫలం యస్మాత్సః=విఫలః.

స్వరాదేశం : స్వః ఇతి ఆదేశః=స్వరాదేశః. తమ్=స్వరాదేశమ్.

స్వభూమౌ : స్వస్య భూమిః=స్వభూమిః. తస్యాం=స్వభూమౌ.

భావము :

నీకు మా యెడ దయ గల్గినచో స్వర్గము నలఙ్కరింపుము. ఆలస్యము చేయుట వలనఁ బ్రయోజనము లేదు లేదా నీకు జన్మస్థానమైన భూమియందుండఁ గోరితివో, భూమికి స్వర్గ మనుఁ బేరిడి మేము గూడ నిందే యుండగలము అనగా నీవు ఉన్నట్టి ప్రదేశమునే స్వర్గముగా భావింతుము॥౯౬॥

శ్లో॥ ధినోతి నాస్మాన్ జలజేన పూజా
త్వయాఽన్వహం తన్వి వితన్యమానా।
తవ ప్రసాదాయ నతే తు మౌలౌ
పూజాస్తు న స్త్వత్పద పఙ్కజాభ్యాం॥ ౯౭

ప॥వి॥ ధినోతి । న । అస్మాన్ । జలజేన । పూజా । త్వయా । అన్వహం । తన్వి । వితన్యమానా । తవ । ప్రసాదాయ । న । తే । తు । మౌలౌ । పూజా । అస్తు । నః । త్వత్పదపఙ్కజాభ్యాం.

టీక॥ హేతన్వి = ఓసుందరి! త్వయా = నీచేత, అన్వహం = ప్రతిదినము, వితన్యమానా = చేయఁబడుచున్న, జలజేన = తామరపూవులచే, పూజా = పూజ, అస్మాన్ = మమ్ములను, నధినోతి = తృప్తిపఱుచుట లేదు. కిన్తు = కాని, తవ = నీయొక్క; ప్రసాదాయ = అనుగ్రహము కొఱకై, నతే = వంగిన, మౌలౌ = శిరమునందు, త్వత్పదపఙ్కజాభ్యాం = నీయొక్కపాదపద్మములచే, నః = మాకు, పూజా = పూజ, అస్తు = అగుగాక.

సమాసములు :

త్వత్పదపఙ్కజాభ్యామ్ : తవపదే = త్వత్పదే. త్వత్పదే ఏవ పఙ్కజే = త్వత్పదపఙ్కజే. తాభ్యాం = త్వత్పదపఙ్కజాభ్యామ్.

భావము :

ఓసుందరీ! నీవు ప్రతిదినము తామరపూవులచే మాకు చేసెడి పూజ తృప్తి నిచ్చుట లేదు. కావున నీ యనుగ్రహమునకై వాల్చిన మా తలలపై నీ పాదపద్మము లుంచి పూజ చేయుము. ప్రణయాపరాధములయందు నీ పాదముల ప్రహారములను మేము గోరుచున్నా మని భావము ॥౯౭॥

శ్లో॥ స్వర్ణైర్వితీర్ణైః కరవామ వామ
నేత్రే! భవత్యా కిముపాసనాసు।

అఙ్గ! త్వదఙ్గాని నిపీతపీతా
దర్పాణి పాణిః ఖలు యాచతే నః॥ ౯౦

ప॥వి॥ స్వర్ణైః । వితీర్ణైః । కరవామ । వామనేత్రే! । భవత్యా । కిమ్ । ఉపాసనాసు । అఙ్గ । త్వదఙ్గాని । నిపీతపీతాదర్పాణి । పాణిః । ఖలు । యాచతే । నః.

టీక॥ హే వామనేత్రే! = ఓ సుందరాక్షీ! భవత్యా = నీచేత, నిజోపాసనాసు; నిజ = తనకుసంబంధించిన, ఉపాసనాసు = పూజలయందు, వితీర్ణైః = సమర్పింపఁబడిన, స్వర్ణైః = పసిడిదామరపూలు మున్నగువానిచే, కింకరవామ = ఏమిచేతుము? కిన్తు = కాని, హేఅఙ్గ = ఓ ప్రియురాలా! నిపీతపీతాదర్పాణి; నిపీత = పానముచేయఁబడిన, పీతా = పసువుమున్నగువానియొక్క, దర్పాణి = గర్వముగల్గిన, త్వదఙ్గాని = నీయవయవములను, నః = మాయొక్క, పాణి = హస్తము, యాచతేఖలు = యాచించుచున్నది గదా!

వి॥ "నిపీతపీతదర్పాణి"యని పుంలిఙ్గపీతశబ్దపాఠము సమఞ్జసము. ఏలయనగా నా పాఠమునందు పీతశబ్దమునకు బంగారమను నర్థము. కాన నిపీత = పానముచేయఁబడిన, పీత = బంగారుయొక్క, దర్పాణి = గర్వము గల్గినట్టి, యని యర్థముఁ జెప్పవలయును. ఈ పక్షమున బంగారుయొక్క గర్వమును హరించిన యఙ్గములని యర్థము. పసుపు గర్వమును హరించిన యఙ్గములనుట కంటెను, బంగారుయొక్క గర్వమును హరించిన యఙ్గములనుట శ్రేష్ఠము. ఏలయనగా పసుపుకంటె విలువ గలినది బంగారు. కాన దాని గర్వమును హరించిన యఙ్గములనుట యుక్తము.

సమాసములు :

త్వదఙ్గాని: తవ అఙ్గాని = త్వదఙ్గాని. తాని = త్వదఙ్గాని.

నిపీతపీతాదర్పాణి: పీతాయాః దర్పః = పీతాదర్పః. నిపీతః పీతాదర్పః యైస్తాని = నిపీతపీతాదర్పాణి. తాని = నిపీతపీతాదర్పాణి.

భావము :

ఓ సుందరాక్షీ! నీవు చేసెడి పూజలయందు సమర్పించఁబడిన పసిడి తామరపూలు మున్నగువానిచే నేమి చేయుదము? స్వర్ణపర్వతమునందే నివసించు మాకు స్వర్ణకమలాదులచేఁ బ్రయోజన మేమి యున్నది? కాని ఓ ప్రియురాలా! పసుపు మున్నగువాని గర్వమును లేదా బంగారు మున్నగువాని గర్వమును హరించిన, అనగా వానిని కాన్తిచే మించిన నీ యవయవములను మా చేయి యర్థించుచున్నది. ॥౯౮॥

శ్లో॥ వయం కలాదా ఇవ దుర్విదగ్ధం
త్వద్గౌరిమస్పర్ధి దహేమ హేమ।
ప్రసూననారాచ శరాసనేన
సహైకవంశప్రభవభ్రు బభ్రు॥ ౯౯

ప॥వి॥ వయం । కలాదాః । ఇవ । దుర్విదగ్ధం । త్వద్గౌరిమస్పర్ధి । దహేమ । హేమ । ప్రసూననారాచశరాసనేన । సహైకవంశప్రభవభ్రుః । బభ్రు.

టీక॥ ప్రసూననారాచశరాసనేన; ప్రసూననారాచ = పూవిల్తుఁడగు మన్మథుని యుక్క, శరాసనేన = ధనుస్సుతో, సహైకవంశప్రభవభ్రు; సహ = కూడ, ఏకవంశప్రభవ = ఒక వంశమునందేగల్గిన, భ్రు = కనుబొమ్మ గలదానా! వయం = మేము, కలాదాఇవ = స్వర్ణకారులవలె, త్వద్గౌరిమ స్పర్ధి; త్వత్ = నీయొక్క, గౌరిమ = పసిమితో, స్పర్ధి = సామ్యమునభి లషించెడి (కావుననే) దుర్విదగ్ధం = దగ్ధముకానిదియు, బుద్ధిమాలినదియు నగు, బభ్రు = పిఙ్గళవర్ణముగల్గిన, హేమ = బంగారు, దహేమ = కాల్చెదము.

సమాసములు :

కలాదాః : కలాః ద్యన్తీతి = కలాదాః.

త్వద్గౌరిమస్పర్ధి: తవ గౌరిమా = త్వద్గౌరిమా. త్వద్గౌరిమ్ణా స్పర్ధత ఇతి = త్వద్గౌరిమస్పర్ధి. తత్ = త్వద్గౌరిమస్పర్ధి.

ప్రసూననారాచశరాసనేన : ప్రసూనాని నారాచాః యస్య సః = ప్రసూననారాచః. ప్రసూననారాచస్య శరాసనం = ప్రసూననారాచశరాసనం. తేన = ప్రసూననారాచశరాసనేన.

సహైకవంశప్రభవభ్రు : ఏకశ్చాసౌ వంశశ్చ = ఏకవంశః. ఏకవంశే ప్రభవః = ఏకవంశప్రభవః. సహ ఏకవంశ ప్రభవః యయోస్తే = సహైకవంశ ప్రభవే. సహైకవంశప్రభవే భ్రువౌ యస్యాస్సా = సహైకవంశ ప్రభవభ్రూః. తస్యాస్సంబుద్ధిః = హేసహైకవంశప్రభవభ్రుః

భావము :

మరుని విల్లుతోఁ బాటు నొకవంశమునందుఁ బుట్టిన వెదురువంటి కనుబొమ్మలు గల ఓదమయన్తీః స్వర్ణకారులవలె మేము, కాల్చఁబడనందువలన వన్నెనుఁ బొందనిదియు నుత్కృష్టమగు నీయొడలి పసిమితో సామ్యము కోరినందువలన బుద్ధిమాలినదైన బంగారమును ఆయపరాధమునకై దహింతుము కాన నట్టిబంగారును మాకు సమర్పించుటకంటెను, నా బంగారును మించిన నీయొడలిసి మాకు సమర్పించుటయే సంతోషకరము. ॥౯౯॥

శ్లో॥ సుధాసరస్సు త్వదనఙ్గతాపః
శాన్తో నవః కిం పునరప్సరస్సు ।
నిర్వాతి తు త్వన్మమతాక్షరేణ
సూనాశుగేషోర్మధుశీకరేణ॥ ౧౦౦

ప॥వి॥ సుధాసరస్సు । త్వదనఙ్గతాపః । శాన్తః । నవః । కిం । పునః । అప్సరస్సు । నిర్వాతి । తు । త్వన్మమతాక్షరేణ । సూనాశుగేషోః । మధుశీకరేణ.

టీక॥ (హేభైమి = ఓదమయన్తీ) సుధాసరస్సు = అమృతంపుకొలనులయందు, నః = మాకు, త్వదనఙ్గతాపః; త్వత్ = నీవలన నేర్పడిన, అనఙ్గతాపః = మన్మథతాపము, నశాన్తః = శమింపలేదు. అప్సరస్సు; అప్ = ఉదకములయొక్క, సరస్సు = కొలనులయందు, లేదా అచ్చరలయందు, కింపునః శాన్తః = ఇకనెట్లు శమించును? కిన్తు = కాని,

సూనాశుగేషోః = మరునిబాణముయొక్క, మధుశీకరేణ = మకరంద బిందువువంటి, త్వన్మమతాక్షరేణ; త్వత్ = నీయొక్క, మమతా = మదీయత్వమునుసూచించునట్టి, అక్షరేణ = వాక్యముచే, "మీరునావార" నెడి వాక్యముచే, నిర్వాతి = శమించును.

సమాసములు :

సుధాసరస్సు: సుధామయాని చ తానిసరాంసి చ = సుధాసరాంసి. తేషు = సుధాసరస్సు.

త్వదనఙ్గతాపః: అనఙ్గస్య తాపః = అనఙ్గతాపః. తవ అనఙ్గతాపః = త్వదనఙ్గతాపః.

అప్సరస్సు : అపాం సరాంసి = అప్సరాంసి. తేషు = అప్సరస్సు.

త్వన్మమతాక్షరేణ : మమతాయాః అక్షరం = మమతాక్షరం. తవ మమతాక్షరం = త్వన్మమతాక్షరం. తేన = త్వన్మమతాక్షరేణ.

సూనాశుగేషోః : సూనాన్యాశుగాః యస్య సః = సూనాశుగః. సూనాశుగస్య ఇషుః = సూనాశుగేషుః. తస్య = సూనాశుగేషోః.

మధుశీకరేణ : మధోః శీకరః = మధుశీకరః. తేన మధుశీకరేణ.

భావము :

దమయన్తీ! నీవలన మాకు గల్గిన మరుని సంతాపము అమృతపు సరస్సులయందుఁ గూడ శమించలేదు. ఇఁక కేవలపు నీటికొలంకులయం దెట్లు శమించును. అచ్చరలయందు నెట్లు శమించును ? "మీరు నాకు సంబంధించిన వారు" అను నీయొక్క తీయని మాటచేతనే యిది శమించును. ఎవరి విరహమువలన గల్గిన బాధ వారి సంగమముచేతనే గదా శమించును. ॥౧౦౦॥

శ్లో॥ ఖణ్డః కిము త్వద్గిర ఏవ ఖణ్డః
కిం శర్కరా తత్పృథశర్కరైవ ।
కృశాఙ్గి! త్వద్భృఙ్గిరసోత్థకచ్ఛ
తృణాన్ను దిక్షు ప్రథితం తదిక్షు॥ ౧౦౧

ప॥వి॥ ఖణ్డః । కిము । త్వద్గిరః । ఏవ । ఖణ్డః । కిం । శర్కరా । తత్పథ శర్కరా । ఏవ । కృశాఙ్గి । త్వద్భఙ్గిరసోత్థకచ్ఛతృణం । ను । దిక్షు । ప్రథితం । తత్ । ఇక్షుః.

టీక॥ హేకృశాఙ్గి = ఓ కృశించిన శరీరముగల దమయన్తీ! ఖండ = కలకండ పెళ్ల, త్వద్గిరఏవ = నీ మాటలయొక్కయే, ఖణ్డఃకిము = ముక్కయా యేమి? (తథా = అట్లే) శర్కరా = చక్కెర, తత్పథశర్కరైవ; తత్ = ఆ మాటలయొక్క, పథ = మార్గమందలి, శర్కరైవకిం = జాతిముక్కలాయేమి? దిక్షు = దిక్కులయందు, ప్రథితం = ప్రసిద్ధిని బొందిన, ఇక్షుః = చెఱకు అనెడి పేరుగల, తత్ = ఆ తృణము, త్వద్భఙ్గిరసోత్థకచ్ఛతృణంను; త్వత్ = నీమాటలయొక్క, భఙ్గి = తరఙ్గములతోఁ గూడిన, రస శృఙ్గారాదిరసము నుండియు, (ఉదకము నుండియు) ఉత్థ = ఉత్పన్నమైన, కచ్ఛ = తేమగల ప్రదేశమునందలి, తృణన్ను = తృణజాతికిఁజెందినదా?

సమాసములు :

తత్పథశర్కరా: తస్య పన్థాః = తత్పథః. తత్పథే శర్కరా = తత్పథ శర్కరా.

హేకృశాఙ్గి: కృశం అఙ్గం యస్యాస్సా = కృశాఙ్గీ. తస్యాఃసమ్బుద్ధిః = హేకృశాఙ్గి.

త్వద్భఙ్గిరసోత్థకచ్ఛతృణం : భఙ్గః అస్య అస్తీతి = భఙ్గీ. తవ భఙ్గీ = త్వద్భఙ్గీ. త్వద్భఙ్గీ చాసౌ రసశ్చ = త్వద్భఙ్గిరసః. త్వద్భఙ్గిరసాత్ ఉత్తిష్ఠతీతి = త్వద్భఙ్గిరసోత్థం. త్వద్భఙ్గిరసోత్థం చ తత్ కచ్ఛం చ = తద్భఙ్గిరసోత్థకచ్ఛం. తద్భఙ్గిరసోత్థకచ్ఛే తృణం = తద్భఙ్గిరసోత్థకచ్ఛతృణం.

భావము :

ఓదమయన్తీ! కలకండ నీ మాటలయొక్క ముక్కయా యేమి? చక్కెర నీ మాటల బాటలోని జాతిముక్కలా? లోకప్రసిద్ధమైన చెఱకు నీ మాటల రసము పాఱుటచే నేర్పడిన తేమ నేలలో మొలచిన గడ్డిజాతికిఁ జెందినదా?

వి॥ నీమాటలు కలకండ తునుకయా యనియు, చక్కెర నీమాటల తోటలోని జాతిపలుకులా యనియు చెఱకు, నీమాట లనెడి రసము పాఱుటవలన నేర్పడిన తేమనేలయందలి గడ్డిజాతికిఁ జెందినదా? యని "కింవా" శబ్దములతో సంభావనఁ జేయుటవలన మూడు ఉత్ప్రేక్షలు. వీనికి మూటికిని సఙ్కరము ॥౧౦౧॥

శ్లో॥ దదామి కిం తే సుధయాఽధరేణ
త్వదాస్య ఏవ స్వయమాస్యతే హి।
విధుం విజిత్య స్వయమేవ భావి
త్వదాననం తన్మఖభాగభోజి॥ ౧౦౨

ప॥వి॥ దదామి । కిం । తే । సుధయా । అధరేణ । త్వదాస్యే । ఏవ । స్వయమ్ । ఆస్యతే । హి । విధుం । విజిత్య । స్వయమ్ । ఏవ । భావి । త్వదాననం । తన్మఖభాగభోజి.

టీక॥ తే = నీకొఱకు, కిం = దేనిని, దదామ = ఇత్తుము? హి = ఎందువలన, సుధయా = అమృతముచే, అధరేణ = పెదవియొక్క రూపముతో, త్వదాస్యేఏవ = నీనోటనే, స్వయం = తనంతట, ఆస్యతే = ఉండుట (ప్రసిద్ధము). త్వదాననం = నీమోము, విధుం = చన్ద్రుని, స్వయమేవ = తనంతటనే, విజిత్య = జయించి, తన్మఖభాగభోజి; తత్ = ఆచన్ద్రుని యొక్క, మఖభాగ = యజ్ఞభాగమును, భోజి = భుజించునదిగ, భావి = ఉండఁగలదు.

సమాసములు :

త్వదాస్యే : తవ ఆస్యమ్ = త్వదాస్యం. తస్మిన్ = త్వదాస్యే.
త్వదాననం : తవ ఆననం = త్వదాననం.
తన్మఖభాగభోజి : మఖే భాగః = మఖభాగః. తస్య మఖభాగః = తన్మఖభాగః. తన్మఖభాగం భుఙ్క్తే ఇతి = తన్మఖభాగభోజి.

భావము :

ఓ దమయన్తీ! మేము నీకు ప్రియమైన వస్తువు నొసంగి నిన్నుఁ దృప్తిపఱుపఁ జాలము. కేవలము నీ దయనే శరణు వేడెదము నీ కొఱక

వేళ అమృతము నొసంగి తృప్తిపఱుపఁ బూనెదమా యని తలంచితే యది వ్యర్థ మగుచున్నది. ఏల యనగా నీ పెదవి యమృతమయము. అది నీ నోటనే యున్నది. లేదా యజ్ఞముతో భాగ మొసంగి తృప్తిపఱుపఁ బూనుటయు వ్యర్థము. ఏల యనగా, నీవు నీ మోముచేఁ జన్ద్రుని జయించితివి. కాన నతని కున్న యజ్ఞభాగము నీకు సంక్రమింపగలదు గదా? కాన దేనిచేతను నిన్ను తృప్తిపఱుపలేనివారలమైన మేము నీదయనే శరణు వేఁడుకొనుచున్నా మని భావము ॥౧౦౨॥

శ్లో॥ ప్రియేః వృణీష్వామరభావమస్మా
దితి త్రపోదఞ్చి వచో న కిన్నః।
త్వత్పాదపద్మే శరణం ప్రవిశ్య
స్వయం వయం యేన జిజీవిషామః॥ ౧౦౩

ప॥వి॥ ప్రియే । వృణీష్వ । అమరభావమ్ । అస్మాత్ । ఇతి । త్రపోదఞ్చి । వచః । న । కిం । నః । త్వత్పాదపద్మే । శరణం । ప్రవిశ్య । స్వయం । వయం । యేన । జిజీవిషామః.

టీక॥ హే ప్రియేః = ఓ ప్రియురాలా, అస్మత్ = మావలన, అమరభావం = మరణములేకయుండుటను, వృణీష్వ = వరింపుము. ఇతి = అని, నః = మాయొక్క, వచః = మాట, త్రపోదఞ్చి = లజ్జఁ గల్గించునదిగా, కింన = కాదాయేమిః (తప్పకకాఁగలదు). యేన = ఏకారణముచే, త్వత్పాదపద్మే = నీపాదపద్మములను, శరణం = రక్షకమని, ప్రవిశ్య = పొంది, వయం = మేము, స్వయం = మేముగ, జిజీవిషామః = జీవింపఁగోరుచున్నాము.

సమాసములు :

అమరభావమ్ : అమరస్య భావః = అమరభావః. తమ్ = అమరభావమ్.

త్రపోదఞ్చి : త్రపాముదఞ్చతీతి = త్రపోదఞ్చి.

త్వత్పాదపద్మే : పాదౌ పాద్మే ఇవ = పాదపద్మే. తవ పాదపద్మే = త్వత్పాదపద్మే. తే = త్వత్పాదపద్మే.

భావము :

ఓ దమయన్తీ! మేము అమరులము అనగా మరణము లేని వార మని, నీకు నమరత్వమును, అనగా మరణరాహిత్యము నిత్తుమా యని తలంచినచో నదియు, సాధ్యము కాదు. ఏల యనగా, మేము విరహబాధ ననుభవించుచు, నీ పాదపద్మముల నాశ్రయించి బ్రతుకఁగోరుచున్నాము కదా? కాన మా జీవితమే, నీ యధీనమై యున్నప్పుడు మే మెట్లు నీకు నమరత్వ మీయఁ గలము? ఇది మిక్కిలి హాస్యాస్పద మైన భావము. కావున నిదియు మాకు సాధ్యము కాదు ॥౧౦౩॥

శ్లో॥ అస్మాకమస్మాన్మదనాపమృత్యో
స్త్రాణాయ పీయూషరసోఽపి నాసౌ ।
ప్రసీద తస్మాదధికం నిజం తు
ప్రయచ్ఛ పాతుం రదనచ్ఛదన్నః॥ ౧౦౪

ప॥వి॥ అస్మాకమ్ । అస్మాత్ । మదనాపమృత్యోః । త్రాణాయ । పీయూషరసః । అపి । న । అసౌ । ప్రసీద । తస్మాత్ । అధికం । నిజం । తు । ప్రయచ్ఛ । పాతుం । రదనచ్ఛదం । నః.

టీక॥ హేదమయన్తి = ఓదమయన్తీ, అస్మాత్ = ఈ, మదనాపమృత్యోః = మన్మథుఁడనునపమృత్యువునుండి, త్రాణాయ = రక్షించుటకై, అసౌ = ఈ. పీయూషరసోఽపి = అమృతరసముఁగూడ, నాఽలమ్ = చాలదు. కిన్తు = కాని, తస్మాత్ = దానికంటెను, అధికం = అతిశయించిన, నిజం = తనదైన, (నీదైన), రదనచ్ఛదం = పెదవిని, పాతుం = త్రాగుటకు, నః = మాకు, ప్రయచ్ఛ = ఇమ్ము. ప్రసీద = ప్రసన్నురాలవుకమ్ము.

సమాసములు :

మదనాపమృత్యోః : మదన ఏవ అపమృత్యుః = మదానాపమృత్యుః. తస్మాత్ = మదనాపమృత్యోః.

భావము :

ఓ దమయన్తీ! నేడు మన్మథుఁడు మాకు, అకాలమృత్యువుగా నేర్పడినాడు. అమృతరసముగూడ నీ యకాలమరణమునుండి తప్పించఁజాలదు. నీ యధరరసమో అమృతరసమును సైతము మించినది. కాన దానిని పానముఁ జేయుటకై మాకొసంగుము. ప్రసన్నవగుమ్ము ॥౧౦౪॥

శ్లో॥ ప్లుష్టశ్చాపేన రోపైరపి సహ మకరే
ణాత్మభూః కేతునాఽభూ
ద్ధత్తాం నస్త్వత్ప్రసాదాదథ మనసిజతాం
మానసో నన్దనః సన్.
భ్రూభ్యాం తే తన్వి! ధన్వీ భవతు తవ సితై
ర్జైత్రభల్లైః స్మితైః స్తా
దస్తు త్వన్నేత్రచఞ్చత్తరశఫరయుగా
ధీనమీనధ్వజాఙ్కః॥ ౧౦౫

ప॥వి॥ ప్లుష్టః । చాపేన । రోపైః । అపి । సహ । మకరేణ । ఆత్మభూః । కేతునా । అభూత్ । ధత్తాం । నః । త్వత్ప్రసాదాత్ । అథ । మనసిజతాం । మానసః ॰ నన్దనః । సన్ । భ్రూభ్యాం । తే । తన్వి । ధన్వీ । భవతు । తవ । సితైః । జైత్రమల్లైః । స్మితైః । స్తాత్ । అస్తు । త్వన్నేత్రచఞ్చత్తరశపరయుగాధీన మీనధ్వజాఙ్కః.

టీక॥ హేతన్వి = ఓసున్దరీ, ఆత్మభూః = స్వయముగ జన్మించినమన్మథుఁడు, స్వైః = తనకుఁజెందిన, చాపేన = ధనుస్సుతోఁడను, రోపైరపి = బాణములతోఁడను, మకరేణ = మొసలియనెడి, కేతునా = ధ్వజముతోఁడను, సహ = కూడ, ప్లుష్టః = దగ్ధుఁడుగా, అభూత్ = ఆయెను. సః = ఆ, ఆత్మభూః = మన్మథుఁడు, అథ = పిదప, త్వత్ప్రసాదాత్; త్వత్ = నీయొక్క, ప్రసాదాత్ = అనుగ్రహమువలన, నః = మనకు, అనగా మాకునునీకును, మానసః = మనస్సునకు సంబంధించిన,

నన్దనః = పుత్రుడును, (ఆనన్దపఱచువాడును) అగుచు, మనసిజతాం = మనసిజుఁడగుటను, ధత్తాం = ధరించునుగాత. కిఞ్చ = మఱియు తే = నీయొక్క, భ్రూభ్యాం = కనుబొమ్మలచే, ధన్వీ = ధనుస్సుగలవాడుగ, భవతు = అగునుగాత. తవ = నీయొక్క, సితైః = నిర్మలములైన, స్మితైః = నవ్వులచే, జైత్రభల్లః = జయశీలములగుబాణము కలవాఁడగా, స్తాత్ = అగుగాత. త్వన్నేత్రచఞ్చత్తరశఫరయుగాధీనమీనధ్వజాఙ్కః; త్వత్ = నీయొక్క, నేత్ర = కన్నులనెడి, చఞ్చత్తర = మిక్కిలిచఞ్చలములైన, శఫరయుగ = చేపలజంటకు, అధీన = అధీనమైన, మీన = చేపయనెడి, ధ్వజాఙ్కః; ధ్వజ = టెక్కెమందలి, అఙ్కః = గుఱుతుకలవాడుగా, అస్తు = అగునుగాత.

వి॥ కనుబొమ్మలను వింటితోఁడను, నిర్మలములైన నవ్వులను నమ్ములతోఁడను, నేత్రములను మీనములజంటతోఁడను రూపించుటవలన రూపకము ప్రథమపాదమునుండి చెప్పఁబడిన చాపశర-మకర-కేతువులతో భ్రూస్మితాదులు క్రమముగా నన్వయించుటవలన యథాసంఖ్యాలఙ్కారము. ఈరెంటికిని సఙ్కరము.

సమాసములు :

ఆత్మభూః : ఆత్మనైవ భవతీతి = ఆత్మభూః.

త్వత్ప్రసాదాత్ : తవ ప్రసాదః = త్వత్ప్రసాదః. తస్మాత్ = త్వత్ప్రసాదాత్.

మనసిజతాం : మనసి జాయత ఇతి = మనసిజః. మనసిజస్య భావః = మనసిజతా. తాం = మనసిజతాం.

మానసః : మనసః అయం = మానసః.

నన్దనః : నన్దయతీతి = నన్దనః.

జైత్రభల్లః : జైత్రాః భల్లాః యస్య సః = జైత్రభల్లః

త్వన్నేత్రచఞ్చత్తరశఫరయుగాధీనమీనధ్వజాఙ్కః : తవ నేత్రే = త్వన్నేత్రే. శఫరయోః యుగం = శఫరయుగం. అత్యంతం చఞ్చత్ =

చక్షుస్తరం. చక్షుస్తరం చ తత్ శఫరయుగం చ = చక్షుస్తరశఫరయుగం. త్వన్నేత్రే ఏవ చక్షుస్తరశఫరయుగం = త్వన్నేత్రచక్షుస్తరశఫరయుగం. త్వన్నేత్ర చక్షుస్తరశపరయుగే అధీనః = త్వన్నేత్రచక్షుస్తర శఫరయుగాధీనః. ధ్వజే అఙ్కః = ధ్వజాఙ్కః. మీన ఏవ ధ్వజాఙ్కః = మీనధ్వజాఙ్కః. త్వన్నేత్రచక్షుస్తర శఫరయుగాధీనః మీనధ్వజాఙ్కః యస్య సః = త్వన్నేత్ర చక్షుస్తరశఫరయుగాధీన మీనధ్వజాఙ్కః.

భావము :

ఓ దమయన్తీ! స్వయమున నుద్భవించు నా మన్మథుఁడు తన చాపముతోఁడను, బాణములతోఁడను ధ్వజమైన మకరముతోఁడను భస్మమాయెను. అత డిప్పుడు నీ యనుగ్రహముచే నీకును మాకును మానసపుత్రుడై యానందముఁ గల్గించుచున్నాఁడు. అందువలన నతడు మనసిజుఁ డగును గాత. కావున మన్మథుడు నీయందును మాయందును సమానముగనే వర్తించుచున్నాడు. ఇక నతడు విల్లు మున్నగువానితో భస్మమగుటవలన నీ కనుబొమ్మలతో వింటిని, నీ నిర్మలము లగు చిఱునగవుతో బాణములను, నీ కనుదోయిచే ధ్వజచిహ్న మగు మీనమును సంపాదించుకొనినవాడై వెలుగుగాత. ॥౧౦౫॥

శ్లో॥ స్వప్నేన ప్రాపితాయాః ప్రతిరజని తవ
శ్రీషు మగ్నః కటాక్షః
శ్రోత్రే గీతామృతాబ్ధౌ త్వగపి నను తనూ
మఞ్జరీసౌకుమార్యే.
నాసా శ్వాసాధివాసేఽధరమధుని రస
జ్ఞా చరిత్రేషు చిత్తం
తన్నస్త్వన్వగ్గి! కైశ్చిన్న కరణహరిణై
ర్వాగురా లమ్భితాఽసి॥ ౧౦౬

ప॥వి॥ స్వప్నేన । ప్రాపితాయాః । ప్రతిరజని । తవ । శ్రీషు । మగ్నః । కటాక్షః । శ్రోత్రే । గీతాఽమృతాబ్ధౌ । త్వక్ । అపి । నను । తనూమఞ్జరీసౌకుమార్యే । నాసా । శ్వాసాధివాసే । అధరమధుని ।

రసజ్ఞా । చరిత్రేషు । చిత్తం । తత్ । నః । తన్వజ్గి । కైః । చిత్ । న । కరణహరిణైః । వాగురా । లమ్భితా । అసి.

టీక॥ హే తన్వజ్గి = ఓ కృశాజ్గీ, ప్రతిరజని = ప్రతిరాత్రియు, స్వప్నేన = స్వప్నముచే, ప్రాపితాయాః = పొందింపఁబడిన, అనగా స్వప్నమునఁ జూడఁబడిన, తవ = నీయొక్క, శ్రీషు = సౌన్దర్యతరఙ్గములయందు, నః = మాయొక్క, కటాక్షః = కడకన్ను, మగ్నః = మునిగినది. గీతామృతాబ్ధౌ; గీత = గానమనెడి, అమృతాబ్ధౌ = అమృతసాగరమందు, శ్రోత్రే = చెవులు, మగ్నే = మునిగినవి. తనూమఞ్జరీసౌకుమార్యే; తనూ = శరీరమనెడి, మఞ్జరీ = పూలగుత్తియొక్క, సౌకుమార్యే = మెత్తఁదనమునందు, త్వక్ = చర్మము, మగ్నం = మునిగినది. నాసా = ముక్కు, శ్వాసాధివాసే = నిట్టూర్పులతావియందు, మగ్నా నను = మునిగినదిగదా. అధరమధుని = అధరామృతమునందు, రసజ్ఞా = నాలుక, మగ్నా = మునిగినది. చరిత్రేషు = చేష్టలయందు, చిత్తం = మనస్సు, మగ్నం = మునిగినది. తత్ = అందువలన, కైశ్చిత్ = కొన్ని, కరణహరిణైః = ఇంద్రియములను జింకలచే, త్వం = నీవు, వాగురా = వలగా, నలమ్భితాఽసి = పొందింపఁబడకయున్నావా? తప్పక, వలగానుండుటనుఁ బొందింపఁబడితివి. నీ రూపము మా యింద్రియముల నన్నింటిని మోహింపఁజేయునది యని యర్థము.

వి॥ వలగాఁ జేయఁబడితి వను నాల్గవపాదమందలి యర్థము, కటాక్షాదులను, సౌన్దర్యాదులయందు ముంచుట యను వాక్యార్థములచే సమర్థితము కాన కావ్యలిఙ్గము. ఇన్ద్రియము లనెడి కరణములను హరిణములతో రూపించుటవలనను దమయన్తిని వాగుర - అనగా వలగా రూపించుటవలనను రూపకము. ఈ రెంటికిని సఙ్కరము.

సమాసములు :

ప్రతిరజని : రజన్యాం రజన్యాం = ప్రతిరజని.

గీతామృతాబ్ధౌ: గీతమేవ అమృతం = గీతామృతం గీతామృతస్య అబ్ధిః = గీతామృతాబ్ధిః. తస్మిన్ = గీతామృతాబ్ధౌ.

తనూమఞ్జరీసౌకుమార్యే: తనూరేవమఞ్జరీ = తనూమఞ్జరీ. తనూమఞ్జర్యాః సౌకుమార్యం = మఞ్జరీసౌకుమార్యమ్.

శ్వాసాధివాసే : శ్వాసస్య అధివాసః = శ్వాసాధివాసః. తస్మిన్ = శ్వాసాధివాసే.

అధరమధుని : అధర ఏవ మధు = అధరమధు. తస్మిన్ = అధరమధుని.

హేతన్వఙ్గీ : తను అఙ్గం యస్యాస్సా = తన్వఙ్గీ. తస్యాః సమృద్ధిః = హేతన్వఙ్గీ.

కరణహరిణైః : కరణాన్యేవ హరిణాః = కరణహరిణాః. తైః = కరణహరిణైః.

భావము :

ఓదమయన్తీ. ప్రతిరాత్రియు స్వప్నమునందు నిన్ను దర్శించినప్పుడు, నీ సౌన్దర్యతరంగములయందు మాకడకన్ను, నీగానామృతసముద్రమునందు మా చెవులు, నీ శరీర మనెడి పూల గుత్తిమెత్తఁదనమునందు మా చర్మము, నీ నిట్టూర్పుల, నెత్తావియందు మా ముక్కు, నీ యధరమధువునందు మానాలుక, నీ చేష్టలయందు మామనస్సు, మునుగుచున్నవి. మాయింద్రియము లనెడు జింకలచే నీవు మృగములనుఁ బట్టెడి వలగాఁజేయఁబడితివి. వీ వనెడి వలయందుఁ జిక్కుకొనిన మా యింద్రియములు నిన్నుఁ దప్పించుకొని వెళ్లలేక యున్నది. ॥౧౦౬॥

శ్లో॥ ఇతి ధృతసురసార్థవాచికస్ర
జ్ఞిజరసనాతలపత్త్రహారకస్య ।
సఫలయ మమ దూతతాం వృణీష్వ
స్వయమవధార్య దిగీశమేకమేషు ॥ ౧౦౭

ప॥వి॥ ఇతి । ధృతసుర సార్థవాచిక స్రజ్ఞిజరసనాతలపత్త్ర హారకస్య । సఫలయ । మమ । దూతతాం । వృణీష్వ । స్వయమ్ । అవధార్య । దిగీశమ్ । ఏకమ్ । ఏషు.

టీక॥ ఇతి = ఇట్లు, ధృత = ధరింపఁబడిన, సురసార్థ = ఇన్ద్రాదిదేవతా సంఘముయొక్క, వాచిక = సన్దేశములయొక్క, స్రక్ = పరంపర యనెడి, మాలనుఁగల్గిన, నిజ = తనదైన, రసనాతల = నాలుకపైభాగ మను, పత్ర = జాబునకు, హారకస్య = తెచ్చెడివాఁడైన, మమ = నా యొక్క, దూతతాం = దూత్యమును, సఫలయ = సఫలము గావింపుము. ఏష = ఈ యిన్ద్రాది దిక్పాలురమధ్య, ఏకం = ఒకనిని, స్వయం = స్వయముగనే, అవధార్య = నిశ్చయించుకొని, వృణీష్వ = వరింపుము.

సమాసములు :

ధృతసురసార్థవాచికస్రజ్నిజరసనాతలపత్రహారకస్య : సురాణాం సార్థః = సురసార్థః సురసార్థస్య వాచికాని = సురసార్థవాచికాని. సురసార్థవాచికాన్యేవస్రక్ = సురసార్థవాచికస్రక్. ధృతా = సురసార్థవాచికస్రక్ యేన సః = ధృతసురసార్థవాచికస్రక్. ధృతసురసార్థవాచికస్రక్చాసౌ నిజం చ = ధృతసురసార్థవాచిక స్రజ్నిజం. ధృతసురసార్థవాచికస్రజ్నిజం చ తత్ రసనాతలం చ = ధృతసురసార్థవాచిక స్రజ్నిజరసనాతలం. ధృతసురసార్థవాచికస్రజ్నిజరసనాతలమేవ పత్రమ్ = ధృతసురసార్థవాచిక స్రజ్నిజరసనాతలపత్రమ్. ధృతసురసార్థవాచికస్రజ్నిజరసనాతలపత్రస్య హారకః = ధృతసురసార్థవాచికస్రజ్నిజరసనాతలపత్రహారకః. తస్య = ధృతసుగసార్థవాచికస్రజ్నిజరస నాతల పత్రహారకస్య.

భావము :

ఇట్లు దేవతల సన్దేశపరమ్పర యనెడి మాలను ధరించి, నాలుక పైభాగ మనెడి లేఖను దెచ్చినట్టి నా దూత్యమును సఫలముఁ గావింపుము. దిక్పాలురలో నొకనిని జక్కగా నిశ్చయించుకొని వరింపుము. ॥౧౦౭॥

శ్లో॥ ఆనన్దయేన్ద్రమథ మన్మథమగ్నమగ్నిం
కేళీభిరుద్ధర తనూదరి ! నూతనాభిః ।
ఆసాదయోదితదయం శమనే మనో వా
నో వా యదీత్థమథ తద్వరుణం వృణీథాః॥ ౧౦౮

ప॥వి॥ ఆనన్దయ । ఇన్ద్రమ్ । అథ । మన్మథమగ్నం । అగ్నిం । కేళీభిః । ఉద్ధర । తనూదరి । నూతనాభిః । ఆసాదయ । ఉదితదయం । శమనే । మనః । వా । నో । వా । యది । ఇత్థమ్ । అథ । తత్ । వరుణం । వృణీథాః.

టీక॥ హేతనూదరి! = ఓ కృశోదరి! నూతనాభిః = క్రొత్తవైన, కేళీభిః = ఆటలతో, మన్మథమగ్నం = మన్మథునియందు మునిగిన, ఇన్ద్రం = ఇంద్రుని, ఆనన్దయ = సంతోషపఱచుము. అథవా = లేదా, అగ్నిం = అటువంటి యగ్నిని, నూతనాభిః = ఆ నూతనములగు నాటలతో, ఉద్ధర = ఉద్ధరింపుము. అథవా = లేదా, శమనే = యమునియందు, ఉదితదయం = ఉద్భవించిన దయగలిగిన, మనః = మనస్సును, ఆసాదయ = ఉంచుము. ఇత్థంనోవాయది = ఇట్టుకానిచో, అథ = పిదప, తత్ = అప్పుడు, వరుణం = వరుణుని, వృణీథాః = వరింపుము.

సమాసములు ;

మన్మథమగ్నం : మన్మథే మగ్నః = మన్మథమగ్నః. తమ్ = మన్మథమగ్నం.

హే తనూదరి : తను ఉదరం యస్యాస్సా = తనూదరీ. తస్యాస్సమ్బుద్ధిః = హే తనూదరి.

ఉదితదయా : ఉదితా దయా యస్య తత్ = ఉదితదయం. తత్ = ఉదితదయం.

భావము :

ఓ దమయన్తీ! నవీనము లైన క్రీడలతో మన్మథబాధకు గురియైన ఇంద్రుని సంతోషపఱచుము. లేదా, అట్టి క్రీడతో నగ్ని నుద్ధరింపుము. లేదా యమునియందు నిదయాపూర్ణ మైన మనస్సునుంచుము. ఇట్లు కానిచో నప్పుడు వరుణుని వరింపుము ॥౧౦౮॥

శ్లో॥ శ్రీహర్షం కవిరాజరాజిమకుటాలఙ్కారహీరః సుతం
శ్రీహీరః సుషువే జితేన్ద్రియచయం మామల్లదేవీ చ యమ్ ।

తస్యాఽగాదయమష్టమః కవికులాదృష్టాధ్వ
పాన్థే మహా
కావ్యే చారుణి వైరసేనిచరితే సర్గో నిసర్గోజ్జ్వలః॥౧౦౯

పా॥వి॥ శ్రీహర్షం । కవిరాజరాజి మకుటాలఙ్కారహీరః । సుతం । శ్రీహీరః । సుషువే । జితేన్ద్రియచయం । మామల్లదేవీ । చ । యమ్ । తస్య । అగాత్ । అయమ్ । అష్టమః । కవికులాదృష్టాధ్వపాన్థే । మహాకావ్యే । చారుణి । వైరసేనిచరితే । సర్గః । నిసర్గోజ్జ్వలః.

టీక॥ కవిరాజరాజిమకుటాలఙ్కారహీరః; కవిరాజ = కవిశ్రేష్ఠులయొక్క, రాజి = వరుసలో, మకుట = శ్రేష్ఠులైనవారికి, అలఙ్కారభూతః = భూషణమైనట్టి, హీరః = వజ్రమణితో సమానమైన, శ్రీహీరః = హీరుఁడను విద్వాంసుఁడు, శ్రీహర్షం = శ్రీహర్షుఁడను, జితేన్ద్రియచయం = ఇంద్రియ సమూహమును జయించిన, యం = ఏ, సుతం = కుమారుని, సుషువే = యుత్పత్తిఁగ వించెనో, మామల్లదేవీచ = మామల్లదేవియను నతని తల్లియు, యం = ఏ, సుతం = కుమారుని, సుషువే = కనెనో, తస్య = ఆ శ్రీహర్షునికి సంబంధించిన, కవికులాఽదృష్టాధ్వపాన్థే; కవికుల = కవిసంఘముచే, అదృష్ట = చూడఁబడని, అధ్వ = మార్గమునందు, పాన్థే = బాటసారియైనదియు, చారుణి = రమ్యమైనదియు, వైరసేనిచరితే; వైరసేని = వీరసేనుని కుమారుఁడైన నలునియొక్క, చరితే = చరిత్రమైనదియునగు, మహాకావ్యే = మహాకావ్యమైననైషధీయచరిత్రమునందు, నిసర్గోజ్జ్వలః = స్వభావముతోనే వెలుగొందునట్టి, అయం = ఈ, అష్టమః = ఎనిమిదవదైన, సర్గః = సర్గ, అగాత్ = కడచినది. (సమ్పూర్ణమైనది.)

సమాసములు :

కవిరాజరాజిమకుటాలఙ్కారహీరః : కవీనాం రాజానః = కవిరాజాః. కవిరాజానాం రాజిః = కవిరాజరాజిః. కవిరాజరాజేః మకుటాః = కవిరాజరాజి మకుటాః. కవిరాజరాజిమకుటానామలఙ్కారః = కవిరాజరాజిమకుటాలఙ్కారః. కవిరాజరాజిమకుటాలఙ్కారశ్చాసౌ హీరశ్చ = కవిరాజరాజిమకుటాలఙ్కార హీరః.

జితేన్ద్రియచయం : ఇన్ద్రియాణాం చయః = ఇన్ద్రియచయః. జితః ఇన్ద్రియచయః యేన సః = జితేన్ద్రియచయః. తమ్ = జితేన్ద్రియచయం.

కవికులాదృష్టాధ్వపాన్థే : కవీనాం కులం = కవికులం. కవికులేనఅదృష్టః = కవికులాదృష్టః. కవికులాదృష్టశ్చాసౌ అధ్వా చ = కవికులాదృష్టాధ్వా. కవికులాదృష్టాఽధ్వని పాన్థం = కవికులాదృష్టాధ్వపాన్థమ్. తస్మిన్ = కవికులాదృష్టాధ్వపాన్థే.

వైరసేనిచరితే : వీరసేనస్య అపత్యం పుమాన్ = వైసేనిః. వైరసేనేః చరితమ్ = వైరసేని చరితమ్. తస్మిన్ = వైరసేనిచరితే.

నిసర్గోజ్జ్వలః : నిసర్గేణ ఉజ్జ్వలః = నిసర్గోజ్జ్వలః.

భావము :

కవిశ్రేష్ఠుల వరుసలో శ్రేష్ఠులకు భూషణమగు వజ్రమణియైన శ్రీహీరుఁడను విద్వాంసుడును మామల్లదేవియు జితేన్ద్రియుడైన శ్రీహర్షుని కనిరి. కవులెఱుంగని మార్గమున నడచెడి, నలచరిత్రమైన రమ్యమగు మహాకావ్యమునందు స్వభావముతోఁడనే వెలుగొందునట్టి యష్టమసర్గ సమాప్తము.

ఇతి

శ్రీ మదాత్రేయగోత్ర శ్రీమదుడాలి నృసింహశాస్త్రితనూజ విక్రమ సింహపురీవేదసంస్కృత కళాశాలా ప్రధానోపాధ్యాయ

శ్రీ సుబ్బరామశాస్త్రి

విరచితమగు

నైషధాంధ్ర వ్యాఖ్యానమున

అష్టమసర్గ

సమాప్తము.

శ్రీ హర్షనైషధము

నవమసర్గః

శ్లో॥ ఇతీయమక్షిభ్రువవిభ్రమేఙ్గితైః
స్ఫుటామనిచ్ఛాం వివరీతుముత్సుకా ।
తదుక్తిమాత్రశ్రవణేచ్ఛయాఽశృణో
ద్దిగీశసన్దేశగిరో న గౌరవాత్॥ ౧

ప॥వి॥ ఇతి । ఇయమ్ । అక్షిభ్రువవిభ్రమేఙ్గితైః । స్ఫుటామ్ । అనిచ్ఛాం । వివరీతుమ్ । ఉత్సుకా । తదుక్తిమాత్రశ్రవణేచ్ఛయా । అశృణోత్ । దిగీశసన్దేశగిరః । న । గౌరవాత్.

టీక॥ ఇయం = ఈదమయన్తి, అక్షిభ్రువవిభ్రమేఙ్గితైః; అక్షి = కన్నుల యొక్కయు, భ్రువ = కనుబొమ్మలయొక్కయు, విభ్రమ = వికార మనెడి, ఇఙ్గితైః = చేష్టలచే, స్ఫుటాం = స్పష్టమైన, అనిచ్ఛాం = ఇన్ద్రాదులవిషయమునందు నిచ్ఛలేకయుండుటను, వివరీతుం = మాటలచే వివరించుటకు. అనగా నిషేధించుటకు, ఉత్సుకాసతీ = ఉద్యుక్తురాలై, తదుక్తిమాత్రశ్రవణేచ్ఛయా: తదుక్తిమాత్ర = నలుని వచనములను మాత్రమే, శ్రవణేచ్ఛయా = వినఁగోరికతో, దిగీశసన్దేశగిరః; దిగీశ = దిక్పాలురయొక్క, సన్దేశగిరః = సమాచారవచనములను, అశృణోత్ = వినినది. గౌరవాత్ = దిక్పాలపైనిగౌరవమువలన, న అశృణోత్ = వినలేదు.

సమాసములు :

అక్షిభ్రువవిభ్రమేఙ్గితైః : అక్షిణీ చ భ్రువౌ చ = అక్షిభ్రువమ్. అక్షిభ్రువస్య విభ్రమః = అక్షిభ్రువవిభ్రమః. అక్షిభ్రువవిభ్రమ ఏవ ఇఙ్గితాని = అక్షిభ్రువవిభ్రమేఙ్గితాని, తైః = అక్షిభ్రువవిభ్రమేఙ్గితైః,

అనిచ్ఛామ్ : న ఇచ్ఛా = అనిచ్ఛా. తామ్ = అనిచ్ఛామ్.

తదుక్తిమాత్రశ్రవణేచ్ఛయా : తస్య ఉక్తిః = తదుక్తిః. తదుక్తిరేవ = తదుక్తిమాత్రమ్. తదుక్తిమాత్రస్య శ్రవణం = తదుక్తిమాత్రశ్రవణమ్. తదుక్తిమాత్రశ్రవణే ఇచ్ఛా = తదుక్తిమాత్రశ్రవణేచ్ఛా. తయా = తదుక్తిమాత్రశ్రవణేచ్ఛయా,

దిగీశసన్దేశగిరః : దిశామీశాః = దిగీశాః. దిగీశానాం సన్దేశాః = దిగీశసన్దేశాః. దిగీశసన్దేశా ఏవ గిరః = దిగీశసన్దేశగిరః. తాః = దిగీశసన్దేశగిరః.

గౌరవాత్ : గురోర్భావః = గౌరవమ్. తస్మాత్ = గౌరవాత్.

భావము :

ఈ దమయన్తి ఇన్ద్రాది దిక్పాలురపై దనకు గల యప్రీతి, తన కన్నులు, కనుబొమ్మలు మున్నగు వాని విలాసము లనెడి చేష్టలచే వ్యక్తమగు చున్నను దానిని మాటలచేఁ జెప్పఁగోరినది. దిక్పాలురనుఁ గూర్చి నలుఁడు చెప్పునట్టివిషయములను కేవలము నలుని మధురవచనములను వినుటకై కోరెనే గాని, దిక్పాలురపై గౌరవముతో వినలేదు. అనగా దమయన్తికి దిక్పాలురపై నెట్టి యనురాగము కలుగలేదు. ॥౧॥

శ్లో॥ తదర్పితామశ్రుతవద్విధాయ
దిగీశసన్దేశమయీం సరస్వతీం ।
ఇదం తమూర్వీతలశీతలద్యుతిం
జగాద వైదర్భనరేన్ద్రనన్దినీ॥ ౨

ప॥వి॥ అనర్పితామ్ । అశ్రుతవత్ । విధాయ । తాం । దిగీశసన్దేశమయీం । సరస్వతీం । ఇదం । తమ్ । ఉర్వీతలశీతలద్యుతిం । జగాద । వైదర్భనరేన్ద్రనన్దినీ.

టీక॥ వైదర్భనరేన్ద్రనన్దినీ; వైదర్భనరేన్ద్ర = విదర్భరాజుయొక్క, నన్దినీ = పుత్రికయైన దమయన్తి, తదర్పితాం; తత్ = ఆనలునిచే, అర్పితాం = చెప్పఁబడిన, దిగీశసన్దేశమయీం; దిగీశ = దిక్పాలురయొక్క, సన్దేశ

మయీం=సన్దేశరూపమైన, సరస్వతీం=వాక్కును, అశ్రుతవత్ = విననట్లుగా, విధాయ=చేసి, ఉర్వీతలశీతలద్యుతిం; ఉర్వీతల = భూతలమునకు, శీతలద్యుతిం=చన్ద్రుడైన, తం = ఆనలునిగురించి, ఇదం = చెప్పఁబోవు విషయమును, జగాద = చెప్పినది.

సమాసములు :

తదర్పితామ్ : తేన అర్పితా=తదర్పితా. తామ్=తదర్పితామ్.

అశ్రుతవత్ : అశ్రుతమివ=అశ్రుతవత్.

దిగీశసన్దేశమయీం : దిశామీశాః=దిగీశాః. దిగీశానాం సన్దేశః = దిగీశసన్దేశః. దిగీశసన్దేశస్య వికారః=దిగీశసన్దేశమయీ. తామ్ = దిగీశ సన్దేశమయీం.

ఉర్వీతలశీతలద్యుతిమ్ : ఉర్వ్యాః తలం = ఉర్వీతలం. శీతలా ద్యుతిః యస్య సః=శీతలద్యుతిః. ఉర్వీతలస్య శీతలద్యుతిః = ఉర్వీతల శీతలద్యుతిః. తం=ఉర్వీతలశీతలద్యుతిమ్.

వైదర్భనరేన్ద్రనన్దినీ : విదర్భాణామయం=వైదర్భః. వైదర్భ శ్చాసౌ నరేన్ద్రశ్చ=వైదర్భనరేన్ద్రః. వైదర్భనరేన్ద్రస్య నన్దినీ = వైదర్భ నరేన్ద్రనన్దినీ.

భావము :

ఆ దమయన్తి నలుఁడు చెప్పుచుండిన దిక్పాలుర సన్దేశము విననట్టుగనే యుండి భూలోకచన్ద్రుడైన నలునిఁ గూర్చి చెప్పఁబోవు విషయమునుఁ జెప్ప నారంభించినది. ॥౨॥

శ్లో॥ మయాఙ్గ? పృష్టః కులనామనీ భవా
నమూ విముచ్యైవ కిమన్యదుక్తవాన్ ।
న మహ్యమత్రోత్తరధారయస్యకిం
హ్రియేఽపి సేయం భవతోఽధమర్ణతా॥ ౩

ప॥వి॥ మయా । అజ్జ । పృష్టః । కులనామనీ । భవాన్ । అమూ । విముచ్య। ఏవ । కిమ్ । అన్యత్ । ఉక్తవాన్ । న । మహ్యమ్ । అత్ర । ఉత్తరధారయస్య । కిం । హ్రియే । అపి । సా । ఇయం । భవతః । అధమర్ణతా.

టీక॥ హే అజ్జ = ఓ పూజ్యుడా! మయా = నాచే, భవాన్ = నీవు, కులనామనీ = వంశమును బేరును గూర్చి, పృష్టః = అడుగఁబడినవాఁడవై, కిమ్ = ఏల, అమూ = ఆ వంశమును పేరును, విముచ్యైవ = వదలియే, అన్యత్ = మఱియొక్క సంగతి, ఉక్తవాన్ = చెప్పితివి. అత్ర = ఈ వంశమును, పేరునుగూర్చి యడుటగులో, మహ్యం = ఉత్తమర్ణురాలైన నాకై, ఉత్తరధారయస్య = ఉత్తరమను నప్పుఁబడిన, భవతః = నీకు, సేయం = ఆయీ, అధమర్ణతా = అప్పును జెల్లింప వలసియుండుట, హ్రియేఽపి = సిగ్గుకొఱకు, నకిమ్ = కారణముగాదా ?

సమాసములు :

కులనామనీ: కులం చ నామ చ = కులనామనీ. తే = కులనామనీ.

ఉత్తరధారయస్య: ఉత్తరం ధారయతీతి = ఉత్తరధారయః. తస్య = ఉత్తరధారయస్య.

అధమర్ణతా: ఋణేన అధమః = అధమర్ణః. అధమర్ణస్య భావః = అధమర్ణతా.

భావము :

ఓ పూజ్యుడా! నేను నీయొక్క వంశమును బేరును గూర్చి యడుగగా, వానిని వదలిపెట్టి దిక్పాలురసందేశమను నసఙ్గతవిషయమును జెప్పుచున్నావు. నీవు నా ప్రశ్నకు సమాధానముగా నీ కులమును నామమును జెప్పనందువలన నాకు సమాధాన వివ్వనందులకు ఋణపడి యున్నావు. కాన నేను యప్పునందు నుత్తమర్ణురాలను. అనగా నప్పు నిచ్చిన దానను. నీవు అధమర్ణుఁడవు. అనగా నప్పు తీసికొనినవాఁడవు. కాన నాకు సమాధానమనెడి ఋణమును యప్పుబడి యధమర్ణుడైనందుల కేల సిగ్గుపడవు? ॥3॥

శ్లో॥ అదృశ్యమానా క్వచిదీక్షితాక్వచి
న్మమానుయోగే భవతః సరస్వతీ।
క్వచిత్ప్రకాశాం క్వచిదస్ఫుటార్ణసం
సరస్వతీం జేతుమనాః సరస్వతీం॥ ౪

ప॥వి॥ అదృశ్యమానా । క్వచిత్ । ఈక్షితా । క్వచిత్ । మమ । అనుయోగే । భవతః । సరస్వతీ । క్వ । చిత్ । ప్రకాశాం । క్వ । చిత్ । అస్ఫుటార్ణసం । సరస్వతీం । జేతుమనాః । సరస్వతీమ్.

టీక॥ మమ = నాయొక్క, అనుయోగే = ప్రశ్నవిషయమునందు, క్వచిత్ = ఒకయెడ, అనగా కులనామవిషయమునందు, అదృశ్యమానా = ప్రకాశితముకాకను, క్వచిత్ = ఒకయెడ, అనగా నెందుండి వచ్చితివి? ఎవరికి సంబంధించినవాఁడవు అను విషయమున, ఈక్షితా = ప్రకాశితముగనున్న, ఈదృక్ = ఇటువంటి, భవతః = నీయొక్క, సరస్వతీ = వాక్కు, క్వచిత్ = ఒకచోట, ప్రకాశాం = స్పష్టమైనజలముగలదియు, క్వచిత్ = ఒకచోట, అస్ఫుటార్ణసమ్; అస్ఫుట = అస్పష్టమైన, అర్ణనం = జలముకలదియునగు, సరస్వతీం = వాక్కును (సరస్వతినదిని) జేతుమనాః = జయింపమనస్సుగలదై యున్నది.

వి॥ నలవాక్కునకు సరస్వతీనది ధర్మ సంబంధ ముండుటవలన ఆ నదిని జయింపవలయు నను కోరిన యుత్ప్రేక్షితము. దానిచే ఉపమాలఙ్కారము వ్యఙ్గ్యము కాన నలఙ్కారముచే నలఙ్కారధ్వని.

సమాసములు :

అదృశ్యమానా :- న దృశ్యమానా = అదృశ్యమానా.

అస్ఫుటార్ణసం : అస్ఫుటాని అర్ణాంసి యస్యాస్సా = అస్ఫుటార్ణాః-తామ్ = అస్ఫుటార్ణసమ్.

జేతుమనాః : జేతుం మనః యస్యాస్సా = జేతుమనాః.

భావము :

నేను ప్రశ్నించిన విషయమున, కులనామములను మఱుగు పఱచుచు, నెందుండి వచ్చినది, ఎవరికిసంబంధించినది బయలుపఱచు చున్న నీవాక్కు ఒక్కయెడ కానవచ్చెడి యుదకములను, మఱి యొకయెడ కానరాని యుదకములనుఁ గల్గిన (వాక్కును) సరస్వతియనునదిని జయింపఁగోరినదిగ నున్నది. అనగా, సరస్వతి యన నది యంతర్వాహిని యని ప్రసిద్ధి కాన నా నదిలో కొన్నిచోట్ల ఉదకములు కానవచ్చును, మఱికొన్నిచోట్ల, ఉదకములు కానరావు. అట్లే నలుని వచనములు కొన్ని ప్రశ్నలకు సమాధానము లీయనందు వలన, నస్ఫుటములుగను కొన్నింటికి సమాధానము లిచ్చుటవలన స్ఫుటములుగ నుండుటవలన వ్యక్తావ్యక్తములై, వక్తాఽవ్యక్తప్రవాహము గల సరస్వతీనదివలె నున్నదని యాశయము ॥౪॥

శ్లో॥ గిరః శ్రుతా ఏవ తవ శ్రవఃసుధాః
శ్లథా భవన్నామ్ని తు న శ్రుతిస్పృహా ।
పిపాసుతా శాన్తిముపైతి వారిణా
న జాతు దుగ్ధాన్మధునోఽధికాదపి॥ ౫

ప॥వి॥ గిరః । శ్రుతాః ఏవ । తవ । శ్రవఃసుధాః । శ్లథా । భవన్నామ్ని । తు । న । శ్రుతిస్పృహా । పిపాసుతా । శాన్తిమ్ । ఉపైతి । వారిణా । న । జాతు । దుగ్ధాత్ । మధునః । అధికాత్ । అపి.

టీక॥ శ్రవస్సుధాః = చెవులకమృతములవంటివైన, తవ = నీయొక్క, గిరః = వాక్కులు, శ్రుతాఏవ = కేవలమువినఁబడినవి. కిన్తు = కాని, భవన్నామ్ని = నీపేరువిషయమున, శ్రుతిస్పృహా = వినఁగోరిక, నశ్లథా = తగ్గదు. తథాహి = అదియుక్తమే. పిపాసుతా = దాహము, వారిణా = ఉదకముచే, శామ్యతి = శమించును. అధికాత్ = అధికమైన, దుగ్ధాత్ = పాలవలనను, మధునోఽపి = తేనెవలనను, జాతు = ఒకప్పుడును, నశామ్యతి = శమించదు.

వి॥ కర్ణామృతము లగు నీమాటలను వినినను, వినఁగోరిక యింకను తీరలేదు అను విషయమునకు "ఉదకముచే దాహము తీరును కాని

యధికముగా పాలను గాని తేనెని గాని త్రాగుటచే తీరదు'' అను విషయమునకు బింబప్రతిబింబభావమును జెప్పుటవలన దృష్టాన్తాలఙ్కారము.

సమాసములు:

భవన్నామ్ని : భవతః నామ = భవన్నామ. తస్మిన్ = భవన్నామ్ని.

పిపాసుతా : పాతుమిచ్ఛుః = పిపాసుః. పిపాసోః భావః = పిపాసుతా.

శ్రుతిస్పృహా : శ్రుతేః స్పృహా = శ్రుతిస్పృహా.

భావము :

కర్ణామృతము లైన నీ మాటలను వినినను నింకను నీ పేరుమున్నగు వానికి సంబంధించిన విషయములను వినవలయు నను కోరికతీరలేదు. దాహము ఉదకమునుఁద్రావిన తీరును కాని దానికంటె నధికముగా పాలనుఁగాని తేనెనుఁగాని త్రాగిన తీరదు గదా ॥౩॥

శ్లో॥ బిభర్తి వంశః కతమస్తమోఽపహం
భవాదృశం నాయకరత్నమీదృశమ్ ।
తమన్యసామాన్యధియావమానితం
త్వయా మహాన్తం బహామన్తుముత్సహే॥ ౬

ప॥వి॥ బిభర్తి । వంశః । కతమః । తమోపహం । భవాదృశం । నాయకరత్నమ్ । ఈదృశమ్ । తమ్ । అన్యసామాన్యధియా । అవమానితం। త్వయా । మహాన్తం । బహు । మన్తుమ్ । ఉత్సహే.

టీక॥ తమోపహం = అజ్ఞానాన్ధకారమునుఁదొలగించునట్టి, భవాదృశం = నీవంటి, నాయకరత్నం = నాయకశ్రేష్ఠమును, అనగా రాజశ్రేష్ఠమును, హార మధ్యమందలి మణిని, కతమః = ఏ, వంశః = వంశము, (వెదురు) బిభర్తి = ధరించుచున్నది. (ఏలయనగా) అన్యసామాన్యధియా = ఇతరులతో సమానమను బుద్ధితో, అవమానితం = అవమానింపఁబడినది, (అద్య = ఇప్పుడు) త్వయా = నీచేత, మహాన్తం = ఉత్కర్షనుఁబొందిం

పఁబడిన, తమ్ = ఆవంశమును, బహుమన్తుం = బహుమానించుటకు, ఉత్సహే = ఉత్సాహముఁజెందుచున్నాను.

సమాసములు :

తమోపహం : తమః అపహన్తీతి = తమోపహః. తమ్ = తమోపహం.

నాయకరత్నమ్: నాయకానాం రత్నమ్ = నాయకరత్నమ్. తత్ = నాయకరత్నమ్.

అన్యసామాన్యధియా: అన్యశ్చాసౌ సామాన్యశ్చ = అన్యసామాన్యః. అన్యసామాన్య ఇతి ధీః = అన్యసామాన్యధీః. తయా = అన్యసామాన్యధియా.

భావము :

మధ్యమణివలె నంధకారమునుఁ దొలగించు నాయకరత్నమైన నీవంటి వానిని ఏ వంశము (వెదురు) ధరించుచున్నది. సాధారణమైనదిగా భావింపఁబడి నాచే నవమానింపఁబడినదై, నీచేత నుత్కర్షనుఁ బొందిన యా నీవంశమును గౌరవింపఁ గోరుచున్నాను. ॥౬॥

శ్లో॥ ఇతీరయిత్వా విరతాం పునః స తాం
గిరానుజగ్రాహతరాం నరాధిపః ।
విరుత్య విశ్రాన్తవతీం తపాత్యయే
ఘనాఘనశ్చాతకమణ్డలీమివ॥ ౭

ప॥వి॥ ఇతి । ఈరయిత్వా । విరతాం । పునః । సః । తాం । గిరా । అనుజగ్రాహతరాం । నరాధిపః । విరుత్య । విశ్రాన్తవతీం । తపాత్యయే । ఘనాఘనః । చాతకమణ్డలీమ్ । ఇవ.

టీక॥ ఇతి = ఇట్లు, ఈరయిత్వా = చెప్పి, విరతాం = విరమించిన, తాం = ఆదమయన్తిని, సః = ఆ, నరాధిపః = నలమహారాజు, తపాత్యయే = గ్రీష్మర్తువు చివరభాగమున, విరుత్య = దాహముచేనఱచి, విశ్రాన్తవతీం = విరమించిన, చాతకమణ్డలీం = చాతపక్షుల సమూహమును,

ఘనాఘనఇవ = వర్షోన్ముఖమైన మేఘమువలె, పునః = మఱల, గిరా = మాటచే,(గర్జనముచే) అనుజగ్రాహతరాం = మిక్కిలి యనుగ్రహించెను.

సమాసములు :

తపాత్యయే: తపస్య అత్యయః = తపాత్యయః. తస్మిన్ = తపాత్యయే.

చాతకమణ్డలీమ్ : చాతకానాం మణ్డలీ = చాతకమణ్డలీ. తామ్ = చాతకమణ్డలీం.

భావము :

ఈ విధముగా దమయన్తి పలికి విరమించినది. అప్పుడు నలుఁడు; గ్రీష్మ ఋతువు ముగియునపుడు దాహముచే నఱని విశ్రమించిన చాతకపక్షుల గుంపును, వర్షోన్ముఖ మగు మేఘము, గర్జనముతో నాదరించినట్లు నలుడు తన మాటలతో మిక్కిలి యనుగ్రహించెను. ॥౭॥

శ్లో॥ అయే మమోదాసితమేవ జిహ్వయా
ద్వయేఽపి తస్మిన్ననతిప్రయోజనే ।
గరౌ గిరః పల్లవనార్థలాఘవే
మితఞ్చ సారఞ్చ వచో హి వాగ్మితా॥ ౮

ప॥వి॥ అయే । మమ । ఉదాసితమ్ । ఏవ । జిహ్వయా । ద్వయే । అపి । తస్మిన్ । అనతిప్రయోజనే । గరౌ । గిరః । పల్లవనార్థలాఘవే । మితం। చ । సారం । చ । వచః । హి । వాగ్మితా.

టీక॥ అయే = ఓ దమయన్తీ, అనతిప్రయోజనే = అతిప్రయోజనము లేని, ద్వయేఽపి = కులము విషయమందును పేరు విషయమందును, మమ = నాయొక్క, జిహ్వయా = నాలుకచే, ఉదాసితం = ఉపేక్షించుట (జరిగినది) తథాహి = అదియు క్తమే. పల్లవనార్థలాఘవే; పల్లవన = వృథాప్రలాపము, అర్థలాఘవే = చెప్పవలసిన విషయమును సంగ్రహపఱచుట అను నీరెండును, గిరః = వాక్కునకు, గరౌఇవ = విషప్రాయములు, అనగా పరిత్యాజ్యములు. మితఞ్చ = అల్పాక్షరముగలదియు,

సారఞ్చ = మహార్థములు గల్గిన, వచః = వచనమే, వాగ్మితా = వక్తృత్వము. అట్లు కానిచో నది వాచాలత్వము. అనగా వదరుఁబోతుతనము అగును.

వి॥ ఇచ్చట సామాన్యమైన యుత్తరార్ధముచే ప్రయోజనరహిత విషయమున నా జిహ్వ యుదాసీనమైన దను విశేషార్థము సమర్థితము కాన నర్థాన్తరన్యాసాలఙ్కారము.

సమాసములు :

అనతిప్రయోజనే : అత్యన్తం ప్రయోజనం = అతిప్రయోజనం. అవిద్యమానం అతిప్రయోజనం యస్మిన్ తత్ = అనతి ప్రయోజనం. తస్మిన్ = అనతిప్రయోజనే.

పల్లవనార్థలాఘవే : లఘోర్భావః = లాఘవమ్. అర్థస్య లాఘవం = అర్థలాఘవం. పల్లవనఞ్చ అర్థలాఘవఞ్చ = పల్లవనార్థలాఘవే.

వాగ్మితా : వాగ్మినః భావః = వాగ్మితా.

భావము :

ఓ దమయన్తీ! అధిక ప్రయోజనము లేని కులము విషయమునను, పేరు విషయమునను నా నాలుక ఉపేక్షను వహించినది. వృథాప్రలాపము, చెప్పవలసిన విషయములను చెప్పకపోవుట, యను నవి మాటలకు విషములవంటివి. వానిని ముందు పరిత్యజింపవలయును. అల్పాక్షరములను గల్గుటచేత మితమైనదియు, మహార్థములతోఁ గూడినందువలన సారమైనదియునైన వాక్కువలననే వాగ్మిత్వ మేర్పడును. అట్లుకానిచో వదరుబోతుతనమే యగును. కావున కులనామము లనవసరము లని నీకుఁజెప్పలేదు. ॥౮॥

శ్లో॥ వృథాకథేయం మయి వర్ణపద్ధతిః
కయానుపూర్వ్యా సమకేతి కేతి చ ।
క్షమే సమక్షవ్యవహారమావయోః
పదే విధాతుం కిల యుష్మదస్మదీ॥ ౯

ప॥వి॥ వృథా । కథా । ఇయం। మయి । వర్ణపద్ధతిః । కయా । ఆనుపూర్వ్యా। సమకేతి । కా । ఇతి । చ । క్షమే । సమక్షవ్యవహారం । ఆవయోః । పదే । విధాతుం । కిల । యుష్మదస్మదీ.

టీక॥ హేదమయంతి! = ఓదమయన్తీ, మయి = నాయందు, కా = ఏ, వర్ణపద్ధతిః = అక్షరములవరుస, కయా = ఏ, ఆనుపూర్వ్యా = వరుసతో, సమకేతి = సంజ్ఞగాసంకేతింపఁబడినది, ఇతి = అను, ఇయం = ఈ, కథా = ప్రశ్నసడుగుట, వృథా = వ్యర్థము. ఆవయోః = మనయిఱువురికిని, సమక్షవ్యవహారం = ప్రత్యక్ష సంభాషణమును, విధాతుం = చేయుటకు, యుష్మదస్మదీ = "త్వమ్" అని నిన్నుఁజెప్పుపదమును, 'అహమ్' అనినన్నుఁజెప్పుపదమును, క్షమే = సమర్థములు (అనగా జాలినవి).

సమాసములు :

వర్ణపద్ధతిః : వర్ణానాం పద్ధతిః = వర్ణపద్ధతిః.

సమక్షవ్యవహారం : అక్ష్ణోః సమీపే = సమక్షం. సమక్షం వ్యవహారః = సమక్షవ్యవహారః. తమ్ = సమక్షవ్యవహారం.

యుష్మదస్మదీ : యుష్మచ్చ అస్మచ్చ = యుష్మదస్మదీ.

భావము :

ఓదమయన్తీ నాయొక్క కులనామములఁ గూర్చిన ప్రశ్న వ్యర్థము. నా నామమందలి యక్షరపఙ్క్తి యేమి? అది యే వరుసతో నాకు పేరుగాఁ జేయఁబడిన దని యడుగుట వ్యర్థము. మనమిఱువుఱము పరస్పరసంభాషణము చేయుటకు కులనామములవసరములు గావు. మఱేమనగా త్వం యన్నయుష్మచ్ఛబ్దము; అహమ్, అను నస్మచ్ఛబ్దముచాలును ॥౯॥

శ్లో॥ యది స్వభావాన్మమ నోజ్జ్వలం కులం
తత స్తదుద్భావనమౌచితీ కుతః ।
అథావదాతం తదహో! విడమ్బనా
యథా తథా ప్రేష్యతయోపనేదుషః॥ ౧౦

ప॥వి॥ యది । స్వభావాత్ । మమ । స । ఉజ్జ్వలం । కులం । తతః । తదుద్భావనమ్ । ఔచితీ । కుతః । అథ । అవదాతం । తత్ । అహో । విడమ్బనా । యథా । తథా । ప్రేష్యతయా । ఉపసేదుషః.

టీక॥ మమ = నాయొక్క, కులం = వంశము, స్వభావాత్ = స్వభావమువలన, ఉజ్జ్వలం = నిష్కళఙ్కము, యదిన = కానిచో, తతః = అందువలన, తదుద్భావనం; తత్ = ఆకులమును, ఉద్భావనం = ప్రకటించుట, కుతః = ఎందువలన, ఔచితీ = ఔచిత్యము (కలదగును)? అథ = పిదప, అవదాతం = ఉజ్జ్వలమైనచో, తథాఽపి = అయినను, యథా తథా = ఎట్లనోయొకట్లు, ప్రేష్యతయా = దూతగా, ఉపసేదుషః = నిన్నుఁబొందిన, మమ = నాకు, తత్ = ఆకులమునుఁజెప్పుకొనుట. విడమ్బనా = పరిహాసము. అహో = ఆశ్చర్యము.

భావము :

నా కులము స్వభావసిద్ధముగనే గొప్పదికానిచో, దానిని వెల్లడిపఱచు కొనుటలో నౌచిత్య మేమున్నది. ఒక వేళ గొప్పదే యైనను, దూతగా నీదగ్గరకు వచ్చిన నాకు దానిని వెల్లడి పఱచు కొనుట పరిహాసమే గదా ॥౧౦॥

శ్లో॥ ఇతి ప్రతీత్యైవ మయావధీరితే
తవాఽపి నిర్బన్ధరసో న శోభతే ।
హరిత్పతీనాం ప్రతివాచికం ప్రతి
శ్రమో గిరాం తే ఘటతే హి సమ్ప్రతి॥ ౧౧

ప॥వి॥ ఇతి । ప్రతీత్యా । ఏవ । మయా । అవధీరితే । తవ । అపి । నిర్బన్ధరసః । న । శోభతే । హరిత్పతీనాం । ప్రతివాచికం । ప్రతి । శ్రమః । గిరాం । తే । ఘటతే । హి । సమ్ప్రతి.

టీక॥ ఇతి = ఇట్లు, ప్రతీత్యైవ = కులనామములనుఁ జెప్పుటవ్యర్థాయని నిశ్చయించుకొనియే, మయా = నాచేత, అవధీరితే = ఉపేక్షింపఁబడిన విషయముల, తవాఽపి = నీకును, నిర్బన్ధరసః = నిర్బంధముఁ జేయుటకుకోరిక, నశోభతే = శోభించుటలేదు. కిన్తు = కాని, సమ్ప్రతి =

ఇప్పుడు, హరిత్పతీనాం=ఇన్ద్రాదులకు, ప్రతివాచికం = ప్రత్యుత్తరమును(గూర్చి), తే=నీకు, గిరాం=మాటలకై, శ్రమః = శ్రమ, అనగా వాగ్వ్యాపారరూపమైనప్రయత్నము, ఘటతేహి=తగినదిగదా.

సమాసములు:

నిర్బన్ధరసః : నిర్బంధే రసః=నిర్బన్ధరసః.

హరిత్పతీనాం : హరితాం పతయః = హరిత్పతయః. తేషాం = హరిత్పతీనాం.

భావము :

కులనామములను(జెప్పుట నిష్ప్రయోజనమని నిశ్చయించుకొనియే, యా విషయము నాచేత నుపేక్షింప(బడినది. కావున నీ విషయమును నీవు నిర్బంధింప(గోరుట తగదు. ఇప్పుడు దిక్పాలురు పంపిన సమాచారమునకు నీవు ప్రత్యుత్తరమిచ్చుట యుక్తము కాన దానికై ప్రయత్నము తగినది. ॥౧౧॥

శ్లో॥ తథాఽపి నిర్బధ్నతి! తేఽథవా స్పృహా
మిహానురున్ద్ధే మితయా న కిం గిరా।
హిమాంశువంశస్య కరీరమేవ మాం
నిశమ్య కిం నాఽసి ఫలేగ్రహిర్గ్రహః॥ ౧౨

ప॥వి॥ తథా। అపి। నిర్బధ్నతి। తే। అథవా। స్పృహామ్। ఇహ। అనురున్ద్ధే। మితయా। న। కిం। గిరా। హిమాంశువంశస్య। కరీరమ్। ఏవ। మాం। నిశమ్య। కిం। న। అపి। ఫలేగ్రహిర్గ్రహః.

టీక॥ తథాపి=నిష్ప్రయోజనమైనను, నిర్బధ్నతి = నిర్బన్ధము చేయుచున్నదానా! ఇహ=ఈవిషయనందు, తే=నీయొక్క, స్పృహాం=కోరికను, మితయాగిరా=పరిమితవచనముచే, నాఽనురున్ద్ధేకిం = అనుసరించనా యేమి? తప్పక అనుసరింతుననియర్థము. మాం = నన్ను, హిమాంశువంశస్య=చన్ద్రవంశముయొక్క, కరీరమేవ=మొలకగనే, నిశమ్య=విని, ఫలేగ్రహిర్గ్రహః; ఫలేగ్రహి=సఫలమైన, గ్రహః = అభినివేశముగలదానవుగా, నాఽసికిమ్=కానేరవాయేమి? తప్పకకాగలవు.

సమాసములు:

ఫలే గ్రహి గ్రహా : ఫలే గృహ్ణాతీతి = ఫలేగ్రహిః. ఫలేగ్రహిః గ్రహః యస్యాస్సా=ఫలేగ్రహిగ్రహా.

భావము :

నీ ప్రశ్నకు సమాధాన మొసంగుట నిష్ప్రయోజన మైనను, నీవు నిర్బంధించుచున్నందువలన పరిమితవచనముచే, నీకోరిక ననుసరింతును. నన్ను చంద్రవంశమునఁ బుట్టిన యజ్ఞకర మని తెలిసికొని నీ యభినివేశమును సఫలము గావించుకొనుము ॥౧౨॥

శ్లో॥ మహాజనాచార పరమ్పరేదృశీ
స్వనామ నామాఽఽదదతే న సాధవః ।
అతోఽభిధాతుం న తదుత్సహే పునః
జనః కిలాఽఽచారముచం విగాయతి॥ ౧౩

ప॥వి॥ మహాజనాచారపరమ్పరా । ఈదృశీ । స్వనామ । నామ । ఆదదతే । న । సాధవః । అతః । అభిధాతుం । న । తత్ । ఉత్సహే । పునః । జనః । కిల । ఆచారముచం । విగాయతి.

టీక॥ మహాజనాచారపరమ్పరా; మహాజన = సజ్జనులయొక్క, ఆచారపరమ్పరా = సమ్ప్రదాయపు పరమ్పర, ఈదృశీ = ఇటువంటిది. ఎటువంటి దనగా, సాధవః = సజ్జనులు, స్వనామ = తమ పేరును, నాదదతేనామ = పేర్కొనరుగదా. అతః = ఇందువలన, తత్పునః = ఆ పేరునుమాత్రము, అభిధాతుం = చెప్పుటకు, నోత్సహే = శక్తుఁడును కాను. తథాహి = అదియు క్తమే. జనః = జనము, ఆచారముచం = ఆచారమును వదలిన వానిని, విగాయతి = నిందించుచున్నది.

సమాసములు :

మహాజనాచారపరమ్పరా : మహాన్తశ్చ తే జనాశ్చ = మహాజనాః. ఆచారస్య పరమ్పరా = ఆచారపరమ్పరా, మహాజనానామాచార పరమ్పరా = మహాజనాచారపరమ్పరా.

స్వనామ: స్వస్యనామ=స్వనామ. తత్ =స్వనామ.

అచారముచం: ఆచారం ముంచతీతి = ఆచారముక్. తమ్=అచారముచమ్.

భావము :

సజ్జనుల సమ్ప్రదాయము ననుసరించి సాధువులు తమ పేరును జెప్పరాదు. అందువలన నాపేరును నీకుఁ జెప్పలేక యున్నాను. ఆచారమును వదలినవానిని ప్రజలు నిందింతురు. ॥౧౩॥

శ్లో॥ అదోఽయమాలప్య శిఖీవ శారదో
బభూవ తూష్ణీమహితాపకారకః।
అథాఽస్య రాగస్య దధా పదే పదే
వచాంసి హంసీవ విదర్భజాదదే॥ ౧౪

ప॥వి॥ అదః । అయమ్ । ఆలప్య । శిఖీ । ఇవ। శారదః। బభూవ। తూష్ణీమ్। అహితాపకారకః । అథ । అస్య । రాగస్య । దధా । పదే । పదే । వచాంసి । హంసీ । ఇవ । విదర్భజా । ఆదదే.

టీక॥ అహితాపకారకః; అహిత=శత్రువులకు, అపకారకః = అపకారముఁ జేసెడి, అయం=ఈ నలుఁడు, శారదః=శరదృతువునకు సంబంధించిన, శిఖీవ = నెమలివలె, అదః = ఈమాటను, ఆలప్య = చెప్పి, తూష్ణీం = ఊరక, బభూవ = ఉండెను. అథ =తర్వాత, అస్య = ఈ వాక్యమునకు సమ్బంధించిన, పదేపదే = సుప్తిఙన్తపద విషయమున, రాగస్య=వినవలయునను కోరికను, దధా=ధరించుచున్నదై (పక్షాన్తరమునందు) పదేపదే=రెండుపాదముల యందును, రాగస్య=ముక్కుయొక్క ఎఱ్ఱఁదనమును, దధా = ధరించుచున్న, విదర్భజా = దమయన్తి, హంసీవ = ఆడహంసవలె, వచాంసి = మాటలను, ఆదదే= చెప్పినది.

సమాసములు :

శారదః : శరది భవః = శారదః.

అహితాపకారకః : న హితాః = అహితాః. అహితానామపకారకః = అహితాపకారకః. విదర్భేషు జాయత ఇతి = విదర్భజా.

భావము :

శత్రుసంహారకుఁడైన నలుఁడు శరదృతువునందలి నెమలి వలె పరిమితముగా పలుకులు చెప్పి యూరకుండెను. పిదప నతని వాక్యమునందలి ప్రతిపదమునమృతముఁ జిలుకుచుండగా వానిపై రాగమువహించినదై, రెండు పాదములయందును, చంచుపుటములయొక్క ఎఱ్ఱఁదనమును వహించిన దమయన్తి హంసవలె పలకఁ దొడగినది. ॥౧౪॥

శ్లో॥ సుధాంశువంశాభరణం భవానితి
శ్రుతేఽపి నాఽపైతి విశేషసంశయః ।
కియత్సు మౌనం వితతా కియత్సు వా
ఙ్మహత్యహో! వఞ్చనచాతురీ తవ॥ ౧౫

ప॥వి॥ సుధాంశువంశాభరణం । భవాన్ । ఇతి । శ్రుతే । అపి । న । అపైతి । విశేషసంశయః । కియత్సు । మౌనం । వితతా । కియత్సు । వాక్ । మహతీ । అహో । వఞ్చనచాతురీ । తవ.

టీక॥ భవాన్ = నీవు, సుధాంశువంశాభరణం; సుధాంశువంశ = చన్ద్రవంశమునకు, ఆభరణం = భూషణమని, శ్రుతేఽపి = వినఁబడిన విషయమందును, విశేషసంశయః; విశేష = విశేషవిషయమందు, సంశయః = సన్దేహము, నాఽపైతి = తొలగుటలేదు. కియత్సు = ఎన్ని విషయములయందు, మౌనం = మౌనము, కియత్సు = ఎన్ని విషయములయందు, వాక్ = వచనము, వితతా = విస్తృతమైనది? (ఈవిషయములలో నియామక మేదియును లేదు). కిన్తు = కాని, తవ = నీయొక్క, వఞ్చనచాతురీ = వఞ్చనలోనినేర్పు, మహతీ = గొప్పది. అహో = ఆశ్చర్యము.

సమాసములు :

సుధాంశువంశాభరణం: సుధాంశోః వంశః = సుధాంశువంశః. సుధాంశువంశస్య ఆభరణం = సుధాంశువంశాభరణమ్.

విశేషసంశయః : విశేషే సంశయః = విశేషసంశయః.

వఞ్చనచాతురీ : వఞ్చనే చాతురీ = వఞ్చనచాతురీ.

భావము :

నీవు చన్ద్రవంశాభరణ మని చెప్పితివి. కాని ఆ విషయము విన్నను స. దేహము నివృత్తము గాలేదు. కాఁబట్టి చన్ద్రవంశమునం దెవ్వఁడవో యను విశేష విషయమున సంశయ మట్లే యున్నది. అది చెప్పఁగూడదనినచో, నెంత వరకుఁ జెప్పఁదగినదో, యెంతవరకుఁ జెప్పదగనిదో దానినేవివరింపఁ గోరితిని. ఎన్ని విషయములయందు మౌనమో, ఎన్ని విషయములందు మౌనము లేదో దానికి నియామక మేమి యున్నది. కాని నీ వంచనాచాతుర్యము ఎంతగొప్పది.

శ్లో॥ మయాపి దేయం ప్రతివాచికం న తే
స్వనామ మత్కర్ణసుధామకుర్వతే।
పరేణ పుంసా హి మమాపి సఙ్కథా
కులాబలాచారసహాసనాఽసహా॥ ౧౬

ప॥వి॥ మయా । అపి । దేయం । ప్రతివాచిరం । న। తే। స్వనామ । మత్కర్ణసుధామ్ । అకుర్వతే । పరేణ। పుంసా। హి । మమ । అపి।సఙ్కథా । కులాబలాచారసహాసనాఽసహా.

టీక॥ స్వనామ = తనపేరును, మత్కర్ణసుధాం; మత్ = నాయొక్క, కర్ణ = చెవులకు, సుధామ్ = అమృతమును, అకుర్వతే = చేయనటువంటి, తే = నీకు, మయాఽపి = నాచేతను, ప్రతివాచికం = ప్రతిసందేశము, నదేయం = ఈయఁదగినది గాదు. హి = ఏల యనగా, మమాఽపి = నాకును, పరేణ = ఇతరుఁడైన, పుంసా = పురుషునితో, సఙ్కథా = సల్లాపము, కులాబలాచార సహాసనాఽసహా; కులాబలా = కులస్త్రీల యొక్క, ఆచార = ఆచారముతోటి, సహాఽసన = సహవాసమును, అసహా = సహించునదిగాదు. అనగా కులస్త్రీల యాచారమునకు విరుద్ధము.

సమాసములు :

మత్కర్ణసుధామ్: మమ కర్ణౌ = మత్కర్ణౌ. మత్కర్ణయోః సుధా = మత్కర్ణసుధా తామ్ = మత్కర్ణసుధామ్.

కులాబలాచారసహాసనాఽసహా : కులే అబలాః = కులాబలాః. కులాబలానామాచారః = కులాబలాచారః. కులాబలాచారేణ సహాసనం = కులాబలాచార సహాసనం. కులాబలాచార సహాసనం న సహత ఇతి = కులాబలాచార సహాసనాఽసహా.

భావము :

నీ పేరుతో నా చెవులకు విందొనర్పకయున్న నీకు ప్రతిసందేశ మీయఁ దగినది గాదు. ఏల యనగా పరపురుషుని తోటి సల్లాపము కులస్త్రీల యాచారమునకు విరుద్ధము పేరు చెప్పుట సదాచారవిరుద్ధ మైనట్లే పరపురుషసల్లాపము గూడ కులస్త్రీ ధర్మ విరుద్ధముగదా. ॥౧౬॥

శ్లో॥ హృదాభినన్ద్య ప్రతిబన్ద్యనుత్తరః
ప్రియాగిరః సస్మితమాహ స స్మ తామ్ ।
వదామి వామాక్షి! పరేషు మాక్షిప
త్వమీదృశం మాక్షికమాక్షిపద్వచః ౧౭

ప॥వి॥ హృదా । అభినన్ద్య । ప్రతిబన్ద్యనుత్తరః । ప్రియాగిరః । సస్మితమ్ । ఆహ । సః । స్మ । తామ్ । వదామి । వామాక్షి । పరేషు । మా । క్షిప । త్వమ్ । ఈదృశం । మాక్షికమ్ । ఆక్షిపత్ । వచః.

టీక॥ సః = ఆనలుఁడు, ప్రియాగిరః; ప్రియా = ప్రియురాలైన దమయన్తి యొక్క, గిరః = మాటలను, హృదా = హృదయముచే, అభినన్ద్య = అభినందించి, ప్రతిబన్ద్యనుత్తరః; ప్రతిబన్దీ = పూర్వశ్లోకమందలి పోటీ వచనముచే, అనుత్తరః = బదులులేనివాఁడై, తామ్ = ఆప్రియురాలిని, సస్మితం = చిఱునగవుతో, ఆహస్మ = చెప్పుచుండెను. హేవామాక్షి = ఓ యందమైనకన్నులు గలదానా! వదామి = చెప్పుచున్నాను.

మాక్షికం = తేనెను, అక్షిపత్ = తిరస్కరించునట్టి, ఈదృశం = ఇట్టిలోకోత్తరమైన, వచః = మాటను, పరేషు = పరపురుషులయందు, మాక్షిప = ఉంచవలదు.

సమాసములు :

ప్రతిబన్ద్యనుత్తరః : అవిద్య మానముత్తరం యస్య సః = అనుత్తరః. ప్రతిబన్ద్యా అనుత్తరః = ప్రతిబన్ద్యనుత్తరః.

ప్రియాగిరః : ప్రియాయాః గిరః = ప్రియాగిరః. తాః = ప్రియా గిరః.

సస్మితమ్ : స్మితేన సహితం యథా తథా = సస్మితమ్.

వామాక్షి : వామే అక్షిణీ యస్యాః సా = వామాక్షీ. తస్యాః సంబుద్ధిః = హే వామాక్షి

మాక్షికం : మక్షికాభిః కృతమ్ = మాక్షికమ్.

భావము :

ఆ నలుఁడు ప్రియురాలి మాటలను మనస్సునందామోదించెను. నలుఁడు, పేరు చెప్పుట యాచారవిరుద్ధ మని చెప్పగా నామె దానికి పోటీగా పరపురుషసల్లాపము గూడ కులస్త్రీధర్మమునకు విరుద్ధ మని ప్రతిబందితో బదులొసంగగా, నలుఁడుదాని కేమియునుత్తరము చెప్పలేకపోయెను. కానియామెతో, చిఱునవ్వు లొలుకునట్లు చెప్పెను. ఓసున్దరాక్షి! తేనెనుఁ గూడ నిరాకరించెడి నీమాటల నెప్పుడునుఁ బరపురుషుల యందుఁ బ్రయోగింపకుము పరపురుష సమ్భాషణ వాస్తవముగా నీవుచెప్పినట్లు కులస్త్రీదర్మవిరుద్ధము. ఇట్లు చెప్పుట వలనఁ దాను పరపురుషుఁడు కాడని సూచితము ॥౧౭॥

శ్లో॥ కరోషి నైనం ఫలినం మమ శ్రమం
దిశోఽనుగృహ్ణాసి న కఞ్చన ప్రభుమ్ ।
త్వమిత్థమర్హాసి సురానుపాసితుం
రసామృతస్నానపవిత్రయా గిరా॥ ౧౮

ప॥వి॥ కరోషి । న । ఏనం । ఫలినం । మమ । శ్రమం । దిశః । అను గృహ్ణాసి । న । కం । చన । ప్రభుమ్ । త్వమ్ । ఇత్థం । అర్హా । అసి । సురాన్ । ఉపాసితుం । రసామృతస్నానపవిత్రయా । గిరా.

టీక॥ హేభైమి! = ఓ దమయన్తి! మమ = నాకు, ఇమం = ఈ, శ్రమం = దేవతా కార్యమువలని ప్రయాసను, ఫలినం = సఫలము, నకరోషి = చేయవా? కఞ్చన = ఒకరినైన, దిశః = దిక్కునకు, ప్రభుం = పాలకుఁడైన వానిని, నానుగృహ్ణాసి = అనుగ్రహింపవా? త్వమ్ = నీవు, ఇత్థం = ఇట్లు, రసామృతస్నానపవిత్రయా; రస = మాధుర్యమనెడి, అమృత = అమృతమందలి, స్నాన = స్నానముచే, పవిత్రయా = పవిత్రమైన, గిరా = వాక్కుచే, సురాన్ = దేవవలను, ఉపాసితుం = ఉపాసించుటకు, అర్హా = తగినదానవుగా, అసి = అగుచున్నావు.

సమానములు :

ఫలినం : ఫలమస్యాస్తీతి = ఫలీ. తమ్ = ఫలినం.

రసామృతస్నానపవిత్రయా : రస ఏవ అమృతం = రసామృతం. రసామృతేన స్నానం = రసామృతస్నానం. రసామృతస్నానేన పవిత్రా = రసామృతస్నాన పవిత్రా. తయా = రసామృతస్నాన పవిత్రయా.

భావము :

దేవతల కొఱకు నేను గావించు ప్రయత్నమును సఫలము జేయవా? ఒక్క దిక్పాలకునైన ననుగ్రహింపవా? మాధుర్యసుధలో జలకమాడిన శుద్ధమగు నీ వాక్కుచే, నీవు దేవతల నారాధించుట కర్హురాలవు. ॥౧౮॥

శ్లో॥ సురేషు సన్దేశయ సీదృశీం బహుం
రసస్రవేణ స్తిమితాం న భారతీం।
మదర్పితా దర్పకతాపి తేషు యా
ప్రయాతు దావార్దితదావవృష్టితామ్॥ ౧౯

ప॥వి॥ సురేషు । సన్దేశయసి । ఈదృశీం । బహుం । రసస్రవేణ । స్తిమితాం ।

న । భారతీం । మదర్పితా । దర్పకతాపితేషు । యా । ప్రయాతు । దావార్దితదావవృష్టితామ్.

టీక॥ ఈదృశీం = ఇట్లు, లోకోత్తరమైన, బహుం = అధికమైన, రసస్రవేణ = రసప్రవాహముచేత, స్తిమితాం = నిశ్చలమైన, భారతీం = వాక్కును, సురేషు = దేవతలయందు, ననన్దేశయసి = సన్దేశముఁగావింపవా? యా = ఏభారతి, దర్పకతాపితేషు; దర్పక = మన్మథునిచే, తాపితేషు = సంతాప పఱుపఁబడినవారియందు, మదర్పితా = నాచేత నర్పింపఁబడినదై, దావార్దిత దావవృష్టితాం;దావ = దావాగ్నిచే, అర్దిత = కాల్చబడిన, యరణ్యమందు, దావవృష్టితామ్ = వనవర్షముగానుండుటను, ప్రయాతి = పొందుచున్నది.

వి॥ భారతి దావవృష్టిత్వమును పొందునట్లు చెప్పుటవలన నిదర్శనాలఙ్కారము.

సమాసములు :

రసస్రవేణ : రసస్య స్రవః = రసస్రవః. తేన = రసస్రవేణ.

మదర్పితా : మయా అర్పితా = మదర్పితా.

దర్పకతాపితేషు: దర్పకేణ తాపితాః = దర్పకతాపితాః. తేషు = దర్పకతాపితేషు.

దావార్దితదావవృష్టితాం : దావేన అర్దితాః = దావార్దితాః. దవేభవా = దావా. దావా చ సా వృష్టిశ్చ = దావవృష్టిః. దావవృష్టేర్భావః = దావవృష్టితా. దావార్దితానాం దావవృష్టితా = దావార్దితదావవృష్టితా.

భావము :

లోకోత్తరమై, మెండుగా రసప్రవాహముచే నిశ్చల మైన నీవాక్కులతో దేవతలకు సన్దేశమంపవా? నీ వాక్కులు, మన్మథునిచే సంతాపపఱుపఁబడిన యా దిక్పాలురకు నాచే నందఁచేయఁబడును. అది వారికి దావాగ్నిచే పీడింపఁబడినవానికి వనవృష్టివలె నుండునుగాత. అనగా నీ సందేశము వారి తాపమును హరించునుగాత. ॥౧౯॥

శ్లో॥ యథాయథేహ త్వదపేక్షయాఽనయా
నిమేషమప్యేష జనో విలమ్బతే।
రుషా శరవ్యీకరణే దివౌకసాం
తథా తథాఽద్య త్వరతే రతేః పతిః ॥ ౨౦

ప॥వి॥ యథా । యథా । ఇహ । త్వదపేక్షయా । అనయా । నిమేషమ్ । అపి । ఏషః । జనః । విలమ్బతే । రుషా । శరవ్యీకరణే। దివౌకసాం। తథా । తథా । అద్య । త్వరతే । రతేః । పతిః.

టీక॥ (హేభైమి = ఓదమయన్తి) ఏషః = ఈ, జనః = జనము, యథా యథా = ఏయే ప్రకారము, ఇహ = నీసమీపమున, అనయా = ఈ, త్వదరేక్షయా = నీయనురోధముచే, నిమేషమపి = రెప్పపాటుకాలము గూడ, విలమ్బతే = ఆలస్యముఁజేయునో, రతేః = రతికి, పతిః = భర్తయగు మన్మథుఁడు, దివౌకసాం = దేపతలను, శరవ్యీకరణే = తన బాణములకుగుఱిఁ జేసికొనుటయందు, తథాతథా = ఆయాప్రకారముగా, అద్య = ఇప్పుడు, త్వరతే = తొందరపడుచున్నాడు, (కాన తొందరగా ప్రతిసన్దేశము నొసంగుము.)

సమాసములు :

త్వదపేక్షయా : తవ అపేక్షా = త్వదపేక్షా. తయా = త్వదపేక్షయా.

శరవ్యీకరణే : శరస్య లక్ష్యం = శరవ్యం, అశరవ్యస్య శరవ్యస్య సమ్పద్యమానస్య కరణం = శరవ్యీకరణం. తస్మిన్ = శరవ్యీకరణే.

దివౌకసాం : ద్యౌః ఓకః యేషాం తే = దివౌకసః. తేషాం = దివౌకసాం.

భావము :

నేను నీయొద్ద నీ యనుసరణచే నెంతెంత జాగు చేయుదునో, మన్మథుఁడు ఇన్ద్రాది దేవతలను తన బాణములకు గుఱిచేయు సన్నాహమున కంతంత త్వరపడుచున్నాడు. కాన వెంటనే నీ ప్రతిసన్దేశమొసంగుము ॥౨౦॥

శ్లో॥ ఇయచ్చిరస్యావదధన్తి మత్పథే
కిమిన్ద్రినేత్రాణ్యశనిర్న నిర్మమౌ।
ధిగస్తు మాం సత్వరకార్యమన్థరం
స్థితః పరప్రేష్యగుణోఽపి యత్ర న॥ ౨౧

ప॥వి॥ ఇయచ్చిరస్య । అవదధన్తి । మత్పథే । కిమ్ । ఇన్ద్రినేత్రాణి । అశనిః । న । నిర్మమౌ । ధిక్ । అస్తు । మాం । సత్వరకార్యమన్థరం । స్థితః । పరప్రేష్యగుణః । అపి । యత్ర । న.

టీక॥ మత్పథే = నాత్రోవయందు, ఇయచ్చిరం = ఇంతపెద్దకాలమునకును, అవదధన్తి = మెలకువఁగల్గిన, (ఎదురుచూచుచున్న) ఇన్ద్రినేత్రాణి = ఇంద్రుని నేత్రములను, అశనిః = వజ్రము, ననిర్మమౌకిం = నిర్మించలేదాయేమిః (నిశ్చయముగా వజ్రనిర్మితములే, కానిచో నింతటి యాలస్యము నవి యెట్లు సహించును). సత్వర కార్యమన్థరం; సత్వర = త్వరతోఁగూడిన, కార్యే = కార్యమునందు, మన్థరం = జాగుచేసెడి, మాం = నన్నుగూర్చి, ధిక్ = అధిక్షేపము, అస్తు = అగునుగాత, యత్ర = ఏనాయెడల, పరప్రేష్యగుణః; పర = ఇతరులకు, ప్రేష్య = సేవకునియొక్క, గుణోఽపి = గుణముగూడ, నస్థితః = ఉండలేదు.

సమాసములు :

ఇయచ్చిరమ్ : ఇయత్ చిరమ్ = ఇయచ్చిరమ్.

మత్పథే : మమ పన్థాః = మత్పథః. తస్మిన్ = మత్పథే.

ఇన్ద్రినేత్రాణి : ఇన్ద్రిస్య నేత్రాణి = ఇన్ద్రినేత్రాణి. తాని = ఇన్ద్రినేత్రాణి.

సత్వరకార్యమన్థరం : త్వరయా సహితం = సత్వరం. సత్వరం చ తత్ కార్యం చ = సత్వరకార్యం. సత్వరకార్యే మన్థరః = సత్వరకార్యమన్థరః. తం = సత్వరకార్యమన్థరం.

పరప్రేష్యగుణః : పరేషాం ప్రేష్యః = పరప్రేష్యః. పరప్రేష్యస్య గుణః = పరప్రేష్యగుణః.

భావము :

నేను తిరిది వచ్చెడి మార్గము నింతకాలము మిక్కిలి మెలకువతో నెదురుచూచెడి యిన్ద్రుని నేత్రములను వజ్రము నిర్మించినదా! వానిని నిజముగా వజ్రమే నిర్మించినది. లేనిచో నీపాటి కవి యుండెడివి కావు. త్వరతో గూడిన పనియందు జాగుచేసిడి నేను నిన్దార్హుడను. నాలో సేవకున కుండవలసిన గుణము గూడ లేదు. నీవు ప్రతిసందేశము నిచ్చుటలోఁ జేసెడి జాగే నా యీ స్థితికి కారణము. ఒకరికి భృత్యుడుగా నుండుట ఎంతకష్టము, అయ్యో! ॥౨౧॥

శ్లో॥ ఇదం నిగద్య క్షితిభర్తరి స్థితే
తయాఽభ్యధాయి స్వగతం విదగ్ధయా।
అధిస్త్రి తం దూతయతాం భువః స్మరం
మనో దధత్యా నయనైపుణవ్యయే॥ ౨౨

ప॥వి॥ ఇదం । నిగద్య । క్షితిభర్తరి । స్థితే । తయా । అభ్యధాయి । స్వగతం । విదగ్ధయా । అధిస్త్రి । తం । దూతయతాం । భువః । స్మరం । మనః । దధత్యా । నయనైపుణవ్యయే.

టీక॥ క్షితిభర్తరి = నలమహారాజు, ఇదం = దీనిని, నిగద్య = చెప్పి, స్థితే = ఊరకయుండగా, అధిస్త్రి = స్త్రీలయందు, భువః = భూమికి, స్మరం = మన్మథుఁడైన, తం = ఆపురుషుని, దూతయతాం = దూతగాఁజేసిన వారియొక్క, నయనైపుణవ్యయే; నయ = నీతియందలి, నైపుణ = చాతుర్యముయొక్క, వ్యయే = లేమియందు, మనః = మనస్సును, దధత్యా = ఉంచుచున్న, (కావుననే) విదగ్ధయా = సమర్థురాలైన దమయన్తిచే, స్వగతమ్ = ఇతరులకుఁదెలియకతనయందున్నదిగ, అభ్యధాయి = చెప్పఁబడినది.

సమాసములు :

క్షితిభర్తరి : క్షితేః భర్తా = క్షితిభర్తా. తస్మిన్ = క్షితిభర్తరి.

అధిస్త్రి : స్త్రీషు = అధిస్త్రి.

దూతయతాం : దూతం కుర్వత ఇతి = దూతయన్తః. తేషాం = దూతయతాం.

నయనైపుణవ్యాయే: నిపుణస్య భావః = నైపుణం. నయే నైపుణం = నయనైపుణం. నయనైపుణస్య వ్యయః = నయనైపుణవ్యయః. తస్మిన్ = నయనైపుణవ్యయే.

భావము :

స్త్రీలవిషయమున భూలోకమన్మథుడువంటి యందగాఁడైన పురుషుని దూతగాఁజేసినవారి యొక్క నీతి చాతుర్యరాహిత్యమును. అనగా నుపాయ ప్రయోగములయందు నేర్పు మాలినతనమునుఁ గూర్చి యాలోచించుచున్న నేర్పరి యగు దమయన్తి తనలో చెప్పఁబోవు విధముగా ననుకొనినది. ॥౨౨॥

శ్లో॥ జలాధిపస్త్వామదిశన్మయి ధ్రువం
పరేతరాజః ప్రజిఘాయ స స్ఫుటం ।
మరుత్వతైవ ప్రహితోఽసి నిశ్చితం
నియోజితశ్చోర్ధ్వముఖేన తేజసా ॥ ౨౩

ప॥వి॥ జలాధిపః । త్వామ్ । అదిశత్ । మయి । ధ్రువం । పరేతరాజః । ప్రజిఘాయ । సః । స్ఫుటం । మరుత్వతా । ఏవ । ప్రహితః । అసి । నిశ్చితం । నియోజితః । చ । ఊర్ధ్వముఖేన । తేజసా.

టీక॥ జలాధిపః = వరుణుఁడు (అడలకు భేదములేదు కావున - జడాధిపః = జడులకు నాయకుఁడును) మయి = నావిషయమందు, త్వాం = నిన్ను, అదిశత్ = పంపెను. ధ్రువం = నిశ్చయము. సః = ఆ ప్రసిద్ధుడైన, పరేతరాజః = ప్రేతలకు రాజైనయముఁడు, త్వాం = నిన్ను, ప్రజిఘాయ = పంపెను. స్ఫుటం = నిశ్చయము. మరుత్వతైవ = ఇన్ద్రుని చేతనే, ప్రహితః = పంపఁబడినవాడవుగా, అసి = అగుచున్నావు. నిశ్చితం = నిజము. ఊర్ధ్వముఖేన = పైకిజ్వాలలుగల, (స్థూలదృష్టిగల) తేజసా = అగ్నిచే, నియోజితః = పంపఁబడితివి. (వారు పంపినారు నీవు

పంపఁబడితివి. ఇది సత్యమే. కాని యీప్రయత్నము వ్యర్థము. అని స్వగతముగా ననుకొనినది.)

సమాసములు :

జలాధిపః : జలానామధిపః = జలాధిపః.

పరేతరాజః : పరమితాః = పరేతాః. పరేతానాం రాజా = పరేతరాజః.

మరుత్వతా : మరుతః అస్య స న్తీతి = మరుత్వాన్. తేన = మరుత్వతా.

ఊర్ధ్వముఖేన : ఊర్ధ్వం ముఖం యస్య సః = ఊర్ధ్వముఖః. తేన = ఊర్ధ్వముఖేన.

భావము :

వరుణుఁడు నాకై నిన్ను పంపెననుట సత్యమే. కాని యతడు జలాధిపతి కాదు. కాని జడాధిపతి. కాన జడుఁడు అని సూచితము. ప్రేతలకు రాజైన యముడు నిన్నుఁ బంపె ననుటయు సత్యమే. కాని యతఁడు ప్రేతలకు అనగా పిశాచములకు రాజుగదా? కాన సతడును పిశాచస్వరూపు డని సూచితము. ఇన్ద్రుడు నిన్నుఁ బంపెననుటయు సత్యమే. కాని యాయింద్రుఁడు దేవతలనుఁ గల్గియుండుటవలన మరుత్వన్తుఁడు గాడు. మఱే మనగా మరుత్తుతో, అనగా గాలి జబ్బుతోఁ గూడినందువలన మరుత్వన్తుడని సూచితము. ఊర్ధ్వముఖుఁడైన యగ్ని నిన్నుఁ బంపెననిన విషయము సత్యమే. కాని యతనికి మోము పైకి నుండును. కాన వాఁడు నీ యందమునుఁ జూచి యుండడు. స్థూలదృష్టి గల మందుఁడు. కాన నిన్ను పంపిన వారికందఱికిని యేదియో యొక పంక యున్న దనియు నీ ప్రయత్నము వ్యర్థమనియు స్వగతముగా నామె చెప్పుకొనినది. ౨౩

శ్లో॥ అథ ప్రకాశం నిభృతస్మితా సతీ
సతీకులస్యాభరణం కిమప్యసౌ ।
పున స్తదాభాషణవిభ్రమోన్ముఖం
ముఖం విదర్భాధిపసమ్భవా దధే॥ ౨౪

ప॥వి॥ అథ । ప్రకాశం । నిభృతస్మితా । సతీ । సతీకులస్య ॥ ఆభరణం

కిమ్ । అపి । అసౌ । పునః । తదాభాషణవిభ్రమోన్ముఖం । ముఖం ।
విదర్భాధిపసమ్భవా । దధే.

టీక॥ అథ = స్వగతముగాఁ జెప్పుకొనినపిదప, సతీకులస్య = పతివ్రతా సంఘమునకు, కిమపి = అనిర్వాచ్యమైన, ఆభరణం = భూషణమైన, అసౌ = ఈ, విదర్భాధిపసమ్భవా; విదర్భాధిప = విదర్భరాజువలన, సమ్భవా = సమ్భవముగల్గిన దమయన్తి, నిభృతస్మితా = గమ్భీరమైన నవ్వుఁగల్గినదై, ప్రకాశంయథాతథా = బహిరఙ్గముగా, తదాభాషణ విభ్రమోన్ముఖం; తదాభాషణ = వానితో సల్లాపమనెడి, విభ్రమ = వినోదమందు, ఉన్ముఖం = ఔత్సుక్యము గల్గిన, ముఖం = ముఖమును, ఆదధే = ఉంచెను. అనగా సంభాషించెను.

సమాసములు :

నిభృతస్మితా : నిభృతం స్మితం యస్యాస్సా = నిభృతస్మితా.

సతీకులస్య : సతీనాం కులం = సతీకులం. తస్య = సతీకులస్య.

తదాభాషణవిభ్రమోన్ముఖం : తేన ఆభాషణం = తదాభాషణం. తదాభాషణమేవ విభ్రమః = తదాభాషణవిభ్రమః. తదాభాషణవిభ్రమే ఉన్ముఖం = తదాభాషణ విభ్రమోన్ముఖం. తత్ = తదాభాషణవిభ్రమోన్ముఖం.

విదర్భాధిపసమ్భవా : విదర్భాణామధిపః = విదర్భాధిపః. విదర్భాధిపాత్ సమ్భవః యస్యాస్సా = విదర్భాధిపసమ్భవా.

భావము :

తనలో నా విధముగా ననుకొనిన పిదప, పతివ్రతలసంఘమునకు నపూర్వమగు నాభరణ మైన యీ దమయన్తి గమ్భీరస్మితము గలదై, బహిరఙ్గముగా నతనితో మాట్లాడడ మను, వినోదమునకు నుద్యుక్తురాలాయెను ॥౨౪॥

శ్లో॥ వృథాపరీహాస ఇతి ప్రగల్భతా
న నేతి చ త్వాదృశి వాగ్విగర్హణా ।

భవత్యవజ్ఞా చ భవత్యనుత్తరా
దతః ప్రదిత్సుః ప్రతివాచమస్మి తే॥ ౨౫

ప॥వి॥ వృథాపరీహాసః । ఇతి । ప్రగల్భతా । న । న । ఇతి । చ । త్వాదృశి । వాక్ । విగర్హణా । భవతి । అవజ్ఞా । చ । భవతి । అనుత్తరాత్ । అతః । ప్రదిత్సుః । ప్రదివాచమ్ । అస్మి । తే.

టీక॥ భవతి = పూజ్యుఁడవైన, త్వాదృశి = నీవంటి వానివిషయమున, వృథాపరీహాసః = వ్యర్థమైన పరీహాసము, ఇతి = అనుట, ప్రగల్భతా = ప్రాగల్భ్యమగును. కాననిది దోషము. ననేతిచ = వద్దు వద్దు అనెడి నిషేధవాక్యము, విగర్హణా = నింద. అనుత్తరాత్ = ఉత్తరమీయనందు వలన, అవజ్ఞా = తిరస్కరణము, భవతి = అగుచున్నది. అతః = ఇందువలన, తే = నీకు, ప్రతివాచం = ప్రత్యుత్తరమును, ప్రదిత్సుః = ఈయగోరినదాననుగా, అస్మి = అగుచున్నాను.

భావము :

నీవంటి పూజ్యునియందు వ్యర్థమైన పరిహాస మని చెప్పుట గడుసుదన మగును. అదిదోషము. వలదువలదని చెప్పుటయు నింద యగును. ఉత్తర మీయకపోవుట తిరస్కార మగును. అందువలన నీకుఁ బ్రత్యుత్తర మీయఁ గోరుచున్నాను. వాస్తవములో ప్రత్యుత్తరమున కర్తృత లేక యున్నను, దాక్షిణ్యమువలనఁ బ్రత్యుత్తర మిచ్చుచున్నాను. ॥౨౫॥

శ్లో॥ కథం ను తేషాం కృపయాఽపి వాగసా
వసావి మానుష్యకలాఞ్ఛనే జనే ।
స్వభావభక్తిప్రవణం ప్రతీశ్వరాః
కయా న వాచా ముదముద్గిరన్తి వా॥ ౨౬

ప॥వి॥ కథం । ను । తేషాం । కృపయా । అపి । వాక్ । అసౌ । అసావి । మానుష్యకలాఞ్ఛనే । జనే । స్వభావభక్తిప్రవణం । ప్రతి । ఈశ్వరాః । కయా । న । వాచా । ముదం । ఉద్గిరన్తి । వా.

టీక॥ తేషాం = ఆయింద్రాదులయొక్క, కృపయాఽపి = దయచేతను, మానుష్యకలాఞ్ఛనే; మానుష్యక = మానవత్వమను, లాఞ్ఛనే = కళఙ్కముగల్గిన, జనే = జనవిషయమునందు, అసౌవాక్ = మమ్ములను వరించుమనెడి వాక్కు, కథంను = ఎట్లు, అసావి = ఉత్పత్తిఁజేయఁబడినది. (ఇది అనుచితమని యర్థము). అథవా = లేకపోతే, ఈశ్వరాః = స్వాములు, స్వభావభక్తిప్రవణంప్రతి = స్వభావముతోడనే, అభక్తిగలవానినిఁగూర్చి, కయా = ఏ, వాచా = వాక్కుతో, ముదం = సంతోషమును, నోద్గిరన్తి = వెల్లిడిఁజేయరు?

భావము :

నీచుఁడైన భక్తుని గూడ వాత్సల్యముతో ప్రభువులు గొప్పగాఁ జెప్పెదరు. ॥౨౬॥

శ్లో॥ అహో మహేన్ద్రస్య కథం మయౌచితీ
సురాఙ్గనాసఙ్గమశోభితాఽభృతః ।
హ్రదస్య హంసావలి మాంసలశ్రియః
బలాకయేవ ప్రబలా విడమ్బనా॥ ౨౭

ప॥వి॥ అహో । మహేన్ద్రస్య । కథం । మయా । ఔచితీ । సురాఙ్గనాసఙ్గమశోభితాభృతః । హ్రదస్య । హంసావలిమాంసలశ్రియః । బలాకయా । ఇవ । ప్రబలా । విడమ్బనా

టీక॥ సురాఙ్గనాసఙ్గమశోభితాభృతః; సురాఙ్గనా = దేవతాస్త్రీలయొక్క, సఙ్గమ = సఙ్గమముచేఁగల్గిన, శోభితా = శోభను, భృతః = దాల్చిన, మహేన్ద్రస్య = ఇన్ద్రునికి, హంసావలిమాంసలశ్రియః; హంసావలి = హంసల పఙ్క్తిచే, మాంసల = దట్టమైన, శ్రియః = శోభఁగల్గిన, హ్రదస్య = కొలఁకుకు, బలాకయాఇవ = కొంగచేతనెట్లోయట్లు, మయా = నాచేత, ప్రబలా = అధికమైన, విడమ్బనా = పరిహాసము, కథం = ఎట్లు, ఔచితీ = తగియుండుట (అగును)? అహో = ఆశ్చర్యము.

సమాసములు :

మహేన్ద్రస్య: మహతామిన్ద్రః = మహేన్ద్రః.

ఔచితీ: ఉచితస్య భావః = ఔచితీ.

సురాఙ్గనాసఙ్గమశోభితాభృతః : సుర్యశ్చ తాః అఙ్గనాశ్చ = సురాఙ్గనాః. సురాఙ్గనానాం సఙ్గమః = సురాఙ్గనాసఙ్గమః. సురాఙ్గనాసఙ్గమేన శోభత ఇతి = సురాఙ్గనాసఙ్గమశోభి. సురాఙ్గనాసఙ్గమశోభినః భావః = సురాఙ్గనాసఙ్గమశోభితా. సురాఙ్గనాసఙ్గమశోభితాం బిభర్తీతి = సురాఙ్గనాసఙ్గమశోభితాభృత్. తస్య = సురాఙ్గనాసఙ్గమశోభితాభృతః.

హంసావలిమాంసలశ్రియః : హంసానామావలిః = హంసావలిః. హంసావల్యా మాంసలా = హంసావలిమాంసలా. హంసావలిమాంసలా శ్రీః యస్య సః = హంసావలి మాంసలశ్రీః. తస్య = హంసావలిమాంసలశ్రియః.

భావము :

దేవతాస్త్రీల సఙ్గమముచే శోభించెడి యింద్రునకు మానవస్త్రీయగు నాతోటి సఙ్గమము, హంసల పఙ్క్తులతో నిండారిన శోభఁ గల కొలనుకుఁ, గొంగతోటి సంబంధ మెట్లు తగదో యట్లే తగనిది. అట్లు నాతోటి సంబంధము పరిహాసాస్పదమగును. ॥౨౭॥

శ్లో॥ పురః సురీణాం భణ కేవ మానవీ
న యత్ర తా స్తత్ర తు సాఽపి శోభికా।
అకాఞ్చనేఽకిఞ్చననాయికాఙ్గకే
కిమారకూటాభరణేన న శ్రియః॥ ౨౮

ప॥వి॥ పురః । సురీణాం । భణ । కా । ఇవ । మానవీ । న । యత్ర । తాః । తత్ర । తు । సా । అపి । శోభికా । అకాఞ్చనే । అకిఞ్చననాయికాఙ్గకే । కిం । ఆరకూటాభరణేన । న । శ్రియః.

టీక॥ సురీణాం = దేవతాస్త్రీలయొక్క, పురః = ముందఱ, మానవీ = మనుష్యస్త్రీ, కాఇవ = ఎవ్వతెః ఎవ్వతెయుఁగాదు (లెక్కలేని). భణ = చెప్పుము,

కిన్తు=కాని, యత్ర=ఏలోకమందు, తాః=ఆదేవతాస్త్రీలు, నసన్తి= ఉండరో, తత్ర=అచ్చట, సాఽపి = ఆమానవస్త్రీయు, శోభితా = శోభించునదై, యుండును. అకాఞ్చనే = బంగారు సొమ్ము లేనటువంటి, అకిఞ్చననాయికాఽఙ్గకే; అకిఞ్చన = బీదవానియొక్క, నాయికా = భార్యయొక్క, అఙ్గకే=శరీరమందు, ఆరకూటాభరణేన; ఆరకూట= పిత్తలితో నిర్మింపఁబడిన, ఆభరణేన = ఆభరణముచే, శ్రియః = శోభలు, న=లేవా? తప్పకయున్నవి.

వి॥ సురస్త్రీ సంగమము గల యిన్ద్రునకు మానవస్త్రీపైఁ గామమునకును బంగారుసొమ్ములు గలవారికి పిత్తల సొమ్ములపై గోరికకును, బిమ్బ ప్రతిబిమ్బ భావముఁ జెప్పుటవలన దృష్టాన్తాలఙ్కారము.

సమాసములు :

మానవీ: మానవస్య స్త్రీ=మానవీ.

శోభికా : శోభత ఇతి=శోభికా.

అకాఞ్చనే : అవిద్యమానం కాఞ్చనం యస్య తత్ = అకాఞ్చనం. తస్మిన్=అకాఞ్చనే.

అకిఞ్చననాయికాఙ్గకే : నాస్తి కిఞ్చన యస్యేతి=అకిఞ్చనః. అకిఞ్చనస్య నాయికా=అకిఞ్చననాయికా. అకిఞ్చననాయికాయాః అఙ్గకం=అకిఞ్చననాయికాఙ్గకమ్. తస్మిన్=అకిఞ్చననాయికాఙ్గకే.

ఆరకూటాభరణేన: ఆరకూటస్యవికారః = ఆరకూటం. ఆరకూటం చ తత్ ఆభరణంచ=ఆరకూటాభరణం. తేన=ఆరకూటాభరణేన.

భావము :

దేవతాస్త్రీల ముందఱ మానవస్త్రీ యెంత మాత్రము. దానికి ఏమి లెక్క చెప్పుము. ఏ లోకమునందు దేవతాస్త్రీ లుండరో అచ్చట మానవస్త్రీలు శోభింతురు. సువర్ణాభరణమ్ము లేని, పేదవాని భార్యయొక్క శరీరమందు పిత్తళి సొమ్ములు శోభనొసంగవా? తప్పకయొసంగును. ॥౨౮॥

శ్లో॥ యథా తథానామ గిరః కిరన్తు తే
శ్రుతీ పునర్మే బధిరే తదక్షరే।

పృషత్కిశోరీ కురుతామసజ్గతాం
కథం మనోవృత్తిమపి ద్విపాధిపే॥ ౨౯

ప॥వి॥ యథా । తథా । నామ । గిరః । కిరన్తు । తే । శ్రుతీ । పునః । మే । బధిరే । తదక్షరే । పృషత్కిశోరీ । కురుతామ్ । అసజ్గతాం । కథం । మనోవృత్తిమ్ । అపి । ద్విపాధిపే.

టీక॥ యథాతథా=ఏదియోయొకవిధముగా, తే = నీయొక్క, గిరః = వాక్కులు, కిరన్తునామ=వర్షించునుగాత. కిన్తు = కాని, మే = నాయొక్క, శ్రుతీపునః=కర్ణములో, తదక్షరే; తత్ = ఆవాక్కుల యొక్క, అక్షరే=అక్షరమందును, బధిరే=చెవిటిని అనగా నది నాకు వినఁబడనట్లేగణింప వలయును, తథాహి=అదియుక్తమే. పృషత్కిశోరీ=జింకపడుచు, ద్విపాఽధిపేఽపి= శ్రేష్ఠమైన యేనుగునందును, అసజ్గతాం=యుక్తముకాని, మనోవృత్తిం=అభిలాషను, కథం = ఎట్లు, కురుతాం=చేయును.

వి॥ జింకపడుచు గజశ్రేష్ఠముపై నభిలాష పెట్టదను వాక్యార్థమునకును మానవస్త్రీ దేవేన్ద్రునియందభిలాష పెట్టదను వాక్యార్థమునకును బింబ ప్రతిబింబభావముచే నౌపమ్యము చెప్పుటవలన దృష్టాన్తాలఙ్కారము.

సమాసములు :

తదక్షరే : తాసామక్షరం=తదక్షరం. తస్మిన్=తదక్షరే.

పృషత్కిశోరీ : పృషతః కిశోరీ=పృషత్కిశోరీ.

అసజ్గతాం : న సజ్గతా=అసజ్గతా. తాం=అసజ్గతాం.

మనోవృత్తిం: మనసః వృత్తిః=మనోవృత్తిః, తాం=నోమవృత్తిం.

ద్విపాధిపే : ద్వాభ్యాం పిబంతీతి=ద్విపాః. ద్విపానామధిపః=ద్విపాధిపః. తస్మిన్=ద్విపాధిపే.

భావము :

ఆ దేవతలు నన్ను వరించుటకై ఎన్ని విధములుగానైనను మాటలను వర్షింపనిమ్ము. కాని నా చెవులా మాటల నన్నింటిని విననేరవు. పడుచు జింక

గజరాజుపైనఁగూడ, నసజ్గత మైన యభిలాష నుంచదు గదా. అట్లభిలాష నుంచినచో నది యసజ్గతమే. అట్లే మానవయువతియైన నాకు దేవేన్ద్రునిపై నభిలాష యసజ్గతమే యగును. ॥౨౯॥

శ్లో॥ అదోనిగద్యైవ నతాస్య యాయాత
శ్రుతౌ లగిత్వాభిహితాళి రాలపత్ ।
ప్రవిశ్య యన్మే హృదయం హ్రియాహత
ద్వినిర్యదాకర్ణ్ణయ మన్ముఖాధ్వనా॥ 30

ప॥ వి॥ అదః । నిగద్య । ఏవ । నతాస్యయా । తయా । శ్రుతౌ । లగిత్వా । అభిహితా । ఆళిః । అలపత్ । ప్రవిశ్య । యత్ । మే । హృదయం । హ్రియా । ఆహ । తత్ । వినిర్యత్ । ఆకర్ణయ । మన్ముఖాధ్వనా.

టీక॥ అదః = ఈ మాటను, నిగద్యైవ = చెప్పియే, నతాస్యయా; నత = వంచఁబడిన, ఆస్యయా = మోముగల్గిన, తయా = ఆ దమయన్తిచే, శ్రుతౌ = చెనియందు, లగిత్వా = సమీపించి, అభిహితా = చెప్పఁబడిన, ఆళిః = చెలికత్తె, అలపత్ = పలికినది. (అదేమనగా) ఇయం = ఈదమయన్తి, హ్రియా = సిగ్గుచే, మే = నాయొక్క, హృదయం = హృదయమును, ప్రవిశ్య = ప్రవేశించి, యత్ = ఏ, వచః = మాటను, ఆహ = చెప్పుచున్నదో, మన్ముఖాధ్వనా; మత్ = నాయొక్క, ముఖాధ్వనా = ముఖమార్గముచే, వినిర్యత్ = వెల్వడెడు, తత్ = ఆమాటన్ను, ఆకర్ణయ = వినుము.

సమాసములు;

నతాస్యాయాః నతం ఆస్యం యస్యాస్సా = నతాస్యా. తయా = నతాస్యయా.

మన్ముఖాధ్వనా: మమ ముఖం = మన్ముఖమ్. మన్ముఖమేవ అధ్వా = మన్ముఖాధ్వా. తేన = మన్ముఖాధ్వనా.

భావము :

ఈ మాటనుఁ జెప్పిన వెంటనే దమయన్తి తల వాల్చుకొనినదై, తన చెంత నున్న చెలికత్తెయొక్క చెవియందు దేనినో చెప్పినది. అప్పుడా చెలికత్తె చెప్పఁదొడగినది. అదేమనగా- "ఈ దమయన్తి లజ్జచే నాహృదయమునుఁ బ్రవేశించి యేమి చెప్పినదో దానిని నానోటినుండి వినుముఅని." ॥౩౦॥

శ్లో॥ బిభేతి చిన్తామపి కర్తుమీదృశీం
చిరాయ చిత్తార్పితనైషధేశ్వరా ।
మృణాలతన్తుచ్ఛిదురా సతీస్థితిః
లవాదపి త్రుట్యతి చాపలాదపి ॥ ౩౧

ప॥వి॥ బిభేతి । చిన్తామ్ । అపి । కర్తుం । ఈదృశీం । చిరాయ । చిత్తార్పిత నైషధేశ్వరా । మృణాల తన్తుచ్ఛిదురా । సతీస్థితిః । లవాత్ । అపి । త్రుట్యతి । చాపలాత్ । అపి.

టీక॥ చిరాయ = చాలకాలమునుండి, చిత్తార్పిత నైషధేశ్వరా; చిత్త = మనస్సునందు, అర్పిత = ఉంచుకొనఁబడిన, నైషధేశ్వరా = నలుని గల్గిన (సా = ఆస్త్రీ) ఈ దృశీం = ఇట్టిపరపురుషునిఁగూర్చిన, చిన్తామపి = ఆలోచననుఁగూడ, కర్తుం = చేయుటకు, బిభేతి = భయపడుచున్నది. (ఏలయనగా) మృణాలతన్తుచ్ఛిదురా; మృణాలతన్తు = తమరకాడలోని దారమువలె, ఛిదురా = తెగునట్టిస్వభావముగల, సతీస్థితిః = పతివ్రతయొక్కస్థితి, అనగామర్యాద, లవాదపి = లేశమైనదైనను, చాపలాత్ = చాపల్యమువలన, త్రుట్యతికిల = భగ్నమగునుగదా.

సమాసములు :

చిత్తార్పితనైషధేశ్వరా : చిత్తే అర్పితః = చిత్తార్పితః. నిషధానాం రాజా = నైషధః. నైషధ ఇతి ఈశ్వరః = నైషధేశ్వరః. చిత్తార్పితః నైషధేశ్వరః యయా సా = చిత్తార్పితనైషధేశ్వరా.

మృణాలతన్తుచ్ఛిదురా: మృణాలస్య తన్తుః = మృణాలతన్తుః. మృణాలతన్తురివ ఛిదురా = మృణాలతన్తుచ్ఛిదురా.

భావము :

ఈ దమయన్తి చిరకాలమునుండి నిషధేశ్వరుని తన మనస్సునందు నిడుకొని యున్నది. కాన నామె పరపురుషునిఁ గూర్చి యాలోచించుటకును భయపడుచున్నది. పతివ్రతయొక్క మర్యాద, తామరకాడలోని దారమువలె భంగురమైనది. కాన లేశమైన పరపురుషచాపల్యముచే నది భగ్నమైపోవునుగదా.॥౩౦॥

శ్లో॥ మమాశయః స్వప్నదశాజ్ఞయాఽపి వా
నలం విలఙ్ఘ్యేతరమస్పృశద్యది।
కుతః పునస్తత్ర సమస్తసాక్షిణీ
నిజైవ బుద్ధిర్విబుధైర్న పృచ్ఛ్యతే॥ ౩౧

ప॥వి॥ మమ । ఆశయః । స్వప్నదశాజ్ఞయా । అపి । వా । నలం । విలఙ్ఘ్య । ఇతరమ్ । అస్పృశత్ । యది । కుతః । పునః । తత్ర । సమస్తసాక్షిణీ । నిజా । ఏవ । బుద్ధిః । విబుధైః । న । పృచ్ఛ్యతే.

టీక॥ అథవా=లేదా, మమ=నాయొక్క, ఆశయః=అభిప్రాయము, స్వప్నదశాజ్ఞయాఽపివా; స్వప్నదశా = స్వప్నావస్థయందలి, ఆజ్ఞయాఽపివా=ఆజ్ఞచేతనైనను, నలం = నలుని, విలఙ్ఘ్య = అతిక్రమించి, ఇతరం=ఇతరపురుషుని, యది అస్పృశత్ = తాకినచో, అప్పుడు, సమస్తసాక్షిణీ; సమస్త=సకలమును, సాక్షిణీ=చూచునట్టి, నిజా=స్వకీయమైన, బుద్ధిరేవ=బుద్ధియే, తత్ర=ఆ విషయమున, కుతః = ఎందువలన, విబుధైః=ఇన్ద్రాదులచే, (పణ్డితులచే) నపృచ్ఛ్యతే=అడుగఁబడుటలేదు.

సమాసములు :

స్వప్నదశాజ్ఞయా : స్వప్న ఏవ దశా = స్వప్నదశా. స్వప్నదశాయాః ఆజ్ఞా=స్వప్నదశాజ్ఞా. తయా=స్వప్నదశాజ్ఞయా.

సమస్తసాక్షిణీ : సమస్తస్య సాక్షిణీ=సమస్తసాక్షిణీ.

భావము :

లేదా నా చిత్తవృత్తి స్వప్నదశయందలి మోహాదుల వలనఁగూడ పర పురుషునిఁ గోరలేదు. అట్లు కోరి యున్నచో నా విషయమును నిన్ద్రిఁడు మున్నగు దేవతలు తమ బుద్ధివలననే తెలిసికొనవచ్చును. వారు విబుధులు అనగా దేవతలు (పండితులు) కాన, వారి బుద్ధి ప్రతివిషయమునుఁ దెలిసికొనఁ గలదు. కాన వారు దానిని తమ బుద్ధితోడనే తెలుసుకొన వచ్చునుగదా! సర్వ సాక్షు లగు నిన్ద్రాదులకుఁ తెలియని దేదిగలదు. కాన వారు స్వయముగనే యీ విషయమును అనగాఁ బరపురుషచిన్త నాకు లేదను విషయము నేలఁ దెలిసి కొనలేదు. ॥౩౨॥

శ్లో॥ అపి స్వమస్వప్నమసూషుపన్నమీ
పరస్యదారాననవైతుమేవ మామ్ ।
స్వయం దురధ్వార్ణవనావికాః కథమ్
స్పృశన్తు విజ్ఞాయ హృదాఽపి తాదృశీమ్॥ ౩౩

ప॥వి॥ అపి । స్వమ్ । అస్వప్నం ।అసూషుపన్ । అమీ । పరస్య ।దారాన్ । అనవైతుం । ఏవ । మామ్ । స్వయం। దురధ్వార్ణవనావికాః । కథమ్ । స్పృశన్తు । విజ్ఞాయ । హృదా । అపి । తాదృశీమ్.

టీక॥ అమీ = ఈ ఇంద్రాదులు, అస్వప్నం = స్వప్నములేనటువంటి, స్వం = నన్ను, పరస్య = పరునియొక్క, దారాన్ = భార్యనని, అనవైతు మేవ = తెలిసికొనక యుండుటకొఱకే, అసూషుపన్ = నిద్రించిరా? (లేనిచో సర్వజ్ఞులైనవారికీవిషయమెట్లు తెలియకపోనిది). స్వయం = తాము, దురధ్వార్ణవనావికాః; దురధ్వ = దుష్టమార్గమనెడు, అర్ణవ= సముద్రమున, నావికాః = ఓడనునడపువారై, కథం = ఎట్లు, తాదృశీం = అటువంటి, అనగా పరపురుషచిన్తలేనట్టి, మాం = నన్ను, హృదా = హృదయముచే, విజ్ఞాయాఽపి = తెలిసికొనియు, స్పృశన్తు= స్పృశింపఁ గలరు.

సమాసములు :

అస్వప్నం : అవిద్యమానః స్వప్నః యస్య సః = అస్వప్నః. తమ్= అస్వప్నమ్.

దురధ్వార్ణవనావికాః : దుష్టః అధ్వా = దురధ్వః. దురధ్వా ఏవ అర్ణవః = దురధ్వార్ణవః. దురధ్వార్ణవే నావికాః = దురధ్వార్ణవ నావికాః.

భావము :

నాకు విరహబాధచే స్వప్నములు రావని భావించి నన్ను పరదార యని తెలిసికొనక యుండుటకే,వారు నిద్రించిరాఃకానిచో సర్వజ్ఞులైన వారికి తెలియని విషయమేమున్నది. ఇట్లు తెలిసియు తాము దుష్టమార్గ మనెడి సముద్రమున నావికులై యెట్లు నన్ను స్పృశింతురు. తాము, దుష్టమార్గమున నడిచెడివారిని, వారింపవలసినవారుగా నుండియు నిప్పుడు వారే యట్టి మార్గమున నడచుట యయుక్తము గదా. ॥33॥

శ్లో॥ అనుగ్రహః కేవల ఏషః మాదృశే
మనుష్యజన్మన్యపి యన్మనో జనే ।
న చేద్విధేయ స్తదమీ తమేవ మే
ప్రసద్య భిక్షాం వితరీతుమీశతామ్॥ 34

ప॥వి॥ అనుగ్రహః । కేవలః । ఏషః । మాదృశే । మనుష్యజన్మని । అపి । యత్ । మనః । జనే । న । చేత్ । విధేయః । తత్ । అమీ । తమ్ । ఏవ । మే । ప్రసద్య । భిక్షాం । వితరీతుం । ఈశతామ్.

టీక॥ మనుష్యజన్మని = మనుష్యజన్మ ముగల, మాదృశే = నావంటిజనము నందు, యత్ = ఎందువలన, మనః = చిత్తము, వర్తతే = ఉన్నదో, ఏషః = ఇది, కేవలః = కేవలము, అనుగ్రహః = అనుగ్రహము. కిన్తు = కాని, సః = ఆయనుగ్రహము, విధేయశ్చేత్ = చేయవలసినదైనచో, (తర్హి = అప్పుడు) అమీ = ఈఇంద్రాదులు, ప్రసద్య = ప్రసన్నతనుఁబొంది, మే = నాకు, తమేవ = ఆనలునే, భిక్షాం = భిక్షనుగా, వితరీతుం = ఇచ్చుటకు, ఈశతాం = సమర్థులగుదురుగాత.

సమాసములు:

మనుష్యజన్మని : మనుష్యస్య జన్మ యస్య సః = మనుష్యజన్మా. తస్మిన్ = మనుష్యజన్మని.

విధేయః : విధాతుం యోగ్యః=విధేయః.

భావము :

మనుష్యజన్మ మైన నావంటిదాని యందు వారికి మనస్సు గల్గుట కేవల మనుగ్రహము కాని యట్టి యనుగ్రహమును వారు నాకుఁ జేయఁ దలచినచో నప్పుడు వారు, అనగా ఇన్ద్రాదిదేవతలు ప్రసన్నులై నాకు నలభిక్ష ననుగ్రహింప వచ్చును, కాన నలుని ఘటింపజేసి నన్ను ననుగ్రహించ వలసినదే గాని మఱి యొక విధముగా నేను సాధ్యపడను. ॥౩౪॥

శ్లో॥ అపి ద్రఢీయః శృణు మే ప్రతిశ్రుతం
స పీడయేత్ పాణిమిమం న చేన్నృపః ।
హుతాశనోద్బన్ధనవారివారితాం
నిజాయుష స్తత్కరవై స్వవైరితామ్ ॥ ॥౩౫॥

ప॥వి॥ అపి । ద్రఢీయః । శృణు । మే । ప్రతిశ్రుతం । సః । పీడయేత్ । పాణిమ్ । ఇమం । న । చేత్ । నృపః । హుతాశనోద్బన్ధనవారివారితాం । నిజాయుషః । తత్ । కరవై । స్వవైరితామ్.

టీక॥ (హేధీర = ఓధీరుఁడా) ద్రఢీయః = మిక్కిలి దృఢమైన, మే = నాయొక్క, ప్రతిశ్రుతం=ప్రతిజ్ఞను, శృణు = వినుము. సఃనృపః = ఆ నలమహారాజు, ఇమం = ఈ, పాణిం = నాహస్తమును, నపీడయే చ్చేత్ = పట్టుకొననిచో, తర్హి = అప్పుడు, నిజాయుషః = నా ఆయుస్సు నకు, స్వవైరితాం; స్వ = తనచేత, వైరితాం = శత్రుత్వమును, హుతాశనోద్బన్ధనవారివారితాం; హుతాశన=అగ్నిచేతను, ఉద్బన్ధన= ఉరిచేతను, వారి = ఉదకముచేతను, వారితాం = వారింపఁబడిన దానినిగా, కరవై = చేయుదును.

సమాసములు :

ద్రఢీయః : అత్యన్తం దృఢం=ద్రఢీయః.

హుతాశనోద్బన్ధనవారివారితాం : హుతాశనశ్చ ఉద్బన్ధనం చ వారి

చ = హుతాశనోద్బన్ధనవారిణీ. హుతాశనోద్బన్ధనవారిభిః వారితా = హుతాశనోద్బన్ధనవారివారితా. తాం = హుతాశనోద్బన్ధనవారివారితామ్.

నిజాయుషః : నిజం చ తత్ ఆయుశ్చ = నిజాయుః. తస్య = నిజాయుషః.

స్వవైరితాం : స్వస్య వైరీ = స్వవైరీ. స్వవైరిణః భావః = స్వవైరితా. తాం = స్వవైరితామ్.

భావము :

నా దృఢమైన ప్రతిజ్ఞను వినుము. ఆ నలమహారాజు నా పాణిగ్రహణమునుఁ జేయక పోయినచో, అనగా నిన్ను వివాహముఁ జేసికొనకపోయినచో, నా యాయున్సునకు నాతోటి వైరమును, నగ్నిప్రవేశముచేతఁ గాని ఉరివేసుకొనుటచేతఁ గాని జలప్రవేశముచేత గాని నివృత్తిఁ జేసికొనెదను. అనగా నగ్ని ప్రవేశాదులచేఁ బ్రాణములను వదలగలను. ॥౩౫॥

శ్లో॥ నిషిద్ధమప్యాచరణీయమాపది
క్రియా సతీ నావతి యత్ర సర్వధా ।
ఘనామ్బునా రాజపథేఽతిపిచ్ఛిలే
క్వచిద్బుధైరప్యపథేన గమ్యతే ॥ ౩౬

ప॥వి॥ నిషిద్ధమ్ । అపి । ఆచరణీయమ్ । ఆపది । క్రియా । సతీ । న । అవతి । యత్ర । సర్వధా । ఘనామ్బునా । రాజపథే । అతిపిచ్ఛిలే । క్వచిత్ । బుధైః । అపి । అపథేన । గమ్యతే.

టీక॥ యత్ర = ఎచ్చట, ఆపది = ఆపదయందు, సతీక్రియా = ధర్మబద్ధమైన క్రియ, యదినాఽవతి = రక్షించదో, తత్ర = అచ్చట, నిషిద్ధమపి = నిషేధింపబడినదానినిఁగూడ, సర్వధా = అన్నివిధములచేతను, ఆచరణీయం = ఆచరింపఁ దగినది. తథాహి = అతియుక్తమే, రాజపథేపి = రాజవీథి, ఘనామ్బునా = మెండైన మేఘజలముచే, అతిపిచ్ఛిలేసతి = మిక్కిలి బురదకాగా; బుధైః = విద్వాంసులచే, అపథేనాఽపి = అమార్గముచేతను, క్వచిత్ = ఒకప్పుడు, గమ్యతే = పోఁబడుచున్నది.

వి॥ ధర్మ్యమార్గము శీలమునురక్షించుట కుపయోగపడనిచో, నిషిద్ధమార్గము నవసరించి యైనను శీలమును రక్షించుకొనవలయు నను ప్రకృతవాక్యార్థమునకును, రాజమార్గమునందు బురద యేర్పడినపుడు పండితులు అమార్గమునందు నడతురు అనెడి అప్రకృతవాక్యార్థమునకును బింబ ప్రతిబింబభావ ముండుటవలన దృష్టాన్తాలఙ్కారము.

సమాసములు :

ఆచరణీయం : ఆచరితుం యోగ్యం = ఆచరణీయమ్.

ఘనం చ తత్ అమ్బు చ = ఘనామ్బు. తేన = ఘనామ్బునా.

అపథేన : న పన్థాః = అపథం. తేన = అపథేన.

భావము :

ఆపదలయందు ధర్మబద్ధ మగు క్రియ రక్షింపనిచో నిషిద్ధమైనదానిని గూడ నాచరించి పాతివ్రత్యము మున్నగు శీలములను రక్షించుకొనవలయును. పండితులకు రాజమార్గమునందే సంచరింపవలయు నను విషయము విదితమే. కాని వర్షాదులచే రాజమార్గమడుసుగా నున్నచో నా రాజమార్గమును వీడి మఱొక త్రోవయందు నడచుచున్నారు. కాన స్త్రీలు సర్వవిధముల ప్రాణత్యాగము చేసి యైనను పాతివ్రత్యమును రక్షించుకొనవలయును. ॥౩౬॥

శ్లో॥ స్త్రియా మయా వాగ్మిషు తేషు శక్యతే
న జాతు సమ్యక్ వివరీతుము త్తరమ్ ।
తదత్ర మద్భాషితసూత్రపద్ధతౌ
ప్రబంధృతాస్తు ప్రతిబన్ధృతా న తే॥ ౩౭

ప॥వి॥ స్త్రియా । మయా । వాగ్మిషు । తేషు । శక్యతే । న । జాతు । సమ్యక్ । వివరీతుం । ఉత్తరమ్ । తత్ । అత్ర । మద్భాషితసూత్రపద్ధతౌ । ప్రబన్ధృతా । అస్తు । ప్రతిబన్ధృతా । న । తే.

టీక॥ స్త్రియా = స్త్రీయైన, మయా = నాచేత, వాగ్మిషు = పణ్డితులైన, తేషు = ఆదేవతలయందు, సమ్యక్ = సంతోషమును గల్గించునట్టి, ఉత్తరం =

సమాధానము, జాతు = ఒకప్పుడును, వివరీతుం = వివరించుటకు, నశక్యతే = సాధ్యపడదు. తత్ = అందువలన, అత్ర = ఈ, మద్భాషిత సూత్రపద్ధతౌ; మత్ = నాయొక్క, భాషిత = మాటలనెడు, సూత్ర = సూత్రములయొక్క, పద్ధతౌ = మార్గమునందు, తే = నీకు, ప్రబన్ధృతా = ప్రబన్ధకర్తృత్వము, అనగా భాష్యకర్తృత్వము, లేదా, వార్తికారిత్వము, అస్తు = ఉండునుగాత. ప్రతిబన్ధృతా = ప్రతిబన్ధకత్వము, అనగా దూషకత్వము, నఅస్తు = కారాదు.

సమాసములు :

మద్భాషితసూత్రపద్ధతౌ : మమ భాషితాని = మద్భాషితాని; మద్భాషితాన్యేవ సూత్రాణి = మద్భాషితసూత్రాణి. మద్భాషిత సూత్రాణాం పద్ధతిః = మద్భాషిత సూత్రపద్ధతిః. తస్యాం = మద్భాషితసూత్రపద్ధతౌ.

భావము :

పణ్డితులైన యింద్రాదిదేవతల విషమున స్త్రీయైన నేనేమి యుత్తరమీయగలను. కావున ఈ విషయమున నామాటలను సూత్రముగాఁ దీసికొని దానికి సముచితములగు వివరణ భాష్యములను సమకూర్చి దేవతలకు మనస్సును నొప్పింపక తగు విధమున నుత్తర మీయవలసినది. భాష్యకర్త యెప్పుడును సూత్రములను ఖండింపడు. మఱేమనగా సమర్థించును. అట్లే నీవును జేయగలవని నేను భావింతురు. ॥౩౭॥

శ్లో॥ నిరస్య దూతః స్మ తథా విసర్జితః
ప్రియోక్తిరప్యాహ కదుష్ణ మక్షరమ్।
కుతూహలేనేవ ముహుః కుహూరవం
విడమ్బ్య డిమ్భేన పికః ప్రకోపితః॥ ౩౮

ప॥వి॥ నిరస్య । దూతః । స్మ । తథా । విసర్జితః । ప్రియోక్తిః । అపి । ఆహ । కదుష్ణమ్ । అక్షరమ్ । కుతూహలేన । ఇవ । ముహుః । కుహూరవం । విడమ్బ్య । డిమ్భేన । పికః । ప్రకోపితః.

టీక॥ సః = ఆ, దూతః = దూతయైన నలుఁడు, తథా = ఆవిధముగా, నిరస్య = నిరసించి, విసర్జితః = విడువఁబడినవాఁడై, కుతూహలేన = కుతూహలముచే, డిమ్భేన = శిశువుచే, ముహుః = పలుమాఱు, కుహూరవం = కుహూధ్వనిని, విడమ్బ్య = అనుకరించి, ప్రకోపితః = కోపముఁబొందింపఁబడిన, పికఇవ = కోకిలవలె, ప్రియోక్తిరపి = ప్రియమైనవచనమునుఁ గల్గియు, కదుష్ణం = కొంచెము పరుషమైన, అక్షరం = వాక్యమును, ఆహ = పలుకుచుండెను.

సమాసములు :

ప్రియోక్తిః: ప్రియా ఉక్తిః యస్య సః = ప్రియోక్తిః.

కదుష్ణమ్ : ఈషదుష్ణమ్ = కదుష్ణమ్.

కుహూరవం : కుహూరితి రవః = కుహూరవః. తమ్ = కుహూరవమ్.

భావము :

దూతయైన నలుఁడు, ఆ విధముగా దేవతల ప్రార్థన విషయమున నిరాకరింపఁబడి మఱలింపఁబడెను. కుహూధ్వనిని అనుకరించెడి తన శిశువు, కోకిల నెట్లు కోపపఱచునో అట్లే దమయంతి వచనములు తనకు ప్రియములుగా నున్నను కోకిలవలెఁ గోపముఁజెందినవాఁడై పరుషవాక్యమును నుడువఁదొడగెను. అనగా పిల్లకోయిల కుహూధ్వని ననుకరించుట తల్లి కోయిలకుఁ బ్రియమైనదే. కానియది కుహూధ్వనినిఁ జక్కఁగ ననుకరింప లేకపోవుటవలన దానికి విసుగేర్పడును. అందువలన కోయిల ప్రకోపిత మగును. అట్లే దమయన్తి వచనములు ప్రియములే యైనను ఇన్ద్రాదుల విషయమున దాక్షిణ్యమునుఁ జూపనందువలన నితనికిని ప్రకోపమేర్పడినది. అందువలన పరుషముగా మాట్లాడఁదొడగెను. ౩౦

శ్లో॥ అహో మనస్త్వామను తేఽపి తన్వతే
త్వమప్యమీభ్యో విముఖీతి కౌతుకమ్ ।
క్వ వా నిధిర్నిర్ధనమేతి కిఞ్చ తం
స వా కవాటం ఘటయన్నిరస్యతి॥ ౩౧

ప॥వి॥ అహో । మనః । త్వామ్ । అను । తే । అపి । తన్వతే । త్వమ్ । అపి । అమీభ్యః । విముఖీ । ఇతి । కౌతుకం।క్వ।వా। నిధిః। నిర్ధనమ్। ఏతి । కిం । చ । తం । సః। వా । కవాటం । ఘటయన్ । నిరస్యతి.

టీక॥ తేఽపి = ఆయింద్రాదులుగూడ, త్వామను = నిన్నునుద్దేశించి, మనః = మనస్సును, తన్వతే = చేయున్నారు. అహో = ఆశ్చర్యము. త్వమపి = నీవును, అమీభ్యః = వారికి, విముఖీతియత్ = పరాఙ్ముఖురాలుగ నుండుటయనునది, కౌతుకం = విచిత్రమైనది. కిఞ్చ = మఱియు, క్వవా = ఏలోకమునందు, నిధిః = మహాపద్మాదినిధి, నిర్ధనం = దరిద్రుని, ఏతి = పొందుచున్నది. కిఞ్చ = మఱియు, సః = ఆ దరిద్రుఁడు, తం = ఆనిధిని, వాక్కవాటం = వాక్కనెడితలుపును, ఘటయన్ = నావద్దకునీవురావద్దని చెప్పుటచే, (తలుపునుమూయుచు) నిరస్యతి = నిరాకరించుచున్నాడుః

వి॥ దిక్పాలుర విషయమున దమయన్తీవైముఖ్య వాక్యమునకు నిర్ధనునిచే నిరాకరింపఁబడిన నిధివాక్యమునకు బింబప్రతిబిమ్బభావముచే నౌపమ్యము చెప్పుటవలన దృష్టాన్తాలఙ్కారము.

సమాసములు :

నిర్ధనమ్ : నిర్గతం ధనం యస్మాత్సః = నిర్ధనః. తమ్ = నిర్ధనమ్.

భావము :

ఆ యిన్ద్రాదులు నీపై మనస్సు నుంచిరి. నీవు వారిని నిరసించుచున్నావు. లోకమున దైవవశముచే లచ్చి కాసు లేనిదరిద్రునిఁ బొందును. కాని యా దరిద్రుఁడు తనకు వద్దని నిరాకరించును. అనగా తనకు వలదని తలుపును మూయును నీవు చేసిన పని యావిధముగా నున్నది. ॥౩౯॥

శ్లో॥ సహోఽఖిలస్త్రీషు వహేఽవహేలయా
మహేన్ద్రరాగాద్గురుమాదరం త్వయి ।
త్వమీదృశి శ్రేయసి సంముఖేఽపి తం
పరాఙ్ముఖీ చన్ద్రముఖి! న్యవీవృతః॥ ౪౦.

ప॥వి॥ సహ । అఖిలస్త్రీషు । వహే । అవహేలయా । మహేన్ద్రరాగాత్ । గురుమ్ । ఆదరం । త్వయి । త్వమ్ । ఈదృశి । శ్రేయసి।సంముఖే । అపి । తం । పరాఙ్ముఖీ । చన్ద్రముఖి । న్యపీవృతః,

టీక॥ హేచన్ద్రముఖి = ఓచన్ద్రముఖీ! మహేన్ద్రరాగాత్; మహేన్ద్ర = దేవేన్ద్రుని యొక్క, రాగాత్ = అనురాగమువలన, త్వయి = నీయందు, గురుం = అధికమైన, ఆదరం = ఆదరమును, అఖిలస్త్రీషు = సమస్తస్త్రీలయందును, అవహేలయాసహ = అనాదరముతోఁడ, వహే = వహింతును, ఈదృశి = ఇటువంటి, శ్రేయసి = మేలు, సంముఖేసత్యపి = అభిముఖమైనను, త్వం = నీవు, పరాఙ్ముఖీసతీ = విముఖురాలవై, తం = ఆయాదరమును, న్యపీవృతః = మఱలించితివి.

వి॥ అనాదరముతోఁడ వహింతు నని సహశబ్దప్రయోగము చేసినందువలన సహోక్త్యలంకారము.

సమాసములు :

అఖిలస్త్రీషు : అఖిలాశ్చ తాః స్త్రియశ్చ = అఖిలస్త్రియః. తాసు = అఖిలస్త్రీషు.

మహేన్ద్రరాగాత్ : మహేన్ద్రస్యరాగః = మహేన్ద్రరాగః. తస్మాత్ = మహేన్ద్రరాగాత్.

పరాఙ్ముఖీ : పరాక్ ముఖం యస్యాస్సా = పరాఙ్ముఖీ.

చన్ద్రముఖీ : చన్ద్ర ఇవ ముఖం యస్యాస్సా = చన్ద్రముఖీ.

భావము :

ఓ చన్ద్రముఖీ! ఇన్ద్రునకు నీ యెడఁ గల్గిన యాదరమువలన నితర స్త్రీల యందు నాదరము వహింపక నీయందే యాదరమును వహింతును. అనగా నితర స్త్రీలయం దనాదరముతోఁడ నీ యందాదరము నుంచుచున్నాను. నిన్ను మేలైన విషయమందు అనగా నిన్ద్రాదులను వరించు విషయమున నీవు పరాఙ్ముఖురాలవై నేను నీయందుంచిన యాదరమును మఱలించితివి. ॥౪౦॥

శ్లో॥ దివౌకసం కామయతే న మానవీ
నవీనమశ్రావి తవాననాదిదమ్ ।
కథం న వా దుర్గ్రహదోష ఏష తే
హితేన సమ్యగ్గురుణాఽపి శామ్యతే॥ ४०

ప॥వి॥ దివౌకసం । కామయతే । న । మానవీ । నవీనమ్ । అశ్రావి । తవ । అననాత్ । ఇదమ్ । కథం । న । వా । దుర్గ్రహదోషః । ఏషః । తే । హితేన । సమ్యక్ । గురుణా । అపి । శామ్యతే.

టీక॥ మానవీ=మానవస్త్రీ, దివౌకసం=స్వర్లోకవాసియగువేల్పును, నకామయతే=కోరదు, (ఇతి=అనునీవిషయము) నవీనం=క్రొత్తది, తవ=నీయొక్క, అననాత్=మోమునుండి, అశ్రావి=వినఁబడినది. హన్త=అయ్యో! ఏషః=ఇది, తే=నీకు, దుర్గ్రహదోషః=దుష్టమగు నాగ్రహము వలనఁ గల్గినదోషము, దుష్టగ్రహములవలని దోషము. లేదా దురభిప్రాయమువలని దోషము. హితేన=ఆప్తుడును ననుకూలుఁడును నగు, గురుణా=తండ్రిమున్నగు గురువులచే, (బృహస్పతిగ్రహముచే) కథంనశామ్యతే=ఎట్లునివారింపఁబడదు.

వి॥ ఇచ్చట పదశక్తి యను నభిధ. ప్రకృతార్థమును అనగా దురాగ్రహార్థమును బోధించి విరమించినది. కాన సూర్యాదిగ్రహపర మగు నర్థము, అనగా నప్రకృతార్థము ధ్వనియగును కాని శ్లేషకాదు

సమాసములు:

దివౌకసం : ద్యౌః ఓకః యస్య సః=దివౌకాః. తమ్=దివౌకసమ్.

భావము :

మానవస్త్రీ స్వర్గవాసియగు వేల్పునుఁ గోరదను విషయము చాలకొత్తది. దానిని నీ ముఖమునుండియే వినుచున్నాను. నీకుఁ గల్గిన యీ దురాగ్రహము వలని దోషము తండ్రి మున్నగు హితులైన గురువులవలన శమింపవలసినదే. లేదా సూర్యాది దుష్టగ్రహదోషము బృహస్పతి గ్రహముచే శమించవలసినదే.

"కిం కుర్వన్తి గ్రహాస్సర్వే కేన్ద్రస్థానే బృహస్పతౌ" అని కేన్ద్రస్థానమునందు బృహస్పతి యున్నచో తక్కిన గ్రహము లేమిఁ జేయు నని జ్యోతిషమువలన దెలియుచున్నది. ॥౪౧॥

శ్లో॥ అనుగ్రహాదేవ దివౌకసాం నరో
నిరస్య మానుష్య కమేతి దివ్యతాం।
అయోధికారే స్వరితత్వమిష్యతే
కుతోఽయసాం సిద్ధరసస్పృశామపి॥ ౪౨

ప॥వి॥ అనుగ్రహాత్ । ఏవ । దివౌకసామ్ । నరః । నిరస్య । మానుష్యకమ్। ఏతి । దివ్యతాం । అయోధికారే । స్వరితత్వం । ఇష్యతే । కుతః । అయసాం । సిద్ధరసస్పృశామ్।అపి.

టీక॥ దివౌకసాం= స్వర్గవాసులగు దేవతలయొక్క, అనుగ్రహాదేవ = ప్రసాదమువలననే, నరః = మనుష్యుడు, మానుష్యకం=మనుష్యత్వమును, నిరస్య=వదలి, దివ్యతాం = దేవత్వమును, ఏతి = పొందుచున్నాఁడు. సిద్ధరసస్పృశామపి। సిద్ధ = పరిశుద్ధమైన, రస = పాదరసమును, స్పృశామ్ = తాకుచున్న, అయసామపి = ఇనుపలోహములకును, అయోఽధికారే = ఇనుమును ప్రస్తావించుసందర్భమున, స్వరితత్వం = "స్వరితేనాఽధికారః" యనువైయాకరణ పరిభాషాసిద్ధమైన యధికారము, ఆలోహమునందులేక, కుతః = ఎందువలన, ఇష్యతే = అంగీకరింపఁబడును. (అంగీకరింపఁబడదనియర్థము)

వి॥ దేవతల యనుగ్రహముచే మానవస్త్రీకి దేవత్వము వచ్చునను ప్రకృత వాక్యార్థమునకును, శుద్ధపాదరసస్పర్శచే నినుమునకు స్వర్ణత్వము వచ్చునను నప్రకృత వాక్యార్థమునకును బిమ్బప్రతిబిమ్బభావాఽఽపన్న సామ్యముఁ జెప్పుటవలన దృష్టాన్తాలఙ్కారము.

సమాసములు:

దివౌకసాం : ద్యౌః ఓకః యేషాన్తే = దివౌకసః. తేషాం = దివౌకసాం.

మానుష్యకమ్: మనుష్యస్య భావః = మానుష్యకం. తత్ = మానుష్యకం.

సిద్ధరసస్పృశామ్: సిద్ధశ్చాసౌరసశ్చ = సిద్ధరసః. సిద్ధరసం స్పృశన్తీతి = సిద్ధరసస్పృశః. తేషాం = సిద్ధరసస్పృశామ్.

భావము :

దేవతల యనుగ్రహముచేతనే మానవుఁడు నరత్వమును వీడి దేవత్వము నొందును కాన నీవు వారి సమ్పర్కముచే దేవత్వము నొందెదవు కాన నీకు మానవత్వ మెక్కడిది? కాన మానవస్త్రీ దేవతల నెట్లు కామించు నని చెప్పఁ బని లేదు. మూలికలచే శుద్ధినిఁ బొంది సిద్ధమైన పాదరసమును తాకించుటచేత నినుము బంగార మగు నని ప్రసిద్ధి. అట్లు బంగారముగా మాఱిన ఇనుమును మఱల ఇను మని చెప్పరు. అది బంగారముగనే పరిగణింపఁబడును. అట్లే దేవతల సంసర్కమున నీవును దేవస్త్రీగనే పరిగణింపఁబడెదవు కాన దేవస్త్రీ దేవతలను కామించినట్లే యగును. నీవు చెప్పిన మానవస్త్రీ దేవతలనుఁ గామించుట కాదు. కాన నీవు దేవతలనుఁ గామింపవచ్చును. ॥౪౨॥

శ్లో॥ హరిం పరిత్యజ్య నలాభిలాషుకా
న లజ్జసే వా విదుషిబ్రువా కథమ్ ।
ఉపేక్షితేక్షోః కరభాచ్ఛమీరతా
దురుం వదే త్వాం కరభోరు! భో ఇతి॥ ౪౩

ప॥ఛి॥ హరిం । పరిత్యజ్య । నలాభిలాషుకా । న । లజ్జసే । వా । విదుషి బ్రువా । కథమ్ । ఉపేక్షితేక్షోః । కరభాత్ । శమీరతాత్ । ఉరుం । వదే । త్వాం । కరభోరు । భో । ఇతి.

టీక॥ హరిం = ఇన్ద్రదేవుని, పరిత్యజ్య = వదలి, నలాభిలాషుకా; నల = నలుని యందు, (నరునియందు) అభిలాషుకా = అభిలాషఁగల్గిన, (అతఏవ = ఇందువలననే) విదుషిబ్రువా = పణ్డితంమన్యురాలవైన, త్వం = నీవు, కథం = ఎట్లు, నలజ్జసే = సిగ్గుపడవు? ఉపేక్షితేక్షోః; ఉపేక్షిత = ఉపేక్షింపఁబడిన, ఇక్షోః = చెఱకుఁగల్గినదై, శమీరతాత్; శమీ = జమ్మి చెట్టునందు, రతాత్ = ఆసక్తిగల్గిన, కరభాత్ = ఒంటెకంటె, ఉరుం =

అధికమైన, మౌఢ్యముగల్గిన, త్వాం=నిన్ను, భోకరభోరు; (ఒంటె కంటె నెక్కువ మౌఢ్యముగలదానా యనునర్థమున) ।కరభోరుఇతి = అని, వదే=చెప్పఁబోవుచున్నాను. కాని కరభము అనగా చిటికెన వ్రేలిపార్శ్వము వంటి యూరువు (తొడ) కల్గినందు వలన 'కరభోరు' అని పిలుతురు.

సమాసములు :

నలాభిలాషుకా : నలమ్ అభిలాషుకా = నలాభిలాషుకా.

విదుషిబ్రువా : బ్రవీతీతి = బ్రువా. విదుష్యాబ్రువా = విదుషిబ్రువా.

ఉపేక్షితేక్షోః : ఉపేక్షితః ఇక్షుః యేన సః = ఉపేక్షితేక్షుః. తస్మాత్ = ఉపేక్షితేక్షోః.

శమీరతాత్ : శమ్యాం రతః = శమీరతః. తస్మాత్ = శమీరతాత్.

భోకరభోరు! : కరభాత్ ఉరుః = కరభోరుః (నతుకరభఇవఊరుః యస్యాస్యా = కరభోరుః). తస్యాస్సంబుద్ధిః = భోకరభోరు!

భావము :

సురుఁడైన యింద్రునిఁ బరిత్యజించి నలుని - నలమహారాజును, "రలయోరభేదః" అను న్యాయముచే నరుని అనగా మానవునిఁ గోరుచున్న పణ్డితంమన్యురాల వైన నీకు సిగ్గులేదా! చెఱకును వదలి జమ్మి యాకును తినుట కిష్టపడిన యొంటెకంటె మౌఢ్యమున నధిక మైన దానవను నర్థమును నీ విషయమున "కరభోరు" శబ్దమునకుఁ జెప్పఁబోవుచున్నాము. ఇంతకాలము "కరభోరు" శబ్దము, "చిటికెనవ్రేలి పార్శ్వము వంటి తొడ గల స్త్రీ" యను నర్థమున నీవిషయమునఁ బ్రయోగింపఁబడినది. కాని ప్రస్తుతమది యా యర్థమును వదలి, కరభ = ఒంటె కంటెను, ఉరు = అధికమైన, మౌఢ్యముగలదానా యనునర్థమున నీయందు ప్రయోగింపఁబడబోవుచున్నది. కాన నీ చేష్టలు ఒంటె చేష్టల వలె హాస్యాస్పదము లని భావము. ॥43॥

శ్లో॥ విహాయ హా సర్వసుపర్వనాయకం
త్వయాదృతః కిం నరసాధిమభ్రమః॥

ముఖం విముచ్య శ్వసితస్య ధారయా
వృథైవ నాసాపథధావనశ్రమః ॥ ४४

ప॥వి॥ విహాయ । హా । సర్వసుపర్వనాయకం । త్వయా । ఆదృతః । కిం । నరసాధిమభ్రమః । ముఖం । విముచ్య । శ్వసితస్య । ధారయా । వృథా । ఏవ । నాసాపథధావనశ్రమః.

టీక॥ కిఞ్చ=మఱియు, హా=అయ్యో! త్వయా=నీచేత, సర్వసుపర్వనాయకం; సర్వ=సకలురైన, సుపర్వ = దేవతలకు, నాయకం = నాయకుఁడైన యింద్రుని, విహాయ=వదలి, నరసాధిమభ్రమః; నర = మనుష్యునియందు, సాధిమ=సాధుత్వముయొక్క, భ్రమః = భ్రమ, కిం=ఏల, ఆదృతః=ఆదరింపఁబడినది. శ్వసితస్య=నిట్టూర్పుయొక్క, ధారయా=పరమ్పరచే, ముఖం = నోటిని, విముచ్య= వీడి, నాసాపథధావనశ్రమః;నాసాపథ=ముక్కుత్రోవనుండి,ధావన= పరుగిడుటవలని, శ్రమః=పరిశ్రమ, ఆదృతఃఖలు=ఆదరింపఁబడినది గదా.

వి॥ సురనాయకుని వీడి దమయన్తి నరుని - నలుని వరించుట యుక్తము కాదను వాక్యార్థములకును, నిట్టూర్పులు సుఖముగ వెళ్లుటకు వీలైన నోటిత్రోవను వదలి ముక్కుమార్గమునుండి వెళ్లుట వ్యర్థమను వాక్యార్థమునకు బిమ్బప్రతిబిమ్బ భావముచే సామ్యముఁ గల్పించుటవలనదృష్టాన్తాలఙ్కారము

సమాసములు :

సర్వసుపర్వనాయకం: సర్వే చ తే సుపర్వాణశ్చ=సర్వసుపర్వాణః. సర్వసుపర్వణాం నాయకః=సర్వసుపర్వనాయకః, తమ్ = సర్వసుపర్వనాయకం.

నరసాధిమభ్రమః : సాధోర్భావః=సాధిమ. సాధిమ్నఃభ్రమః=సాధిమభ్రమః. నరే సాధిభ్రమః=నరసాధిమభ్రమః.

నాసాపథధావనశ్రమః : నాసాయాః పన్థాః=నాసాపథః. నాసాపథే

ధావనం = నాసాపథధావనం. నాసాపథధావనేన శ్రమః = నాసాపథ ధావనశ్రమః.

భావము :

ఓదమయ న్తీః సకలదేవతలకును, నాయకుఁడైన యింద్రుని వీడి, నరునియందు (నలునియందు) సాధుత్వభ్రాన్తి నీ కెట్లు గల్గినదిః ఇది యెట్లున్న దనగా—నిట్టూర్పుల సుఖముగా నోటినుండి వెడలుట మాని, ముక్కులోని రన్ధ్రమార్గములనుండి వెల్వడునట్లున్నవి. సురనాయకునికంటె, నరునియందు సాధిమభ్రమ వ్యర్థమైనట్లే, కిన్నరుఁడను దేవజాతి విశేషమందు సాధివభ్రమయు వ్యర్థ మని పదచ్ఛేదము చేసి యర్థమునుఁజెప్పుదురు. కావున, నీవిట్టి భ్రాన్తిని వదలి మహేన్ద్రుని వరించుట యుక్తము ॥౪౪॥

శ్లో॥ తపోఽనలే జుహ్వతి సూరయ స్తనూ
ర్దివే ఫలాయాన్యజనుర్భవిష్ణవే।
కరే పునః కర్షతి సైవ విహ్వలా
బలాదివ త్వాం వలసే న బాలిశే ॥ ౪౫

ప॥వి॥ తపోఽనలే । జుహ్వతి । సూరయః । తనూః । దివే । ఫలాయ । అన్యజనుర్భవిష్ణవే । కరే । పునః । కర్షతి । సా । ఏవ । విహ్వలా । బలాత్ । ఇవ । త్వాం । వలసే । న । బాలిశే.

టీక॥ (కిఞ్చ=మఱియు) సూరయః = విద్వాంసులు, అన్యజనుర్భవిష్ణవే; అన్యజనుః= మఱియొకజన్మమునందు, భవిష్ణవే = కలుగఁబోవు, దివే=స్వర్గమనెడి, ఫలాయ=ఫలమునకై, తనూః = శరీరములను, తపోఽనలే=తపస్సనెడి అగ్నియందు, జుహ్వతి=వ్రేల్చుచున్నారు. త్వాంపునః = నిన్నో, సాఏవ=కఠినతరతపస్సాధ్యమైనస్వర్గమే, విహ్వలా=ఔత్సుక్యముగలదై, బలాదివ = బలాత్కారమువలననో యనునట్లు, కరే=హస్తమందు, కర్షతి=లాగుచున్నది. హేబాలిశే = ఓమూఢురాలా, నవలసే = కదలవాః కోరవాః (అయ్యో నీతెలివి మాలినతనమెంతటిది.)

సమాసములు ;

తపోఽనలే : తప ఏవ అనలః = తపోఽనలః. తస్మిన్ = తపోఽనలే.

అన్యజనుర్భవిష్ణవే : అన్యం చ తత్ జనుశ్చ = అన్యజనుః. అన్యజనుషి భవిష్ణుః = అన్యజనుర్భవిష్ణుః. తస్మై = అన్యజనుర్భవిష్ణవే.

భావము :

జ్ఞానులు జన్మాంతరమున రానున్న స్వర్గరూపఫలమునకై తపములు గావించి యాతపోఽగ్నియందు తమ శరీరములను త్యజింతురు. నిన్నో ప్రాణాన్తకమైన తపస్సుచే సాధింపవలసిన, స్వర్గమే తనంతట మిక్కిలి యుత్సాహముతో బలవన్తముగా హస్తమునుఁ బట్టుకొని లాగుచున్నది. ఓమూఢురాలా! కదలవా! స్వర్గమునుఁగోరవా! అయ్యో! ఏమీ యీ యజ్ఞానము ॥౮౫॥

శ్లో॥ యది స్వముద్బధ్నుమనా వినా నలం
భవేర్భవన్తీం హరిరన్తరిక్షగాం
దివిస్థితానాం ప్రథితః పతిస్తతో
హరిష్యతి న్యాయ్యముపేక్షతే కః॥ ౮౬

ప॥వి॥ యది । స్వమ్ । ఉద్బన్ధుమనాః । వినా । నలం । భవేః । భవన్తీం । హరిః । అన్తరిక్షగాం । దివి । స్థితానాం । ప్రథితః । పతిః । తతః । హరిష్యతి । న్యాయ్యమ్ । ఉపేక్షతే । కః.

టీక॥ (హేముగ్ధే = ఓముగుదా!) నలంవినా = నలుడులేనిచో, స్వం = తనను, ఉద్బన్ధుమనాః = ఉరిత్రాటితో మరణింపఁగోరినదానవుగా, యదిభవేః = అయితివో, తతః = తర్వాత, అన్తరిక్షగాం = దుర్మరణదోషముచే నంతరిక్షమునఁ బోవుచున్ననిన్ను, దివి, స్థితానాం = స్వర్గమందున్న వారికిని అంతరిక్షమందున్నవారికిని, ప్రథితః = ప్రసిద్ధిఁబొందిన, పతిః = పాలకుఁడైన, హరిః = ఇంద్రుఁడు, హరిష్యతి = గ్రహింపఁగలడు. (జన్మాన్తరమందును నిన్ను నింద్రుఁడువదలఁడు). తథాహి =

అది యుక్తమే, న్యాయ్యం = న్యాయముతో లభించిన వస్తువును, కః = ఎవ్వడు, ఉపేక్షతే = ఉపేక్షించును; సొంతదారులు లేని యాస్తి రాజునకుఁ జెందునుగదా ?

వి॥ నలుఁడు లభింపనిచో నుఱి వేసికొనినచో నంతరిక్షచారిణి యగు నిన్ను నన్తరిక్షపాలకుఁ డగు నింద్రుఁడు హరించు నను విశేషార్థమును న్యాయలభ్యమైనదానిని నెవ్వ రుపేక్షించు నను సామాన్యార్థముచే సమర్థించుట వలన నర్థాన్తరన్యాసము.

సమాసములు :

ఉద్విగ్నమనాః : ఉద్విగ్నం మనః యస్యాస్సా = ఉద్విగ్నమనాః.

అన్తరిక్షగామ్ : అన్తరిక్షే గచ్ఛతీతి = అన్తరిక్షగా. తామ్ = అన్తరిక్షగామ్.

న్యాయ్యమ్ : న్యాయాదనపేతం = న్యాయ్యమ్. తత్ = న్యాయ్యమ్.

భావము :

నలుఁడు లభింపనిచో నుఱిత్రాటితో ప్రాణత్యాగము చేసితివో, దుర్మరణమువలన నంతరిక్షమున సంచరించు నిన్ను, దానికి పాలకుఁడైన యింద్రుఁడు హరింపఁగలఁడు. కాన జన్మాన్తరమునందును నిన్ను వాఁడు వీడఁడు. న్యాయముచే లబ్ధమైన వస్తువు నెవడు విడచును. ఇన్ద్రుడు అంతరిక్షమునకు రాజుగాన ననాథ యగు నీవు వానికే జెందవలసి యుందువు. ॥౪౬॥

శ్లో॥ నివేక్ష్యసే యద్యనలే నలోజ్ఝితా
సురే తదస్మిన్ మహతీ దయాఽఽదృతా।
చిరాదనేనార్థనయాపి దుర్లభం
స్వయం త్వయైవాఙ్గ! యదఙ్గమర్ప్యతే ॥ ౪౭

ప॥వి॥ నివేక్ష్యసే । యది । అనలే నలోజ్ఝితా । సురే । తత్ । అస్మిన్ । మహతీ । దయా । ఆదృతా । చిరాత్ । అనేన । అర్థనయా । అపి । దుర్లభం । స్వయం । త్వయా । ఏవ । అఙ్గ । యత్ । అఙ్గమ్ । అర్ప్యతే.

టీక॥ హేముగ్ధే = ఓముగుదా! నలోజ్ఝితా; నల = నలునిచే, ఉజ్ఝితా = విడువఁబడినదానవై, అనలే = అగ్నియందు, నివేక్ష్యసేయది = ప్రవేశింపఁబోతివో, తత్ = అప్పుడు. (అస్మిన్ = ఈ), అనలే = అగ్నియనెడు దేవతయందును, అగ్నియనెడు భూతమునందును, మహతీ = గొప్పదైన, దయా = దయ, ఆదృతా = చేయఁబడినదగును. యత్ = ఏలయనగా, అనేన = ఈ, అనలేన = అగ్నిచే, చిరాత్ = చాలకాలమునుండి, అర్థనయాపి = యాచనచేతను, దుర్లభం = లభింపని, అఙ్గం = నీశరీరము, అఙ్గ = ఓప్రియమైనదమయన్తీ! త్వయైవ = నీచేతనే, స్వయం = తనంతట, అర్ప్యతే = ఈయఁబడుచున్నది.

వి॥ ఇచ్చట నలుఁడులభింప నపుడు, అనలగ్రహణ బుద్ధి ననుసరించి యనర్థమునుఁ జెప్పుటవలన విషమాలఙ్కారము.

సమాసములు :

నలోజ్ఝితా : నలేన ఉజ్ఝితా = నలోజ్ఝితా.

దుర్లభం : దుఃఖేన లబ్ధుం శక్యం = దుర్లభం.

భావము :

ఓముగ్ధురాలా! నలుఁడు లభించనందు వలన నీవు అగ్నియందుఁ బ్రవేశించినచో నప్పుడు అనలుఁడనెడి దేవతయందును భూతమునందును గొప్ప దయనుఁ జూపినదాన వయ్యెదవు. ఏల యనగా అనలుడు. అనగా నగ్నిదేవత, నిన్ను చిరకాలమునుండి కోరుచున్నాడు. కావున నతనికి లభింపని నీశరీరము నిప్పుడు నీవు నీ యంతట నర్పించితివో యతడు నిన్ను సజీవముగనే పరిగ్రహించి తనకోరికనుఁ దీర్చుకొనఁగలడు. నీవు నిరాకరించుచున్న యగ్నిని మఱియొకవిధమున నీవే యాదరింపఁగలవు. ॥౪౭॥

శ్లో॥ జితం జితం తత్ఖలు పాశపాణినా
వినా నలం వారి యది ప్రవేక్ష్యసి ।
తదా త్వదాఖ్యాన్ బహిరవ్యసూనసౌ
పయః పతిర్వ్యక్షసి వక్ష్యతే తరామ్॥ ౪౮

ప॥వి॥ జితం । జితం । తత్ । ఖలు । పాశపాణినా । వినా । నలం । వారి । యది । ప్రవేక్ష్యసి । తదా । త్వదాఖ్యాన్ । బహిః । అపి । అసూన్। అసౌ । పయఃపతిః । వక్షసి । వక్ష్యతేతరామ్.

టీక॥ హేముగ్ధే! = ఓముగ్ధా, నలంవినా = నలుడులేక, వారి = ఉదకమును, ప్రవేక్ష్యసియది = ప్రవేశించినచో, అథ = పిదప, పాశపాణినా = పాశాయుధుఁడగువరుణునిచే, జితంజితం = పలుమాఱుజయింపఁబడినట్లే. తదా = ఆజలప్రవేశకాలమందు, అసౌ = ఈవరుణుఁడు, త్వదాఖ్యాన్ = నీపేరుగల్గిన, బహిః = వెలుపలనున్న, అసూనపి = ప్రాణములనుఁ గూడ, వక్షసి = తనయక్కునందు, వక్ష్యతేతరాం = చక్కగామోయఁ గలడు.

సమాసములు :

పాశపాణినా : పాశః పాణౌ యస్య సః పాశపాణిః తేన = పాశపాణినా.

త్వదాఖ్యాన్ : త్వం ఆఖ్యా యేషాం తే = త్వదాఖ్యాః. తాన్ = త్వదాఖ్యాన్.

పయఃపతిః : పయసాం పతిః = పయఃపతిః.

భావము :

ఓముగ్ధా! నలుఁడు లభింపనందు వలన నీవు ఉదకప్రవేశముఁ గావించితివో అప్పుడు జలాధిపతి యగు వరుణుఁడుగూడ, దమయన్తియను పేరు గల్గిన, తన వెలుపలి ప్రాణములను తన ఱొమ్మునఁ బెట్టుకొని చక్కగా మోయఁగలడు. ఇంతకాలము నిన్ను తన యన్తఃకరణమునందు మోసినాడు. ఇప్పుడు నిన్ను తన యక్కున నుంచుకొని బహిరంగముగఁ గూడ మోయఁ గలడు. కాన వరుణదేవుడు దీనిచే నెక్కువ జయమును సాధించినవాఁ డగును. ॥౪౮॥

శ్లో॥ కరిష్యసే యద్యత ఏవ దూషణా
దుపాయమన్యం విదుషీ స్వమృత్యవే।

ప్రియాఽతిథిః స్వేన గతాగృహాన్కథం
న ధర్మరాజం చరితార్థయిష్యసి॥ ౪౯

ప॥వి॥ కరిష్యసే । యది । అతః । ఏవ । దూషణాత్ । ఉపాయమ్।అన్యం । విదుషీ । స్వమృత్యవే । ప్రియాతిథిః । స్వేన । గతా । గృహాన్ । కథం । న । ధర్మరాజం । చరితార్థయిష్యసి.

టీక॥ విదుషీ = పండితురాలవైననీవు, అతఏవ = ఉరిమున్నగు వానిచే ఇన్ద్రాదులకధీనము కావలసి వచ్చునను దోషముచే, స్వమృత్యవే = తనమరణమునకై, అన్యం = మఱియొక, ఉపాయం = ఉపాయమును అనగా నిరశనాదిరూపమైన యుపాయమును, కరిష్యసేయది = చేయఁబోతివో, తదా = అప్పుడు, ప్రియాతిథిః = ప్రియురాలిరూపము నందున్న యతిథివగునీవు, స్వేన = స్వయముగా, గృహాన్ = యమ ధర్మరాజగృహమును, గతా = పొందినదానవై, ధర్మరాజం = యమ ధర్మరాజును, కథం = ఎట్లు, నచరితార్థయిష్యసి = కృతార్థునిఁజేయవు? (తప్పక చేయగలవు).

సమాసములు :

ప్రియాతిథిః : ప్రియా చ సా అతిథిశ్చ = ప్రియాతిథిః.

భావము :

ప్రతిభావంతురాల వైన నీవు: ఉరి మున్నగు నుపాయములచే మరణించినచో నిన్ద్రాదుమున్నగువారి చేతులలోఁ బడవలసి యుండు నను భయముతో, నీ మరణమునకు మఱి యొక యుపాయమును, అనగా నిరశనాదిరూప మైన యుపాయమునుఁ జేసినచో నప్పుడు ప్రియురాలి రూపమున నతిథిగా యముని గృహమున కేగి యతనిని గూఁడ కృతార్థునిఁ జేయఁగలవు. లేదా ప్రియాతిథి యనగా నతిథులను ప్రియముగాఁగల్గిన నీవు యముని యింటి కేగి. యచ్చటనే యతని కతిథిసత్కారము గావించి యతనిని సఫలపఱుపఁ గలవు. ఇదికృతయుగ ధర్మముఃగదా: కృతయుగమున గృహస్థులు, అతిథుల యింటికి అనగా యాచకుల యింటికిఁ బోయి తాము వారిని సత్కరించువారు

గాన నా ధర్మము నీకు దక్కఁగలదు. బ్రతికి నీవు వారికి నలభ్య వైనను, మరణించి వారికి సులభవు కాఁగలవు. ॥౪౯॥

శ్లో॥ నిషేధవేషో విధిరేష తేఽథవా
తవైవ యుక్తా ఖలు వాచి వక్రతా।
విజృమ్భితం యస్య కిల ధ్వనేరిదం
విదగ్ధనారీవదనం తదాకరః ॥ ౫౦

ప॥వి॥ నిషేధవేషః । విధిః । ఏషః । తే । అథ । వా । తవ । ఏవ । యుక్తా । ఖలు । వాచి । వక్రతా । విజృమ్భితం । యస్య । కిల । ధ్వనేః । ఇదం । విదగ్ధనారీవదనం । తదాకరః.

టీక॥ హేవిదగ్ధే=ఓపణ్డితురాలా! తవ=నీయొక్క, ఏషః=ఈ, నిషేధవేషః=ఇన్ద్రాదులు వలదను ఆకారము, విధిః = అఙ్గీకారమేయగుచున్నది. తథాహి=అదియుక్తమే, వాచి=మాటయందు, వక్రతా = చాతుర్యము అనగా వ్యఙ్గ్యోక్తిచాతుర్యము, తవైవ=నీకే, యుక్తాఖలు= యుక్తముగదా. (ఏలయనగా) ఇదం=ఈవక్రవాక్యము అనగా వఞ్చనాచాతుర్యము, యస్య=ఏ, ధ్వనేః=వ్యఞ్జనావృత్తికి, విజృమ్భితంకిల= విజృమ్భణముగదా! విదగ్ధనారీవదనం; విదగ్ధ=నేర్పరులగు, నారీ= స్త్రీలయొక్క, వదనం=మోము, తస్య = ఆధ్వనికి, ఆకరః = స్థానము.

వి॥ నీ వక్రోక్తిచాతురి నీకేఁ దగు నను విశేషార్థమును! నేర్పరి యగు స్త్రీయొక్క వదనము ధ్వనికి స్థానము గదా యను సామాన్యముచే సమర్థించుటవలన అర్థాన్తరన్యాసాలఙ్కారము.

సమాసములు :

నిషేధవేషః : నిషేధస్య వేషః=నిషేధవేషః.

వక్రతా : వక్రస్య భావః=వక్రతా.

విదగ్ధనారీవదనం : విదగ్ధా చ సా నారీ చ=విదగ్ధనారీ. విదగ్ధనార్యాః వదనం=విదగ్ధనారీవదనం.

తదాకరః : తస్య ఆకరః = తదాకరః.

భావము :

ఓదమయన్తీ! నీవుఇన్ద్రాదులను నిషేధించుట మఱియొక విధముగా నఙ్గీకారమే. మాటలయందు నేర్పు నీకే తగినది. ఈ నీ వంచనా చాతుర్యము వ్యఞ్జకవృత్తి యగు ధ్వనికి విజృమ్భణమే. లోకమున నేర్పరు లగు స్త్రీల ముఖము ధ్వనికిఁ బుట్టినిల్లుగదా! అనగా నీవు నీ యఙ్గీకారమునే దృఢపఱచుకొనుటకై యిన్ద్రాదులను నిషేధించెడి నాటకమును వేయుచున్నావు. కావున నిది నిన్ద్రాదులపైని నీకున్న సమ్మతినే దృఢపఱచుచున్నది కాన నిషేధముచే విధియే వ్యఙ్గ్య మగుచున్నది. ॥౨౦॥

శ్లో॥ భ్రమామి తే భైమి ! సరస్వతీరస
ప్రవాహచక్రేషు నిపత్య కత్యదః ।
త్రపామపాకృత్య మనాక్ కురు స్ఫుటం
కృతార్థనీయః కతమః సురోత్తమః ॥ ౨౧

ప॥వి॥ భ్రమామి । తే । భైమి । సరస్వతీరసప్రవాహచక్రేషు । నిపత్య । కత్యదః । త్రపామ్ । అపాకృత్య । మనాక్ । కురు । స్ఫుటం । కృతార్థనీయః । కతమః । సురోత్తమః.

టీక॥ హేభైమి = ఓదమయన్తీ! తే = నీయొక్క, సరస్వతీరసప్రవాహచక్రేషు; సరస్వతీ = వాక్కుయొక్కయు, (సరస్వతీనదియొక్కయు) రస = శృఙ్గారరసముయొక్కయు (జలముయొక్కయు), ప్రవాహ = ప్రవాహముయొక్క, చక్రేషు = వక్రోక్తిరూపములగుమణ్డలము లయందును, పుటభేదములను సుడులయందును, కత్యదః; కతి = ఎన్ని, అదః = ఈచక్రములుగల్గునట్లుగా, నిపత్య = పడి, భ్రమామి = తిరుగుచున్నాను, అనగా భ్రమనుపొందుచున్నాను? కిన్తు = కాని, కతమః = ఏ, సురోత్తమః = దేవతాశ్రేష్ఠుఁడు, కృతార్థనీయః = కృతార్థతనుఁ బొందింప వలయును? అనగా వరింపఁదగిన వాఁడు? ఏతదేవ = దీనినే, త్రపాం = సిగ్గును, అపాకృత్య = వదలి, స్ఫుటంకురు = స్పష్టపఱపుము.

సమాసములు :

సరస్వతీరసప్రవాహచక్రేషు : సరస్వత్యాః రసః = సరస్వతీరసః. సరస్వతీరసస్య ప్రవాహః = సరస్వతీరసప్రవాహః. సరస్వతీరసప్రవాహస్య చక్రాణి = సరస్వతీరసప్రవాహచక్రాణి. తేషు = సరస్వతీరసప్రవాహచక్రేషు.

కత్యదః : కతి అమూని యస్మిన్ కర్మణి తద్యథా భవతి తథా = కత్యదః.

కృతార్థనీయః : కృతార్థయితుం యోగ్యః = కృతార్థనీయః

సురోత్తమః : సురాణాముత్తమః = సురోత్తమః.

భావము :

ఓదమయన్తీ! నీవాక్కులలోని శృఙ్గారరస ప్రవాహములోని వక్రోక్తి మణ్డలములలో (సరస్వతీనదీప్రవాహముయొక్క సుడులలో) పడి ఎన్నియో చక్రము లేర్పడునట్లుగా భ్రమించుచున్నాను. ఇఁక నీ వక్రోక్తులు చాలును. కాని యిన్ద్రాదిదేవతోత్తములలో నెవ్వని నీవు వరించి కృతార్థునిఁగావింతువో సిగ్గును వదలి స్పష్టముఁ గావింపుము. ॥౨౧॥

శ్లో॥ మతః కిమైరావతకుమ్భకైతవ
ప్రగల్భపీనస్తనదిగ్ధవస్తవ ।
సహస్రనేత్రాన్న పృథఙ్ మతే మమ
త్వదఙ్గలక్ష్మీమవగాహితుం క్షమః ॥ ౨౨

ప॥వి॥ మతః । కిం । ఐరావతకుమ్భకైతవప్రగల్భపీనస్తనదిగ్ధవః । తవ । సహస్రనేత్రాత్ । న । పృథక్ । మతే । మమ । త్వదఙ్గలక్ష్మీమ్ । అవగాహితుం । క్షమః.

టీక॥ హేభైమి = ఓదమయన్తీ! ఐరావతకుమ్భకైతవప్రగల్భపీనస్తనదిగ్ధవః; ఐరావత = ఐరావతముయొక్క, కుమ్భ = కుమ్భస్థలములయొక్క, కైతవ = మిషచే, ప్రగల్భ = కఠినములును, పీన = బలసినవియునగు, స్తన = స్తనములుగల్గిన, దిక్ = తూర్పుదెసకు. పతిః = భర్తయగు

నింద్రుఁడు, తవ = నీకు, సమ్మతః కిం = ఇష్టుఁడాయేమి? మమ = నాయొక్క, మతే = అభిప్రాయమునందు, త్వదఙ్గలక్ష్మీం; త్వత్ = నీయొక్క, అఙ్గ = శరీరముయొక్క, లక్ష్మీం = లావణ్యసమ్పదను, అవగాహితుం = బాగుగాగ్రహించుటకు, సహస్రనేత్రాత్ = వేయి కన్నులుగల్గిన యిన్ద్రునికంటె, పృథక్ = వేఱైనవ్యక్తి, క్షమః = సమర్థుఁడు, న = కాఁడు.

వి॥ ప్రాచీదిగధిపతి నీకు సమ్మతుడా యను వాక్యార్థమును, నీ దేహలక్ష్మి నవగాహించుట కతడు తప్ప నితరుఁడు యోగ్యుఁడు కాఁడను వాక్యార్థముచే సమర్థించుటవలన కావ్యలిఙ్గాలఙ్కారము.

సమాసములు :

ఐరావతకుమ్భకైతవప్రగల్భపీనస్తనదిగ్ధవః: ఐరావతస్య కుమ్భః = ఐరావతకుమ్భః. ఐరావతకుమ్భస్య కైతవం = ఐరావతకుంభకైతవమ్. ఐరావతకుంభకైతవేన ప్రగల్భౌ = ఐరావతకుంభకైతవప్రగల్భౌ. ఐరావతకుంభకైతవప్రగల్భౌ చ తౌ పీనౌ చ = ఐరావతకుమ్భకైతవప్రగల్భపీనౌ. ఐరావతకుంభకైతవప్రగల్భపీనౌ స్తనౌ యస్యాస్సా = ఐరావతకుంభకైతవప్రగల్భపీనస్తనా. ఐరావతకుంభకైతవప్రగల్భపీనస్తనా చ సా దిక్చ = ఐరావతకుమ్భకైతవప్రగల్భపీనస్తనదిక్. ఐరావతకుమ్భకైతవప్రగల్భపీనస్తనదిశః ధవః = ఐరావతకుమ్భకైతవప్రగల్భపీనస్తనదిగ్ధవః.

సహస్రనేత్రాత్ : సహస్రాణి నేత్రాణి యస్య సః = సహస్రనేత్రః. తస్మాత్ = సహస్రనేత్రాత్.

త్వదఙ్గలక్ష్మీమ్ : తవ అఙ్గం = త్వదఙ్గం. త్వదఙ్గస్య లక్ష్మీః = త్వదఙ్గలక్ష్మీః. తాం = త్వదఙ్గలక్ష్మీమ్.

భావము :

ఐరావతముయొక్క కుంభస్థలము లనెడి వ్యాజముతో కఠినమైన స్తనములు గల ప్రాగ్దిక్కునకు; పరిపాలకుడైన యింద్రుడు నీకు సమ్మతుఁడా? నాయభిప్రాయమున నీ శరీరసౌన్దర్యమునవగాహించుటకు వేయి కన్నులు గల యిన్ద్రుడు తప్ప మఱియొకడు అర్హుఁడు కాఁడు, ॥౫౨॥

శ్లో॥ ప్రసీద తస్మిన్ దమయన్తి సంతతం
త్వదఙ్గసఙ్గప్రభవైర్జగత్ప్రభుః।
పులోమజాలోచనతీక్ష్ణ కణ్టకై
స్తనుం ఘనామాతనుతాం స కణ్టకైః॥ ౫౩

ప॥వి॥ ప్రసీద । తస్మిన్ । దమయన్తి । సంతతం । త్వదఙ్గసఙ్గప్రభవైః । జగత్ప్రభుః । పులోమజాలోచన తీక్ష్ణకణ్టకైః । తనుం । ఘనాం । ఆతనుతాం ।సః । కణ్టకైః.

టీక॥ హేదమయన్తి! = ఓ దమయన్తీ, తస్మై = ఆ యింద్రునికొఱకు, ప్రసీద = ప్రసన్నురాలవుకమ్ము. జగత్ప్రభుః = ప్రపంచప్రభువైన యా యింద్రుఁడు, సన్తతం= ఎల్లప్పుడు, తనుం = తనశరీరమును, త్వదఙ్గసఙ్గప్రభవైః; త్వదఙ్గ = నీశరీరముయొక్క, సఙ్గ = సమ్బన్ధముచే, ప్రభవైః = ఉత్పన్నములైన, (కావుననే) పులోమజాలోచన తీక్ష్ణకణ్టకైః; పులోమజా = శచీదేవియొక్క, లోచన = నేత్రములకు, తీక్ష్ణ = తీవ్రములైన, కణ్టకైః = ముండ్లైన, (బాధించెడి సవతి యొక్క చేష్టలనెడి) కణ్టకైః = పులకములచే, ఘనాం = దట్టముగా, ఆతనుతాం = చేయునుగత.

వి॥ పులకములను కణ్టకములుగా రూపించుట వలన రూపకము.

సమాసములు:

త్వదఙ్గ సఙ్గ ప్రభవైః : తవ అఙ్గం = త్వదఙ్గం. త్వదఙ్గస్య సఙ్గః = త్వదఙ్గసఙ్గః.త్వదఙ్గస్యసఙ్గాత్ ప్రభవాః = త్వదఙ్గసఙ్గప్రభవాః. తైః = త్వదఙ్గసఙ్గప్రభవైః.

జగత్ప్రభుః: జగతాం ప్రభుః = జగత్ప్రభుః.

పులోమజాలోచనకణ్టకైః : పులోమజాయాః లోచనే = పులోమజాలోచనే. పులోమజాలోచనయోః కణ్టకాః = పులోమజాలోచనకణ్టకాః. తైః = పులోమజాలోచనకణ్టకైః.

భావము :

ఓదమయస్త్రీ! ఆయిన్ద్రునికి బ్రసన్నురాలవుకమ్ము. ఆజగత్ప్రభువైన యింద్రుఁడు తన శరీరమును, నీ శరీరసంబంధముచేఁ గల్గినవియు, శచీదేవి కనులకు ముఁడ్లవంటియు నగు పులకములచే దట్టముఁ గావింపనిమ్ము అనగా నీవు శచికి సపతివి కమ్ము. అతని శరీరమునందు గల్గిన పులకములు శచీదేవిని వేధించెడివిగ నుండును గాత. ॥౫౩॥

శ్లో॥ అబోధి తత్త్వం దహనేఽనురజ్యసే
స్వయం ఖలు క్షత్రియగోత్ర జన్మనః ।
వినా తమోజస్వినమన్యతః కథం
మనోరథస్తే వలతే విలాసిని ॥ ౫౪

ప॥వి॥ అబోధి । తత్త్వం । దహనే । అనురజ్యసే। స్వయం। ఖలు । క్షత్రియగోత్రజన్మనః । వినా । తమ్ । ఓజస్వినమ్ । అన్యతః । కథం । మనోరథః । తే । వలతే । విలాసిని.

టీక॥ హే విలాసిని! = ఓ విలాసవతి! తత్త్వం = వాస్తవము ఆనగా నీమనోరథము, అబోధి = తెలియఁబడినది. (అదేమనగా) స్వయం = నీవు, దహనే = అగ్నియందు, అనురజ్యసే = అనురక్తురాలవగు చున్నావు. ఏల యనగా, క్షత్రియగోత్రజన్మనః; క్షత్రియగోత్ర = క్షత్రియవంశము నందు, జన్మనః = జననమందిన నీయొక్క, మనోరథః = కోరిక, ఓజస్వినం = తేజోవంతుఁడగు, తం = ఆయగ్నిని, వినా = కాకుండ, అన్యత = మఱియొకచోట, కథం = ఎట్లు, వలతే = ప్రవర్తించును. (ఏవిధముగను ప్రవర్తింపదు).

వి॥ నీకు నగ్నియం దనురాగ మున్నదని చెప్పి, దానిని క్షత్రియవంశమున జన్మించుటచే ఓజస్విని యగు స్త్రీకి నోజస్వి యగు నగ్నియందు తప్ప మఱొక్కచోట మనోరథ మెట్లేర్పడు నను వాక్యార్థముచే సమర్థించుట వలన కావ్యలిఙ్గాలఙ్కారము.

సమాసములు :

క్షత్రియగోత్రజన్మనః : క్షత్రియస్యగోత్రం = క్షత్రియగోత్రం. క్షత్రియగోత్రే జన్మ యస్యాఃసా = క్షత్రియగోత్రజన్మా. తస్యాః = క్షత్రియగోత్రజన్మనః.

ఓజస్వినమ్ : ఓజః అస్య అ స్తీతి = ఓజస్వీ. తం = ఓజస్వినమ్.

భావము :

ఓదమయ న్తీః మనస్సులోని వాస్తవస్థితి తెలిసినది. అదేదనగా – నీవు అగ్నిదేవుని వలచుచున్నావు. క్షత్రియజాతియందు జన్మించిన నీయొక్క మనోరథము, క్షత్రియజాతి వలె నోజస్సు గల్గిన యగ్నియందు తప్ప మఱొకచోట నెట్లు ప్రవర్తించునుః ఏవిధముగను ప్రవర్తించదు; ఓజస్సు గల స్త్రీ ఓజస్సు గలవానినే వలచును గాని తక్కినవానిని వలచదు గదా. ॥౨౪॥

శ్లో॥ త్వయైకపత్న్యా తనుతాపశఙ్కయా
తతో నివర్త్యం న మనః కథం చ న ।
హిమోపమా తత్ర పరీక్షణక్షణే
సతీషు వృత్తిః శతశో నిరూపితా॥ ౨౫

ప॥వి॥ త్వయా । ఏకపత్న్యా । తనుతాపశఙ్కయా । తతః । నివర్త్యం । న । మనః । కథం । చన । హిమోపమా । తత్ర । పరీక్షణక్షణే । సతీషు । వృత్తిః । శతశః । నిరూపితా.

టీక॥ ఏకపత్న్యాః = ఒక్క భర్తయందే వ్రతము గల్గిన, త్వయా = నీచేత, తనుతాపశఙ్కయా; తనుతాప = దేహతాపమును గల్గించునను, శఙ్కయా = సందేహముచేత, కథంచన = ఏవిధముగను, తతః = ఆయగ్నినుండి, మనః = మనస్సు, ననివర్త్యం = మఱలింపఁదగనిది. తస్య = ఆయగ్నికి, పరీక్షణక్షణే = పాతివ్రత్యపరీక్షా సమయమందు, సతీషు = పతివ్రతల యందు, హిమోపమా; హిమ = మంచుతో, ఉపమా = సామ్యము గల,

వృత్తిః = వృత్తి, శతశః = పెక్కుమారులు, నిరూపితా = నిరూపింప బడినది.

వి॥ నీ దేహము నగ్ని తపింపఁజేయు నను భయముచే నగ్నినుండి నీ చిత్తమును మఱలింపకుము అను వాక్యార్థమును, ఏకపత్నీపదార్థముచే సమర్థించుటవలన కావ్యలిఙ్గము.

సతుల పరీక్షలో నగ్నియొక్క వృత్తి మంచుతో సాటి యైనదను వాక్యార్థము, ఏకపత్నీ పదార్థమును సమర్థింపఁ బడుటవలన నిదియు కావ్యలిఙ్గము. ఈ రెంటికి నిందు సఙ్కరము.

సమాసములు :

ఏకః పతిః యస్యాస్సా = ఏకపత్నీ. తయా = ఏకపత్న్యా.

తనుతాపశఙ్కయా : తనోస్తాపః = తనుతాపః. తనుతాపాత్ శఙ్కా = తనుతాపశఙ్కా. తయా = తనుతాపశఙ్కయా.

హిమోపమా : హిమేన ఉపమా యస్యాస్సా = హిమోపమా.

పరీక్షణక్షణే : పరీక్షణస్య క్షణః = పరీక్షణక్షణః. తస్మిన్ = పరీక్షణక్షణే.

భావము :

పతివ్రత యగు నీవు, అగ్నిదేవుఁడు నీ శరీరమునుఁ దపింపఁజేయు నని భయపడి నీ మనస్సు నతనినుండి మఱల్చవలదు. ఏలయనగా సతుల పరీక్షఁ జేయు సమయమునం దగ్నిదేవుడు మంచువలె చల్లగనేయుండును. కాన నాతని వరించుటచే నీకు శరీరము కాలు నను భయ ముండ నవసరము లేదు. ॥౨౫॥

శ్లో॥ స ధర్మరాజః ఖలు ధర్మశీలయా
త్వయాఽస్తి చిత్తాఽతిథితామవాపితః ।
మమాఽపి సాధు ప్రతిభాత్యయం క్రమః
చకాస్తి యోగ్యేన హి యోగ్యసఙ్గమః॥ ౨౬

ప॥వి॥ సః । ధర్మరాజః । ఖలు । ధర్మశీలయా । త్వయా । అస్తి । చిత్తాతిథితామ్ । అవాపితః । మమ । అపి । సాధు । ప్రతిభాతి । అయం । క్రమః । చకాస్తి । యోగ్యేన । హి । యోగ్యసఙ్గమః.

టీక॥ అథవా = లేదా, సః = ఆప్రసిద్ధమైన, ధర్మరాజః = యముఁడు, ధర్మశీలయా = ధర్మస్వభావముగల, త్వయా = నీచేత, చిత్తాతిథితాం = చిత్తమునకు గోచరుడుగ నుండుటను, అవాపితఃఖలు = పొందింపఁబడెనుగదా. మమాఽపి = నాకును, అయంక్రమః = ఈక్రమము, సాధు = చక్కఁగా, ప్రతిభాతి = స్ఫురించుచున్నది. తథాహి = అదియుక్తమే. యోగ్యేనసహ = యోగ్యునితోఁడ, యోగ్యసఙ్గమః = యోగ్యునకుకలయిక, చకాస్తి = ప్రకాశించుచున్నది.

వి॥ నీవు యముని నీ మనస్సునకు గోచరుని గావించుకొనుట యుక్తమను విశేషమగు నర్థము యోగ్యులతో యోగ్యసమాగమము శోభించు ననుసామాన్యముతో సమర్థించుటవలన నర్థాన్తరన్యాసాలఙ్కారము.

సమాసములు :

ధర్మరాజః : ధర్మస్య రాజా = ధర్మరాజః.

ధర్మశీలయా : ధర్మబద్ధం శీలం యస్యాస్సా = ధర్మశీలా. తయా = ధర్మశీలయా.

లేదా

ధర్మే శీలం యస్యాస్సా = ధర్మశీలా. తయా = ధర్మశీలయా.

చిత్తాతిథితామ్ : చిత్తస్యఅతిథిః = చిత్తాతిథిః. చిత్తాతిథేర్భావః = చిత్తాతిథితా. తామ్ = చిత్తాతిథితామ్.

యోగ్యసఙ్గమః : యోగ్యస్య సఙ్గమః = యోగ్యసఙ్గమః.

భావము :

లేదా, ఆధర్మరాజైన యముని ధర్మప్రవృత్తి గల్గిన నీవు, నీ మనస్సునకు గోచరింపఁజేసుకొంటివా ? అనగా నీవు యముని వలచితివా? అట్లగుచో

నది శ్రేష్ఠమే. నాకును నిది మెచ్చఁదగినదిగనే స్ఫురించుచున్నది. లోకమునందు యోగ్యునకు యోగ్యునితోఁడ సంబంధ మెప్పుడును శోభించును. ఏల యనగా మీరుభయులును ధార్మికులే గదా. ॥౫౬॥

శ్లో॥ అజాతవిచ్ఛేదలవైః స్మరోత్సవై
రగస్త్యభాసా దిశి నిర్మలత్విషి ।
ధుతావధిం కాల మమృత్యుశఙ్కితా
నిమేషవత్తేన నయస్వ కేలిభిః॥ ౫౭

ప॥వి॥ అజాత విచ్ఛేదలవైః । స్మరోత్సవైః । అగస్త్యభాసా దిశి । నిర్మలత్విషి । ధుతావధిం । కాలమ్ । అమృత్యుశఙ్కితా । నిమేషవత్ । తేన । నయస్వ । కేలిభిః.

టీక॥ (హే భైమి = ఓదమయన్తీ!) అగస్త్యభాసా = అగస్త్యనక్షత్రము యొక్క కాంతిచే, నిర్మలత్విషి = నిర్మలమగు దీప్తిగల్గిన, దిశి = దక్షిణదిక్కునందు, తేన = ఆ యమునితో, అమృత్యుశఙ్కితా = మరణభయములేనిదానవై, అజాతవిచ్ఛేదలవైః; అజాత = సంభవింపని, విచ్ఛేద = విఘ్నములయొక్క, లవైః = లేశములు గల్గిన, అనగా విఘ్నములులేని, స్మరోత్సవైః = సమ్భోగములనెడి, కేళిభిః = వినోదములతో, ధుతావధిం; ధుత = తొలగింపఁబడిన, అవధిం = అంతముగల్గిన, కాలం = కాలమును, అనగా, అనన్తమైనకాలమును, నిమేషవత్ = తెప్పపాటువలె, నయస్వ = కడపుము.

సమాసములు :

అజాతవిచ్ఛేదలవైః : న జాతః = అజాతః. విచ్ఛేదస్య లవః = విచ్ఛేదలవః అజాతః విచ్ఛేదలవః యేషాంతే = అజాతవిచ్ఛేదలవాః. తైః = అజాతవిచ్ఛేదలవైః.

స్మరోత్సవైః : స్మరస్య ఉత్సవాః = స్మరోత్సవాః. తైః = స్మరోత్సవైః.

అగస్త్యభాసా : అగస్త్యస్య భాః = అగస్త్యభాః. తయా = అగస్త్యభాసా.

నిర్మలత్విషి : నిర్మలా త్విట్ యస్యాస్సా = నిర్మలత్విట్. తస్యాం = నిర్మలత్విషి.

ధుతావధిం : ధుతః అవధిః యస్య సః = ధుతావధిః. తామ్ = ధుతావధిం.

అమృత్యుశఙ్కితా : మృత్యోః శఙ్కితం = మృత్యుశఙ్కితం; అవిద్యమానం మృత్యుశఙ్కితం యస్యాస్సా = అమృత్యుశఙ్కితా.

భావము :

ఓదమయన్తీ! దక్షిణదిక్కున నగస్త్య నక్షత్రము వెలుగుచుండును. దాని వలన నిర్మలమైన వెలుగు గల్గిన యా దిక్కునందు యమధర్మరాజుతోఁడ మరణభయము లేక నిర్విఘ్నముగా సమ్భోగవినోదములతో, ననన్త కాలమును రెప్పపాటుతో సమానముగాఁ గడపుము. మఱి యొకని వరించినచో నిట్టి సౌభాగ్యము నీకు దుర్లభమగును. ॥౫౭॥

శ్లో॥ శిరీషమృద్వీ వరుణం కిమీహసే
పయః ప్రకృత్యా మృదువర్గవాసవమ్ ।
విహాయ సర్వాన్ వృణుతే స్మ కిన్న సా
నిశాఽపి శీతాంశుమనేన హేతునా ॥ ౫౮

ప॥వి॥ శిరీషమృద్వీ । వరుణం । కిమ్ । ఈహసే । పయఃప్రకృత్యా । మృదువర్గవాసవమ్ । విహాయ । సర్వాన్ । వృణుతే । స్మ । కిం । న । సా । నిశా । అపి । శీతాంశుమ్ । అనేన । హేతునా.

టీక॥ అథవా = లేదా, శిరీషమృద్వీ = దిరిసెనపూవువలెమెత్తనైన, త్వం = నీవు, పయఃప్రకృత్యా = నీటియొక్క ప్రకృతిచే, లేదా జలస్వభావముచే, మృదువర్గవాసవమ్; మృదువర్గ = మెత్తనివస్తువులలో, వాసవం = శ్రేష్ఠుఁడైన, వరుణం = వరుణుని, ఈహసేకిం = కోరుచున్నావాయేమి? అదిగూడఁదగినదే, తథాహి = అదియుక్తమే. సా = ఆమెత్తని స్వభావముగల, నిశాఽపి = రాత్రియు, అనేన = ఈ, హేతునా =

కారణముచే అనగాఁ చల్లదనము లేదా మెత్తఁదనమను కారణముచే, సర్వాన్ = తీక్షములైనవానినన్నింటిని, విహాయ = వదలి, శీతాంశుం = చన్ద్రుని, నవృణుతేస్మకిం = వరించుటలేదా యేమిః.

వి॥ దిరిసెన **పూవు** వలె మెత్తని శరీరము గల దమయన్తి వరుణునిఁ గోరుచున్న దను వాక్యార్థమునకును రాత్రి చన్ద్రునే వరించు నను వాక్యార్థమునకును బింబప్రతి బింబభావాపన్న మగు సామ్యముఁ జెప్పుటవలన దృష్టాన్తాలఙ్కారము.

సమాసములు :

శిరీషమృద్వీ : శిరీషవత్ మృద్వీ = శిరీషమృద్వీ.

పయఃప్రకృత్యా : పయసః ప్రకృతిః = పయఃప్రకృతిః తయా = పయఃప్రకృత్యా.

మృదువర్గవాసవమ్ : మృదూనాం వర్గః = మృదువర్గః. మృదువర్గస్య వాసవః = మృదువర్గవాసవః. తమ్ = మృదువర్గవాసవమ్.

భావము :

దిరిసెన**పూవు** వలె మెత్తని యొడలు గల నీవు జలస్వభావముచేత నట్టి మెత్తని శరీరము గల్గిన వరుణుని వలతువా? **ఆతడు** మెత్తని వస్తువులలో శ్రేష్ఠుఁడు కాన నతడు నీకు మెత్తఁదనమున తగియున్నాఁడు. కాన వానిని వలచుట యుక్తమే. కావుననే రాత్రిసున్దరి కఠినపదార్థముల నన్నింటిని వీడి చల్లదనమును మెత్తఁదనమునుఁ గల్గిన చన్ద్రునే వలచుచున్నది. ॥౨౮॥

శ్లో॥ అసేవి యస్త్యక్తదివా దివానిశం
శ్రియః ప్రియేణానణురామణీయకః।
సహోఽమునా తత్ర పయః పయోనిధౌ
కృశోదరి! క్రీడ యథామనోరథమ్॥ ౨౯

ప॥వి॥ అసేవి । యః । త్యక్తదివా । దివానిశం । శ్రియః । ప్రియేణ । అనణురామణీయకః । సహ । అమునా । తత్ర । పయఃపయోనిధౌ । కృశోదరి! । క్రీడ । యథామనోరథమ్.

టీక॥ హేకృశోదరి = కృశించినయుదరముగలదానా! అనణురామణీయకః, అనణు = అధికమైన, రామణీయకః = అందముగల్గిన, యః = ఏ, పయఃపయోనిధిః = పాలసముద్రము, త్యక్తదివా; త్యక్త = విడువఁబడిన, దివా = స్వర్గముగల్గిన, శ్రియః = లక్ష్మికి, ప్రియేణ = ప్రియుడైన విష్ణువుతో, దివానిశం = పగలురాత్రి, అసేవి = సేవింపఁబడినది, తత్ర = ఆసాగరమందు, అమునాసహ = ఈ వరుణునితోఁడ, యథా మనోరథం = యథేచ్ఛగా, క్రీడ = క్రీడింపుము.

సమాసములు :

త్యక్తదివా : త్యక్తా ద్యౌః యేన సః = త్యక్తద్యౌః. తేన = త్యక్తదివా.

అనణురామణీయకః : రమణీయస్య భావః = రామణీయకం. అనణు రామణీయకం యస్య సః = అనణురామణీయకః.

పయఃపయోనిధౌ : పయసాం నిధిః = పయోనిధిః. పయసాం పయోనిధిః = పయః పయోనిధిః. తస్మిన్ = పయఃపయోనిధౌ.

హేకృశోదరి : కృశం ఉదరం యస్యాస్సా = కృశోదరీ. తస్యాః సమ్బుద్ధిః = హేకృశోదరి ।

యథామనోరథమ్ : మనోరథమనతిక్రమ్య = యథా మనోరథమ్.

భావము :

ఓకృశోదరీ! గొప్ప సౌన్దర్యము గల పాలకడలి స్వర్గమును వీడిన లక్ష్మీపతితో రేయింబవలు శయనమునకై యుపయోగింపఁబడినది. అట్టి పాల్కడలి యందు వరుణునితోఁడ యథేచ్ఛగా లక్ష్మీనారాయణులవలె క్రీడలతో సుఖించుము ॥౫౯॥

శ్లో॥ ఇతి స్ఫుటం తద్వచసస్తదాదరాత్
సురస్పృహారోప విడమ్బనాదపి ।

కరాఙ్కసుప్తైకకపోల కర్ణయా
శ్రుతఞ్చ తద్భాషితమశ్రుతఞ్చ తత్॥ ౬౦

ప॥వి॥ ఇతి । స్ఫుటం।తద్వచసః। తదాదరాత్। సు రస్పృహారోపవిడమ్బనాత్। అపి । కరాఙ్కసుప్తైకవపోలకర్ణయా । శ్రుతం । చ । తద్భాషితమ్ । అశ్రుతం । చ । తత్.

టీక॥ ఇతి = ఇట్లు, స్ఫుటం = స్పష్టమైన, తత్ = పూర్వోక్తమైన, తద్వచసః = నలుని వచనముయొక్క, ఆదరాత్ = ఆదరమువలన, సురస్పృహారోపవిడమ్బనాదపి; సుర = ఇన్ద్రాదిదేవతలయందలి, స్పృహా = అభిలాషయొక్క, ఆరోప = ఆరోపమనెడి, విడమ్బనాత్ = పరిహాసమువలనను, కరాఙ్కసుప్తైకకపోలకర్ణయా; కరాఙ్క = హస్తముయొక్క యొడియందు, సుప్త = నిద్రించిన, ఏక = ఒక, కపోల = కణతయు, కర్ణయా = చెవియుఁగల్గిన,తయా = దమయన్తిచే, శ్రుతం = వినఁబడినది, అశ్రుతఞ్చ = వినఁబడనులేదు.

వి॥ నలుని యందలి యాదరముచేత వినుటను. దిక్పాలురయందలి పరిహాసముచే వినకపోవుటను క్రమముగాఁ జెప్పుటవలన యథాసంఖ్యాలఙ్కారము.

సమాసములు :

తదాదరాత్ : తస్మిన్ ఆదరః = తదాదరః. తస్మాత్ = తదాదరాత్.

సురస్పృహారోపవిడమ్బనాత్ : సురేషు స్పృహా = సురస్పృహా. సురస్పృహాయాఃఆరోపః = సురస్పృహారోపః. సురస్పృహారోప ఏవ విడమ్బనం = సురస్పృహారోపవిడమ్బనం. తస్మాత్ = సురస్పృహారోపవిడమ్బనాత్.

కరాఙ్కసుప్తైకకపోలకర్ణయా : కరస్య అఙ్కః = కరాఙ్కః. కరాఙ్కే సుప్తం = కరాఙ్కసుప్తం. కపోలశ్చ కర్ణశ్చ = కపోలకర్ణం. ఏకం చ తత్ కపోలకర్ణం చ = ఏకకపోలకర్ణం. కరాఙ్కసుప్తం ఏకకపోల

కర్ణం యస్యాస్సా=కరాఙ్కన్యస్తైకకపోలకర్ణా. తయా = కరాఙ్కన్యస్తైకకపోలకర్ణయా.

సమాసములు :

తద్భాషితం : తస్య భాషితం=తద్భాషితమ్.

అశ్రుతం : న శ్రుతం=అశ్రుతం.

భావము :

ఇట్లు స్పష్ట మగు నర్థము గల్గిన నలుని వాక్యమును నతని మాట యందలి యాదరముతోఁడను ననగా ననురాగముతోఁడను, దేవేన్ద్రాదులయందు, కృత్రిమాభిలాష ప్రదర్శన మను పరిహాసముతోడను, దమయంతి తన చేతి యందు నొక కపోలమును నొక కర్ణము నుంచుకొనినదై వినినది. దేవేన్ద్రాదుల యందలి విడమ్బనముచే మఱియొక చెవితో వినలేదు. చింత వలన నొక కపోలమును, జేతియందుంచుకొనినది. ॥౬౦॥

శ్లో॥ చిరాదనధ్యాయమవాఙ్ముఖీ ముఖే
తతః స్మ సా వాసయతే దమస్వసా।
కృతాయతశ్వాసవిమోక్షణాథ తం
క్షణాద్బభాషే కరుణం విచక్షణా॥ ౬౧

ప॥వి॥ చిరాత్ । అనధ్యాయమ్ । అవాఙ్ముఖీ । ముఖే । తతః । స్మ । సా । వాసయతే । దమస్వసా । కృతాయతశ్వాసవిమోక్షణ । అథ । తం । క్షణాత్ । బభాషే । కరుణం । విచక్షణా.

టీక॥ తతః = నల వాక్యమును వినిన పిదప, సా = ఆ, దమస్వసా = దముని చెల్లలైన దమయన్తి, అవాఙ్ముఖీ = చింతచేఁ దలవంచినదై, ముఖే = నోటియందు, చిరాత్ = చాలాకాలము, అనధ్యాయం = మౌనమును, వాసయతేస్మ = నెలకొల్పుకొనినది అనగా వహించినది. కిన్తు = కాని, విచక్షణా = వాక్కౌశలముగలదైన దమయన్తి, కృతాయతశ్వాసవిమోక్షణా; కృత = చేయఁబడి, ఆయత = దీర్ఘమైన,

శ్వాస విమోక్షణా = నిట్టూర్పును వదలినదై, తం = ఆ నలుని, క్షణాత్ = క్షణమాగి, కరుణం = దీనముగా, బభాషే = మాట్లాడినది.

వి॥ మౌనము, శ్వాస అవాఙ్ముఖత్వము మున్నగునవి చింతవలనఁగల్గు నను భావములు.

సమాసములు :

అనధ్యాయం : న అధ్యాయః = అనధ్యాయః. తమ్ = అనధ్యాయం.

అవాఙ్ముఖీ : అవాక్ ముఖం యస్యాసా = అవాఙ్ముఖీ.

దమస్వసా : దమస్య స్వసా = దమస్వసా.

కృతాయతశ్వాసవిమోక్షణా : ఆయతశ్చాసౌ శ్వాసశ్చ = ఆయత శ్వాసః. ఆయతశ్వాసస్యవిమోక్షణం = ఆయతశ్వాసవిమోక్షణం. కృతం ఆయత శ్వాసవిమోక్షణం యయా సా = కృతాయతశ్వాసవిమోక్షణా.

భావము :

నలుని మాటను వినిన పిదప దమయన్తి చింతవలన తలను వాల్చుకొనినదై చాలకాలము మౌనము వహించినది. కాని వాక్కౌశలము గల యామె దీర్ఘమైన నిట్టూర్పును విడచి క్షణమాగి యా నలునితో దీనముగా మాట్లాడఁ జొచ్చినది. ॥౬౦॥

శ్లో॥ విభిన్దతా దుష్కృతినీం మమ శ్రుతిం
దిగిన్ద్రదుర్వాచికసూచిసఞ్చయైః ।
ప్రయాతజీవామివ మాం ప్రతి స్ఫుటం
కృతం త్వయాప్యన్తకదూతతోచితమ్॥ ౬౧

ప॥వి॥ విభిన్దతా । దుష్కృతినీం । మమ । శ్రుతిం । దిగిన్ద్రదుర్వాచకసూచిసఞ్చయైః । ప్రయాతజీవామ్ । ఇవ । మాం । ప్రతి । స్ఫుటం । కృతం । త్వయా । అపి । అన్తకదూతతోచితమ్.

టీక॥ దుష్కృతినీం = పాపిష్ఠియైనట్టి, మమ = నాయొక్క, శ్రుతిం = చెవిని, దిగిన్ద్ర దుర్వాచకసూచిసఞ్చయైః; దిగిన్ద్ర = దిక్పాలురయొక్క, దుర్వాచక = దుష్టసన్దేశములను, సూచి = సూదులయొక్క,

సఞ్చయైః = సమూహములచే, విభిన్దతా = గ్రుచ్చుచున్న, త్వయాఽపి = నీ చేతను, ప్రయాతజీవామివ; ప్రయాత=వెళ్లిపోయిన, జీవామివ=జీవముఁగల్గిన దానివలెనున్న, మాంప్రతి=నన్నుఁగూర్చి, స్ఫుటం=స్పష్టముగా, అన్తకదూతతోచితమ్;అన్తకదూతతా=యముని దూత్యమునకు, ఉచితం=తగినది, కృతం=చేయఁబడినది.

సమాసములు :

దిగిన్ద్రదుర్వాచిక సూచిసఞ్చయైః : దిశామిన్ద్రాః=దిగిన్ద్రాః. దిగిన్ద్రాణాందుర్వాచికాని=దిగిన్ద్రదుర్వాచికాని. దిగిన్ద్రదుర్వాచికాన్యేవసూచయః=దిగిన్ద్రదుర్వాచికసూచయః. దిగిన్ద్రదుర్వాచికసూచీనాం సఞ్చయాః = దిగిన్ద్రదుర్వాచికసూచిసఞ్చయాః. తైః = దిగిన్ద్రదుర్వాచిక సూచిసఞ్చయైః.

ప్రయాతజీవామ్ : ప్రయాతః జీవః యస్యాస్సా = ప్రయాతజీవా. తామ్=ప్రయాతజీవాం.

అన్తకదూతతోచితమ్ : అన్తకస్య దూతః = అన్తకదూతః. అన్తకదూతస్య భావః=అన్తకదూతతా. అన్తకదూత తాయాః ఉచితమ్ = అన్తకదూతతోచితం.

భావము :

నా పాపిష్ఠి చెవ్వును దిక్పాలకులయొక్క, దుష్టసన్దేశములను సూదులచే గ్రుచ్చుచున్న నీచేత, జీవము తొలగిన ప్రేతవలె నున్న నాకు యముని దూత్యమునకుఁ దగిన కార్యము చేయఁబడినదేగాని మఱి యొండు చేయఁబడలేదు. పతివ్రతలకు పరపురుషవార్త కూడ యమయాతనతో సమాన మైనది. యముని దూత హింసించునుఁ గాని సుఖపఱచదు గదా! ॥౬౨॥

శ్లో॥ త్వదాస్య నిర్యన్మదలీక దుర్యశో
మసీమయత్వాల్లిపిరూపభాగివ ।
శ్రుతిం మమాఽఽవిశ్య భవద్దురక్షరం
సృజత్యదః కీటవదుత్కటా రుజః ॥ ౬౩

ప॥వి॥ త్వదాస్యనిర్యన్మదలీకదుర్యశోమసీమయత్వాత్ । లిపిరూపభాక్ । ఇవ। శ్రుతిం । మమ । ఆవిశ్య । భవద్దురక్షరం। సృజతి । అదః । కీటవత్। ఉత్కటాః । రుజః.

టీక॥ త్వదాస్య = నీ ముఖమునుండి, నిర్యత్ = వెలువడుచున్న, మత్ = నా యొక్క, అలీక = అసత్యమైన, దుర్యశః = అపకీర్తియనెడి, మసీ = సిరాయొక్క, మయత్వాత్ = రూపముగనుండుటవలన, లిపిరూపభాగివ = లిపిరూపమును బొందినదో యనునట్లున్న, అదః = ఈ, భవద్దురక్షరం; భవత్ = నీయొక్క, దురక్షరం = దుష్టవాక్యము, కీటవత్ = పురుగు వలె, మమ = నాయొక్క, శ్రుతిం = చెవిని, ఆవిశ్య = ప్రవేశించి, ఉత్కటాః = అధికములైన, రుజః = బాధలను, సృజతి = కల్గించుచున్నది.

వి॥ అలీకమును అపకీర్తిగను, అపకీర్తిని సిరాగాను రూపించుట వలన రూపకము.

దుష్టవాక్యమును లిప్యక్షరముగా సంభావించుటవలన నుత్ప్రేక్ష. దుష్టవాక్యమును పురుగుతోఁ బోల్చుటవల ఉపమ. పై రూపకోత్ప్రేక్షలతోనుపమ సఙ్కీర్ణము.

సమాసములు :

త్వదాస్యనిర్యన్మదలీకదుర్యశోమసీమయత్వాత్ : తవ ఆస్యం = త్వదాస్యం. త్వదాస్యాత్ నిర్యత్ = త్వదాస్యనిర్యత్. మమఅలీకం = మదలీకం. త్వదాస్యనిర్యచ్చ తత్ మదలీకం చ = త్వదాస్యనిర్యన్మదలీకం. త్వదాస్యనిర్యన్మదలీక మేవ దుర్యశః = త్వదాస్యనిర్యన్మదలీకదుర్యశః. త్వదాస్యనిర్యన్మదలీకదుర్యశ ఏవమసీ = త్వదాస్యనిర్యన్మదలీకదుర్యశోమసీ. త్వదాస్యనిర్యన్మదలీకదుర్యశోమస్యాః వికారః = త్వదాస్యనిర్యన్మదలీకదుర్యశోమసీమయః. త్వదాస్యనిర్యన్మదలీకదుర్యశోమసీమయస్యభావః = త్వదాస్యనిర్యన్మదలీకదుర్యశోమసీమయత్వం. తస్మాత్ = త్వదాస్యనిర్యన్మదలీకదుర్యశోమసీమయత్వాత్.

లిపిరూపభాక్ : లిపేః రూపం = లిపిరూపం. లిపిరూపం భజతీతి = లిపిరూపభాక్.

కీటవత్ : కీటఇవ = కీటవత్.

భవదక్షరమ్ : భవతః అక్షరం = భవదక్షరం.

భావము :

నీ నోటినుండి వెల్వడిన ఇన్ద్రాద్యనురాగము నా యందలి యసత్యరూపమైన యపకీర్తి సిరాగా నేర్పడినది. ఆ యపకీర్తియనెడి సిరాతో వ్రాయఁబడిన లిప్యక్షరమో యనునట్లుండిన నీ దుర్వాక్యమను పురుగు నా చెవినిఁ బ్రవేశించినదై యధికమైన బాధనుఁ గల్గించుచున్నది. ఇన్ద్రాదులపైన నా కనురాగమున్నట్లు, నీ నోటినుండి వచ్చిన వాక్యముచే నాకు లేని యపకీర్తి వాటిల్లినది. అపకీర్తి నలుపుకాన సిరా వలె నున్నది. ఆ సిరాతో వ్రాయఁబడిన లిప్యక్షరమో యన్నట్లు నీ నోటినుండి వచ్చిన దుర్వాక్య మున్నది. ఆ వాక్యమే పురుగు వలె నా చెవిని దూరి నాకు మిక్కుట మైన బాధనుఁ గల్గించుచున్నది. దమయన్తికి సహజముగా నిన్ద్రాదులయందు ననురాగము లేకపోయినను నలుఁడు తన వక్రసంభాషణముఁతో ననురాగము నారోపించి యభూతమైన యపకీర్తిని దమయన్తికి వాటిల్లఁజేయగా దానికి దమయన్తి కుందుకొనుచున్నది. ॥౬౩॥

శ్లో॥ తమాలిరూచేఽథ విదర్భజేరితా
ప్రగాఢమౌనవ్రతయైకయా సఖీ ।
త్రపాం సమారాధయతీయమన్యథా
భవన్తమాహ స్మ రసజ్ఞయా మయా ॥ ౬౪

ప॥వి॥ తమ్ । ఆలిః । ఊచే । అథ । విదర్భజేరితా । ప్రగాఢమౌనవ్రతయా। ఏకయా । సఖీ । త్రపాం । సమారాధయతి । ఇయమ్ । అన్యథా । భవన్తమ్ । ఆహ । స్మ । రసజ్ఞయా । మయా.

టీక॥ అథ = పిదప, విదర్భజేరితా; విదర్భజా = దమయన్తిచే, ఈరితా = ప్రేరేపింపఁబడిన, ఆలిః = చెలికత్తె, తం = నలునిగూర్చి, ఊచే = చెప్పినది. (ఏమనగా) (హేసౌమ్య = ఓసౌమ్యుఁడా) ఇయం = ఈ, సఖీ = మాచెలికత్తెయగు దమయన్తి, ప్రగాఢమౌనవ్రతయా; ప్రగాఢ = దృఢమైన, మౌనవ్రతయా = మౌనవ్రతముగల్గిన, ఏకయా = ఒక్కటైన, రసజ్ఞయా = నాలుకలో, త్రపాం = సిగ్గును, సమారాధయతి = సేవించుచున్నది.

(దేవతారాధనయందు మౌనము యుక్తముగదా). మయా = నారూపమం దున్న, అన్యయా = మఱియొక, రసజ్ఞయా = నాలుకచే, భవన్తం = నిన్నుగూర్చి, ఆహస్మ = చెప్పుచున్నది.

సమాసములు:

విర్భజేరితా : విదర్భజయా ఈరితా = విదర్భజేరితా.

ప్రగాఢమౌనవ్రతయా : ప్రగాఢం చ తత్ మౌనం చ = ప్రగాఢ మౌనం. ప్రగాఢమౌనమేవ వ్రతం యస్యాస్సా = ప్రగాఢమౌనవ్రతా.తయా = ప్రగాఢమౌనవ్రతయా.

భావము :

తర్వాత దమయన్తిచే ప్రేరేపింపఁబడిన చెలికత్తె పలుకఁదొడగినది. ఓ సౌమ్య! ఈమె గొప్ప మౌనవ్రతము వహించిన యొక నాలుకచే లజ్జ నారా ధించుచున్నది. అనగా లజ్జచేఁ బలుకలేకయున్నది. దేవతారాధనఁ జేయులనపుడు మౌనమవసరము గదా! నేననెడి మఱి యొక నాలుకచేత నీతో మాట్లాడుచున్నది. అనగా నికఁ జెప్పవలసిన విషయమునుఁ జెప్పలేక మౌనము వహించి నా మూల మునఁ జెప్పించుచున్నది. ॥౬౪॥

శ్లో॥ తమర్చితుం సంవరణస్రజా నృపం
స్వయంవరః సమ్భవితా పరేద్యవి ।
మమాఽసుభిర్గన్తుమనాః పురఃసరై
స్తదన్తరాయః పునరేష వాసరః ॥ ౬౫

ప॥వి॥ తమ్ । అర్చితుం । సంవరణస్రజా । నృపం । స్వయంవరః । సమ్భవితా । పరేద్యవి । మమ । అసుభిః । గన్తుమనాః । పురఃసరైః । తదన్తరాయః । పునః । ఏషః । వాసరః.

టీక॥ మమ = నాయొక్క, సంవరణస్రజా = చక్కగా వరించుటకు వేయఁ బడు మాలచే, తం = ఆ, నృపం = నలమహారాజును, అర్చయితుం = పూజించుటకు, పరేద్యవి = మఱుదినము, స్వయంవరః = స్వయంవర

మహోత్సవము, సమ్భవితా = సమ్భవింపఁబోవుచున్నది. కిన్తు = కాని, పురఃసరైః = ముందునడచుచున్నటువంటి, మమ = నాయొక్క, అసుభిః = ప్రాణములతోడ, గన్తుమనాః = పోఁగోరుచున్న, ఏషః = ఈ, వాసరః = దివసము, తదన్తరాయః; తత్ = ఆస్వయంవరమునకు, అన్తరాయః = విఘ్నము. (ఒక్కదినము తడవు గూడ సహింపరానిదై యున్నది)

సమాసములు :

సంవరణస్రజా : సంవరణస్య స్రక్ = సంవరణస్రక్. తయా = సంవరణస్రజా.

గన్తుమనాః : గన్తుం మనః యస్య సః = గన్తుమనాః.

పురఃసరైః : పురః సరన్తీతి = పురస్సరాః. తైః = పురస్సరైః.

తదన్తరాయః : తస్య అన్తరాయః = తదన్తరాయః.

భావము :

వరించెడి పుష్పమాలచే నతనినిఁ బూజించుటకు రేపు స్వయవరము జరుగఁ బోవుచున్నది. కాని నా ప్రాణములతోఁ గూడ వెళ్లనున్న యీ దినము ఆ స్వయంవరమునకు విఘ్నముగా నున్నది. అనగా నీ దినమునుఁ గడపుట కష్టసాధ్యముగా నున్నది. ॥౬౫॥

శ్లో॥ తదద్య విశ్రమ్య దయాలురేధి మే
దినం నినీషామి భవద్విలోకినీ ।
నఖైః కిలాఖ్యాయి విలిఖ్య పక్షిణా
తవైవ రూపేణ సమః స మత్ప్రియః ॥ ౬౬

ప॥వి॥ తత్ । అద్య । విశ్రమ్య । దయాలుః । ఏధి । మే । దినం । నినీషామి । భవద్విలోకినీ । నఖైః । కిల । ఆఖ్యాయి । విలిఖ్య । పక్షిణా । తవ । ఏవ । రూపేణ । సమః । సః । మత్ప్రియః.

టీ॥ తత్ = అందువలన, అద్య = ఇప్పుడు, విశ్రమ్య = విశ్రమించి, మే = నాకు, దయాలుః = దయఁగలవాడవుగ, ఏధి = కమ్ము. భవద్విలోకినీ = నిన్నుఁజూచుచు, దినం = ఈపగటిని, నినీషామి = కడపఁగోరుచున్నాను. సః = ఆ, మత్ప్రియః = నాకుప్రియుఁడైన, నలః = నలుఁడు, నఖైః = గోళ్లచే, పక్షిణా = హంసచే, విలిఖ్య = వ్రాయఁబడి, తవైవ = నీయొక్కయే, రూపేణ = రూపముతో, సమః = సముఁడుగా, అఖ్యాయికిల = చెప్పఁబడెనుగాదా.

సమాసములు :

భవద్విలోకినీ : భవన్తం విలోకత ఇతి = భవద్విలోకినీ.

మత్ప్రియః : మమ ప్రియః = మత్ప్రియః.

భావము :

నీవు నేడిచ్చట విశ్రమించి నాయందు దయను నెఱపుము. నిన్నుఁ జూచుచు దినమునుఁ గడపఁ గోరుచున్నాను. నా ప్రియుఁడైన నలుని హంస గోళ్లతో వ్రాసి చూపించినది. ఆ వ్రాయఁబడిన చిత్రము నీతో సమానముగా నుండినది. అందువలన నిన్నుఁ జూచుటచే దినమునుఁ గడపఁగోరితిని. ॥౬౬॥

శ్లో॥ దృశోర్ద్వయీ తే విధినాఽస్తి వఞ్చితా
ముఖేందులక్ష్మీం తవ యన్న వీక్షతే ।
అసావపి శ్వస్తదిమాం నలాననే
విలోక్య సాఫల్యముపైతు జన్మనః ॥ ౬౭

ప॥వి॥ దృశోః । ద్వయీ । తే । విధినా । అస్తి । వఞ్చితా । ముఖేందులక్ష్మీం । తవ । యత్ । న । వీక్షతే । అసౌ । అపి । శ్వః । తత్ । ఇమాం । నలాననే । విలోక్య । సాఫల్యమ్ । ఉపైతు । జన్మనః.

టీక॥ (హే సౌమ్య = ఓసౌమ్యుఁడా) విధినా = సృష్టికర్తచే, తే = నీయొక్క, దృశోః = నేత్రములయొక్క, ద్వయీ = జంట, వఞ్చితా = వఞ్చింపఁబడినదిగా, అస్తి = ఉన్నది. యత్ = ఏలయనగా, తవ = నీయొక్క,

ముఖేన్దులక్ష్మీం = ముఖచన్ద్రశోభను, నవీక్షతే = చూచుటలేదు: (తన ముఖమును తన కన్నులతోఁ జూచుట యసాధ్యముకదా). తత్ = అందు వలన, తే = నీయొక్క, అసౌఅపి = ఈకన్నుల జంటఁగూడ, శ్వః = రేపు, ఇమాం = ఈనీముఖశోభను, నలాననే = నలునిముఖము నందు, విలోక్య = చూచి, జన్మనః = జన్మమునకు, సాఫల్యం = సఫలత్వమును, ఉపైతు = పొందునుఁగాత.

వి॥ ఇచ్చట దూతయందు దేవతాబుద్ధిచే, దూతముఖలక్ష్మికిని, దేవతాముఖలక్ష్మికిని భేద మున్నను నభేదముఁజెప్పుటవలన నతిశయోక్త్యలఙ్కారము.

సమాసము:

ముఖేన్దులక్ష్మీం : ముఖమిన్దురివ = ముఖేందుః. ముఖేందోః లక్ష్మీః = ముఖేందులక్ష్మీః. తాం = ముఖేన్దులక్ష్మీమ్.

సాఫల్యమ్ : సఫలస్య భావః = సాఫల్యమ్.

భావము :

ఓసౌమ్యుఁడా! బ్రహ్మ సృజించిన నీ రెండు నేత్రములును వ్యర్థము లగుచున్నవి. ఏల యనగా నవి నీముఖముఁ జూచి యందలి సౌన్దర్యము ననుభవింపలేవు. కావున నీ యీ రెండు కన్నులును, రేపు జరిగెడి స్వయంవరమున కేతెంచు నలుని మోమునందు నీ ముఖలక్ష్మినిఁ జూచి తమ జన్మమునకు సాఫల్యముఁ బడయఁగలవు. కావున నేడిచ్చట విశ్రమింపవలసినది.॥౬౭॥

శ్లో॥ మమైవ పాణౌ కరణేఽగ్నిసాక్షికం
ప్రసజ్జసమ్పాదితమఙ్గ సజ్జితమ్ ।
న హా సహాధీతిధృతః స్పృహా కథం
తవార్యపుత్రీయమజర్యమర్జితుం ॥ ౬౮

ప॥వి॥ మమ । ఏవ । పాణౌకరణే । అగ్నిసాక్షికం । ప్రసజ్జసమ్పాదితమ్ । అఙ్గ । సజ్జితమ్ । న । హా । సహాధీతిధృదః । స్పృహా । కథం । తవ । ఆర్యపుత్రీయమ్ । అజర్యమ్ । అర్జితుం.

టీక॥ కిఞ్చ=మఱియు, అఙ్గ=ఓసౌమ్యా! మమ = నాయొక్క, పాణౌకరణేఏవ = పాణిగ్రహణమునందే, అగ్నిసాక్షికం యథాతథా = అగ్నినిసాక్షిగాఁగలుగునట్లుగా, ప్రసఙ్గసమ్పాదితం; ప్రసఙ్గ=స్వయంవరప్రసఙ్గమువలన, సమ్పాదితం = సంపాదింపఁబడిన, సఙ్గతం= మైత్రము (యుక్తము). ఆర్యపుత్రీయం; ఆర్యపుత్రుఁడై నలునికి సంబంధించిన, అజర్యం=స్థిరమైనస్నేహమును, అర్జితుం = సమ్పాదించుటకు, సహాధీతిధృతః; సహాధీతి = సామ్యమును, ధృతః = దరించిన, తవ=నీకు, స్పృహా = కోరిక, కథం=ఎట్లు, నాఽస్తి= లేదు? హా=కష్టము.

సమాసములు :

పాణౌకరణే: పాణౌ కరణం=పాణౌకరణం. తస్మిన్=పాణౌకరణే.

అగ్నిసాక్షికం : అగ్నిః సాక్షి యస్మిన్ కర్మణి తద్యథా భవతి తథా = అగ్నిసాక్షికం.

ప్రసఙ్గసమ్పాదితం : ప్రసఙ్గేన సమ్పాదితం=ప్రసఙ్గసమ్పాదితం.

సహాధీతిధృతః : సహ అధీతిః=సహధీతిః. సహాధీతిం ధారయతీతి =సహాధీతిధృత్, తస్య=సహాధీతిధృతః.

ఆర్యపుత్రీయం : ఆర్యయోః పుత్రః=ఆర్యపుత్రః. ఆర్యపుత్రస్య ఇదం=ఆర్యపుత్రీయం. తత్=అర్యపుత్రీయం.

అజర్యం : న జీర్యతీతి=అజర్యమ్. తత్=అజర్యమ్.

భావము :

ఓసౌమ్యా! నా వివాహసమయమందే అగ్నిసాక్షికమైన మైత్రిని అనగా నలునితోటి మైత్రిని నీవు స్వయంవరప్రసఙ్గమున సమ్పాదించుకొనవచ్చును. నీవు కార్యాన్తరమునకై వచ్చి యున్నను ప్రాసఙ్గికముగా నగ్నిసమక్షమున రామసుగ్రీవుల సఖ్యమువంటి సఖ్యమును నలునితో సమ్పాదించుకొనుము. రూపరేఖాదులయందంతట నీతో సమానమైన నలునివంటి గొప్ప వ్యక్తియొక్క మైత్రినీకు కోరఁదగినది. కాన దానికై యుక దిన మిచ్చుట విశ్రమింపుము. ॥౯౮॥

శ్లో॥ దిగీశ్వరార్థం న కథం చన త్వయా
కదర్థనీయాఽస్మి కృతోఽయమఞ్జలిః।
ప్రసద్యతాం నాద్య నిగాద్య మీదృశం
దధే దృశౌ బాష్పరయాస్పదే భృశమ్ ॥ ౬౯

ప॥వి॥ దిగీశ్వరార్థం । న । కథం । చన । త్వయా । కదర్థనీయా । అస్మి । కృతః । అయమ్ । అఞ్జలిః । ప్రసద్యతాం । న । అద్య।నిగాద్యమ్ । ఈదృశం । దధే । దృశౌ । బాష్పరయాస్పదే । భృశమ్.

టీక॥ కిఞ్చ = మఱియు, అహం = నేను, త్వయా = నీచేత. దిగీశ్వరార్థం = దిక్పతులకొఱకు. కథంచన = ఏవిధముగను, నకదర్థనీయాస్మి = బాధింపనర్హురాలనుకాను. అయం = ఇదిగో, అఞ్జలిః = చేదోయిని జోడించివందనము, కృతః = చేయఁబడినది. అద్య = ఇప్పుడు, ఈదృశం = ఇట్టి, దిగీశసన్దేశము, ననిగాద్యం = చెప్పఁదగినదికాదు, భృశం = మిక్కిలి, బాష్పరయాస్పదే; బాష్పరయ = కన్నీటి వేగమునకు, ఆస్పదే = స్థానములైన, దృశౌ = నేత్రములను, దధే = ధరింతును. (ఇట్లు నన్నేడిపించుట నీకుఁదగదు.)

సమాసములు :

కదర్థనీయా : కదర్థయితుం యోగ్యా = కదర్థనీయా.

బాష్పరయాస్పదే : బాష్పస్య రయః = బాష్పరయః. బాష్పరయస్య ఆస్పదం = బాష్పరయాస్పదం. తస్మిన్ = బాష్పరయాస్పదే.

భావము :

నన్ను నీవు దిక్పతులకొఱకు నిర్బంధపఱచవలదు. దానికై నీకు నమస్కరింతును. ప్రసన్నుడవు కమ్ము. ఎప్పటికిని దిక్పాలురసందేశమును నాకుఁజెప్పవలదు. పెక్కేల? దీనికై నాకన్నులు బాష్పములతో నిండియున్నవి. అనగా రేయింబవలు దుఃఖించుచున్నాను. ॥౬౯॥

శ్లో॥ వృణే దిగీశానితి కా కథా తథా
త్వయీతి నేక్షే నలభామపీహయా।
సతీవ్రతేఽగ్నౌ తృణయామి జీవితం
స్మరస్తు కిం వస్తు తదస్తు భస్మ యః॥ ౭౦

ప॥వి॥ వృణే । దిగీశాన్ । ఇతి । కా । కథా । తథా । త్వయి । ఇతి । న । ఈక్షే । నలభామ్ । అపి । ఈహయా । సతీవ్రతే । అగ్నౌ । తృణయామి । జీవితం । స్మరః । తు । కిం । వస్తు । తత్ । అస్తు । భస్మ ।యః.

టీక॥ కిఞ్చ = మఱియు, దిగీశాన్ = దిక్పతులను, వృణే = వరింతును అనుటలో, కాకథా = ఏమిమాటః అనగా నిదియసమ్భవము. నలభామపి; నల = నలునియొక్క, భామపి = కాంతినిగూడ, త్వయిఇతి = పర పురుషుఁడవైన నీయందున్నదని, ఈహయా = ఆశతోఅనగానను రాగముతో, నేక్షే = చూడను. సతీవ్రతే = పాతివ్రత్యమను, అగ్నౌ = అగ్నియందు, జీవితం = జీవితమును, తృణయామి = గడ్డిపోచనుఁ గావింతును. స్మరస్తు = మన్మథుఁడో, తత్ = ఆప్రసిద్ధమైన, కింవస్తు = = ఏమివస్తువు, అస్తు = అగును. ఏలయనగా, యః = ఏమన్మథుఁడు, భస్మ = బూడిదగదా.

సమాసములు :

దిగీశాన్ : దిశః ఈశాః = దిగీశాః. తాన్ = దిగీశాన్.

నలభామ్ : నలస్య భాః = నలభాః. తామ్ = నలభామ్.

సతీవ్రతే : సత్యాః వ్రతం = సతీవ్రతమ్. తస్మిన్ = సతీవ్రతే.

భావము :

ఇఁక దిక్పాలురను వరించునట్టి కథ లేదు. అది యసమ్భవము. నీయందు నలుని శోభ యున్నను, నీవు పరపురుషుఁడ వగు కారణముచే ననురాగముతో నిన్నుఁ జూడను ఇట్లు దిక్పాలురను నిరసించుటవలన బలవద్విరోధ మను

భయముఁ గూడ లేదు. పాతివ్రత్య మను నగ్నియందు నా జీవితమును తృణీకరించుచున్నాను. మన్మథునివలనను నేను భయపడను. మన్మథుఁడెవడు. వాఁడు తుచ్ఛమైన బూడిదయే గదా! అతడేమి చేయఁగలడు. శీలమే ప్రధానముగాఁగల పతివ్రతలు దేనిని లెక్కించరు. ॥౨౦॥

శ్లో॥ న్యవేశి రత్నత్రితయే జినేన యః
స ధర్మచిన్తామణి రుజ్ఝితో యయా ।
కపాలికోపానలభస్మనః కృతే
తదేవ భస్మ స్వకులే స్తృతం తయా॥ ౨౧

ప॥వి॥ న్యవేశి । రత్నత్రితయే । జినేన । యః । సః । ధర్మచిన్తామణిః । ఉజ్ఝితః । యయా । కపాలికోపానలభస్మనః । కృతే । తత్ । ఏవ । భస్మ । స్వకులే । స్తృతం । తయా.

టీక॥ హేసౌమ్య! = ఓసౌమ్యుడా! యః = ఏ, ధర్మచిన్తామణిః = ధర్మమనెడి చిన్తామణిరత్నము, జినేనదేవేన = జినభగవానునిచే, రత్నత్రయే; సద్దృష్టి-సత్జ్ఞాన-సద్వృత్తములనెడి మూడురత్నములయందు, న్యవేశి = ఉంచఁబడినదో, సః = ఆధర్మచిన్తామణి, యయా = ఏస్త్రీచేత, కపాలికోపానలభస్మనఃకృతే; కపాలి = శివునియొక్క, కోపానల = కోపాగ్ని యొక్క, భస్మనఃకృతే = బూడిదయైన మన్మథునికొఱకు, ఉజ్ఝితః = విడువఁబడినదో, తయా = ఆస్త్రీచేతనే, తదేవ = అదే, భస్మ = బూడిద, స్వకులే = తనకులమందు, స్తృతం = విస్తరించుకొనఁబడినదగును. అనగా చల్లుకొనఁబడినదగును.

సమాసములు :

రత్నత్రితయే : త్రయాణాం సమూహః = త్రితయం. రత్నానాం త్రితయం = రత్నత్రితయం. తస్మిన్ = రత్నత్రితయే.

ధర్మచిన్తామణిః : ధర్మ ఏవ చిన్తామణిః = ధర్మచిన్తామణిః.

కపాలికోపానలభస్మనః : కపాలినః కోపః = కపాలికోపః. కపాలి

కోప ఏవ అనలః = కపాలికోపానలః. కపాలికోపానలస్య భస్మ = కపాలికోపానలభస్మ. తస్య = కపాలికోపానలభస్మనః.

స్వకులే : స్వస్య కులం = స్వకులం. తస్మిన్ = స్వకులే.

భావము :

ఓ సౌమ్యా; ధర్మ మను చింతామణిని, జిన భగవానుడు జైన పరిభాషలో, సత్‌దృష్టి-సత్‌జ్ఞానము-సత్‌వృత్తము, అను రత్నత్రయమందుఁజేర్చి యున్నాడు. ఆ ధర్మచిన్తామణిని ఏ స్త్రీ రుద్రుని కోపాగ్ని భస్మమైన మన్మథునకై త్యజించునో, అట్టి స్త్రీ యా భస్మమునే తనకులమందు జల్లుకొనినదై కులవినాశమునకు మూల మగును. అనగా నే స్త్రీ కామభస్మముచే నన్ధురాలై తన శీలమును వదలునో, అటి స్త్రీ తనకులమునే, భస్మము గావించును. కావున నలునియందే వ్రతమువహించిన నాయెదుట నిన్ద్రుఁడు మున్నగువారి పేర్లనుఁ జెప్పవలదు. ॥౭౦॥

శ్లో॥ నిపీయ పీయూషరసౌరసీరసౌ
గిరః స్వకన్దర్పహుతాశనాహుతీః ।
కృతాన్తదూతం న తయా యథోదితం
కృతాన్తమేవ స్వమమన్యతాదయమ్ ॥ ౭౧

ప॥వి॥ నిపీయ । పీయూషరసౌరసీః । అసౌ । గిరః । స్వకన్దర్పహుతాశనాహుతీః । కృతాన్తదూతం । న । తయా । యథా । ఉదితం । కృతాన్తం । ఏవ । స్వం । అమన్యత । అదయమ్.

టీక॥ అసౌ = ఈనలుఁడు, పీయూషరసౌరసీః; పీయూషరస = అమృతరసమునకు, ఔరసీః = పుత్రికలైన, స్వకన్దర్ప హుతాశనాహుతీః; స్వ = తనయొక్క, కన్దర్ప = కామనునెడి, హుతాశన = అగ్నినిముద్దీపింపఁజేసెడు, ఆహుతీః = హోమద్రవ్యములవంటివైన, గిరః = దమయన్తి మాటలను, నిపీయ = ఆశతోవిని, స్వం = తన్ను (అనగానలుని) తయా = ఆదమయన్తిచే, యథోదితం = చెప్పఁబడినవిధముగా, కృతాన్తదూతం = యమునిదూతగా, నామన్యత = తలంచలేదు. కిన్తు =

మతేమనగా, అదయం = దయలేక, స్వం = తన్ను (అనగానలుని) కృతా
న్తమేవ = యమునిగనే, అమన్యత = తలంచెను.

సమాసములు :

పీయూషరసౌరసీః : పీయూష ఇతి రసః = పీయూషరసః. ఉరసా నిర్మితాః ఔరస్యః. పీయూషరసస్య ఔరస్యః = పీయూషరసౌరస్యః. తాః = పీయూషరసౌరసీః. స్వస్య కన్దర్పః = స్వకన్దర్పః. స్వకన్దర్ప ఏవ హుతాశనసః = స్వకన్దర్పహుతాశనః. స్వకన్దర్పహుతాశనస్య ఆహుతయః = స్వకన్దర్పహుతాశనాహుతయః. తాః = స్వకన్దర్పహుతాశనాహుతీః.

కృతాన్తదూతం : కృతాన్తస్య దూతః = కృతాన్తదూతః. తమ్ = కృతాన్తదూతమ్.

అదయమ్ : న విద్యతే దయా యస్మిన్ కర్మణి తద్యథా భవతి తథా = అదయమ్,

భావము :

నలుఁడు అమృతరసమునకు పుత్రికలుగా నున్నటువంటివియు అనగా నమృతరసముతో సమానములైనవియు, కామాగ్ని నుద్దీపింపఁజేయునవియు నగు దమయన్తి మాటలను శ్రద్దగా వినెను. తర్వాత దమయన్తి ముందుఁ జెప్పినవిధముగా తన్ను యముని దూతగా తలంపక, నిర్దయగా తన్ను యమునిఁగనే తలంచెను. దూత ధర్మము గాన నిర్దాక్షిణ్యముగనే చెప్పఁ దొడగెను. ॥౭౨॥

శ్లో॥ స భిన్నమర్మాపి తదార్తికాకుభిః
స్వదూతధర్మాన్నవిరన్తుమైహత ।
శనైరశంసన్నిభృతం వినిశ్వసన్
విచిత్రవాక్చిత్రశిఖణ్డినన్దనః ॥ ౭౩

ప॥వి॥ సః । భిన్నమర్మా । అపి । తదార్తికాకుభిః । స్వదూతధర్మాత్ । న । విరన్తుమ్ । ఐహత । శనైః । అశంసత్ । నిభృతం । వినిశ్వసన్ । విచిత్రవాక్చిత్రశిఖణ్డినన్దనః.

టీక॥ విచిత్రవాక్చిత్రశిఖణ్డినన్దనః; విచిత్రవాక్ = చమత్కార విలసితములగు వచనములయందు, చిత్రశిఖణ్డినన్దనః = బృహస్పతియైన, సః = ఆ నలుఁడు, తదార్తికాకుభిః; తత్ = ఆదమయన్తియొక్క, ఆర్తి = బాధచే, కాకుభిః = కరుణవచనములతో, భిన్నమర్మాఽపి; భిన్న = భేదనముఁబొందిన, మర్మాపి = మర్మ స్థానమైన హృదయముగల వాడైనను, స్వదూతధర్మాత్; తనదూతధర్మమునుండి, విరన్తుం = విరమించుటకు, నైహత = కోరలేదు, కిన్తు = కాని, నిభృతం = గూఢముగా, వినిశ్వసన్ = నిట్టూర్పు విడచుచు, శనైః = మెల్లగా, అశంసత్ = పలికెను.

సమాసములు :

భిన్నమర్మా : భిన్నం మర్మ యస్య సః = భిన్న మర్మా.

తదార్తికాకుభిః : తస్యాః ఆర్తిః = తదార్తిః. తదార్త్యా కాకవః = తదార్తికాకవః. తైః = తదార్తికాకుభిః.

స్వదూతధర్మాత్ : దూతస్య ధర్మః = దూతధర్మః. స్వస్య దూతధర్మః = స్వదూతధర్మః. తస్మాత్ = స్వదూతధర్మాత్.

విచిత్రవాక్చిత్రశిఖణ్డినన్దనః : విచిత్రాశ్చ తాః వాచశ్చ = విచిత్రవాచః. చిత్రశిఖణ్డినః నన్దనః = చిత్రశిఖణ్డినన్దనః. విచిత్రవాక్షు చిత్రచిఖణ్డినన్దనః = విచిత్రవాక్చిత్రశిఖణ్డినన్దనః.

భావము :

నానావిధచమత్కారస్ఫూర్తులు గల మాటలయందు బృహస్పతియైన, నలుఁడు, ఆదమయన్తి తన బాధచేఁ బలుకు దీనవచనములతో హృదయ భేదనమునుఁ బొందినను లేదా కామవేదననుఁ గల్గి యున్నను తన దూత ధర్మము నుండి విరమింప నిచ్చగించలేదు. ధీరోదాత్తుఁ డగుటవలనఁ దానుగా నామెను వరింపఁగోరలేదు. కాని గూఢముగా కామపీడచే నిట్టూర్పులు విడచుచు మెల్లగాఁ బలుకఁదొడగెను. ॥౭౩॥

శ్లో॥ దివోధవస్త్వాం యది కల్పశాఖినం
కదాఽపి యాచేత నిజాఙ్గణాలయమ్ ।
కథం భవేదస్య న జీవితేశ్వరీ
న మోఘయాచ్ఞః స హి భీరు భూరుహః॥ ౨౪

ప॥వి॥ దివః । ధవః । త్వాం । యది । కల్పశాఖినం । కదా । అపి । యాచేత । నిజాఙ్గణాలయమ్ । కథం । భవేః । అస్య । న । జీవితేశ్వరీ । న । మోఘయాచ్ఞః । సః । హి । భీరుః । భూరుహః.

టీక॥ హేభీరు = ఓభయశీలురాలా! దివః = స్వర్గమునకు ధవః = భర్తయగు నిన్ద్రుఁడు, కదాపి = ఎప్పుఁడైనను, నిజాఙ్గణాలయం; నిజాఙ్గణ = తనముంగిలినే, ఆలయం = స్థానముగాఁగల్గిన, కల్పశాఖినం = కల్ప వృక్షమును, త్వాం = నిన్నుగూర్చి, యాచేతయది = యాచించియున్నచో, తదా = అప్పుడు, కథం = ఎట్లు, అస్య = ఇతనికి, జీవితేశ్వరీ = భార్యగ, నభవేః = కానేరవు? హి = ఏలయనగా, భూరుహః = కల్పవృక్షము, మోఘయాచ్ఞః; మోఘ = వ్యర్థమైన, యాచ్ఞః = యాచనగలదిగ, న = కాదు.

సమాసములు :

నిజాఙ్గణాలయమ్ : నిజం చ తత్ అఙ్గణం చ = నిజాఙ్గణం. నిజాఙ్గణమ్ ఆలయః యస్య సః = నిజాఙ్గణాలయః. తమ్ = నిజాఙ్గణాలయం.

జీవితేశ్వరీ : జీవితస్య ఈశ్వరీ = జీవితేశ్వరీ.

మోఘయాచ్ఞః: మోఘా యాచ్ఞా యస్య సః = మోఘయాచ్ఞః.

భూరుహః : భువః రోహతీతి = భూరుహః.

భావము :

ఓభయశీలురాలా! స్వర్గాధిపతి యైన యిన్ద్రుఁడు ఎప్పుడైనను తన యింటి ముంగిట నున్న కల్పవృక్షమును నిన్నుఁ గూర్చి యాచించినచో, నప్పుడు నీవెట్లి యింద్రునికి జీవితేశ్వరివి కాక పోయెదవు? ఏల యనగా కల్పవృక్షమును యాచించినచో నా యాచన వృథా గాదు. ॥౨౪॥

శ్లో॥ శిఖీ విధాయ త్వదవాప్తికామనాం
స్వయం హుతస్వాంశహవిః స్వమూర్తిషు।
క్రతుం విధత్తే యది సార్వకామికం
కథం స మిథ్యాఽస్తు విధిస్తు వైదికః॥ 23

ప॥వి॥ శిఖీ । విధాయ । త్వదవాప్తికామనాం । స్వయంహుతస్వాంశహవిః । స్వమూర్తిషు । క్రతుం । విధత్తే । యది । సార్వకామికం । కథం । సః । మిథ్యా । అస్తు । విధిః । తు । వైదికః.

టీక॥ శిఖీ = అగ్ని, త్వదవాప్తికామనాం; త్వదవాప్తి = నిన్నుఁబొందుటకైన, కామనాం = కోరికను, విధాయ = చేసి, స్వమూర్తిషు = తనశరీరములైనయాహవనీయాదులయందు, స్వయంహుతస్వాంశహవిః; స్వయం = స్వయముగా, హుత = వేల్వఁబడిన, స్వాంశ = తనభాగమైన, హవిః = హవిస్సులు గల్గినవాఁడై, సార్వకామికం = సమస్తకామములనుఁదీర్చెడి, క్రతుం = యజ్ఞమును, విధత్తేయది = చేసినచో, తదా = అప్పుడు, సః = ఆ, వైదికః = వేదమూలకమైన, విధిః = అనుష్ఠానము, కథంతు = ఎట్లు, మిథ్యా = అసత్యము, అనగానిష్ఫలము, అస్తు = అగును.

సమాసములు :

త్వదవాప్తికామనాం : తవ అవాప్తిః = త్వదవాప్తిః. త్వదవాప్తౌ కామనా = త్వదవాప్తికామనా. తాం = త్వదవాప్తికామనాం.

స్వయంహుతస్వాంశహవిః : స్వయం హుతః = స్వయంహుతః. స్వస్య అంశః = స్వాంశః. స్వయంహుతశ్చాసౌ స్వాంశశ్చ = స్వయంహుతస్వాంశః. స్వయంహుతస్వాంశః హవిః యస్య సః = స్వయంహుతస్వాంశహవిః.

స్వమూర్తిషు : స్వస్య మూర్తయః = స్వమూర్తయః. తాసు = స్వమూర్తిషు.

సార్వకామికం : సర్వశ్చాసౌ కామశ్చ = సర్వకామః. సర్వకామః ప్రయోజనం అస్యేతి = సార్వకామికః. తమ్ = సార్వకామికమ్.

వైదికః : వేదస్య అయం = వైదికః.

భావము :

అగ్నిదేవుఁడు నిన్నుఁ బొందగోరికతో తన శరీరములైన యాహవనీయాదులయందు తానుగా వ్రేల్చిన తనహవిర్భాగములననగా "నగ్నయేస్వాహా" ఇత్యాది మన్త్రములచేఁదనకై విడువఁ బడిన హవిర్భాగములు గలవాఁడై సర్వకామప్రద మైనయజ్ఞమునుఁ జేసినచో నప్పుడా వైదికకృత్య మెట్లు వ్యర్థ మగునుః కావున నీవు అగ్నిదేవుఁ డనుష్ఠించెడి యాగము ననుసరించి యగ్నికి స్వాధీనముకావలసి యుండును. వేదవిహితకర్మ లెన్నిటికిని నిష్ఫలములు కావు. ॥౭౫॥

శ్లో॥ సదా తదాశామధితిష్ఠతః కరం
వరం ప్రదాతుం వలితాద్బలాదపి ।
మునేరగస్త్యా ద్వృణుతే సధర్మరాడ్
యది త్వదాప్తిం భణ కా తదా గతిః॥ ౭౬

ప॥వి॥ సదా । తదాశామ్ । అధితిష్ఠతః । కరం । వరం । ప్రదాతుం । వలితాత్ । బలాత్ । అపి । మునేః । అగస్త్యాత్ । వృణుతే । సః । ధర్మరాట్ । యది । త్వదాప్తిం । భణ । కా । తదా । గతిః.

టీక॥ సః = ఆ, ధర్మరాడ్ = యముఁడు, సదా = ఎల్లప్పుఁడు, తస్య = అతనియొక్క, ఆశాం = దిక్కును, అనగా దక్షిణదిక్కును, అధితిష్ఠతః = అతిష్ఠించియున్న, (కావుననే), బలాదపి = బలమువలనను, వరమేవ = వరమేయనెడు, కరం = పన్నును, ప్రదాతుం = ఇచ్చుటకు, వలితాత్ = ప్రయత్నించిన, మునేః = మునియైన, అగస్త్యాత్ = అగస్త్యునినుండి, త్వదాప్తిం = నీప్రాప్తిని, వృణుతేయది = కోరినచో, తదా = అప్పుడు, కా = ఏమి, గతిః = గతి? భణ = చెప్పుము.

సమాసములు :

తదాశాం : తస్య ఆశా = తదాశా. తామ్ = తదాశాం,

ధర్మరాట్ : ధర్మస్య రాట్ = ధర్మరాట్.

త్వదాప్తిం : తవ అప్తిః = త్వదాప్తిః. తామ్ = త్వదాప్తిం.

భావము :

ఆ యమధర్మరాజు నిరన్తరము తన దక్షిణదిక్కున నివసించుటచేఁ బన్నుఁ జెల్లించుటకు బదులు బలవన్తముగా వరము నిచ్చుటకై యుద్యుక్తుఁడైన యగస్త్యునినుండి నీ ప్రాప్తినే వరముగాఁ గోరినచో అప్పు డేమి గతిః అట్టి మహాముని యగు నగస్త్యుని వారించువా రెవ్వరుః ఆయనకు శక్యము కాని పని యేమున్నదిః ॥౨౮॥

శ్లో॥ క్రతోః కృతే జాగ్రతి వేత్తి కః కతి
ప్రభోరపాంవేశ్మని కామధేనవః ।
త్వదర్థమేకామపి యాచతే స చేత్
ప్రచేతసః పాణిగతైవ వర్తసే॥ ౨౯

ప॥వి॥ క్రతోః । కృతే । జాగ్రతి । వేత్తి । కః । కతి । ప్రభోః । అపాం । వేశ్మని । కామధేనవః । త్వదర్థమ్ । ఏకామ్ । అపి । యాచతే । సః । చేత్ । ప్రచేతసః । పాణిగతా । ఏవ । వర్తసే.

టీక॥ క్రతోఃకృతే=యాగముకొఱకు, అపాం=ఉదకములకు, ప్రభోః = రాజైనవరుణునియొక్క, వేశ్మని = ఇంటియందు, కతి = ఎన్ని, కామధేనవః=కామధేనువులు, జాగ్రతి=వెలయుచున్నవో, కః = ఎవ్వఁడు, వేత్తి = తెలుసుకొనుచున్నాడుః సః = ఆవరుణుఁడు, త్వదర్థం = నీకొఱకు, అనగానిన్నుఁబొందుటకొఱకు, ఏకామపి = ఒక్కకామధేనువునైనను, యాచతేచేత్=యాచించినచో (తర్హి = అప్పుఁడు), ప్రచేతసః=వరుణునికి, పాణిగతైవ = హస్తమునుఁ బొందినదానవుగనే, వర్తసే=ఉన్నావు.

సమాసములు :

త్వదర్థం : తుభ్యం=త్వదర్థం.

పాణిగతా : పాణిం గతా=పాణిగతా.

భావము :

యజ్ఞమునకుఁగావలసిన పాలు మున్నగు హవిస్సుల నొసంగుటకై జలాధిపతి యగు వరుణునింట కామధేనువులెన్ని యున్నవో ఎవరికిఁ దెలుసును? అనగా నతని యింట పెక్కు కామధేనువులున్నవి. అతడు వానిలో నొక కామధేనువును యాచించినచో నప్పుడే నీవు వరుణునిచేతఁ జిక్కఁగలవు. అప్పుడు నిన్ను విడిపించువాఁ డెవఁడు? ॥౨౨॥

శ్లో॥ న సన్నిధాత్రీ యది విఘ్నసిద్ధయే
పతివ్రతా పత్యురనిచ్ఛయా శచీ ।
స ఏవ రాజవ్రజవైశసాత్ కుతః
పరస్పరస్పర్ధి వరః స్వయంవరః ॥ ౨౩

ప॥వి॥ న । సన్నిధాత్రీ । యది । విఘ్నసిద్ధయే । పతివ్రతా । పత్యుః । అనిచ్ఛయా । శచీ । సః । ఏవ । రాజవ్రజవైశసాత్ । కుతః । పరస్పరస్పర్ధివరః । స్వయంవరః.

టీక॥ కిఞ్చ = మఱియు, పతివ్రతా = పతివ్రతయైన. శచీ = శచీదేవి, పత్యుః = భర్తయైన యిన్ద్రునియొక్క, అనిచ్ఛయా = అసమ్మతిచే, విఘ్నసిద్ధయే = స్వయంవరమునకు విఘాత మేర్పడుటకై, సన్నిధాత్రీ నయది = ఉపస్థితురాలుకానిచో, రాజవ్రజవైశసాత్; రాజవ్రజ = రాజ సంఘమునకు, వైశసాత్ = పరస్పర విరోధమువలన, పరస్పరస్పర్ధి వరః; పరస్పర = ఒండొరులతో, స్పర్ధి = జగడమాడెడు, వరః = వరులు, అనగా వివాహమాడెడు వారు కల్గిన, స్వయంవరః = స్వయంవరమే, కుతః = ఎక్కడిది. (నలవరణం = నలునివరించుట, కుతస్తరాం = అసలెక్కఁడ.)

సమాసములు :

విఘ్నసిద్ధయే : విఘ్నానాం సిద్ధిః = విఘ్నసిద్ధిః. తస్యై = విఘ్నసిద్ధయే.

పతివ్రతా : పత్యౌ వ్రతం యస్యాస్సా = పతివ్రతా.

అనిచ్ఛయా : న ఇచ్ఛా = అనిచ్ఛా. తయా = అనిచ్ఛయా.

రాజవ్రజవైశసాత్ : రాజ్ఞాం వ్రజః = రాజవ్రజః. విశసతీతి = విశసః. విశసస్య కర్మ = వైశసం. రాజవ్రజస్య వైశసం = రాజవ్రజవైశసం. తస్మాత్ = రాజవ్రజవైశసాత్.

పరస్పరస్పర్ధివరః : పరస్పరంస్పర్ధన్త ఇతి = పరస్పరస్పర్ధినః, పరస్పరస్పర్ధినఃవరాః యస్మిన్ సః = పరస్పరస్పర్ధివరః.

భావము :

శచీదేవి తన భర్త యగు నిన్ద్రునకు సమ్మతి లేనందువలన పతివ్రతయైన తాను స్వయంవరమునకు రానిచో, అనగా స్వయంవరకాలమునందు సన్నిహితురాలు కానిచో దానికి విఘ్నము లేర్పడును. అప్పు డొండొరులపైన నొండొరులకు వైర ముండుట వలన వివాహార్థమై వచ్చిన వరులు పరస్పరము కలహించు కొనినచో స్వయంవర మెట్లు జరుగును? అది జరగనిచో నీ వెట్లు నలుని వరింతువు? శచీదేవి స్వయంవరములయందును గౌరి వివాహముల యందును విఘ్నములను వారించెడి దేవతలుగాఁ బూజింపఁబడెదరు. ఇన్ద్రుని నీవు వరించనందువలన పతివ్రత యగు శచీదేవి స్వయంవరమునకు విఘ్నములు కలుగుటకై యిన్ద్రుని యనుమతితో రాకపోవచ్చును. అందువలన స్వయంవరమునందు విఘ్నప్రసక్తియు, దానివలన రాజన్యకలహములు, దానివలన స్వయంవరమున కుపరోధములు కలుగును. దానివలన నీవు నలుని వరించుట యసంభవ మని యెఱుంగుము. ॥౨౮॥

శ్లో॥ నిజస్య వృత్తాన్తమజానతాం మిథో
ముఖస్య రోషాత్ పరుషాణి జల్పతః ।
మృధం కిమచ్ఛత్రకదణ్డతాణ్డవం
భుజాభుజి క్షోణిభుజాం దిదృక్షసే ॥ ౨౯

ప॥వి॥ నిజస్య । వృత్తాన్తమ్ । అజానతాం । మిథః । ముఖస్య । రోషాత్ । పరుషాణి । జల్పతః । మృధం । కిమ్ । అచ్ఛత్రకదణ్డతాణ్డవం । భుజాభుజి । క్షోణిభుజాం । దిదృక్షసే.

టీక॥ మిథః = పరస్పరము, రోషాత్ = రోషమువలన, పరుషాణి = కఠిన వచనములను, జల్పతః = పలుకుచున్న, నిజస్య = తమదైన, ముఖస్య = నోటియొక్క, వృత్తాన్తం = సమాచారమును, అనగా నోటవచ్చినసంగతిని, అజానతాం = తెలియనటువంటి, క్షోణిభుజాం = రాజులకు, (ఆయుధములు భగ్నములుకాగా) అచ్ఛత్రకదణ్డతాణ్డవం; అచ్ఛత్రక = గొడుగులుతొలగిన, దణ్డ = (గొడుగు) కఱ్ఱలయొక్క, తాణ్డవం = నాట్యమనెడి, మృధం = యుద్ధము, అనగా దణ్డములతోనొండొరులకొట్టుకొనుటయనెడిదణ్డాదణ్డియు, తథా = అట్లే (దండములు విఱిగిపోగా) భూజాభుజి = భుజములతో నొండొరుల కొట్టుకొనుటయనెడి బాహుయుద్ధమును, దిదృక్షసే = చూడఁగోరు చున్నావు.

సమాసములు :

అజానతాం : న జానన్తః = అజానన్తః. తేషాం = అజానతాం.

అచ్ఛత్రకదణ్డతాణ్డవం : అవిద్యమానం ఛత్రం యేషాం తే = అచ్ఛత్రకాః. అచ్ఛత్రకాశ్చ తే దణ్డాశ్చ = అచ్ఛత్రకదణ్డాః. అచ్ఛత్రక దణ్డానాం తాణ్డవం = అచ్ఛత్రకదణ్డతాణ్డవం. తత్ = అచ్ఛత్రకదణ్డతాణ్డవం.

భుజాభుజి : భుజైశ్చ భుజైశ్చ ప్రహృత్య ఇదం యుద్ధం ప్రవృత్తం భుజాభుజి.

క్షోణిభుజాం : క్షోణిం భుఞ్జత ఇతి = క్షోణిభుజః. తేషాం = క్షోణి భుజాం.

భావము :

ఓదమయన్తీ! రోషముతో నొండొరులనుఁ గూర్చి కఠినముగా నఱచు కొనుచు తమతమ నోళ్లలో నేమి వచ్చుచున్నది తెలియని రోషాన్ధులైన రాజులలో మడిచిన గొడుగుల కఱ్ఱలతోడను, నాకఱ్ఱలు విఱిగిపోగా, నొండొరుల భుజములతోడనుఁగొట్టుకొనుచు జరుగఁబోవు దణ్డాదణ్డి, భుజాభుజి యుద్ధములనుఁజూడఁగోరుచున్నావు. ॥౨౯॥

శ్లో॥ అపార్థయన్ యాజ్ఞిక ఫూత్కృతిశ్రమం
జ్వలేద్రుషా చేద్వపుషా తు నాఽనలః ।
అలం నలః కర్తుమనగ్ని సాక్షికో
విధిం వివాహే తవ సారసాక్షి! కమ్॥ ౮౦

ప॥వి॥ అపార్థయన్ । యాజ్ఞికఫూత్కృతిశ్రమం । జ్వలేత్ । రుషా । చేత్ । వపుషా । తు । న । అనలః । అలం । నలః । కర్తుమ్ । అనగ్ని సాక్షికః । విధిం । వివాహే । తవ । సారసాక్షి । కమ్.

టీక॥ హేసారసాక్షి! = ఓకమలాక్షీ, తవ = నీయొక్క, వివాహే = పెండ్లియందు, అనలః = అగ్ని, యాజ్ఞికఫూత్కృతిశ్రమం; యాజ్ఞిక = పురోహితుసయొక్క, ఫూత్కృతి = ఫూత్కారమువలని, శ్రమమ్ = శ్రమను, అనగా చక్కగామండుటకై, యగ్నిని గొట్టముతో నూదుటవలని శ్రమను, అపార్థయన్ = వ్యర్థముగావించుచు, రుషా = రోషముచేతనే, జ్వలేత్ = జ్వలించును, వపుషాతు = శరీరముచేతనో, నజ్వలేత్‌చేత్ = జ్వలింపనిచో, తదా = అప్పుడు, నలః = నలుఁడు, అనగ్నిసాక్షికః = అగ్నిసాక్షిలేనివాఁడై, తం = దానిని, కం = ఏ, విధిం = విధిగా, కర్తుం = చేయుటకు, అలం = సమర్థుఁడగును

సమాసములు :

యాజ్ఞికఫూత్కృతిశ్రమం: యాజ్ఞికానాం ఫూత్కృతిః = యాజ్ఞికఫూత్కృతిః. యాజ్ఞికఫూత్కృతిరేవ శ్రమః = యాజ్ఞిక ఫూత్కృతిశ్రమః. తమ్ = యాజ్ఞికఫూత్కృతిశ్రమం.

అనగ్నిసాక్షికః : అగ్నిః సాక్షీ యస్య సః = అగ్నిసాక్షికః. న అగ్నిసాక్షికః = అనగ్నిసాక్షికః.

హేసారసాక్షి : సారసే ఇవ అక్షిణీ యస్యాస్సా = సారసాక్షీ. తస్యాః సంబుద్ధిః = హేసారసాక్షి

భావము :

ఓ కమలాక్షి! నీ వివాహమందగ్ని యాజ్ఞికుని ఫూత్కారశ్రమను వ్యర్థ

పఱచుచు నీవు తన్నుఁ బరిణయమాడలేదని రోషముతోనే జ్వలించును కాని శరీరముతో జ్వలింపదు. అట్లు జ్వలింపనిచో నలుఁడు, అగ్నిలేనందువలన, నగ్నిసాక్షి లేక లాజహోమాదుల నెట్లు చేయఁగలుగును. నీవు అగ్నిని తిరస్కరించితివి గాన నగ్నిని పురోహితు డెంత ఊదినను నీపై కోపమువలన జ్వలింపదు. కేవలము పొగనుఁ జిమ్ముచుండును. కాని జ్వాలారూపుడై యుండదు. కాన పరిణయము అగ్నిసాక్షికము గాక ధూమసాక్షికముగనే యగును. అది శాస్త్రవిరుద్ధము. ॥౮౦॥

శ్లో॥ పతింవరాయాః కులజం వరస్య వా
యమః కమప్యా చరితాతిథిం యది ।
కథం న గన్తా విఫలీభవిష్ణుతాం
స్వయంవరః సాధ్వి! సమృద్ధిమానపి॥ ౮౧

ప॥వి॥ పతింవరాయాః । కులజం । వరస్య । వా । యమః । కమ్ । అపి । ఆచరితా । అతిథిం । యది । కథం । న । గన్తా । విఫలీభవిష్ణుతాం । స్వయంవరః । సాధ్వి । సమృద్ధిమాన్ । అపి.

టీక॥ (కిఞ్చ=మఱియు) యమః = యమధర్మరాజు, పతింవరాయాః = భర్తనువరించెడి వధువునకు సంబంధించినవానిని గాని, వరస్యవా = వివాహముఁ జేసికొను వరునికి సంబంధించినవానిని గాని, కులజం = కులమునందుఁబుట్టిన, కమపిజనం = ఎవనినో యొకనిని, అతిథిం = అతిథిగా, ఆచరితా యది = చేయఁగలిగినచో అనగా చంపినచో, సమృద్ధిమానపి = సర్వసాధనములతోఁగూడినదైనను, స్వయంవరః = స్వయంవర మహోత్సవము, హేసాధ్వి = ఓశీలవతీ! విఫలీభవిష్ణుతాం = విఫలముగాఁ బోవుటను, కథం, ఎట్లు, నగన్తా = పొందదు.

సమాసములు :

పతింవరాయాః : పతిం వృణోతీతి = పతింవరా. తస్యాః = పతింవరాయాః.

కులజం : కులే జాయత ఇతి = కులజః. తమ్ = కులజం.

విఫలీభవిష్ణుతాం : అవిఫలః విఫలః సమ్పద్యమానః భవిష్ణుః = విఫలీభవిష్ణుః. విఫలీభవిష్ణోః భావః = విఫలీభవిష్ణుతా. తాం = విఫలీభవిష్ణుతాం.

సమృద్ధిమాన్ : సమృద్ధిః అస్యాఽస్తీతి = సమృద్ధిమాన్.

భావము :

ఓశీలవతీ! పతిని వరించెడి వధువు వంశమునకుఁ జెందినివానినికాని వరునివంశమునకుఁజెందినవానినిఁ గాని యముఁడు తనకు నతిథిఁగా జేసికొనినచో, ననగా మరణింపఁజేసినచో. సర్వసాధనములతోఁ గూడిన స్వయంవరమహోత్సవము వ్యర్థము కాదా! తప్పక వ్యర్థ మగును. ॥౮౧॥

శ్లో॥ అపాంపతిః స్వామితయా పరః సురః
స తా నిషేధేద్యది నైషధక్రుధా।
నలాయ లోభాయతపాణయేఽపి తత్
పితా కథం త్వాం వద సమ్ప్రదాస్యతే॥ ౮౨

ప॥చ్ఛే॥ అపాం । పతిః । స్వామితయా । పరః । సురః । సః । తాః । నిషేధేత్ । యది । నైషధక్రుధా । నలాయ । లోభాయతపాణయే । అపి । తత్ । పితా । కథం । త్వాం । వద । సంప్రదాస్యతే.

టీక॥ హేసాధ్వి! = ఓశీలవతీ! అపాం = ఉదకములకు, పతిః = ప్రభువైన, సః = ఆ, ప్రసిద్ధుడైన, పరః = శ్రేష్ఠుడైన, సురః = వేల్పైన, వరుణుఁడు, స్వామితయా = ఉదకములకుఁ బ్రభువగుటచే, నైషధక్రుధా = నలునియందలికోపముచే, తాః = అయుదకములను, నిషేధేద్యది = నిషేధించినచో, తత్ = అప్పుడు, లోభాయతపాణయేఽపి; లోభ = ఆశచేత, ఆయత = చాపఁబడిన, పాణయేఽపి = చేయికలవాడైనప్పటికిని, నలాయ = నలునికొఱకు, పితా = నీతండ్రియైనభీముఁడు, కథం = ఎట్లు, సమ్ప్రదాస్యతే = ఈయఁగలఁడు? వద = చెప్పుము.

సమాసములు :

స్వామితయా : స్వమ్ అస్యాఽస్తీతి = స్వామీ. స్వామినః భావః = స్వామితా. తయా = స్వామితయా

నైషధక్రుధా : నిషధానాం రాజా = నైషధః. నైషధే క్రుధ్ = నైషధక్రుధ్. తయా = నైషధక్రుధా.

లోభాయతపాణయే : లోభేన ఆయతః = లోభాయతః. లోభాయతః పాణిః యస్య సః = లోభాయతపాణిః. తస్మై = లోభాయతపాణయే.

భావము :

ఓశీలవతీ! జలాధిపతి యగు వరుణుఁడు నలునిపైఁ గోపముతో, ఉదకములను నిషేధించినచో, లోభముతో నలుఁడు నీకై చేయినిఁ జాచినచో, నీరు లేక, నీ తండ్రి నిన్నెట్లు దానముఁ జేయఁగలడు. దానము ఉదక పూర్వకముగాఁ జేయవలయునే గాని యూరక చేయుట శాస్త్రవిరుద్ధము. ౹౮౨౹౹

శ్లో॥ ఇదం మహత్తేభిహితం హితం మయా
విహాయ మోహం దమయన్తి చిన్తయ।
సురేషు విఘ్నైకపరేషు కో నరః
కరస్థ మప్యర్థమనాప్తుమీశ్వరః॥ ౮౩

ప॥వి॥ ఇదం । మహత్ । తే । అభిహితం । హితం । మయా । విహాయ । మోహం । దమయన్తి । చిన్తయ । సురేషు । విఘ్నైకపరేషు । కః । నరః । కరస్థమ్ । అపి । అర్థం । అవాప్తుం । ఈశ్వరః.

టీక॥ హేదమయన్తి = ఓ దమయన్తీ! మయా = నాచేత, ఇదం = ఈ, మహత్, గొప్పదైన, హితం = మేలు, తే = నీకై, అభిహితం = చెప్పఁబడినది. మోహం = మౌఢ్యమును, విహాయ = వదలి, చిన్తయ = ఆలోచింపుము, తథాహి = అదియుక్తమే. సురేషు = వేల్పులు, విఘ్నైకపరేషు సత్సు; విఘ్నములనుఁజేయుటయందే పట్టుదలఁ గల్గియున్నచో, కః = ఏ,

నరః = మనుష్యుఁడు, కరస్థమపి = చేతనున్నదైనను, అర్థం = వస్తువును అనగా ధనమును, ఆప్తుం = పొందుటకు, ఈశ్వరః = సమర్థుఁడు.

వి॥ దేవతలు విఘ్నములు కలిగించినచో, చేతనున్న వస్తువునుగూడ మనుష్యు డెవ్వఁడు పొందఁగల డను సామాన్యముచే, దమయన్తికి నలప్రాప్తికై దైవప్రాతికూల్యాదిరూప మైన విశేషార్థము సమర్థితము గాన నర్థాన్తరన్యాసాలఙ్కారము.

సమాసములు :

విఘ్నైకపరేషు : విఘ్నః ఏవ ఏకః పరః యేషాన్తే = విఘ్నైకపరాః. తేషు = విఘ్నైకపరేషు.

భావము :

ఓ దమయన్తీ! నీకింతవరకునుఁ జెప్పవలసిన హితమునుఁ జెప్పినాను మౌఢ్యమును వదలి యాలోచించుము. దేవతలతోఁ దగవు కూడదు. దేవతలు విఘ్నములను జేయఁదొడగినచో మనుష్యుడు తన చేతనున్నవస్తువునుఁ గూడ పొందలేడు గదా! ॥౮౩॥

శ్లో॥ ఇమా గిరస్తస్య విచిన్త్య చేతసా
తథేతి సమ్ప్రత్యయమాససాద సా।
నివారితావగ్రహనీరనిర్ఝరే
నభోనభస్యత్వమలమ్భయద్దృశౌ॥ ౮౪

ప॥వి॥ ఇమాః । గిరః । తస్య । విచిన్త్య । చేతసా । తథా । ఇతి । సమ్ప్రత్యయమ్ । ఆససాద । సా । నివారితావగ్రహనీరనిర్ఝరే । నభోనభస్యత్వమ్ । అలమ్భయత్ । దృశౌ.

టీక॥ సా = ఆదమయన్తి, ఇమాః = ఈ, తస్య = ఆ నలునియొక్క, గిరః = మాటలను, చేతసా = మనస్సుచే, విచిన్త్య = ఆలోచించి, తథేతి = అట్లే యని, సమ్ప్రత్యయం = విశ్వాసమును, ఆససాద = పొందినది. అథ = పిదప, నివారితావగ్రహనీరనిర్ఝరే, నివారిత = తొలగింపఁబడిన, అవ

గ్రహ = ప్రతిబంధము గల్గిన, నీరనిర్ఝరే = జలప్రవాహముఁగల, దృశౌ = నేత్రములను, నభోనభస్యత్వం = శ్రావణత్వమును, భాద్రపదత్వమును, అలమ్భయత్ = పొందించినది.

సమాసములు:

నివారితావగ్రహనీరనిర్ఝరే : నీరస్య నిర్ఝరః = నీరనిర్ఝరః. నివారితః అవగ్రహః యయోస్తౌ = నివారితావగ్రహౌ = నివారితావగ్రహౌ నీరనిర్ఝరౌ యయోస్తే = నివారితావగ్రహనీరనిర్ఝరే. తే = నివారితావగ్రహనీరనిర్ఝరే.

నభోనభస్యత్వం : నభాశ్చ నభస్యశ్చ = నభోనభస్యౌ. నభోనభస్యయోః భావః = నభోనభస్యత్వం.

భావము :

నలుని మాటలను విని దమయన్తి యట్లే యని విశ్వాసమునుఁబొందినది. అనగా దేవతలు విఘ్నములు గల్గించునపుడు మానవు లేమియు చేయలేరు అని నలుఁడు చెప్పిన విషయములను నమ్మినది. తర్వాత నెద్దడి తీరగనే, నీటి వెల్లువలతో నిండిన తననేత్రములను శ్రావణ భాద్రపదమాసములనుఁ గావించినది. దైవప్రాతికూల్యమును విని దుఃఖింపఁ దొడగినది. శ్రావణ భాద్రపదములు వర్షర్తువు గాన, తన కన్నులను వర్షర్తుప్రవాహముచే నింపుకొనిన దనిభావము. ॥౮౪॥

శ్లో॥ స్ఫుటోత్పలాభ్యామలిదమ్పతీవ త
ద్విలోచనాభ్యాం కుచకుడ్మలాశయా ।
నిపత్య బిన్దూ హృది కజ్జలావిలౌ
మణీవ నీలౌ తరలౌ విలేసతుః॥ ౮౫

ప॥వి॥ స్ఫుటోత్పలాభ్యామ్ । అలిదమ్పతీ । ఇవ । తద్విలోచనాభ్యాం । కుచకుడ్మలాశయా । నిపత్య । బిందూ । హృది । కజ్జలావిలౌ । మణీ । ఇవ । నీలౌ । తరలౌ । విలేసతుః.

టీక॥ అథ = పిదప, కజ్జలావిలౌ; కజ్జల = కాటుకచే, ఆవిలౌ = మలినములైన, బిన్దూ = కన్నీటిబొట్టులు, తద్విలోచనాభ్యాం = ఆమె నేత్రములనెడి, స్ఫుటోత్పలాభ్యాం; స్ఫుట = వికసించిన, ఉత్పలాభ్యాం = కలువలచే, అలిదమ్పతీవ = తుమ్మెదలజంటవలె, కుచకుడ్మలాశయా; కుచ = స్తనములనెడి, కుడ్మల = మొగ్గలపై, ఆశయా = ఆశచే, హృది = వక్షముపైన, నిపత్య = వ్రాలి, తరలౌ = చఞ్చలములైన, నీలమణీఇవ = హారమధ్యమందలి యింద్రనీలమణులవలె, విలేసతుః = ప్రకాశించినవి.

సమాసములు :

స్ఫుటోత్పలాభ్యాం: స్ఫుటే చ తే ఉత్పలే చ = స్ఫుటోత్పలే. తాభ్యాం = స్ఫుటోత్పలాభ్యాం.

అలిదమ్పతీ : జాయా చ పతిశ్చ = దమ్పతీ. అల్యోః దమ్పతీ = అలిదమ్పతీ.

కజ్జలావిలౌ : కజ్జలేన ఆవిలౌ = కజ్జలావిలౌ.

భావము :

ఆ దమయన్తి కనుదోయి యనెడి కలువల నుండి కాటుకచే నల్లనైన కన్నీటి బిందువులు తుమ్మెదల జంటవలె నామె చనుదోయి యనెడి మొగ్గలపైన వ్రాలినవి. చఞ్చలములైన యా తుమ్మెదలు హారమధ్యమునందు నిటునటు కదలుచున్న యిన్ద్రనీలమణుల వలెఁ బ్రకాశించినవి. ॥౮౩॥

శ్లో॥ ధుతా పతత్పుష్పశిలీముఖాశుగైః
శుచేస్తదాసీత్ సరసీరసస్య సా।
రసాయ బద్ధాదరయాఽశ్రుధారయా
సనాలనీలోత్పల నీలలోచనా॥ ౮౪

ప॥వి॥ ధుతా । పతత్పుష్పశిలీముఖాశుగైః । శుచేః । తదా । ఆసీత్ । సరసీ। రసస్య । సా । రసాయ । బద్ధాదరయా । అశ్రుధారయా । సనాలనీలోత్పలనీలలోచనా.

టీక॥ పతత్పుష్పశిలీముఖాశుగైః, పతత్ = రాలుచున్న, పుష్ప = పూవులనెడి, శిలీముఖ = బాణములుగలమన్మథునియొక్క, ఆశుగైః = శరములచేతను, పతత్ = రాలుచున్న! పుష్ప = పుష్పములు. శిలీముఖ = తుమ్మెదలు గల్గిన, ఆశుగైః = వాయువులచేతను, ధుతా = కదలింపఁబడినదియు, రయాయ = వేగమునకై, బద్ధాదరయా = ఆదరమునువహించిన, అనగా వేగముతోఁగూడిన, అశ్రుధారయా = కన్నీటిధారచే, సనాలనీలోత్పల లీలలోచనా; సనాల = కాడతోఁగూడిన, నీలోత్పల = నల్లకలువలయొక్క, లీల = శోభమును వహించిన, లోచనా = నేత్రములుగల, సా = ఆదమయన్తి, తదా = అప్పుడు, శుచేఃరసస్య = విప్రలమ్భశృఙ్గార రసమునకును, శుచేః = గ్రీష్మమునకు సంబంధించిన, రసస్య = రసమైనజలమునకును, సరసీ = కొలనుగా, ఆసీత్ = ఆయెను.

వి॥ ఇచ్చట దమయన్తిని శృఙ్గారమునకును, ఎండకును కొలను వలె రూపించుటవలన రూపకము. అది "పతత్పుష్పశిలీముఖాశుగా" దిస్థలములలోని శ్లేషతోఁడను, సనాలనీలోత్పలలీలలోచనా యను నెడ నున్న యుపమతోఁడనుఁగూడినందువలన వానితో రూపకమునకు సఙ్కరము.

సమాసములు :

పతత్పుష్పశిలీముఖాశుగైః : పుష్పాణి శిలీముఖాః యస్య సః = పుష్పశిలీముఖః. పుష్పశిలీముఖస్య ఆశుగాః = పుష్పశిలీ ముఖాశుగాః. పతన్తశ్చ తే పుష్పశిలీముఖాశుగాశ్చ = పతత్పుష్పశిలీముఖాశుగాః. తైః = పతత్పుష్పశిలీముఖాశుగైః.

బద్ధాదరయా : బద్ధః ఆదరః యయా సా = బద్ధాదరా. తయా = బద్ధాదరయా.

అశ్రుధారయా : అశ్రూణాం ధారా = అశ్రుధారా. తయా = అశ్రుధారయా.

సనాలనీలోత్పలలీలలోచనా : నాలేన సహ వర్తత ఇతి = సనాలం. నీలం చ తత్ ఉత్పలం చ = నీలోత్పలం. సనాలం చ తత్ నీలోత్పలం

చ = సనాలనీలోత్పలం. సనాలనీలోత్పలస్య లీలేవ లీలా యయోస్తే = సనాలనీలోత్పలలీలే. సనాలనీలోత్పలీలే లోచనే యస్యాస్సా = సనాలలీలోత్పల లీలలోచనా.

భావము :

ఆ దమయన్తి తనపైఁ బడుచున్న మన్మథునియొక్క బాణములచేతను, రాలుచున్న పూవులతోడను, తుమ్మెదలతోడనుఁ గూడిన గాలిచేతను కదలింపఁ బడినదై వేగముగాఁ బ్రవహించు కన్నీటిచే, కాడలతోఁగూడిన నల్లకలువల వంటి నేత్రములు గల్గినదై శృఙ్గారరసమను జలమునకును, గ్రీష్మకాలపు రసమైన యుదకమునకునుఁ గొలనుగా నైనది. ఆమె నలుని మాటలచే దిక్పాలుర ప్రాతికూల్యమువలని యనిష్టములకు భయపడి దుఃఖింపఁ దొడగినది. దానితో బాటు మరునిబాణములచేతను కొట్టఁబడి కామపీడితురాలగుచు దుఃఖించినది.॥౮౬॥

శ్లో॥ అథోద్భ్రమన్తీ రుదతీ గతక్షమా
సనస్రమ్భమాలుప్తరతిః స్థలన్మతిః ।
వ్యధాత్ ప్రియాఽవాప్తి విఘాతనిశ్చయా
న్మృదూని దూనా పరిదేవితాని సా॥ ౮౭

ప॥వి॥ అథ । ఉద్భ్రమన్తీ । రుదతీ । గతక్షమా । ససమ్భ్రమా । లుప్తరతిః । స్థలన్మతిః । వ్యధాత్ । ప్రియాఽవాప్తి విఘాతనిశ్చయాత్ । మృదూని । దూనా । పరిదేవితాని । సా.

టీక॥ అథ = స్మరవికారమేర్పడినపిదప, ప్రియాఽవాప్తివిఘాతనిశ్చయాత్; ప్రియ = ప్రియుని, అవాప్తి = పొందుటలోని, విఘాత = ప్రతిబంధమును విషయీకరించిన,నిశ్చయాత్ = నిర్ధారణవలన, దూనా = సంతాపముఁబొందిన, సా = ఆదమయన్తి,ఉద్భ్రమన్తీ = ఉన్మాదమునుఁబొందుచున్నదై, రుదతీ = ఏడ్చుచున్నదై, గతక్షమా; గత = తొలగిపోయిన, క్షమా = ధైర్యముగలదై, ససమ్భ్రమా = తత్తరపాటుతోఁగూడినదై, లుప్తరతిః = లోపించిన విషయాన్తరమందలి స్పృహఁగల్గినదై , స్థలన్మతిః = తత్తరపాటుఁజెందన బుద్ధిగలదై, మృదూని = మెత్తనైన,

అనగా నొరులహృదయములనుకఱిగించునట్టి, పరిదేవితాని = విలాపములను, వ్యధాత్ = చేసినది.

సమాసములు:

గతక్షమా : గతా క్షమా యస్యాస్సా = గతక్షమా.

ససంభ్రమా : సంభ్రమేణ సహ వర్తత ఇతి = ససంభ్రమా.

లుప్తరతిః : లుప్తా రతిః యస్యాస్సా = లుప్తరతిః.

స్ఖలన్మతిః : స్ఖలన్తీ మతిః యస్యాస్సా = స్ఖలన్మతిః.

ప్రియావాప్తి విఘాతనిశ్చయాత్ : ప్రియస్య అవాప్తిః = పియావాప్తిః. ప్రియావాప్తౌ విఘాతః = ప్రియావాప్తి విఘాతః. ప్రియావాప్తి విఘాతే నిశ్చయః = ప్రియావాప్తివిఘాతనిశ్చయః. తస్మాత్ = ప్రియావాప్తి విఘాతనిశ్చయాత్.

భావము :

మన్మథుని వికారము లేర్పడిన వెంటచే దమయన్తి తన ప్రియునిఁ బడయుటకు విఘ్నములనఁ దెలిసికొనినదై ఉన్మాదమునుఁ బొంది రోదనముఁ జేయుచు, ధైర్యమును వీడి అన్నిటియందును నాసక్తినిఁ గోల్పోయి, తొట్రుపాటుతోఁ గూడిన బుద్ధిగలదై, పరితాపముఁ జెంది విలపించుచుండినది. ॥౮౭॥

శ్లో॥ త్వరస్వ పఞ్చేషుహుతాశనాత్మన
స్తనుష్వ మద్భస్మచయం యశశ్చయమ్ ।
విధే! పరేహాఫలభక్షణవ్రతీ
పతాఽద్య తృప్యన్నసుభిర్మమాఽఫలైః ॥ ౮౮

ప॥వి॥ త్వరస్వ । పఞ్చేషుహుతాశన । ఆత్మనః । తనుష్వ । మద్భస్మచయం । యశశ్చయమ్ । విధే । పరేహాఫలభక్షణవ్రతీ । పత । అద్య । అసుభిః । మమ । అఫలైః.

టీక॥ హేపఞ్చేషుహుతాశన! ఓ, మన్మథుడనునగ్నిదేవా! త్వరస్వ = త్వరపడుము. మద్భస్మచయం = నాబూడిదకుప్పను, ఆత్మనః = నీకు,

యశశ్చయం = కీర్తిరాశిని, తనుష్వ = చేయుము. హేవిధే = ఓబ్రహ్మా! పరేహాఫలభక్షణవ్రతీ; పర = ఇతరులయొక్క, ఈహా = కోరికలకు సంబంధించిన, ఫల = ఫలములను, భక్షణ = తినుటయే, వ్రతీ = వ్రతముగాఁగల్గిన వాఁడవై, అద్య = ఇప్పుడు, అఫలైః = నిష్ఫలములైన, మమ = నాయొక్క, అసుభిః = ప్రాణములచే, తృప్యన్ = తృప్తిఁజెందుచు, పత = పతనముఁజెందుము.

సమాసములు :

హేపఞ్చేషుహుతాశన : పఞ్చ ఇషవః యస్య సః = పఞ్చేషుః. పఞ్చేషురేవ హుతాశనః = పఞ్చేషుహుతాశనః. తస్య సమ్బుద్ధిః = హేపఞ్చేషుహుతాశన.

మద్భస్మచయమ్ : భస్మనాం చయః = భస్మచయః. మమ భస్మచయః = మద్భస్మచయః. తం = మద్భస్మచయమ్.

యశశ్చయమ్ : యశసాం చయః = యశశ్చయః. తం = యశశ్చయమ్.

పరేహాఫలభక్షణవ్రతీ : పరేషామీహాః = పరేహాః. పరేహాణాం. ఫలం = పరేహాఫలం. పరేహాఫలస్య భక్షణం = పరేహాఫలభక్షణం. పరేహాఫల భక్షణే వ్రతం = పరేహాఫలభక్షణవ్రతం. పరేహాఫలభక్షణవ్రతం అస్య అస్తీతి = పరేహాఫలభక్షణవ్రతీ.

అఫలైః : అవిద్యమానం ఫలం యేషాన్తే = అఫలాః. తైః = అఫలైః.

భావము :

ఓస్మరాగ్నీ! త్వరపడుము. నా బూడిద కుప్పను నీ కీర్తిరాశినిఁ గావించుకొనుము. అనగా స్త్రీవధవలనఁ గీర్తినిఁ బొందుము. ఓబ్రహ్మా!ఇతరుల కామనాఫలములను భక్షించుట యందు వ్రతము గల్గిన నీవు వ్యర్థములైపోయిన నా ప్రాణములచేఁ దృప్తినిఁ బొంది పతితుఁడవు కమ్ము అనగా స్త్రీవధవలన పాతకము ననుభవింపుము ॥౮౮॥

శ్లో॥ భృశం వియోగానలతప్యమాన కిం
విలీయ సే నత్వమయోమయం యది।
స్మరేషుభిర్భేద్య! న వజ్రమప్యసి
బ్రవీషి న స్వాన్త! కథం న దీర్యసే॥ ౮౯

ప॥వి॥ భృశం । వియోగానలతప్యమాన । కిం । విలీయసే । న । త్వం । అయోమయం । యది । స్మరేషుభిః । భేద్య । న । వజ్రమ్ । అపి । అసి । బ్రవీషి । న । స్వాన్త । కథం । న । దీర్యసే.

టీక॥ హేభృశంవియోగానలతప్యమానః = మిక్కుటమగువిరహాగ్నిచే దహింపఁబడునట్టివానా! హేస్వాన్త = ఓహృదయమా! త్వం = నీవు, అయోమయంయది = ఇనుమేయైనచో, కిం = ఏల, నవిలీయసే = కఱుగవు? హేస్మరేషుభిః భేద్య! = ఓమన్మథబాణములచే భేదింపఁదగినదానా! (కావునసే) వజ్రమపి = వజ్రముగూడ, నాసి = కానేరవు. (వజ్రము లోహముచే భేదింపఁబడదు) కిన్తు = కాని, కథం = ఎట్లు, నదీర్యసే = భేదింపఁబడవు; నబ్రవీషి = నీస్వరూపమునునేలజెప్పవు.

సమాసములు :

హేవియోగానలతప్యమాన : వియోగస్య అనలః = వియోగానలః. వియోగానలేన తప్యమానః = వియోగానలతప్యమానః. తస్యసమ్బుద్ధిః = హేవియోగానలతప్యమాన.

అయోమయం : అయసః వికారః = అయోమయం.

స్మరేషుభిః : స్మరస్య ఇషవః = స్మరేషవః; తైః = స్మరేషుభిః.

భావము :

విరహాగ్నిచే మిక్కిలి దహింపఁబడునట్టి యో హృదయమా! నీవు ఇనుమే యైనచో నేల కఱుగవు. కావున నినుము కాదు. మన్మథబాణములచే భేదింపఁబడుదానా! నీవు వజ్రముకావు. ఏల యనగా వజ్రము లోహముచే భేదింపఁబడదు. కావున నీవు నీయొక్క స్వరూప మేదో చెప్పవా? ॥౮౯॥

శ్లో॥ విలమ్బసే జీవిత! కిం ద్రవ ద్రుతం
జ్వలత్యద స్తే హృదయం నికేతనమ్।
జహాసి నాఽద్యాపి మృషాసుఖాసికా
మపూర్వమాలస్యమహో తవేదృశమ్॥ ౯౦

ప॥వి॥ విలమ్బసే । జీవిత! । కిం । ద్రవ । ద్రుతం । జ్వలతి । అదః । తే । హృదయం । నికేతనం । జహాసి । న । అద్య । అపి । మృషా । సుఖాసికాం । అపూర్వం । ఆలస్యమ్ । అహో । తవ । ఈదృశమ్.

టీక॥ హేజీవిత = ఓప్రాణమా! కిం = ఏల, విలమ్బసే = తడవొనరించెదవు? ద్రుతం = శీఘ్రముగా, ద్రవ = వెళ్లుము. యతః = ఏలయనగా, తే = నీయొక్క, నికేతనం = నివాసస్థానమైన, హృదయం = హృదయము, జ్వలతి = మండుచున్నది. అద్యాపి = ఇప్పటికిని, మృషా = వ్యర్థముగా, సుఖాసికాం = సుఖాసనమును, నజహాసి = విడువవు. తవ = నీకు, ఈదృశం = ఇటువంటి, ఆలస్యం = విలమ్బము, అపూర్వం = అపూర్వమైనది. అహో = ఆశ్చర్యము.

భావము :

ఓ జీవితమా! ఏల తడ వొనరింతువు? శీఘ్రము గా వెళ్లిపొమ్ము. నీకు నివాసగృహ మైన హృదయము తగలఁబడుచున్నది. ఇప్పటికిని వ్యర్థముగా సుఖాసనమునుఁ గోరుచున్నావు. ఇల్లు తగలఁబడినవు డెవ్వఁడు సుఖముగాఁ గూర్చుండఁగలఁడు? కావున నీవుసుఖముగా గూర్చొని చేయు నాలస్యము వింతగా నున్నది. సోమరిపోతు గూడ తన యిల్లు తగలఁబడితే దానిని విడచిపెట్టి చల్లార్చుటకు పరుగిడును గదా! నీవు గృహము మండిపోవు చున్నను నింటిలోపల నుండి వెలుపలికి రావు. లోపలనే యున్నావు. నీవు అనగా జీవితము వెళ్లిపోయినచో, నాకీ పీడ తొలగును కావున తొందరగా వెళ్లుము. ॥౯౦॥

శ్లో॥ దృశౌ మృషాపాతకినో మనోరథాః
కథం పృథూ వామపి విప్రలేభిరే।

ప్రియశ్రియః ప్రేక్షణఘాతి పాతకం
స్వమశ్రుభిః క్షాలయతం శతం సమాః॥ ౯౧

ప॥వి॥ దృశౌ । మృషాపాతకినః । మనోరథాః । కథం । పృథూ । వామ్ । అపి । విప్రలేభిరే । ప్రియశ్రియః । ప్రేక్షణఘాతి । పాతకం। స్వమ్। అశ్రుభిః । క్షాలయతం । శతం । సమాః.

టీక॥ హేదృశౌ = ఓకన్నులారా! మృషాపాతకినః = అసత్య పాతకమును వహించిన, మనోరథాః = నలునిఁజూడఁగోరికలు, పృథూ = గొప్ప వారైన, అనగా మోసముఁచేయఁదగనివారైన, వామపి = మీయిద్దఱినిఁ గూడ, కథం = ఎట్లు, విప్రలేభిరే = మోసగించినవి? కిఞ్చ = మఱియు, ప్రియశ్రియః! ప్రియునిసౌన్దర్యమును, ప్రేక్షణఘాతి; ప్రేక్షణ = చూచుటను, ఘాతి = ప్రతిబంధించుచున్న, పాతకం = జన్మాన్తరమునఁ జేయఁబడినపాపమును, అశ్రుభిః = కన్నీళ్లచే, శతం = నూఱు, సమాః = సంవత్సరములు, క్షాలయతం = కడుగుడు.

సమాసములు:

మృషాపాతకినః : మృషైవ పాతకం మృషాపాతకం. మృషాపాతకం ఏషామస్తీతి = మృషాపాతకినః.

ప్రియశ్రియః : ప్రియస్య శ్రీః = ప్రియశ్రీః. తస్యాః = ప్రియశ్రియః.

ప్రేక్షణఘాతి : ప్రేక్షణస్య ఘాతి = ప్రేక్షణఘాతి. తత్ = ప్రేక్షణ ఘాతి.

భావము :

ఓ కన్నులారా! మీరు చాల గొప్పవారు. (అనగా విశాలములు) అట్టి మిమ్ములనుఁ గూడ నసత్యపాపమునుఁ గావించిన నా మనోరథములు, ఎట్లు వంచించినవి ? ప్రియుఁడైన నలుని సౌన్దర్యమును జూచుటకు ప్రతిబంధ మైన పాపమును నూఱేండ్లు కన్నీళ్లతో కడుగుడు. ఇఁక నలదర్శనముఁ జేయుటకు నాకు ఆశ లేదు. ॥౯౧॥

శ్లో॥ ప్రియం న మృత్యుం న లభే త్వదీప్సితం
తదేవ న స్యాన్మమ యత్త్వమిచ్ఛసి ।
వియోగమేవేచ్ఛ మనః ప్రియేణ మే
తవ ప్రసాదాన్న భవత్యసావపి॥ ౯౨

ప॥వి॥ ప్రియం । న । మృత్యుం । న । లభే । త్వదీప్సితం । తత్ । ఏవ। న। స్యాత్ । మమ । యత్ । త్వమ్ । ఇచ్ఛసి । వియోగమ్ । ఏవ।ఇచ్ఛ। మనః । ప్రియేణ । మే। తవ । ప్రసాదాత్ । న । భవతి। అసౌ। అపి.

టీక॥ హేమనః=ఓమనస్సా! త్వదీప్సితం = నీకు ఇష్టమైన, ప్రియం = ప్రియుని, నలభే=పొందకయున్నాను. తత్ = అందువలన, త్వం= నీవు, యత్=దేనిని, ఇచ్ఛసి = కోరెదవో, తదేవ = అదియే, మమ= నాకు, నస్యాత్ =కానేరదు. అతః = ఇందువలన, మే = నాయొక్క, ప్రియేణ = ప్రియునిచే, వియోగమేవ=విరహమునే, ఇచ్ఛ = కోరుము. తవ=నీయొక్క, ప్రసాదాత్ =అనుగ్రహమువలన, అసావపి = ఈ వియోగముగూడ, మే=నాకు, నభవతి =కాదు.

వి॥ నలసంయోగముకొఱకు వియోగమును బ్రార్థించుటవలన విచిత్రాలఙ్కారము.

సమాసములు :

త్వదీప్సితం : ఆప్తుమిష్టః=ఈప్సితః; తవ ఈప్సితః=త్వదీప్సితః. తమ్=త్వదీప్సితమ్.

భావము :

ఓ చిత్తమా! నీ కిష్టమైన ప్రియుని పొందకయున్నాను. కావున నీవు దేనిని నాకై కోరెదవో అది లభింప దని తెలియుచున్నది. అందువలన నీవు నాప్రియునితో వియోగమ నే కోరుము. అందువలన నాకీ వియోగము తొలగి పోయి సంయోగము కలుగవచ్చును. ॥౯౨॥

శ్లో॥ న కాకువాక్యైరతివామమఙ్గజం
ద్విషత్సు యాచే పవనం తు దక్షిణమ్ ।

దిశాఽపి మద్భస్మ కిరత్వయం తయా
ప్రియో యయా వైరవిధిర్వధావధిః॥ ౯౩

ప॥వి॥ న। కాకువాక్యైః । అతివామమ్ । అజ్జజం । ద్విషత్సు । యాచే । పవనం । తు। దక్షిణం । దిశా । అపి । మద్భస్మ । కిరతు । అయం। తయా । ప్రియః । యయా । వైరవిధిః । వధావధిః,

టీక॥ ద్విషత్సు = చన్ద్రుఁడు మున్నగు శత్రువుల మధ్య, అతివామం = మిక్కిలివక్రుఁడైన, అజ్జజం=మన్మథుని, కాకువాక్యైః = దీనవచనములతో, నయాచే=ప్రార్థించను. కిన్తు=కాని, దక్షిణం=దక్షిణదిక్కున జన్మించిన,(దాక్షిణ్యముగల్గిన) పవనం=వాయువును, యాచే=యాచింతును. అయం = ఈవాయువు, యయా = ఏ, దిశా=దిక్కుచే, ప్రియః=ప్రియుడైననలుఁడు, సఞ్చరతే=సంచరించునో, తయా = ఆ దిక్కుతోఁడను, మద్భస్మ = నాబూడిదెను, కిరతు = వెదఁజల్లుగాత. వైరవిధిః=వైరమును నడుపుట, వధావధిః=మరణమును నంతము గాఁగల్గి యుండును. 'మరణాన్తాని వైరాణి' అను న్యాయము ననుసరించి వైరము మరణమువరకే యుండును కాన దక్షిణ పవనము శత్రుపక్షమునందున్నను నా మరణముతో నతని వైరము తీరి నాకీ యుపకారముఁ జేయు నని యర్థము.

సమాసములు :

కాకువాక్యైః : కాకురూపాణి చ వాక్యాని చ=కాకువాక్యాని. తైః= కాకువాక్యైః.

వైరవిధిః: వైరస్య విధిః=వైరవిధిః.

వధావధిః : వధః అవధిః యస్య సః=వధావధిః.

భావము :

నాకు శత్రువులైన చన్ద్రమదనమలయ పవనములలో మిక్కిలి వక్రుఁడైన మన్మథుని మాత్రము యాచింపను. కాని దక్షిణ వాయువును మాత్రము

యాచింతును. ఇతడు దక్షిణుఁడుగాన దాక్షిణ్యవంతుఁడు. ఏ దిక్కున నా ప్రియుఁడైన నలుడు సంచరించుచున్నాడో, ఆ వైపు నా భస్మము నితఁడు వెదఁజల్లుఁగాత. దక్షిణపవనుడు వైరి వర్గమునకుఁ జంద్రాదులవలెఁ జెంది యున్నను. "వైరాణి మరణాన్తాని" యని చెప్పిన ప్రకారము నా మరణముతో నతనికి నాపై వైరము తీరును గాన నా భస్మమునుఁ జల్లుటలో నతనికి కష్ట ముండదు. ॥౯౩॥

శ్లో॥ అమూని గచ్ఛన్తి యుగాని న క్షణః
కియత్ సహిష్యే న హి మృత్యురస్తి మే।
స మాం న కాంతః స్ఫుటమంతరుజ్ఝితా
న తం మనస్తచ్చ న కాయవాయవః॥ ౯౪

ప॥వి॥ అమూని । గచ్ఛన్తి । యుగాని । న । క్షణః । కియత్ । సహిష్యే । న । హి । మృత్యుః । అస్తి । మే । సః । మాం । న । కాన్తః । స్ఫుటమ్ । అంతః । ఉజ్ఝితా । న । తం । మనః । తత్ । చ । న । కాయవాయవః.

టీక॥ గచ్ఛన్తి = కడిచిపోవుచున్న, యుగాని = యుగములు, నక్షణః = క్షణ కాలముకాదు. అనగా ఒక్కొక్క క్షణము యుగసహస్రములగుచున్నది. కియత్ = ఎంతకాలము, సహిష్యే = సహింపఁగలను? మృత్యుః = మరణము, మే = నాకు.నాస్తిహి = లేదుగదా. సః = ఆ, కాన్తః = ప్రియుడు, అన్తః = అన్తరాత్మయందు, మాం = నన్ను, నోజ్ఝితా = విడువడు, తం = వానిని, మనశ్చ = మనస్సుఁగూడ, నోజ్ఝితా = విడువదు. స్ఫుటం = స్పష్టము. కాయవాయవః = శరీరమందలి ప్రాణవాయువులు, నోజ్ఝితారః = విడువఁబోవు.

సమాసములు :

కాయవాయవః : కాయస్య వాయవః = కాయవాయవః.

భావము :

కడచుచున్న యుగములు ఒక్క క్షణముకాదు. ఒక్కొక్క క్షణము గూడ యుగసహస్రము లగుచున్నవి. ఎంత సహింపఁగలను. చావు నాకు లేదు

గదా? ఆ ప్రియుఁడైన నలుడో నన్ను లోన విడువడు. వానిని నాయన్తరాత్మయు విడువదు. ఇది స్పష్టము. నా శరీరమందలి ప్రాణాది వాయువులు గూడ నన్ను విడువవు. అయ్యో! ఏమిగతి. ॥౯౪॥

శ్లో॥ మదుగ్రతాపవ్యయశక్తశీకరః
సురాః! స వః కేన పపే కృపార్ణవః ।
ఉదేతి కోటిర్న ముదే మదుత్తమా
కిమాశు సఙ్కల్పకణశ్రమేణ వః॥ ౯౫

ప॥వి॥ మదుగ్రతాపవ్యయసక్తశీకరః । సురాః । సః । వః । కేన । పపే । కృపార్ణవః । ఉదేతి । కోటిః । న । ముదే । మదుత్తమా । కిమ్।ఆశు। సఙ్కల్పకణశ్రమేణ । వః.

టీక॥ హేసురాః = ఓ దేవతలారా! మదుగ్రతాపవ్యయశక్తశీకరః; మత్ = నాయొక్క, ఉగ్రతాప = తీవ్రతాపముయొక్క, వ్యయ = నాశమునందు, శక్త = సమర్థములైన, శీకరః = తుంపురులుగల, వః = మీయొక్క, కృపార్ణవః = దయాసాగరము, కేన = ఎవ్వనిచే, పపే = త్రాడఁబడినది? సఙ్కల్పకణశ్రమేణ; సఙ్కల్పకణ = సఙ్కల్పలేశముయొక్క, శ్రమేణ = పరిశ్రమచే, (అనగా స్వల్పసఙ్కల్పముచేతనే), మదుత్తమా = నాకంటెనుత్తమమైన, కోటిః = స్త్రీకోటి, అనగా మఱియొకస్త్రీ, వః = మీకు, ముదే = సంతోషమునకై, నోదేతికిము = ఉదయించదాయేమి?

సమాసములు :

మదుగ్రతాపవ్యయశక్తశీకరః: మమ ఉగ్రతాపః = మదుగ్రతాపః. మదుగ్రతాపస్య వ్యయః = మదుగ్రతాపవ్యయః. మదుగ్రతాపవ్యయేశక్తాః = మదుగ్రతాపవ్యయశక్తాః. మదుగ్రతాపవ్యయశక్తాఃశీకరాః యస్యసః = మదుగ్రతాపవ్యయశక్తశీకరః.

కృపార్ణవః: కృపాయాః అర్ణవః = కృపార్ణవః.

మదుత్తమా : మత్ ఉత్తమా = మదుత్తమా.

సఙ్కల్పకణశ్రమేణ : సఙ్కల్పస్య కణః = సఙ్కల్పకణః. సఙ్కల్పకణస్య శ్రమః = సఙ్కల్పకణశ్రమః. తేన = సఙ్కల్పకణశ్రమేణ.

భావము :

ఓ దేవతలారా ! నా తీవ్రతాపమును హరించుటకు శక్తి గల నీటి తుంపురలతోఁ గూడిన మీయొక్క దయాసముద్రమును నెవ్వరు పానముఁగావించినారు? తొల్లి సముద్రము నగస్త్యుఁడు పానముఁ జేసెను కదా. అట్లే యిప్పుడు ఈ దయాసముద్రము నెవ్వరు పానముఁగావించిరి ? నీ కొఱకే అనగానిన్నుఁ బొందుట కొఱకే యా దయాసముద్రము పానముఁ జేయఁబడె ననుట తగదు. ఏల యనగా మీరు లేశమాత్రము సఙ్కల్పించుకొనినచో నాకంటె నుత్తమస్త్రీ మీకానన్దమొసంగగల్గినది లభించదా? కావున దయఁజూపవలసిన నావంటి దీనురాలియందు విపరీతముగా మీరు వర్తించుట యుచితము కాదు. ॥౯౩॥

శ్లో॥ మమైవ వాహర్దివమశ్రుదుర్దినైః
ప్రసహ్య వర్షాసు ఋతౌ ప్రసజ్జితే
కథం ను శృణ్వన్తు సుషుప్య దేవతా
భవత్వరణ్యే రుదితం న మే గిరః॥ ౯౪

ప॥వి॥ మమ । ఏవ । అహర్దివం । అశ్రుదుర్దినైః । ప్రసహ్య । వర్షాసు । ఋతౌ । ప్రసజ్జితే । కథం । ను । శృణ్వన్తు । సుషుప్య । దేవతాః । భవతు । అరణ్యే । రుదితం । న । మే । గిరః.

టీక॥ అథవా = లేదా, అహర్దివం = పగలురాత్రి, మమైవ = నాయొక్కయే, అశ్రుదుర్దినైః = బాష్పవర్షములచే, ప్రసహ్య = బలవన్తముగా, వర్షాసు ఋతౌ = వర్షర్తువు, ప్రసజ్జితేసతి = ప్రవర్తింపఁబడగనే, దేవతాః = దేవతలు, సుషుప్య = నిద్రించి. మేగిరః = నాయొక్కమాటలను, కథంనుశృణ్వన్తు = ఎట్లువినెదరు? (అందువలననే) మేగిరః = నాయొక్కమాటలు, కథం = ఎట్లు, అరణ్యే = అరణ్యమందలి, రుదితం = రోదనముగా, నభవతు = కాదు?.

వి॥ దేవతలకు నిద్రతో సమ్బన్ధము లేకపోయినను, సమ్బన్ధముఁ జెప్పుట వలన నతిశయోక్తి.

దమయన్తీవచనములకు నరణ్యరుదితత్వము లేక పోయినను నరణ్య

రుదితత్వము చెప్పుటవలన, నరణ్యరుదితత్వసాదృశ్య మాక్షేపింపఁ బడుచున్నది కాన నిదర్శనాలఙ్కార భేదము.

సమాసములు :

అహర్దివమ్ : అహ్ని చ దివా చ = అహర్దివం.

అశ్రుదుర్దినైః : అశ్రుభిః దుర్దినాని = అశ్రుదుర్దినాని, తైః = అశ్రుదుర్దినైః.

భావము :

లేదా రేయింబవలు నా కన్నీళ్లవలని మేఘచ్ఛన్నదివసములచే బలవన్తముగా వర్షర్తువు ప్రవర్తింపఁబడగనే దేవతలు చక్కగా నిదురించి, నామాటల నెట్లు వినఁగలరు? అట్టి నా మాట లెట్లు అరణ్యరుదితములు గావు. వర్షర్తువు ప్రారంభముకాగనే శ్రీమహావిష్ణువు నిదురించును. ఆయనయందలి దేవతాత్వ సామ్యముచే, నిన్ద్రాదులకు నిద్ర ఆరోపితమైనది. కాన దేవత లెవ్వరును నా మొర వినుట లేదని యాశయము ॥౯౬॥

శ్లో॥ ఇయం న తే నైషధ! దృక్పథాతిథి
స్త్వదేకతానస్య జనాయ యాతనా।
హ్రదే హ్రదే హా! న కియద్గవేషితః
స వేధసాఽగోపి ఖగోపి వక్తి యః॥ ౯౭

ప॥వి॥ ఇయం । న । తే । నైషధ। దృక్పథాతిథిః। త్వదేకతానస్య । జనాయ । యాతనా । హ్రదే । హ్రదే । హా । న । కియత్ । గవేషితః । సః । వేధసా। అగోపి । ఖగః । అపి । వక్తి । యః.

టీక॥ హేనైషధ! = ఓనలమహారాజా! ఇయం = ఈదమయన్తి, త్వదేకతానస్య; త్వత్ = నీయందే, ఏకతానస్య = ఆసక్తిఁగల్గిన, జనస్య = జనమునకు అనగా నాకు, యాతనా = తీవ్రవేదన, తే = నీకు. దృక్పథాతిథిః; దృక్పథ = నేత్రమార్గమునకు, అతిథిః = గోచరము, న = కాదు. కిఞ్చ = మఱియు, యః = ఏ, ఖగః = హంస, వక్తి =

నలునకు నాబాధనుచెప్పునో, సః = ఆహంసయు, వేధసా = బ్రహ్మచే, అగోపి = దాచఁబడినది. (ఏలయనగా) హ్రదేహ్రదే = అన్నికొల నులయందును, కియత్ = ఎంత, నగవేషితః = వెదకఁబడలేదు? హా = కష్టము.

సమాసములు :

దృక్పథాతిథిః : దృశోః పన్థాః = దృక్పథః. దృక్పథస్య అతిథిః = దృక్పథాతిథిః.

త్వదేకతానస్య : త్వయి ఏకతానః = త్వదేకతానః. తస్య = త్వదేకతానస్య.

భావము :

ఓ నలమహారాజా! నీయందే యాసక్తి గల నాయొక్క యీ తీవ్రవేదన నీ దృష్టికి గోచరము కాలేదు. ఏల యనగా నీవు చాల దూరమందున్నావు. మఱియు నా యాతనను నీకు చెప్పఁగల్గిన హంసనుఁ గూడ బ్రహ్మదాచి పెట్టెను. ఏల యనగా అన్ని కొలనుల యందును దాని నెంత వెదకితిని! కష్టము. ॥౯౭॥

శ్లో॥ మమాఽపి కిం నో దయసే దయాఘన!
త్వదఙ్ఘ్రిమగ్నం యది వేత్థ మే మనః।
నిమజ్జయన్ సన్తమసే పరాశయం
విధిస్తు వాచ్యః క్వతవాఽఽగసః కథా॥ ౯౮

ప॥వి॥ మమ । అపి । కిం । నో । దయసే । దయాఘన । త్వదఙ్ఘ్రిమగ్నం। యది । వేత్థ । మే । మనః । నిమజ్జయన్ । సన్తమసే । పరాశయం। విధిః । తు । వాచ్యః । క్వ । తవ । ఆగసః । కథా.

టీక॥ హేదయాఘన; = ఓదయతోఘనమైనవాడా! మమ = నాయొక్క, మనః = మనస్సు, త్వదఙ్ఘ్రిమగ్నం; త్వత్ = నీయొక్క, అఙ్ఘ్రి = పాదములయందు, మగ్నం = నాటినదిగా, అనగానీపాదములను శరణుఁ

గలదిగా, యదివేత్సి = తెలిసికొంటివో, మమాఽపి = నాకును, కింనోదయసే = ఏలదయఁజూపవు? అథవా = లేదా, పరాశయం = ఇతరులహృదయమును, స్తమసే = గొప్పయన్ధకారమందు, నిమజ్జయన్ = ముంచుచున్న, విధిస్తు = బ్రహ్మయో, వాచ్యః = నిందింపఁదగినవాఁడు. తవ = నీదగు, ఆగసః = అపరాధముయొక్క, కథా = కథ, క్వ = ఎక్కడ?.

సమాసములు :

హేదయాఘన : దయయా ఘనః = దయాఘనః. తస్యసమ్బుద్ధిః = హేదయాఘన.

త్వదఙ్ఘ్రిమగ్నం : తవ అఙ్ఘ్రీ = త్వదఙ్ఘ్రీ. త్వదఙ్ఘ్రోః మగ్నః = త్వదఙ్ఘ్రిమగ్నః. తం = త్వదఙ్ఘ్రిమగ్నం.

పరాశయం : పరస్య ఆశయః = పరాశయః. తమ్ = పరాశయం.

భావము :

ఓదయాసాన్ద్రా! నా మనస్సు నీ చరణములను శరణు బొందిన దని తెలిసికొనినచో, నాయందు దయను నెరపవాయేమి? లేదా పరుల హృదయమును గొప్పచీకటియందు ముంచుచున్న బ్రహ్మయే నిన్దార్హుఁడు, నీ యపరాధమేమియు లేదు. బ్రహ్మచే వ్యామోహమునుఁ బొంది నీవు నన్నుఁ దెలుసుకొనుటలేదే గాని నా యెడ దయలేకపోవుటచేతఁ గాదు. ॥౯౮॥

శ్లో॥ కథావశేషం తవ సా కృతే గతే
త్యుపైష్యతి శ్రోత్రపథం కథం న తే।
దయాణునా మాం సమనుగ్రహీష్యసే
తదాఽపి తావద్యది నాథ నాధునా॥ ౯౯

ప॥వి॥ కథావశేషం । తవ । సా । కృతే । గతా । ఇతి । ఉపైష్యతి । శ్రోత్రపథం । కథం । న । తే । దయాణునా । మాం । సమనుగ్రహీష్యసే । తదా । అపి । తావత్ । యది । నాథ । న । అధునా.

టీక॥ హేనాథ = ఓనాథా! తవకృతే = నీకొఱకు, సా = ఆదమయన్తి, కథావశేషం = కథశేషముగాఁ గలదిగా, అనగా నవసానమును, గతాఇతి = పొందినదని, తవ = నీయొక్క, శ్రోత్రపథం = కర్ణమార్గమును, కథం = ఎట్లు, నోపైష్యతి = పొందదు? తదాఽపి = దానినివిని నసమయమందును, దయాణునా = దయాలేశముతో, మాం = నన్ను, సమనుగ్రహీష్యసేతాపత్ = అనుగ్రహింపవా? తప్పక యనుగ్రహింపఁగలవు. అధునా = ఇప్పుఁడు, నయది = కానిచో, మాఽస్తు = వలదు. (వెనుక నీవునాకై నిర్వేదమునుఁబొందుట మహానుగ్రహము)

సమాసములు ;

కథావశేషం : కథా అవశేషః యస్య సః = కథావశేషః. తం = కథావశేషం.

శ్రోత్రపథం : శ్రోత్రయోః పన్థాః = శ్రోత్రపథః. తం = శ్రోత్రపథం.

దయాణునా : దయాయాః అణుః = దయాణుః. తేనా = దయాణునా.

భావము :

ఓనాథా! నీకొఱకు దమయన్తి యవసానముఁ బొందిన దను విషయమెట్లు నీ చెవికి రాదు? తప్పక రాఁగలదు. కాని దానిని వినిన సమయమందును దయాలేశముతో నన్ననుగ్రహింపవా? తప్పక అనుగ్రహింపఁగలవు. ఒకవేళ ఇప్పుడు కాకపోయినచో పోనిమ్ము. వెనుక నన్ను గూర్చి యనుశోకించుట యైనను గొప్ప యనుగ్రహమే. ॥౯౯॥

శ్లో॥ మమాదరీదం విదరీతుమాన్తరం
తదర్థికల్పద్రుమ కిఞ్చిదర్థయే।
భిదాం హృది ద్వారమవాప్య మైవ మే
హతాసుభిః ప్రాణసమః సమజ్గమః॥ ౧౦౦

ప।వి॥ మమ । ఆదరి । ఇదం । విదరీతుం । ఆన్తరం । తత్ । అర్థికల్పద్రుమః । కిఞ్చిత్ । అర్థయే । భిదాం । హృది । ద్వారమ్ । అవాప్య । మా । ఏవ । మే । హతాసుభిః । ప్రాణసమః । సమం । గమః.

టీక॥ హేనాథ = ఓనాథా! మమ = నాయొక్క, ఇదం = ఈ, అన్తరం = హృదయము, విదరీతుం = పగలుటకు, ఆదరి = ఆదరముగల్గియున్నది. తత్ = అందువలన, హేఅర్థికల్పద్రుమ! = ఓయాచకులపాలిటికల్పవృక్షమా, కిఞ్చిత్ = కొంచెము, అర్థయే = యాచింతును. (ఏమనగా) ప్రాణసమః = ప్రాణములతోసమానమైన, త్వం = నీవు, హృది = హృదయమందలి, భిదాం = పగులు అనెడి, ద్వారమ్ = ద్వారమును, అవాప్య = పొంది, అనగా మార్గమునుఁబొంది, మే = నాయొక్క, హతాసుభిః హత = నిన్నుఁబొందనందువలన నిష్ఫలములైన, అసుభిః = ప్రాణములతో, సమం = కూడ, మాగమః = వెలువడఁబోకుము.

సమాసములు :

ఆదరి : ఆదరః అస్యాఽస్తీతి = ఆదరి.

హేఅర్థికల్పద్రుమ : అర్థినాం కల్పద్రుమః = అర్థికల్పద్రుమః. తస్య సమ్బుద్ధిః = హేఅర్థికల్పద్రుమ.

హతాసుభిః: హతాశ్చ తే అసవశ్చ = హతాసవః. తైః = హతాసుభిః.

ప్రాణసమః: ప్రాణైః సమః = ప్రాణసమః.

భావము :

ఓ నాథా! నా హృదయము పగలుటకు నాసక్తి గల్గి యున్నది. ఓయాచకుల పాలిటి కల్పవృక్షమా! నేను నిన్నొక విషయమును యాచింతును. ప్రాణ సమానమైన నీవు నాహృదయమందు నెలకొని యున్నావు. కాన నా ప్రాణము వెల్వెడిపోవు నపుడు నీవును వానితోఁ బాటు నా హృదయరన్ధ్రమునుండి వెడలి పోకుము. నాకు ప్రాణోత్క్రమణముజరుగు నప్పుఁడు జన్మాన్తరమునందు నీవే నాకుఁ బతివి కావలయు నను కోరిక యున్నది. కావున నిర్యాణకాలమందే కోరికతో ప్రాణములను జీవుఁడు విడచునో, ఆ కోరికల ప్రకారము జన్మాన్తరమునందు జరుగును కాన నీవు నా హృదయమునుండి వెళ్లవలదు అనగా నప్పుడు నిన్నే ధ్యానించుచుందును. ॥౧౦౦॥

శ్లో॥ ఇతి ప్రియాకాకుభిరున్మిషన్ భృశం
దిగీశదూత్యేన హృది స్థిరీకృతః ।

నృపం స యోగేఽపి వియోగమన్మథః
క్షణం తముద్భ్రాన్తమజీజనత్ పునః॥ ౧౦౧

ప॥ వి॥ ఇతి । ప్రియాకాకుభిః । ఉన్మిషతా । భృశం । దిగీశదూత్యేన। హృది। స్థిరీకృతః । నృపం । సః । యోగే । అపి । వియోగమన్మథః। క్షణం। తమ్ । ఉద్భ్రాన్తమ్ । అజీజనత్ । పునః.

టీక॥ దిగీశదూత్యేన; దిగీశ = దిక్పాలురయొక్క, దూత్యేన = దూత్యముచే, హృది = హృదయమందు, స్థిరీకృతః = ఇంతకాలము వరకును స్థిరముగావింపఁబడిన, సః = ఆ, వియోగమన్మథః = విప్రలమ్భశృఙ్గారము, ఇతి = ఇట్లు, ప్రియాకాకుభిః; ప్రియా = ప్రియురాలియొక్క, కాకుభిః = దీనవచనములచే, ఉన్మిషతా = ఉద్బుద్ధమైనదగుచు అనగా జాగృతినొందినదగుచు, తం = ఆ, నృపం = రాజును, యోగేఽపి = సాన్నిధ్యమున్నను, క్షణం పునః = క్షణకాలము, ఉద్భ్రాన్తచిత్తం = ఉన్మాదముతోఁగూడిన మనస్సునుఁ గల వానినిగా, అజీజనత్ = చేసెను.

సమాసములు :

ప్రియాకాకుభిః: ప్రియాయాః కాకవః = ప్రియాకాకవః. తైః = ప్రియాకాకుభిః.

దిగీశదూత్యేన : దిశామీశాః = దిగీశాః. దిగీశానాం దూత్యం = దిగీశదూత్యమ్. తేన = దిగీశదూత్యేన

స్థిరీకృతః : అస్థిరః స్థిరః సమ్పద్యమానః కృతః = స్థిరీకృతః.

వియోగమన్మథః : వియోగస్య మన్మథః = వియోగమన్మథః.

భావము :

ఆ నలుఁడు దిక్పాలురకు దూత్యమును వహించిన వెంటనే యతనియందలి విప్రలమ్భశృఙ్గార మణగి యుండినది. కాని యిట్లు ప్రియురా లగు దమయన్తి దైన్యముతో మాట్లాడుటవలన నది మఱల నుద్బుద్ధమైనదై యొకవైపు ప్రియురాలి సామీప్య మున్నను వానివలన నున్మత్తునిఁ గావించినది. ॥౧౦౧॥

శ్లో॥ మహేన్ద్రదూత్యాది సమస్తమాత్మన
స్తతః స విస్మృత్య మనోరథస్థితైః।
క్రియాః ప్రియాయా లలితైః కరమ్బితా
వికల్పయన్నిత్థమలీకమాలపత్॥ ౧౦౨

ప॥వి॥ మహేన్ద్రదూత్యాది । సమస్తమ్ । ఆత్మనః । తతః । సః। విస్మృత్య। మనోరథస్థితైః । క్రియాః । ప్రియాయాః । లలితైః । కరమ్బితాః । వికల్పయన్ । ఇత్థమ్ । అలీకమ్ । ఆలపత్.

టీక॥ తతః = ఉన్మాదమేర్పడినపిదప, సః = ఆ నలుఁడు, ఆత్మనః = తన యొక్క, మహేన్ద్రదూత్యాది = ఇన్ద్రదూత్యమున్నగు, సమస్తం = సకలకార్యమును, విస్మృత్య = మఱచి, మనోరథస్థితైః = మనోరథములచే ననగా సఙ్కల్పములచే, స్థితైః = కల్పితములైన, లలితైః = విలాసములతో, కరమ్బితాః = మిళితములైన, ప్రియాయాః = ప్రియురాలి యొక్క, క్రియాః = శృఙ్గారచేష్టలను, వికల్పయన్ = ఆలోచించుచు, ఇత్థం = చెప్పఁబోవువిధముగా, అలీకం = జ్ఞానరహితముగా, ఆలపత్ = మాట్లాడెను.

సమాసములు:

మహేన్ద్రదూత్యాదిః దూతస్య కర్మ = దూత్యం. మహేన్ద్రస్యదూత్యం = మహేన్ద్రదూత్యం. మహేన్ద్రదూత్యం ఆదిః యస్య తత్ = మహేన్ద్రదూత్యాది.

మనోరథస్థితైః : మనోరథే స్థితాని = మనోరథస్థితాని. తైః = మనోరథస్థితైః.

భావము :

ఇట్లు ఉన్మాద మేర్పడగనే, యా నలుఁడు తన కర్తవ్యమైన, యింద్ర దూత్యము మున్నగు సమస్త కృత్యములను మఱచి, మనోరథకల్పితములైన విలాసములతో మిళితము లైన ప్రియురాలి శృఙ్గారచేష్టలను, ఆలోచించుచుఁ జెప్పబోవు విధముగా దనకుఁ దెలియకుండనే, మాట్లాడఁ దొడగెను. ॥౧౦౨॥

శ్లో॥ అయి! ప్రియే! కస్య కృతే విలప్యతే
విలిప్యతే హా ముఖమశ్రుబిన్దుభిః ।
పురస్త్వయాలోకి నమన్నయన్న కిం
తిరశ్చలల్లోచనలీలయా నలః॥ ౧౦౩

ప॥వి॥ అయే । ప్రియే । కస్య । కృతే । విలప్యతే । విలిప్యతే । హా! । ముఖమ్ । అశ్రుబిన్దుభిః । పురః । త్వయా । ఆలోకి । నమన్ । అయం । న । కిం । తిరశ్చలల్లోచనలీలయా । నలః.

టీక॥ అయిప్రియే! = ఓప్రియురాలా!, కస్యకృతే = ఎవనికొఱకు. విలప్యతే = ఏడ్చుట. ముఖం = మోము, అశ్రుబిన్దుభిః = కన్నీటిబొట్టులతో, విలిప్యతే = పూయఁబడుచున్నది, హా = కష్టము, పురః = ఎదుట, నమన్ = నమస్కరించుచున్న, అయం = ఈ, నలః = నలుఁడు, తిరశ్చలల్లోచనలీలయా; తిరః = అడ్డముగా, చలత్ = ప్రసరించుచున్న, లోచన = నేత్రములయొక్క, లీలయా = విలాసముచే, నాలోకికిం = చూడఁబడలేదాయేమి?

సమాసములు :

అశ్రుబిన్దుభిః: అశ్రూణాం బిన్దవః = అశ్రుబిన్దవః. తైః = అశ్రుబిన్దుభిః.

తిరశ్చలల్లోచనలీలయా : తిరః చలతీతి = తిరశ్చలత్. తిరశ్చలచ్చ తత్ లోచనం చ = తిరశ్చలల్లోచనం. తిరశ్చలల్లోచనస్య లీలా = తిరశ్చలల్లోచనలీలా. తయా = తిరశ్చలల్లోచనలీలయా.

భావము :

ఓప్రియురాలా! ఎవనికొఱకేడ్చెదవు. నీ మోమును కన్నీటిబొట్లు మలినపఱచుచున్నవి. నీ యెదుటఁ బ్రణమిల్లుచున్న యీ నలుని నీకటాక్షముతోఁ జూడలేదా? మనిషి యెదుటనున్నను లేనట్లు భావించి నిందిచుట యుక్తము గాదు. ॥౧౦౩॥

శ్లో॥ చకాస్తి బిన్దుచ్యుతకాతిచాతురీ
ఘనాశ్రుబిన్దుస్రుతికైతవాత్తవ ।

మసారసారాక్షి ! ససారమాత్మనా
తనోషి సంసారమసంశయం యతః॥ ౧౦౪

ప॥వి॥ చకాస్తి । బిన్దుచ్యుతకాతిచాతురీ । ఘనాశ్రుబిన్దుస్రుతికైతవాత్ । తవ । మసారసారాక్షి । ససారమ్ । ఆత్మనా । తనోషి । సంసారమ్ । అసంశయం । యతః.

టీక॥ మసారసారాక్షి; మసారసార = శ్రేష్ఠములైన యింద్రనీలమణులవంటి, అక్షి = కన్నులుకలదానా! ఘనాశ్రుబిన్దుస్రుతికైతవాత్; ఘన = దట్టమైన, అశ్రుబిన్దు = కన్నీటిబిన్దువులయొక్క, స్రుతి = స్రావముయొక్క, కైతవాత్ = నెపమువలన, బిన్దుచ్యుతకాతిచాతురీ; బిన్దుచ్యుతక = అనుస్వారచ్యుతకమెనెడి విచిత్రవాక్యరచనయందు, అతిచాతురీ = మిక్కిలి నేర్పు, తవ = నీకు, భాతి = ప్రకాశించుచున్నది. యతః = ఏచాతుర్యమువలననే, సంసారం = సంసారమును, సంసారశబ్దమును, ఆత్మనా = నీసామర్థ్యముచేత, ససారం = సారవన్తముగను, తొలగినయనుస్వారము కలదిగను, అనగా సంసార శబ్దములో, ననుస్వారము దొలగినచో ససారమని యగును కాన ససారముగను, అనగా సారముతోఁగూడినదిగను, తనోషి = చేయుచున్నావు. అసంశయం = సన్దేహములేదు.

వి॥ అశ్రుబిన్దుస్రుతియందు, కైతవశబ్దముచే, తద్రూపమును నపహ్నవించి బిన్దుచ్యుతకత్వమును, ఆరోపించుటవలన నపహ్నవాలఙ్కారము.

దాని నుపజీవించి ససార మను శ్లిష్టపదముచే లభ్యములైన అర్థములకు రెంటికిని అభేదాధ్యవసాయము చేయుటచే, బిన్దుచ్యుతక మను కావ్యరచన నుత్ప్రేక్షించుటచే శ్లేషమూలకమును, నపహ్నవముతోఁ గూడినదియు నగు నుత్ప్రేక్ష. అసంశయ మను వ్యఞ్జకమునుఁ బ్రయోగించుటవలన నిది వాచ్యము.

సమాసములు :

బిన్దుచ్యుతకాతిచాతురీ: బిన్దోః చ్యుతమేవ = బిన్దుచ్యుతకం. బిన్దుచ్యుతకే అతి చాతురీ = బిన్దుచ్యుతకాతిచాతురీ.

ఘనాశ్రుబిన్దుస్రుతికైతవాత్ : ఘనాని చ తాని అశ్రూణి చ = ఘనాశ్రూణి. ఘనాశ్రూణాం బిన్దవః = ఘనాశ్రుబిన్దవః. ఘనాశ్రుబిన్దూనాం స్రుతిః = ఘనాశ్రుబిన్దుస్రుతిః. ఘనాశ్రుబిన్దుస్రుతేః కైతవం = ఘనాశ్రుబిన్దుస్రుతికైతవం. తస్మాత్ = ఘనాశ్రుబిన్దు సుతికైతవాత్.

హేమసారసారాక్షి : మసారాణాం సారౌ = మసారసారౌ. మసారసారావివ అక్షిణీ యస్యాస్సా = మసారసారాక్షీ. తస్యాః సమ్బుద్ధిః = హే మసారసారాక్షి !

ససారం : సారేణ సహితః = ససారః. తమ్ = ససారం.

అసంశయం : సంశయస్య అభావః = అసంశయం.

భావము :

శ్రేష్ఠములైన యిన్ద్రనీలమణులవంటి కన్నులు కలదానా! దట్టమైన కన్నీళ్లబొట్టుల నెపముచే, నీకు బిన్దుచ్యుతకమను విచిత్రవాక్యభేదముతోఁగూడిన కావ్యరచనయందు సామర్థ్య మున్నట్లు తెలుపు చున్నావు. అట్టి చాతుర్యము నీకుండుటవలననే, సంసారమును, సంసారశబ్దమును, ససారముగను అనగా సారవన్తముగను, అనుస్వారరహితముగను చేయుచున్నావు. సందేహములేదు. సంసారశబ్దమునందు "సం"అను నెడనున్న సున్న తొలగించో నది ససారమగును. ససార మనగా సారవన్తమైన దని యర్థము. అట్లు సున్న తొలగుటయే యిఁట బిన్దుచ్యుతకము. అనగా నామె సంసారశబ్దమును ననుస్వారశూన్యము గావించి సంసారమును ససారముఁజేయుటయే గాక, బిన్దుచ్యుతక కావ్యరచనా నైపుణినిఁ గూడఁ బ్రదర్శించిన దని భావము. ॥౧౦౪॥

శ్లో॥ అపాస్తపాథోరుహి శాయితం కరే
కరోషి లీలానలినం కిమాననమ్।
తనోషిహారం కియదశ్రుణఃస్రవై
రదోషనిర్వాసిత భూషణే హృది॥ ౧౦౫

ప॥వి॥ అపాస్తపాథోరుహి । శాయితం । కరే । కరోషి । లీలానలినం । కిమ్ । ఆననమ్ । తనోషి । హారం । కియత్ । అశ్రుణః । స్రవైః । అదోషనిర్వాసితభూషణే । హృది.

టీక॥ హే ప్రియే = ఓ ప్రియురాలా! కిం = ఏల, అపాస్తపాథోరుహి: అపాస్త = విడువఁబడిన, పాథోరుహి = లీలాకమలముఁ గల్గిన, కరే = చేతియందు, శాయితం = పరుండఁబెట్టఁబడిన, అనగా ఉంచఁబడిన, ఆననమ్ = ముఖమునే, లీలానలినం = లీలాకమలమును, కరోషి = చేయుచున్నావు? అదోషనిర్వాసితభూషణే; అదోష = దోషములు, అనగా నపవాదములు లేకయే, నిర్వాసిత = తొలగింపఁబడిన, భూషణే = ఆభరణములుగల్గిన, హృది = హృదయమందు, అశ్రుణః = కన్నీటియొక్క, స్రవైః = ధారలచేతనే, హారం = హారమును, కియత్ = ఎంతకాలము, లేదా ఏల, తనోషి = చేయుచున్నావు.

సమాసములు :

అపాస్తపాథోరుహి : పాథసి రోహతీతి = పాథోరుట్. అపాస్తం పాథోరుట్ యస్మిన్ సః = అపాస్తపాథోరుట్. తస్మిన్ = అపాస్తపాథోరుహి.

లీలాకమలం : లీలార్థం కమలం = లీలాకమలం. తత్ = లీలాకమలం.

అదోషనిర్వాసితభూషణే : అవిద్యమానః దోషః యస్మిన్ కర్మణి తత్ = అదోషం. అదోషం నిర్వాసితాని = అదోషనిర్వాసితాని. అదోషనిర్వాసితాని భూషణాని యస్యాస్సా = అదోషనిర్వాసితభూషణా. తస్యాః సమ్బుద్ధిః = అదోషనిర్వాసితభూషణే.

భావము :

ఓ ప్రియురాలా: హస్తమునందు లీలాకమలమునుఁ దొలగించి దాని స్థానమున నీమోమును చిన్నవలన, లీలాకమలము గావించితివా యేమి? అట్లు చేయకుము. లీలాకమలమునుఁ దీసికొనుము. చింత వలదు. దొంగలవలన భయము గాని, యితరాపరాధములు గాని లేకయే విరహవశముచే ముక్తాహారాద్యాభరణములు తొలగింపఁబడిన నీవక్షఃస్థలమునందు నెంతకాలము, కన్నీటి బిన్దువులచే ముక్తాహారముల నాపాదించెదవు? కావున నట్లు చేయకుము. భూషణములను ధరించుము. దుఃఖింపవలదు. లోకమున నేరము చేసినవానిని తొలగించినవిధముగ, సొమ్ములు దొలగింపఁబడినవా యను విషయము సూచితము. ॥౧౦౫॥

శ్లో॥ దృశోరమఙ్గల్యమిదం మిలజ్జలం
కరేణ తావత్పరి మార్జయామి తే।
అథా పరాధం భవదఙ్ఘ్రిపఙ్కజ
ద్వయీరజోభిః సమమాత్మమౌలినా ॥ ౧౦౬

ప॥వి॥ దృశోః । అమఙ్గల్యమ్ । ఇదం । మిలత్ । జలం । కరేణ । తావత్ । పరిమార్జయామి । తే । అథ । అపరాధం । భవదఙ్ఘ్రిపఙ్కజద్వయీరజోభిః । సమమ్ । ఆత్మమౌలినా.

టీక॥ ఇదం = ఈ, తే = నీయొక్క, దృశోః = కన్నులయందు, మిలత్ = ఉత్పన్నమైన, అమఙ్గల్యం = అమఙ్గలకరమైన, జలం = నీటిని(కన్నీటిని) కరేణ = చేతిచే, పరిమార్జయామి = తుడుచుచున్నాను. అథ = తుడిచిన పిదప, అపరాధం = నేనునిన్ను వంచించిననేరమును, భవదఙ్ఘ్రిపఙ్కజద్వయీరజోభిః; భవత్ = నీయొక్క, అఙ్ఘ్రిపఙ్కజ = పాదపద్మముల యొక్క, ద్వయీ = జంటయొక్క, రజోభిః = ధూళులతో, సమం = కూడ, ఆత్మమౌలినా = నాకిరీటముచే, అనగా వన్దనముచే, పరిమార్జయామి = తుడుచుకొనెదను.

వి॥ పాదపఙ్కజధూళులతోడ నని కలిసమ్మిశ్రమగు సహభావముఁ జెప్పుట వలన సహోక్త్యలఙ్కారము.

సమాసములు :

అమఙ్గల్యం : మఙ్గలస్య అర్హం = మఙ్గల్యం. న మఙ్గల్యం = అమఙ్గల్యం. తత్ = అమఙ్గల్యమ్.

భవదఙ్ఘ్రిపఙ్కజద్వయీరజోభిః: అఙ్ఘ్రిపఙ్కజే ఇవ = అఙ్ఘ్రి పఙ్కజే. భవత్యాః అఙ్ఘ్రిపఙ్కజే = భవదఙ్ఘ్రిపఙ్కజే. భవదఙ్ఘ్రిపఙ్కజయోః ద్వయీ = భవదఙ్ఘ్రిపఙ్కజద్వయీ. భవదఙ్ఘ్రిపఙ్కజద్వయ్యాః రజాంసి = భవదఙ్ఘ్రిపఙ్కజద్వయీరజాంసి. తైః = భవదఙ్ఘ్రిపఙ్కజద్వయీరజోభిః.

ఆత్మమౌలినా: ఆత్మనః మౌలిః = ఆత్మమౌలిః. తేన = ఆత్మమౌలినా.

భావము :

ఓదమయన్తీ! నీ కన్నులయం దేర్పడిన యశుభకరమైన నీటిని తుడిచెదను. తుడిచిన పిదప నేను నిన్నింతవఱకు వంచించిన నేరమును, నీ పాదపద్మముల ధూళులతోఁ గూడ నా కిరీటముచే అనగా వందనముచే తుడుచుకొనెదను. నీ పాదధూళిని తుడుచుటతోఁ బాటు నా యపరాధమును నా కిరీటముతోఁ గూడినశిరమును నీ పాదములపై వ్రాల్చి ప్రణమిల్లి తుడుచుకొనెదను. ॥౧౦౬॥

శ్లో॥ మమ త్వదచ్ఛాఙ్ఘ్రినఖామృతద్యుతేః
కిరీటమాణిక్యమయూఖమఞ్జరీ।
ఉపాసనామస్య కరోతు రోహిణీ
త్యజత్యజాఽకారణరోషణే రుషమ్ ॥ ౧౦౭

ప॥వి॥ మమ । త్వదచ్ఛాఙ్ఘ్రినఖామృతద్యుతేః। కిరీటమాణిక్యమయూఖమఞ్జరీ । ఉపాసనామ్ । అస్య । కరోతు । రోహిణీ । త్యజ । త్యజ । అకారణ రోషణే । రుషమ్.

టీక॥ హేఅకారణరోషణే! = ఓసి నిష్కారణరోషముగలదానా!, రోహిణీ = ఏట్టినైన, కిరీటమాణిక్యమయూఖమఞ్జరీ; కిరీట = కిరీటమందలి, మాణిక్య = రత్నములయొక్క, మయూఖమఞ్జరీ = కిరణపుంజమనెడి, రోహిణీ = రోహిణీయను, చన్ద్రునికిప్రియురాలైనతార, అస్య = ఈఎదుటనున్న, త్వదచ్ఛాఙ్ఘ్రినఖామృతద్యుతేః; త్వత్ = నీయొక్క, అచ్ఛ = స్వచ్ఛములైన, అఙ్ఘ్రినఖ = పాదమందలిగోళ్లనెడి, అమృతద్యుతేః = చన్ద్రునికి, ఉపాసనాం = పూజను, కరోతు = చేయునుఁగాత. రుషం = రోషమును, త్యజత్యజ = విడువుము, విడువుము.

వి॥ ఇచ్చట పాదనఖములను చన్ద్రునిగను, మాణిక్యమయూఖమఞ్జరిని రోహిణిగను రూపించుటవలనరూపకము.

సమాసములు :

త్వదచ్ఛాఙ్ఘ్రినఖామృతద్యుతేః : అచ్ఛే చ తే అఙ్ఘ్రీ చ = అచ్ఛాఙ్ఘ్రీ. తవ అచ్ఛాఙ్ఘ్రీ = త్వదచ్ఛాఙ్ఘ్రీ. త్వదచ్ఛాఙ్ఘ్రోః నఖాః = త్వదచ్ఛాఙ్ఘ్రినఖాః.

త్వదచ్ఛాఙ్ఘ్రినఖా ఏవ అమృతద్యుతిః = త్వదచ్ఛాఙ్ఘ్రినఖామృతద్యుతిః. తస్య = త్వదచ్ఛాఙ్ఘ్రినఖామృతిద్యుతేః.

కిరీటమాణిక్యమయూఖమఞ్జరీ : కిరీటే మాణిక్యాని = కిరీటమాణిక్యాని. కిరీటమాణిక్యానాం మయూఖాః = కిరీటమాణిక్యమయూఖాః. కిరీటమాణిక్య మయూఖానాం మఞ్జరీ = కిరీటమాణిక్యమయూఖమఞ్జరీ

అకారణరోషణే : అవిద్యమానం కారణం యస్మిన్ కర్మణి తద్యథా భవతి తథా = అకారణం. అకారణం రోషణా = అకారణరోషణా. తస్యాస్సమ్బుద్ధిః = హే అకారణరోషణే.

భావము :

ఓసి నిష్కారణరోషము గలదానా? రక్తవర్ణము గల నా కిరీటమాణిక్య కిరణపుంజ మనెడి రోహిణి యను చన్ద్రప్రియ యగు తార నీయొక్క పాద నఖము లనెడి చన్ద్రునిం గొలచుఁగాత. అనగా నేను నీ పాదములకు వన్దనము గావించునపుడు నా కిరీటమందలి రత్నకాంతిపుంజము తెల్లని నీ కాలిగోళ్లపైఁ బడునని యర్థము. కావున నీవు రోషము వదలివేయుము. నా ప్రణిపాతమే నీయెడ నేను కావించిన యపరాధములకు ప్రతీకారము. ॥౧౦౭॥

శ్లో॥ తనోషి మానం మయి చేన్మనాగపి
త్వయి శ్రయే తద్బహుమానమానతః ।
వినమ్య వక్త్రం యది వర్తసే కియ
న్నమామి తే చణ్డి! తదా పదావధి॥ ౧౦౮

ప॥వి॥ తనోషి । మానం । మయి । చేత్ । మనాక్ । అపి ।త్వయి।శ్రయే । తత్ । బహుమానమ్ । ఆనతః । వినమ్య । వక్త్రం । యది । వర్తసే । కియత్ । నమామి । తే । చణ్డి! । తదా । పదావధి.

టీక॥ హేచణ్డి = ఓసి తీవ్రకోపముగలదానా! మనాగపి = కొంచెమైనను, మానం = రోషమును, మయి = నాయెడ, తనోషిచేత్ = చేసితివో, తత్ = అప్పుడు, త్వయి = నీవిషయమున, ఆనతస్సన్ = వంగిన వాఁడనై, బహుమానం = పూజను లేదా, సన్మానమును, శ్రయే =

చేతును. కిఞ్చ = మఱియు, వక్త్రం = ముఖమును, కియత్ = కొంచెము, వినమ్య = (రోషముచే) వంచి. వర్తసేచేత్ = ఉంటివో, తదా = అప్పుడు, పదావధి = పాదములవరకును, నమామి = ప్రణమిల్లుదును.

సమాసములు :

పదావధి : పదం అవధిః యస్మిన్ కర్మణి తద్యథా భవతి తథా = పదావధి

భావము :

ఓ కోపశీలా, నీవు నాయెడ నిసుమంత కోపమును జేసితివో, అప్పుడు నీ విషయమున నమ్రుడనై గొప్ప పూజనుగాని, సన్మానమును గాని చేయగలను. నీవు రోషవశముచే, తల వాల్చుకొని యుంటివో, అప్పుడు నేను నీపాదములవఱకును నమస్కరించి నీ రోషమును దొలగింతును నీ యల్ప మానమును అనగా కోపమును బహుమానము తోడను, నీ యల్పనమనమును బహునమనముచేతను దొలగింతు నని యాశయము. ॥౧౦౮॥

శ్లో॥ ప్రభుత్వభూమ్నాను గృహాణ వా న వా
ప్రణామమాత్రాధిగమేఽపి కః శ్రమః ।
క్వ యాచతాం కల్పలతాసి మాం ప్రతి
క్వ దృష్టిదానే తవ బద్ధముష్టితా ॥ ౧౦౯

ప॥వి॥ ప్రభుత్వభూమ్నా । అనుగృహాణ । వా । న । వా । ప్రణామమాత్రాధిగమే । అపి । కః । శ్రమః । క్వ । యాచతాం । కల్పలతా । అసి । మాం । ప్రతి । క్వ । దృష్టిదానే । తవ । బద్ధముష్టితా.

టీక॥ ఓదమయన్తీ! ప్రభుత్వభూమ్నా; ప్రభుత్వ = (నాజీవితము నీకధీనము కాన) నాపైని నీకున్నయధికారముయొక్క, భూమ్నా = అతిశయముచే, అనుగృహాణవా = అనుగ్రహింపుము, నవాఅనుగ్రహాణ = అనుగ్రహింపకపొమ్ము. కిన్తు = కాని, ప్రణామమాత్రాధిగమేఽపి; ప్రణామ మాత్ర = నమస్కారమునుమాత్రము. అధిగమేఽపి = పొందుట

యందును, కః = ఏమి, శ్రమః = భారము? యాచతాం = యాచకులకు, కల్పలతా = కల్పవృక్షమైన, అసి = నీవు, క్వ = ఎక్కడ? మాం ప్రతి = నన్నుఁగూర్చి, దృష్టిదానే = దృష్టినొసంగుటయందు, అనగా నన్నుఁజూచుటయందు, తవ = నీయొక్క, బద్ధముష్టితా = లోభిత్వము, (గట్టిపిడికిలిగల్గియుండుట) క్వ = ఎక్కడ.

వి॥ దానమందుఁ గల్పలతగా నుండుటకు, దృష్టిదానమునందు లుబ్ధురాలుగ నుండుటకును సంబంధము లేదు. ఇది రెండును విరూపములు కాన విరూపముల నొకచోటఁ జేర్చుటవలన విషమాలఙ్కారము,

భావము :

ఓదమయన్తీ! నా జీవితము నీ కధీనము. కావున నీకు నాపైఁ బ్రభుత్వము అనగా నధికార మున్నది. కావున నట్టి ప్రభుత్వశక్తిచే నన్ను ననుగ్రహింపుము. లేదా అనుగ్రహింపకుము. కాని నావన్దనములను స్వీకరించుటలో నీకేమి శ్రమ యున్నది? అదియు, సాధ్యపడనిచో దర్శన మొసంగియైనను ననుగ్రంపుము యాచకుల పాటికి కల్పవృక్ష మైన నీవెక్కడ? దర్శన మొసంగుటలో నీ లుబ్ధత్వ మెక్కడ? ఇవి రెండును పరస్పరవిరుద్ధములు కాన కటాక్షములచే నన్ను ననుగ్రహింపుము. ॥౧౦౯॥

శ్లో॥ స్మరేషుబాధాం సహసే మృదుః కథం
హృది ద్రఢీయః కుచసంవృతే తవ।
నిపత్య వైసారిణకేతనస్య వా
వ్రజన్తి బాణా విముఖోత్పతిష్ణుతామ్॥ ౧౧౦

ప॥వి॥ స్మరేషుబాధాం । సహసే । మృదుః । కథం । హృది । ద్రఢీయః । కుచసంవృతే । తవ । నిపత్య । వైసారిణకేతనస్య । వా । వ్రజన్తి । బాణాః । విముఖోత్పతిష్ణుతామ్.

టీక॥ హేభైమి = ఓదమయన్తీ! మృదుః = మెత్తనిశరీరముగల, త్వం = నీవు, స్మరేషుబాధాం; స్మరేషు = మన్మధబాణములయొక్క, బాధాం = బాధను, కథం = ఎట్లు, సహసే = సహింతువు? అథవా = లేదా,

వైసారిణకేతనస్య: వైసారిణ = మీనమును, కేతనస్య ధ్వజమందుఁ గల్గిన మన్మథునియొక్క, బాణః = బాణము, ద్రఢీయఃకుచసంవృతే; ద్రఢీయః = మిక్కిలిగట్టివైన, కుచ = స్తనములచే, సంవృతే = మూయఁబడిన, తవ = నీయొక్క, హృది = హృదయమందు, నిపత్య = పడి, విముఖోత్పతిష్ణుతాం; విముఖ = (కుచములదెబ్బచే) వెనుకకుఁదిరిగినవై, ఉత్పతిష్ణుతాం = పైకెగురుస్వభావమును, వ్రజన్తివా = పొందుచున్నవా; (కానిచో నీ కింతటి యుపేక్ష యేల?)

సమాసము:

స్మరేషుబాధాం : స్మరస్య ఇషవః = స్మరేషవః. స్మరేషూణాం బాధా = స్మరేషుబాధా. తామ్ = స్మరేషుబాధాం.

కుచసంవృతే : కుచాభ్యాం సంవృతం = కుచసంవృతం. తస్మిన్ = కుచసంవృతే.

వైసారిణకేతనస్య : విసరతీతి = విసారీ. విసార్యేవ = వైసారిణః. వైసారిణః కేతనే యస్య సః = వైసారిణకేతనః. తస్య = వైసారిణకేతనస్య.

విముఖోత్పతిష్ణుతాం : విముఖాశ్చ తే ఉత్పతిష్ణవశ్చ = విముఖోత్పతిష్ణవః. విముఖోత్పతిష్ణూనాం భావః = విముఖోత్పతిష్ణుతా. తామ్ = విముఖోత్పతిష్ణుతాం.

భావము :

ఓదమయన్తీ! మెత్తని యొడలు గల్గిన నీవు మన్మథుని బాణముల దెబ్బ నెట్లు సహింతువు. లేదా, మీనధ్వజుని బాణములు, నీ దృఢతరము లగు స్తనములచే మూయబడిన హృదయముపైనఁ బడి వెనుకకుఁ దిరిగి పై కెగురుచున్నవా? కానిచో నీ కున్న మన్మథబాధకు నీవిట్లు ఉపేక్షించుట యెట్లు సంభవించును. ॥౧౧౦॥

శ్లో॥ స్మితస్య సమ్భావయ సృక్వణౌ కణాన్
విధేహి లీలాచలమఞ్చలం భ్రువోః ।

అపాఙ్గరథ్యాపథికీఞ్చ హేలయా
ప్రసహ్య సన్ధేహి దృశం మమోపరి ॥ ౧౧౧

ప॥వి స్మితస్య । సమ్భావయ । సృక్వణా । కణాః । విధేహి । లీలాచలమ్ । అఞ్చలం । భ్రువోః । అపాఙ్గరథ్యాపథికీం । చ । హేలయా । ప్రసహ్య । సన్ధేహి । దృశం । మమ । ఉపరి.

టీక॥ స్మితస్య = చిఱునగవుయొక్క, కణాన్ = కణములను, సృక్వణా = సెలవులచే, అనగా పెదవులకొనలచే, సమ్భావయ = గౌరవింపుము. భ్రువోః = కనుబొమ్మలయొక్క, అఞ్చలం = కొనను, లీలాచలం; లీలా = విలాసముతో, చలం = చఞ్చలముగా, విధేహి = చేయుము. తథా = అట్లే. అపాఙ్గరథ్యాపథికీం; అపాఙ్గరథ్యా = కటాక్షమార్గమునందు, పథికీం = బాటసారియైన, దృశం = నేత్రమును. మమ = నాయొక్క, ఉపరి = పైన, హేలయా = లీలతో, ప్రసహ్య = బలాత్కారముగా, సన్ధేహి = ప్రసరింపఁజేయుము.

సమాసములు :

లీలాచలం : లీలయా చలం = లీలాచలం. తత్ = లీలాచలం.

అపాఙ్గరథ్యాపథికీం : అపాఙ్గ ఏవ రథ్యా = అపాఙ్గరథ్యా. అపాఙ్గరథ్యాయాం పథికీ = అపాఙ్గరథ్యాపథికీ. తామ్ = అపాఙ్గరథ్యాపథికీం.

భావము :

ఓదమయస్త్రీ! నీ చిఱునగవుయొక్క లేశభాగమును నీ పెదవి యంచులచే శోభింపఁజేయుము. కనుబొమ్మల కొనలను విలాసముతో కదలింపకుము. కడకంటిత్రోవన బాటసారి యగు కన్నును నాపై లీలతోఁ బఱపుము. ॥౧౧౧॥

శ్లో॥ సమాపయ ప్రావృషమశ్రువిప్రుషాం
స్మితేన విశ్రాణయ కౌముదీముదః
దృశావితః ఖేలతు ఖఞ్జనద్వయీ
వికాసి పఙ్కేరుహమస్తు తే ముఖమ్ ॥ ౧౧౨

ప॥వి॥ సమాపయ । ప్రావృషమ్ । అశ్రువిప్రుషాం । స్మితేన । విశ్రాణయ । కౌముదీముదః । దృశౌ । ఇతః । ఖేలతు । ఖఞ్జనద్వయీ । వికాసి పఙ్కేరుహమ్ । అస్తు । తే । ముఖమ్.

టీక॥ కిఞ్చ = మఱియు, అశ్రువిప్రుషాం = కన్నీటిబొట్లయొక్క, ప్రావృషం = వర్షఋతువును, సమాపయ = పూర్తిజేయుము. స్మితేన = చిఱునగవుచే, కౌముదీముదః = వెన్నెలవలని ప్రమోదములను, విశ్రాణయ = ఇమ్ము. దృశౌ = కన్నులనెడి, ఖఞ్జనద్వయీ = కాటుకపిట్టలజంట, ఇతః = ఈనాయందు, ఖేలతు = ఆడునుగాత. తే = నీయొక్క, ముఖం = మోము, వికాసి = వికాసముఁబొందిన, పఙ్కేరుహం = తామరపూవు, అస్తు = అగుఁగాక.

సమాసములు :

అశ్రూణాం విప్రుషః : అశ్రువిప్రుషః. తాసాం = అశ్రువిప్రుషాం.

కౌముదీముదః : కౌముద్యాః ముదః = కౌముదీముదః. తాః = కౌముదీముదః.

ఖఞ్జనద్వయీ : ఖఞ్జనయోః ద్వయీ = ఖఞ్జనద్వయీ.

వికాసిపఙ్కేరుహమ్ : వికాసి చ తత్ పఙ్కేరుహం చ = వికాసి పఙ్కేరుహం.

భావము :

నీ కన్నీటివర్షర్తువును సమాప్తిఁగావింపుము, నీ చిఱునగవుచే వెన్నెల వలని సంతోషములను గల్పింపుము. నీ కన్నులనెడి కాటుకపిట్టల జంట నాపై నాడనిమ్ము. నీముఖము వికసించిన పద్మము కానిమ్ము. ౧౧౨॥

శ్లో॥ సుధారసోద్వేలనకేళిమక్షర
స్రజా సృజాన్తర్మమ కర్ణకూపయోః ।
దృశౌ మదీయే మదిరాక్షి కారయ
స్మితశ్రియా పాయసపారణావిధిమ్॥ ౧౧౩

ప॥వి॥ సుధారసోద్వేలనకేళిమ్ । అక్షరస్రజా । సృజ । అన్తః । మమ । కర్ణకూపయోః । దృశౌ । మదీయే । మదిరాక్షి! । కారయ ।స్మితశ్రియా । పాయసపారణావిధిమ్.

టీక॥ హేమదిరాక్షి! =ఓసి మదమునుఁగల్గించు కన్నులుగలదానా! అక్షరస్రజా = వర్ణపఙ్క్తిచే, అనగా మాటలనుఁగూర్చుటచే, కర్ణకూపయోః = కర్ణరన్ధ్రములయొక్క, అన్తః = లోపల, సుధారసోద్వేలనకేళిం; సుధారస = అమృతరసముయొక్క, ఉద్వేలన =పొంగిపొరలునట్టి, కేళిం = క్రీడను, సృజ = చేయుము. అనగా సంభాషింపుము. మదీయే = నాకుసంబంధించిన, దృశౌ = కన్నులను, స్మితశ్రియా = చిఱునగవు సోయగముచే, పాయసపారణావిధిం; పాయసపారణా=ఉపవాసమైన పిదపఁజేసెడి పాయసభోజనముయొక్క, విధిం = క్రియను, కారయ = చేయించుము.

సమాసములు :

సుధారసోద్వేలనకేళిం : సుధారసస్య ఉద్వేలనం = సుధారసోద్వేలనం. సుధారసోద్వేలనమేవ కేళిః = సుధారసోద్వేలనకేళిః. తామ్ = సుధారసోద్వేలనకేళిం.

అక్షరస్రజా : అక్షరాణాం స్రక్ = అక్షరస్రక్. తయా = అక్షరస్రజా.

కర్ణకూపయోః : కర్ణౌ కూపావివ = కర్ణకూపౌ. తయోః = కర్ణకూపయోః.

మదీయే : మమ ఇమే = మదీయే. తే = మదీయే.

మదిరాక్షి : మదిరే అక్షిణీ యస్యాస్సా = మదిరాక్షీ. తస్యాస్సమ్బుద్ధిః = హేమదిరాక్షి.

స్మితశ్రియా : స్మితస్య శ్రీః = స్మితశ్రీః. తయా = స్మితశ్రియా.

పాయసపారణావిధిమ్ : పాయసస్య పారణా = పాయసపారణా. పాయసపారణైవ విధిః = పాయసపారణావిధిః. తమ్ = పాయసపారణావిధిమ్.

భావము :

ఓసి, మోహింపఁజేయుకన్నులుకలదానా! వర్ణావళిచే ననగా మాటలనుఁ గూర్చుటచే, నా కర్ణరన్ధ్రములలోపల నమృతరసము నుప్పొంగించెడి లీలనుఁ జేయుము. అనగాఁ జక్కగా మాట్లాడి యా మాటలచే నా చెవ్వులయం దమృత రసము నుప్పొంగింపుము. ఎన్నడును నీ చిఱునగవునుఁ జూడక యుపవాసము గావించు నా కన్నులకు నీ చిఱునగవుసోయగములతో నుపవాసాంతము నందా చరించెడి పాయసాన్నముతో పారణనుఁ జేయింపుము. ॥౧౧౩॥

శ్లో॥ మమాఽఽసనార్ధే భవ మణ్డనం న న
ప్రియే! మదుత్సఙ్గవిభూషణం మమ।
భ్రమాత్ భ్రమాదాలపమఙ్గ! మృష్యతాం
వినా మమోరః కతరత్త్వాసనమ్॥ ౧౧౪

ప॥వి॥ మమ । ఆసనార్ధే । భవ । మణ్డనం । న । న । ప్రియే । మదుత్సఙ్గవిభూషణం । మమ । భ్రమాత్ । భ్రమాత్ । ఆలపమ్ । అఙ్గ । మృష్యతాం । వినా । మమ । ఉరః । కతరత్ । తవ।ఆసనమ్.

టీక॥ హేప్రియే! = ఓప్రియురాలా! మమ = నాయొక్క, ఆసనార్ధే = సింహాసనముయొక్క యర్ధభాగమున, మణ్డనం = అలఙ్కారము, భవ = కమ్ము (అచ్చటఁగూర్చుండుము). నన = కూడదుకూడదు ఇది చాల అనుచితము. కిన్తు = కాని, మదుత్సఙ్గవిభూషణం; మత్ = నాయొక్క, ఉత్సఙ్గ = ఒడికి, విభూషణం = ఆభరణము, భవ = కమ్ము అనగా నొడియందు కూర్చొనుము(అదియుకాదనినచో) భ్రమాత్ = భ్రాన్తివలన, ఆలపమ్ = జెప్పితిని. భ్రమాత్ = భ్రాన్తివలన, ఆలపమ్ = చెప్పితిని. అఙ్గ, = ఓదమయన్తి! మృష్యతాం = క్షమింపఁబడునుఁగాత. కిన్తు = కాని, మమ = నాయొక్క, ఉరః = వక్షః స్థలమును, వినా = కాకుండ, తవ = నీకు, ఆసనం = అసనము, కతరత్ = ఏదియున్నది? ముందుఁజెప్పిన, ఆసనార్ధనమునకంటెను, ఒడికంటెను, వక్షఃస్థలమే యుత్కృష్టమైన దని యర్థము.

వి॥ ఇచ్చట దమయన్తి యను నాధేయమునకుఁ గ్రమముగా ననేకము లగు నాధారములను అనగా-అర్ధాసనోత్సఙ్గ-వక్షఃస్థలములనుఁ జెప్పుటవలన పర్యాయాలఙ్కారము.

సమాసములు :

ఆసనార్ధే : అర్ధమాసనస్య = ఆసనార్ధం. తస్మిన్ = ఆసనార్ధే.

మదుత్సఙ్గవిభూషణం : మమ ఉత్సఙ్గః = మదుత్సఙ్గః. మదుత్సఙ్గస్య విభూషణం = మదుత్సఙ్గవిభూషణం,

భావము :

ఓ ప్రియురాలా! నా యాసనముయొక్క సగపాలు నాక్రమించి దానికి భూషణము కమ్ము. ఇది కూడదు ఇది కూడదు. దీనిని నేను ఆలోచింపక చెప్పితిని కాన ఉనికంటెను శ్రేష్ఠమైన నా యొడికి భూషణము కమ్ము. అనగా నా యొడియందుఁ గూర్చుండుము. ప్రియురాలా భ్రమతోఁ జెప్పినాను భ్రమతో జెప్పినాను. క్షమించుము. నా యీ యొడికంటెను నుత్కృష్ట మైన యాసన మున్నది. అదేదనగా నా వక్షఃస్థలము. నా వక్షఃస్థలమును వదలి మఱి యేది నీకు, ఆసనము కాఁగలదు. కావున నా వక్షఃస్థలము నలఙ్కరింపుము. ॥౧౧౪॥

శ్లో॥ అధీతపఞ్చాశుగబాణవఞ్చనే !
స్థితామద స్తర్బహిరేషి చేదురః ।
స్మరాశుగేభ్యో హృదయం బిభేతు న
ప్రవిశ్య త త్త్వన్మయసంపుటే మమ॥ ౧౧౫

ప॥వి॥ అధీతపఞ్చాశుగబాణవఞ్చనే । స్థితా । మద స్తః । బహిః । ఏషి । చేత్ । ఉరః । స్మరాశుగేభ్యః । హృదయం । బిభేతు । న । ప్రవిశ్య । తత్ । త్వన్మయసంపుటే । మమ.

టీక॥ అధీతపఞ్చాశుగపాణవఞ్చనే!; అధీత = అభ్యసింపఁబడిన, పఞ్చాశుగ = పఞ్చబాణునియొక్క, బాణ = బాణములకు, వఞ్చనే = మోసము గలదానా, (హేభైమి = ఓదమయన్తీ =) త్వం = నీవు, మద స్తః =

నాలోన, స్థితా = ఉన్నావు. అథ = పిదప, బహిః = వెలుపల, ఉరః = వక్షఃస్థలమును, ఏషిచేత్ = పొందితివో, తత్ = అప్పుడు, మమ = నాయొక్క, హృదయం = హృదయము, త్వన్మయసంపుటే = నీయొక్క రూపముననున్న సంపుటయందు, ప్రవిశ్య = ప్రవేశించి, స్మరాశుగేభ్యః = మన్మథబాణములనుండి, నబిభేతు = భయపడక యుండునుగాక.

సమాసములు :

అధీతపఞ్చాశుగబాణవఞ్చనే: పఞ్చ ఆశుగాః యస్య సః = పఞ్చాశుగః. పఞ్చాశుగస్య బాణాః = పఞ్చాశుగబాణాః. పఞ్చాశుబాణానాం వఞ్చనా = పఞ్చాశుగబాణవఞ్చనా. అధీతా పఞ్చాశుగబాణవఞ్చనా యయా సా = అధీతపఞ్చాశుగబాణవఞ్చనా: తస్యాఃసమ్బుద్ధిః = అధీతపఞ్చాశుగబాణవఞ్చనే:

మదన్తః : మమ అన్తః = మదన్తః.

స్మరాశుగేభ్యః : స్మరస్య ఆశుగాః = స్మరాశుగాః. తేభ్యః = స్మరాశుగేభ్యః.

త్వన్మయసంపుటే : తవ వికారః = త్వన్మయః త్వన్మయశ్చాసౌసంపుటశ్చ త్వన్మయసంపుటః. తస్మిన్ = త్వన్మయసంపుటే.

భావము :

ఓ దమయన్తీ! నీవు పఞ్చబాణుని శరములను వంచించుటలోఁ జక్కఁగా నభ్యాసముఁ గావించినదానవు? నీవు నాహృదయమందున్నావు. ఇఁక నీవు వెలుపల నా వక్షస్థలమునందుంటివో, అప్పుడు నాహృదయము త్వద్రూప మైన సంపుటయందు అనగా పెట్టెయందుండి స్మరబాణములవలని భయము లేక యుండును. అనగా నా యభ్యన్తరమునందు, అనగా, నా లోపల, నా వెలుపల అనగా నా వక్షస్థలమునందు నీవు నెలకొనినచో నాకు లోపల వెలుపల నీ రక్షణ ముండుటవలన మన్మథబాణముల బెడద యుండదు. ॥౧౧౫॥

శ్లో॥ పరిష్వజస్వానవకాశబాణతా
స్మరస్య లగ్నే హృదయద్వయేఽస్తు నౌ।

దృఢా మమ త్వత్కుచయోః కఠోరయో
రురస్థలీయం పరిచారికోచితా॥ ౧౧౬

ప॥వి॥ పరిష్వజస్వ । అనవకాశబాణతా । స్మరస్య । లగ్నే । హృదయద్వయే । అస్తు । నౌ । దృఢా । మమ । త్వత్కుచయోః । కఠోరయోః । ఉరస్థలీ । ఇయం । పరిచారికా । ఉచితా.

టీక॥ హే ప్రియే = ఓ ప్రియురాలా! పరిష్వజస్వ = కౌగలింపుము. తథాసతి = అట్లు కౌగలించుకొనినచో, లచ్నే = ఒండొంటితో నతుకుకొనిపోయిన, నౌ = మనయొక్క, హృదయద్వయే = రెండుహృదయములయందును, స్మరస్య = మన్మథునికి, అనవకాశబాణతా = అవకాశములేని బాణముల ప్రయోగము కల్గియుండుట, అస్తు = అగును. కిఞ్చ = మఱియు, దృఢా = కఠినమైన, మమ = నాయొక్క, ఇయం = ఈ, ఉరస్థలీ = వక్షస్థలి, కఠోరయోః = కఠినములైన, త్వత్కుచయోః = నీ స్తనములకు, పరిచారికా = పరిచారికగా, ఉచితా = తగినది.

వి॥ సమమైన వస్తువులకు యోగమున్నప్పుడు సమాలఙ్కారము గాన నిచట పరస్పరాలిఙ్గనముచే, సమములైన హృదయములకు చేరికయు, సమములైన యురఃస్థలములకు చేరికయు నేర్పడుటవలన సమాలఙ్కారము.

సమాసములు :

అనవకాశబాణతా : అవిద్యమానః అవకాశః యేషాం తే = అనవకాశాః. అనవకాశాః బాణాః యస్య సః అనవకాశబాణః. అనవకాశబాణస్య భావః = అనవకాశబాణతా.

హృదయద్వయే : హృదయయోః ద్వయం = హృదయద్వయం. తస్మిన్ = హృదయద్వయే.

త్వత్కుచయోః : తవ కుచౌ = త్వత్కుచౌ. తయోః = త్వత్కుచయోః.

ఉరస్థలీ : ఉరసః స్థలీ = ఉరస్థలీ.

భావము :

ఓదమయన్తీ! నీవు నన్ను కౌగలించు కొనుము. అట్లు కౌగలింపులో మన యిఱువురి హృదయములు సందులేక యొండొంటితో నతుకుకొని

పోయినచో మన్మథబాణములు దూరుట కవకాశముండదు. మఱియు దృఢమైన నా వక్షస్థలి కఠినములగు నీ స్తనములకు పరిచారికగా నుండుటకుఁ దగినది. ॥౧౦౬॥

శ్లో॥ శుభాష్టవర్గ స్త్వదనఙ్గజన్మన
స్తవాధరేఽలిఖ్యత యత్ర లేఖయా।
మదియ దన్తక్షతరాజి రఞ్జనైః
స భూర్జతామార్జతు బిమ్బపాటలః ॥ ౧౦౭

ప॥వి॥ శుభాష్టవర్గః । త్వదనఙ్గజన్మనః । తవ । అధరే । అలిఖ్యత । యత్ర । లేఖయా । మదీయదన్తక్షతరాజిరఞ్జనైః । సః । భూర్జతామ్ । ఆర్జతు । బిమ్బపాటలః.

టీక॥ యత్ర = ఏ, తవ = నీయొక్క, అధరే = పెదవియందు, రేఖయా = రేఖలచే, త్వదనఙ్గజన్మనః; త్వత్ = నీదైన, అనఙ్గ = మన్మథుని యొక్క, జన్మనః = పుట్టుకకుసమ్బంధించినదైన, శుభాష్టవర్గః; శుభ = శుభమును సూచించెడి, అష్టవర్గః = జ్యోతిశ్శాస్త్రమునకు సంబంధించిన యష్టవర్గ, అలిఖ్యత = రేఖారూపముతో వ్రాయఁబడినది. (రేఖారూపమైనది శుభసూచకమనియు బిందురూపమైనవి యశుభసూచికమనియు భావము.) మదీయదన్తక్షతరాజిరఞ్జనైః; మదీయ = నాదైన, దన్తక్షత = దన్తక్షతములయొక్క, రాజి = పఙ్క్తిచే, రఞ్జనైః = రంగువేయుట చేత, బిమ్బఫలవత్ = దొండపండువలె, పాటలః = ఎఱ్ఱనైన, సః = ఆ పెదవి, భూర్జతాం = భూర్జపత్రముగానుండుటను, ఆర్జతు = పొందును గాక.

వి॥ ఇచ్చట నధరముపైని రేఖలకు అష్టవర్గరేఖాత్వము, అధరమునకు భూర్జపత్రత్వ ముత్ప్రేక్షితములు గాన నుత్ప్రేక్ష.

సమాసములు :

శుభాష్టవర్గః : అష్టానాం వర్గః = అష్టవర్గః. శుభశ్చాసౌ అష్టవర్గశ్చ = శుభాష్టవర్గః.

త్వదనఙ్గజన్మనః : తవ అనఙ్గః = త్వదనఙ్గః. త్వదనఙ్గస్య జన్మ = త్వదనఙ్గజన్మ. తస్య = త్వదనఙ్గజన్మనః.

మదీయదన్తక్షతరాజిరఞ్జనైః : మమ ఇమాని = మదీయాని. దన్తానాం క్షతాని = దన్తక్షతాని. మదీయాని చ తాని దన్తక్షతాని చ = మదీయదన్తక్షతాని. మదీయదన్తక్షతానాం రాజిః = మదీయదన్తక్షతరాజిః. మదీయదన్తక్షతరాజ్యా రఞ్జనాని = మదీయదన్తక్షతరాజిరఞ్జనాని. తైః = మదీయదన్తక్షరాజిరఞ్జనైః.

బిమ్బపాటలః : బిమ్బవత్ పాటలః = బిమ్బపాటలః.

భావము :

ఓదమయన్తీ! నీ మన్మథుని జన్మకు శుభసూచకమగు, జ్యోతిశ్శాస్త్ర ప్రసిద్ధమైన యష్టవర్గము నీ యధరమందు వ్రాయఁబడినది. అ యనఙ్గుఁడు మానసపుత్త్రుఁ డగుటవలన నుత్తముఁడు. అట్టివాని జన్మపత్త్రికను భూర్జ పత్త్రమున వ్రాయుదురు. నీపెదవి యష్టవర్గలో శుభసూచకము లగు రేఖలతోఁ గూడినదై, నా దన్తక్షతరాజితో రఁగువేయఁబడినట్లు కానవచ్చుచు దొండపండు వలె శోభించుచున్నది. అట్టి యాయధరము నీ యనఙ్గుని జన్మపత్త్రికను వ్రాయుట కుపయోగపడు భూర్జపత్త్రమో యనునట్లున్నది. జన్మకాలమందలి గ్రహముల కధీనము లగు భావిశుభాశుభములనుఁ దెలుపునట్టిదియు శుభఫలము లను సూచించు రేఖలతోఁడను, నశుభఫలములను సూచించుబిందువులతోఁడను గూడి గృహసన్నివేశములనుఁ తెలుపునట్టి చక్రవిశేషము అష్టవర్గ మనఁ బడును. ॥౧౮౭॥

శ్లో॥ తవాऽధరాయ స్పృహయామి యన్మధు
స్రవైః శ్రవః సాక్షికమాక్షికా గిరః।
అధిత్యకాసు స్తనయోస్తనోతు తే
మమేన్దురేఖాభ్యుదయాద్భుతం నఖః ॥ ౧౧౮

ప॥వి॥ తవ । అధరాయ । స్పృహయామి । యత్ । మధుస్రవైః । శ్రవః సాక్షికమాక్షికాః । గిరః । అధిత్యకాసు । స్తనయోః । తనోతు । తే । మమ । ఇన్దురేఖాభ్యుదయాద్భుతం । నఖః.

టీక॥ కిఞ్చ = మఱియు, తవ = నీయొక్క, అధరాయ = పెదవికై, స్పృహయామి = ఆశపడుచున్నాను, అనగా నీయధరమును పానముఁ జేయఁగోరుచున్నాను. (ఏలయనగా) యన్మధుస్రవైః, యత్ = ఏపెదవియొక్క, మధుస్రవైః = తేనెరసములచే, తవ = నీయొక్క, గిరః = మాటలు, శ్రవఃసాక్షికమాక్షికాః; శ్రవః = కర్ణములే, సాక్షిక = సాక్షులుగాఁగల్గిన, మాక్షికాః = తేనెగలవిగా అనగా శ్రవణపేయములుగానున్నవి. కిఞ్చ = మఱియు, తే = నీయొక్క, స్తనయోః = స్తనములయొక్క, అధిత్యకాసు = పైభాగములయందు, మమ = నాయొక్క, నఖః = గోరు, ఇన్దురేఖాభ్యుదయాద్భుతం; ఇన్దురేఖా = చన్ద్రికలయొక్క, అభ్యుదయ = ఉదయముచే, అద్భుతం = వింతను, తనోతు = చేయునుఁగాత అనగా నీ కుచకుమ్భములయందు నఖక్షతమునుఁ జేయఁగోరుచున్నాననియర్థము.

సమాసములు :

యన్మధుస్రవైః : మధునః స్రవాః = మధుస్రవాః. యస్య మధుస్రవాః = యన్మధుస్రవాః. తైః = యన్మధుస్రవైః.

శ్రవఃసాక్షికమాక్షికాః : శ్రవసీ సాక్షిణీ యస్య తత్ = శ్రవఃసాక్షికం. శ్రవఃసాక్షికం మాక్షికం యాసు తాః = శ్రవస్సాక్షికమాక్షికాః.

ఇన్దురేఖాభ్యుదయాద్భుతం : ఇన్దోః రేఖా = ఇన్దురేఖా. ఇన్దురేఖాయాః అభ్యుదయః = ఇన్దురేఖాభ్యుదయః. ఇన్దురేఖాభ్యుదయేన,అద్భుతం = రేఖాభ్యుదఇన్దురేఖాభ్యుదయాద్భుతం. తత్ = ఇన్దురేఖాభ్యుదయాద్భుతం.

భావము :

ఓదమయన్తీ! నీ పెదవిని పానము చేయఁగోరుచున్నాను. ఏల యనగా ఆ పెదవియందలి తేనెరసములచే నీ మాటలు మాధుర్యము నొంది శ్రవణపేయము లైనవి. మఱియు నీ స్తనపర్వతముల పైభాగములయందు నా గోరు చంద్రకళ యుదయించినప్పుడు గల్గు వైచిత్ర్యమునుఁ జేయఁగోరుచున్నది. అనగా నీ కుచకుమ్భములపైన నఖక్షతముఁజేయఁగోరుచున్నాను. ॥౧౧౭॥

శ్లో॥ న వర్తసే మన్మథ నాటికా కథం
ప్రకాశరోమావలిసూత్రధారిణీ।
తవాఙ్గహారే రుచిమేతి నాయకః
శిఖామణిశ్చ ద్విజరాడ్విదూషకః॥ ౧౦౯

ప॥వి॥ న । వర్తసే । మన్మథనాటికా । కథం । ప్రకాశరోమావలిసూత్రధారిణీ । తవ । అఙ్గహారే । రుచిమ్ । ఏతి । నాయకః । శిఖామణిః । చ । ద్విజరాడ్విదూషకః.

టీక॥ హేభైమి = ఓదమయన్తీ! త్వం = నీవు, మన్మథనాటికా = మన్మథుఁడనుకవియొక్క నాటికవుగా, కథం = ఎట్లు, నవర్తసే = ఉండవు? (మన్మథోద్దీపికవుగను నెట్లుండవు)? ఎట్లనగా, ప్రకాశ రోమావలిసూత్రధారిణీ; ప్రకాశ = స్పష్టమైన, రోమావలిసూత్ర = సూత్రము వంటినూగారును, ధారిణీ = ధరించుదానవు, నాటికపక్షమున; సూత్రధారునిఁగల్గినదియు. తవ = నీయొక్క, అఙ్గహారే = ముక్తాహారము నందు, నాయకః = మధ్యమణి, రుచిమ్ = కాన్తిని, ఏతి = పొందుచున్నది. నాటికపక్షమున, నాయకః = కథానాయకుఁడు, అఙ్గహారే = అఙ్గవిన్యాసమందు, రుచిం = ప్రీతిని, ఏతి = పొందును. శిఖామణిశ్చ = శిరోరత్నముగూడ, ద్విజరాడ్విదూషకః, ద్విజరాట్ = చన్ద్రుని, విదూషకః = విశేషముగాదూషించునది నాటకపక్షమున, ద్విజరాడ్విదూషకః; ద్విజరాట్ = బ్రాహ్మణోత్తములైన, విదూషకః = విదూషకుఁడు, శిఖామణిః = ఆదరింపఁదగినవాడు, ఇట్లు సూత్రధారాతియోగ ముండుటవలన నీవు మన్మథనాటికవు ఏలకావు. పక్షాన్తరమున యౌవనాలఙ్కారాది సంబంధమువలన నెట్లు మన్మథోద్దీపకురాలవు గావు.

సమాసములు :

మన్మథనాటికా : మన్మథస్య నాటికా = మన్మథనాటికా.

ప్రకాశరోమావలిసూత్రధారిణీ : రోమ్ణామావలిః = రోమావలిః.

రోమావలిః సూత్రమివ రోమావలి సూత్రమ్. ప్రకాశం రోమావలిసూత్రం = ప్రకాశరోమావలిసూత్రం. ప్రకాశరోమావలిసూత్రం ధారయతీతి = ప్రకాశరోమావలిసూత్రధారిణీ.

అజ్గహారే : అజ్గస్య హారః = అజ్గహారః. తస్మిన్ = అజ్గహారే.

ద్విజరాడ్విదూషకః : ద్విజానాం రాడ్ = ద్విజరాడ్. ద్విజరాజస్య విశేషేణ దూషకః = ద్విజరాడ్విదూషకః.

భావము :

ఓదమయన్తీ! నిన్ను మన్మథుఁడు నాటికగాఁ జేసెను. కాఁబట్టి నీవు మన్మథనాటికవు (మన్మథోద్దీపకురాలుగను నున్నావు). నీవు సూత్రమువంటి నూగారును ధరించి యున్నావు. నాటికపక్షమున సూత్రధారుని గల్గినది. నీ ముక్తాహారమున నాయకమణిశోభను వహించియున్నది. నాటికలో కథానాయకుఁడు అజ్గవిన్యాసమునఁ బ్రీతినిఁ బొందుచున్నాడు. నీ శిరోరత్నము ద్విజరాజైన చంద్రుని మించి ప్రకాశించుచున్నది. నాటికలో బ్రాహ్మణోత్తముడు విదూషకుఁడై నాయకునకు హాస్యసచివుఁడై శిరోరత్నమై యనగా నాదరపాత్రుడై వెలుఁగుచున్నాడు. ఇట్లు సూత్రధారాదుల సంబంధమునుఁ బట్టి నీవు మన్మథనాటికవుగా నేల కావు. మన్మథనాటిక యనగా, మన్మథుఁడను కవిచే రచియింపఁబడిన నాటిక యని యర్థము. కావున నీవు మన్మథుఁడను కవిచే విరచితమైన నాటికవే యగుచున్నావు. పైనఁ జెప్పనవిధముగా నీయందు నాటికకుఁ గావలసిన సూత్రధారాదుల మున్నగు లక్షణము లమరి యున్నవి గదా!.

శ్లో॥ గిరాఽనుకమ్పస్వ దయస్వ చుమ్బనైః
ప్రసీద శుశ్రూషయితుం మయా కుచౌ।
నిశేవ చాన్ద్రస్య కరోత్కరస్య య
న్మమ త్వమేకాసి నలస్య జీవితమ్॥ ౧౨౦

ప॥వి॥ గిరా । అనుకమ్పస్వ । దయస్వ । చుమ్బనైః । ప్రసీద । శుశ్రూషయితుం । మయా । కుచౌ । నిశా । ఇవ । చాన్ద్రస్య । కరోత్కరస్య । యత్ । మమ । త్వమ్ । ఏకా । అసి । నలస్య । జీవితమ్.

టీక॥ గిరా = సమ్భాషణముచే, అనుకమ్పస్వ = దయనునెరపుము. చుమ్బనైః = ముద్దులతో, దయస్వ = కృపఁజూఁడుము. కుచౌ = స్తనములను, మయా = నాచే, శుశ్రూషయితుం = శుశ్రూషఁజేయుటకు, ప్రసీద = ప్రసన్నవుకమ్ము. లేనిచో నేనెట్లుజీవింతును? యత్ = ఏలయనగా, చాన్ద్రస్య = చన్ద్రసంబంధమైన, కరోత్కరస్య = కిరణసమూహమునకు, నిశేవ = రాత్రివలె, నలస్య = నలుఁడైన, మమ = నాకు, త్వమ్ = నీవు, ఏకా = ఒక్కతవే, జీవితం = జీవితముగా, అసి = అగుచున్నావు.

భావము :

మాటలచే ననుకమ్పింపుము. ముద్దులచే దయను నెఱపుము. నీ స్తనములను సేవించుటకు ప్రసన్నురాలవు కమ్ము. చంద్రునికి సంబంధించిన కిరణసమూహమునకు రాత్రివలెనలుఁడనైన నాకు, నీవు ఒక్కతవే జీవితమగుచున్నావు. ॥౨౦॥

శ్లో॥ మునిర్యథాఽఽత్మానమథ ప్రబోధవాన్
ప్రకాశయన్తం స్వమసావబుధ్యత ।
అపి ప్రపన్నాం ప్రకృతిం విలోక్య తా
మవాప్త సంస్కారతయాఽసృజద్గిరః ॥ ౧౨౧

ప॥వి॥ మునిః । యథా । ఆత్మానమ్ । అథ । ప్రబోధవాన్ । ప్రకాశయన్తం । స్వమ్ । అసౌ । అబుధ్యత । అపి । ప్రపన్నాం । ప్రకృతిం । విలోక్య । తామ్ । అవాప్తసంస్కారతయా । అసృజత్ । గిరః

టీక॥ అథ = ఇట్లుభ్రాన్తితొలగినపిదప, అసౌ = ఈనలుఁడు, మునిర్యథా = మునివలె, ప్రబోధవాన్ = జ్ఞానమునుఁబొందినవాడై, ఆత్మానం = తనస్వరూపమును, ప్రకాశయన్తం = ప్రకాశించుచున్నదిగా, అబుధ్యత = తెలిసికొనెను. అథ = పిదప, ప్రపన్నాం = పొందఁబడిన, తాం = ఆ, ప్రకృతిం = స్వభావమును, విలోక్యాఽపి = చూచియు, అవాప్త సంస్కారతయా; అవాప్త = వికాసముఁబొంగిన, సంస్కారతయా = సంస్కారముగల్గియుంకుటచే, అనగా తన దూతత్వమును స్మరించుట వలన, గిరః = దూత్యమునకుఁదగినమాటలనే, అసృజత్ = చెప్పెను.

సమాసములు :

అవాప్తసంస్కారతయా : అవాప్తః సంస్కారః యేన సః = అవాప్త సంస్కారః. అవాప్తసంస్కారస్య భావః = అవాప్త సంస్కారతా. తయా = అవాప్తసంస్కారతయా.

భావము :

తర్వాత నలునికి భ్రాన్తి తొలగినది. అప్పుడు నలుడు మునివలె ప్రబోధమునుఁ బొందినవాఁడై తన స్వరూపమును మఱలఁ బ్రకాశమునుఁ బొందుచున్న దని తెలిసికొని తన పూర్వ స్వరూపమును గుర్తించుకొనినవాఁడై తాను దూతయను సంస్కార ముద్బుద్ధమైనందువలన మఱల యథాపూర్వము దూతగా, సంభాషింప మొదలిడెను. ॥౧౨౧॥

శ్లో॥ అయే మయాఽఽత్మా కిమనిహ్నుతీకృతః
కిమత్ర మన్తా స తు మాం శతక్రతుః ।
పురః స్వభక్త్యాథ నమన్ హ్రియావిలో
విలోకితాహే న తదిఙ్గితాన్యపి ॥ ౧౨౨

ప॥వి॥ అయే । మయా । ఆత్మా । కిమ్ । అనిహ్నుతీ కృతః । కిమ్ । అత్ర । మన్తా । సః । తు । మాం । శతక్రతుః । పురః । స్వభక్త్యా । అథ । నమన్ । హ్రియా । ఆవిలః । విలోకితాహే । న । తదిఙ్గితాని । అపి.

టీక॥ అయే = అయ్యో, మయా = నాచే, ఆత్మా = స్వరూపము, కిం = ఏల, అనిహ్నుతీకృతః = ప్రకటింపఁబడినది. అత్ర = ఈ విషయమున, సః = ఆ, శతక్రతుస్తు = ఇన్ద్రుఁడో, మాం = నన్ను, కిం = ఏమి, మన్తా = తలంపఁగలడు? అథ = పిదప, పురః = ఎదుట, స్వభక్త్యా = తన యందలి భక్తిచే, నమన్ = ప్రణమిల్లుచు, హ్రియా = సిగ్గుచే. ఆవిలః = కలుషితుఁడనై, తదిఙ్గితాన్యపి = తత్ = ఆ యిన్ద్రునియొక్క, ఇఙ్గితాన్యపి = చేష్టలనుఁ గూడ, నవిలోకితాహే = చూడఁబోను, అనగా నతని ముఖమునుఁ జూచుటకును నుత్సాహపడ రేదు.

సమాసములు :

అనిహ్నుతీకృతః: అనిహ్నుతః నిహ్నుతః సమ్పద్యమానః కృతః = నిహ్నుతీకృతః.

స్వభక్త్యా: స్వస్మిన్ భక్తిః = స్వభక్తిః. తయా = స్వభక్త్యా.

తదిఙ్గితాని : తస్య ఇఙ్గితాని = తదిఙ్గితాని. తాని = తదిఙ్గితాని.

భావము :

అయ్యో! నే నేల నా స్వరూపమును బయటఁ బెట్టితిని. ఈ సంగతి తెలిసినచో నింద్రు డేమనుకొనును? అతని ఎదుట నిలఁబడి భక్తితో వంగి ప్రణమిల్లుచు సిగ్గుచే కాలుష్యము నొంది యతని యిఙ్గితములను చూడలేను అనగా నతని మోమును జూచుటకును నుత్సాహపడను. ॥౧౨౨॥

శ్లో॥ స్వనామ యన్నామ ముధాఽభ్యధామహం
మహేన్ద్రకార్యం మహదేత దుజ్ఝితమ్ ।
హనూమదాద్యైర్యశసా మయాపున
ర్ద్విషాం హసైర్దూతపథః సితీకృతః ॥ ౧౨౩

ప॥ ఛే॥ స్వనామ । యత్ । నామ । ముధా । అభ్యధామ్ । అహం । మహేన్ద్రకార్యం । మహత్ । ఏతత్ । ఉజ్ఝితమ్ । హనూమదాద్యైః । యశసా । మయా । పునః । ద్విషాం । హసైః । దూతపథః । సితీకృతః.

టీక॥ యత్ = ఎందువలన, ముధా = వ్యర్థముగా, స్వనామ = నా పేరును, అభ్యధాంనామ = చెప్పితినిగదా, తత్ = అందువలన, మహత్ = గొప్పదైన, ఏతత్ = ఇది అనగా నిన్ద్రకార్యము, ఉజ్ఝితం = విడువఁబడినది. అహో ఆశ్చర్యము. హనూమదాద్యైః = హనుమన్తుడు మున్నగువారిచే, దూతపథః = దూతమార్గము, యశసా = కీర్తిచే, సితీకృతః = తెలుపుచేయఁబడినది. మయాపునః = నాచేతనో, ద్విషాం = శత్రువులయొక్క, హసైః = నవ్వులచే, సితీకృతః = తెలుపుచేయఁబడినది.. (నలుపుచేయఁబడినదని కొందఱు చెప్పుదురు).

సమాసములు :

మహేన్ద్రకార్యమ్: మహేన్ద్రస్య కార్యమ్ మహేన్ద్రకార్యమ్.

హనూమదాద్యైః : హనూమాన్ ఆదిః యేషాన్తే = హనూమదాద్యాః. తైః = హనూమదాద్యైః.

దూతపథః: దూతస్య పన్థాః = దూతపథః.

సితీకృతః : అసితః సితః సమ్పద్యమానః కృతః = సితీకృతః.

భావము :

నేను వృథాగా నా పేరునుఁ జెప్పితిని అందువలన గొప్పదైన యింద్రుని కార్యము విడువఁబడినది. అయ్యో! హనుమన్తుఁడు మున్నగువారు చక్కగా దూత్యమును నిర్వహించి తమ కీర్తులచే, దూత్యమార్గమును తెలుపుగావించిరి, నేనో, దూత్యమునుఁ జక్కగా నిర్వహింపక శత్రువులయొక్క పరిహాసములచే, దూత్యమార్గమును దెలుపుఁగావించిరి. అనగా దూత్యమార్గము కళంకితము గావింపఁబడినది. "సిత"శబ్దమునకు "సితే ధవళమేచకౌ" యని, నీలమనియర్థ ముండుటవలన, శత్రువులనవ్వువలన, "సితీకృతము"అనగా నలుపు గావింపఁ బడినదనియు సర్థముఁ జెప్పుదురు. ॥౧-౨౩॥

శ్లో॥ ధియాత్మనస్తావదచారు నాచరం
పరస్తు యద్వేద స తద్వదిష్యతి।
జనావనాయోద్యమినం జనార్దనం
క్షయే జగజ్జీవపిబం వదన్ శివం॥ ౧-౨౪

ప॥ వి॥ ధియా । ఆత్మనః । తావత్ । అచారు । న । ఆచరం । పరః । తు । యత్ । వేద । సః । తత్ । వదిష్యతి । జనావనాయ । ఉద్యమినం । జనార్దనం । క్షయే । జగజ్జీవపిబం । వదన్ । శివమ్.

టీక॥ అథవా = లేదా, ఆత్మనః = నాయొక్క, ధియా = బుద్ధిచే, అచారు = కూడనిపనిని, నాఽఽచరం = చేయలేదు. (ఏవంస్థితే = ఇట్లుండగా).

పరః = ఇతరమైన, జనః = జనము, యత్ = దేనిని, అచారు = హీనముగా, వదిష్యతి = చెప్పఁగలదో, తత్తు = అది, జనావనాయ; జన = జనులయొక్క, అవనాయ = రక్షణకొఱకు, ఉద్యమినం = ప్రయత్నముఁ గల్గిన (విష్ణువును) జనార్దనం = జనులనుఁబీడించువానినిగా, అనగా జనసంహారకునిగాను, అథ = పిదప, క్షయే = ప్రళయమందు, జగజ్జీవపిబం; జగత్ = ప్రపఞ్చమందలి, జీవ = జీవములను, పిబం = పానముచేయునట్టి, అనగా సంహరించువానిని (రుద్రం = రుద్రుని, శివం = శాంతునిగా, వదన్ = చెప్పుచు, (అనగా శివుని అశివునిగాను అశివుని శివునిగాను, వదన్ = చెప్పుచు) సః = ఆయితరుఁడే, వేద = తెలుసుకొనును.

సమాసములు :

జగజ్జీవపిబమ్: జగతాం జీవాః = జగజ్జీవాః. జగజ్జీవాన్ **పిబతీతి** = జగజ్జీవపిబః. తమ్ జగజ్జీవపిబమ్.

భావము :

లేదా, నాబుద్ధిపూర్వకముగా నేనుతప్పును జేయలేదు. ఇతరుఁ డెవ్వడైనను నేను తప్పునుఁ జేసినట్లు చెప్పినచో నప్పుడు, జనులను రక్షించునట్టి విష్ణువు జనార్దనుఁడగుటవలన, అనగా జన సంహర్త యను నర్థమిచ్చెడి పేరును వహించుటవలన, జనసంహారకుఁడైన రుద్రునిగను, ప్రళయమందు ప్రపఞ్చమందలి జీవములను సంహరించునట్టి రుద్రుఁడు "శివుఁడను" నామముఁ గల్గియుండుట వలన అనగా శుభకరుఁడను నామమునుఁ గల్గియుండుటవలన "శివుఁ"డనియు నాతడు తెలుసుకొనును. అనగా ప్రపఞ్చ సంహారకు డగు రుద్రుని, ప్రపంఞ్చ పాలకుఁడనియుఁ దెలిసికొన వలసి యుండును. అనగా, విష్ణువునకు సంహారకత్వమును శివునికి రక్షకత్వమునెట్లు సత్యములుకావో, అట్లే నేను తప్పుఁ జేసితి నను విషయము సత్యదూరమే. లోకముతో నాకుఁ బనిలేదు. నేను నిరపరాధి యను విషయము నా యన్తర్యామి సాక్షికము ॥౧౨౪॥

శ్లో॥ స్ఫుటత్యదః కిం హృదయం త్రపాభరాత్
యదస్య శుద్ధిర్విబుధైర్విబుధ్యతామ్ ।

విదన్తు తే తత్త్వమిదం తు దస్తర
జనాననే కః కరమర్పయిష్యతి॥ ౧౨౫

ప॥వి॥ స్ఫుటతి । అదః । కిం । హృదయం । త్రపాభరాత్ । యత్ । అస్య । శుద్ధిః । విబుధైః । విబుధ్యతామ్ । విదన్తు । తే । తత్త్వమ్ । ఇదం । తు । దస్తరం । జనాననే । కః । కరమ్ । అర్పయిష్యతి.

టీక॥ అదః = ఈ, హృదయం = హృదయము, త్రపాభరాత్ = సిగ్గుచేతి భారమువలన. స్ఫుటతికిం = పగులునాయేమి? యత్ = ఎందువలన, అస్య = ఈహృదయముయొక్క, శుద్ధిః = శుద్ధి, విబుధైః = దేవతలచే. విబుధ్యతాం = తెలియబడునుఁగదా! పరన్తు = కాని, తే = ఆవేల్పులు, తత్త్వం = హృదయశుద్ధిని, విదన్తు = తెలుసుకొనెదరుగాక, తథాపి = అయినను, దస్తరం = ఇదిచాలవిషమము. జనాననే = జనులనోట, కః = ఎవరు, కరం = చేతిని, అర్పయిష్యతి = ఉంచును. ఒకవిధముగా దేవతలను నమ్మింపఁగల్గినను మనుష్యులను నమ్మింపలేము.

సమాసములు:

త్రపాభరాత్ : త్రపాయాః భరః = త్రపాభరః. తస్మాత్ = త్రపాభరాత్.

జనాననే : జనానామాననం = జనాననం. తస్మిన్ = జనాననే.

భావము :

నా యీ హృదయము, సిగ్గుయొక్కభారముచే పగులుచున్నది. అందువలన హృదయశుద్ధిని దేవతలు తెలిసికొనఁగలరు. కాని ఆ దేవత లీ సత్యము తెలుసుకొందురుగాక. అయినను యిది విషమమైనది. జనుల నోట నెవ్వడు చేయిపెట్టఁగలడు. ఒక విధముగా దేవతలను నమ్మింపగల్గినను మనుష్యులను నమ్మించుట మిక్కిలి కష్టము. ॥౧౨౫॥

శ్లో॥ మమ శ్రమశ్చేతనయానయా ఫలీ
బలీయసాఽలోపి చ సైవ వేధసా ।

న వస్తు దైవస్వరసాద్వినశ్వరం
సురేశ్వరోఽపి ప్రతికర్తు మీశ్వరః॥ ౧౨౬

ప॥వి॥ మమ । శ్రమః । చేతనయా । అనయా । ఫలీ । బలీయసా । ఆలోపి । చ । సా । ఏవ । వేధసా । న । వస్తు । దైవస్వరసాత్ । వినశ్వరం । సురేశ్వరః । అపి । ప్రతికర్తుమ్ । ఈశ్వరః.

టీక॥ మమ = నాయొక్క, శ్రమః = దూత్యమువలనిపరిశ్రమము, అనయా చేతనయా = నేనుదూతయనుభావనచే, అనగా స్వస్వరూపమును దాచుకొనిన బుద్ధిచే, ఫలీ = సఫలము, (స్యాత్ = అగును.) బలీయసా = మిక్కిలిబలముగల్గిన, వేధసా = దైవముచే, సాఏవ = ఆచేతనయే, ఆలోపి = లోపింపబడినది, తథాహి = అదియుక్తమే. దైవస్వరసాత్; దైవ = దైవముయొక్క, స్వరసాత్ = స్వేచ్ఛవలన, వినశ్వరం = నశించెడి, వస్తు = వస్తువును, సురేశ్వరోఽపి = ఇన్ద్రుడుకూడ, ప్రతికర్తుం = నిలుపుటకు, నఈశ్వరః = సమర్థుఁడుగాడు.

సమాసములు :

ఫలీ : ఫలమస్యాస్తీతి = ఫలీ.

దైవస్వరసాత్: దైవస్య స్వరసః = దైవస్వరసః. తస్మాత్ = దైవస్వరసాత్.

భావము :

నా దూత్యమందలి పరిశ్రమ, స్వరూపముఁ దాచుకొనినచో నా యీ చేతనచే సఫలమైయుండెడిది. కాని బలవన్తమైన దైవముచే నాచేతన నాశముగావింపఁబడినది. అదియుక్తమే. దైవేచ్ఛచే నశించునట్టి వస్తువును దేవేన్ద్రుడుగూడ జక్కఁజేయలేడు. ॥౧౨౬॥

శ్లో॥ ఇతి స్వయం మోహమయోర్మినిర్మితం
ప్రకాశనం శోచతి నైషధే నిజం
తథా వ్యథామగ్నతదుద్ధిధీర్షయా
దయాలురాగాల్లఘు హేమహంసరాట్॥ ౧౨౭

ప॥వి॥ ఇతి । స్వయం । మోహమయోర్మినిర్మితం । ప్రకాశనం । శోచతి । నైషధే । నిజం । తథా । వ్యథామగ్నతదుద్దిధీర్షయా । దయాలుః । ఆగాత్ । లఘు। హేమహంసరాట్.

టీక॥ ఇతి = ఇట్లు, నైషధే = నలుఁడు, మోహమయోర్మినిర్మితం; మోహమయ = మోహవికారమైన, ఊర్మి = అలలచే, నిర్మితం = నిర్మింపబడిన, నిజం = తనదైన, స్వయం = స్వస్వరూపమును, ప్రకాశనం = ప్రకటనఁ జేసికొనుటఁగూర్చి, శోచతిసతి = దుఃఖిపగానే, దయాలుః = దయఁ గల్గిన, హేమహంసరాట్ = సువర్ణమయమైన హంసరాజు, తథా = అట్లు, వ్యథామగ్నతదుద్దిధీర్షయా; వ్యథా = దుఃఖమందు, మగ్న = మునిగిన, తత్ = ఆనలుని యొక్క, ఉద్దిధీర్షయా = ఉద్ధరింపవలయుననుఁగోరికచే, లఘు = శీఘ్రముగా, ఆగాత్ = వచ్చెను.

సమాసములు :

మోహమయోర్మినిర్మితం: మోహస్య వికారాః = మోహమయ్యః. మోహమయ్యశ్చ తాః ఉర్మయశ్చ = మోహమయోర్మయః. మోహమయోర్మిభిః నిర్మితమ్ = మోహమయోర్మినిర్మితం. తత్ = మోహమయోర్మినిర్మితమ్.

నైషధే : నిషధానాం రాజా = నైషధః. తస్మిన్ = నైషధే.

వ్యథామగ్నతదుద్దిధీర్షయా : వ్యథాయాం మగ్నః = వ్యథామగ్నః. వ్యథామగ్నశ్చాసౌ సచ = వ్యథామగ్నతత్. వ్యథామగ్నతస్య ఉద్ధర్తుమిచ్ఛా = వ్యథామగ్నతదుద్దిధీర్షా. తయా = వ్యథామగ్నతదుద్దిధీర్షయా.

హేమహంసరాట్ : హంసానాం రాట్ = హంసరాట్. హేమమయశ్చాసౌ హంసరాట్ చ = హేమహంసరాట్.

భావము :

ఈ విధముగ నలుఁడు తన యజ్ఞానముచే, దాఁగావించిన తన స్వరూప ప్రకటనకు, దుఃఖించుచుండగా, నా నలుని దుఃఖమునుండి యుద్ధరించుటకై దయానిధి యైన యా సువర్ణహంస త్వరగా నలనియొద్దకు వచ్చినది. ॥౧-౨౨॥

శ్లో॥ నలం స తత్పక్షరవోర్ధ్వ వీక్షిణం
స ఏష పక్షీతి భణ న్తమభ్యధాత్ ।
నయాఽదయైనామతి మా నిరాశతా
మసూ౯ విహాతేయమతః పరం పరమ్॥ ౧౨౮

ప॥వి॥ నలం । సః । తత్పక్షరవోర్ధ్వవీక్షిణం । సః । ఏషః । పక్షీ । ఇతి । భణన్తమ్ । అభ్యధాత్ । నయ । అదయ । ఏనామ్ । అతి । మా । నిరాశతామ్ । అసూ౯ । విహాతా । ఇయమ్ । అతః । పరం । పరమ్.

టీక॥ సః = ఆ రాజహంస, తత్పక్షరవోర్ధ్వ వీక్షిణం, తత్ = ఆ హంస యొక్క, పక్షరవ = ఱెక్కలచప్పుళ్లతో, ఊర్ధ్వవీక్షిణం = పైకిఁజూచు చున్నవాఁడును, తథా = అట్లే, ఏషః = ఇది, సః = ఆ సర్వోపకారము చేసిన, పక్షీతి = పక్షియని, భణ న్తమేవ = చెప్పుచునేయున్న, నలం = నలునిఁగూర్చి, అభ్యధాత్ = పలికినది. హే అదయ = ఓదయమాలిన వాఁడా! ఏనాం = ఈ దమయ న్తిని, అతినిరాశతాం = మిక్కిలి నైరాశ్య మును. మానయ = పొందింపకుము. అతఃపరం = ఇఁకమీదట, ఇయం పరం = ఈమెమాత్రము, ప్రాణా౯ = ప్రాణములను, విహాతా = విడువఁ గలదు.

సమాసములు :

తత్పక్షరవోర్ధ్వవీక్షిణా: తస్య పక్షౌ = తత్పక్షౌ. తత్పక్షయోః రవః = తత్పక్షరవః. ఊర్ధ్వం వీక్షత ఇతి = ఊర్ధ్వవీక్షీ. తత్పక్షరవేణ ఊర్ధ్వవీక్షీ = తత్పక్షరవోర్ధ్వవీక్షీ. తం = తత్పక్షరవోర్ధ్వవీక్షిణం.

నిరాశతాం: నిర్గతా ఆశా యస్యాస్సా = నిరాశా. నిరాశాయాః భావః = నిరాశతా. తామ్ = నిరాశతాం.

భావము :

ఆ హంసయొక్క ఱెక్కల ధ్వనిచే పైకిఁ జూచుచున్న వాఁడును, ఆ హంస సర్వోపకారి యగు పక్షి యనియు, జెప్పుచున్న నలునిఁ గూర్చి

యాహంస యిట్లు చెప్పినది ఓదయలేనివాఁడా! ఈదమయన్తి కతినైరాశ్యమునుఁ గల్గింపకుము ఇఁక మీద నామెమాత్రము ప్రాణములను విడువఁబోవుచున్నది. కాన నీమె ప్రాణములను రక్షింపఁగోరిన నీవు, ఆమె కాశాభఙ్గమునుఁ జేయఁ దగదు. ॥౧౨౮॥

శ్లో॥ సురేషు పశ్యన్నిజ సాపరాధతా
మియత్ప్రియస్యాఽపి తదర్థసిద్ధయే।
న కూటసాక్షీ భవనోచితో భవాన్
సతాం హి చేతఃశుచితాత్మసాక్షికా॥ ౧౨౯

ప॥వి॥ సురేషు । పశ్యన్ । నిజసాపరాధతామ్ । ఇయత్ । ప్రయస్య । అపి । తదర్థసిద్ధయే । న । కూటసాక్షిభవనోచితః । భవాన్ । సతాం । హి । చేతఃశుచితా । ఆత్మసాక్షికా.

టీక॥ హేనల = ఓనలుఁడా. భవాన్ = పూజ్యుఁడవైననీవు. తదర్థసిద్ధయే; తత్ = ఆదేవతలయొక్క, అర్థసిద్ధయే = కార్యసిద్ధికై. ఇయత్ = ఇంత, ప్రయస్యాఽపి = ప్రయాసపడియు, సురేషు = దేవతలవిషయమున, నిజసాపరాధతాం; నిజ = తనదైన, సాపరాధతాం = నీఅపరాధముతోఁగూడియుండుటను, అనగానపరాధమును, పశ్యన్ = తర్కించుచు, కూటసాక్షిభవనోచితః; కూటసాక్షిభవన = కపట సాక్షిగానుండుటకు, ఉచితః = తగినవాడు, న = కావు, (అపరాధము లేని తనయందు నపరాధమును భావించుటయే కూటసాక్షిత్వము) తథాహి = అదియుక్తమే, సతాం = సత్పురుషులయొక్క, చేతఃశుచితా = చిత్తశుద్ధి, ఆత్మసాక్షికా = తామేసాక్షిగాగలది, అనగా స్వప్రమాణకము.

సమాసములు:

నిజసాపరాధతాం : అపరాధేన సహ వర్తత ఇతి = సాపరాధః. సాపరాధస్య భావః = సాపరాధతా. తాం = సాపరాధతాం.

అర్థసిద్ధయే : అర్థస్య సిద్ధిః = అర్థసిద్ధిః. తస్యై = అర్థసిద్ధయే.

కూటసాక్షిభవనోచితః : అకూటసాక్షిణః కూటసాక్షిణః భవనం = కూటసాక్షిభవనం. కూటసాక్షిభవనే ఉచితః = కూటసాక్షిభవనోచితః.

ఆత్మసాక్షికా : ఆత్మా సాక్షీ యస్యాస్సా = ఆత్మసాక్షికా.

భావము :

ఓః నలా నీవు దేవతలకార్యసిద్ధికై యింత ప్రయాసపడియు, నీయందపరాధమును దర్శించుచు కపటసాక్షి యగుట తగినదికాదు. ఇది యుక్తమే. ఏలయనగా సత్పురుషుల చిత్తశుద్ధికి వారి యాత్మయే సాక్షి యనగాఁ బ్రమాణము. ॥౧౨౯॥

శ్లో॥ ఇతీరిణాపృచ్ఛ్య నలం విదర్భజా
మపి ప్రయాతేన ఖగేన సాన్త్వితః।
మృదుర్బభాషే భగినీం దమస్య స
ప్రణమ్య చిత్తేన హరిత్పతీన్ నృపః॥ ౧౩౦

ప॥వి॥ ఇతి । ఈరిణా । అపృచ్ఛ్య । నలం । విదర్భజామ్ । అపి । ప్రయాతేన । ఖగేన । సాన్త్వితః । మృదుః । బభాషే । భగినీం । దమస్య । సః । ప్రణమ్య । చిత్తేన । హరిత్పతీన్ । నృపః.

టీక॥ ఇతి = ఇట్లు, ఈరిణా = చెప్పుచు, నలం = నలుని, విదర్భజామపి = దమయన్తిని, అపృచ్ఛ్య = ఆమన్త్రణముఁగావించి, ప్రయాతేన = ప్రయాణమునకై యుపక్రమించిన, ఖగేన = హంసచే, సాన్త్వితః = ఓదార్పఁబడిన, సః = ఆ, నృపః = నలమహారాజు, చిత్తేన = మనస్సుచే, హరిత్పతీన్ = దిక్పాలకులను, ప్రణమ్య = నమస్కరించి, మృదుః = మెత్తనిమనస్సుఁగల్గినవాడై, దమస్య = దమునియొక్క, భగినీం = చెల్లెలైనదమయన్తినిఁగూర్చి, బభాషే = పలికెను.

సమాసములు :

హరిత్పతీన్ : హరితాం పతయః = హరిత్పతయః. తాన్ = హరిత్పతీన్.

భావము :

ఈ విధముగా మాట్లాడుచున్న యా హంస, నలునికిని, దమయన్తికిని పోయివచ్చెదనని చెప్పి ప్రయాణమున కుపక్రమించినదై నలుని నోదార్చినది. అప్పుడా నలుఁడు దిక్పాలురకు మనస్సుచే, ప్రణమిల్లి కఱిగిన మనస్సుఁ గల వాడై దమయన్తితోఁ బలుకఁదొడగెను. ॥౧౩౦॥

శ్లో॥ దదేఽపి తుభ్యం కియతీః కదర్థనాః
సురేషు రాగప్రసవావకేశినీః ।
అదమ్భదూత్యేన భజన్తు వా దయాం
దిశన్తు వా దణ్డమమీ మమాఽఽగసా॥ ౧౩౧

ప॥వి॥ దదే । అపి । తుభ్యం । కియతీః । కదర్థనాః । సురేషు । రాగప్రసవావకేశినీః । అదమ్భదూత్యేన । భజన్తు । వా । దయాం । దిశన్తు । వా । దణ్డమ్ । అమీ । మమ । ఆగసా.

టీక॥ హేప్రియే = ఓప్రియురాలా! సురేషు = దేవతలవిషయమున, రాగప్రసవే = అనురాగమునుఁగల్గించుటయందు, అవకేశినీః = అసమర్థములైనవియు, కియతీః = ఇంతనేయని ఎల్లలేనివియునగు, కదర్థనాః = అనుచితవచనములను, తుభ్యం = నీకొఱకు, దదేఽపి = పలుకుచునతి నిన్దితుఁడనగుచున్నాను. కిఞ్చ = మఱియు, (ఏవంసతి = ఇట్లుకాగా) అమీ = ఈదేవతలైన యిన్ద్రాదులు, అదమ్భదూత్యేన = కపటములేనినా దూత్యముచే, దయాంవా = దయనుగాని, భజన్తు = పొందెదరుగాక, ఆగసా = నాయపరాధముచే, దణ్డంవా = శిక్షనుగాని, దిశన్తు = ఇచ్చెదరుగాక. (ఇఁకమీదనిన్ను దేవతలకొఱకై పీడింపను.)

సమాసములు :

రాగప్రసవావకేశినీ : రాగస్య ప్రసవః = రాగప్రసవః. రాగప్రసవే అవకేశిన్యః = రాగప్రసవావకేశిన్యః. తాః = రాగప్రసవావకేశినీః.

అదమ్భదూత్యేన : అవిద్యమానః దమ్భః యస్య తత్ = అదమ్భం. అదమ్భం చ తత్ దూత్యం చ = అదమ్భదూత్యం. తేన = అదమ్భదూత్యేన.

భావము :

ఓ ప్రియురాలా! దేవతలపైన నీకు ననురాగము కల్గుటకై నిష్ఫలములైన, ఏల్లలేని యసహ్యాసంభాషణములను, ప్రియురాలైన నీ విషయమునఁ గావించి చాల నిన్స్యడ నైతిని. ఇఁక నావేల్పులు నిష్కపట మైన నాదూత్యముతో నా యెడ దయనుఁ జూపనిమ్ము. లేదా నాయందలి యపరాధమునకు దణ్డనను విధింపనిమ్ము. కాని నేనిఁక వారికొఱకై నిన్ను పీడింపను. ॥౧౩౧॥

శ్లో॥ అయోగజామన్వభవం న వేదనాం
హితాయ మేఽభూదియ మున్మదిష్ణుతా ।
ఉదేతి దోషాదపి దోషలాఘవం
కృశత్వమజ్ఞానవశాదివైనసః॥ ౧౩౨

ప॥వి॥ అయోగజామ్ । అన్వభవం । న । వేదనాం । హితాయ । మే । అభూత్ । ఉన్మదిష్ణుతా । ఉదేతి । దోషాత్ । అపి । దోషలాఘవం । కృశత్వమ్ । అజ్ఞానవశాత్ । ఇవ । ఏనసః.

టీక॥ ఇయమ్ = ఈ, ఉన్మదిష్ణుతా = ఉన్మాదము, మే = నాయొక్క, హితాయ = మేలుకొఱకై, అభూత్ = సాధనమైనది, కుతః = ఏల యనగా, అయోగజాం = వియోగమువలనఁగల్గిన, వేదనాం = బాధను, నాన్వభవమ్ = అనుభవించలేదు. తథాహి = అదియుక్తమే. అజ్ఞానవశాత్ = అజ్ఞానవశమువలన, ఏనసః = పాపమునకు, కృశత్వమివ = (జ్ఞానపూర్వకముగాఁజేసినదానికంటెను,) అల్పత్వమువలె, దోషాదపి = ఉన్మాదదోషమువలనను, దోషలాఘవం; దోష = వియోగదుఃఖమునకు, లాఘవం = అల్పత్వము, ఉదేతి = కలుగుచున్నది, కావున దోషముఁ గూడ నొకప్పుడు ఉపకరించును.

సమాసములు :

అయోగజామ్ : న యోగః = అయోగః. అయోగాత్ జాయత ఇతి = అయోగజా. తాం = అయోగజామ్.

దోషలాఘవం : దోషస్య లాఘవం = దోషలాఘవం.

అజ్ఞానవశాత్ : అజ్ఞానస్య వశః=అజ్ఞానవశః. తస్మాత్=అజ్ఞాన వశాత్.

భావము :

ఈ యున్మాదము గూడ నా మేలునకే యుపయోగపడినది. ఏలయనగా నున్మాదముచే నొడలుతెలియనందువలన వియోగజన్యబాధ ననుభవింపకయుంటిని. అజ్ఞానమువలనఁ జేయఁబడిన పాపము, జ్ఞానమువలనఁ జేయఁబడిన పాపము కంటెను నెట్లుస్వల్పమో, అట్లే ఉన్మాదదోషముకంటెను వియోగదుఃఖము తక్కువ యగుచున్నది. కాన నిట్టి దోషము గూడ నొకప్పు డుపక రించును. ॥౧౩౨॥

శ్లో॥ తవేత్యయోగస్మరపావకోఽపి మే
కదర్థనాత్యర్థతయాగమద్దయామ్ ।
ప్రకాశమున్మాద్య యదద్య కారయ
న్మయాత్మనో మామనుకమ్పతే స్మ సః॥ ౧౩౩

ప॥వి॥ తవ । ఇతి । అయోగస్మరపావకః । అపి । మే । కదర్థనాత్యర్థతయా । అగమత్ । దయాం । ప్రకాశమ్ । ఉన్మాద్య । యత్ । అద్య । కారయన్ । మయా । ఆత్మనః । మామ్ । అనుకమ్పతే । స్మ । సః

టీక॥ హేప్రియే=ఓప్రియురాలా! ఇతి=ఇట్లు, తవ=నీయొక్క, కదర్థనాత్యర్థతయా; కదర్థనా=అప్రియవచనములనెడి నిన్దలకు, అత్యర్థతయా=ఆధిక్యముండుటచే, మే=నాకుసంబంధించిన, అయోగస్మరపావకోఽపి =మన్మథాగ్నియు, దయాం=దయను, అగమత్ =పొందెను. యత్=ఎందువలన, అద్య=ఇప్పుడు, సః=ఆ కామాగ్ని, ఉన్మాద్య=నన్నుఁబిచ్చివానినిగావించి, మయా=నాచేత, ఆత్మనః=నాస్వరూపముయొక్క, ప్రకాశం=ప్రకటనను, కారయన్ =చేయించుచు, త్వామ్=నిన్ను, అనుకమ్పతేస్మ=దయచూచుచుండెనో.

సమాసములు :

అయోగస్మరపావకః : న యోగః = అయోగః. స్మరస్య పావకః = స్మరపావకః. అయోగస్య స్మరపావకః = అయోగస్మరపావకః.

కదర్థనాత్యర్థతయా : కదర్థనాయాః అత్యర్థతా = కదర్థనాత్యర్థతా. తయా = కదర్థనాత్యర్థతయా.

భావము :

ఈ విధముగా నిన్నుఁగూర్చి నేను చెప్పిన నిన్దావచనముల యతిశయముచే, నా విరహకామాగ్నియు నాయెడ దయఁ జూపినది. ఏలయనగా నిప్పుడు ఆ కామాగ్ని నన్ను పిచ్చివానినిఁగావించి నాస్వరూపమును వెల్లడిగావించుచు నిన్నుఁ గనికరించుచున్నది. కావున కామాగ్నికిఁ గూడ నీపై దయయేర్పడినది. పెక్కేలః ఉన్మాదముయొక్క ప్రసాదమువలన మనము భయులము కృతార్థుల మగుచున్నాము. ॥౧౩౩॥

శ్లో॥ అమీ సమీహైకపరా స్తవాఽమరాః
స్వకిఙ్కరం మామపి కర్తుమీశిషే ।
విచార్య కార్యం సృజ మా విధాన్ముధా
కృతోనుతాప స్త్వయి పార్ష్ణివిగ్రహమ్॥ ౧౩౪

ప॥వి॥ అమీ । సమీహైకపరాః । తవ । అమరాః । స్వకిఙ్కరం । మామ్ । అపి । కర్తుమ్ । ఈశిషే । విచార్య । కార్యం । సృజ । మా । విధాత్ । ముధా । కృతః । అనుతాపః । త్వయి । పార్ష్ణివిగ్రహం.

టీక॥ అమీ = ఈ, అమరాః = దేవతలు, తవ = నీయొక్క, సమీహైకపరాః; సమీహా = నీయనురాగమునందు, ఏకపరాః = ఏకాగ్రతగలవారై యున్నారు. త్వఞ్చ = నీవును, మామపి = నన్నును, స్వకిఙ్కరం = నీదాసుని, కర్తుం = చేయుటకు, ఈశిషే = శక్తురాలవు, కిన్తు = కాని, విచార్య = విమర్శించి, కార్యం = పనిని, సృజ = చేయుము. అతః =

ఇందువలన, అనుతాపః = పశ్చాత్తాపము, కృతస్సన్ = చేయఁబడినదై. పార్ష్ణివిగ్రహం; పార్ష్ణి = వెనుకనున్నశత్రువుయొక్క, విగ్రహం = కలహమువంటికలహమును, ముధా = వ్యర్థముగా, మావిధాత్ = చేయరాదు.

సమాసములు :

సమీహైకపరాః : సమీహాయాం ఏకపరాః = సమీహైకపరాః.

స్వకిఙ్కరం : స్వస్య కిఙ్కరః = స్వకిఙ్కరః. తం = స్వకిఙ్కరం.

పార్ష్ణివిగ్రహం : పార్ష్ణేః విగ్రహః = పార్ష్ణివిగ్రహః. తం = పార్ష్ణి విగ్రహం.

భావము :

ఈ దేవతలు నీ యనురాగమునందేకాగ్రచిత్తులై యున్నారు. నీవు నన్నును నీ దాసునిఁ జేసికొనఁగలవు. వారినిఁ గూడ నీదాసులనుఁ జేసికొనఁ గలవు. కాని విమర్శించికార్యమునుఁజేయుము. కావున పశ్చాత్తాపము కలుగునట్లు చేయఁబడినచో నీయెడనదివెనుక నున్న శత్రువు చేయు కలహమువంటి కలహమును అనగా దుఃఖమును వృథాగా కలుగనట్లు చూడుము. అనగా నీవు దేవతలను వరించువిషయమును గాని నన్ను వరించు విషయమునుఁ గాని చక్కగాఁ బర్యాలోచించి వెనుక పశ్చాత్తాపము పడులాగున చేయకుము. అనగా దేవతలను వరించిన పిదప నేను నలుని వరించి యున్నచో బాగుగ నుండు ననియు నట్లే నన్నువరించినపిదప దేవతలనువరించి యున్నచో బాగుగ నుండెడి దనియు పశ్చాత్తాపముఁ గావింపవలసి వచ్చును. కావున వరణము నాలోచించి చేయుట యుచితము. ॥౧౩౪॥

శ్లో॥ ఉదాసితేనేవ మయేదముద్యసే
భియా న తేభ్యః స్మరతానవాన్న వా।
హితం యది స్యాన్మదసువ్యయేన తే
తదా తవ ప్రేమణి శుద్ధిలబ్ధయే॥ ౧౩౫

ప॥వి॥ ఉదాసితేన । ఇవ । మయా । ఇదమ్ । ఉద్యసే । భియా । న । తేభ్యః । స్మరతానవాత్ । న । వా । హితం । యది । స్యాత్ । మదసువ్యయేన । తే । తదా । తవ । ప్రేమణి । శుద్ధిలబ్ధయే.

టీక॥ ఉదాసితేన = ఔదాసీన్యముచే, లేదా, ఉదాసితేన = మధ్యస్థుఁడనైన, మయా = నాచే. ఇదం = ముందుఁజెప్పఁబడినవిషయము. ఉద్యసే = చెప్పఁబడుచున్నావు. తేభ్యః = ఇన్ద్రాదులవలని భియావా = భయముచేతఁగాని, స్మరతానవాద్వా; స్మర = మన్మథునిచేనేర్పడిన, తానవాద్వా = కృశత్వమువలనఁగాని, న = (చెప్పఁబడుటలేదు). (అందువలన విమర్శించి వరణమునుఁ జేయుము) మదసువ్యయేన; మత్ = నాయొక్క, అసు = ప్రాణములయొక్క, వ్యయేన = వ్యయముచే, తే = నీకు, హితం = మేలు, యదిస్యాత్ = అగుచో, తదా = అప్పుడు, (మత్ప్రాణసమర్పణమ్ = నాప్రాణములనుసమర్పించుట) తవ = నీయొక్క, ప్రేమణి = ప్రేమవిషయమందు, శుద్ధిలబ్ధయే; శుద్ధి = ఋణవిముక్తియనుశుద్ధిని, లబ్ధయే = పొందుటకొఱకు, భవతి = అగుచున్నది.

సమాసములు :

స్మరతానవాత్ : తనోర్భావః = తానవం. స్మరస్య తానవం = స్మరతానవం. తస్మాత్ = స్మరతానవాత్.

మదసువ్యయేన : మమ అసవః = మదసవః. మదసూనాం వ్యయః = మదసువ్యయః తేన = మదసువ్యయేన.

శుద్ధిలబ్ధయే : శుద్ధేః లబ్ధిః = శుద్ధిలబ్ధిః. తస్యై = శుద్ధిలబ్ధయే.

భావము :

ఓ దమయన్తీ! నేను మధ్యస్థుఁడుగ నుండియే దీనికి ముందు విషయమును నీకుఁ జెప్పితిని. ఆదేవతలవలన భయముతోఁ గాని, మరుని వలని దేహకార్శ్యమువలనఁగాని చెప్పలేదు. నీవు చేయు వరించు కార్యమును, ఆలోచించి చేయుము. నీవు నన్ను వరించు పక్షమున నీ ఋణమును తీర్చుటకు నీకిష్ట

మైనచో నా ప్రాణములనుఁ గూడ సమర్పింపఁగలను. నీవు నాకు చేసిన నీ యనురాగ మను మహోపరమునకు ప్రాణములను సమర్పించుటయే ప్రత్యుపకారము. ।౧౩౫॥

శ్లో॥ ఇతీరితై ర్నైషధసూనృతామృతై
ర్విదర్భజన్మా భృశముల్లలాస సా ।
ఋతోరధిశ్రీః శిశిరానుజన్మనః
పికస్వరై ర్దూరవికస్వరై ర్యథా॥ ౧౩౬

ప॥వి॥ ఇతి । ఈరితైః । నైషధసూనృతామృతైః । విదర్భజన్మా । భృశమ్। ఉల్లలాస । సా । ఋతోః । అధిశ్రీః । శిశిరానుజన్మనః । పికస్వరైః । దూరవికస్వరైః । యథా.

టీక॥ ఇతి = ఇట్లు, ఈరితైః = చెప్పఁబడిన, నైషధసూనృతామృతైః; నైషధ = నలునియొక్క, సూనృత = సత్యప్రియవచనములను, అమృతైః = అమృతములచే, సా = ఆ, విదర్భజన్మా = దమయన్తి, శిశిరానుజన్మనః; శిశిర = శిశిరఋతువును, అనుజన్మనః = అనుసరించిపుట్టిన, ఋతోః = వసన్తఋతువుయొక్క, అధిశ్రీః = అధికమైనశోభ, దూరవికస్వరైః = అతివికాసమును, మెప్పునుఁబొందిన, పికస్వరైర్యథా = కోకిలకూతలచేతనెట్లోయట్లు, భృశం = మిక్కిలి, ఉల్లలాస = హర్షించినది.

సమాసములు :

నైషధసూనృతామృతైః : నిషధానాం రాజా = నైషధః. నైషధస్య సూనృతాని = నైషధసూనృతాని. నైషధసూనృతాన్యేవ అమృతాని = నైషధసూనృతామృతానిః. తైః = నైషధసూనృతామృతైః.

విదర్భజన్మా : విదర్భేషు జన్మ యస్య సః = విదర్భజన్మా.

అధిశ్రీః : అధికా చ సా శ్రీశ్చ = అధిశ్రీః.

శిశిరానుజన్మనః : శిశిరస్య అనుజన్మా = శిశిరానుజన్మా. తస్య = శిశిరానుజన్మనః.

వికస్వరైః : వికస్య స్వరాః = పికస్వరాః. తైః = పికస్వరైః.

దూరవికస్వరైః : దూరం వికస్వరాః = దూరవికస్వరాః. తైః = దూరవికస్వరైః.

భావము :

ఈ విధముగా నలునిచేఁ జెప్పఁబడినసత్యప్రియవచనము లను నమృతరసములచే దమయన్తి, శిశిరఋతువు ననుసరించి జన్మించిన వసన్తఋతువు నందలి యధికశోభ; మిక్కిలి వికసించి శ్లాఘింపఁదగిన కోకిలస్వరములచేత నెట్లోయట్లు మిక్కిలిహర్షించినది. ॥౧౩౮॥

శ్లో॥ నలం తదావేత్య తమాశయే నిజే
ఘృణాం విగానఞ్చ ముమోచ భీమజా।
జుగుప్సమానా హి మనో ద్రుతం తదా
సతీధియా దైవతదూతధావి సా॥ ౧౩౯

ప॥వి॥ నలం । తదా । అవేత్య । తమ్ । ఆశయే । నిజే । ఘృణాం । విగానం । చ । ముమోచ । భీమజా । జుగుప్సమానా । హి । మనః । ద్రుతం । తదా । సతీధియా । దైవతదూతధావి । సా.

టీక॥ తదా = అప్పుడు, అనగా నలుని స్వరూపమునుదాచునట్టికాలమునందు, దైవతదూతధావి; దైవతదూత = దేవదూతనుద్దేశించి, ధావి = పరుగిడునదిగా, ద్రుతం = కఱగిన, మనః = మనస్సును, సతీధియా = పతివ్రతయనునభిమానముచే, జుగుప్సమానా = ఏవగించుచున్న, భీమజా = దమయన్తి, తదా = అప్పుడు అనగా నలుని స్వరూపమునుఁ జెప్పునవసరమున, తం = ఆదూతను, నలం = నలునిగా, అవేత్య = తెలిసికొని, నిజే = తనదైన, ఆశయే = అభిప్రాయమందు, ఘృణాం = పరపురుషుఁడను నేవగింపును, విగానంచ = నిన్దను, ముమోచ = విడచినది.

సమాసములు :

దైవతదూతధావి : దైవతస్య దూతః = దైవతదూతః. దైవతదూతం ప్రతి ధావతీతి = దైవతదూతధావి. తత్ = దైవతదూతధావి.

సతీధియా : సత్యాః ధీః = సతీధీః. తయా = సతీధియా.

భావము :

నలుఁడు తన స్వరూపమును గోపనముఁ గావించిన కాలమందు దేవ దూతయగు నాతని వంకకుఁ బరుగిడి ద్రవించిన తన మనస్సును పతివ్రతాభి మానముచే నేవగించుకొనినది. ఇప్పుడు నలుని స్వరూపమునుఁ జెప్పు కాలము నం దా దూతను నలుడని తెలిసికొని తన మనస్సునందు దూతయనియు పర పురుషుడనియు పూర్వ మతనిపై నేర్పడిన యేవగింపును, నిన్దను వదలి పెట్టినది. ॥౧౩౭॥

శ్లో॥ మనోభువస్తే భవినాం మనః పితా
నిమజ్జయన్నేనసి తన్నలజ్జసే।
అముద్రి సత్పుత్రకథా త్వయేతి సా
స్థితా సతీ మన్మథనిన్దినీ ధియా॥ ౧౩౮

ప॥వి॥ మనోభువః । తే । భవినాం । మనః । పితా । నిమజ్జయన్ । ఏనసి । తత్ । న లజ్జసే । అముద్రి । సత్పుత్రకథా । త్వయా । ఇతి । సా । స్థితా । సతీ । మన్మథనిన్దినీ । ధియా.

టీక॥ హే మన్మథ = ఓ మన్మథా! మనోభువః = మనస్సునందుఁ బుట్టిన, తే = నీకు, భవినాం = పుట్టఁ బోవుచున్న సంసారులయొక్క, మనః = మనస్సు, పితా = తండ్రి, తత్ = ఆ తండ్రియైన మనస్సును, ఏనసి = దుశ్చిన్తయను పాపమునందు, నిమజ్జయన్ = ముంచుచు, నలజ్జసే = సిగ్గుపడక యున్నావు. త్వయా = ఇట్టి పితృద్రోహియైన నీచేత, సత్పుత్రకథా; సత్పుత్ర = పితృభక్తులైన పుత్రుల ఖ్యాతి, అముద్రి = నివారింపఁబడినది. ఇతి = ఇట్లు, సా = ఆ దమయన్తి, ధియా = మనస్సుచే, మన్మథ నిన్దినీసతీ = మన్మథుని నిన్దించుచున్నదై, స్థితా = ఉండినది.

సమాసములు:

మనోభువః : మనసి భవతీతి = మనోభూః. తస్య = మనోభువః.

సత్పుత్రకథా : సన్తశ్చ తే పుత్రాశ్చ = సత్పుత్రాః. సత్పుత్రాణాం కథా = సత్పుత్రకథా.

మన్మథనిన్దినీ : మన్మథస్య నిన్దినీ = మన్మథనిన్దినీ.

భావము :

ఓ మన్మథా! మనస్సునందుఁ బుట్టిన నీకు రాఁబోవు తరములవారి యొక్క మనస్సు తండ్రి. అట్టి తండ్రియైన మనస్సును పాపమునందు ముంచుచు సిగ్గుపడవేమి? పితృద్రోహి వైన నీచేత, సత్పుత్రుల ఖ్యాతి నాశముఁజేయఁబడినది. ఇట్లు దమయన్తి తన మనస్సుచే మన్మథుని దూషించుచుండినది. ॥౧౩౮॥

శ్లో॥ ప్రసూనమిత్యేవ తదఙ్గ వర్ణనా
న సా విశేషాత్ కతమత్తదిత్యభూత్।
తదా కదమ్బం నిరవర్ణి రోమభి
ర్ముదశ్రుణా ప్రావృషి హర్షమాగతైః॥ ౧౩౯

ప॥వి॥ ప్రసూనమ్ । ఇతి । ఏవ । తదఙ్గవర్ణనా । న । సా । విశేషాత్ । కతమత్ । తత్ । ఇతి । అభూత్ । తదా । కదమ్బం । నిరవర్ణి । రోమభిః । ముదశ్రుణా । ప్రావృషి । హర్షమ్ । ఆగతైః.

టీక॥ సా = ఆ ప్రసిద్ధమైన, తదఙ్గవర్ణనా; తత్ = ప్రసిద్ధమైన, దమయన్తి యొక్క, అఙ్గవర్ణనా = దేహవర్ణన, ప్రసూనమిత్యేవ = సామాన్యముగా పుష్పమే, అభూత్ = ఆయెను. కిన్తు = కాని, తత్ = ఆ పుష్పము, కతమత్ = ఏ జాతికిఁ జెందినదని, విశేషాత్ = విశేషము నుల్లేఖించి, నాఽభూత్ = కాలేదు. తదా = ఆ కాలమున, ముదశ్రుణా = ఆనంద బాష్పముచే, ప్రావృషి = వర్షఋతువు (కాగా), హర్షం = వికాసమును, గతైః = పొందిన, రోమభిః = శరీరమందలి రోమాఞ్చము నెపముతో, కదమ్బం = కడిమిపూవు అని, నిరవర్ణి = చూడఁబడినది.

వి॥ దమయన్తి శరీరమునకును, కడిమి పూవునకును భేద మున్నను నభేదమునుఁ జెప్పుటవలన నభేదాతిశయోక్తి.

సమాసములు :

తదఙ్గవర్ణనా : తస్యాః అఙ్గం= తదఙ్గం. తదఙ్గస్య వర్ణనా=తదఙ్గ వర్ణనా.

ముదశ్రుణా: : ముదా అశ్రు=ముదశ్రు. తేన = ముదశ్రుణా.

భావము :

ప్రసిద్ధమైన దమయన్తీ దేహవర్ణన యొక పుష్పముగా నుండినది. కాని యా పుష్ప మేది యని విశేషించి తెలియలేదు. కాని, ఆ సమయమందు, నా యానంద బాష్పములచే వర్షఋతువు ఏర్పడగా దానివలన వికాసముఁ బొందిన రోమాఞ్చముల నెపముచే కదమ్బపుష్ప మని - అనగా కడిమి పూవని ప్రత్యక్షముగాఁ జూడఁబడినది. అనగా నానన్ద బాష్ప వర్షముచే పులకితమైన యామె శరీరము కడిమిపూవుగా నుండినది. వర్షర్తువునందు కడిమిచెట్లు పుష్పించుట ప్రసిద్ధము గదా. ॥౧౩౯॥

శ్లో॥ మయైవ సమ్బోధ్య నలం వ్యలాపి య
త్స్వమాహ మద్బుద్ధమిదం విమృశ్య తత్ ।
అసావితి భ్రాన్తిమసాద్దమస్వసుః
స్వభాషిత స్వోద్భ్రిమ విభ్రమక్రమః॥ ౧౪౦

ప॥వి॥ మయా । ఏవ । సమ్బోధ్య । నలం । వ్యలాపి । యత్ । స్వమ్ । ఆహ । మద్బుద్ధమ్ । ఇదం । విమృశ్య। తత్। అసౌ। ఇతి భ్రాన్తిమ్ । అసాత్ । దమస్వసుః । స్వభాషితస్వోద్భ్రిమవిభ్రమక్రమః.

టీక॥ మయా=నాచే, నలమేవ=నలునే, సమ్బోధ్య=సంబోధించి, వ్యలాపీతి యత్=విలపింపఁబడినదేదిగలదో, తత్=ఆ, ఇదం=ఈ, మద్విలపితం=నా విలాపమును, విమృశ్య = ఆలోచించి, అసౌ = ఈ నలుఁడు, మద్బుద్ధం=నా చేత తెలియఁబడెనని, స్వమ్ = తన్ను నుద్దేశించి, ఆహ= చెప్పుకొనుచుండెను. ఎట్లనగా - ఈమె నన్నుఁ దెలిసికొనిన పిదప మఱల దాచి పెట్టుకొనడ మేల యని, నలుఁడు నేనే నలుఁడ నని చెప్పుకొనె నని యర్థము, దమస్వసుః=దమయన్తి

యొక్క, భ్రాన్తిం = భ్రమను, అసౌ = ఈ నలుఁడు, స్వభాషిత స్వోద్భ్రమ విభ్రమక్రమః. స్వభాషిత = తనచేఁ జెప్పఁబడిన, స్వోద్భ్రమ విభ్రమ=తన యున్మాదాలాపములయొక్క, క్రమః = క్రమము గలవాఁడగుచు, అసాత్ = ఖండించెను.

సమాసములు ;

మద్బుద్ధం : మయా బుద్ధః=మద్బుద్ధః. తమ్=మద్బుద్ధం.

స్వేనభాషితస్వోద్భ్రమవిభ్రమక్రమః: స్వేన భాషితః.=స్వభాషితః, ఉద్భ్రమాశ్యవిభ్రమాశ్చ=ఉద్భ్రమవిభ్రమాః. స్వస్య ఉద్భ్రమవిభ్రమాః = స్వోద్భ్రమవిభ్రమాః. స్వోద్భ్రమవిభ్రమాణాం క్రమః=స్వోద్భ్రమవిభ్రమః. క్రమస్యభాషితఃస్వోద్భ్రమవిభ్రమక్రమః యస్య సః=స్వభాషితస్వోద్భ్రమవిభ్రమక్రమః.

భావము :

నేను నలుని సంబోధించి చేసిన విలాపమును విని, నలుఁడు తన్ను నేను తెలిసికొంటినని గ్రహించి యిఁక నన్ను దాచుకొనుట వలన ప్రయోజన మేమి యని తలంచి నేనే నలుఁడనని చెప్పుకొనెను. దమయన్తికి కల్గిన భ్రాన్తిని నలుఁడు తన యున్మాదభ్రమల క్రమమును తానుఁ జెప్పుటవలన తొలగించెను. ఉన్మాదమువలన నలుఁడు తన్ను బయటపెట్టుకొనెనని యతని మాటవలననే తెలిసికొని దమయన్తి నలునియందు దూతభ్రాన్తినిఁ పోగొట్టుకొనినది. ॥౧౪౦॥

శ్లో॥ విదర్భరాజప్రభవా తతః పరం
త్రపాసఖీ వక్తుమలం న సా నలమ్ ।
పురస్తమూచేఽభిముఖం యదత్రపా
మమజ్జ తేనైవ మహాహ్రదే హ్రియః॥ ౧౪౧

ప॥వి॥ విదర్భరాజప్రభవా । తతః । పరం । త్రపాసఖీ । వక్తుమలం । న । సా । నలమ్ । పురస్తమూచే । అభిముఖం। యత్। అత్రపా। మమజ్జ । తేనైవ । మహాహ్రదే । హ్రియః.

టీక॥ విదర్భరాజప్రభవా = విదర్భరాజుకుమార్తెయైనదమయన్తి, తతః

పరం = నలుఁడనితెలిసినపిదప, త్రపాసఖీ; త్రపా = సిగ్గునకు, సఖీ = చెలికత్తెయైనదై, అనగా సిగ్గుతోఁగూడినదై, నలం = నలునిగూర్చి, వక్తుం = నేరుగా మాట్లాడుటకు, నాఽలం = శక్తురాలుకాలేదు. ఏలయనగా, పురః = పూర్వము, అత్రపా = సిగ్గులేనిదై, తం = ఆనలుని, అభిముఖం యథాతథా = ఎదుట, ఊచేఇతియత్ = పలికినదనుటయేటికలదో, ఆ కారణముచేతనే, హ్రియః = సిగ్గుయొక్క, మహాహ్రదే = గొప్పకొలని యందు, మమజ్జ = మునిగినది.

సమాసములు :

విదర్భరాజప్రభవా : విదర్భాణాం రాజా = విదర్భరాజః. విదర్భరాజః ప్రభవః యస్యాస్సా = విదర్భరాజప్రభవా.

త్రపాసఖీ : త్రపాయాః సఖీ = త్రపాసఖీ.

మహాహ్రదే : మహాంశ్చాసౌ హ్రదశ్చ = మహాహ్రదః. తస్మిన్ = మహాహ్రదే.

భావము :

ఆ దమయన్తి నలుడని తెలిసికొనిన పిదప లజ్జపడినదై యతని యెదుట మాట్లాడలేక పోయినది. పూర్వము సిగ్గువిడచినదై యతని యెదుట మాట్లాడి నందులకు సిగ్గు కొలనునందు మునిగినది. ॥౧౪౧॥

శ్లో॥ యదాఽపవార్యాఽపి న దాతుముత్తరం
శశాక సఖ్యాః శ్రవసి ప్రియాయ సా।
విహస్య సఖ్యేవ తమబ్రవీత్తదా
హ్రియాఽధునా మౌనధనా తవ ప్రియా ౧౪౨

ప॥వి॥ యదా । అపవార్య । అపి । న । దాతుమ్ । ఉత్తరం । శశాక । సఖ్యాః । శ్రవసి । ప్రియాయ । సా । విహస్య । సఖీ । ఏవ । తమ్ । అబ్రవీత్ । తదా । హ్రియా । అధునా । మౌనధనా । భవత్ప్రియా.

టీక॥ సా = ఆదమయన్తి, యదా = ఎప్పుడు, అపవార్యాఽపి = ఇతరులను విననీయక, సఖ్యాః = చెలికత్తెయొక్క, శ్రవసి = చెవియందు,

ప్రియాయా = ప్రియునకు, ఉత్తరం = సమాధానమును, దాతుం = ఇచ్చుటకు, నశశాక = శక్తురాలుకాలేదో, తదా = అప్పుడు, సఖ్యేవ = చెలికత్తెయే, విహస్య = నవ్వి, తం = ఆనలుని, అబ్రవీత్ = పలికినది (ఏమనగా) అధునా = ఇప్పుడు, భవత్ప్రియా = నీకుప్రియురాలైన దమయన్తి, హ్రియా = సిగ్గుచే, మౌనధనా = మౌనమునే ధనముగా గల్గియున్నది.

సమాసములు :

మౌనధనా : మునేః కర్మ = మౌనం. మౌనం ధనం యస్యాస్సా = మౌనధనా.

భవత్ప్రియా : భవతః ప్రియా = భవత్ప్రియా.

భావము :

ఆ దమయన్తి యితరులను వినఁబడకయ్యెప్పుడు చెలికత్తె చెవిలోఁ ప్రియుఁడైన నలునికై యుత్తర మీయఁజాలకపోయెనో, అప్పుడు చెలికత్తెయే ఇప్పుడు మీ ప్రియురాలు సిగ్గుచే మాట్లాడలేక యున్నది. అని నలునితోఁ జెప్పినది.

శ్లో॥ పదాతిథేయాంల్లిఖితస్య తే స్వయం
వితన్వతీ లోచననిర్ఝరానియమ్।
జగాద యాం సైవ ముఖాన్మమ త్వయా
ప్రసూనబాణోపనిషన్నిశమ్యతామ్॥ ౧౪౩

ప॥వి॥ పదాతిథేయాన్ । లిఖితస్య । తే । స్వయం । వితన్వతీ। లోచననిర్ఝరాన్। ఇయం । జగాద । యాం । సా । ఏవ । ముఖాత్ । మమ । త్వయా । ప్రసూనబాణోపనిషత్ । నిశమ్యతామ్.

టీక॥ ఇయం = ఈ, భవత్ప్రియా = నీప్రియురాలు, లిఖితస్య = చిత్రమందున్న, తే = నీయొక్క. పదాతిథేయాన్; పద = పాదములయందు, ఆతిథేయాన్ = అతిథిసత్కారములుజేయునట్టి అనగా పాద్యములైనట్టి,

లోచననిర్ఝరాన్ = కన్నీటివెల్లువలను, వితన్వతీ = చేయుచు, యాం = ఏ, ప్రసూనబాణోపనిషదం = కామోపనిషత్తును, త్వదాగమాత్ ప్రాక్ = నీవు రాకముందు, జగాద = చెప్పెనో, సైవ = అదియేయైన, కామోపనిషత్తు, మమ = నాయొక్క, ముఖాత్ = మోమునుండి, నిశమ్యతాం = వినబడుఁగాక.

సమాసములు :

పదాతిథేయాన్ : అతిథిషు సాధవః = అతిథేయాః. పదయోః అతిథేయాః = పదాతిథేయాః. తాన్ = పదాతిథేయాన్.

లోచననిర్ఝరాన్ : లోచనయోః నిర్ఝరాః = లోచననిర్ఝరాః. తాన్ = లోచననిర్ఝరాన్.

ప్రసూనబాణోపనిషత్ : ప్రసూనాని బాణాః యస్య సః = ప్రసూనబాణః. ప్రసూనబాణస్య ఉపనిషత్ = ప్రసూనబాణోపనిషత్.

భావము :

ఈ నీ ప్రియురాలు చిత్రమందలి నీ పాదములకు నతిథిసత్కారరూపములైన పాద్యజలము లనెడి కన్నీటి వెల్లువలనుఁ బ్రవహింపఁజేయుచు, ఏ మన్మథోపనిషత్తును జెప్పినదో, దానిని నీకు జెప్పెదను. నీవుస్వయముగా వినవలసినది. ॥౧౪౩॥

శ్లో॥ అసంశయం స త్వయి హంస ఏవ మాం
శశంస న త్వద్విరహా ప్తసంశయామ్ ।
క్వ చన్ద్రవంశస్య వతంస! మద్వధా
న్నృశంసతా సమ్భవినీ భవాదృశే॥ ౧౪౪

ప॥వి॥ అసంశయం । సః । త్వయి । హంసః । ఏవ । మాం । శశంస । న । త్వద్విరహాప్తసంశయామ్ । క్వ । చన్ద్రవంశస్య । వతంస । మద్వధాత్। నృశంసతా । సమ్భవినీ । భవాదృశే.

శ్లో॥ కథా సు శిష్యే వరమద్య న ధ్రియే
మమావగన్తాసి న భావమన్యథా ।
త్వదర్థముక్తాసుతయాశు నాథ! మాం
ప్రతీహి జీవాభ్యధిక ! త్వదేకికామ్॥ ౧౪౯

ప॥వి॥ కథాసు । శిష్యే । వరమ్ । అద్య । న । ధ్రియే । మమ । అవగన్తా । అసి । న । భావమ్ । అన్యథా । త్వదర్థముక్తాసుతయా । ఆశు । నాథ । మాం । ప్రతీహి । జీవాభ్యధిక । త్వదేకికామ్.

టీక॥ హేనాథ = ఓనాథా! కథాసు = కథలయందు, శిష్యే = శేషింతును. అనగామరణింతును. వరం = శ్రేష్ఠము. అద్య = ఇప్పుడు, నధ్రియే = ఉండఁజాలనుఅనగా జీవింపలేను. అన్యథా = లేదా, మమ = నాయొక్క, భావమ్ = భావమును, నాఽవగన్తాసి = తెలియకయున్నావు. త్వదర్థముక్తాసుతయా; త్వదర్థ = నీవిషయమున, ముక్త = విడువఁబడిన, అసుతయా = ప్రాణములనుఁగల్గియుండుటచే, ఆశు = శీఘ్రముగా, మాం = నన్ను, హేజీవాభ్యధిక! = ఓప్రాణమునకంటెనధికుఁడా! త్వదేకికాం; త్వత్ = నీవే, ఏకికాం = ముఖ్యముగాఁగలదానినిగా, ప్రతీహి = తెలియును.

సమాసములు:

త్వదర్థముక్తాసుతయా : త్వమేవ అర్థః = త్వదర్థః. త్వదర్థే ముక్తాః = త్వదర్థముక్తాః. త్వదర్థముక్తాః అసవః యస్యాస్సా = త్వదర్థముక్తాసుః. త్వదర్థముక్తాసోః భావః = త్వదర్థముక్తాసుతా. తయా = త్వదర్థముక్తాసుతయా.

హేజీవాభ్యధిక : జీవాత్ అభ్యధికః = జీవాభ్యధికః. తస్య సమ్బుద్ధిః = హేజీవాభ్యధిక.

త్వదేకికామ్ : త్వమేవ ఏకః యస్యాస్సా = త్వదేకికా. తాం = త్వదేకికామ్.

భావము :

నేను కథామాత్రశేషనయ్యెదను. అనగామరణింతును. ఇదికొంత శ్రేష్ఠము.

ఇఁక నేనుజీవింపఁజాలను. నాభావము నింకను నీవు తెలియక యున్నావు. నీకై ప్రాణత్యాగము జేయుచున్న నన్ను, నిన్నుశరణుఁగా జేసికొంటినని తెలిసికొనుము. ॥౧౯౯॥

శ్లో॥ మహేన్ద్రహేతేరపి రక్షణం భయా
ద్యదర్థిసాధారణమస్త్రభృద్వ్రతమ్ ।
ప్రసూనబాణాదపి మామరక్షతః
క్షతం తదుచ్చైరవకీర్ణిన_స్తవ॥ ౧౫౦

ప॥వి॥ మహేన్ద్రహేతేః । అపి । రక్షణం । భయాత్ । యత్ । అర్థిసాధారణమ్ । అస్త్రభృద్వ్రతమ్ । ప్రసూనబాణాత్ । అపి । మామ్ । అరక్షతః । క్షతం । తత్ । ఉచ్చైః । అవకీర్ణినః । తవ.

టీక॥ మహేన్ద్రహేతేరపి; మహేన్ద్ర = ఇన్ద్రునియొక్క, హేతేరపి = ఆయుధమైనవజ్రమువలనను, భయాత్ = భయమునుండి, రక్షణం = రక్షణ, అర్థిసాధారణం = యాచకసామాన్యమునకు సాధారణమైన, అస్త్రభృత్ వ్రతమ్ = ఆయుధధారులయొక్క వ్రతము. ప్రసూనబాణాదపి = పుష్పబాణునుండియు, మాం = స్త్రీయైననన్ను. అరక్షతః = రక్షింపని, (కావుననే) అవకీర్ణినః = వ్రతభఙ్గముఁగల్గిన, తవ = నీకు, తత్ = ఆ, ఉచ్చైః = గొప్పదైన, వ్రతం = వ్రతము, క్షతం = దెబ్బతినినది.

సమాసములు :

మహేన్ద్రహేతేః : మహేన్ద్రస్య హేతిః = మహేన్ద్రహేతిః. తస్య = మహేన్ద్రహేతేః.

అర్థిసాధారణమ్ : అర్థినాం సాధారణమ్ = అర్థిసాధారణమ్.

అస్త్రభృద్వ్రతమ్ : అస్త్రంబిభర్తీతి = అస్త్రభృతః. అస్త్రభృతాం వ్రతమ్ = అస్త్రభృద్వ్రతమ్.

ప్రసూనబాణాత్ : ప్రసూనాని బాణాః యస్య సః = ప్రసూనబాణః. తస్మాత్ = ప్రసూనబాణాత్.

అరక్షతః : న రక్షన్ = అరక్షన్. తస్య = అరక్షతః.

టీక॥ హేచన్ద్రవంశస్యవతంసః = ఓచన్ద్రవంశమునకు భూషణమైనవాడా!, సః = ఆహంస, త్వద్విరహాప్తసంశయామ్; త్వద్విరహ = నీవిరహముచే, ఆప్త = పొందఁబడిన, సంశయాం = ప్రాణసంశయముఁగల్గిన, మాం = నన్ను, త్వయి = నీవిషయమునందు, నశశంసైవ = చెప్పనేలేదు. అసంశయం = సంశయములేదు. (అన్యథా = అట్లుకానిచో) భవాదృశే = నీవంటివారివిషయమున, మద్వధాత్ = నామరణమువలన, నృశంసతా = ఘాతుకత్వము, అనగాస్త్రీవధపాతకము, క్వసమ్భవినీ = ఎచ్చట సంభావింపఁబడును, ఎచ్చటను సంభావింపఁబడదు.

సమాసములు :

అసంశయం : అవిద్యమానః సంశయః యస్మిన్ కర్మణి తద్యథా భవతి తథా = అసంశయం.

త్వద్విరహాప్తసంశయామ్ : తవ విరహః = త్వద్విరహః. త్వద్విరహేణ ఆప్తః = త్వద్విరహాప్తః. త్వద్విరహాప్తః సంశయః. యస్యాస్సా = త్వద్విరహాప్తసంశయా. తామ్ = త్వద్విరహాప్తసంశయామ్.

చన్ద్రవంశస్య : చన్ద్రస్య వంశః = చన్ద్రవంశః. తస్య = చన్ద్రవంశస్య.

మద్వధాత్ : మమ వధః = మద్వధః. తస్మాత్ = మద్వధాత్.

భావము :

ఓచన్ద్రవంశభూషణమా! ఆ హంస నీ విరహముచే ప్రాణసన్దేహమునుఁబొందిన నన్నుగూర్చి నీకు చెప్పనే లేదు. ఇందు సన్దేహము లేదు. కానిచో నీవంటివాని విషయమున నా వధవలన స్త్రీహత్యాపాతకమెట్లు ఊహింపఁబడును? సజ్జనుఁడును, కృపానిధియు నైన నీకిట్టి కార్యము యుక్తముకాదు గదా ॥౧౪౪॥

శ్లో॥ జితస్త్వదాస్యేన విధుః స్మరః శ్రియా
కృతప్రతిజ్ఞౌ మమ తౌ వధే కుతః ।
తవేతి కృత్వా యది తజ్జితం మయా
న మోఘసఙ్కల్పధరాః కిలామరాః॥ ౧౪౫

ప॥వి॥ జితః । త్వదాస్యేన । విధుః । స్మరః । శ్రియా । కృతప్రతిజ్ఞౌ । మమ । తౌ । వధే । కుతః । తవ । ఇతి । కృత్వా । యది । తత్ । జితం । మయా । న । మోఘసఙ్కల్పధరాః । కిల । అమరాః.

టీక॥ విధుః = చన్ద్రుఁడు, త్వయా = నీచేత, ఆస్యేన = ముఖముచే, జితః = జయింపఁబడినాఁడు. స్మరః = మన్మథుఁడు, శ్రియా = సౌన్దర్యముచే, జితః = జయింపఁబడెను. కుతః = ఏకారణమువలనో, తౌ = ఆచన్ద్రమన్మథులు, మమ = నాయొక్క, వధే = వధయందు, కృతప్రతిజ్ఞౌ; కృత = చేయఁబడిన, ప్రతిజ్ఞౌ = ప్రతిజ్ఞఁగలవారలు. తవేతి = నీకు సంబంధించినదాననని, కృత్వా = ఆలోచించి, యదిపీడయతః = నన్నుఁబీడించినచో, తత్ = అప్పుడు, మయా = నాచేత, జితం = జయింపఁబడినది. అమరాః = దేవతలు, మోఘసఙ్కల్పధరాః; మోఘ = వ్యర్థమైన, సఙ్కల్ప = సఙ్కల్పమును, ధరాః = ధరించినవారుగ, నకిల = కారుగదా.

వి॥ చన్ద్రమన్మథులు తమ్ముల నోడించిన నలుని నేమియుఁ జేయలేక నలునికిఁ బ్రియమై నలుని పక్షమునందున్న దమయంతిపైఁ దమ పరాక్రమముల జూపుటవలనఁ బ్రత్యనీకాలఙ్కారము.

సమాసములు :

త్వదాస్యేన : తవ ఆస్యం = త్వదాస్యం. తేన = త్వదాస్యేన.

కృతప్రతిజ్ఞౌ : కృతా ప్రతిజ్ఞా యాభ్యాం తౌ = కృతప్రతిజ్ఞౌ.

మోఘసఙ్కల్పధరాః : మోఘశ్చాసౌ సఙ్కల్పశ్చ = మోఘసఙ్కల్పః. మోఘసఙ్కల్పం ధారయన్తీతి = మోఘసఙ్కల్పధరాః.

భావము :

చన్ద్రుఁడు నీమోముచేతను, మన్మథుఁడు నీ సౌన్దర్యముచేతను ఓడిపోయిరి. ఏకారణమువలననో, వారిఱువురు నన్నుఁ జంపఁ బ్రతిజ్ఞఁ చేసియున్నారు. నీకు సంబంధించినదాన నని నన్నుఁ జంపినచో, నేను జయించినట్లే. నిన్ను లేక నేను జీవింపను కాన మరణమే నాకిష్టము. ఇది సరియైనదే. ఎల

యనగా దేవతల ప్రతిజ్ఞలు ఎప్పుడును వ్యర్థములు గావు కాన చన్ద్రమన్మథులును దేవతలు గాన సత్యసఙ్కల్పు లగు వారలు నన్నుఁ జంపఁగలరు. ॥౧౪౫॥

శ్లో॥ నిజాంశునిర్దగ్ధమదఙ్గభస్మభి
ర్ముధా విధుర్వాఞ్ఛతిలాఞ్ఛనోన్మృజాం।
త్వదాస్యతాం యాస్యతి తావతాఽపి కిం
వధూవధేనైవ పునః కలఙ్కితః॥ ౧౪౬

ప॥వి॥ నిజాంశునిర్దగ్ధమదఙ్గభస్మభిః । ముధా । విధుః । వాఞ్ఛతి । లాఞ్ఛనోన్మృజాం । త్వదాస్యతాం । యాస్యతి । తావతా । అపి । కిం । వధూవధేన । ఏవ । పునః । కలఙ్కితః.

టీక॥ విధుః = చన్ద్రుఁడు, నిజాంశునిర్దగ్ధమదఙ్గభస్మభిః; నిజాంశు= తన కిరణములచే, నిర్దగ్ధ =కాల్చివేయఁబడిన, మదఙ్గ= నాశరీరముయొక్క, భస్మభిః = బూడిదెలచే, లాఞ్ఛనోన్మృజాం; లాఞ్ఛన=తనకలఙ్కము యొక్క, ఉన్మృజాం = తుడిచివేతను, ముధా =వ్యర్థముగా, వాఞ్ఛతి = కోరుచున్నాఁడు. తథాహి = అదియుక్తమే. హేప్రియ = ఓప్రియుఁడా! వధూవధేనైవ; వధూ = నేననెడిస్త్రీయొక్క, వధేనైవ = వధచేతనే, పునః = మఱల, కలఙ్కితః = కలఙ్కమునుఁ బొందినవాఁడై, తావతాఽపి = నాదేహముయొక్క భస్మములచేఁ గడుగబడుటచే, త్వదాస్యతాం = నీకు ముఖముగానుండుటను, అనగా నీసామ్యమును, యాస్యతికిం = పొందఁగలడాయేమి?

వి॥ ఇచ్చట చన్ద్రుడు నలుని మోముతో సామ్యముఁ బొందుటకు దమయన్తీ శరీరభస్మముచే తన కలఙ్కమునుఁ తుడుచుకొనినను, స్త్రీవధపాతకము వలని కళఙ్కము ప్రాప్తించినది. కళఙ్కరాహిత్యమునకై గావించిన ప్రయత్నము మఱల కళఙ్కప్రాప్తికే సాధన మైనందువలన విషమాలఙ్కారము.

సమాసములు :

నిజాంశునిర్దగ్ధమదఙ్గభస్మభిః : నిజశ్చాసౌ అంశుశ్చ = నిజాంశుః.

నిజాంశునా నిర్దగ్ధం = నిజాంశునిర్దగ్ధం. మమ అఙ్గం = మదఙ్గం. నిజాంశునిర్దగ్ధం చ తత్ మదఙ్గం చ = నిజాంశునిర్దగ్ధమదఙ్గం. నిజాంశునిర్దగ్ధమదఙ్గస్య భస్మాని = నిజాంశునిర్దగ్ధమదఙ్గభస్మాని. తైః = నిజాంశునిర్దగ్ధమదఙ్గభస్మభిః.

లాఞ్ఛనోన్మృజామ్ : లాఞ్ఛనస్య ఉన్మృజా = లాఞ్ఛనోన్మృజా. తామ్ = లాఞ్ఛనోన్మృజామ్.

త్వదాస్యతాం : తవ ఆస్యం = త్వదాస్యం. త్వదాస్యస్య భావః = త్వదాస్యతా. తామ్ = త్వదాస్యతాం.

వధూవధేన : వధ్వాః వధః = వధూవధః. తేన = వధూవధేన.

భావము :

చన్ద్రుఁడు తన కిరణములచే నన్ను దగ్ధముఁ గావించి, నా శరీర భస్మములచే తన కళఙ్కమునుఁ దుడిచివేయఁగోరుచున్నాఁడు. అట్లు తాను తన కళఙ్కమునుఁ దుడిచివేసికొనినను, నన్నుఁ జంపుటవలని పాతకముచే, ననగా స్త్రీవధపాతకముచే, మఱల కలఙ్కమునుఁబొందుచున్నాడు. ॥౧౪౬॥

శ్లో॥ ప్రసీద యచ్ఛ స్వశరాన్ మనోభువే
స హన్తు మాం తైర్ధుతకౌసుమాశుగః।
త్వదేకచిత్తాఽహమసూన్ విముఞ్చతీ
త్వమేవ భూత్వా తృణవజ్జయామి తమ్॥ ౧౪౭

ప॥వి॥ ప్రసీద । యచ్ఛ । స్వశరాన్ । మనోభువే । సః । మాం । తైః । ధుతకౌసుమాశుగః । త్వదేకచిత్తా । అహమ్ । అసూన్ । విముఞ్చతీ । త్వమ్ । ఏవ । భూత్వా । తృణవత్ । జయామి।తమ్.

టీక॥ హేప్రియ = ఓప్రియుఁడా! ప్రసీద = ప్రసన్నుడవుకమ్ము. స్వశరాన్ = నీబాణములను, మనోభువే = మన్మథునికొఱకు, యచ్ఛ = ఇమ్ము, సః = ఆమన్మథుడు, ధుతకౌసుమాశుగః; ధుత = విడుపఁబడిన, కౌసుమాశుగః = పుష్పబాణములుగలవాఁడై, తైః = నీబాణములతో, మాం =

టీక॥ కవిరాజరాజిమకుటాలఙ్కారహీరః; కవిరాజరాజి = కవిశ్రేష్ఠులపఙ్క్తి లోని, మకుట = శ్రేష్ఠమైనవారికి, అలఙ్కార = భూషణమైన, హీరః = వజ్రమణియగు, శ్రీహీరః = శ్రీహీరుఁడు, జితేన్ద్రియచయం; జిత = జయింపబడిన, ఇన్ద్రియచయం = ఇన్ద్రియసమూహముగల్గిన, శ్రీహర్షం = శ్రీహర్షుఁడను పేరుగల, యం = ఏ, సుతం = కుమారుని, సుషువే = ఉత్పత్తిగావించెనో, మామల్లదేవీచ = మామల్లదేవియను, స్వమాతాచ = తనతల్లి, యంసుతం = ఏకుమారుని, సుషువే = కనెనో, సందృబ్ధార్ణవవర్ణనస్య; సందృబ్ధ = రచింపఁబడిన, అర్ణవవర్ణనస్య = అర్ణవవర్ణనమను గ్రన్థముగల, తస్య = ఆశ్రీహర్షునియొక్క, నైషధీయచరితే = నైషధీయచరితమును, చారుణి = రమ్యమైన, మహాకావ్యే = మహాకావ్యమందు, నిసర్గోజ్జ్వలః; నిసర్గ = స్వభావముతోడనే, ఉజ్జ్వలః = ప్రకాశమానమైన, నవమః = తొమ్మిదవ, సర్గః = సర్గ, వ్యరంసీత్ = సమాప్తిఁజెందినది.

సమాసములు :

కవిరాజరాజిమకుటాలఙ్కారహీరః : కవీనాం రాజానః = కవిరాజాః. కవిరాజానాం రాజిః = కవిరాజరాజిః. కవిరాజరాజేఃమకుటం = కవిరాజరాజిమకుటం. కవిరాజరాజిమకుటే అలఙ్కారః = కవిరాజరాజిమకుటాలఙ్కారః. కవిరాజరాజిమకుటాలఙ్కారశ్చాసౌ హీరశ్చ = కవిరాజరాజిమకుటాలఙ్కారహీరః.

జితేన్ద్రియచయం : ఇన్ద్రియాణాం చయః = ఇన్ద్రియచయః. జితః ఇన్ద్రియచయః యేన సః = జితేన్ద్రియచయః. తమ్ = జితేన్ద్రియచయం.

సందృబ్ధార్ణవవర్ణనస్య : అర్ణవస్య వర్ణనం అర్ణవవర్ణనం. సందృబ్ధం అర్ణవవర్ణనం యేనసః = సందృబ్ధార్ణవవర్ణనః. తస్య = సందృబ్ధార్ణవవర్ణనస్య.

నైషధీయచరితే : నిషధానాం రాజా = నైషధః. నైషధస్య ఇదం = నైషధీయం. నైషధీయం చ తత్ చరితం చ = నైషధీయచరితం. తస్మిన్ = నైషధీయచరితే.

నిసర్గోజ్జ్వలః : నిసర్గేణ ఉజ్జ్వలః = నిసర్గోజ్జ్వలః.

భావము :

కవిరాజశ్రేణిలో కిరీటస్థాన మలఙ్కరించినవారికి నలఙ్కారమగు వజ్రమణి యైన శ్రీహీరకవి ఇన్ద్రియనిగ్రహముఁ గావించిన శ్రీహర్షుఁడను సుతుని నుత్పత్తిఁజేసెను. తల్లియైన మామల్లదేవియు నా సుతుని కనెను. "అర్ణవవర్ణన" మను కావ్యమును రచించిన యా శ్రీహర్షునియొక్క రమ్యమైన మహాకావ్యమగు నైషధీయచరితమునందు స్వభావముచే నుజ్జ్వలమగు నవమసర్గ సమాప్తి జెందినది. ॥౧౬౦॥

ఇట్లు

శ్రీ మదాత్రేయగోత్ర శ్రీమదుదాలి నృసింహశాస్త్రితనూజ విక్రమ
సింహపురీవేదసంస్కృత కళాశాలా ప్రధానోపాధ్యాయ
శ్రీ సుబ్బరామశాస్త్రి
విరచితమగు
నైషధాంధ్ర వ్యాఖ్యానమునకు
నవమసర్గ
సమాప్తము.

నన్ను, హన్తు = చంపును గాక, అహం = నేను, త్వదేకచిత్తాసతీ; త్వదేక = నీయొక్క నియందే, చిత్తాసతీ = మనస్సుగల దాననుగానై, అసూన్ = ప్రాణములను, విముఞ్చతీ = విడచుచు, త్వమేవ = నీవుగనే, భూత్వా = అయినదాననై, తమ్ = ఆమన్మథుని, తృణవత్ = గడ్డి పోచనువలె, జయామి = జయింతును.

సమాసములు :

స్వశరాన్ : స్వస్య శరాః = స్వశరాః. తాన్ = స్వశరాన్.

ధుతకౌసుమాశుగః : కుసుమస్య వికారః = కౌసుమః. కౌసుమశ్చాసౌ ఆశుగశ్చ = కౌసుమాశుగః. ధుతః కౌసుమాశుగః యేన సః = ధుతకౌసుమాశుగః.

త్వదేకచిత్తా : త్వమేవ ఏకః = త్వదేకః. త్వదేకస్మిన్ చిత్తం యస్యాస్సా = త్వదేకచిత్తా.

తృణవత్ : తృణమివ = తృణవత్.

భావము :

ఓ ప్రియుడా! ప్రసన్నుఁడవు కమ్ము. నీబాణములను మన్మథున కిమ్ము. ఆ మన్మథుడు పుష్పబాణములను వదలిపెట్టినవాడై యా నీబాణములచే నన్ను జంపును గాత. నాకు నీయందొకనియందే మనస్సు లగ్నమైనదై, ప్రాణములను బరిత్యజించుచు నీవుగా నేర్పడి యామన్మథుని గడ్డిపోచనుఁ బోలె జయింతును. మరణకాలమునందు ఏయే భావములను స్మరించుచు జీవుడు శరీరత్యాగముఁ జేయునో మఱు జన్మమునం దాయా భావములనే యతడు పొందునని చెప్పుట వలన దమయన్తి మఱు జన్మమునకు నలుఁడుగా జన్మించవచ్చును. కాన నలుడుగా జన్మించి యా మన్మథుని జయింపవచ్చునని యాశయము. ॥౧౪౭॥

శ్లో॥ శ్రుతిః సురాణాం గుణగాయనీ యది
త్వదఙ్ఘ్రిమగ్నస్య జనస్య కిం తతః ।
స్తవే రవేరప్యు కృతాప్లవైః కృతే
న ముద్వతీ జాతు భవేత్ కుముద్వతీ ॥ ౧౪౮

ప॥వి॥ శ్రుతిః । సురాణాం । గుణగాయనీ । యది । త్వదఙ్ఘ్రిమగ్నస్య । జనస్య । కిం । తతః । స్తవే । రవేః । అప్సు । కృతాప్లవైః । కృతే । న । ముద్వతీ । జాతు । భవేత్ । కుముద్వతీ.

టీక॥ శ్రుతిః = వేదము, సురాణాం = దేవతలయొక్క, గుణగాయనీయది = గుణములను కీర్తించునదియైనచో, త్వదఙ్ఘ్రిమగ్నస్య; త్వదఙ్ఘ్రి = నీపాదములయందు, మగ్నస్య = నాటుకొనిన అనగా శరణుఁబొందిన, జనస్య = జనమునకు, అనగా నాకు, తతః = ఆదేవతలవలన, కిం = ఏమిప్రయోజనము? తథాహి = అదియు క్రమే. అప్సు = ఉదకములయందు, కృతాప్లవైః, కృత = చేయఁబడిన, ఆప్లవైః = స్నానముగల్గినజనములచే, రవేః = సూర్యునియొక్క, స్తవే = స్తోత్రముఁచేయఁబడగా, కుముద్వతీ = కలువ, జాతు = ఒకప్పుడైనను, ముద్వతీ = సంతోషముగలదిగను వికాసముగలదిగను, కథమపి = ఎట్లైనను, నభవేత్ = కాదు.

సమాసములు :

గుణగాయనీ : గుణస్య గాయనీ = గుణగాయనీ.

త్వదఙ్ఘ్రిమగ్నస్య : తవ అఙ్ఘ్రి = త్వదఙ్ఘ్రి. త్వదఙ్ఘ్రౌ మగ్నః = త్వదఙ్ఘ్రిమగ్నః. తస్య = తదఙ్ఘ్రిమగ్నస్య.

కృతాప్లవైః : కృతః ఆప్లవః యైస్తే = కృతాఽఽప్లవాః. తైః = కృతాప్లవైః.

ముద్వతీ : ముత్ అస్యాః అస్తీతి = ముద్వతీ.

భావము :

వేదము దేవతల గుణమును స్తోత్రము చేయునదియేకాని నీపాదములను శరణుఁజొచ్చిన నాకు వానితో నేమిప్రయోజనము. ఉదకములయందు స్నానమాడి సూర్యునిస్తుతినిఁ జేసినచో, కలువ (సంతోషమును) వికాసము నేలఁ బొందును. ॥౧౪౮॥